# ఆర్నాల్డ్ లైట్ ఆఫ్ ఆసియా- తిరుపతి వేంకట కవుల బుద్ధచరిత్రము: తులనాత్మక అధ్యయనం

హైదరాబాద్ విశ్వవిద్యాలయానికి పిహెచ్.డి పట్టం కోసం
సమర్పించిన సిద్ధాంత గ్రంథం


పరిశోధకుడు

**రవి కొండ**

**సెంటర్ ఫర్ కంపారిటివ్ లిటరేచర్**

**మానవీయశాస్త్ర విభాగం**

**హైదరాబాద్ విశ్వవిద్యాలయం**

**హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్, ఇండియా.**


**2013**

# "ARNOLD LIGHT OF ASIA - THIRUPATHI VENKATA KAVULA BUDDHA CHARITRAMU : COMPARATIVE STUDY"

***A Thesis submitted to the University of Hyderabad***

***in partial fulfillment for the award of a degree***

DOCTOR OF PHILOSOPHY

***in***

**COMPARATIVE LITERATURE**

***By***

RAVI KONDA

*Centre for Comparative Literature School of Humanities*

University of Hyderabad

*Central University (P.O.) Gachibowli*

*Hyderabad-500046, Andhra Pradesh. India.*

2013

# DECLARATION

I, RAVI KONDA hereby declare that this thesis entitled "ARNOLD LIGHT OF ASIA - THIRUPATHI VENKATA KAVULA BUDDHA CHARITRAMU - COMPARATIVE STUDY" submitted by me under the guidance and supervision of Professor G. ARUNA KUMARI is a bonafide research work. I also declare that it has not been submitted previously in part or in full to this University or any other University or Institution for the award of any degree or diploma.

Name : RAVI KONDA

Signature of the Student:

Place: Hyderabad Reg.No.99HCPH03

Date : 27-06-2013

# CERTIFICATE

This is to certify that the thesis entitled "ARNOLD LIGHT OF ASIA - THIRUPATHI VENKATA KAVULA BUDDHA CHARITRAMU - COMPARATIVE STUDY" submitted by RAVI KONDA bearing Reg.No. 99HCPH03 in partial fulfillment of the requirements for the award of Doctor of Philosophy in Center for Comparative Literature is a bonafide work carried out by him under my supervision and guidance.

The thesis has not been submitted previously in part or in full to this or any other University or Institution for the award of any degree or diploma.

***Signature of the Supervisor***

Director of the Centre                    Dean of the School

# కృతజ్ఞతలు

నాకు జన్మనిచ్చి విద్యాబుద్ధులు నేర్పించి, నా అభివృద్ధి కోసం నిరంతరం శ్రమించిన నా తల్లిదండ్రులు **కీ॥ శే॥ శ్రీ కొండా రాజన్నగారికి, శ్రీమతి వజ్రమ్మ గారికి....**

నా యం.ఎ.లో పాఠాలు బోధించి, యం.ఫిల్‌లో పర్యవేక్షణచేసి, వారి అమూల్యమైన సలహాలతో నన్ను ముందుకు నడిపించి నన్ను ఎంతగానో ప్రోత్సహించి ఈ పరిశోధన విజయవంతంగా పూర్తి చేయడానికి సహకరించిన నా పర్యవేక్షకురాలు**ఆచార్య జి. అరుణకుమారి, ఆత్మీయులు శ్రీ చైతన్య కరన్‌రెడ్డిగార్లకు** హృదయపూర్వక కృతజ్ఞతలు.

పరిశోధనకు అవకాశం కల్పించి హైదరాబాద్ విశ్వవిద్యాలయానికి, మరియు తులనాత్మకత అధ్యయన కేంద్ర దర్శకులు**ఆచార్య యం.టి. అన్సారి, ఆచార్య తుతున్ ముఖర్జి, డా॥ సౌమ్యదేచమ్మ, డా॥ భీమయ్య,** తెలుగుశాఖ అధ్యక్షురాలు **ఆచార్య శరత్ జ్యోత్స్నరాణి, ఆచార్య యన్.యస్. రాజు, డా॥ పి. రాములు, డా॥ దార్ల వెంకటేశ్వరరావు, డా॥ విజయలక్ష్మి, డా॥ పమ్మి పవన్‌కుమార్‌గార్లకు** ప్రత్యేక కృతజ్ఞతలు.

నాకు ఈ పరిశోధనాంశం సూచించి తులనాత్మక అధ్యయన విభాగంలోనే పరిశోధన చేయమని చెప్పిన పూర్వాచార్యులు కె.కె. **రంగనాథాచార్యులు**, పరిశోధన త్వరగా పూర్తిచేయమని గుర్తుచేస్తూ సలహాలందించే **డా॥ రాయదుర్గం విజయలక్ష్మి,** ఈ పరిశోధన ప్రతి ప్రూఫ్ రీడింగ్ చేసి, అనువాదం చేయించి ఎంతో సహకరించిన తమ్ముడు **డా॥ జడా సుబ్బారావు, జరీనా దంపతులకు** మరియు వి.కె.ఆర్ కళాశాలలో చేరిన దగ్గరనుండి నా యోగక్షేమాలు చూసుకొనే అన్న **డా॥ విజయానందరాజు దంపతులకు**, మిత్రులు **డా॥ కాకుమాని శ్రీనివాసరావు, శ్రీ డి. శ్రీనివాసరావు, డా॥ ప్రసాద్, శ్రీ కె.బి.యస్.,** మరియు గన్నవరం మిత్రబృందానికి, **బావ ప్రకాశ్‌రావు–సుసన్న దంపతులకు, శ్రీమతి.పి.సరోజ, మిత్రులు బి.రవికుమార్, పి. రాజ్‌కుమార్, పి. రమేష్‌కుమార్, శివకుమార్‌గార్లకు** ప్రత్యేక కృతజ్ఞతలు.

తులనాత్మక అధ్యయనశాఖలో పనిచేస్తున్న నాన్ టీచింగ్ మెంబర్స్ **శ్రీ బాలరాజు, శ్రీమతి రజని, శ్రీ శ్రీశైలంగార్లకు** నా కృతజ్ఞతలు.

**నా సహచరి శ్రీమతి లక్ష్మీకుమారికి, మా పాప సంజనరాజన్‌కు, అక్క–బావ, అనీల్‌కి మరియు నా సుదీర్ఘ పరిశోధనలో ప్రత్యక్షంగా, పరోక్షంగా సహాయపడిన వారందరికి నా హృదయపూర్వక కృతజ్ఞతలు....**

**– పరిశోధకుడు**

# ముందుమాట

విశ్వమానవాళికి శాంతి, దయ, కరుణ, అహింస అనే సిద్ధాంతాలతో కూడిన సందేశాన్నందించిన బౌద్ధమతం భారతదేశంలోనేగాక ఆసియా ఖండంలోని దేశాలలో కూడా విశిష్టస్థానం సంపాదించి, ప్రపంచ వ్యాప్తమై ఆయా సాంస్కృతి, సాహిత్యాలను ఎంతగానో ప్రభావితం చేసింది. ఈ మతం ఆంధ్రుల్ని కూడా ఎంతగానో ప్రభావితం చేసి, శాతవాహనుల కాలంలో ఒక జాతిగా రూపొందడానికి కారణమైంది. ఆంధ్రుల్లో కళాదృష్టి, సృజనాత్మక సామర్థ్యానికి ప్రేరణ కలిగించి అమరావతి, నాగార్జున కొండ శిల్ప ప్రపంచాన్ని సృష్టించడానికి బౌద్ధమతం కారణమైంది.

ఎడ్విన్ ఆర్నాల్డు వ్రాసిన లైట్ ఆఫ్ ఆసియా కావ్యం ప్రపంచంలో ఎంతో మందిని బౌద్ధం వైపు ఆకర్షించి ఆ మతం స్వీకరించేటట్లు చేసింది అలాగే అనేకమంది కవుల్ని, రచయితల్ని బౌద్ధ ఇతివృత్త రచనలు చేసేటట్లు ప్రభావితం చేసింది. ఈ క్రమంలో లైట్ ఆఫ్ ఆసియా కావ్యానికి అనువాదాలు, అనుసరణలు ఇంచుమించు అన్ని భాషా సాహిత్యాలలో వచ్చాయి. భారతదేశంలో పంజాబు నుండి సింధు వరకు, గుజరాత్ నుండి అస్సాం వరకు అన్ని భాషల్లో లైట్ ఆఫ్ ఆసియా అనువాద, అనుసరణలు వచ్చాయి. తిరుపతి వేంకటకవులు తెలుగులో బుద్ధ చరిత్రము కావ్యాన్ని లైట్ ఆఫ్ ఆసియాను అనుసరించే తెలుగులో వ్రాశారు. ఇదే తెలుగు సాహిత్యంలో మొట్టమొదటి బౌద్ధ ఇతి వృత్తకావ్యం. దీని ప్రభావంతో ఆధునిక తెలుగు సాహిత్యంలో బౌద్ధ ఇతివృత్త రచనలు ఆరంభమయ్యాయి. ఈ విధంగా లైట్ ఆఫ్ ఆసియా, బుద్ధ చరిత్రము కావ్యాలు ప్రసిద్ధి గాంచినప్పటికి వీటి మీద జరిగిన పరిశోధనలు పరిమితంగానే వున్నాయి. బౌద్ధమత సిద్ధాంతాన్ని ప్రచారం చేయడంలో ప్రసిద్ధి గాంచిన ఈ రెండు కావ్యాలను తులనాత్మకంగా పరిశీలించాలనే అభిలాషతో ఈ అంశాన్ని స్వీకరించి పరిశోధనకు పూనుకున్నాను.

బుద్ధుడు సర్వ సంపదలు, సుఖాల్ని తృణప్రాయంగా భావించి మానవాళి ముక్తికి

మార్గాన్వేషణ కనుక్కొని, మానవీయ విలువల్ని బోధించిన బౌద్ధమతం క్రైస్తవుడైన ఆర్నాల్డుని, హిందువులైన తిరుపతి వేంకటకవుల్ని ఎంతవరకు ప్రభావితం చేయగలిగింది? ఈ రచనలు వ్రాయటటానికి గల కారణాల్ని, నేపథ్యాల్ని తులనాత్మకంగా పరిశీలించాలనే ఉద్దేశ్యంతో పరిశోధన ప్రారంభించారు.

నా పరిశోధన నిమిత్తం "తిరుపతి వేంకటకవుల బుద్ధ చరిత్రము - ఆర్నాల్డు లైట్ ఆఫ్ ఆసియా తులనాత్మక అధ్యయనం" అనే అంశాన్ని స్వీకరించాను. విషయ విస్తృతి దృష్ట్యా పరిశోధనా సౌలభ్యం కోసం నా సిద్ధాంత గ్రంథాన్ని ఐదు అధ్యాయాలుగా విభజించాను.

బౌద్ధమత పరిచయం అనే మొదటి అధ్యాయంలో బౌద్ధమత నిర్వచనాలను మాత్రమే కాకుండా బుద్ధుని కాలం నాటి పరిస్థితులను కూడా రేఖామాత్రంగా స్పృశించాను, బుద్ధుని జననం, విద్యాభ్యాసం, బుద్ధుని బోధనలు మొదలైన అంశాల్ని వివరించాను. భైషజ్య గురువుగా బుద్ధుని వివరించి మతవ్యాప్తి పరిశీలించాను.

తెలుగు - ఇంగ్లీషు సాహిత్యాలపై బౌద్ధమత ప్రభావం అనే రెండవ అధ్యాయంలో తెలుగు, ఇంగ్లీషు సాహిత్యాలలో బౌద్ధ ఇతివృత్తాలతో వచ్చిన పద్యాలు, రచనల్ని ప్రస్తావించాను. తెలుగు సాహిత్యంలో బౌద్ధ ఇతివృత్త రచనలు వివిధ ప్రక్రియల్లో ఎక్కువగానే వున్నాయి కాబట్టి పద్య కావ్యాలను మాత్రమే స్వీకరించి, కావ్యాలపై ప్రభావం చూపిన అంశాల్ని నాలుగు రకాలుగా వర్గీకరించాను. అవి బుద్ధచరిత్ర ప్రభావ కావ్యాలు చారిత్రక స్థలాల్లో దొరికిన బౌద్ధావశేషాల ప్రభావంతో వచ్చిన కావ్యాలు, రవీంద్రనాథ్ ఠాగూర్ నాటకాల ప్రభావంతో వచ్చిన కావ్యాలు, గాంధీ మహాత్ముని శాంతి, అహింస ప్రభావంతో వచ్చిన కావ్యాలను పరిశీలించాను.

తిరుపతి వేంకటకవులు, ఎడ్విన్ ఆర్నాల్డు జీవితం - రచనలు అనే మూడవ అధ్యాయంలో ఆయా కవుల జీవితాన్ని వారి రచనల్ని తులనాత్మకంగా పరిశీలించే ప్రయత్నం చేశాను. తిరుపతి వేంకట కవులన రచనలు వివిధ ప్రక్రియల్లో 60కి పైగా ఉన్నాయి. అలానే

ఆర్నాల్డ్ రచనలు కూడా సుమారు 40 వరకు ఉన్నాయి. విషయ విస్తృతి దృష్ట్యా వీటన్నిటిని పరిశీలించటం సాధ్యంకాదు. కాబట్టి కొన్ని ముఖ్యమైన రచనలను మాత్రమే ప్రస్తావించి వివరించాను. అనేక రచనలు చేసినా బౌద్ధమతం వీరిపై ఎంతగా ప్రభావితం చేసిందో పరిశీలించే ప్రయత్నం చేశాను.

"లైట్ ఆఫ్ ఆసియా - బుద్ధ చరితము తులనాత్మక అధ్యయనం" అనే నాల్గవ అధ్యాయంలో ఆ రెండు కావ్యాలకు మధ్య గల సారూపత్యతలను చర్చించాను. బుద్ధుని జననం మొదలుకొని అనేక అంశాలను వర్ణించేటప్పుడు ఇద్దరు కవులకు మధ్య వున్న పోలికలను తులనాత్మకంగా అధ్యయనం చేసి వివరించాను. అంతేగాక ఇద్దరు కవులు ఒకే అంశాన్ని తీసుకున్నప్పుడు వర్ణనలలో చూపించిన వైవిధ్యం, బౌద్ధ సాహిత్యం పట్ల వారి అనురక్తి, వారి కావ్యాలలో ప్రతిఫలించిన తీరు అంచనా వేశాను.

ఆఖరు అధ్యాయమైన ముగింపులో సిద్ధాంత వ్యాస లక్ష్యాల్ని ప్రతిపాదించి, వ్యాసంలో చర్చించిన అంశాల్ని ప పునరావలోకించి సాహిత్యంలో బౌద్ధమత ప్రభావం, గొప్పతనం తెలుసుకోవడానికి, సాహిత్యంలో చేయాల్సిన పరిశోధనల్ని సూచించడం జరిగింది. ఈ విధంగా తెలుగు సాహిత్యంలోనే కాకుండా ప్రపంచ సాహిత్యంలోనే ఎంతో ప్రభావం చూపిన కావ్యాలను పరిశోధనకు స్వీకరించడం జరిగింది.

-:o:-

# విషయసూచిక


## I. బౌద్ధమతం - పరిచయం 1-19

1.1 బౌద్ధం నిర్వచనం 1

1.2 బుద్ధుని కాలంనాటి పరిస్థితులు 2

1.3 బుద్ధుని జననం - విద్యాభ్యాసం - వివాహం 3

1.4 మహాభినిష్క్రమణ 4

1.5 సిద్ధార్థుని సత్యాన్వేషణ - ధర్మచక్ర ప్రవర్తనం 5

1.6 బుద్ధుని బోధనలు 7

**1.6.1 ప్రపంచం దుఃఖమయం 8**

1.6.1.1 రూపస్కంధం 8

1.6.1.2 వేదనాస్కంధం 8

1.6.1.3 సంజ్ఞా స్కంధం 8

1.6.1.4 సంస్కార స్కంధం 8

1.6.1.5 విజ్ఞాన స్కంధం 8

**1.6.2 దుఃఖానికి కారణం 8**

**1.6.3 దుఃఖ నిరోధం 9**

**1.6.4. దుఃఖ నిరోధ మార్గం 9**

1.6.4.1 సమ్యక్ వాక్కు 9

1.6.4.2 సమ్యక్ కర్మ 9

1.6.4.3 సమ్యక్ ఉపాధి 9

1.6.4.4 సమ్యక్ కృషి 9

1.6.4.5 సమ్యక్ స్మృతి 9

1.6.4.6 సమ్యక్ సమాధి 9

1.6.4.7 సమ్యక్ దృష్టి 10

1.6.4.8 సమ్యక్ సంకల్పం 10

**1.6.5 పంచశీల (స్వచ్ఛమైన జీవితం) 10**

**1.6.6 దశకర్మలు 10**

**1.7 బౌద్ధ సంఘం - మత వ్యాప్తి 13**

**1.8 భైషజ్య గురువుగా బుద్ధుడు 15**

**1.9 బౌద్ధమత పతనానికి కారణాలు 16**

**1.10 భారతదేశంలో బౌద్ధమత పునర్వికాసం 18**

**××. తెలుగు ఇంగ్లీషు సాహిత్యాలపై బౌద్ధమత ప్రభావం 20-83**

**2.1 భారతీయ సాహిత్యంపై బౌద్ధమత ప్రభావం 20**

**2.2 భారతదేశంలో బౌద్ధ పునరుజ్జీవానికి పాశ్చాత్యుల కృషి 20**

**2.3 భారతీయ ఆంగ్ల సాహిత్యంపై బౌద్ధమత ప్రభావం 23**

2.3.1 సరోజినీ నాయుడు 24

2.3.2 పి. లాల్ 26

2.3.3 అచ్యుత్ బోస్ 27

2.3.4 కె.ఆర్. శ్రీనివాస అయ్యంగార్ 29

**2.4. భారతీయ ఆంగ్ల సాహిత్యంలో బౌద్ధ ఇతివృత్తంతో వచ్చిన నాటకాలు 30**

2.4.1 చండాలిక, మాలిని, నతిర్ పూజ 31

2.4.2 సిద్ధార్థ మ్యాన్ ఆఫ్ పీస్ 31

2.4.3 కాంచనమాల 32

2.4.4 ఓం మనే పద్మేహం 33

**2.5 భారతీయ ఆంగ్ల సాహిత్యంలో బౌద్ధ ఇతివృత్తంతో వచ్చిన నవలలు 33**

2.5.1 లాస్ట్ డేస్ ఆఫ్ సారిపుత్ర 34

2.5.2 అంబ పాలి 34

2.5.3 ది సర్ పెంట్ & రోప్ 34

2.5.4 సతి సప్తకం 35

**2.6 తెలుగు సాహిత్యంపై బౌద్ధమత ప్రభావం 38**

2.6.1 బుద్ధచరిత్రము మరియు ప్రభావిత రచనలు 38

2.6.1.1 బుద్ధచరిత్రము 38

2.6.1.2 ప్రాగ్జ్యోతి 39

2.6.1.3 కరుణశ్రీ 40

2.6.1.4 బుద్ధ భగవానుని చరిత్ర 41

2.6.1.5 ఉదయశ్రీ 42

2.6.1.6 బుద్ధ దయామాత 43

2.6.1.7 మహాత్యాగి 44

2.6.1.8 విప్లవజ్యోతి 45

2.6.1.9 ముముక్షువు 46

2.6.1.10. అశోక ధర్మచక్రము 47

2.6.1.11 బుద్ధ పురాణం 49

2.6.1.12 ధర్మ సామ్రాజ్యం 50

2.6.1.13 తథాగతీయం 51

2.6.1.14 కరుణా సౌగతము 52

2.6.1.15 సుజాత 53

2.6.1.16 సౌందరనందం 54

**2.7 బౌద్ధ చారిత్రక స్థల ప్రభావిత రచనలు** **57**

2.7.1 అమరావతి 57

2.7.2 కళాక్షేత్రము 59

2.7.3 నాగార్జునకొండ 61

2.7.4 నాగార్జున సాగరం 63

2.7.5 నాగార్జున సాగర్ 66

**2.8 రవీంద్రనాథ్ ఠాగూర్ ప్రభావిత రచనలు** **67**

2.8.1 ఆమ్రపాలి 67

2.8.2 కథలు - గాథలు 68

2.8.3 భిక్షుకుడు 69

**2.9 మహాత్మాగాంధీ ప్రభావిత రచనలు** **69**

2.9.1 అమరశ్రీ 69

2.9.2 ధర్మదీక్ష 71

2.9.3 కాందిశీకుడు 72

2.9.4 త్యాగము 74

2.9.5 అశోకరాజ్యం 75

2.9.6 మహాబోధి 77

2.9.7 బుద్ధ యానము 79

2.9.8 విశ్వజ్యోతి 80

2.9.9 ఆమ్రపాలి 80

2.9.10 పరాజిత 81

2.9.11 బుద్ధహృదయము 82

**III. ఎడ్విన్ ఆర్నాల్డ్, తిరుపతి వేంకటకవుల జీవితం-రచనలు 84-152**

**3.1 ఆర్నాల్డ్ జననం - విద్యాభ్యాసం 86**

**3.2 భారతీయ సంస్కృతి, కళలు, జీవితంపట్ల ఆర్నాల్డు అభిప్రాయం 89**

**3.3 ఎడ్విన్ ఆర్నాల్డు రచనలు 90**

3.3.1 లైట్ ఆఫ్ ఆసియా (Light of Asia, 1879) 90

3.3.2 ది సాంగ్ సెలిస్టైల్ (The song celestial) 92

3.3.3 ది పెరల్స్ ఆఫ్ ది ఫెయిత్ (The pearls of the faith) 93

3.3.4 లైట్ ఆఫ్ ది వరల్డ్ (Light of the world, 1890) 94

3.3.5 ఇండియన్ పొయిట్రి (Indian Poetry (song of songs) 95

3.3.6 మిస్‌లీనియస్ ఓరియంటల్ పోయిమ్స్ (Miscellaneous oriental poems) 95

3.3.7 ఇండియన్ ఇడిలీస్ (Indian Idyllys) 97

3.3.8 ది బర్త్ ఆఫ్ డెత్ (The Birth of Death) 100

3.3.9 ది నైట్ ఆఫ్ స్లాటర్ (The Night of slaughter) 101

3.3.10 ది గ్రేట్ జర్ని (The Great Journey) 101

3.3.11 ది ఎంట్రి ఇన్ టు హెవెన్ ( The Entry into heaven) 102

3.3.12 సీక్రెట్ ఆఫ్ డెత్ (Secret of death) 102

3.3.13 లోటస్ అండ్ జ్యూవెల్ (Lotus and jewel) 103

3.3.14 ఆఫ్టర్ డెత్ ఇన్ అరేబియా (After death in Arabia) 105

3.3.15 పొయమ్స్ నారేటివ్ అండ్ లిరికల్ (Poems, Narrative and Lyrical) 105

3.3.16 పొటిపర్స్ వైఫ్ అండ్ అదర్ పోయమ్స్ (Potiphar's wife and other poems) 106

3.3.17 సెలక్టెడ్ పోయమ్స్ నేషనల్ & ఓరియంటల్ 107

(Selected poems National and Non - Oriental)

3.3.18 ది బుక్ ఆఫ్ గుడ్ కౌన్సిల్స్ (The book of good counsels) 108

3.3.19 ది టెన్త్ మౌస్ & అదర్ పోయమ్స్ 108

( The Tenth muse and other poems)

3.3.20 జపానిక (Japanica) 109

3.3.21 వండరింగ్ వర్డ్స్ (Wandering words) 110

3.3.22 ఇండియా రీవిజిటెడ్ ( India Revisited) 111

3.3.23 ది పోయట్స్ ఆఫ్ గ్రీస్ (The poets of Greece 1869) 113

**3.4 తిరుపతి వేంకటకవుల జీవితం - రచనలు 113**

**3.4.1 తిరుపతి శాస్త్రి 119**

**3.4.2 వేంకట శాస్త్రి 121**

**3.4.3 విద్యాభ్యాసం - కవితావధాన ప్రారంభం 123**

**3.4.4 రాజ సందర్శనాలు - సత్కారాలు 125**

**3.4.5 తిరుపతి వేంకట కవుల రచనలు 127**

**3.4.5.1 కల్పిత కావ్యాలు 127**

3.4.5.1.1 శ్రవణానందం 127

3.4.5.1.2 పాణిగ్రహీత 132

**3.4.5.2 పౌరాణిక కావ్యాలు 133**

3.4.5.2.1 లక్షణా పరిచయం 133

3.4.5.2.2 ఏలా మహాత్మ్యం 135

**3.4.5.3 అనువాద కావ్యాలు 136**

3.4.5.3.1 శ్రీనివాస విలాసము 136

3.4.5.3.2 బుద్ధచరిత్రము 137

3.4.5.3.3 దేవీభాగవతం 137

**3.4.5.4 వివాద కావ్యాలు 138**

3.4.5.4.1 గీరతం 138

3.4.5.4.2 గుంటూరు సీమ 140

3.4.5.4.3. శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రి గారితో సంవాదం 140

**3.4.5.5 లఘు కావ్యాలు 141**

3.4.5.5.1 శనిగ్రహం 141

3.4.5.5.2 బిడాలోపాఖ్యానం 142

3.4.5.5.3 గ్రామసింహము 142

**3.4.5.6 నాటకాలు 142**

3.4.5.6.1 ప్రభావతీ ప్రద్యుమ్నము 142

3.4.5.6.2 అనర్ఘనారదం 143

3.4.5.6.3 దంభ వామనము 143

3.4.5.6.4 సుకన్య 143

3.4.5.6.5 పండిత రాజము 144

**3.4.5.7 పాండవ నాటకాలు 144**

3.4.5.7.1 పాండవ జననం 144

3.4.5.7.2 పాండవ ప్రవాసము 144

3.4.5.7.3 పాండవోద్యోగం 145

3.4.5.7.4 పాండవ విజయం 147

3.4.5.7.5 పాండవాశ్వమేధం 147

**3.4.5.8 అనువాద నాటకాలు 148**

3.4.5.8.1 బాలరామాయణం 148

3.4.5.8.2 ముద్రారాక్షసం 149

3.4.5.8.3 మృచ్ఛకటికం 150

**3.4.5.9 వచన రచనలు 151**

3.4.5.9.1 విక్రమాంక దేవచరిత్ర 151

3.4.5.9.2 చంద్రప్రభ చరిత్రము 151

3.4.5.9.3 హర్షచరిత్రము 151

**IV. తులనాత్మక అధ్యయనం (లైట్ ఆఫ్ ఆసియా-బుద్ధచరితము) 153-323**

**4.1 ప్రథమాశ్వాసము 153**

4.1.1 అవతార వర్ణన 153

4.1.2 నగర వర్ణన 155

4.1.3 స్వప్న వృత్తాంతం 156

4.1.4 సిద్ధార్థుని జననం 163

4.1.5 అసితముని సందర్శనం 168

4.1.6 మాయాదేవి మరణం 173

4.1.7 సిద్ధార్థునికి విద్యాబోధన 176

4.1.8 హంస ప్రాణ రక్షణ 181

4.1.9 సిద్ధార్థుని యవ్వన శోభ వర్ణన 184

4.1.10 వసంతఋతు వర్ణన 185

4.1.11 సిద్ధార్థుని నగర సందర్శనం 186

**4.2 ద్వితీయాశ్వాసం 190**

4.2.1 శుద్ధోధనుడు కుమారునికి విలాసవంతమైన
భవనాలు నిర్మించుట 190

4.2.2 ప్రేమ గొప్పతనం గురించి వృద్ధ మంత్రి వివరణ 192

4.2.3 పురోహిత మిత్రుని వచనాలు 195

4.2.4 కామనిగ్రహణ గురించి పురోహిత బోధ 196

4.2.5 పూర్వ జన్మ వృత్తాంతం 202

4.2.6 దేవదత్తుడు - సిద్ధార్థుల విద్యా ప్రదర్శన 205

4.2.7 వివాహ వేడుక వర్ణన 210

4.2.8 భోగలాలసకాలం 211

**4.3. తృతీయ శ్వాసము 217**

4.3.1 ఆనందధామ వర్ణన 217

4.3.2 పవన సందేశం 220

4.3.3 చిత్ర అనే దాసి కథ 222

4.3.4 సిద్ధార్థుని నగర పర్యటన 223

**4.4 నాలుగవ ఆశ్వాసము 226**

4.4.1 సిద్ధార్థుని కృత్రిమ వనవిహారం 226

4.4.2 సన్యాసి దర్శనం 229

4.4.3 యశోధర కలలు 233

4.4.4 సిద్ధార్థుడు యశోధరను ఓదార్చుట 238

4.4.5 అధిక అల్పశక్తి గల దేవతలు 240

4.4.6 సిద్ధార్థుడు సర్వాంగ పరిత్యాగిగా ఇల్లు విడిచి వెళ్ళుట 241

4.4.7 మహాభినిష్క్రమణ సమయంలో ఛెన్నుని-సిద్ధార్థుని సంభాషణ 245

4.4.8 తిరుపతి వేంకట కవులు అదనంగా వర్ణించిన అంశాలు 247

4.4.8.1 సిద్ధార్థుడు - ఛెన్నుని సంభాషణ 247

4.4.8.2 సిద్ధార్థుని తపస్సు 247

4.4.8.3 యశోధర విరహవర్ణన 250

4.4.8.4 యశోధర కంటకాన్ని నిందించుట. 250

**4.5 ఐదవ ఆశ్వాసము 251**

4.5.1 రత్నగిరి కందంలో సిద్ధార్థుని తపస్సు 251

4.5.2 యోగులు - మునుల తపస్సు 254

4.5.3 సిద్ధార్థుడు బింబిసారునికి అహింసాతత్వం వివరించుట 255

4.5.4 కిసగౌతమి కథ 259

4.5.5 బ్రాహ్మణావతారిగా బుద్ధుడు 264

4.5.6 పులి శాకాహారిగా మారుట 265

4.5.7 ఉరువేల ప్రయాణం 267

**4.6 ఆరవ ఆశ్వాసం 269**

4.6.1 ఉరువేల ప్రాంత ప్రకృతి వర్ణన 269

4.6.2 గోపబాలుడు బుద్ధునికి మేకపాలిచ్చుట 271

4.6.3 ఇంద్ర దేవాలయంలో వేడుక 274

4.6.4 సుజాత కథ 276

4.6.5 మరుని వృత్తాంతం 283

4.6.6 బుద్ధుడు సంబోధిగా మారుట 289

**4.7 ఏడవ ఆశ్వాసం 298**

4.7.1 సిద్ధార్థుని రాక కొరకు నిరీక్షణ 298

4.7.2 యశోధర వన విహారం 300

4.7.3 త్రిపుష భల్లకుల సమాచారం 303

4.7.4 బుద్ధుని బోధనలకు శిష్యులుగా మారుట 305

4.7.5 బుద్ధుడు కపిలవస్తు నగరాన్ని దర్శించుట 307

4.7.6 పూర్వజన్మ వృత్తాంతం 310

**4.8 ఎనిమిదవ ఆశ్వాసం 314**

4.8.1 బుద్ధుని కపిలవస్తు నగర సందర్శన 314

4.8.2 సింగలుడు బుద్ధుని పాదాలపై పడి వేడుకోవడం 329

4.8.3 బుద్ధుని సార్థక నామాల వర్ణన 330

4.8.4 మత వ్యాప్తి 331

**V. ముగింపు 333-336**

**ఉపయుక్త గ్రంథసూచి 337-347**

-:o:-

# 1. బౌద్ధమత పరిచయం

భారతమాతకు జన్మించిన కుమారులలో బుద్ధుడు సర్వశ్రేష్టుడు. విశ్వమానవాళికి శాంతి, దయ, కరుణ, అహింస అనే మానవీయ సిద్ధాంతాలతో కూడిన సందేశాన్ని అందించి, భారతదేశానికి మరియు ఆసియా ఖండానికే గాక, ప్రపంచానికే వెలుగులా ప్రకాశించాడు. బుద్ధుడు ఈ భరత భూమిలో జన్మించి ఈ నేలను సుసంపన్నం చేయడమే గాక, తాత్త్విక ప్రపంచంలో భారతదేశాన్ని ఉన్నత స్థానంలో నిలిపాడు. బౌద్ధం భారతదేశంలోనే గాక ప్రపంచ నలుమూలలకు వ్యాపించి, ప్రచారం చేయబడి, ప్రజల్ని ఎంతగానో ప్రభావితం చేసింది. ఆనాటి సమాజాన్ని ముఖ్యంగా ఆసియాదేశాల సంస్కృతి, రాజకీయ, మత, సాహిత్య, కళా రూపాలలో భాగమైన బౌద్ధమతం, నైతిక, ధార్మిక, తాత్విక విలువలతో కూడిన మానవీయ నాగరికత ప్రబలడానికి కారణమైంది. క్రీ॥పూ 2000 సంవత్సరములకు మునుపే మానవులంతా సమానమే, ఎవరు ఎక్కువ, తక్కువ కాదనే సమానత్వాన్ని ప్రచారం చేసి సామాజిక ఆర్థిక సామ్యవాదాన్ని బుద్ధుడు అమలు చేశాడు. కత్తులు, తుపాకుల సహాయం లేకుండా బౌద్ధమతం (బుద్ధిజం) ఆసియాఖండపు నలుమూలలకు ఈ "శాంతి సందేశం" విస్తరించి కోట్లాది మంది ప్రజల హృదయాలలో చోటు సంపాదించింది. కరుణామయ హృదయంలేని ప్రజ్ఞ నిస్సారమైందని బోధించిన బౌద్ధమతం (బుద్ధిజం) దీన్ని ఆచరణలో కూడా నిరూపించింది. 'బుద్ధుని రాకతో అశ్వమేధం, పురుషమేధం వంటి దుష్ట సాంప్రదాయాలకు తెరపడింది' (చంద్రశేఖర్ .డి,2009 పుట -31). అందుకే బౌద్ధం "మధ్య ఆసియాలోని అనాగరిక జాతులను సైతం ఎలా ప్రభావితం చేయగలిగింది? అనేది ఇంతకు అంతు పట్టని సమస్య" అని మాక్స్‌ముల్లర్ ఆశ్చర్యాన్ని వ్యక్తం చేశారు. (చంద్రశేఖర్ .డి,2009 పుట -31). ఈ విధంగా బౌద్ధం ప్రజల మతంగా విశ్వవ్యాప్తమైంది.

## 1.1 బౌద్ధం నిర్వచనం:

బౌద్ధమతం మానవుల దు:ఖాలు, బాధలు శోకాల నుండి విముక్తులు కావటానికి దారి చూపే ఒక మార్గం మాత్రమే అది మతం కాదు అని ప్రొ. పి.లక్ష్మి నరసు అభిప్రాయం. (ఏటుకూరి బలరామమూర్తి, 1996 పుట-1). ప్రతివ్యక్తి తన విముక్తిని తానే సాధించుకోవాలని బుద్ధుడు ఎప్పుడు చెబుతుండేవాడు, బుద్ధుడు సాధించిన ఈ సంబోధిని తోటి మానవులకు పంచిపెడుతూ, వారిని బాధావిముక్తుల్ని చేయసాగాడు.

> " బుద్ధిమయం అయింది బౌద్ధం
> బుద్ధి అంటే మేల్కొని వున్నదని
> బుద్ధుడు అంటే మేల్కొని వున్న వ్యక్తి అని

కనుక బౌద్ధం అంటే అప్రమత్తత అని". అర్థం

(బలరామమూర్తి ఏటుకూరి, 1996 పుట-18)

బుద్ధుని అనుసరించే వారు బౌద్ధులు అంటే మేల్కొని వున్న వారు కాబట్టి ఏ పొరపాటు వారి జీవితాలలో ప్రవేశించి వారిని బాధించలేదని బౌద్ధమతం వివరిస్తుంది. "బహుజనుల హితంకోసం, బహుజనుల సుఖంకోసం" పాటుపడమని చెపుతుంది. దీనినే "చరథభిక్కవే చారికం బహుజనహితాయ, బహుజనసుఖాయ, లోకాను కంపాయ" అంటూ బుద్ధుడు తన అనుయాయులకు సందేశమిచ్చాడు. (బలరామమూర్తి ఏటుకూరి, 1996 పుట-19) బుద్ధుడు తన బోధల్ని తానే జీర్ణించుకుని మూర్తీభవించిన మహావ్యక్తి, అనేక జీవిత సత్యాలు ఆవిష్కరించి, ఆ మార్గంలో పయనించి, వ్యాఖ్యానాల ద్వారా, నైతిక, ఆధ్యాత్మిక, మానవ సంబంధాల్ని బోధించిన బోధకుడు.

## 1.2 బుద్ధుని కాలం నాటి పరిస్థితులు:

సిద్ధార్థ గౌతముని జనన కాలం నాటికి అంటే క్రీ॥పూ 6 వ శతాబ్ది నాటికి భారత దేశంలో రాజకీయ మత, అస్థిరతలుండేవి. ఆ కాలంలో మతం కోసం మారణ కాండలు జరిగేవి. అటువంటి రోజుల్లో ఒక్క రక్తపు చుక్క తర్పణం కాకుండా ప్రపంచ వ్యాప్తం అయిన మానవీయ మతం బౌద్ధమతం ఒక్కటే. ఆ కాలంలో రాజకీయంగా రెండు రకాల రాజ్యాలుండేవి. అవి 1. రాజరిక రాజ్యాలు, 2. రాజరికం లేని రాజ్యాలు, రాజరిక రాజ్యాల్ని "జనపదాల" నే వారు రాజరికం లేని రాజ్యాల్ని "సంఘాలు" లేదా "గణాలు" అనేవారు. (రఘుపతిరావు.జె 1994 పుట - 1) వీటి మధ్య నిరంతర యుద్ధాలు జరుగుతూ వుండేవి. భారతదేశానికి ఈశాన్యంలో " శాక్యరాజ్యం" వుంది. వీరి రాజధాని కపిలవస్తు నగరం. ఇది స్వతంత్ర రాజ్యం. కాలక్రమంలో కోసల రాజు దీనిని ఆక్రమించి స్వాధీనం చేసుకున్నాడు. అప్పటి నుండి కోసల రాజ్యానికి 'శాక్యగణ రాజ్యం' సామంత రాజ్యం అయిపోయింది. ఆ కాలంలో కోసలతో పాటు మగధరాజ్యం కూడా బలమైందే. సిద్ధార్థుడు జన్మించే నాటికి శాక్యరాజ్యాన్ని 'శుద్ధోధనుడు' పరిపాలించేవాడు.

సిద్ధార్థుడు తాత్త్వికాన్వేషణ కొనసాగించే నాటికి వైదిక, అవైదిక భావజాలాల కలయికతో పాటు వాటి మధ్య సంఘర్షణలు కూడా జరుగుతుండేవి. వైదిక దర్శనానికి వ్యతిరేకంగా చార్వాక దర్శనం, సాంఖ్య దర్శనం, జైనమతం మొదలైనవి ఉండేవి. వైదిక దర్శనాలకు సంబంధించి ఆశ్రమవాసం, తపస్సు, వర్ణాశ్రమధర్మం అస్పృశ్యతాచరణ యజ్ఞ, యాగ, కర్మ కాండలు మొదలైనవి ఆచరించేవారు. ఈ కాలంలో రకరకాల సంప్రదాయాలకు సంబంధించిన బోధకులు, సన్యాసులు, సిద్ధాంతకర్తలు, తార్కికులు హద్దులు

లేని ఊహాకల్పనలతో వాగ్యుద్ధాలు చేసేవారు. గందరగోళ సిద్ధాంతాలు ఒకరు ప్రతిపాదించటం మరొకరు ఖండించటం జరుగుతుండేది. ఏది సత్యం? ఏది అసత్యం? ఏమిటి ఈ ప్రపంచం? ఈ ప్రపంచం అవతల ఏముంది? ఆత్మ ఏమిటి? శరీర మేమిటి? శరీరానికి మనసుకు సంబంధం ఏమిటి? రెండూ ఒకటేనా? లాంటి అనేక అంశాల్ని చర్చించేవారు. వీటన్నింటిని సిద్ధార్థుడు పరిశీలించి మొదట వైదిక భావజాలాన్ని అధిగమించి అవైదిక భౌతికవాద తత్వం నుండి సామాజిక న్యాయాన్ని సాధించి బోధిసత్వునిగా మారాడు. అటువంటి కాలంలో బుద్ధుని బోధనలు ప్రజల్ని విశేషంగా ఆకర్షించాయి. క్రీ॥శ 9,10 శతాబ్దాలలో ఒక వైపు వైదిక మత పోషణ జరుగుతుండగా దీనికి భిన్నంగా బౌద్ధమతాన్ని ప్రజలు అనుసరించేవారు. సామాన్య ప్రజలు క్రొత్త మత భావజాలాన్ని వ్యాపింపచేయటానికి సంస్కృత భిన్నమైన అపభ్రంశ భాషల్ని వాడేవారు. జైన, బౌద్ధ మతాలు ఉచ్ఛదశలో ఉన్నప్పుడు ఈ మార్పు స్పష్టంగా కన్పిస్తుంది. ఈ విధంగా బౌద్ధం సామాన్యప్రజల మతమై వారి భాషా సాహిత్యాల్లో చోటు సంపాదించింది.

## 1.3 బుద్ధుని జననం - విద్యాభ్యాసం - వివాహం:

గౌతమ బుద్ధుడు క్రీ॥పూ 563 సంవత్సరములో శాక్యవంశ మహారాజైన శుద్ధోధనుడు, మహామాయ దంపతులకు జన్మించిన కుమారుడు. మహామాయ (మాలిన్యం అంటే తెలియని చిత్తం కలిగిందని అర్థం). దోష మెరుగని దేవతల రాణిగా జీవించింది, త్వరలోనే తల్లిని కాబోతున్నాని తెలుసుకున్న మాయదేవి తన పుట్టింటికి పంపమని భర్తను కోరింది. తల్లీ బిడ్డల క్షేమం కోసం ఆమె కోరిక మన్నించాడు. బంగారు పల్లకిలో ప్రయాణమై అందమైన లుంబిని వనం గుండా వెళుతున్నప్పుడు మాయాదేవికి అక్కడి పూల పరిమళంతో పాటు పక్షుల కిలకిలారావాలు అనందం కలిగించాయి. పల్లకీ దిగి ఆ చల్లని చెట్ల నీడలో విహరించాలనిపించింది. ఒక పెద్ద సాలవృక్షం వద్దకు రాగానే ఆమెకు పురిటి నొప్పులు వచ్చాయి, ప్రసవసమయం ఆసన్నమైందని మహామాయ గ్రహించింది, చెలికత్తెలు ఏర్పాట్లు చేశారు. సర్వ లక్షణ సంపన్నుడైన కుమారుడు జన్మించాడు తల్లిదండ్రులు ఆ కుమారునికి 'సిద్ధార్థుడ'ని నామకరణం చేశారు. లుంబిని నేటి ఉత్తరప్రదేశ్‌లోని గోరఖ్‌పూర్ జిల్లాకు ఉత్తరంగా ఉన్న 'పడేరా' ప్రాంతం. నామకరణం మహోత్సవం నాడు అంటే బాలుడు జన్మించిన 7వ రోజున జన్మనిచ్చిన తల్లి మహామాయ మరణించింది. అప్పటి నుండి సిద్ధార్థుని పినతల్లి గౌతమి పెంచి పెద్దవాడ్ని చేసింది. సిద్ధార్థుని బాల్య జీవితం అనందంగానే గడిచింది. వయస్సు పెరిగే కొద్దీ సిద్ధార్థునిలో అలౌకిక ప్రేమ పెరుగుతూ వచ్చింది. కుమారుని ఆధ్యాత్మిక చింతన గ్రహించి తండ్రి శుద్ధోధనుడు వివాహపు ఏర్పాట్లు చేశాడు. క్రీ॥పూ 547 సం॥లో సిద్ధార్థునికి

పొరుగు గణరాజ్యమైన 'కొయాలి'కి చెందిన 'భద్రకపిలాయని' అనే పేరున్న యశోధరతో వివాహమైంది. 25సం॥ల వరకు జీవితంలో అహ్లాదకరమైన, ఆనందకరమైన, అందమైన దృశ్యాల్ని చూశాడు. తరువాత మానవాళి అనుభవిస్తున్న దు:ఖాల్ని, బాధల్ని చూసి చింతించాడు. బాధలకు, దు:ఖాలకు మూలం ఏమిటి? నివారణ మార్గం ఏమిటి? అని ఆలోచించాడు. నగర సందర్శనములో అప్పుడే జన్మించిన శిశువుని, రోగి శవాన్ని, సన్యాసిని చూసిన తరువాత ఇంతకుముందు ఎప్పుడు స్పందించని రీతిలో సిద్ధార్థుడు ప్రతిస్పందించాడు. వాటి గురించి ఎంతో కాలం అంతర్మథనం చెందాడు. వీటికి అర్థం విలువ కల్పించుకుంటూ వాటి గురించిన ఆలోచనలతో ముందుకు సాగాడు. సన్యాసిని చూసిన సిద్ధార్థునికి ఏవో అర్థాలు గోచరించాయి, పరివ్రాజకుడు కావాలనుకున్నాడు, ఈ ప్రపంచంలో మంచి వస్తువులపై జుగుప్స, నిరాసక్తత పెంచుకున్నాడు. సిద్ధార్థుడు చూసిన దృశ్యాలు అతనిలో జ్ఞానోదయానికి నాంది పలికాయి. "నేను కూడా ఒక నాటికి వృద్ధుణ్ణి అవుతాను. ఎప్పుడైనా జ్వరపీడితుణ్ణి కావచ్చు, ఒక నాటికి నేను మృత్యువాత పడవచ్చు, అనే ఆలోచనలతో గడిపాడు. మరణించటం అంటే ఏమిటి? జనన మరణాల రహస్యం ఏమిటి? వాటి స్వభావం ఏమిటి? అనే ఆలోచనలలో మునిగి పోయాడు (వెంకటేశ్వరరెడ్డి అన్నపరెడ్డి 2005, పుట - 9) ఇటువంటి ఆలోచనలు ఆయనలో పరివర్తనకు కారణమయ్యాయి. రాజ్యాన్ని, బంధుగణాన్ని, సర్వస్వాన్ని వదిలి సన్యసించాలనుకున్నాడు. ఒక రోజు ఉదయం యశోధర మగ పిల్లాడికి జన్మనిచ్చిందన్న వార్త సిద్ధార్థునికి ఏమాత్రం సంతోషం కలిగించలేదు. జన్మించిన కుమారుడు, ఉదయిస్తున్న సిద్ధార్థుని చింతనా చంద్రుడ్ని మింగే 'రాహువుగా' భావించాడు. అందుకే ఆ కుమారునికి "రాహులుడనే" పేరు పెట్టాడు. పిల్లవాడి జన్మదినం రోజు వేడుకలు వైభవోపేతంగా జరిగాయి కానీ సిద్ధార్థునికి ఈ వేడుక ఆనందం కలిగించలేదు.

## 1.4 మహాభినిష్క్రమణ:

మనిషి అనుభవిస్తున్న బాధాకరమైన, దుఃఖమయమైన జీవితాన్ని సిద్ధార్థుడు చూసిన తరువాత, అతని హృదయం కలతచెందింది. జీవిత సమస్యల పట్ల అంతర్మథనానికి దారి తీసింది. ఈ దుఃఖానికి మూలాలు అన్వేషించి వాటిని సమూలంగా అంతమొందించాలనే మహాసంకల్పంతో క్రీ॥పూ 537 సంవత్సరములో అనగా సిద్ధార్థుని 29వ ఏట సంసార బంధాలతో పాటు సర్వం పరిత్యజించి ఇంటి నుండి బయలుదేరాడు. ఆ రోజు రాత్రి రాజమందిరంలో అందరూ నిద్రపోతున్నారు, అర్ధ రాత్రి యశోధర శయనమందిరానికి వెళ్ళాడు, కుమారుని మీద ఒక చేయి వేసి భార్య నిద్రపోతోంది. సిద్ధార్థుడు ఆ పిల్లాణ్ణి

ముద్దులాడాలనుకున్నాడు కానీ ఆ పని చేయలేక అక్కడ నుండి వెళ్ళి పోయాడు. నిద్రపోతున్న 'ఛన్నుడనే రథ చోథకుణ్ణి లేపి ప్రయాణానికి 'కంతకమనే' గుర్రాన్ని సిద్ధం చేయమంటాడు. రథం సిద్ధ పరచి ప్రయాణమయ్యే సమయానికి ఉపదేవతలు సిద్ధార్థుని చుట్టూ చేరారు. నగరం విడిచి కొంత దూరం వెళ్ళాక తన సుందరమైన వస్త్రాలు, అలంకారాలు వదిలి, ఉపదేవతలు ఇచ్చిన కాషాయ వస్త్రాలు సిద్ధార్థుడు ధరించాడు. తన చేతిలోని పదునైన ఖడ్గంతో సుడులు తిరిగిన జుత్తు తొలగించారు. వదిలిన వస్త్రాల్ని ఛన్నునికిచ్చి తండ్రికి చేర్చమని కోరాడు. తన యజమాని తనను వదిలి వెళ్ళినందుకు కంతకమనే గుర్రం దు:ఖంతో ప్రాణాలు వదిలింది. 'ఛన్నుడు' కూడా తన యజమానిని వదలలేక వదలలేక పుట్టెడు దు:ఖంతో వెనక్కి తిరిగాడు. సిద్ధార్థుని దగ్గర కాషాయాంబరం తప్ప నా అనేది ఏమీ లేదు. (వెంకటేశ్వరరెడ్డి అన్నపరెడ్డి, 2005 పుట 10) ఇలా సర్వ సుఖాల్ని త్యజించి లోక కళ్యాణం కోసం 'మహాభినిష్క్రమణ ' చేశాడు.

## 1.5. సిద్ధార్థుని సత్యాన్వేషణ - ధర్మచక్రప్రవర్తనం :

ఇల్లు విడిచిన వెళ్ళిన సిద్ధార్థుడు ఆ కాలంనాటి మత సిద్ధాంతాల్ని అధ్యయనం చేశాడు. ముందు సంఖ్యా శాస్త్రాన్ని అభ్యసించాడు. ఇదే బుద్ధుణ్ణి తర్కబద్ధమైన ఆలోచనలవైపు నడిపించింది. సన్యాసం స్వీకరించిన తరువాత బుద్ధుడు 'అలారకాలముడనే' బ్రాహ్మణుని ఆశ్రయించాడు. ఇతడు కపిల సంప్రదాయానికి చెందిన సాంఖ్యాతత్వవేత్త, శారీరక పరిమితులనుండి విముక్తి పొందిన తరువాత, 'ఆత్మ' పూర్ణ ముక్తి పొందుతుందని అలారకాలముడు బోధించాడు. ఇతని బోధనలు సిద్ధార్థునికి పరిపూర్ణ జ్ఞానం పెంపొందించలేవని గ్రహించి ఆశ్రమం వదిలి వెళ్ళాడు. దారిలో కనిపించిన 'భృగు ' ఆశ్రమానికి వెళ్ళాడు. ఈయన బ్రాహ్మణ తపస్వి. ఈ ఆశ్రమంలో మోక్షం కోసం అనేక మంది రకరకాలుగా తపస్సులు చేయటం చూశాడు. భృగు మహర్షి సిద్ధార్థునికి ఆ తపస్వులు చేస్తున్న సాధనలు వివరించాడు. తపస్సు కాలంలో అపక్వ ఆహారం, కంద మూలాలు, పండ్లు భుజిస్తుంటారని కొందరు పక్షుల్లాగ పరిగ ధాన్యాన్ని, కొందరు లేళ్ళులాగ గరిక గడ్డిని, కొందరు నీటిని, మరికొందరు వాయువును మాత్రమే అహారంగా తీసుకుని తపస్సు చేస్తుంటారని కొందరు చాపలాగ నీటిలోనే ఉంటూ శరీరాన్ని శుష్కింపజేస్తూ స్వర్గాన్ని కోరి తపస్సు చేస్తుంటారు. గౌతముడు ఆ సాధనాలన్నింటిని పరిశీలించాడు అతనికి వాటి మర్మం అర్థం కాలేదు. చివరికి గౌతముడు మీ శ్రద్ధ స్వర్గ సుఖాల్లోనే వుంది అది నా ఆశయం కాదని జీవుల దుఃఖ నివృత్తియే నా ఆశయమని అక్కడ నుండి వెళ్ళిపోయాడు. కొంత దూరం ప్రయాణించి 'ఆరాధ్య కాలముని' ఆశ్రమం చేరుకున్నాడు. ఆరాధ్యుని గౌతముడు ఋషివర్యా! సాంఖ్య వేదాంత సిద్ధాంతాల్ని చెప్పండి, సమాధి

మార్గంలో శిక్షణ ఇవ్వండని అర్థించాడు. ముని సాంఖ్య సిద్ధాంతాన్ని మరియు ధ్యాన విధానంలో సప్త భూమికల్ని బోధించాడు. సిద్ధార్థుడు వాటిని అభ్యసించి ప్రావీణ్యం పొంది ఆశ్రమాన్ని వదిలాడు. తరువాత యోగి ఉద్ధక రామపుత్రుని వద్దకు చేరాడు. యోగీశ్వరుని దగ్గర అష్టభూమికల్ని స్వల్పకాలంలోనే సాధించాడు. తరువాత మగధ దేశం వదిలి కోసల దేశం వెళ్ళాడు. కోసల దేశ ధ్యాన విధానం మగధ దేశానికి భిన్నంగా వుండటం గమనించాడు. ఇక్కడి ధ్యాన పద్ధతుల్లో భాగమైన శ్వాస బంధించటం ద్వారా ఏకాగ్రత సాధించటం, సాధన చేయటం మొదలు పెట్టాడు. సాధన చేస్తుంటే చెవులవెంట భయంకర ధ్వనులు వినిపించేవి. తలలో పదునైన కత్తి గుచ్చుకోవటం లాంటి అనుభవాలు పొందాడు. (రఘుపతి జె.1994, పుట-35) ఇలా సాంఖ్య మరియు సమాధిమార్గాల్లో కఠోరసాధనాలు పూర్తి చేశాడు.

తరువాత ప్రమాణ పూర్వక తపో అనుభవాన్ని పొందాలనుకున్నాడు. దాని కోసం 'గయ' కు వెళ్ళి అక్కడ 'నిగరి' అనే రాజర్షి ఆశ్రమాన్ని దర్శించాడు, ఆ ఏకాంత నిర్జన ప్రాంతంలో ఐదుగురు పరివ్రాజకులు తపస్సు చేసుకుంటున్నారు. వారు గౌతమునికి రాజగృహంలో పరిచయమైన సహతపస్వులే. వారు గౌతముణ్ణి ఆదరించారు, అక్కడ సిద్ధార్థ గౌతముడు సాధనకు పూనుకున్నాడు. తపస్సు చాలా తీవ్రంగా వుండేది. ఒకసారి 7 ముద్దలు, మరోసారి రెండు ఇళ్ళ దగ్గరి ముద్దలు, ఒక్కోసారి పిడతడు ఆహారం తింటూ వుండేవారు. క్రమేణ ఆహారం తగ్గించుకుంటూ రోజుకొకసారి, రెండు రోజులకొకసారి, వారం రోజులకొకసారి, పదిహేనురోజులకొకసారి ఆహారం తింటూ తపస్సు చేస్తూ వుండాలి. సాధన తీవ్రం అయ్యేకొద్ది కేవలం దుంపలు, రాలిన పండ్లు, పచ్చి మొక్కలు, వరి గింజలు, లేతచిగుళ్ళు, నీటి మొక్కలు, తవుడు, గంజి, విత్తనాలు, పిండి ఇలా పరిమితమైన ఆహారంతో శరీరాన్ని ఎంతగానో శుష్కింపజేసుకొన్నాడు. అక్కడి తపస్సులు కూడా ఇలాగే చేసేవారు. చివరికి రోజుకొక చిక్కుడు విత్తనం లేదా కొన్ని నువ్వుల గింజలు లేదా బియ్యపు గింజలు లేక ఒక పండు తింటూ కాలం గడిపేవారు. తపస్వులు వస్త్రాలుగా (దుస్తులుగా) జనపనార, మైనపుగుడ్డ, ధూళిబట్ట, జింక చర్మం, వెంట్రుక కంబళి గుడ్లగూబ రెక్కలు వాడుకునేవారు. (రఘుపతి.జె 1994,పుట 35) ఇలా ఘోరమైన తపస్సు మూలంగా శరీరం చిక్కి శల్యమైపోయింది. ఆరు సంవత్సరాల పాటు చేసినా మానవ దుఃఖ నివృత్తికిమార్గం దొరకదని సిద్ధార్థుడు భావించాడు.

ఒక రోజు సిద్ధార్థుడు నదిలో స్నానం చేసి నీరసం చేత బయటకు రాలేక పోయాడు. చివరికి ఒక చెట్టు కొమ్మ ఆధారంగా పట్టుకుని ఎలాగోలాగ బయటపడ్డాడు. వెంటనే నేలపై స్పృహ తప్పి పడిపోయాడు. అంతలో ఒక గొల్ల స్త్రీ ఆ దారిలో వెళుతూ సిద్ధార్థునికి పాలు. అన్నం, కలిపి వండిన పాయసాన్ని

పెట్టింది. దాన్ని తిన్న తరువాత శక్తి పుంజుకుని ప్రాణం నిలుపుకున్నాడు. ఇటువంటి తపస్సు ముక్తికి మార్గం చూపకపోగా, శరీరాన్ని, మనసుని బాగా బలహీనపరుస్తుందని గ్రహించి ఆ రోజుతో ఇటువంటి తప:పద్ధతుల్ని వదిలేసి బుద్ధిబలంపై ఆధారపడి ఆత్మపరిశీలనద్వారా సాధన చేయాలని నిర్ణయించు కున్నాడు. అందుకు మనస్సు ఆలోచనల్ని, స్వాధీనం చేసుకోవాలని శక్తిలేని శరీరంతో నీరసించిన మనస్సులో వున్న వానికి నూతన కాంతి సాధ్యం కాదని గ్రహించాడు. ఈ తపస్సుకు శారీరక శక్తితో పాటు మనస్సు అదుపులో పెట్టుకోవాలని ఆలోచించి అందుకు తగిన స్థలంగా 'గయ' కు దగ్గర్లోని రావి చెట్టు సరైందని ఎంచుకుని ధ్యానం మొదలు పెట్టాడు. అతనికి నాలుగు దశల్లో జ్ఞానం లభించింది. మొదటి దశలో హేతువుతో పరిశోధన చేశాడు. ఏకాంతం అతనికి అనుకూలించింది. రెండవ దశలో ఏకాగ్రత జోడించాడు. మూడవదశలో సముచిత్తుడయ్యాడు. నాల్గవదశలో పవిత్రత, శాంతి సాధించాడు. గౌతముని చిత్తం స్వచ్ఛమైన ప్రకాశంతో నిండిపోయింది. "వైశాఖపున్నమి రోజు రాత్రి బోధివృక్షం క్రింద కూర్చొని వుండగా బుద్ధుడికి జ్ఞానోదయమైంది. " (చంద్రశేఖర్ డి: 2012: పుట 55) బుద్ధుడిగా అతనికి రెండు సమస్యలు ఎదురయ్యాయి. ఒకటి ప్రపంచ దుఃఖమయం. ఇది వాస్తవం. దానికి కారణం ఏమిటి? రెండవ సమస్య దు:ఖాన్ని ఎలా తొలగించాలి, ఆ రెండు సమస్యలకు 'సంబోధి' ద్వారా చివరికి సమాధానం పొందాడు. అప్పటి నుండి గౌతముడు జ్ఞానం పొందిన ప్రాంతం 'బుద్ధగయ' గా రావిచెట్టు 'బోధివృక్షంగా' పేరుగాంచాయి. ('భోధి' అంటే సరైన జ్ఞానం అని అర్థం.) ఇంతకాలం తనను వేధించిన అనేక సమస్యలకు పరిష్కారం లభించింది. గొప్ప ఆత్మ విశ్వాసం, చైతన్య స్ఫూర్తి కలిగాయి. గురువు ద్వారా లేదా ఈశ్వర కటాక్షం ద్వారా గాక కేవలం స్వబుద్ధిద్వారా సంబోధి పొంది 'బుద్ధుడ'య్యాడు. తాను పొందిన జ్ఞానాన్ని. బోధనల్ని వినిపించటానికి ఉద్దకరామ పుత్రుని ఐదుగురు శిష్యులు, తనతోపాటు నీలాంజనా నదీతీరంలో తపస్సు చేసినవారు తన పాతమిత్రుల్ని ఎంచుకున్నాడు. వారు బుద్ధుని చూడగానే తన్మయులై పోయారు. శ్రద్ధతో ఆహ్వానించారు .వారికి మొదటగా ధర్మ చక్ర పరివర్తన సూత్రాన్ని బోధించాడు. అదే ధర్మచక్ర ప్రవర్తన.

## 1.6 బుద్ధుని బోధనలు:

బుద్ధుడు తన బోధనల సారాంశాన్ని చతురార్య సత్యాల్లో వివరించాడు. అవి.

**1.6.1 ప్రపంచం దుఃఖమయం :**

జీవితంలో అన్ని దశల్లో దుఃఖం వుందని వివరిస్తూ జన్మ దుఃఖం, వృద్ధాప్య దుఃఖం, మృత్యువు, శోకం, రోదనం, వ్యాకులత, కలవర పాటు అన్నీ దుఃఖాలే, ఇష్టమైన దానికి దూరంగా వుండటం కూడా దుఃఖమే. క్లుప్తంగా దు:ఖాన్ని ఐదు ఉపాదాన స్కంధాలలో ఉందని వివరించాడు.

**1.6.1.1 రూపస్కంధం :**

అంటే బౌధిక పదార్థం, మనిషి శరీరంతో పాటు బయట ప్రపంచమంతా రూపస్కంధంలోనే వుంటుంది. భూమి, నీరు, వాయువు, ఆకాశం, అగ్ని అనే మహాభూతాలతో నిర్మితం అవుతుందని వివరించారు.

**1.6.1.2 వేదనా స్కంధం :**

ఒక రూపాన్ని చూడటం వల్ల, ధ్వని వినటం వల్ల, వాసన చూడటం వల్ల, రుచి ఆస్వాదించటం వల్ల, వస్తువు స్పర్శించటం వల్ల ఏ అనుభూతి పొందుతాడో దాన్నే వేదనాస్కంధం అంటారు.

**1.6.1.3 సంజ్ఞా స్కంధం :**

వేదన తరువాత మెదడులో అంతకు ముందున్న సంస్కారాలు గుర్తించటం అంటే రుచి, వాసన, స్పర్శ, ధ్వని మొదలైన సంజ్ఞలద్వారా ఎరుకలోకొచ్చినప్పుడు దానిని వేరుగా గుర్తిస్తుంది. ఇలా సంజ్ఞ మూలంగా జ్ఞాపకమొస్తుంది.

**1.6.1.4 సంస్కార స్కంధం :**

మనం గుర్తించిన అంశాల్ని మానసిక దిశగా సాగే చేతన దశ.

**1.6.1.5 విజ్ఞాన స్కంధం:**

మనస్సే మానసిక ప్రపంచానికి అధినేత. ఈ విజ్ఞానాన్ని లేదా చైతన్యాన్ని మనస్సు గ్రహించటం. ఈ ఐదు స్కందాలు కోరికకు కారణం

**1.6.2 దుఃఖానికి కారణం :**

కోరికలు కామతృష్ణ, భవ తృష్ణ, విభవ తృష్ణ మొదలైనవి ఇంద్రియాలకు ఇష్టమైన విషయాలు, పనులు అన్నీ కోరికకు కారణం. ఆ కోరికతోనే అన్ని దుఃఖాలు కలుగుతున్నాయని కోరికలకు కారణాలు వివరించాడు.

**1.6.3 దుఃఖ నిరోధం :**

కోరిక నాశనమైతే మనిషి దు:ఖం నుండి విముక్తుడౌతాడు. దాన్ని పూర్తిగా నిరోధించటాన్నే దు:ఖ నిరోధమంటారు దు:ఖ నిరోధం వల్ల వృద్ధాప్యం, మృత్యువు, దు:ఖ, శోకం, రోదించటం, మనసు కలత పడటం అన్నీ నశిస్తాయి.

**1.6.4 దుఃఖ నిరోధ మార్గం :**

మధ్యేమార్గమైన అష్టాంగమార్గమే దు:ఖ నిరోధన మార్గం.

**1.6.4.1 సమ్యక్వాక్కు:**

అసత్యం, చాడీలు, కటువైన, వ్యర్ధమైన, ఇంపైన మాటలు మాట్లాడకపోవడం సమ్యక్వాక్కు.

**1.6.4.2 సమ్యక్కర్మ :**

హింస, దొంగతనం, వ్యభిచారంలేని క్రియ సమ్యక్ కర్మ.

**1.6.4.3 సమ్యక్ ఉపాధి :**

మాంసం, సారాయి, ఆయుధాలవ్యాపారం మొదలైన అసత్యమైన ఉపాధి వదిలి సత్యమైన ఉపాధి ద్వారా జీవించటం.

**1.6.4.4 సమ్యక్ కృషి :**

ఇంద్రియ నియంత్రణ మరియు దుర్భావనలు అడ్డుకుని సద్భావనలు ఉత్పత్తి చేసేందుకు ప్రయత్నించటం.

**1.6.4.5 సమ్యక్ స్మృతి:**

శరీరం, మనస్సు, వేదనల వాస్తవ స్థితుల్ని తెలుసుకుని అవి క్షణభంగురాలనే విషయం ఎప్పుడూ గుర్తుంచుకోవటం.

**1.6.4.6. సమ్యక్సమాధి :**

మనస్సు పై నియంత్రణ కలిగి ఉండటం,మనస్సు యొక్క కలవరపాటు దేని ద్వారా తొలిగించగలమో అదే సమాధి.

**1.6.4.7. సమ్యక్ దృష్టి :**

శారీరక మానసిక మంచి చెడులపై సరైన అవగాహన కలిగివుండటం సమ్యక్ దృష్టి.

**1.6.4.8 సమ్యక్ సంకల్పం:**

రాగ ద్వేషాల హింస, ప్రతిహింస లేని సంకల్పాన్నే సమ్యక్ సంకల్పమంటారు. (సంయుక్త నికాయ 55/2/1) ఈ అష్టాంగ మార్గమే గాక నైతిక ప్రవర్తనకు సూత్రాలు బౌద్ధం బోధించింది. గృహస్థులు పాటించాల్సిన ఐదు నియమాల్ని 'పంచశీల' పేరుతో ఏర్పరచారు. అవి

## 1.6.5 పంచశీల (స్వచ్ఛమైన జీవితం).

1. హింస చేయరాదు.
2. దొంగతనం చేయరాదు.
3. వ్యభిచారం చేయరాదు.
4. అబద్ధం చెప్పరాదు.
5. మత్తు పదార్థాలు సేవించరాదు.

(శ్రామణ్యఫల సూత్రం, దిఘనికాయ 1/1/2)

సకల దుఃఖాల నుండి సంపూర్ణ స్వేచ్ఛ పొందటమే బౌద్ధం యొక్క పరమ లక్ష్యం. స్వార్థపూరితమైన తపన, కోరిక సమూలంగా అంతమొందించటం ద్వారా దీనిని సాధించగలం.' నేను ', ' నాది ' అనే భావన తీవ్రమైన కోరికల రూపంలో వ్యక్తమౌతుంది. కోరిక లేని స్థితి పొందాలంటే "చెడు పనులకు దూరంగా వుంటూ, నిరంతరం మంచిని పెంపొందించటమే" ముక్తికి మార్గమని బోధించారు. (చంద్రశేఖర్ డి, 2009, పుట-32). ముక్తి మార్గానికి చేరుకోవాలంటే మానవుడు పంచ శీలాల్ని పాటించాలి. ఇవి వ్యక్తి ప్రవర్తనకి మేలు చేస్తాయి. ఇవి కాకుండా ప్రతి మానవుడు దశకర్మల్ని కూడా పాటించాలి. అవి

## 1.6.6 దశకర్మలు:

1. ఏ ప్రాణిని చంపరాదు, జీవులన్నింటి పట్ల ఆదరణ కలిగివుండాలి. జీవుల్ని చంపరాదు, అందుకు సహకరించరాదు, ఇతరులు ఇటువంటి పని చేసేందుకు అనుమతించకూడదు. పెద్దవైనా, చిన్నవైనా ప్రాణుల్ని గాయ పరచరాదు. - ధమ్మికసుత్తం

2. ఎవరి శ్రమ ఫలితం వారికే చెందాలి, దొంగతనం, దోపిడీలు చెయ్యరాదు. దొంగతనం

చెయ్యకూడదు. ఇతరులు చేస్తుంటే సహకరించకూడదు. దొంగతనాలకు  అనుమతించకూడదు. అన్ని రకాల దొంగతనాలు వదిలెయ్యాలి. -ధమ్మికసుత్తం

3. పరాయి స్త్రీ తో కామ సంబంధం అనర్ధ దాయకం: " పరాయి స్త్రీతో శారీరక సంబంధం మండుతున్న అగ్ని గుండంలాంటిదని గ్రహించి, వివేక వంతులు దానికి దూరంగా వుండాలి. బ్రహ్మ చర్యం పాటించలేని వారు అక్రమసంబంధాలకైనా దూరంగా వుండాలి" - ధమ్మికసుత్తం.

"అందంగా కనిపించగానే మనసు దాని వశమౌతుంది, ఎందుకంటే దానికి అందం అశాశ్వతమని తెలియదు. పట్టుపురుగు తన చుట్టూ తానే గూడు కట్టుకున్నట్లు , మూర్ఖుడు కామ సుఖాల్లో తనను తాను బంధించుకుంటాడు. వివేకవంతుడు అటువంటి బంధనాల్ని తెంచుకొని విముక్తుడవుతాడు."- ధమ్మపదం

4. అసత్యం పలుకరాదు, కానీ సత్యాన్ని చెప్పటంలో విచక్షణ కలిగి వుండాలి. అది ప్రేమ వివేకంతో కూడి, హాని కలిగించనిదై వుండాలి.

" పదుగురు కూడిన చోట లేదా సభల్లో, సమావేశాల్లో అబద్ధం చెప్పకూడదు. అందుకు సహకరించటం కానీ, అనుమతించటం కానీ చెయ్యకూడదు, అసత్యం ఏరూపంలో వున్నా దానికి  దూరంగా వుండాలి." - ధమ్మికసుత్తం.

"సత్యాన్ని పలకటం, కోపాన్ని అదుపులో వుంచటం, ఇతరులు అడిగిన దానిని ఇవ్వటం, ఈ మూడు పవిత్ర జీవితానికి  సోపానాలు" - ధమ్మపదం.

5. మత్తును కలిగించే ఏవిధమైన పదార్ధాలు సేవించరాదు: "ధర్మాన్ని అనుసరించే వారు ఎటువంటి మత్తు పానీయాలు సేవించరాదు. అందుకు సహకరించటం అనుమతించటం గానీ చేయరాదు."

" తాగిన మైకంలో మంచివాడు కూడా చెడ్డపనులు చేస్తాడు. ఇతరులకు తాగిస్తాడు. తెలివిని మందగింపజేసి, నీచమైన పనులకు దారి తీసే మత్తు పదార్ధాలకు దూరంగా వుండాలి"-ధమ్మికసుత్త.

"మధుపానం గౌరవాన్ని మర్యాదల్ని మంట గలుపుతుంది, తగువులకు, రోగాలకు దారి తీస్తుంది. తెలివి తేటలను మందగింపజేస్తుంది. - శిగాలోవసుత్తం.

6. అసభ్యకరంగా మాట్లాడటం, తిట్టటం చేయరాదు. వ్యర్ధమైన కబుర్లు చెప్పకూడదు. సభ్యతతో మాట్లాడాలి లేదా మౌనం పాటించాలి.

"కోపం మరియు  ఇతరుల్ని అసభ్యకరమైన మాటల్లో  ఇతరుల్ని గెలవాలనుకునేవాడు మూర్ఖుడు. అతను సహనశీలురైన వారి ముందు చిత్తుగా ఓడిపోతాడు" - ఉదానవర్గ

" మనిషి భవిష్యత్తు అతని మాటలపై ఆధారపడి వుంది. కాబట్టి చెడుమాటలు కీడునే కొని తెస్తాయి"- చైనా ధమ్మపాద.

7. కట్టు కథలు చెప్పొద్దు, వాటిని ప్రచారం చెయ్యవద్దు, ఇతరుల తప్పులు ఎంచటం మాని, తోటి వారిలో మంచిని చూసి వారిని కాపాడు.

"ఇతరుల వైఫల్యాల్ని, తప్పుల్ని, తన తప్పుల్ని తాను గ్రహించగలవాడే వివేకవంతుడు" - ధమ్మపాద

8. పొరుగువాని సంపద చూసి అసూయపడకు, యితరులకి కలిగిన అదృష్టాన్ని చూసి అనందించు.

"ఉదారస్వభావం, మర్యాద, దాన గుణం, కరుణ అనేవి లోకమనే రథానికి యిరుసు వంటివి".- శిగాలోవసుత్తం.

9. దురాలోచన పరనిందలకు దూరంగా వుండు, నీకు హాని చేసిన వారిని సైతం ద్వేషించకు. ప్రాణులన్నింటిని దయతో ఆదరించు.

"ఉపకారికి ఉపకారం చెయ్యటం ఉత్తమమైన పని కానీ అపకారికి ఉపకారం చెయ్యటం మహోన్నతమైంది". బోధి చర్యావతారం.

10. నీ మనస్సు నుండి అజ్ఞానాన్ని (అవిద్య) పారద్రోలి సత్యాన్వేషణ సంకల్పంతో ముందుకు నడువు. 'నీ అంతర్గత శక్తుల్ని, ప్రజ్ఞ పెంపొందించుకోవటం నీ ప్రథమకర్తవ్యం. నీవు ఫలితం పొందిన తరువాత, యితరులకందించగలవు, బోధిని పొందిన వ్యక్తి మొదట తనపై తాను అదుపు సాధిస్తే క్రమంగా ఇతరులపై పట్టు సాధించగలడు.

(చంద్ర శేఖర్ డి: 2009: పుట 46)

వీటన్నిటినీ ఆచరిస్తే వ్యక్తి 'నిర్వాణ' పొందుతాడని బుద్ధుడు చెప్పాడు. బుద్ధుని బోధనల్లో నైతికజీవనం ప్రధానమైంది. ఆచార్య నాగార్జునుడు సుహృల్లేఖలో "అన్ని ఔన్నత్యాలకు పునాది నైతిక ప్రవర్తన" అంటాడు.

(చంద్ర శేఖర్ డి: 1996, పుట -42).

సేనాజిత్తు అనే రాజుతో బుద్ధుడు సంభాషిస్తూ "పాండిత్యం అంతగా లేకపోవచ్చు కానీ ప్రవర్తన అతి ముఖ్యం, ప్రవర్తన సరిగా వుంటే వ్యక్తి అంతరంగంలోకి పాండిత్యం ప్రవేశిస్తుంది. అతని శరీరం, మాట, అలోచన అన్నీ పూర్తి అజమాయిషీలో వుంటాయి. ....." అంటాడు. (బలరామమూర్తి ఏటుకూరి 1996, పుట -43).

అష్టాంగ మార్గం, నైతిక సూత్రాలు పాటించటంలో ఎదురయ్యే అడ్డంకుల్ని బుద్ధుడు స్పష్టంగా

వివరించాడు. ఆత్మ శాశ్వత మైందనే నమ్మకం అనేక భ్రమలకు కారణమౌతుంది. వివిధ స్కంధాల గురించి తెలుసుకోనంత కాలం సాధనలో ప్రగతి సాధ్యపడదు, ఈ దశలో సాధకునికి ప్రతిదాన్ని శంకించే తత్త్వం నైతిక జాడ్యంగా మారి అతని ప్రయత్నాల్ని నీరుగారుస్తుంది. ఆ దశలో అతనిలోని విశ్వాసం మనిషిని ముందుకు నడిపిస్తుంది. ఈ ప్రతిబంధకాల్ని దాటటం అష్టాంగ మార్గంలో మొదటి దశ. తరువాత శ్రోతాపన్నా, సకదగామి, అనాగామి, దశలుదాటి అవిద్యను వదిలి యథాభూత జ్ఞానాన్ని పొందాలి. చివరికి వ్యక్తి పరిపూర్ణత పొంది అర్హుతుడవుతాడని వివరించాడు (చంద్ర శేఖర్ డి: 2009: పుట 98).

బుద్ధుని బోధనలు నమ్మకం, విశ్వాసం మీద కాకుండా హేతువాధారంగా చేసుకొని వివరించ బడ్డాయి. ఇవి తన ముందున్న బ్రాహ్మణ వాద సిద్ధాంతం, భౌతిక వాద సిద్ధాంతం, అజీవక సిద్ధాంతం, జైన మతం మొదలైన వాదాలు తాత్వికాన్వేషణలో మానవ ధృక్పదానికి తక్కువ ప్రాధాన్యతనిచ్చి, వస్తుగత తత్వానికి ఎక్కువ ప్రాధాన్యత నిచ్చాయి. కానీ బుద్ధుడు ఇంద్రియ జ్ఞానాన్ని అధ్యయనం చేసాడు. తద్వారా దాన్ని విశ్లేషించాడు. విశ్లేషించిన అంశాన్ని హేతుబద్ధమైన తర్కానికి గురిచేశాడు. ఈ ప్రయత్నం బుద్ధునికి ముందు ఏ తత్వవేత్త చేయలేదు, దీనితో మానవ మనస్తత్వం, ప్రవృత్తిపై మొదటి సారిగా పరిశోధన చేసిన తత్వవేత్తగా 'బుద్ధభగవానుడు' కీర్తిగాంచాడు. ఈ విధంగా బుద్ధుడు ఆర్జించిన జ్ఞానాన్ని ఐదుగురు మిత్రులకు బోధించి తరువాత వారికి భిక్షత్వమిచ్చి ఈ సందేశాన్ని అందరికి అందించటానికి పంపాడు.

బుద్ధుడు 'శీలం', 'సమాధి', 'ప్రజ్ఞ' ఈ మూడింటికి అన్నింటికంటే ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చాడు. శీలంలో ఎటువంటి వైరానికి చోటు లేదు. దీనిని మాటలతో కాకుండా ఆచరణతో బుద్ధుడు, బౌద్ధులు అనుసరించారు. అర్థమయ్యే విధంగా చెబితే ఆ ఆలోచన ఇతరుల మెదడుకెక్కుతుంది. కానీ బలవంతం చేస్తే ఎక్కదు. అందుకే బౌద్ధధర్మం ఎలాంటి బలవంతం చెయ్యలేదు. అర్థమయ్యే విధంగానే బోధించింది.

## 1.7 బౌద్ధ సంఘం - మత వ్యాప్తి:

బుద్ధుని బోధనలకు ఆసక్తులైనవారు ఎటువంటి భేధం లేకుండా పిల్లలు - పెద్దలు, సామాన్యులు - సంపన్నులు, ధనికులు - పేదలు, విద్యావంతులు - విద్యాహీనులు, బ్రాహ్మణులు - చండాలురు, గృహస్తులు - సన్యాసులు, స్త్రీలు - పురుషులు ఇలా ఎందరో బుద్ధుని జీవిత కాలంలో బౌద్ధం వైపు ఆకర్షితులైయ్యారు. అన్ని వర్గాలనుండి ఆయనకు శిష్యులయ్యారు, మగధరాజు బింబిసారుడు, కోసల ప్రసేనజిత్తు, అనాథ పిండకుడు, కౌశాంభి, ఉదయనుడు బుద్ధుని శిష్య గణంలో వున్నారు. కుల విచక్షణ లేకుండా అందరినీ సంఘంలో చేర్చుకున్నాడు. బందిపోటు దొంగ ' అంగుళిమాలుడు ', పాకీస్త్రీ 'సునీత',

చాపలపడుచు 'స్వాతి', గోపాలకుడు 'నందుడు ', మంగలి 'ఉపాలిక ', వైశాలి దేశ రాజనర్తకి, 'అమ్రపాలి', అనే వేశ్య వ్యభిచారిణి కుమారుడు జీవకుడు, కుమార్తె విమల, రాష్ట్ర పాలకుడు, మౌతల్యుడు మొదలైన వారు అందరూ బిక్షువులయ్యారు. 'యశుడు' ఐశ్వర్య, యవ్వన, సౌందర్య వంతుడైన శ్రేష్టి కుమారుడు విలాసవంతమైన జీవితం జీవించి చివరికి విరక్తుడై బుద్ధుని చేరి శిష్యునిగా బిక్ష గణంలో చేరిపోతాడు. యశుని తండ్రి కుమారుడ్ని వెతుక్కుంటూ వచ్చి తన కుమారుడ్ని చూసి ఆశ్చర్యపోయి బుద్ధుడ్ని శరణువేడుకుంటారు.

" భంతే ! బుద్ధం శరణం గచ్ఛామి

ధర్మం శరణం గచ్ఛామి

సంఘం శరణం గచ్ఛామి " అని పలికాడు

(రఘుపతిరావు.జె: 1995 :పుట -50)

ఈ లోకంలో ఈ మూడు మాటల్ని పలికిన ప్రథమ ఉపాసకుడు యశుని తండ్రి మరియు ఇతని తల్లి, భార్య ఉపాసక, ఉపాసికులుగా మారిపోతారు. విమల, సుబాహు, పుణ్యజిత్ గవారిపతి అనే యశు ని మిత్రులు దీక్ష స్వీకరిస్తారు. సుమంగళ అనే రైతుకు, కుష్టురోగి సుప్రబుద్ధుడు, ప్రకృతి అనే చండాలిక, దొంగల సమూహం శిష్యులుగా మారిపోతారు. చివరికి బుద్ధుని తండ్రి శుద్ధోధనుడు. తల్లి ప్రజాపతి గౌతమి, భార్య యశోధర కుమారుడు రాహులుడు కూడా శిష్యులుగా మారిపోతారు మరికొందరు ఉ పాసకులయ్యారు. భిక్షువులు విధిగా బ్రహ్మచారులై స్థిర నివాసంలేని వారై, బౌద్ధ ధర్మము ప్రచారం చేస్తూ, సంచరిస్తూ వుంటారు. వీరికి ప్రజ్ఞలుంటాయి వాటిని ఉల్లంఘిస్తే బిక్షుస్థాయి కోల్పోతారు. వీరికి స్వంత ఆస్తి ఉండదు. ఉపాసకుడు లేదా ఉపాసక గృహస్థులై వుండవచ్చు కానీ బౌద్ధం ఆదేశించిన నియమానుసారం జీవించాలి. ఉపాసకుడు స్థిరపడి కోరుకున్నప్పుడు భిక్షువుగా మారవచ్చు. భిక్షులతోనే బౌద్ధ సంఘం ఏర్పడింది. ఉపాసకులు సామాజికులుగా ఉంటారు. బుద్ధుని బోధనలతో ప్రేరేపితులై అనేక మంది బౌద్ధం స్వీకరించారు. వీరి మధ్య ఎటువంటి భేదభావం లేకుండా ప్రతి మనిషి ఒకే రకమైన విలువలు జీవన విధానాన్ని ఆనాడే మన దేశంలో అమలు చేసారు. బుద్ధుడు ఒక వ్యక్తిగా, వ్యవస్థగా, సంఘంగా వుండే సంస్కృతిని తాను జీవించిన కాలంలోనే ఖండ ఖండాలకు వ్యాపింపజేసాడు. బుద్ధుడు తన శిష్యులతో అనుయాయులతో చేసిన ప్రసంగాల్ని భిక్షువులు, ఉపాసకుల నైతిక ప్రవర్తన నియమావళిని గురించి బౌద్ధమత మూలసిద్ధాంతాలలో తెలిపారు. వీటి సారాంశాన్ని మూడు శాస్త్రీయ గ్రంథాలుగా రూపొందించారు. వీటినే 'త్రిపిటకాలు' అంటారు. ( 'పిటకం' అంటే బుట్ట (Baskēt)అని అర్థం.) అవి

1). వినయ పిటకం ఈ పిటకంలో బౌద్ధ బిక్షువులు ఆచరించాల్సిన నియమాలుంటాయి. 2) స్తుత్తపిటకం లో బుద్ధునికి తన అనుయాయులకు మధ్య జరిగిన సంభాషణలుంటాయి. 3 ) . అభిదమ్మపిటకంలో బుద్ధుడు తన ముఖ్య అనుయాయులతో చేసిన ధార్మిక ప్రసంగ తాత్పర్యాలుంటాయి. ఇవిగాక బౌద్ధమతానికి విశేష గ్రంథం ఒకటుంది. అదే 'దమ్మపథం. ఇది ఉపదేశ గ్రంథం దీనిని కూడా పాళిభాషలోనే వ్రాశారు.

## 1.8 భైషజ్య గురువుగా బుద్ధుడు :

భారతదేశంలో బౌద్ధం సామాన్య ప్రజల మతంగా ఆవిర్భవించి ప్రజల్ని ఎంతగానో ప్రభావితం చేసింది. బుద్ధుడు హృదయపరంగా - మేధోపరంగా గొప్పవాడు. పదహారు కళలతో భాసించిన పరిపూర్ణ పురుషుడని చెప్పవచ్చు. భారతదేశంలో బౌద్ధమతం వ్యాప్తిలో వున్న కాలంలో కళలు బాగా అభివృద్ధి చెందాయి. బుద్ధునిలో వున్న మరోగొప్ప గుణం 'ఆవర్తనీయమాయ' (ఎదుటివారి మనసుమార్చే విద్య) ఉందని భావించేవారు. (లక్ష్మారెడ్డి జె. 1988 :పుట - 31) నలందాకు చెందిన ఉపాలి అనే ఒక ధనికుడు ఈ ఆవర్తనీయమాయలో పడ్డ తరువాత దీని గురించి ఇలా అన్నాడు. "ఎంతో అందమైన ఈ ఆవర్తనీయమాయ కళ్యాణకరమైంది. ప్రియమైన నా జాతి సోదరులు కూడా ఈ ఆవర్తనీయమాయలో పడితే వారికి చిరకాల సుఖం శ్రేయస్సు కలుగుతాయి." (లక్ష్మారెడ్డి జె: 1988: పుట - 31) బుద్ధుడు అహింసా సిద్ధాంత ప్రచారకుడే కాదు, అయన పెద్ద యోగి అందుకే శంకరాచార్యులు ఆయన్ని "యోగినాం చక్రవర్తి " (యోగుల్లో చక్రవర్తి లాంటి వాడు) అన్నారు. తాత్త్విక ప్రపంచంలో పెద్ద తత్త్వశాస్త్రానికి అయన ప్రవక్త బుద్ధునికి ప్రపంచ దేశాలలో "భైషజ్య గురువు" (లక్ష్మారెడ్డి జె. 1988,పుట - 72) అనే పేరు కూడా ఉంది. చైనా, టిబెట్టు, జపాన్ మొదలైన దేశాలలో భైష్యజ్యగురువు పేరుతో ప్రత్యేకమైన విగ్రహాలున్నాయి. ఆ విగ్రహంలో ఒక చేతిలో వైద్యానికి ప్రతీకగా రోగ నివారణ 'హర్రాఫలం' వుంటుంది. ప్రజల శారీరక వ్యాధుల్ని నివారించే బుద్ధుని ఈ రూపం వేర్వేరు దేశాల్లో కాలాల్లో ఎంతో మందిని ప్రభావితం చేసింది. మానసిక వ్యాధులు, చింతలు తొలగించటానికి ముందు శరీర వ్యాధులు బాధలపై దృష్టి పెట్టాడు. బుద్ధుడు బైషజ్యరూపం అందరికంటే ముందు అశోకుణ్ణి ప్రభావితం చేసింది. ఆయన ప్రజల కోసం పశువుల ఆరోగ్యం కోసం, మరియు వైద్యశాలలు కట్టించాడు. ఔషధాలు, మూలికలు మనదేశప్రజలకే గాక గ్రీకు దేశం వరకు పంపించాడు (లక్ష్మారెడ్డి జె: 1988 :పుట - 74).

భైషజ్య గురువు రూపంతో ప్రభావితుడైన జయవర్మ తన రాజ్యంలో బంగాళాఖాతం వరకు

సువిశాలమైన వైద్యశాలలు నిర్మించాడు. ఇతడు కట్టించిన వాటిలో 81,640 మంది స్త్రీలు, పురుషులు పని చేసేవారు. ఆరోగ్యశాలలో పరిశీలిస్తే " వివిధ ప్రాంతాలలో 117 ఆరోగ్యశాలలు, 698 ఔషధాలయాలు ఉండేవి. వీటి ఖర్చుల కోసం 838 గ్రామాలుండేవని, ప్రభుత్వ ధాన్యాగారం నుండి ధాన్యమేగాక తేనె, కొవ్వొత్తులు, ఇంగువ, రెండు రకాల కర్పూరాలు, యాలకులు, శొంఠి ఇచ్చేవారు. 1960 మందుల పెట్టెలు చిన్నవి, పెద్దవి ఉండేవని తెలుస్తుంది (లక్ష్మారెడ్డి జె. 1988,పుట - 73). ఇలా బుద్ధుని ఆదర్శంగా తీసుకున్న రాజులు ప్రజలకు సేవలు చేసారు. బుద్ధునికి ఆ కాలంలో వైద్య శాస్త్ర పరిజ్ఞానం అధికంగా ఉండేది. ఆ జ్ఞానాన్ని శిష్యుల్లో ప్రచారం చేయటం అవసరమని బుద్ధుడు భావించాడు. చివరికిది ప్రతి బౌద్ధ విహారం, ప్రతిమఠం చికిత్సకు నిలయంగా మారింది. బౌద్ధ గ్రంథమైన వినయపిటకంలో 'భైషజ్య స్కంధం' వగ్గ-6 అనే పూర్తి అధ్యాయం ఉంది. ఈ విధంగా బుద్ధుడు 'భైషజ్య గురువు' పేరు సార్థకం చేసుకున్నాడు.

భారతదేశంలో అనేక రంగాలలో మార్పుకు బౌద్ధమతం కారణమైంది. ధార్మికరంగంలో బుద్ధుని అనుయాయులు వారి మానసిక శక్తులు వికసింపజేసుకోవటానికి చాలా ప్రాధానత్యనిచ్చారు. దాని కోసం 'ధ్యానం', 'యోగం', సహాయం తీసుకున్నారు. భాష కళల విషయంలో ఉదారత చూపించారు. సామాజిక రంగంలో అసమానతలు తొలగించి సమానత స్థాపించడానికి ప్రయత్నించారు. కులాల్ని వ్యతిరేకించారు. బ్రాహ్మణుల్ని తక్కువ జాతి వారిని ఏబేధం లేకుండా భిక్షుని భిక్షువులుగా చేర్చుకున్నారు. రాజకీయ రంగంలో మార్పుకు ప్రయత్నించారు. ముఖ్యంగా భిక్షు-భిక్షుణిల సంఘంలో సంపూర్ణ సామ్యవాదానికి స్థానం కల్పించారు. బుద్ధుడు వ్యక్తి కంటే సంఘానికి ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చాడు. బుద్ధుణ్ణి పెంచి పెద్ద చేసిన తల్లి ప్రజాపతి గౌతమి బుద్ధుని కోసం ఒక చీవరాన్ని తానే స్వయంగా ఒడికి, నేసి బుద్ధునికి అర్పిస్తే అప్పుడు బుద్ధుడు "నీవు దీన్ని సంఘానికివ్వడం బాగుంటుంది నేను ఒక వ్యక్తినే. వ్యక్తికిచ్చిన దానం కంటే సంఘానికిచ్చిన దానం ఎక్కువ పుణ్యం చేకూరుస్తుంది" అని దాన్ని సంఘానికే దానంగా ఇప్పించాడు (లక్ష్మారెడ్డి జె. 1988,పుట - 126)

## 1.9 బౌద్ధమత పతనానికి కారణాలు:

భారతదేశంలో బౌద్ధమతం 1500 సం॥ల పాటు ఉన్నత స్థితిలో కొనసాగి అనేక మంది రాజుల చేత ఆదరించబడి అనేక మంది తాత్త్వికుల్ని, కళాకారుల్ని, మేధావుల్ని సృష్టించిన ఈ మతం భారతదేశంలో దాని మూలాల్ని కోల్పోయింది, భారతీయులు బుద్ధుడి పేరే మరచిపోయేవిధంగా మారిపోయింది. ఆదరించే

చక్రవర్తులు కరువయ్యారు. ఈ కాలం నాటికి పుష్యమిత్రుడు చివరి బౌద్ధరాజైన హర్షవర్ధనుడు మొదలైన వారు పదవులు కోల్పోయి వారి ఆస్థానాల్లో బ్రాహ్మణపాలకులు రాజ్యాధిపత్యం స్వీకరించారు. శశాంకుడు బ్రాహ్మణకులానికి చెందిన వాడు, శైవ మాతాభిమాని మత ద్వేషంతో బోధివృక్షాన్ని నాశనం చేశాడు. (లక్ష్మీనరసు పి, 1976, పుట -107). మూలంగా రాజకీయ వైఫల్యం ఇలా బౌద్ధ చిహ్నాలుకూడా నాశనమయ్యాయి. ఇది బౌద్ధ మతానికి పెద్ద అవరోధమయ్యింది. బౌద్ధమతంలోని కుల రహిత సమాజం కొంతమంది ప్రయోజనాలకు ఆటంకంగా తయారయ్యింది. ముఖ్యంగా సమాజంలో ఉన్నత స్థానం పొందిన కులం వర్గం యొక్క ఆధిపత్యం పోయే సరికి మరలా వారు పుంజుకుని సమాజం మీద ఆధిపత్యం సంపాదించి బౌద్ధమత బోధనల్ని వక్రీకరించి విమర్శించారు.

బౌద్ధం బోధించిన అహింసాతత్వాన్ని హిందూమతంలో అనుసరించటం జరిగింది. బౌద్ధంలోని సంఘ నమూనాలు కూడా హిందూమతం అనుసరించి అవి తనవైనవిగా ప్రచారం చేసుకుంది. బుద్ధుణ్ణి పురాణపురుషుడిగా ప్రచారం చేసుకుంది. శుదోధనుని కుమారుడిగా విష్ణుమూర్తి జన్మించినట్లు ఈ అవతారంలో అతని పేరు 'బుద్ధుడని' 'వర్షపురాణం' వివరించినట్లు ఇంకా లింగపురాణంతో పాటు శైవ గ్రంథాలు బుద్ధుని అవతార పురుషుడిగా వర్ణించాయని ఇటువంటి పరిస్థితుల్లో వైదిక మతం రాజరిక వ్యవస్థపై పట్టు సాధించింది. ఇక బౌద్ధమత ప్రాధాన్యత తగ్గింది. బౌద్ధబిక్షువులు, ఉపాసకులు వారి మతంతో తూర్పు ఆసియా దేశాలకు వలసవెళ్ళాల్సిన పరిస్థితి దాపురించింది. ఇటువంటి సమయంలో బుద్ధుని శిష్యులు, అనుచరులు అనుసరించిన పద్ధతులు కూడా బౌద్ధమత పతనానికి దారి తీసాయి. ఇక్కడ స్వామి వివేకానందుడు బౌద్ధమత పతనానికి కారణాలు వివరిస్తూ ఇలా అన్నారు. 'Buddhism had to die a natural death in india as the desciples of Buddha took away from the eternal God" (Ahir D.C 1996 Page 6). బౌద్ధమత సన్యాసుల్లో సంఘ జీవనం పట్ల ఆసక్తి లేకపోవటం, ఆచారాలు పద్ధతులు పాటించక పోగా హిందూమత పద్ధతిలో దైవ, దేవతారాధన పాటించటం మొదలైన అంశాలన్నీ బౌద్ధమత పతనానికి కారణాలయ్యాయి. ఇటువంటి పరిస్థితి భారతదేశంలో పాటు ఆంధ్ర ప్రాంతంలో కూడా దాపురించింది. శృంగులు, శాతవాహన వంశాల పాలనా కాలంలో వైదిక ధర్మోద్ధరణ ఉద్యమం విజృంభించింది. తరువాత ఆంధ్రా ప్రాంతాన్ని పాలించిన 'ఇక్ష్వాకులు' శైవ మతాభిమానులు పల్లవుల కాలంలో పాశుపత, కాలాముఖి ఆదిగాగల 'వీరశైవం' బలమై బౌద్ధమతాభిమానుల్ని హింసించింది. ఈ పరిస్థితుల్లో బౌద్ధులకు మాతృదేశం కంటే తూర్పు దేశాల్లో ఆదరాభిమానాలు లభించాయి. ఫలితంగా వీరు పలసపోయారు. భారతీయ ఆంధ్రా బౌద్ధమత సంస్కృతులు బర్మా, మలయా, ఇండోచైనా,

ఇండోనేషియా, సింహళం, మొదలైన మధ్య ఆసియా దేశాలకు ఆచారాల్ని పంచిపెట్టాయి. " ఈ దేశం నుండి బౌద్ధాన్ని తరిమేసి భారతదేశం ఆత్మహత్యకు పాల్పడింది." (వెంకటరెడ్డి అన్నపరెడ్డి, 2012, పుట. 4) అంటూ గురజాడ అప్పారావు చెప్పిన మాటలు స్మరించుకోవటం ఎంతైనా అవసరం.

## 1.10 భారతదేశంలో బౌద్ధమత పునర్వికాసం :

భారతదేశంలో నామమాత్రపు ఛాయలు కూడా లేని బౌద్ధానికి మరలా పూర్వ వైభవం తేవడానికి ప్రయత్నించిన వారిలో మొదటి వారు 'అనాగరిక ధర్మపాలుడనే" సింహళ భిక్కు, అసలు పేరు (డేవిడ్ హెవాలి తార్లే) 1891 సంవత్సరంలో భారతదేశంలో " బుద్ధగయ మహాబోధి సొసైటీ" మరియు 1892 లో 'మహాబోధి జర్నల్ ' స్థాపించి బౌద్ధ మత పునర్జీవానికి బీజాలు నాటారు. 1893 లో చికాగోలో ప్రపంచ మత సమ్మేళన మహాసభల్లో " బుద్ధునికి ఋణపడ్డ ప్రపంచం " అనే అంశం మీద ప్రసంగించి ప్రపంచ ఖ్యాతి పొందారు. ఆయన అశితోష్ ముఖర్జీ సహకారంతో కలకత్తా విశ్వవిద్యాలయంలో పాళీ భాషాధ్యయనం ప్రారంభించారు. ఆ తరువాత చెప్పుకోదగ్గ వారు 'ధర్మానంద కోశాంభి' 'రాహుల్ సాంకృత్యాయన్' , 'జగతీశ్ కాశ్యప్' మొదలైన వారు పాళీ భాషలోని బౌద్ధ సాహిత్యాన్ని అనువదించి ప్రజలకు అందుబాటులోకి తెచ్చారు. భారతదేశంలో అధునిక మేధావులైన 'డా॥బి.ఆర్.అంబేద్కర్', 'వివేకానందుడు', 'గాంధీజీ ', 'సర్వేపల్లి రాధాకృష్ణన్ ', 'కుమారస్వామి ', ఆనంద్‌కెంటీష్' మొదలైన వారు అందరూ బౌద్ధ మతస్థులు కాకపోయినా బౌద్ధ ధర్మాన్ని అంగీకరించకపోయినా బుద్ధుని కీర్తించి శాంతి, అహింస, కరుణ, మైత్రి, వర్ణవ్యవస్థ నిరాకరణ మొదలైన అంశాల్ని ప్రచారం చేసి నేటి సమాజానికి బౌద్ధమత అవసరం తెలియజేశారు. మహాత్మాగాంధీ బౌద్ధమత అహింసాసిద్ధాంతాన్ని జీర్ణించుకొని మరో బుద్ధుడయ్యాడు. అంబేద్కర్ బౌద్ధ మతాన్ని స్వీకరించి బౌద్ధమత సిద్ధాంతాల వ్యాప్తికి ఎంతో కృషిచేశాడు. దీన్ని రాజకీయ, సిద్ధాంతిక ఉద్యమంగా కొనసాగించాడు.

నేటి వేగవంతమైన ఆధునిక సమాజానికి బౌద్ధం చాలా అవసరం. సమాజం సుఖ శాంతులతో ఉండాలంటే మానవులు తమను ఎలా మార్చుకోవాలో బౌద్ధం వివరిస్తుంది.

" చరథ భిక్ఖవే చారికం బహుజనహితాయ,

బహుజన సుఖాయ, లోకాను కంపాయ,

అర్థాయ, హితాయ, సుఖాయ,

దేవ మనుస్సానామ్ " అని బుద్ధుడు అన్నాడు. ( వెంకటేశ్వరరెడ్డి అన్నపరెడ్డి. 2006. పుట - 181 )

ప్రజలెలా జీవించాలి, రాజు లేదా ప్రభుత్వాలు ఎలా ఉండాలో ఆనాడే బుద్ధుడు వివరంగా చెప్పాడు. ప్రజల ఆర్థిక పరిస్థితి మెరుగుపడాలంటే, “మీ రాజ్యంలో వుంటూ పంటలు పండించే వారికి పశుపోషణ చేసేవారికి, ధాన్యాన్ని, పశుదాణాను పంచండి, ఉద్యోగులకు సరియైన జీతభత్యాలు ఇవ్వండి, వ్యాపారులకి పెట్టుబడి పెట్టండి, మీకు ఆదాయం పెరుగుతుంది, దేశం సుభిక్షంగా వుంటుంది, ప్రజలు పిల్లాపాపలతో కేరింతలు కొడుతూ వుంటారు. వారు ఎప్పుడూ ఇళ్ళకు తలుపులు వేసుకోవలసిన పని ఉండదు అని రాజ పురోహితునికి బుద్ధుడు సలహాఇచ్చాడు. ఆయన ఆయుధాల తయారీ, జూదం లాంటి వ్యాపారాలు నిరసించాడు. గృహస్థులు సుఖంగా వుండాలంటే నాలుగు శీల లక్షణాలు కలిగివుండాలి అన్నాడు. అవి

1. నైతిక, ఆధ్యాత్మిక, బౌద్ధిక విలువల మీద విశ్వాసం వుండాలి.
2. పంచశీల పాటించాలి.
3. త్యాగగుణంతో ఉదారంగా వ్యవహరించాలి.
4. దు:ఖాన్ని పరిహరించి నిర్వాణానికి చేరే ప్రజ్ఞ ఉండాలి.

సంపాదించిన ఆదాయంలో నాల్గవ వంతు దినసరి ఖర్చులకు, సగం తన వ్యాపారంలో పెట్టుబడికి, మిగతా నాలుగో వంతు భావి అవసరాల కోసం దాచిపెట్టాలని ‘సిగాలుడనే యువకునికి బుద్ధుడు సలహా ఇచ్చాడు. బౌద్ధం ఏ రకమైన హింసను అంగీకరించదు. సామాజిక సంబంధాల గురించి బుద్ధుడు ‘అరియ వినయం’లో వివరించాడు. ఈ విధంగా నేటి ఆధునిక సామాజిక జీవనం సరైన మార్గంలో నడవాలంటే బౌద్ధం అవసరం ఎంతైనా ఉంది.

-:o:-

# 2. తెలుగు, ఇంగ్లీషు సాహిత్యాలపై బౌద్ధమత ప్రభావం

## 2.1 భారతీయసాహిత్యంపై బౌద్ధమత ప్రభావం :

ప్రాచీన భారతీయ సంస్కృతి, సాహిత్యం రాజకీయ, సాంఘిక, మత రంగాల మీద బౌద్ధమత ప్రభావం అధికంగా ఉండేది. తరువాత కాలంలో అనేక శతాబ్దాల పాటు భారతదేశంలో బౌద్ధమతం తన ఉనికిని కోల్పోయి మరలా ఆధునిక కాలంలో బౌద్ధమత పునర్జీవనం ప్రారంభమైంది (చంద్రశేఖర్ డి, 2009, పుట 32). సాహిత్యంలో బౌద్ధ ఇతివృత్త స్వీకరణకు బౌద్ధమత పునర్జీవనమే ప్రధాన కారణమని చెప్పవచ్చు. ఈ పునర్జీవనం సమాజంలో అనేక మార్పులకు కారణమైంది. బౌద్ధ మత విలువలైన అహింస, త్యాగం, కరుణల్ని జీర్ణించుకొని గాంధీజీ వాటిని ప్రచారం చేయడం, స్వేచ్ఛాస్వాతంత్ర్యాలపై ప్రజలకు ఆసక్తి కలగటం, మానవతావాద విలువలకు ప్రాధాన్యత, వర్ణవ్యవస్థపై నిరసన భావం, భారతదేశంలో స్వాతంత్ర్యపోరాటాలు మొదలవటం, తెలుగు సాహిత్యం మీద ఆంగ్ల సాహిత్య ప్రభావం, శాస్త్ర, సాంకేతికాభివృద్ధితో ప్రజల జీవన విధానంలో వచ్చిన మార్పులు, సాహిత్యంలో నూతన ప్రక్రియలు నూతన మార్పులు సంతరించుకోవడం, కవి కావ్యవస్తువుల్ని స్వీకరించే స్వేచ్ఛ కలిగి ఉండటం మొదలైన సంఘటనలు పునర్జీవనానికి ఎంతో ఉపకరించాయి. ఎడ్విన్ ఆర్నాల్డ్ వ్రాసిన ఆసియజ్యోతి కావ్యం ("Light of Asia") మూలంగా పాశ్చాత్య దేశాల్లో బౌద్ధమతంపై చర్చలు, భారతీయుల గొప్పతనం ప్రపంచదేశాలలో ప్రచారం కావడం, వివేకానందుడు ప్రపంచ వేదిక మీద బౌద్ధమతం, మరియు హిందూమత గొప్పతనాన్ని ప్రచారం చేయడం మొదలైన అంశాలన్నీ భారతీయ సాహిత్యంలో బౌద్ధ ఇతివృత్తాలు, రచనలు వ్రాయడానికి కారణమైనాయి.

## 2.2 భారతదేశంలో బౌద్ధ పునర్జీవానికి పాశ్చాత్యుల కృషి :

భారతీయ భాషా సాహిత్యాలలో బౌద్ధ ఇతివృత్తాలతో రచయితల ముందుకు రావటానికి చాలా కృషి జరిగింది. దీనిలో పాశ్చాత్యుల కృషి ప్రశంసనీయమైంది. ఈ కోవకు చెందిన వారిలో మొదటివాడు అలెగ్జాండర్ కోమాడి కోరోస్ 1879 సం॥లో మధ్య ఆసియాలో తన పూర్వికుల గురించి తెలుసుకోవడానికి వెళ్ళి టిబెట్ బౌద్ధ అధ్యయనానికి పూనుకున్నాడు. ఆ తరువాత చెప్పుకోదగ్గ వారు యూజిన్, బర్నోఫ్ చార్లెస్ లాసిన్‌లు వీరు బౌద్ధుల పవిత్ర భాష "పాళీ" అనే విషయాన్ని గ్రహించి అధ్యయనం చేశారు. 19 శతాబ్ది ఉత్తరార్ధంలో బ్రిటీష్, జర్మన్ పండితులు తమ దృష్టిని బౌద్ధసాహిత్యం పై మరల్చి పరిశోధనలు

చేసారు. లండన్‌లో రైస్ డేవిడ్స్ (1843-1922) ఆధ్వర్యంలో "పాళి టెక్స్ట్ సొసైటీని" స్థాపించారు. వీరు రచించిన " Buddhist India " గ్రంథమే మొట్టమొదట బుద్ధుణ్ణి యూరోపియన్ ప్రపంచానికి పరిచయం చేసి, ప్రాచీన భారతదేశాన్ని హిందూ మతేతర దృక్పథంతో ఆవిష్కరించింది. (ఐలయ్య కంచ 2003, పుట-38) బుద్ధుణ్ణి నూతన దృక్పథంతోఆవిష్కరించిన మరో రచన గోల్డెన్ బెర్గ్ వ్రాసిన "Buddha : His Life, His doctrine His order" ఇది బుద్ధుని, జీవిత చరిత్రకు సంబంధించింది. బుద్ధుని ఆలోచనల రూపురేఖల్ని యూరోపియన్ ప్రపంచానికి పరిచయం చేసింది. రాక్‌హిల్ వ్రాసిన "ది లైఫ్ ది బుద్ధా అండ్ ద ఎర్లీ హిస్టరీ ఆఫ్ ఆర్డర్" అనే పుస్తకం బుద్ధుని భావజాలాల్ని బ్రాహ్మణేతర ధృక్పథంతో పరిశీలించింది. 'మిసెస్ రైస్ డేవిడ్స్' "అవుట్ లైన్స్ ఆఫ్ బుద్ధిజం" ను అద్భుతమైన శైలిలో వ్రాశారు. ఈ గ్రంథాన్ని యూరోపియన్ దేశ ప్రజలతో పాటు మనం కూడా బౌద్ధ సాహిత్యాన్ని అర్థం చేసుకోవటానికి తోడ్పడుతుంది. ఈ గ్రంథాన్ని అధ్యయనం చేసిన పాశ్చాత్యులకు బౌద్ధమతం, క్రైస్తవమతానికి మరో ప్రత్యమ్నాయంగా తోచింది ("It appeared to nineteenth - century Western Philosophers as a better alternative to christianity- " Subba Rao M 2007, ED, page - 156). అప్పటి నుండి బౌద్ధ గ్రంథాలన్ని అధ్యయనం చేసిన పాశ్చాత్యులు సిల్వెన్ లెవి (1863-1933) అనేక గ్రంథాలు అనువదించి వెలుగులోనికి తెచ్చాడు. "వింశతి", "త్రింసిక" అనే గ్రంథాలకు సంపాదకత్వం వహించాడు. ఇతని శిష్యుడు తాసిన్ (1867-1938) "అభిదమ్మపిటకం " మీద కృషిచేసాడు. రష్యాలో జె.మినయేల్, ఫిడోర్ స్టేచర్ బట్స్కీ, హెర్మన్ ఓల్డెన్ బర్గులు బౌద్ధమత తత్వం మీద ఎంతో కృషి చేసారు. ఎడ్వర్డు కోంజ్ తన జీవితం మొత్తం "ప్రజ్ఞాపారమిత" అనువాదానికే ధార పోశాడు. ఇత్సింగ్ (Nietzsche) తన Wille zur Macht లో బౌద్ధమత గొప్పతనం గురించి ఇలా అన్నారు. "Buddusim is a hundred times more realistic than Christianity. It has inherited the cool and objective attitude of looking at problems. It arises after centuries of philosophical movement, the concept, ' God' was already done away with, when it arose." (Subba Rao M (Ed) 2007 - page 156) అనంతర కాలంలో పాశ్చాత్యదేశాల నుండి వచ్చినవారు బౌద్ధ భిక్షువులుగా మారటం ప్రారంభమైంది. అలా మారిన వారిలో మొదటివారు 'Allen Bennet' (1872-1923). బౌద్ధ సన్యాసం స్వీకరించి, 'ఆనందమైతేయ'గా తన పేరును మార్చుకున్నారు. ఈయన బుద్ధిస్టు సొసైటీ ఆఫ్ బ్రిటన్ అండ్ ఐస్‌లాండ్ (Buddhist society of Britain and Ice Land) అనే సంస్థను 1907 సంవత్సరంలో స్థాపించి బౌద్ధమత వ్యాప్తికి కృషి చేశారు. మరో పాశ్చాత్య భిక్కు న్యానతిలోక (Nyanatiloka) మరియు అతని శిష్యుడు న్యానపోనిక (Nynaponika) లు బౌద్ధ పాళీగ్రంథాల్ని

అనువదించారు. వీరి శిష్యుడు న్యానమోలి (Nynamoli) న్యానపోనిక పనుల్ని కొనసాగించారు. వీరు జర్మనీ దేశంలో బౌద్ధ మత వ్యాప్తికి విశేషంగా కృషి చేశారు.

భారతదేశంలో బౌద్ధమత పునర్వికాసానికి మూల పురుషునిగా అనాగరికధర్మపాలుని చెప్పవచ్చు. ఈయన 1891 మే 31న స్థాపించిన 'మహాబోధి' సొసైటీతో భారతదేశంలో బౌద్ధ మత పునర్వికాసం ఆరంభమైంది. దీనికి అనుబంధంగా మహాబోధి జర్నల్‌ను కూడా స్థాపించారు. బుద్ధగయలోని దేవాలయం బౌద్ధుల యజమాన్యంలోకి వచ్చేట్టు పోరాటం చేసి సఫలీకృతుడైనాడు. దేశంలో అనేక బౌద్ధ కేంద్రాలను ఏర్పాటు చేశాడు. భారతదేశంలో బౌద్ధమత పునరుద్ధరణకు కృషిచేసిన వారిలో 'మహావీరస్వామి' అనే శ్రీలంక భిక్కు, బుద్ధుడు నిర్యాణం పొందిన కుసీనారలో 1862 వ సంవత్సరంలో 'ధర్మశాల' స్థాపించాడు. ఇతని శిష్యుడే చంద్రమణిమహాదేరా (అంబేద్కర్‌కు బౌద్ధ దీక్ష ఇచ్చినవాడు). ఈ కోవలో తరువాత చెప్పుకోదగ్గవ్యక్తి 'ధర్మానంద కోశాంబి' శ్రీలంక మహాస్థవిరుడు. పాళీ బౌద్ధ గ్రంథాల్ని అధ్యయనం చేసి 1902 ఉపసంపద తీసుకొన్నాడు. వీరంతా మొదటి తరానికి చెందిన బౌద్ధ పండితులు.

రాహుల్ సాంకృత్యాయన్, కౌసల్యాయన్, జగదీశ్ కాశ్యప్‌లనే పండిత త్రయం రెండో తరానికి చెందిన బౌద్ధపండితులు. బౌద్ధంలో వీరిని ఆకర్షించిన అంశాలు రెండు. అవి హేతువాదం, సమతావాదం అనేవాటిని అని చెప్పుకొన్నారు. మార్క్సిస్టు అయిన కేథార్‌నాథ్‌పాండే బౌద్ధమతాన్ని స్వీకరించి - రాహుల్ సాంకృత్యాయన్ గా పేరు మార్చుకొన్నాడు. ఇతడు 'బుద్ధుని జీవితం', "టిబెట్‌లో బౌద్ధం" అనే నవలలు రాశాడు. హిందీలోకి అనేక గ్రంథాలు అనువదించాడు. ఈయన మొత్తం 150 పుస్తకాలవరకు వ్రాసారు. సాంకృత్యాయన్ మూలంగా బౌద్ధమతం వైపు ఆకర్షితుడైన మిత్రుడు జగదీష్‌కాశ్యప్. నలందా విశ్వవిద్యాలయాన్ని పునరుద్ధరించాలనే రాహుల్ కలల్ని కాశ్యప్ నిజం చేశాడు. ఈ త్రయంలో తరువాతివాడు ఆనంద కౌశల్యాయన్ 60కి పైగా పుస్తకాలు వ్రాసి, జాతక కథలు హిందీలోకి అనువదించాడు. అంబేద్కర్ మరణం తరువాత బొంబాయిలో లక్షమందిని బౌద్ధులుగా మార్చాడు.

భారతదేశంలో బౌద్ధమతవ్యాప్తికి కృషిచేసిన వారిలో చెప్పుకోదగ్గవారుDr. B.R.అంబేద్కర్ . ఛాందస హిందూ అస్పృశ్యత నుండి దళితుల్ని రక్షించడానికి బౌద్ధం స్వీకరించాడు. 20 సంవత్సరాలు బౌద్ధాన్ని అధ్యయనం చేసి బౌద్ధ దీక్ష తీసుకొన్నాడు. మంచి జీవితానికి కావలసిన ప్రజ్ఞ, కరుణ, సమతలు బౌద్ధం బోధిస్తుందని చెప్పారు. బౌద్ధమతం పై ఈయన వ్రాసిన"The Buddha and his Dhamma" అనే గొప్పగ్రంథం ప్రసిద్ధమైంది.

భారతదేశంలోనే గాక ప్రపంచానికి బౌద్ధమత గొప్పతనాన్ని చాటిచెప్పిన మరికొందరిలో ఆనంద కెంటిష్ కుమారస్వామి, వివేకానందుడు, కాణె, సర్వేపల్లి రాధాకృష్ణన్, అరబిందో లాంటి వారు బౌద్ధ మతం గూర్చి ప్రచారం చేశారు. ఇటువంటి మహానుభావులు బౌద్ధమత గొప్పతనం వివరిస్తూఉంటే భారతీయుల మనస్సు బౌద్ధమతం వైపు ఆకర్షించింది. అప్పటినుండి భారతీయ సాహిత్యంలో బౌద్ధ ఇతివృత్తాలు పుట్టుకొచ్చాయి. ఇటువంటి మానవీయమతం 14వ శతాబ్ధిలో అంతరార్ధమై 6 శతాబ్దాలపాటు కనుమరుగై 20వ శతాబ్దిలో లౌకికవాదం, వ్యక్తివాదం, ప్రజాస్వామ్యం, కమ్యూనిజం, సోషలిజం లాంటి పాశ్చాత్య భావజాల ప్రభావంతో మరలా కన్పించింది. యన్. కృష్ణస్వామి అయ్యంగార్, వి. రామచంద్రదీక్షితార్, హెచ్.ఆర్. రంగస్వామి, టి.ఆర్. రామచంద్రన్, కె.ఆర్. సుబ్రహ్మణ్యమ్, బి.యస్.యల్. హనుమంతరావు, ఆచార్య లక్ష్మీనరసులు దక్షిణ భారతదేశంలో బౌద్ధమత పునర్వికాసానికి, అభివృద్ధికి ఎంతో కృషిచేసారు.

## 2.3 భారతీయ ఆంగ్ల సాహిత్యంపై బౌద్ధమత ప్రభావం:

భారతదేశంలో బౌద్ధసాహిత్య పునర్జీవనానికి ప్రధానంగా రెండు కారణాలు చెప్పవచ్చు. ఒకటి బౌద్ధమతం మానవీయ విలువలకు ప్రాధాన్యత ఇచ్చే ఆచరణాత్మక మతం. రెండవది సాహిత్యం, కళలపై పాశ్చాత్యుల ప్రభావం వల్ల బౌద్ధ సాహిత్యానికి గుర్తింపు రావటం. ఎడ్విన్ ఆర్నాల్డ్ వ్రాసిన 'లైట్ ఆఫ్ ఆసియా' కావ్యానికి విశేషమైన ఆదరణ గుర్తింపు రావడంతో పాశ్చాత్యదేశాలతో పాటు భారత దేశంలో కూడా కావ్యరచన వ్యాసంగాన్ని కొనసాగించారు. భారతదేశ భాషా సాహిత్యాలన్నింటిలో 'లైట్ ఆఫ్ ఆసియా' ఈ కావ్యానికి అనువాదాలు, అనుసరణలు వచ్చాయి. భారతదేశంలో పశ్చిమాన సింధి భాష నుండి తూర్పున అస్సాం భాష వరకు, ఉత్తరాన పంజాబి నుండి దక్షిణాన మళయాళం వరకు అన్ని భాషల్లో ఈ రచన ప్రభావం కన్పిస్తుంది. (Naresh Kumar Das. 2007, Page -XVII)

ఉదాహరణకు తమిళంలో తేచ్చివినాయకం పిళ్లై- 'ఆసియా జ్యోతి' హిందీలో 'రామచంద్ర శుక్ల బుద్ధచరిత్', మళయాళంలో 'కుమరన్ ఆసాన్ బుద్ధచరితం', బెంగాల్ లో 'గిరీష్‌చంద్రఘోష్ బుద్ధదేవచరిత్', కన్నడంలో 'బి.అశ్వత్ నారాయణశాస్త్రి బుద్ధావతార' మొదలైన రచనలు 'ఆర్నాల్డ్ లైట్ ఆఫ్ ఆసియా' ప్రభావంతో వచ్చిన రచనలే. భారతదేశంలో బౌద్ధసాహిత్యానికి మూల గ్రంథంగా అశ్వఘోషుని బుద్ధచరిత చెప్పుకోవచ్చు.(Naresh Kumar Das. 2007, Page -XVII) తరువాత ప్రాచీన గ్రంథం 'మణిమేఖలై'. తమిళంలో దీనిని చిత్తలైచిత్తనార్ వ్రాశారు. మరియు కుమరన్ ఆగ్యాన్ వ్రాసిన చండాల భిక్షుని, మరియు కరుణ మొదలైనవి ప్రాచీన బౌద్ధ కావ్యాలున్నాయి.

భారతీయ ఆంగ్ల సాహిత్యానికి 200 సంవత్సరాల చరిత్ర ఉన్నా ప్రయోగాత్మక రచనలు 20వ శతాబ్దపు ఉత్తరార్థంలోనే కన్పిస్తున్నాయి. మొదటి తరం రచయితలు ఆంగ్ల సాహిత్యంలో అంశాల్ని పాశ్చాత్యుల ప్రయోజనం కోసం వారికి అర్థమయ్యే విధంగానే వ్రాసారు. (Naresh Kumar Das. 2007, Page -XVII ) ఈ ప్రయోగంలో భారత, రామాయణ కథలు బాగా ఉపయోగపడ్డాయి. వీటిల్లో తత్వాన్ని ఆధారంగా చేసుకొని అనేక రచనలు భారతీయ ఆంగ్లసాహిత్యంలో వచ్చాయి. ఉదాహరణకు - తోరుదత్ వ్రాసిన "Ancient Ballads and Legends" లో విష్ణుపురాణం, భగవద్గీతలోని అంశాలనే ఆధారంగా పద్యాలు వ్రాశారు.

### 2.3.1 సరోజిని నాయుడు :

భారతీయ ఆంగ్ల సాహిత్యంలో బౌద్ధమత ఇతివృత్తంలో వ్రాసిన మొదటి పద్యం సరోజిని నాయుడి "To, a Buddha Seated on Lotus" (1879-1949) సరోజిని నాయుడు ఉన్నత చదువులకోసం ఇంగ్లాండ్ వెళ్ళినపుడు ఎడ్విన్ ఆర్నాల్డు వ్రాసిన 'లైట్ ఆఫ్ ఆసియా' కావ్యంలోని పద్యాలు ఇంగ్లాండు దేశంలో దాదాపు విద్యావంతులందరి పెదాలమీద నాట్యం చేస్తున్నాయి. బౌద్ధమత సిద్ధాంతాలు మరియు ప్రేమ, దయ, శాంతి మొదలుగా గల అంశాల్ని ఆర్నాల్డు అద్భుతంగా వర్ణించారు. ఆర్నాల్డు కవి భారతదేశంలో ఆంగ్లేయ ఉద్యోగిగా వచ్చి భారతదేశంలోని ధార్మికతత్వాన్ని బాగా అధ్యయనంచేసిన తరువాత భారతీయ జీవన విధానాన్ని వంటపట్టించుకొన్నారు. ఆర్నాల్డు చిత్రించిన బుద్ధుని రూపం ప్రపంచంలో ఎంతో మందిని ప్రభావితం చేసింది. వారిలో సరోజిని నాయుణ్ణి కూడా ఆకట్టుకుని, మనస్సులో గాఢమైన ముద్రవేసింది. దాని ఫలితమే "To a buddha seated on lotus" ఆమె వ్రాసిన పద్యాలలో మేలైన పద్యంగా చెప్పవచ్చు. సరోజిని నాయుడి పద్యాల గొప్పతనం గురించిJames H. Cousins వివరిస్తూ " She is generally charming poet, but it is when she touches the great impersonalities and the deep and permanent elements of life that she rises to a fine power phrase, a clear energy of thought, a luminosity and reserve that reach the level of mastery", ఇంకా సరోజినీ నాయుడు పద్యాలలో కన్పించే లక్షణాల గురించి వివరిస్తూ " Ostensibly of the lord budha but in the accent of vedantic Philosophy, which indeed is as much the basis of Buddism as of hinduism". ( Narendra Kumar Das 2007 Page 290). ఆమె గొప్పకవయిత్రి (Charming Poet) బుద్ధుని జీవితాన్ని చిత్రిస్తూ గాఢమైన శక్తివంతమైన అంశాలు చెప్పింది, స్పష్టమైన ఆలోచనలతో కూడిన బోధకుడిగా బుద్ధుణ్ణి అద్భుతంగా చిత్రించింది. బుద్ధుణ్ణి భారతీయ

వేదాంత తత్త్వానికి వారసునిగా వర్ణించింది. బౌద్ధమతంలో ఎంత వరకు సాధ్యమైతే అంతవరకు హిందూతత్వ భావజాలాన్ని చూపించారు. భారతదేశంలో బుద్ధుని చిత్రాలు, శిల్పాలు చిత్రకారులు చెక్కిన హిందూదేవతల రూపాలతోనే పోల్చారు. సరోజినీనాయుడు తన పద్యం మొదలు పెట్టటంతోనే అనేక వివాదాలు ఎదుర్కొనవలసివచ్చింది. ఒక ప్రక్క రాజకీయంగా అనేక ఇబ్బందులు ఎదుర్కొనవలసివచ్చింది. సాహిత్యపరంగా మానవీయ, విలువలు, ఉద్రేకాలు, భిన్నమైన భావాల సంఘర్షణలతో పాటు మత పరంగా సరోజిని నాయుడు తన ఇంటిలోనే అనేక ఇబ్బందులు ఎదుర్కొన వలసివచ్చింది అయినప్పటికి సరోజిని బుద్ధుని దయాసర్వాపాన్ని అద్భుతంగా వర్ణించారు.

" Lord Buddha, on the lotus - throne
With praying eyes and hands elate
What mystic rapture dost thou own
Immutable and ultimate ?
What peace unravished of our ken
Annihilate from the world of men ?

( Sarojini Naidu, 1917- Page 3)

ఈ పద్యంలో బుద్ధుణ్ణి దేవుడు అని వర్ణించి, పవిత్రమైన కలువ సింహాసనం మీద కూర్చుని కళ్ళుమూసుకొని ప్రార్థిస్తున్నట్లు, చేతులు ప్రార్థనకు అనువుగా పెట్టినట్లు వర్ణించారు. బుద్ధుని చిత్రంలో కళ్ళు, చేతులు చాలా ముఖ్యమైనవి. కాబట్టి వాటి వర్ణనతో ప్రారంభించారు. కొంతమంది దానినే 'ధ్యానముద్ర' అని వర్ణిస్తారు. ధ్యానముద్రలో కుడిచేతిమీద, ఎడమచేయి ఉంచి ధ్యానం చేయడాన్ని 'అభయముద్ర' (Proteation) అంటారు. కుడిచేతిని కుడిభుజం వరకు ఎత్తితే అది 'భూమిస్పర్శ' (Invoking Mother earth) అంటారు . భూమి స్పర్శముద్రలో తన కుడిచేతిని భూమికి తాకిస్తే అది ' ధర్మచక్రప్రవర్తన ముద్ర' (Turning the wheel of law) బౌద్ధసాహిత్యంలో ఈ ముద్రలు చాలా ప్రాముఖ్యమైనవి. అందుచేత సరోజిని ఈ ముద్రలకు ప్రాధాన్యతనిచ్చి వర్ణించారు.

" The wind of change for ever blows
across the tumett of the way "

( Sarojini Naidu, 1917, Page 3)

బుద్ధుని ప్రతిమ పవిత్రతతో నిలిచింది, మానవుని జీవితం అశాశ్వతమని తెలిసికూడా దాని కోసం

ఆరాటపడుతుంటాడు, ప్రతిరోజు మానవునికి కష్టాలు దుఃఖాలు తెస్తున్న జీవితం గురించి కలలుకంటూనే ఉంటాడు. ప్రతీ జీవిని మరణం ఎప్పుడూ వెంటాడుతూనే ఉంటున్నా, జీవన పోరాటం చేస్తూనే ఉంటాడు. సరోజిని నాయుడు బుద్ధుని మానవతావాదిగా నిలిపింది.

" But nought shall conquer or control
The heaven ward hunger of our soul "

( Sarojini Naidu, 1917, Page 4)

జీవితానికి ఒకలక్ష్యం ఉంటుంది. ఆ లక్ష్యం కోసం మానవుడు పోరాడుతూనే ఉంటాడు, మరోలక్ష్యం ఆత్మీయమైంది. ఆ లక్ష్యం స్వర్గాన్ని చేరుకోవాలని కోరుకుంటాడు. ఈ భావాన్ని పద్యం చివరిలో సరోజినీ నాయుడు ఇలా వర్ణించారు.

" The end, elusive and afar
Still lures us with its beckoniny flight,
And all our mortal moments are
A session of the infinite.
How shall we reach great unknown
Nirvana of the Lotus throne ? "

( Sarojini Naidu, 1917, Page 4)

ఈ పాదంలో బుద్ధుని పరినిర్యాణంలోకి మనం ఎలా వెళ్ళాలి అనే ప్రశ్న ఉదయిస్తుంది. జీవుడు అనంతత్వంలోకి ఎలా వెళతాడు ? ఇక తెలియని నిర్యాణం గురించి ఎందుకు అనే ఉద్దేశాన్ని రచయిత్రి వ్యక్తం చేశారు.

సరోజినీనాయుడు ఈ పద్యం రాసేటప్పటికి భారతీయ ఆంగ్ల సాహిత్యంలో వందల అధ్యాయాల పుస్తకాలు పద్యాత్మకంగా వచ్చాయి కానీ బౌద్ధ ఇతి వృత్తంతో రచనలు వచ్చే అవకాశాలు ఉన్నప్పటికీ ఒక్క రచనకూడా రాలేదు. ఎక్కడో ఒకటి అర బౌద్ధమత ప్రస్తావనలు మాత్రమే భారతీయ ఆంగ్లసాహిత్యంలో కన్పించాయి.

**2.3.2 పి.లాల్ :**

P.Lal వ్రాసిన "The deer at Nara" అనే పద్యంలో జపాన్ దేశం బౌద్ధమత శాంతిని నెలకొల్పే

ఉద్యానవనంగా కవి ఈ పద్యంలో వర్ణించారు.

" But these are holy beasts,
Wood's seagulls, or puffs of cloud
Up blue hills in summer,
And there is a shrine nearby
Where the Buddha's eyes are dear
At pool's edge of discovery.
Nara, Memory of grass gracious sullabled
And steps up the shrine and leaflost birds,
Pray for the tourist in a distant land. "

(Lal P , 1977 Page-102 ).

**2.3.3 అచ్చుత బోస్:**

Achut Bose వ్రాసిన నిర్వాణ "Nirvana" అనే పద్యం మనల్ని బౌద్ధతాత్విక లోకాలకు తీసుకుపోతుంది. బుద్ధుని బోధనలు మనల్ని పూర్తిగా వశం చేసుకుంటాయి, జీవన్మరణాల కాల చక్రంలో నిర్యాణం అత్యంత ఆనందదాయకమైందని బోస్ మనల్ని అత్యున్నతమైన ఆ నిర్యాణం వైపుకు తీసుకెళతాడు. ఈ వర్ణనలో వేదాంత మూలాలకు ప్రాధాన్యత ఇచ్చి వర్ణించారు.

" Stay calm, serene in an ageless deathless state
Like a lotus floating on the lake that stir not,
Neither in rain or snow,
Nor in storms that rage over the world of Maya
But calm, still meditate,
Looking at the stars and many suns
That are born and die in this Universe,
Dreaming of time,
That is not time but eternity. "

( Poems : A First Collection of Verse 1984 Page - 9-10 )

బుద్ధుడు బోధించిన సోదర భావాన్ని ఈ పద్యంలో కవి వర్ణించారు. ఇక్కడ ఏ బేధాలు లేకుండా ప్రేమతత్వంలో ఏకమయ్యే లోకం గురించి వివరిస్తున్నాడు. శ్రీలంకలో 'కాండీ' అనే ప్రాంతంలో బుద్ధుని దంతం మీద నిర్మించిన విహార విశేషాల్ని వర్ణించారు. బుద్ధుడి ఆలయ విశేషాలు బౌద్ధసంఘ ప్రచారాల్ని నిజంచేసే ఋజువులుగా కవి వర్ణించాడు. ధ్యాన విశేషాలు కూడా వివరించాడు. బుద్ధుని కరుణ (Compassion) తత్వాన్ని దీనిలో తెలియచేశారు.

" He (the Buddha) constructed
Not vertically into heaven
But horizontally on the earth
A road to Nirvana,
But his road is very trying
For on it more often not,
Appears from the way side grass
A serpent, a limbless devil
Brandishing his tongues of swords.
He gives the swords to the brothers standing hearby
And clandestinely creeps back to the bushes
On the road,
The kandy part of it,
The two quarreling brothers......
The Sinhalese and the Tamilian..........
Threw away the sickles
Meant for cuting corn
And used the serpentine swords
To slash each other's throats."

"The Buddha intevened between the two
And broke his tooth.

Thanks for the basic

Goodness of man

Kandy preserved his tooth in the Vihara".

( Poems : A First Collection of Verse 1984 Page - 29)

దీనిలో ఇద్దరు సోదరులమధ్య తగాదా ఏర్పడినట్లు వర్ణించారు. ఆ సోదరులు తమిళ సోదరులు, శ్రీలంక సోదరులుగా వర్ణించాడు. చివరికి బుద్ధుడు ఆ సోదరుల మధ్యతగవు తీర్చే సందర్భంలో బుద్ధుని దంతం ఊడిపోయిందని దాని మీద కాండీలో దంత విహారం నిర్మించబడిందని వర్ణించారు.

**2.3.4 కె.ఆర్. శ్రీనివాస అయ్యంగార్ :**

కె.ఆర్. శ్రీనివాస అయ్యంగార్ వ్రాసిన " The Incar nations " అనే ఆంగ్ల పద్యంలో బుద్ధుని అవతార పురుషునిగా చిత్రించారు. బుద్ధుడు శ్రీకృష్ణ అవతారమని, ఈ జన్మలో లోకంలో ఉన్న అన్ని చెడుల్ని పోగొట్టి అసత్యంతో పోరాడి ధర్మాన్ని నిలపటం కోసం పుట్టిన అవతారం బుద్ధుడని వర్ణించారు. బుద్ధుడు బోధివృక్షం క్రింద తపస్సు చేసుకోవటం స్వేచ్ఛకోసమేనని, కరుణామయుడైన బుద్ధుని హృదయం వ్యక్తిగత నిర్యాణాన్ని నిరసించినట్లు వర్ణించారు.

" He had won enfranchisement for himself,

But the vast mass` of mankind

Had to be redeemed too, and this called for

An untiring ministry. "

(Naresh Kumar Das. 2007,Page 75)

బుద్ధుడు మనోవికాసం పొందిన తరువాత మానవాళికి తన జ్ఞానం అందించడానికి అవిశ్రాంతంగా తిరుగుతూ 'మానవ జాతికున్న జాడ్యాన్ని, పుండ్లు పోగొట్టడం కొరకు బోధిస్తూ వెళ్ళాడని' కవి వివరించారు.

" And he taught too that both self indulgence

And ascetic Refusal

Were wrong, and pleaded for the Middle Way,

The only Eight Splendored path.

The Grand Trunk Road to the goal of Moksha,

Liberation, Nirvana,

Opting out of the unending cycle

Of birth, death and birth again.

This road is paved with the rare ensemble

Of right faith, aspiration

Right speech, conduct, livelihood and effort

Right thinking and transcendence "

(Naresh Kumar Das. 2007,Page 75)

శ్రీనివాస అయ్యంగారు బుద్ధుడు చెప్పిన మధ్యేమార్గాన్ని చక్కగా వర్ణించారు. చావు పుట్టుకలనే ఈ చక్రంలో నుండి బయటపడి మోక్షం పొందాలంటే అష్టాంగ మార్గం ఒక్కటే మార్గం అని బౌద్ధమతసారాన్ని తెలియచేస్తూ రచించారు.

## 2.4 భారతీయ ఆంగ్ల సాహిత్యంలో బౌద్ధ ఇతివృత్తంతో వచ్చిన నాటకాలు:

భారతీయ ఆంగ్ల సాహిత్యంలో బౌద్ధ ఇతివృత్తంతో పద్యాలకంటే నాటకాలే ఎక్కువగా వచ్చాయి. బౌద్ధసాహిత్యానికి సంబంధించిన అంగుళీమాల, ఉపగుప్తుడు, వాసవదత్తుడు, ఆమ్రపాలి మొదలగుపాత్రలు భారతీయ భాషా సాహిత్యాలలో నాటకాలకు అభిమాన పాత్రలు. రవీంద్రనాథ్ ఠాగూరు వ్రాసిన నాటకాలలో భారతీయ ఆంగ్ల సాహిత్యంలో మొట్టమొదట బౌద్ధ ఇతివృత్తం కన్పిస్తుంది. బుద్ధుని కరుణ, ప్రేమ, దయాగుణ సిద్ధాంతాలు శతాబ్దాలనాటి హిందూమత మనుగడకు ఎదురు దెబ్బ తగిలి నట్లయింది."For Brahmanism as such, for its priestly authority and the tyranny of its regimented social organizations he had nothing but contempt. His admiration of the Buddha on the other hand, was boundless. In the Buddha, according to him, the Hindu race had achieved its finest flowing. He was brought up to depise idolatry, and yet he confessed that when he first saw the famous stone image of the Buddha in Bodh Gaya he could not help bowing down to it. It was not merely the campassion of the Buddha that drew to him.It was the rare combination in him of a great intellect, rational and logical , a great heart overflowing with love that made no distinction between man and man, a great strength that never wavered and a great serenity of mind”(Krishna

Kriplani 1962 Page - 176). రవీంద్రనాథ్ ఠాగూర్ మొట్టమొదటిసారి బుద్ధ గయలో ప్రసిద్ధమైన బుద్ధుని రాతి విగ్రహాన్ని చూసినప్పుడే ముగ్ధుడైపోయి తలవంచి నమస్కరించాడట. బుద్ధునిలో అరుదైన గుణాలైన దయ, కరుణతోపాటు గొప్పజ్ఞానం మరియు అన్నింటికిమించి హేతువాద, తాత్త్వికభావాలు కలిగి ఉండటం ముఖ్యమైన అంశంగా కవి వివరించారు. మానవులందరూ సమానమే అనే భావాన్ని ప్రచారం చేసి బుద్ధుడు గొప్పశక్తి పొందాడు. అప్పటివరకూ సమానత్వం అనే భావనే సమాజంలో లేదు. సమాజంలో మూడువర్ణాలు గొప్పవి. బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్యులు. శతాబ్దాలకాలంనుండి కొనసాగుతున్న బ్రాహ్మణ కుల ఆధిపత్యాన్ని నిరసించి సమాజంలో అనేక మార్పులకు బుద్ధుడు కారకుడయ్యాడని రవీంద్రనాథ్ ఠాగూర్ వివరించారు.

### 2.4.1 చండాలిక, మాలిని, నతిర్ పూజ :

బౌద్ధమత ఇతివృత్తంతో రవీంద్రనాథ్ ఠాగూర్ వ్రాసిన నాటకాలు మూడు. అవి మాలిని(malini) , నతిర్ పూజ (Natir-puja), చండాలిక (Chandalika). నతిర్‌పూజలో నాట్యకత్తె పేరు శ్రీమతి. ఒకసారి తన నృత్యాన్ని పవిత్రమైన ఆరాధనగా మార్చుకుంటుంది. ప్రజల్ని ఆనందింపచేయడానికి కాకుండా బుద్ధుని ఆరాధించడానికి ఆమె నాట్యం చేస్తుంది. బుద్ధుని స్థూపం ముందు వైశాఖ పూర్ణిమ రోజు నుండి అలా చేస్తుంది. మాలినీ నాటకంలో కథానాయికి ఏడుస్తూ పలికే మాటలు ఎంతో ప్రాధాన్యత సంతరించుకున్నాయి. బౌద్ధమతంతోనూ మానవతకు ప్రేమ, కరుణకు నిదర్శనంగా నిలుస్తాయి. ఆమె గతంలో పాటించిన కుచ్చితమైన ఆచార వ్యవహారాల గురించి ప్రస్తావించి బాధ పడుతుంది. చండాలిక నాటకంలో రవీంద్రనాథ్ ఠాగూర్ బుద్ధుని కాలంనాటి సమాజంలోనికి మనల్ని తీసు కెళ్తారు. బుద్ధుని శిష్యుడైన ఆనందుడు ఒక అంటరాని బాలికైన ప్రకృతి అందించిన నీరు త్రాగి తన దాహాన్ని తీర్చుకుంటాడు. ఆ బాలిక తల్లి ఆనందునితో అంటరానివారిని సమీపించడమే పాపమని వివరిస్తుంది. ఆనందుడు వారికొరకు బుద్ధుని ప్రార్థిస్తాడు. ఆమెకు స్వల్పకాలం పిచ్చితనం వస్తుంది చివరికి బౌద్ధమతం స్వీకరించి ఆమె తన జీవితాన్ని మార్చుకుంటుంది. కవి వ్రాసిన ఈ మూడు నాటికల్లోని పాత్రలైన మాలిని, శ్రీమతి, ప్రకృతి అనేవి బుద్ధుని ప్రేమ, దయ, కరుణల్ని ఈ లోకానికి చెప్పటానికి ఉపయోగపడిన పాత్రలుగా చిత్రించారు.

### 2.4.2 సిద్ధార్థ మ్యాన్ ఆఫ్ పీస్ :

రవీంద్రనాథ్ ఠాగూర్ తరువాత బౌద్ధఇతివృత్తాలతో నాటకాలు రాసిన రచయితలలో చెప్పుకోదగ్గ

వారు హరీంద్రనాథ్ చటోపాధ్యాయ. వీరు 'సిద్ధార్థ మ్యాన్ ఆఫ్ పీస్' (Man of peace) 1956 సం॥రంలో వ్రాసారు. ఈ నాటకంలో మానవత్వానికి ప్రాధాన్యత నిచ్చి వర్ణించారు. దీనిలో మృత్యు దేవత మర (Mara) పాత్రను కల్పించి దాని ద్వారా నాటకాన్ని రక్తికట్టిస్తారు. ఈ నాటకంలో బుద్ధుడు చివరికి మరుణ్ని జయిస్తాడు.

" ఓ భూమి జీవానికి నీవే తల్లివి, నాదైవత్వానికి సాక్షి, నాభూమి, నేను జయించాను,

స్వర్గరాజ్యం ఇక్కడే ఉంది, ఇదే నిజమైన స్వర్గరాజ్యం. మానవుడే దేవుడు " అనే బుద్ధుని భావాల్ని హరీంద్ర నాథ్ వివరిస్తాడు.

**2.4.3 కాంచనమాల :**

కాంచనమాల నాటకాన్ని అమరేంద్ర తెలుగు నుండి ఇంగ్లీషులోనికి అనువదించారు. కాంచనమాల నాటకంలో రాణి తిష్యరక్షిత, కాంచనమాల కుణాలుడు, కుణాలుని గురువు ఉపగుప్తుడు మొదలైన పాత్రలు ఉంటాయి. రాణి తిష్యరక్షిత పెంపుడు కుమారుడు కాంచనమాలతో ప్రేమలో పడతాడు. రాణి తిష్యరక్షిత కాంచనమాలతో వివాహం జరుగకుండా అనేక ప్రయత్నాలు చేస్తుంది. చివరికి కుమారుణ్ని శిక్షించడానికి కూడా వెనుకాడదు. ఉపగుప్తుడు కుణాలునికి బౌద్ధమత జీవన పద్ధతుల గురించి వివరిస్తాడు. నాటకంలో తన ప్రేయసి కోసం కుణాలుడు చూపును కోల్పోతాడు. ఆ సందర్భంలో

" The world connot stand in the way of our love. It is
not a fever in the blood, a hunger of the flesh. It is
not a blast from the sourses enveloping the heart in
Fumes of passion Our love is a non - pareil. It is
the sacred bond lingking the worm beneath the sad with
that love we call god - a union of hearts ".

(Amarendra, 1982 , page 32)

ప్రేమ గొప్పదనం గురించి కాంచనమాలతో రచయిత చెప్పిస్తాడు.ఈ ప్రపంచం ప్రేమ ముందు నిలువలేదు. ప్రేమ ఎంతో మధురమైంది రెండు హృదయాల కలయికే ప్రేమ. ప్రేమే దేవుడని కవి వివరిస్తాడు. చివరిగా నాటకం ముగింపులో చూపుకోల్పోయిన కుణాలుడు అతని ప్రేయసి కాంచనమాల విశాల ప్రపంచంలోనికి వెళ్ళి బుద్ధుని కరుణ తత్వాన్ని ప్రచారం చేస్తారు.

**2.4.4 ఓం మనే పద్మేహం :**

ఆసిఫ్ కరీంబాయి 'ఓంమనేపద్మేహం'(Om " mane padme Hum) నాటకం 1972 లో వ్రాశారు. ఇది రాజకీయ ప్రాధాన్యత గల నాటకం. 1950 సంవత్సరంలో చైనా, టిబెట్‌ను ఆక్రమించే సమయంలో దలైలామా టిబెట్‌ను వదిలి భారతదేశంలోకి ప్రవేశించడం దీనిలో ఇతివృత్తం.ఆ సమయంలో టిబెట్‌లోని 'పొటాలి'అనే సన్యాసాశ్రమం 'ఓం మనే పద్మేహం' అనే పాటతో మారు మ్రోగిపోయింది. యుక్త వయస్కుడైన దలైలామా టిబెట్ వదిలి వెళ్ళడానికి ఇష్టపడలేదు. 'ఎందుకు వెళ్ళిపోవాలి నన్ను చంపుతారా? చంపినీయండి! నేను ఈ శరీరం వదిలేస్తా అప్పుడు 14వ లేక 15వ దలైలామా వస్తాడు' అని సమాధానమిస్తారు. తప్పనిసరై దలైలామా టిబెట్‌ను వదిలి వెళ్ళేరోజున ఇసుక తుఫాను వచ్చినట్లు సైనికులందరూ సన్యాసాశ్రమం మీద దాడి చేసి సన్యాసుల్ని హింసించి మతం మత్తు మందు లాంటిది దానిని వదిలి వేయమని బలవంతం చేస్తారు. కమ్యూనిస్టు భావాలు వారిపై రుద్దడానికి ప్రయత్నిస్తారు. పవిత్రమైన స్తూపాల్ని , సన్యాసాశ్రమాల్ని ధ్వంసం చేస్తారు. ఒక ప్రణాళిక ప్రకారం సన్యాసుల్ని మట్టు పెడతారు. 'ఓం మనే పద్మేహం' నాటకం గురించి పి. బైపరెడ్డి మాటల్ని మననం చేసుకుంటే

"An interesting feature of Om Mane Padme Hum ! is the juxtaposition of opposite - Buddhism and Communism, the past and the present and violence and sufferance. The purpose of the Chinese invasion of Tibet is to transform Buddhism into Communism. The earlier attempt of the Chinese at' The cultural reformation in the Tibet is juxtaposed with their present military threat'. The Chinese soldiers take the gun and drag the Tibetan Monks to bend their knee and work in the field. They even threaten to kick them if they do not properly go about their work. The voilent methods of the Chinese soldiers are borne patiently by the Tibetan Monks who think that there are some who only pray and some who only cultivate".(Narendra Kumar das, 2007 EDPage 298)

## 2.5 భారతీయ ఆంగ్ల సాహిత్యంలో బౌద్ధ ఇతివృత్తంతో వచ్చిన నవలలు :

భారతీయ ఆంగ్ల సాహిత్యంలో బౌద్ధ ఇతివృత్తంతో వచ్చిన నవలలు కూడా ఉన్నాయి. వాటిల్లో చెప్పుకోదగ్గవి -

**2.5.1 లాస్ట్ డేస్ ఆఫ్ సారిపుత్ర :**

మస్తి వెంకట అయ్యంగార్ వ్రాసిన " The last days of sariputra". ఈ నవలలో శారిపుత్ర రాజకుమారుడు నరసింహ అనే పేరుతో ఒక వేద పండిత కుటుంబంలో జన్మిస్తాడు. అందరిలాగానే వయసువచ్చిన తరువాత పెండ్లి చేసుకొని హాయిగా జీవితం కొనసాగిస్తాడు. వేద పండితుడిగా వృత్తిలో కొనసాగుతున్న నరసింహానికి తనతోపాటు ఆ వృత్తిలో ఉన్న పండితుల మధ్య వాగ్వివాదాలు జరుగుతుండేవి. వారి వృత్తికి , వారి జీవన విధానానికి మధ్య ఉన్న అంతరాలను, అగాధాలను తెలుసుకొని విరక్తుడవుతాడు. ఒక రోజు సత్యాన్వేషణకు అడవి కెళ్ళి తపస్సుచేసి చివరికి బెనారసులో బుద్ధుణ్ణి కలుసుకుంటారు. ఆ సమయంలో బుద్ధుని జీవితం వ్యక్తిత్వాన్ని రచయిత అద్భుతంగా వర్ణిస్తారు. నవలలో బుద్ధుణ్ణి వేదమతం సంస్కరించే ఒక సంస్కర్తగా చిత్రించారు.

**2.5.2. అంబపాలి :**

విమలారైనా వ్రాసిన అంబపాలి (1962) నవల అంబపాలి వైశాలి నగరానికి చెందిన నృత్యకారిణి, తన నాట్యం చేత ప్రజల్ని ఆనందింపజేయడం తన వృత్తి. ఆమె అందానికి, తెలివితేటలకు అజాతశత్రువనే రాజకుమారుడు ఆమెను కోరుకుంటాడు. కాని అంబపాలి అతన్ని తిరస్కరించి కఠినమైన సన్యాస జీవితం స్వీకరిస్తుంది. ఈమె వైశాలి నగరంలో మొట్టమొదటి భిక్షుని అంబపాలి. అంబపాలి అజాతశత్రువుని అన్న మాటలు అతని అహం దెబ్బతినేటట్లు చేశాయి. నవల్లో అంబపాలి ప్రేమ మూర్తిగా రచయిత చిత్రించారు. విమలారైనా మాటలలో నవలలో

" I welcome you to darkness and despair, Samrat of magadh. I bring to you the offering of the defeated and the humbled. I have nothing to offer. yet I wished not to meet you empty handed. So I bring you this " she said offering him the long silky tresses of her hair " A Kingdom for the soft caressing, fragrance at of your silky hair." Some one had once said to Ambapali. He was merchant who loved her. Her hair I bring to you and this ring to you and this ring which the merchant had put on her finger are he fled away from her to die into a monarch " ( Vimala raina 1962 , Page 75)

**2.5.3. ది సర్పెన్ట్ అండ్ రోప్ :**

" ది సర్పెన్ట్ అండ్ రోప్ " (1968) అనే నవలలో రామ, మాండలిన్ కథానాయికలు. దక్షిణ

భారతదేశానికి చెందిన బ్రాహ్మణ యువకుడు రామ. మాండలిన్ ఫ్రెంచ్ దేశానికి చెందిన కథోలిక యువతి. వీరు ప్రేమ వివాహం చేసుకుంటారు. తరువాత కొన్నాళ్ళకు వివాహబంధం తెగిపోతుంది. వారికి పుట్టిన కుమార్తె మరణించిన తరువాత మాండలిన్ ఎంతో వ్యథచెంది ఒంటరిగా ప్రశాంతంగా బ్రతకాలనుకుంటుంది. ఆ సందర్భంలో రచయిత బౌద్ధమతాన్ని ప్రతిపాదించి మతం గొప్పతనాన్ని వివరించి రక్తికట్టిస్తాడు. మాండలిన్ చివరికి సర్వస్వం వదిలేసి బౌద్ధధ్యానంలో మునిగిపోతుంది. ఆమె మాటల్ని రచయిత ఇలా వర్ణిస్తాడు.

" I am learning Chinese now and Tibetan from Lezo. Tibetan is only from of Sanskrit but chinese is really difficult. I want to get known more of chinese Buddhisum. Besides the some of the Buddist Texts. as you know no longer exist Pali -destroyed by the Muslims when they burnt Nalanda and Vikramasila. The intellectual brilliance of Buddhism has no equal in the world,. 'Its the religion of modren age. Some Buddist texts read like a novel by Aldous Huxley.' So curiously intellectual. almost pervesre for the European. Truth can olny be attractive when it is pervese. " Nevertheless Madeleine loves Buddisim precisely because the Buddha's life is so normal; a normal birth under a mongo tree in blossim. "To be normal is tobe whole." Raja Rao prose trembles on the verge of poetry when he describes the forteen days fast of self purifications by Mandeleine. A rare joy suffuses her whole being as she feels free in the three measure of time the past, the present and the future. (Raja Rao 1968,Page - 18)

అని బౌద్ధ మత గ్రంథాల గొప్పతనం, విజ్ఞానం మొదలైన అంశాల గురించి విపులంగా రాజారావు వివరించారు.

**2.5.4.సతి సప్తకం :**

భారతీయ ఆంగ్ల సాహిత్యంలో బౌద్ధ మత ఇతివృత్తంతో వ్రాయబడ్డ కె.ఆర్. శ్రీనివాస అయ్యంగారి మరోపద్యం, సతిసప్తకం (ఞఛ ఝజ్ఞుఝఎ). దీనికిమూలం తమిళసాహిత్యంలోని ప్రాచీన కావ్యం అయిన మణిమేఖలై దీనిని చిత్తలైచిత్తనార్ వ్రాశారు. మణిమేఖలై రాజాస్థానంలో నాట్యకత్తె. ఈమెను చిన్నతనంలోనే బౌద్ధ విశ్వవిధ్యాలయంనుండి తీసుకొచ్చి రాజాస్థానంలో నాట్యకత్తెగా నియమిస్తారు. రాజాస్థానంలోని ఉన్నతమైన జీవితాన్ని, గ్రామజీవితాన్ని గమనిస్తుంది. వాటి మధ్య బేధ తారతమ్యాలు

ఆలోచించుకొని ఆమె మనసు ఆధ్యాత్మిక చింతనతోనే ఉంటుంది. ఒక రోజు రాజాస్థానంలో నాట్యం చేయడానికి నిరాకరిస్తుంది. ఛత్రపతి కోరిక మేరకు తప్పనిసరి పరిస్థితుల్లో నాట్యం చేయాల్సివస్తుంది, కానీ ఆ నాట్యం భిన్నమైన హావభావాలతో చేస్తుంది. చివరికి ఆమె మనసు బోధిసత్వుల చర్యలతో నిండిపోతుంది. ఇక ఆ ఆస్థానంలో ఇమడలేక బయటపడుతుంది.

"A variety of experiences
In the tiered fourfold states
of consciousness - the waking,
Dreaving, deep sleep, turiya;
Thus Manimakalai gathered knowlege
Of past lives, of the nexus
Between actions and their consequences,
And the grace of the Buddha."
Her heart went forth to forge identity
With the wretched of the earth -
The waifs, the sick, the maimed, and the hungry -
Deprivations victims all !
From the Sadhana of her piligrimage
Of the stairway of the worlds.
Her siddhi was the emergent new down
Of her mother -Consciousness.
For one so young and radiant with life,
All so sudden and final
Was the craking of the ego - and its
Disolution in the all."

(Naresh Kumar Das. 2007, Page _ 80)

ఈ వర్ణనలో శ్రీనివాస అయ్యంగార్ ఆమె ఆలోచనల్ని ఏడురూపాలలో అద్భుతంగా చిత్రించారు.

ఈ మానవాళి క్షేమంకోసం ఆమె వివిధ రూపాలు ధరించి నాట్యం చేసినట్లు వర్ణిస్తారు. చివరికి ఆమె మనసు తల్లిభావనతో నిండిపోతుంది. ఆంగ్లసాహిత్యంలో కొంతమంది రచయితలు బౌద్ధ ఇతివృత్తాలతో వ్రాస్తున్నారు కానీ చెప్పుకోదగ్గ స్థాయిలో రచనలు వెలువడటంలేదు. ఇప్పటికైనా భారతీయ ఆంగ్ల సాహిత్యంలో బౌద్ధ ఇతివృత్తాలతో మరిన్ని రచనలు వెలువడాల్సిన అవసరంఉంది.

## 2.6 తెలుగు సాహిత్యంపై బౌద్ధమత ప్రభావం:

ప్రాచీన తెలుగు సాహిత్యంలో బౌద్ధ ఇతివృతంతో రచించబడిన కావ్యాలు లేవు. కానీ బుద్ధుణ్ణి దశావతారాల్లో ఒక అవతారంగా లేదా మాయామోహన రూపంగా మాత్రమే వర్ణించారు. కవులు వారి కావ్యాలలో ఈ మతాన్ని ప్రస్తావించారు. కాబట్టి ప్రజలు బౌద్ధమతాన్ని ఆ కాలం నాటికి కూడా ఆదరిస్తున్నారని చెప్పవచ్చు. రామాయణ మహాభారతాల్లో బుద్ధుని ప్రత్యక్షంగా వర్ణించకపోయినా బౌద్ధస్థూపం, చైత్యం మొదలైన వాటి వర్ణన ఉంది. శ్రీకృష్ణ రాయబార ఘట్టంలో జంతుబలి నిరసన, శాంతి కాముకత మొదలైన సంధ్భరాలలో బౌద్ధమత ఛాయలు కన్పిస్తున్నాయి. శివకవులు బౌద్ధాన్ని తీవ్రంగా విమర్శించి బౌద్ధ మతం మీద దాడి చేశారు. వేమన పద్యాలలో బుద్ధుని బోధనలకు ప్రాధాన్యత యిచ్చి వ్రాశారు. శ్రీనాథుని రచనల్లో ఇంతకుముందు కవుల్లాగ కాకుండా బౌద్ధ దర్శనం ప్రకారం బుద్ధుణ్ణి వర్ణించారు. శతకాలు, పురాణాలు, జానపద గేయాలు, పదకవితలు బుద్ధుణ్ణి అవతారపురుషుని గానే వర్ణించారు. కాబట్టి ప్రాచీన ఆంధ్ర సాహిత్యంలోని కావ్యాలు బుద్ధప్రస్తావిత రచనలే కాని ప్రభావ రచనలు కావు.

ఆధునిక తెలుగు సాహిత్యంలో 1902 సంవత్సరంలో తిరుపతి వేంకట కవుల 'బుద్ధచరిత్రము'తో తెలుగులో మొట్టమొదటి బౌద్ధ ఇతివృత్త కావ్య రచన ఆరంభమైంది. ఈ పద్య కావ్యం అనేక మంది కవులకు ఆదర్శప్రాయమైంది. ఆధునిక తెలుగు సాహిత్యంలో వచ్చిన బౌద్ధ ఇతివృత్త కావ్యాల్లో అధికంగా 'బుద్ధ చరిత్రం' ప్రభావంతో బౌద్ధమత గొప్పతనాన్ని ప్రసంశిస్తూ రచించబడినవే. ఆధునిక తెలుగు సాహిత్యంలో బౌద్ధ కావ్యాలు వ్రాసిన కవుల్లో బౌద్ధమతాన్ని ఆచరించి రచనలు చేసిన వారు అతి కొద్దిమంది మాత్రమే. అత్యధికులు హిందూమతాభిమానులే. ఆధునిక తెలుగు సాహిత్యంలో కావ్యాలపై బౌద్ధమత ప్రభావాన్ని నాలుగు రకాలుగా వర్గీకరించవచ్చు.

**2.6.1 బుద్ధచరిత్రము మరియు ప్రభావిత రచనలు:**

తిరుపతి వేంకట కవుల బుద్ధచరిత్రము ఆధునిక తెలుగు సాహిత్యములో బౌద్ధ ఇతివృత్త కావ్య రచనకు మార్గం వేసింది. ఇది అనేక మంది కవుల్ని ప్రభావితం చేసి అనేక రచనలకు ప్రోత్సాహాన్నిచ్చింది. కొంత మంది కవులు బుద్ధచరిత కావ్యానికి మూల కావ్యమైన లైట్ ఆఫ్ ఆసియాను, అశ్వఘోషుని బుద్ధ చరిత్ర కావ్యాన్ని అనుసరించి రచనలు చేశారు. ఈ మూడు రచనల ప్రభావంతో తెలుగులో వచ్చిన కావ్యాలు ఈ కోవకు చెందినవి.

**2.6.1.1 బుద్ధ చరిత్రము :**

ఈ కావ్యాన్ని తిరుపతి వేంకట కవులు రచించారు. రచించడానికి ప్రధాన కారణం భాషా పోషకుడు, బహుగ్రంథ కర్త అయిన పోలవరపు జమీందారు వెంకట కృష్ణారావుగారు లైట్ ఆఫ్ ఆసియా కావ్యాన్ని తెలుగులో వ్రాయమని తిరుపతి వేంకటకవులను కోరగా వారు అంగీకరించి కావ్య రచనకు పూనుకున్నారు. తిరుపతి వేంకట కవులకు ఆంగ్లం రాకపోవటం వల్ల శ్రీ చావలి సూర్యప్రకాశరావుగారిచే మూలభావం చెప్పించుకుని దానిని ఆధారంగా చేసుకొని కొన్ని సందర్భాలలో సంస్కృతంలోని అశ్వఘోషుని బుద్ధచరిత్రను ఆసరాగా గ్రహించి బుద్ధచరితను తెలుగులో వ్రాశారు. ఇది ఆరు ఆశ్వాసాల పద్యకావ్యం. దీనిలో ప్రధాన రసం దయావీరము.

"బుద్ధునకు గల యొక్కడు భూతదయను
గూర్చి మా నేర్పు గతి నిట్లు గొంతు దనక
వ్రాసినారము తద్గుణ వైభవంబు
సారె సారెకు బ్రేరణల బారజేయ"

( తిరుపతి వేంకట కవులు : 1956 పుట - 102)

సిద్ధార్థుడు లోకం తీరు పూర్తిగా తెలుసుకొన్నాక ఒక జీవి ఇంకొక జీవిని హింసించటమేమిటి అని, ఈ లోకం హింసా పూరితమైంది. అందుకే

"చీమల మ్రింగెడి బల్లిని, మణి
దిని మ్రింగెడి పాము, నద్దాని మ్రింగు
వైనతేయుని, చిన్న చేపలం మ్రింగు
పెద్ద చేపలం దిను పక్షి బృందమొకటి "

(తిరుపతి వేంకట కవులు: 1956 పుట - 37)

ఈ పద్యంలో సృష్టిలో జీవహింస జరిగే పద్ధతిని సులభంగా వర్ణించారు. ఇలా ఆర్నాల్డు లైట్ ఆఫ్ ఆసియా కావ్యంలో వర్ణనలను ఆధారంగా చేసుకొని తిరుపతి వేంకట కవులు వర్ణించారు.

### 2.6.1.2 ప్రాగ్జ్యోతి :

ఈ కావ్యాన్ని "కొండ రామచంద్రారెడ్డి" వ్రాశారు. Light of Asia గ్రంధం చదివినపుడు భగవద్గీత కంటే మిక్కిలిగా ఆకర్షించిందని గాంధీమహాత్ముడు అన్న మాటలు తనను ప్రోత్సహించాయని కావ్యపరిచయంలో కవి రాసుకున్నారు. Light of Asia తనకు అభిమాన గ్రంథమని, బుద్ధుని బోధనలు తనకు చాలా ప్రియమైనవి అని కవి చెప్పుకొన్నాడు. ఈ కావ్యాన్ని మంజరీ ద్విపద ఛందస్సులో వ్రాసారు. బుద్ధుని బోధనల్ని అందరికీ అర్థమయ్యే సరళ భాషలో లైట్ ఆఫ్ ఆసియా కావ్యాన్ని అనుసరించి ప్రాగ్జ్యోతిని కూడా 8 భాగాలుగా వ్రాశారు.

ముచ్చట గొలుపు మూడు బొమ్మలెదుట వేదికపై
గనపడ వాని నొంద
గోరి ప్రాకులాడు బాలుని వలె నాశయసిద్ధి నొందగోరి చాపలంబున
గవిని బండితుఁడను గానుండియు నీయాంధ్రాను వాదం
బొనర్ప సాహసించితిని " అని రచయిత తన విషయాన్ని మనవిలో చెప్పారు.

(రామచంద్రారెడ్డి కొండ , 1959 పుట -246 )

" ఎట్టిది విత్తి నట్టిదేపండు
అట్టిదే మనుజుని తలవ్రాత గూడ
సత్కృషి సలుపగ సద్బుద్ధి మెలగు......
............ ...... ......
ముళ్ళకంపల వృక్షాలఁ బెంచ
అవి దుష్ఫలిత మిచ్చు దుఃఖము బాధ
నాణెంబు తరుగని నిజములంజాటి
నిత్య నూతనములే సత్య ధర్మముల
ప్రాగ్జ్యోతి వెలిగించె... ....

(రామచంద్రారెడ్డి కొండ , 1959 పుట -265 )

అని చెప్పి కవి బుద్ధుని భావాలు స్పష్టంగా సులభంగా సూటిగా వర్ణించారు.

### 2.6.1.3 కరుణశ్రీ:

'జంధ్యాల పాపయ్యశాస్త్రి' "కరుణశ్రీ" కలం పేరుతో "కరుణశ్రీ" కావ్యం అశ్వఘోషుని బుద్ధచరిత ఆధారంగా వ్రాశారు. ఈ కావ్యంలో బుద్ధుని జననం, బాల్యం, మహాభినిష్క్రమణం, జ్ఞానోదయం, ధర్మచక్ర పరివర్తన, కపిలవస్తు నగరపునరాగమనం అనే ఘట్టాల్ని వర్ణించారు. అహింసకు ప్రాధాన్యతనిచ్చిన ఈ కావ్యం కవిలో నిగూఢంగా ఉన్న కరుణ ప్రవాహానికి ప్రతిరూపంగా కన్పిస్తుంది.

మాయాదేవి స్వప్నాన్ని విని కాలజ్ఞులు, "సకల కళా విశారదుడు, సౌమ్యుడు, సత్యతపస్వి, ధర్మసాధకుండు, మహానుభావుండు, సుధామధుమూర్తి, సమాశ్రిత ప్రజాసుకృత సుజాతుండు అంచిత యశోధరుండు, అనవత సర్వభూమి" అంటూ వర్ణించి బుద్ధుని మీద తనకున్న అభిమానాన్ని వ్యక్తం చేశారు. సర్వశుభాల మధ్య ఉన్న గౌతముని మనస్సు మాత్రం అప్పుడప్పుడేవో అపూర్వభావాలు అనుభవిస్తూ ఉండేదట ! దెబ్బతిన్న హంస, దేవదత్తుడు, బుద్ధుడు ఎవరి స్వభావానికి అనుగుణంగా వారు హంసను ఆహ్వానిస్తారు. గౌతముడు చెల్లిరావె, మంచి మల్లిరావె, కల్పవల్లిరావె, పాలవెల్లి రావె, జాబిల్లిరావె"

(పాపయ్యశాస్త్రి జంధ్యాల 1957, పుట - 52)

అని పిలిస్తే, దేవదత్తుడు మాత్రం కఠోరంగా " ఖగమా ఇటురా! " అని పిలుస్తాడు. ఈ సంఘటన అద్భుతంగా కవి వర్ణించాడు. సిద్ధార్థుడు మహాభి నిష్క్రమణానికి ముందు

'దేవీ నీ వాక్కులందు విశాల విశ్వ కళ్యాణ వాక్కు వింటున్నా "

(పాపయ్యశాస్త్రి జంధ్యాల 1957, పుట - 53) అని ఆమె వాక్కులలో విశ్వకళ్యాణాన్ని చూశాడు. మారుని ఓటమితో సిద్ధార్థుడు బుద్ధుడయ్యాడు

"శాక్యముని చంద్రుడా . . . . . .

గుర్తించెన్ సృష్టి రహస్యమంతయున్ . . . . . .

సత్య సౌందర్య దీప్తి దర్శన మొసంగె, బుద్ధుడయ్యె సర్వార్థ సిద్ధుడప్పుడు అని వర్ణించాడు.

'బోధితరువయ్యె అశ్వత్థభూరుహంబు ' అని సిద్ధార్థుని జ్ఞానోదయాన్ని మనోహరంగా వర్ణించాడు.

కపిలవస్తు పునరాగమనంలో

" అతడు సర్వజ్ఞుడతడు తథాగతుడు
బుద్ధుడాతడు సర్వార్థ సిద్ధుడతడు
కనుడు జనులార కన్నుల కరువు తీర

వినుడు స్వామి బోధనలు వీనులార " (పాపయ్యశాస్త్రి జంధ్యాల 1957, పుట - 55)

కరుణ లేని నరుడు గడ్డిబొమ్మ అంటూ బౌద్ధ సారాన్ని విప్పిచెప్పాడు కవి.

**2.6.1.4 బుద్ధభగవానుని చరిత్ర :**

దీనిని చర్ల గణపతి శాస్త్రి రచించారు. ఈ కావ్యం బుద్ధఘోషుని ఆశ్చర్య చూడామణికి, అశ్వఘోషుని బుద్ధచరిత్రకు అనువాదంగా కవి వ్రాసారు. దీనిలో 19 ఆశ్వాసాలు 790 పద్యాలున్నాయి. ఈ కావ్యం కపిలవస్తు వర్ణనతో మొదలై, బుద్ధుని జననం, ఇల్లువిడిచి వెళ్ళడం, ధర్మచక్ర ప్రవర్తనం వరకు వర్ణించారు. కావ్య ప్రారంభంలో

" ఎవ్వని దృష్టి వీచి ప్రసరింప దయాసుధ పొంగిపొర్లునో
ఎవ్వని ధైర్య మా స్మరు విజృంభణ వహ్నికి గాలమేఘమో
ఎవ్వని బుద్ధి మోక్షసుర వృక్షనవోదయ మూల కందమో
అవ్వన జాప్త బంధుని మహామహి మాంకురు బుద్ధు మ్రొక్కెదన్ "

(గణపతి శాస్త్రి చర్ల 1977 పుట-1)

అని ప్రారంభించి, 'ధర్మ శాసనుడు బుద్ధుని చరితము' బ్రహ్మాదులే వివరింపలేమన్నా బుద్ధుని మీద భక్తితో ఆ కావ్యాన్ని సులభంగా చెప్పగలుగుదునని కవి చెప్పుకొన్నాడు. లలిత విస్తరములాంటి బౌద్ధ గ్రంథాలతో గణపతి శాస్త్రి గారికి పరిచయముంది. మహాయాన విశ్వాసాల్ని చక్కగా వర్ణించారు. తుషిత స్వర్గంలో "తుషిత" నాథునికి దేవతలు బుద్ధావతారావశ్యకత గురించి మొఱ్ఱ పెట్టుకున్నారని అతడు - పరిశీలించి తాను జన్మించడానికి సరైన స్థలం కపిలవస్తునగరమని, తల్లి మాయాదేవిని ఎన్నుకున్నట్లు కవి వర్ణించారు. 'తుషితనాథుని' వర్ణనను అద్భుతంగా బౌద్ధాభిమానంతో వర్ణించారు. ఇక్కడ కవి దేవత ద్వారా బౌద్ధం పుట్టడానికి కారణాలు చూపించాడు. కోరికలు, వ్యామోహాలతో మునిగిపోయిన ఈ ప్రపంచాన్ని ప్రబోధించడానికి సరైన సమయమని చెప్పించారు.

ఈ గ్రంథంలో ముఖ్యమైన విషయం బుద్ధఘోషుని ఆచార్య చూడామణికి, అశ్వఘోషుని బుద్ధచరితకు గల వ్యత్యాసాలు పాద సూచికలో తెలిపారు. " యశోధర అనే పేరు - బుద్ధఘోషుడు చెప్పలేదు. అశ్వఘోషుడు చెప్పినట్లుగా. చిన్నతనంలోనే సిద్ధార్థుడు విరాగి అయినట్లు, అతనికి భోగ భాగ్యం అనుభవింప చేయటానికి తండ్రి వివాహం చేయాలని యువతుల్ని రప్పించగా వారిలో అతని చూపు యశోధర మీద లగ్నమైందని శుద్ధోధనుడు వారికి వివాహం చేసినట్లు ఇతర బౌద్ధ గ్రంథములు

వివరించాయనీ, యశోధరకు గోప, ఉత్పలవర్ణ అనే పేర్లు ఉన్నాయని కవి వివరించారు.

(గణపతి శాస్త్రి చర్ల 1977 పుట-42)

సిద్ధార్థుడు ఇల్లు వదిలే సమయానికి ముందే రాహువు జన్మించినట్లు వర్ణించారు. అశ్వఘోషుడు బుద్ధచరిత్రలో కూడా రాహులుడు ముందే పుట్టినట్లు పాదసూచికలో తెలియజేశాడు.

(గణపతి శాస్త్రి చర్ల 1977 పుట-67)

బింబిసారపురం చేరుకునే సందర్భములో "అనవమ నదిని దాటి బింబిసారుని రాజ్యం చేరినట్లు బుద్ధఘోషుడు, గంగ దాటి బింబిసారపురిని చేరినట్లు అశ్వఘోషుడు రచించాడని వివరణ ఉంది.

(గణపతి శాస్త్రి చర్ల 1977 పుట-153)

సిద్ధార్థుని తమవైపుకు తిప్పుకోవాలని అందాల యువతులు ఆడిపాడి అలసి సొలసి ఎక్కడ పడితే అక్కడ పడి దొర్లుతూ, చొంగలుకారుస్తూ, నోళ్ళు తెరుచుకొని అస్తవ్యస్తంగా జారిన పయ్యెదలతో అసహ్యంగా నిద్ర పోతున్న స్థితిని కవి ఈ పద్యంలో వర్ణించారు.

" కురులు చెల్లచెదురుకాగ మెరయు నగలు
చీరయును సుంత మొలనుండి జార నొకతె
కంఠ హారాలు చెదరఁగ గజము విఱువ
భువిని పడి దొరిలెడి యింతి బొమ్మబోలు. "

(గణపతి శాస్త్రి చర్ల 1977 పుట-242)

అని వర్ణించారు. కవి బుద్ధభగవానుని జీవిత ఘటనలతోపాటు ధమ్మపదాన్ని కూడా అనువదించారు.

### 2.6.1.5 ఉదయశ్రీ :

బుద్ధుని కరుణను జంధ్యాల పాపయ్యశాస్త్రి 'ఉదయశ్రీ' అద్భుతంగా వర్ణించారు. పుష్పాల మూగవేదనను పుష్పవిలాపంలో ఇలా వర్ణించారు.

" బుద్ధదేవుని భూమిలో పుట్టినావు
సహజమగు ప్రేమ నీలోన చచ్చెనేమి ?
అందమును హత్యచేసెడి హంతకుండ?
మైలపడి పోయెనోయి ! నీ మనుజజన్మ." (పాపయ్యశాస్త్రి జంధ్యాల 1976 పుట- 65)

అంటూ బుద్ధుడు పుట్టిన భూమిలో పుట్టిన వారు ఇటువంటి వాటికి పాల్పడరాదని కవి బోధించారు.

" బుద్ధుడవై సుప్తుల ప్రబుద్ధుల జేయుము, శాంతి సత్యధ
రోద్ధారణార్థమై బ్రతుకు నొసగుము, మానవ సంఘసేవయే
సిద్ధికి త్రోవ వత్సల చెందెడి, ప్రేమ సుధా స్రవంతులన్
శుద్ధ మొనర్చు ముజ్జ్వల యశోధర జర్జరిత ప్రపంచమున్"

(పాపయ్యశాస్త్రి జంధ్యాల 1976 పుట- 65)

ప్రతిమానవుడు శాంతి సత్య ధర్మోద్ధరణకు ఉద్యమించాలని కవి ఆకాంక్ష. ఈ కావ్యంలో పుష్పవిలాపంలో పూలు మొరపెట్టుకున్నతీరు అద్భుతం, హృదయ విదారకంగా ఉంటుంది. బుద్ధుని ఎంతోమంది రాజులు ఆహ్వానించినా వెళ్ళక ఆమ్రపాలి భిక్షకోసం ఆమె యింటికి వెళతాడు, ఆమ్రపాలి ఆత్మార్పణం గావించుకొన్న తీరుని ఇలా వర్ణించారు.

" నైవేద్య మిడమాకు నారికేళము లేదు
హృదయమే చేతికందీయ నుంటి! అంది ఆమె"

(పాపయ్యశాస్త్రి జంధ్యాల 1976 పుట- 87)

ఇలా ఉదయశ్రీ కావ్యం కరుణ రసాత్మకంగా అద్భుతంగా రచించబడింది.

### 2.6.1.6 బుద్ధదయామాత :

ఈ కావ్యాన్ని సుశర్మ 1945వ సంవత్సరములో వ్రాశారు. దీనిలో హంస తగువు ఇతివృత్తంగా స్వీకరించి అహింస, సర్వభూత దయ లాంటి - అంశాల్ని కవి వర్ణించాడు. దేవదత్తుడు బాణంతో కొట్టిన హంసని సిద్దార్థుడు బతికిస్తాడు. కొట్టింది దేవదత్తుడు గాబట్టి హంస నాది అంటాడు, ప్రాణం పోసింది నేను కాబట్టి నాది అంటాడు సిద్ధార్థుడు. ప్రాణం తీసేవాడిదికాక ప్రాణంపోసే వానికి జీవిమీద హక్కు ఉంటుందని సిద్దార్థుడు న్యాయాధిపతి ముందు వాదిసాడు. అహింసా తత్త్వాన్ని బోధించిన సిద్ధార్థుని పక్షాన తీర్పు వస్తుంది.

" ప్రాణులందరి కేది యాహారమైన
నందు హింసను వారింప నర్హుఁడొకడు
రాగ వానిది ధర్మమై ప్రబలునయ్య !
దానింగాదను వాని దధర్మమౌను !"

(సుశర్మ 1945 పుట: 3-66)

గౌతముని జీవకారుణ్యాన్ని కవి ఇలా వర్ణించాడు.

" జ్ఞానోదయావసరమున

బానీయాదుల విహార పద్ధతులందున్

మానస ముంచక మెలంగుచు

దీన జనోద్ధరణ నియతి " (సుశర్మ 1945 పుట - 1-46)

ఇలా కావ్యంల హంసతగవు, మహాభినిష్క్రమణ ను ఇలా వర్ణించారు.

**2.6.1.7 మహాత్యాగి :**

ఈ కావ్యం బెళ్ళూరి శ్రీనివాసమూర్తి గారు రచించారు. గౌతముని జన్మవృత్తాంతం నుండి బౌద్ధమత వ్యాప్తివరకు వివరించే ఈ ఖండ కావ్యంలో అయిదు ఆశ్వాసాలున్నాయి. గౌతముని త్యాగం అసామాన్యం. భార్యాబిడ్డలు, తల్లిదండ్రులు, బంధుమిత్రులు, సామ్రాజ్యాన్ని వదిలాడు. కూడు, గూడూ లేని వారు మరియు అన్నీ ఉన్నా దుఃఖితులైన దుఃఖజీవుల దుఃఖాన్ని రూపుమాపడానికి. దుఃఖ జీవులే అందరికంటే ఆయనకు ఎక్కువని భావించి త్యాగం చేశాడు. కాబట్టి కవి సిద్ధార్థునికి "మహాత్యాగి" అనే పేరు పెట్టారు. ఆ త్యాగం కవి హృదయాన్ని పులకింపజేసింది.

" సుగతుడవు నీవు నీవచశోభలలమి

సాంద్ర చంద్రాతపమ్ముగా సకల దిశల

గాఢ తమసముల్ తమ యంత కదిలిపోయె

నిరుపమాన ప్రభారాశి, నీ యపూర్వ

కరుణ యొక్క ప్రవాహంబుగా సురభిళములు

హృదయ కేదారములు ఫలియించి పోదె " (శ్రీనివాసమూర్తి బెళ్ళూరి 1957. పుట- 7)

అని కరుణ రసాత్మకంగా అమృత సందేశ మొసగిన అతని త్యాగానికి అంజలిఘటిస్తామని కీర్తించారు. బుద్ధుడు నలభై సంవత్సరాలపాటు మహాప్రస్థానం చేశాడు. ఆ మహాయానంలో చేయలసిందంతా చేశాడు. యాత్రముగిసింది. ఎక్కడికి వెళ్ళాడో ? అని కవి తపించి

" ఓమహాత్యాగీ . . . . నిలిచి యుందువా ప్రేమసంకలితమైన మాదు

హృదయాంతరా శ్రమ భూమిలోన " అని అర్థించాడు.

**2.6.1.8 విప్లవ జ్యోతి :**

ఈ కావ్యాన్ని 1965వ సంవత్సరంలో కుర్రా సుబ్బారావు గారు వ్రాశారు. మనుషులంతా సమానులు కాదని, అసమానతలు పుట్టుకతోనే ఈ సమాజాన్ని నిర్దేశిస్తూంటే ఇటువంటి సమాజ చట్రంలో ఇమడలేక రక్త రహిత మేధోవిప్లవాన్ని తెచ్చాడు బుద్ధుడు. ఈ విప్లవం ఆధారంగా ప్రపంచలోని చీకటిని పారద్రోలిన జ్యోతిమూర్తిగా బుద్ధుని కవి చిత్రించాడు అందుకే "విప్లవ జ్యోతిగా" అభివర్ణించారు. ఈ కావ్యం లోక కళ్యాణం కోసం గౌతముని త్యాగాన్ని ప్రోత్సహించింది చెన్నుడే అని చెప్పారు. ఈ కావ్యంలో చెన్నునికి ఒక ఉన్నత స్థానం కల్పించారు. నగర సందర్శనంలో సిద్ధార్థుడు చూసిన నాలుగుదృశ్యాల గురించి వృద్ధుని, బాలుని, శవం, రోగిని గూర్చి తనకు తెలిసిందంతా చెప్పిస్తాడు కవి. జరాతత్వాన్ని, మృత్యురహస్యాన్ని వివరిస్తారు. ఈ ప్రపంచం దుఃఖమయమనిపిస్తాడు.

" ఈ చరాచర ప్రకృతిలో నేది నిత్య
మేద నిత్య ? మెయ్యది నిజ ? మేదికల్ల ?
భ్రాంతి చిక్కిన మిథ్యా ప్రపంచ రీతి
తలపం చిత్రవిచిత్ర మౌ కలగం దోచు" (సుబ్బారావు కుర్రా 1965, పుట - 2-47)

వైదికాచారాలు విజృంభించి, కర్మ సిద్ధాంతానికి విపరీతమైన వ్యాఖ్యలు పుట్టుకొస్తున్నాయి. చాతుర్వర్ణ వ్యవస్థను బట్టి వృత్తి, కులం వస్తున్నాయి. ఈ చాతుర్వర్ణ వ్యవస్థ వలన ప్రజలు అశాంతితో వున్నారని, ఏది నిజమో, ఏది అసత్యమో తెలుసుకోలేకపోతున్నారని అందుచేత అశాంతికి గురిఅవుతున్నారని కవి వర్ణించారు. సిద్ధార్థుడు ఈ సత్యం తెలుసుకోలేక బాల్యం నుండి గౌతముని మనసు తామరాకు మీద నీటి బిందువులాగ ప్రపంచ సుఖాలు అనుభవిస్తున్నా గౌతముడు జ్ఞాన నిమగ్నుడైన తపస్విలా, శాంత చిత్తుడైన సాధువులాగా, ఏదో కలవరించే ముముక్షువులా వైరాగ్య బుద్ధినుండే ఉత్తమ జ్ఞానిలా ఉ న్నాడని కవి వర్ణించాడు.

నగర సందర్శనంలో సిద్ధార్థుడు చూసిన నాలుగు దృశ్యాలు అతని మనసును వేధించాయి. తాను చదివిన చదువులు చావు, పుట్టుకల రహస్యం ఛేదించలేదు, వీటికి నివృత్తి ఉందా? ఒక నూతన తాత్త్విక చింతన బయలుదేరితే తప్ప సమస్యకు పరిష్కారం లేదనుకొన్నాడు. నిస్వార్థ జీవి మాత్రమే ఈ పనిచేయగలడు అని నిర్ణయించుకున్నాడు.

" అకట బడుగుల కన్న మొసగిఁ

యాపదలం గ్రుంగు నార్తుల నాదరించి

రుగ్మతల కలంగు ప్రజల కారోగ్యమిచ్చి

జాతినలరించు సతము నిస్వార్థజీవి " (సుబ్బారావు కుర్రా 1965, పుట - 3-22)

అని ఆలోచించి ఇల్లువదలి వెళ్ళటానికి నిశ్చయించుకున్నాడు. ఈ సందర్భంలో కవి గౌతముని మనస్సంఘర్షణ చక్కగా వివరించాడు.

జ్ఞానోదయం తరువాత బుద్ధుడు బోధించిన ధర్మాన్ని వివరించి కవి మానవ సమాజంమీద అధర్మ ప్రభావాన్ని వివరించారు. శాంతి దూత అయిన గౌతముని అహింసా జ్యోతి దేశదేశాలలో ప్రదీప్తమయ్యిందని వర్ణించారు. దారుల్లో దోచుకొనే దొంగైనా, దయలేని కసాయి అయినా, పతిత జాతి వారైనా బుద్ధధర్మమూర్తి సుధామధురోక్తులు విని మారిపోయారని వర్ణించారు. అశోకుని లాంటి చక్రవర్తులు ఆనందుని లాంటి ప్రియశిష్యులు, నాగార్జునుని లాంటి తెలుగు బిడ్డలు, త్యాగాభిమానంతో బౌద్ధ మతాన్ని వ్యాపింపజేశారని కవి వర్ణించారు. క్రీస్తు, మహాత్మాగాంధీ, నెహ్రూ, వినోబాభావే, మొదలైనవారు బుద్ధుని ఆశయాల ఆధారంగా ప్రజాశ్రేయస్సుకై శ్రమించి ఆ మత గొప్పతనాన్ని కవి వివరించారు. విప్లవజ్యోతి అయిన బుద్ధుని అతని ధర్మ ప్రభావాన్ని కవి చక్కగా వర్ణించారు. మానవత్వం నేర్పిన మతం ముందు ఇతర మతాలు బ్రతుకలేవని కవి జోస్యం చెప్పాడు. ఆ జ్యోతిమూర్తికి అంజలి ఘటించారు.

### 2.6.1.9 ముముక్షువు :

ఈ కావ్యాన్ని జయరాం గారు "రమకటాక్ష" అనే కలంపేరుతో రచించారు. క్షేమేంద్రుని బోధి సత్త్వావధాన కల్పలతలోని డెబ్బై రెండవ పల్లవంలోగల ఉపగుప్తావదాన కథ ఇతివృత్తంగా చేసుకొన్నారు. మొదటి చూపులోనే ఉపగుప్తుని అందానికి మరులుగొన్న వాసవదత్త అతనికి తన ఇంటికిలోకి రమ్మని ఆహ్వానం పలికితే ఆమె కోరికను తిరస్కరించి తగిన సమయంలో వస్తానని చెప్పి ఉపగుప్తుడు వెళ్ళిపోతాడు. ఈలోపు రాకుమారుడు ఆమెను బలాత్కరిస్తే, శీలరక్షణకు ఆమె అతడిని హత్య చేసింది. దానికి శిక్షగా చిత్రహింసలు అనుభవిస్తుంది. రక్తమాంసాలోడుతున్న ఆమెకు ఉపగుప్తుడు పరిచర్యలు చేసి మానవతకు ప్రతిరూపం అయ్యాడు. ఈ పరిచర్యలతో అతడి మహాకరుణ, సహనం వెల్లడయ్యాయి. అతడామెకు బుద్ధుణ్ణి కరుణ పంచియిచ్చి, బుద్ధ ధర్మాన్ని బోధించాడు. ఉపగుప్తుడు మొదట ఆమె ఆహ్వానాన్ని తిరస్కరించి తగు సమయంలో వస్తానని చెప్పడంలో ఒక మహార్థం ఉంది. ఆమెలో పరివర్తన రావడానికి తగిన సమయం అవసరమని అతడు భావించాడు. శృంగార స్వరూపిణి అయిన వాసవదత్త ఉపగుప్తునికై

తపించి సచ్చీలగా మారింది. నిజంగా ఆమెలో పరివర్తన వచ్చే రాకుమారుని నిరాకరించింది. ఆమెకు లోభ, మోహాలు లేవు. ఉపగుప్తుడు జితేంద్రుడు, వివేకశీలుడు, వాసవదత్త రోగ నిదానమెరిగిన భిషక్కు. కాబట్టే తగిన సమయంలో వస్తానన్నాడు. వాసవ దత్తలో తగిన మార్పు రావడానికి అవకాశం కల్పించాడు. బోధిసత్వులకు సహజమైన సహానుభూతి, మహాకరుణలు పుష్కలంగా ఉన్నాయి. రాజదండనకు పాత్రురాలైన ఆమె ఇప్పుడు అనేక కష్టాలు అనుభవిస్తుంది. ఇప్పుడామెలో శృంగార భావనకు తావు లేదు. ఆమెకు కావలసింది నిజమైన ఆదరణ. అందుకే చిరుమందహాసంతో ఆమెను తన అంకము మీద చేర్చి చీము, నెత్తురు తుడిచి తన అంగవస్త్రాన్ని చించి గాయాలకు కట్టుకట్టాడు. ఆమె దుఃఖ స్థితికి ఏడ్చాడు. అతనిలో మహాకరుణ కరిగి కన్నీరై స్రవించగా, బుద్ధధర్మసారాన్ని ఆమెకు ఉపదేశించాడు. తృష్ణను జయించినవాడు ఇంద్రియ విజేత అని, చిత్తంలోని మాలిన్యాన్ని కడిగి సిద్ధవిభుడై బుద్ధుని దీక్ష వేడమన్నాడు.

> " పుట్టుచున్ గిట్టుచున్ వెండిపుట్టుచుంట
> చర్చసేయగ నిది యొక చక్రమగును
> సతము జనులెల్ల సద్బుద్ధి జక్రమునకు
> అందరానట్టి దవ్వున కరుగ వలయు" (రామ కటాక్ష 1970, పుట 4-49)

అని బౌద్ధ కర్మ సిద్ధాంతాన్ని వివరించి ధర్మపద సారాన్ని తెలిపి, వైరాగ్య సంపదకు నిలయమై, శాంతికి ఉనికి పట్టు అయిన ఆరామంలో బుద్ధుని పాద సన్నిధికామెను చేర్చాడు. మూర్తీభవించిన మానవత్వానికి ఉపగుప్తుడు ఉదాహరణ. ఒకప్పుడు యౌవన సౌందర్యాలతో తొణికిసలాడుతున్నపుడు ప్రతి మగవాడు ఆమెను కోరినవాడే. కానీ చిక్కి జీర్ణమై చిత్రహింసల బారినపడినపుడు ఆమె వైపు ఎవ్వరు కన్నెత్తి చూడలేదు . అపుడు మానవత్వ సంభూతమైన కరుణతో ఉపగుప్తుడు ఆమెను ఆదుకొని బుద్ధుని కడకు చేర్చాడు. ఇక్కడ కవి బోధిసత్త్వుని సేవలు వర్ణించి మానవతావశ్యకత చాటారు.

**2.6.1.10 అశోక ధర్మ చక్రము :**

ఈ కావ్యాన్ని మన్నె నాగేశ్వరరావు గారు రచించారు " అశోకుని గుండెలో గూడు కట్టుకొని చెలరేగిన ధర్మాధర్మముల సంఘర్షణలు, తత్ఫలితంగా ప్రపంచానికి అందించిన మానవతావాదం మనసులో నుంచుకొని ఈ కావ్యాన్ని తీర్చిదిద్దినారీ కవీంద్రులు" ( వెంకటేశ్వరరెడ్డి అన్నపరెడ్డి 2005 పుట 173) అని కావ్య పీఠికలో 'ఆచార్య రంగ' వ్రాశారు. ఈ కవి బౌద్ధ ధర్మసారాన్ని జీర్ణించుకొన్నారు. నేటి దురాచారాలు, సాంఘిక అసమానతల మధ్య తలసూపే సమస్యలకు పరిష్కారం బౌద్ధ ధర్మమే తగిందని వీరి నమ్మకం.

జంతుబలులు, దురాచారాలకు, సాంఘిక అసమానతలకు పరిష్కారం బౌద్ధమని కవి దృఢ విశ్వాసం. కళింగ యుద్ధం ద్వారా హింసాస్వరూపాన్ని తెలుసుకుని బాధపడి అహింసా ప్రాముఖ్యాన్ని గుర్తించగలిగిన అశోకుడు, హింసా స్వరూపిణి కాళికాంబ విగ్రహాన్ని ముక్కలు చేసి, అహింసకు ప్రాధాన్యతనిచ్చిన బౌద్ధ దీక్ష స్వీకరించారు. బౌద్ధ ఆశ్రమ ప్రాంతాలు జ్ఞానలోకాలట. అక్కడ బౌద్ధులు మధురమై మాటలతో వికసిత మనస్సులతో అందరి క్షేమం కోసం, విశ్వ శాంతికోరుతూ ధర్మమూర్తుల వలె వెలుగొందుతారట. హేతువాదం ఆధారంగా విలసిల్లే బౌద్ధమే తగిన మతమని వీరి అభిప్రాయం. అందుకనే బౌద్ధారామాల వర్ణనలో, భిక్షువుల వర్ణనలో శాంతాన్ని వెల్లివిరిసేటట్లు చేశారు. అశోకునిలో పరివర్తనకు ఉపగుప్తాచార్యుని హితబోధ మరింత మెరుగుపెట్టి సర్వమానవాళి సౌఖ్యం కోసం, బౌద్ధ ధర్మ సత్యబద్ధుడై ధర్మచక్రంలో సాగేట్లు చేసింది. హీన జాత్యుద్ధరణ, స్వార్థరహిత ధర్మాచరణ పరహిత భావనలు మృగ్యమైన ఈ ప్రపంచంలో జాతిమత ప్రభోధాన్ని దహించుకుని 'సంఘ సేవయే' బౌద్ధ సంస్కారం కాబట్టి దీనుల నుద్ధరింపుము అనే ఆచార్యుని పలుకులు అశోకునిలోని మానవత్వాన్ని మరింత దీపింపజేశాయి. కాబట్టే

" జాతి భేదంబులు జవి చూడఁబోను
సత్య ధర్మము లహింసయు తలఁబూని
మానవ సేవలో మసలుదు నేను
దీనుల సేవకై తిరుగుదు నేను . . . . "

(నాగేశ్వరరావు మన్నె 1975 పుట - 4.4)

అని ప్రతిజ్ఞ చేశాడు..

" రక్త పాతంబుతోఁ గూడు రాజ్యమేల ?
ధర్మ సంరక్షణము లేని ధనమదేల
ప్రజల హృదయాల నిలువని ప్రభువదేల
పరితపించియు మాఱని నరుఁడదేల ?"

(నాగేశ్వరరావు మన్నె 1975 పుట - 4.23)

అని తలచి 'కరుణ సత్యమ్మహింస' తో కూడిన ధర్మసాయంతో భువిలో జరిగే హింస మాన్పించడానికి అశోకుడు పూనుకున్నాడు. అశోకుని పరివ్రాజక దీక్షకు చింతించినా, భార్య కీరవాణి మనస్సుమార్చుకుని దీక్ష స్వీకరించింది. కర్మసాక్షికి రశ్మి ధర్మం వలె, పుష్పానికి తావివలె, నెలరాజుకు వెన్నెలవలె, శబ్దానికి అర్థం వలె దీనమానవసేవలో భాగస్వామి అయింది. జీవుల్ని చంపడం మాత్రమే కాదు పరుల్ని

హింసించటం కూడా హింసే అని, మృగయా వినోదాలు మధుమాంస సేవనాలు మాన్పించి 'నవమానవ సంస్కృతి'ని పెంచాడట అశోకుడు. పశువైద్యశాలలు కట్టించాడు, సత్రాలు కట్టించి బాటసారుల కోసం బాటలు వేయించి, బాటలకిరువైపుల చెట్లు నాటించి వంతెనలు, ఆనకట్టలు నిర్మించాడు. 'శాంతి రాజ్యం నెలకొలిపే బౌద్ధ సూత్రాలు రాయించి' ప్రజల బౌద్ధమత గొప్పతనాన్ని అశోకుడు తెలియజేశాడు.

చాలా సంవత్సరాలు గడిచాయి. అహింసా సూత్రాలు, బౌద్ధశిల్పాలు మాత్రం చెక్కు చెదరలేదు. శిల్ప సంపద ద్వారా చిత్రరూపాలద్వారా వాఙ్మయం ద్వారా బౌద్ధాన్ని ఎన్నో విధాల కీర్తించి పూర్వుల్ని స్మరించిన కవి అపర బుద్ధుడైన నాగార్జుని, బౌద్ధ ధర్మాన్ని ఆచరించిన గాంధీజీని కూడా కవి స్తుతించారు.

" గాంధీజీ ఘన బౌద్ధ ధర్మమున ముఖ్యంబౌ నహింసా స్థితిన్
బందీ భూత మొనర్చె హూణ విభుసైన్యస్తోమహంకారమున్
సంధించెన్ హిత బౌద్ధమార్గయుత మౌ సత్యాగ్రహాస్త్రంబునే
బంధమ్ముల్ దెగగొట్టె భారతికిం గూర్పంజాలె; స్వాతంత్ర్యమున్ "

(నాగేశ్వరరావు మన్నె 1975 పుట - 5.37)

గాంధీజీని ప్రభావితంచేసిన బౌద్ధం స్వాతంత్ర్య సమరంలో పాలుపంచుకొని నెహ్రూనాకర్షించి మూడు రంగుల జెండాలో అశోక చక్రాన్ని చేర్చడానికి కారణమైనది. ఈ ప్రపంచంలో సంఘసేవకు పెద్దపీట వేయాలని, దీనులను ఆదుకోవాలని ఆచార్యుడు అశోకునికి బోధించాడు.

**2.6.1.11 బుద్ధ పురాణం :**

పెన్మెత్స రాజం రాజు సరళంగా, రమ్యంగా అర్థగాంభీర్యంతో వ్రాశారు. బుద్ధుని వికాసాన్ని చక్కగా వర్ణించారు. దీనిలో అవధాన పర్వం, కథా ప్రారంభం, ప్రమోదపర్వం, నిష్క్రమణ పర్వం, అన్వేషణపర్వం, సంచారపర్వం, విశ్వవ్యాప్తపర్వం మొదలైన పర్వాలున్నాయి. చివర బుద్ధగీత చేర్చారు. జన్మచేతనే ఎవడు బ్రాహ్మణుడు కాడంటూ కుల నిరసన తెలియచేసారు.

" జడలు దాల్చిన ఘన గోత్ర జన్మవలన
నెవడునుం బ్రాహ్మణుండు కావని యందు
సత్యనిరతాభి నిరతుడే సద్గుణుండె
బ్రాహ్మణుండని నే సదా పలుకు చుందు "

(వెంకటేశ్వరరెడ్డి అన్నపరెడ్డి 2005 పుట - 174)

అంటూ బౌద్ధ తత్వాన్ని వివరించారు కవి.

### 2.7.1.12 ధర్మ సామ్రాజ్యం :

కరుణ తప్ప ఈ ప్రపంచంలో మానవుల సమస్యలకు పరిష్కారం లేదు అనే పరమార్థంతో అల్లాడి దినమణి ధర్మసామ్రాజ్యం అనే కావ్యాన్ని రాశాడు. కవి ఎప్పుడో చదివిన బౌద్ధకథ వాసవదత్త కథ గుర్తుకు వచ్చి కావ్యరూపం సంతరించుకొందని కవి వ్రాశారు.

వాసవదత్త అశోక చక్రవర్తుల ప్రణయం ఆధారంగా బౌద్ధధర్మ కవికి బౌద్ధ ధర్మ వివరణతో రచించారు. బౌద్ధ ధర్మాలన్నా పంచ ప్రాణాలు. అశోక రాజ్యం ధర్మానికి ప్రతీక. అందుకనే కవి ధర్మ సామ్రాజ్యం అనే పేరుపెట్టారు. వాసవదత్త సౌందర్యం ఉపగుప్తుని ఆకర్షించలేక పోయింది. అదే సౌందర్యం అశోకుని కట్టిపడవేసింది ఈ ముగ్గురి మధ్య కథ నడుస్తుంది. కవి వాసవదత్త పాత్ర అద్భుతంగా సృష్టించారు. ఈమె గురించి సంజీవదేవ్ పీఠికలో అంటాడు "ఆమె ఒక పూర్ణకుంభం. అందులో హాలాహలం పీయూషం - రెండూ సఖ్యత కలిగి ఉంటాయి".

(దినమణి అల్లాడి 1977 పుట -28 )

విరుద్ధ మానవ ప్రకృతుల కామె సంశ్లేషణ. ఈ కవి తన మిశ్రమ చింతాస్రవంతిని పరస్పర విరుద్ధ భావతరంగాల్ని, వాసవదత్త, ఉపగుప్తుల ద్వారా వ్యక్తం చేస్తాడు. అందమైన వాసవదత్త ఉపగుప్తుని సశరీరంగా ప్రేమిస్తుంది.

ఉపగుప్తుడు ప్రేమించడు. ప్రేమభంగురత అతడు వివరిస్తే, శారీరక ప్రేమ మాధుర్యాన్ని ఆమె వివరిస్తుంది. ఉపగుప్తుడు భిక్షకు వాసవదత్త వాకిట్లో నిలబడ్డప్పుడు ఆమె సర్వం మరిచింది. అప్రయత్నంగా ఇలా అంది.

" లోనికి రండి స్వామి తృటిలోన సవరింతును బిక్ష చాలసే
పై నటులున్న దేగద, మహాత్ములిటుల్ దయచేసి, ఆగ్రహం
బూనక దాసిపైన దయ నుంచి క్షణమ్మిటు వచ్చి వేగిరం
బే నొనరించు భిక్ష గ్రహించి తిరైన తరింతు నెంతయున్. "

(దినమణి అల్లాడి 1977 పుట -29 )

ఉపగుప్తుడు లోనికి వెళ్ళిన తరువాత తన ప్రణయ భావానికి సంకేతంగా ఆమె అతని బిక్షాపాత్రలో పూలు, సుగంధ ద్రవ్యాలుంచింది. బాధలో ఉపగుప్తుడు

" నాలో నేమగుపించె నీకు ధనమా - నా వేషమ్మా ? లేక నా

లో లన్మానసమా? లలాసమ? లసద్రూపమ్మ ? కాకున్నానిం

కేలావణ్యము జూచి నీ మనసులో నిట్లయ్యే ? లేదేని యే

దే లక్ష్యమ్మున కిట్లానర్చితివో ? నీ వేమైనా ఉన్మాది వో ?"

(దినమణి అల్లాడి 1977 పుట -32 )

నాలో నీకే కనిపించింది ధనమా, నా వేషమా, నా మనస్సా, ప్రేమా, ఏ అందం చూచి నీ మనస్సు ఇలా అయింది. ఏ లక్ష్యం కోరి నీవు ఇలా అంటున్నావు. ఉన్మాదివా అని ప్రశ్నిస్తాడు. ఈ పద్యం ఉపగుప్తుని నిర్మలమైన మనసును తెలియజేస్తుంది. అపుడు వాసవదత్త

" దివ్య మీ సృష్టి ఇది ప్రసాదించినట్టి

జీవితపు సౌందర్యమేల వర్జింప వలయు ?

చాలు కరుణామయులు చేయి చాచి మిమ్ము

వేడు కొని చుంటి పెట్టుడు ప్రేమభిక్ష "    (దినమణి అల్లాడి 1977 పుట -35 )

అంటుంది వాసవదత్త. ఉపగుప్తునిది ఆదర్శవాదం, వాసవదత్తది లౌకికవాదం. చివరికి వాసవదత్త బౌద్ధ సన్యాసిగా మారడంతో కథ ముగుస్తుంది.

**2.6.1.13 తథాగతీయం :**

ఈ కావ్యాన్ని 'అద్దంకి కేశవరావు' రచించారు. దీనిని ఆయన సంపూర్ణ గౌతమ బుద్ధ చరితంగా వ్రాసారు. ఈనాడు బౌద్ధంలో ఆచరిస్తున్న పద్ధతులు అసలు బౌద్ధమతానికే విరుద్ధమైనవి అవి ఎలా వచ్చాయో వివరించారు. గాంధీ మహాత్ముడు బుద్ధుని బోధనల్ని వెలుగులోనికి తీసుకురావడంతో ఆంధ్రదేశంలో బౌద్ధేతివృత్తాల మీద ఆసక్తి పెరిగిందని రెండు ప్రపంచ యుద్ధాల్లో నలిగిపోయిన ప్రపంచానికి ఉపశమనం బౌద్ధంలోనే ఉందని, బుద్ధం శరణం గచ్ఛామి తప్ప మరోమార్గం లేదు అంటారు కవి. ఈ ఆవశ్యకత గుర్తించే ఈ బృహత్కావ్యాన్ని ఆంధ్రదేశానికి అంకితం చేసారు. 20 శతాబ్దంలో బౌద్ధం మీద రాసిన కవులంతా బౌద్ధులు కారు. వారు ఇతివృత్తంకోసమే బౌద్ధం రాశారు అంటారు కవి. హేతువాది అయిన కేశవరావు జాతక కథలను నమ్మలేదు. జన్మరాహిత్యం కోరిన బుద్ధుణ్ణి పునర్జన్మలోనికి నెట్టడం బౌద్ధాన్ని వక్రీకరించడమే, ఇది మహాయానుల పని అయి ఉంటుంది. (4073-74)

నేను దేవుని కాదన్నా, కాదల్చుకోని బుద్ధుణ్ణి కాలక్రమంలో చరిత్ర దేవుణ్ణి చేసింది. గుడులు గోపురాలు వెలిశాయి. ఆచరణపోయి ఆరాధన మొదలైంది. ఇవన్నీ చూసి అద్దంకివారు అసలు సిసలైన

బౌద్ధాన్నే రాశారు. నాలుగువేల పద్యాలలో చివరిగా ఈ దిగువ ఆకాంక్షతో పద్యం ముగిస్తాడు కవి

" కుల మత జాతి భేదముల కూలద్రోసి జనాళి శాంతమై

కల కల లాడగా వలయు క్రమసహోదర భావ మందిని

ర్మల హృదయం తరంగలయి మాన్యత మానవ తత్త్వవేత్తలై

యల జడు లెల్ల వీడి శరణాగతులై ఘనబుద్ధబోధకున్."

(కేశవరావు అద్దంకి 1997 పుట - 4077)

ఇలా అసలు సిసలైన బౌద్ధం ఇది బుద్ధుడు చెప్పినవి ఇవి అని కవి వివరించారు.

**2..6.1.14 కరుణా సౌగతము :**

ఈ కావ్యాన్ని కరటూరి సత్యనారాయణ గారు వ్రాసారు. సుగతుని చరితం కరుణ రసపూరితం అందుకే ఈ కావ్యానికి కరుణాసౌగతం అని పేరు పెట్టాను అని కవి వ్రాసుకున్నారు. బౌద్ధమతం అంటే అభిమానం. అందుకే అంకితపద్యంలో ఇలా వర్ణించారు.

" కదిలించెన్ నను బుద్ధ గాథలెపుడో కారుణ్య పూర్ణమ్ములై

మదికిన్ బట్టి ప్రబోధమిచ్చి, నవ ధర్మమ్మేదో బోధించుచున్

కుదిరెన్ భక్తి ప్రవత్తులా సుగతు వాక్కుల్ నన్ను బ్రేరేపఁగా

ఇదిగో కావ్యము వ్రాసి తెచ్చితిని...."

(విజయలక్ష్మి రాయదుర్గం, 2002, పుట - 86)

అని తన అభిమానాన్ని చాటుకున్నారు. ఈ కావ్యంలో అంగుళీమాల, ఆమ్రపాలి, కానుక, సుదాసుడు, సుప్రియ, సుజాత, న్యాయ విచారణ, మహాపరినిర్వాణం లాంటి పన్నెండు కథాంశాలున్నాయి. ప్రతి అంశం ఒక ప్రత్యేక ధర్మసందేశాన్ని అందిస్తుంది.

" చిరునవ్వొకటి శాంతనేత్రముల దోచెన్ మందమందమ్ముగా,

గురియించెన్ దయ వాని శీర్షమును మూర్కొంచున్ కృపామూర్తి యా

దరముం జూపుచు తస్కరుండపుడు పదాబ్జములన్ వ్రాల, సో

దర లెమ్మంచు ననుగ్రహించె జనుడంతః పూర్ణకారుణ్యుండై! "

( వెంకటేశ్వరరెడ్డి అన్నపరెడ్డి 2005 పుట - 170)

గురుదక్షిణగా వందమంది చేతివేళ్ళను ఇవ్వడానికి దారికాచి వ్యక్తుల్ని అపహరించి వారి వేళ్ళను

నరికి మాలగా ధరించిన అంగుళీమాలుడు బుద్ధుని కరుణవలన సన్మార్గాన్ని అలవాటు చేసుకున్నాడు. దేశక్షేమానికై నగర వేశ్యగా మారి, బుద్ధుని ధర్మోపదేశంతో తన అజ్ఞానాన్ని తెలుసుకొని నిర్వాణ పథం అనుసరించింది ఆమ్రపాలి. తన సర్వమైన ఒకేఒక దానిమ్మపండు బుద్ధునికి కానుకగా యిచ్చింది ఒక వృద్ధురాలు. శీతాకాల చలిలో పద్మాల కొలను పాడైపోగా అపురూపంగా మిగిలిన ఒకే ఒక పద్మాన్ని అమ్మజూపాడు సుదాసుడు. కానీ తరువాత మనసుమార్చుకొని ఆ పద్మాన్ని బుద్ధునికి అర్పించాడు. దేశంలో క్షామం విలయతాడవం చేస్తుంటే ధనవంతులు వెనుకడుగు వేస్తుంటే మానవత్వం ఇంకా మిగిలి ఉందని తెలియచేస్తూ బిక్షపాత్ర నెత్తి ధనికులలో మార్పుతెచ్చింది సుప్రియ. తన ఒక్కగాని ఒక్క కుమారుడు పాముకాటుకు మరణించగా బ్రతికించమని బుద్ధుని వేడుకొని మరణం నిత్యమని తెలుసుకొంది 'కిసగౌతమి'. ఎన్నో దుష్కార్యాలు చేసి చివరకు పశ్చాత్తప్తుడై బుద్ధ ధర్మాన్ని శరణుజొచ్చాడు అజాత శత్రువు. బుద్ధుని దర్శించు కోవాలని అనుకుని దర్శించుకోలేక తన దగ్గరకే తెచ్చుకొన్నాడు సునీతుడు. సంతానం కోసం వృక్ష దేవతలకు మ్రొక్కుకొని నైవేద్యమైన పాయసాన్ని సిద్ధార్థునికి సమర్పించింది సుజాత. తాను చేసిన తప్పు బుద్ధునికి అంటగట్టి, నిజం బయటపడగానే బుద్ధభగవానుని దయవలన శిక్ష తప్పించుకొన్నాడు త్రిజటానందుడు. వీరందరి చరిత్రలతో పాటు బుద్ధుని మహాపరి నిర్వాణాన్ని కవి చక్కగా వర్ణించారు.

" కరుణా స్విన్నములైన బుద్ధ కథలా కర్ణింప గ్రావమ్ములున్
గరగున్ గుండెలం బీటమెట్టుకొను కర్కశమ్ము, వైక్లబ్యమున్
మరుగై, మానవతా ప్రరోహములు ధర్మజ్యోతి దీపింపగా
పరమోత్కృష్ట పథమ్ముల లభ్యమగు నిర్వాణాధ్వపాంథాళికిన్ ! "

(విజయలక్ష్మి రాయదుర్గం 2002, పుట - 86 )

ప్రశాంత విప్లవానికి నాంది పలికిన బుద్ధుడన్నా, అతని బోధనలన్నా ఆంధ్రకవులకు అభిమానం ఎక్కువ. బుద్ధుని మీద ఆ అభిమానాన్ని చూపిన కవులలో సత్యనారాయణ ఒకరు.

### 2.6.1.15 సుజాత :

ముక్తి మార్గాన్ని కనుగొనే ప్రయత్నంలో గౌతముడు శోషవచ్చి పడిపోతున్న సమయంలో సుజాత ఆయనకు పాయసం పెడుతుంది. తేరుకున్న గౌతముడు తపస్సు సాగించి బుద్ధుడవుతాడు. సుజాత చరిత్ర బౌద్ధ వాఙ్మయంలో ప్రసిద్ధం. అనేక ప్రక్రియలకు విస్తరించిన ఈమె చరిత్ర కె.వి.ఆర్. నరసింహంగారిని ఆకర్షించి సుజాత కావ్య రచన చేయించింది. ఈ దాన క్రియవల్ల అమరత్వం పొందిన

సుజాత కవి కలలో కన్పించి, ఆమె పొందిన ఉన్నత స్థితికి ఆమె దానతత్పరత, మానవసేవలే కారణమని వివరిస్తుందని ఆమెని కీర్తించారు.

సుజాత, సత్యవ్రతులు ఇద్దరూ దయాశూరులు, దానశీలురు అడిగిన వారికి సత్యవ్రతుడు ఇవ్వగా, అడగకనే దానంచేసే గుణం సుజాతది, కనుకనే వృక్షదేవత మ్రొక్కుకై తీసుకుపోతున్న పాయసాన్నాన్ని గౌతముడికి సమర్పించి జ్ఞానోదయానికి తోడ్పడింది. ఊరిలో కరువు వ్యాపించినపుడు ఆస్తిపాస్తులు కుదువపెట్టి అమ్మి అప్పులు చేసి ప్రజలకు అన్నదానం చేసారు ఆ దంపతులు. వారి దానతత్పరత వర్ణించడంతో ఆగని కవి బుద్ధుని కర్మప్రాధాన్యాన్ని సుజాత నుండే నేర్చుకొన్నట్లు వివరించారు. ప్రపంచంలో దుఃఖాన్ని చూసిన గౌతముడు సుజాత ముఖాన్ని ఆవరించిన నిత్య ప్రమోద భావ రహస్యానికి కారణం, దాన ధర్మాలవల్ల ఆమె పొందే నిత్యతృప్తి అని తెలుసుకొన్నాడు.

" సద సత్ఫలముల నొసగున్
సద సత్కర్మములు వరుస జనులకు, దీనం
గొదవేమి గలదు ? దైవము
నెద దూఱంగ నేల ? బాధ్యులెవ్వరు విధికిన్ "

(నరసింహం కె.వి.ఆర్. 1952 పుట - 3-53)

అని సుజాత మాటలలో కర్మప్రాధాన్యాన్ని గుర్తించాడు. మంచి కర్మలు మంచి ఫలాలు ఇస్తాయని, సచ్ఛీలతతో జన్మరాహిత్యం పొంది, నిర్వాణాన్ని పొందవచ్చు అని బౌద్ధ ధర్మం ఉపదేశిస్తుంది. సుజాత సిద్ధార్ధునికి పెట్టిన ఆహారం సిద్ధార్థుడుగా ఆయనకు అది చివరి ఆహారం, బుద్ధుడిగా చివరి ఆహారాన్ని పావానగరంలో చుందుని ఇంట పొందాడు. అందుకే అంతిమ ఘడియల్లో బుద్ధుడు ఇలా అంటాడు " ఆనందా 80 ఏళ్ళ సుదీర్ఘ జీవితంలో తథాగతుడు స్వీకరించిన రెండే రెండు భోజనాలు అత్యంత ఉత్తమాలు, పవిత్రాలు అవి ఒకటి సుజాత సమర్పించిన పాయసం, రెండోది చుందుడు సమర్పించిన హారం. (నరసింహం కె.వి.ఆర్. 1952 పుట - 3-53)

ఈ విధంగా బౌద్ధం చెప్పే సత్కర్మలొసగే సత్ఫలితాలు, కర్మ పునర్జన్మల సంబంధాన్ని వివరించి, కర్మ ప్రాధాన్య కావ్యంగా దీన్ని తీర్చిదిద్దారు.

**2.6.1.16 సౌందర నందం :**

పింగళి, కాటూరి సౌందరనందం కావ్యాన్ని 1932 సంవత్సరంలో వ్రాసారు. ఈ కథ క్షేమేంద్రుని

బోధి సత్యవధాన కల్పలత, థేరి గాథాలలో గల సుందరీనందుల ఇతివృత్తం. దీనినే అశ్వఘోషుడు సౌందరనంద కావ్యంగా మలచాడు. బౌద్ధమత ప్రచారోద్దేశ్యంతో అశ్వఘోషుడు ఈ కావ్యాన్ని వ్రాసాడు. ఈ ఇతివృత్తాన్ని స్వీకరించి పింగళి కాటూరి కవులు మూడువందల యాభైఐదు పద్యాలతో కావ్యంగా తెలుగులో రచించారు. బుద్ధుని త్యాగాన్ని కవులు కావ్య ఆరంభంలో వర్ణించారు.

" యన్మహాత్యాగ మహిమమ్ము నాలకించి
మూఁడు కాలముల్ రోమాంచమును వహించు
నేడు దీవులకున్ బ్రాకి యెవని ధర్మ
లతలు ననలెత్తె నాశాక్యపతి సుతుండు "

(కాటూరి పింగళి 1932, పుట - 1-1)

అని ప్రథమ సర్గలోనే బుద్ధబోధతో నింపారు. ఈ కావ్యం బుద్ధుని బోధనలను వర్ణించడంలో విశిష్టమార్గాన్ని అనుసరించింది. ప్రప్రథమంలో కపిలవస్తు పురప్రజలకు బౌద్ధ ధర్మసారం తెలిపి, జీవితం అశాశ్వతమని బోధించారు. నందునికి దీక్ష ఇచ్చే సమయంలో వయస్సు క్షణికమైందని, మృత్యువు నిర్ధయురాలని, తెలిపి నందునికి విరక్తిపుట్టించే ప్రయత్నం చేశాడు. నందునిలో ఇంకా నిలిచి ఉన్న కామ వాసనలను అణచడానికి నిరుపేదల పాట్లను, లోకంలోని దీనత్వాన్ని విశ్వదైత్వాన్ని, బౌద్ధ ధర్మసారాన్ని వివరించి వ్యక్తి ప్రేమసిద్ధాంతాన్ని సమిష్టి ప్రేమగా మలచుకోమన్నాడు. ఇలా అంచెలంచెలుగా ఉపదేశించినవే ధర్మం నందునిలో పరివర్తన తెచ్చి ఫలించిన పద్ధతిని తొమ్మిదవ సర్గలో వివరించారు కవులు. విరహంతో దుఃఖస్వరూపాన్ని తెలుసుకొని నిర్మాణపథాన్ని భూతదయతో అన్వేషిస్తూ తనను తాను సంస్కరించుకొంది సుందరి.

సుందరితో కేళిలో మునిగి సుందరికి అద్దం చూపుతున్నాడు నందుడు. బుద్ధుడు ఆ సమయంలో తమ వాకిట బిక్షకై నిలబడ్డ సంగతి అతడు గమనించలేదు. ఆ తరువాత దాసివల్ల తెలుసుకొని, సుందరి అలంకరించు కొనే మకరికలు ఆరకముందే వస్తానని ఆమెకు వాగ్దానం చేసి, బుద్ధుని కొరకు వెళ్ళి ఆయనను కలిశాడు. నాటికి బిక్ష పూర్తి అయిందని బుద్ధుడు చెప్పి నందునికి భిక్షపాత్ర ఇచ్చాడు. మనసు మగువ మకరికలపై ఉన్న బుద్దుని బలవంతంతో నందుడు పరివ్రాజ్యం స్వీకరించాడు. ఆ సమయంలో పరువాన్ని గూర్చి, ముసలితనం, రోగం, మృత్యువుల్ని గూర్చి వివరిస్తాడు. పరువం నీటి బుడగ లాంటిది. ముసలితనం రాకముందే విషయలోలత నుండి మేల్కొని ఇంద్రియాల్ని జయించాలి అంటూ

" తల్లియెదలోని బిడ్డను దస్కరించు

బిగువు, గౌగిలి తెగద్రెంచి ప్రియుల బావు

నకట! మృత్యువు నిర్దయురాలు, దాని

లీలకుం బ్రతికారముల్ లేవు జగతి ”      (కాటూరి పింగళి 1932 పుట 3-27 )

అని మృత్యుస్వరూపాన్ని వివరించారు. బుద్ధుడు వయస్సుగూర్చి వివరిస్తూ ఈ విశ్వంలో పూచిన ఎన్నో పుష్పాల్లో నీవొక్క పువ్వు మాత్రమే ఎదనిల్పావు, ఒక్కటి వాడి రాలినపుడు కలిగే బాధను నివారింప వశంకాదు అంటూ

“ కొడుకులు లేని వారల కుం గూరిమి బిడ్డవు, మాతృహీనులౌ

బుడుతకెల్లం దల్లివయి పోషణ సేయుము, నా యనంగలే

కడలెడు దీనులన్ మనువు, మార్తుల కాదరువై భజింపు, మీ

పుడమ్మి దివమ్ము సల్పుమిదే పో, పరమార్థము బౌద్ధజాతికిన్.”

(కాటూరి పింగళి 1932 పుట 7-36 )

అప్పటికి నందునిలో మార్పు కన్పించకపోయేసరికి బౌద్ధ బిక్షువులు జంతుబలులు మాన్పిస్తూ మాలపల్లెలో మంచినుపదేశిస్తూ, రోగులకు ఉపచారం చేస్తూ అనాధల్ని ఆదరిస్తూ, జనులకు ధర్మదీక్షనిస్తూ ధర్మదూతలవలె తిరుగుతుంటారు. కానీ నందుడు మాత్రం తన ప్రియను స్మరిస్తూ విరహంలో కాలుతుంటాడు.

“ ఈ దిసకు నీదుచూపులు, ఆ దెసకున్ నాదుచూపులల్లిక గొనియీ

రో దోంతరమునం గలయుట, యేదర్శన భాగ్యమంబు జేక్షణ ! మనకున్ ”

(కాటూరి పింగళి 1932 పుట 5-14 )

అంటూ ఆమె అంబుజం అంటారు కవి. అంబుజ, భాస్కరుల ప్రణయం అందరికీ తెలిసిందే. కవులు ఇక్కడ బౌద్ధం చేప్పే విశ్వప్రేమ లక్ష్యం కల్పించి వర్ణించారు.

సౌందరనందం ఒక మానవతా వాద మందిరం. వెలివాడలో వెలసిన దేవాలయం. ఇది క్రొత్త ధర్మమార్గాన్ని చూపింది. ఇది ఒక చారిత్రక అవసరాన్ని తీర్చడానికి రూపొందిన కావ్యం. రూప, అరూప, మాన, ఉదచ్చ (Restlessness) అవిద్య అనే ఐదు సంయోజనలను దాటి అర్హతుడౌతాడని సమణేవ భిక్షు శుశ్రూష ఉపసంపదలనే దశలు దాటి సమణుడు అర్హుడౌతాడు. నందుడు అర్హుడయ్యాడు. సుందరికూడా అర్హత్వంలో అతడి సహధర్మచారిణి అయింది.

దుఃఖ వివశుడై అనాథ బాలకుడు నందుని దళితవాడకు తీసుకువెళతాడు. అక్కడ ఒక బిక్షువు వృద్ధురాలికి సేవ చేస్తుంటాడు. ఆ వృద్ధురాలు తన కొడుకు, కూతుర్లుల్ని సుందరీనందులకు అప్పగించి కన్నుమూసింది. బుద్ధుడు పిల్లలకు నందుడు సుందరి అని పేరుపెట్టాడు. అర్వాంతలైన సుందరి నందుల దాంపత్యశృంగారాలు వాత్సల్యంగా మారి, ఆ వాత్సల్యం విశ్వవ్యాప్తమైంది. అసమానతలు చూపే మార్గం బౌద్ధంలోని మహాకరుణయే అని పరిష్కారం చూపారు. సత్యం, దయ, ధర్మాలు మూడు బౌద్ధమంత్రాలు వరుసగా ఈ మూడు నందుడు, సుందరి, బుద్ధులకు ప్రతీకలయ్యాయి. ఆ మంత్రసంగమమే సౌందరనందం.

## 2.7. బౌద్ధ చారిత్రక స్థల ప్రభావిత రచనలు :

బుద్ధుడు జీవించిన కాలం నుండి ఆంధ్రప్రాంతం బౌద్ధ ప్రాధాన్యత కల్గిన స్థలం. బౌద్ధంలో శూన్యవాదాన్ని ప్రతిపాదించిన ఆచార్య నాగార్జునుడు, భవ్యుడు, ఆర్యదేవ, ధర్మకీర్తి మొదలగు వారు ఈ ప్రాంతములో జీవించి బౌద్ధమత వ్యాప్తికి కృషిచేశారు. అమరావతి, నాగార్జునసాగర్ మొదలగు ప్రాంతాల్లో దొరికిన బౌద్ధ శిల్పాలు, అవశేషాలు  ఆంధ్ర కవుల్ని రచయితల్ని ఎంతగానో ప్రభావితం చేసి వారిచేత రచనలు చేయించాయి.

### 2.7.1 అమరావతి :

ఆంధ్రుల జీవితంలో భాగమైన బౌద్ధసంస్కృతి చిహ్నాలు, శిధిల స్తూపాలు, చైత్యాలు నేటి త్రవ్వకాలలో బయల్పడినప్పుడు వాటిని మన కవులు చూసి ఆ లోకానికి  మానసికంగా పయనించి ఉద్విగ్నులై కవితలు, కావ్యాలు వ్రాశారు. ఆ కోవలోనిదే అమరావతి కావ్యం. దీనిని కొండూరు వీరరాఘవాచార్యులు 1950లో వ్యాసంగా వ్రాసారు, తరువాత కావ్యంగా వ్రాశారు.

ఆంధ్రాభిమానం, శిల్పకళాభిరసజ్ఞత, బౌద్ధ సిద్ధాంతాల త్రివేణి సంగమం ఈ కావ్యం. తెలుగువారి పూర్వ వైభవ మంతా బౌద్ధయుగమే అనీ, అమరావతీ మధుర మంజుల గాథ తవ్వితీసి వివరించి గత వైభవాన్ని స్మరించడంతోపాటు  బౌద్ధమతం ఉన్నతదశ మరియు పతనానికి కారణాలు చక్కగా నిరూపించారు. ఆంధ్రప్రాంతంలో  ఏ సుముహూర్తంలో బౌద్ధచైతన్యానికి అంకురార్పణ జరిగిందో ఆ నిమిషం నుండే బౌద్ధ శిల్పం, బౌద్ధ ధర్మాలు కలిసి అడుగువేశాయి. బుద్ధుని బోధనలవల్ల జంతుబలులు రూపుమాసాయి. వర్ణవర్గబేధాలు తగ్గుముఖం పట్టాయి. అహింసయే బౌద్ధమతంగా పరిఢవిల్లింది. ఈ కావ్యంలో త్యాగ స్వరూపానికి కవి చెప్పిన గాథ మనోహరంగా ఉంటుంది.

గడ్డిమేస్తున్న ముద్దుపెయ్యపుండు కాకులు పొడిచి తినడం చూసిన ఒక కాపుకన్య, ఆ గాయానికి కట్టుకట్టి కాకులకోసం తనచేయిని చీల్చి తన మాంసాన్ని వేసిందట! అది చూసిన బుద్ధభగవానుడు తన దయా యాత్ర సఫలమైందని ఆ కాపు కన్యకు తన ఆశీస్సులందించాడు. కరుణాప్లావితమైన ఇటువంటి గాథలు ఎంతటి కఠినాత్ముల హృదయాలైనా కరిగిస్తాయి. ఆ తరువాత శిథిల శిల్ప సౌందర్యం ద్వారా చరిత్ర పునర్నించిన కవి అశోకుడు ఆదిగా గల బౌద్ధ చక్రవర్తుల స్మరణతోపాటు బౌద్ధ సిద్ధాంతాలు వివరించారు. దుఃఖ భూయిష్ఠమైన ఈ జగత్తులో శాంతి నెలకొల్పడానికి బౌద్ధ ధర్మం తప్ప వేరొకటి సమర్థనీయం కాదు అంటాడు కవి. మానవతకు, కరుణకు, సమతకు ధర్మానికి ప్రతీక అయింది బౌద్ధం ఒక్కటే అని కవి నమ్మకం. అమరావతి స్తూప నిర్మాణంలో పరిశ్రమించిన పెందోట బౌద్ధుల శీల సంస్కారాలు వివరించటమేగాక దివ్యతకు శిల్పాలు తీర్చి, తమ పేర్లు స్మరించని ఆంధ్రులైన పెందోట శిల్పులు త్యాగ భావనకు అంజలి ఘటించారు. ఈ కావ్యంలో నేటి శిథిల శిల్పాలలో నాటి శరణాలయాలు జీవరక్షణ శాలలు గుర్తుపట్టి ఇలా వర్ణించారు.

" విశ్వహితంబు పొంటెనతివేల సుఖంబులు భోగభాగ్యముల్
నశ్వర జీవితంబులు తృణంబుగ త్యాగము చేసి సేవయే
శాశ్వత శాంతి మార్గమని సంతత భూత హితాను సారులై
యీశ్వర తృప్తికై బ్రతికి యేగిరి తెల్గులు బౌద్ధ భూమిపై "

(విజయలక్ష్మి రాయదుర్గం 2001 పుట -100)

అని ఆంధ్రదేశాన్ని బుద్ధ భూమిగా వర్ణించారు. తెలుగు ప్రాంతంలో పండిన బౌద్ధధర్మం ఈ భూతలమంతా నిండిన విధానాన్ని వివరించటంతో కవికి తనివి తీరలేదు. ఆ ప్రతిభకు కారకులైన శాలివాహనుని, నాగార్జునుని జగత్ విముక్తికై వెలువడిన ధర్మాన్ని బోధించే పండితులున్న విశ్వవిద్యాలయాల్ని వర్ణించారు.

బౌద్ధమతం నాశనమవటానికి కారణం - మోసమే అని వివరించాడు. ఒకసారి ఏ మతం గొప్పదో తెలియజేయడానికి మతాచార్యులు ఒక కుండలో పామునుంచి దీనిలో ఏముందో చెప్పినవారి మతం గొప్ప మతమన్నారు. బౌద్ధులు సరైన జవాబు చెప్పేసరికి దానిని మార్చి శేషసాయి విగ్రహమున్న కుండపెట్టి మోసంచేశారు. ఇటువంటి మోసపూరిత చర్యల వల్లే బౌద్ధం పతనమైందిని చెప్పారు. ఈ ద్వేషం మూలంగా అమరావతి చైత్యం అమరేశ్వరాలయంగా మారింది అని వివరించారు. విరోధి మతాల ఈర్ష్య, తురుష్కుల దండయాత్రలు మొదలైన అంశాలు ఈ మత పతనానికి కారణాలని కవి అభిప్రాయం. శత్రుకారణాలవల్ల

కళకేర్పడిన నష్టం మాత్రం కవిగుండెను కలిచివేసింది. దీనిని అందరూ బౌద్ధ ప్రళయమంటే కవి మాత్రం 'శిల్పప్రళయమని' అంటాడు. కవి బౌద్ధచరిత్ర మతపరంగానేగాక, సాంఘిక, రాజకీయపరంగా కూడా పరిశీలించి, నేటి అనేక జీవిత సమస్యలకు పరిష్కారం చూపటానికి తగిన మతం బౌద్ధం ఒక్కటే అని వివరించారు.

### 2.7.2. కళాక్షేత్రము :

బోడేపూడి వెంకట్రావు గారు వావిలాల గోపాలకృష్ణయ్య, పులుపుల శివయ్య, దర్శి లక్ష్మయ్యతో కలిసి నాగార్జున కొండ శిధిల శిల్పాలు, స్తూపాలు చూసి ఉప్పొంగిపోయి ఈ 'కళాక్షేత్రాన్ని' వ్రాశారు. ఈ కావ్యం శ్రీపర్వత వైభవాన్ని, నాగార్జునుని దర్శనాన్ని, బుద్ధుని మానవోత్తమ గుణాల్ని గానం చేస్తుంది. ఇందులో ఉన్న చైత్యాలు శిల్పాలు బౌద్ధోద్ధతికి నిదర్శనాలు, భారతీయ కళా చరిత్రలో నాగార్జున పర్వతం ఒక ప్రకరణం అని దాని గొప్పతనం గురించి ఇలా వర్ణించారు.

" పూజ్య నాగార్జునుని దివ్యబోధమహిమ<br>
గరఁగి జాల్వారి చేతనా కవితములయి<br>
గండ శిలలు నితాంత దీక్షా నిరూఢి<br>
సుందరాకృతులై చెలువొందు నేమొ" (వెంకట్రావు బోడేపూడి 1968 పుట-5 )

అని దివ్యబోధ శిల్పరూపంగా పరివర్తితం కావడం యోగబలం వల్లనే అని కవి నమ్మకం. ఆ శిల్పాల్లో వారి కళా కౌశలంతోపాటు వారి త్యాగసంపదకూడా గోచరిస్తుందని కవి నమ్మారు. ఈ కావ్యం భవిష్యత్‌లో బుద్ధుని త్యాగానికి శాంతికరుణ గుణాలన్నీ బుద్ధుని గర్భంలోదాల్చిన మాయాదేవిలోనే ప్రతిఫలించాయని వర్ణించారు. బుద్ధుడు జన్మించగానే ప్రకృతి పులకించిందని ఇలా వర్ణించారు.

" కకుబంతములు జీవకారుణ్య భావంబు<br>
గుస్తరించినవి క్రొంగొత్త రీతి<br>
వాయు మండలము, విశ్వప్రేమ గీతంబు<br>
లాలపించనవి నిరంతరముగ<br>
రోదోంతరము సమతాదివ్య సందేశ<br>
మందించినవి తమోహారకముగ<br>
సర్వభూతము లహింసా ధర్మగరిమంబు

నవధరించినవి యుచ్చైస్స్వరముల ; ”

(వెంకట్రావు బోడేపూడి 1968 పుట-21)

అని కవి ప్రకృతిలో ప్రతిఫలించిన బౌద్ధధర్మాన్ని గుర్తించారు. మానవీయ బుద్ధుడు చూపిన ధమ్మపద సారాన్ని కవిత్వీకరించబడడమే కాక దుఃఖ స్వరూపం, త్యాగం యొక్క గొప్పతనాన్ని కవి వివరించారు.

“ సమతాధర్మము నిల్చుచోట బహుధా సంసార దుఃఖవ్యథల్

శమనం బందెడు చోటు సర్వజనతాస్వాంతంబు ప్రేమైకసా

త్రముగా జాలినచోట జన్మయు మహోదాత్తావ్యయానందధా

మమునై, మించిన చోటు జేరుడిదై సమ్యగ్జోధనా రూఢులై ! ”

(వెంకట్రావు బోడేపూడి 1968 పుట-24 )

అని బుద్ధుని నిర్మాణ సౌధాన్ని ఆహ్వానించారు.

అనాధలైన శిశువులకు తామే తల్లిదండ్రులవుతూ, వ్యాధి పీడితులను ప్రేమతో చూసే వైద్యులకు జాంభారులకు ఊతకోలలవుతూ, విద్యార్థులకు పాఠశాలలు, సాధనకు దీక్షాశాలలు బ్రతుకువారికి సత్రశాలలు, బాధలు మాన్పటానికి వైద్యశాలలు, హృదయానికి సంతోషం గూర్చే ధర్మాన్ని వివరించటానికి బోధనాశాలలు, నిర్వాణాన్ని కూర్చు ధ్యానశాలలుగ బౌద్ధారామాలు విలసిల్లాయని వర్ణించారు.

“ ఆశ్రితా వనమున కన్న యజ్ఞమున్నె

ప్రాణ రక్షణమున్న కన్న వ్రతమికేది

స్వార్ధమెడయుట కన్నను స్వర్గమెచట

దృష్ణదిగనాడు కన్న ముక్తి యననేది ! ” (వెంకట్రావు బోడేపూడి 1968 పుట-32 )

అంటూ బౌద్ధమత సిద్ధాంతాలు సరళంగా చక్కగా వ్రాశారు, కోరిక విడిచిపెట్టుట కంటే ముక్తి మరోటి లేదు అని చక్కగా వర్ణించారు. కవి సుజాత, యశోధర, అశోకుడు, నాగార్జునాచార్యులు మొదలైనవారిని కీర్తించారు. మూర్ఛపోయిన బుద్ధునికి సుజాత పాయసం పెట్టిన తీరు కవి ఇలా వర్ణించారు.

“ ఆదరంబున దలయొడి యందు జేర్చి

శీత లోపచారంబుల సేదదీర్చి

బిడ్డనికి బోనె నల్లన విశ్వహితుని

వాతనిడసాగె నిందింత పాయసంబు ” (వెంకట్రావు బోడేపూడి 1968 పుట-43 )

బుద్ధుని జ్ఞానోదయానికి సుజాత ఎంతో కొంత కారణమని భావించిన కవి ఇలా వ్రాసారు.

" కనియె నొక్కతల్లి గాదిలి సిద్ధార్ధు౯

బెంచి యొక్క తల్లి పెద్ద జేసె

భువన పూజ్యమైన జన్మంబిచ్చి

మాత యయ్యె నిటు సుజాత నేడు " (వెంకట్రావు బోడేపూడి 1968 పుట-43 )

ఇక్కడ సుజాతను తల్లిగా భావించాడు కవి. యశోధర మనసులో మాటలు కవి ఇలా చెప్పించాడు.

" ఆ త్యాగ ధనుని పాదాంతికమున యందు

నర్పించు జీవిత మలరు వోలె

ఆ పావనాత్ము దివ్యోపదేశంబులు

భద్రం బొనర్తు హృత్పదము నందు

ఆదేశ కోత్తము నాజ్ఞా విశేషముల్

శేష౯గా దాల్చెద శిరమునందు

ఆ బోధమహిమ చిత్తాను సారంబున

గావింతు దీన సంసేవనంబు . . . . " (వెంకట్రావు బోడేపూడి 1968 పుట-36)

అని యశోధర గూర్చి వివరించాడు. బుద్ధుని ఆజ్ఞలు పాటిస్తాను. కరుణా హృదయంతో దీనులకు సేవచేస్తా అని అనిపించారు.

రక్తపాతాలు ఆపి, అనురాగ ప్రవాహాలు ప్రవహింపచేసి ప్రజాప్రశంస పొందిన అశోకునిలో బౌద్ధం ప్రతిఫలించిన విధానాన్ని కవి వివరించారు. ఉన్నతమైన ధర్మాన్ని ప్రసాదించిన బుద్ధుడన్నా, బౌద్ధాచార్యుడైన నాగార్జునుడన్నా కళల కాణాచియైన నాగార్జున పర్వాతమన్నా కవికి ఎనలేని ప్రేమ, గౌరవం. అందుకే " సర్వేజన స్సుఖినోభవంతు, లోకో సమస్తా సుఖినోభవంతు " అనే విశాలభావాలు ఆక్రమించిన బుద్ధదేవుని త్యాగం తనచే ఈ కావ్యగానాన్ని చేయించింది అని అన్నాడు కవి.

**2.7.3 నాగార్జున కొండ :**

నాగార్జున సాగర్ నిర్మాణ సమయంలో బయటపడిన శిథిలావశేషాలు ఆంధ్రుల హృదయాల్ని పులకింపజేసాయి. అలా నాగార్జున కొండ ప్రాముఖ్యత గూర్చి చాలామంది కవులు కావ్యాలను వ్రాశారు. వారిలో సముద్రాల ఆంజనేయులు ఒకరు. ఈ కావ్యంలో భౌగోళిక, చారిత్రకాంశాలు, మరియు బౌద్ధమత ప్రాముఖ్యత, బుద్ధుని జీవిత ఘట్టాలు వివరించే శిల్పవిశేషాలు, నాగార్జున కొండ శిల్పవిశేషాలు, జాతక

కథా శిల్పవిశేషాలు చక్కగా వివరించారు. విషయ ప్రాధాన్యతను బట్టి స్థలస్తుతి, స్థల చరిత్ర రెండూ ఉన్నాయి. అంశాన్ని బట్టి వచనం, భావవేగాన్ని బట్టి పద్యాన్ని కవి ప్రయోగించారు. నాగార్జున కొండ శిథిలాలనుండి నాటి వైభవాన్ని గూర్చి

" మాటు మణిగిన యాంధ్రసామ్రాజ్య చరిత
గుండెలదురు నాగార్జున కొండలందు
శిథిల రూపంబు దాల్చి ఘోషించు చుండె
ఆలకింపుడీ చెవులొగ్గి యాంధ్రులార ! "

(ఆంజనేయులు సముద్రాల 1974, పుట - 74 )

అని ఆంధ్రుల్ని అప్రమత్తులుగా చేశారు. చారిత్రమైన ఆంధ్రుల సామ్రాజ్య చరిత్రను నాగార్జునకొండ శిథిలాలుగా మిగిలిన ఆనాటి గొప్పతనాన్ని గురించి పొగుడుతూ ప్రస్తుత స్థితికి దుఃఖించారు. చైత్యాల్ని ప్రశంసించారు, నాగార్జునుని గూర్చి గానం చేసారు. సింహళ విహార శిల్ప ప్రదర్శన శాలల్లో మనల్ని విహరింపజేసారు. నాగార్జున విశ్వవిద్యాలయాన్ని కీర్తించి కావ్యగానం చేశారు.

" నాగార్జునా చార్యుని మతసాగరం బానాడు
మూర్ఖత ఖండించి ముక్తి నొసగె
నాగార్జునుని నామసాగరం బీనాడు
భూముల పండించి భుక్తినొసగె
నాగార్జునుని కళాసాగరం బానాడు
విశ్వ విద్యాజ్యోతి వెల్గునించె
నాగార్జునుని జల సాగరం బీనాడు
విమల విద్యుత్కాంతి విస్తరించె
నాటి నాగార్జునుని కొండ నవ్యదీప్తి
మధుర శిల్పకళాఖండమై చిగిర్చె
నాడు కీర్తి సాంద్రమయిన నాడు నేడు
పాడి పంటలు సంద్రమై ప్రజల బ్రోచె !" (ఆంజనేయులు సముద్రాల 1974, పుట - 144 )

అని నాగార్జున కొండ ప్రాముఖ్యత నాడు నేడు అంటూ చక్కగా వర్ణించారు. కాబట్టి దుఃఖించాల్సిన అవసరంలేదు అంటాడు కవి. బౌద్ధమతాన్ని ఇష్టపడేవారు శిల్పకళలు ఆదరించే ఆంధ్రులు అని సంబోధించి

ఓదార్చారు.

" ఆ మహా బోధి సత్త్వుని యాజ్ఞ కతన

కృష్ణ ఆంధ్రుల ఆహార తృష్ణ దీర్చి

బౌద్ధ శిథిలావశేషమ్ము పదిల పడియె

ఆంధ్రుడా ! నీదు నిట్టూర్పు నాపుమోయి !"

(ఆంజనేయులు సముద్రాల 1974, పుట - 146)

నాగార్జున కొండ గతవైభవాన్ని స్మరించి ఇప్పుడు ఆ కొండకు దాపురించిన స్థితికి దుఃఖించారు. విశ్వమతమైన బౌద్ధమతాన్ని విచ్ఛిన్నం చేయ ప్రయత్నించిన విధి చిత్రానికి కవి కలవరబడ్డారు.

" మిథ్యయు గాదీ లోకము

తథ్యము గాదంత కన్న తలచిన కొలదిన్

మధ్యస్థంబని యాతడు

మద్యమ వాదము దెచ్చె మానవులందున్ "

(ఆంజనేయులు సముద్రాల 1974, పుట - 97)

అని మాధ్యమిక వాదం పట్ల తన అభిమానం చాటుకున్నాడు. శిల్పాలలో బయల్పడే బుద్ధభగవానుని జీవిత విశేషాలు సేకరించి చక్కగా వర్ణించారు. ధర్మచక్ర ప్రవర్తన గురించి చెప్పే సమయంలో

" పుట్టుచు గిట్టుచున్ జగతిన్ పొక్కు జనావళి ముక్తిగాంచగన్

కట్టడి జీవితాల్గపడు గౌతమ బుద్ధుడు జ్ఞాన మార్గముల్

చట్టముఁ జేసి ధర్మగుణ చక్రప్రవర్తన రాత్రి చాటుటన్

దిట్టముగా రచించిరట దివ్యశిలా తల శిల్ప వేదికన్ "

(ఆంజనేయులు సముద్రాల 1974, పుట - 144)

అని బౌద్ధతత్వాన్ని శిల్ప సంపద ఆధారంగా రచించారు.

**2.7.4 నాగార్జున సాగరం :**

నాగార్జున సాగర్ నిర్మాణమే డా॥ సి.నారాయణరెడ్డిగారి " నాగార్జున సాగరం" రచనకు స్ఫూర్తినిచ్చింది. ఈ కావ్యంలో శిల్పాలు చెక్కడానికై నియమించబడిన శిల్పి 'పద్మదేవుడు' కథానాయకుడు.

కళకోసం బుద్ధ భగవానుని జీవిత గాథలతనికి రుచించాయి. కథానాయిక శాంతిశ్రీ సంఘారామాచార్యుని వద్ద బౌద్ధ ధర్మాధ్యయనానికి వచ్చిన విద్యార్థి. నాయికా నాయకుల మధ్యవిలాస జీవితాన్ని తుంచడానికి గురుదేవులామెకు బ్రహ్మ చర్య దీక్ష ఇచ్చినా 'రక్తి' విడనాడలేకపోయింది.

" నేను బౌద్ధామతాను యాయిని

కాః నైనను నాదు కళా

జీవితమ్ము బుద్ధ మూర్తి

చిత్రణకే అంకితమ్ము" (నారాయణరెడ్డి సి 1955 పుట - 39)

అని పద్మదేవునోట తన గొంతువినిపించిన కవి, సౌందర్య మొలకించు కళకు శాంతమై ప్రవహించే బౌద్ధ ధర్మానికి చూపిన పోలిక అనితర సాధ్యం. మానవత్వాన్ని ఉద్దీపించగల హృదయ కంపనమే బౌద్ధం, ప్రథమార్థంలో బౌద్ధ ధర్మాలు వెదజల్లిన కవి ద్వితీయార్థంలో కళారాధనలో మానవసేవ సాధ్యమని నిరూపించారు. శాంతిశ్రీకి బౌద్ధ ధర్మం గూర్చి ఆచార్యులు బోధిస్తూ

" ఎల్ల జీవ కోటులపై చల్లుము ప్రేమామృతమ్ము

ప్రత్యేక ప్రాణిపైన పనికిరాదు మమత్వము "

(నారాయణరెడ్డి సి 1955 పుట - 46)

అని విశ్వప్రేమభావాన్ని గుర్తుచేశాడు. ఆచార్యుని మాటతో ఆమెలో వచ్చిన మార్పుకు, తన స్నేహాన్ని త్యజింపమెంచటానికి కోపించిన పద్మదేవుడు "మానవతను వెల్గించెడి మహితసాధనము స్నేహమే" అని మానవతయే లోపించిన మతమెందుకు అని ప్రశ్నించాడు. ఇతనికి బౌద్ధ ధర్మంపట్ల, భిక్షువులపట్ల శ్రద్ధ గౌరవాలులేవు. కాని కళకోసం బుద్ధభగవానుని జీవితగాథలతనికి రుచించాయంటే, ఆ మాటలు విన్న శాంతిశ్రీ మతావేశంతో 'గురుదేవా! అపరాధమ్ము! అని ఆరామం వైపు వెళ్ళడం చూసి నిశ్చేష్టుడయ్యాడు. పంచమ తరంగంలో మతం, మానవత్వాల గురించి కవి వివరించాడు.

బుద్ధుని జయంతి ఉత్సవాలలో ఆచార్యుని ఉపదేశం 'ఆత్మక్షాళనము కన్నా అమల సాధనములేదు, పాప గోపనము కన్నా పరమ నైచ్యమేది లేదు" అనే మాటలు ఆమెలో మానసిక సంఘర్షణ కలిగించాయి. ఆమెచే దీక్ష స్వీకరించేటట్లు చేశాయి అని కవి చక్కగా వర్ణించారు.

"ఆమె కన్పించినపుడత్యంత కాంతితో

ఆమె వెల్గొందె దివ్యమైన శాంతితో " (నారాయణరెడ్డి సి 1955 పుట - 88)

అని వర్ణించారు. రాగ విరాగాలకు పద్మదేవుడు, ఆచార్యులు ప్రతీకలుగా ఈ కావ్యంలో కన్పిస్తారు.

శాంతిశ్రీతో మాట్లాడానికి అనుమతించని ఆచార్యుని " మతమని యెడి లేత మందు నామెపై చల్లి ఆమె కళాత్మక జీవన మవని పాలు చేసినారు అని నిందించాడు పద్మదేవుడు.

" మానవత్వ సంరక్షణ మహాప్రయోజనము కొరకు

మతము గాని మీరేమో మతము కొరకు మతమందురు "....

(నారాయణరెడ్డి సి 1955 పుట - 97)

అని దూషిస్తూ మతానికి నిర్వచనమిచ్చారు. సంఘారామాలు సోమరుల్ని పోషించే ధామాలయ్యాయి అని విమర్శించాడు. అందుకే అందరూ మీ వలె విరాగులైపోవడం అసంభవం. అందరూ మీలా ఆత్మసుఖావళి వర్ణించలేరు అని పలికాడు. కవి చరిత్ర శోధించి కథ కవసరమైనంత వరకు సత్యదర్శనం వివరించారు. మహాచైత్య నిర్మాణకాలానికి తంత్రయానం తచూపుతుంది. భిక్షువుల్లో పరోపకార భావనతగ్గి దీనసేవ మానారు. కేవలం ధర్మశాస్త్రాలు వల్లించడం వల్లనే బాధలు సమసిపోవు. ఈ సత్యాన్నే పలుకుతూ పద్మదేవుడు " మీ మతమునకై నాకళ మీద గట్టి యుంటకన్న మానవునిగ చేత మానవదీన కోటులసేవ' అని విశాలవిశ్వంలోకి అడుగు పెట్టాడు. కళ ద్వారా మానవసేవ చేయగలను అని కవి చెప్పించారు.

చివరికి స్వప్నంలో పద్మదేవుని చూసి అతన్ని చేరుకోవడానికి వెంటవెళ్ళింది శాంతిశ్రీ. కానీ ఆమె అతనిని చేరిందోలేదో చెప్పకుండానే కవి ముగించారు. శాంతిశ్రీకి అన్యాయం జరిగిందని కవికి తోచినా వారి బుద్ధ ధర్మాభినిరతి, శాంతిశ్రీకి దీక్షనే అనుమతించింది. కనుక పద్మదేవుడు కాలక్రమంలో బౌద్ధంలో ఏర్పడిన లోపాలనే దూషించారు. రాగవిరాగ సంఘర్షణకు ప్రతీకగా పద్మదేవ, శాంతిశ్రీల్ని గ్రహించి మానవత్వ వ్యాప్తికై మనగలిగినదే మతమని కవి నిర్వచించారు. బౌద్ధతత్వమైన విశ్వప్రేమ, నివృత్తిమార్గాన్నే కాక మానవసేవారూపమైన కళారాధనలోనూ నిర్వాణం పొందవచ్చు అని అనటం కవికి మహాయానం పట్ల ఉన్న అవగాహన మనం గమనించవచ్చు. భూలోకంలో మానవత్వం గాయపడింది, దానికి మందు వేయడానికి, తుషిత స్వర్గదేవతలు బుద్ధుని భూలోకంలో జన్మించమని ప్రార్థిస్తారు.

" తమ పద్మమైన తుషి

తస్వర్గమున మూడు కోట్లు అమృతాంధనులు

కుంచిక కారాబ్జులై

బుద్ధదేవుని కరగి

భూలోకమున గాయ

పడినట్టి మానవ

త్వమున్ కాయువుబోయ

జన్మమెత్తుడు మీరలంచు

ప్రార్థించు జాతి చిత్రము కనులనించు " (నారాయణరెడ్డి సి 1955 పుట - 50)

నాగార్జున కొండ మీద శిల్ప కథలు అలా వర్ణించారు సి.నారాయణరెడ్డి గారు.

### 2.7.5 నాగార్జున సాగర్ :

అనే ఖండ కావ్యం గుర్రం జాషువా గారు వ్రాశారు. సాగర నిర్మాణ ప్రభావంతో వెలసిన మరోకావ్యం ఇది. ఆచార్య నాగార్జునుని దూరదృష్టికి, ఆధునిక ఇంజనీర్ల ప్రతిభా సంపదకూ అమూల్య నిదర్శనం నాగార్జున సాగరం అని వీరి అభిప్రాయం. సాగర నిర్మాణోద్దేశ వివరణమే కావ్యధ్యేయమైనా బౌద్ధ ప్రశంస గూర్చిన పదాలు ఎక్కువగా ఉన్నాయి. ఈ ఖండ కావ్యం 31 పద్యాలతో వ్రాయబడింది. ఒక్కో పద్యానికి వ్యాఖ్యానంగా బొమ్మలు ముద్రించారు.

" పుడమి భావన మాచరింప

కరుణాపూర్ణుండు శ్రీ శాక్య సింహుడు జన్మించె

నఖండ భారతికి, దివ్యుల్ మెచ్చ

లోకంబులో నుడిగెన్ హింస

అహింస మేల్కొనె శుభం బొప్పార

స్వాతంత్ర్య భానుడు క్రొన్నవ్వుల నుద్భవించె

సుఖ శాంతుల్ నిండె దేశం బునన్ "

(జాషువా గుర్రం 1966, పుట - 4)

దేశంలో పెద్దదైన సాగరం నిర్మాణానికి 'బుద్ధుని శిష్యావళి పాద పద్మములయందు బుణ్యమెంతున్నదో' అని జాషువా తలపోశారు. నీరమైన ఆ గిరిప్రాంతాల్లో, సంసార దావాగ్ని తప్తులకు శాంతి ఘటించేట్లు దివ్య శంఖారావం వినిపిస్తుంది. బిక్షువుల బుద్ధుని బోధనలు ఆ కాలంలాగ నేడు కూడా సాగిస్తున్నారు. మహాభి నిష్క్రమణం చేసిన సిద్ధార్థుడు ఈ గిరిలో ప్రత్యణువులో గోచరిస్తున్నందువల్ల బ్రహ్మాండం అహింసా పరమైందని కవి నమ్మకం. ఆంధ్రులకు అన్నంపెడుతున్న నాగార్జున సాగరాన్ని క్షీరసాగరమని, సాగరసౌధమని కీర్తించారు. ఆంధ్రుల కీర్తిని దేశదేశాలకు వ్యాపింపజేసిన నాగార్జునుని 'అపరబుద్ధుడ'ని కీర్తించారు.

## 2.8. రవీంద్రనాథ్ ఠాగూర్ ప్రభావిత రచనలు :

ఆంగ్ల సాహిత్యంలో రవీంద్రనాద్ ఠాగూర్ రచించిన నతిర్‌పూజ, చండాలిక, ఆమ్రపాలి నాటకాలు ఎంతోమందిని ప్రభావితం చేసాయి. అలా ప్రభావితులైన తెలుగు కవులు ఆయా కధల్లోని ఇతివృత్తాల్ని కావ్యాలుగా వ్రాసారు.

**2.8.1 ఆమ్రపాలి :**

ఆమ్రపాలి త్యాగం పలువురు కవుల్ని ఆకర్షించింది. వారిలో కరటూరి సత్యనారాయణ ఒకరు. ఈ కావ్యంలో రాజ్యం కోసం వేశ్యగా మారింది ఆమ్రపాలి. మారువేషంలో వచ్చిన బింబిసారుడు పరాయి శత్రురాజని తెలియక అతనికి తనువు సమర్పించుకొంది, తరువాత నిజం తెలిసాక పశ్చాత్తాపపడి జాతికోసం, దేశంకోసం తన్నుతాను గణభోగ్యగా త్యాగం చేసుకొంది ఆమ్రపాలి. యుద్ధాన్ని నివారించి 'చాలనా, బింబిసారుల' వివాహం జరిపించింది. దేశం క్షేమం కోసం మనస్ఫూర్తిగా ప్రేమించిన బింబిసారుని వదిలి ఆమ్రవేశ్య అయింది. ఇది సహించలేని అమ్రపాలి తండ్రి ప్రాణాలు వదిలాడు. తన పతనానికి కారకుడైన అభయుడు హత్య చేయబడ్డాడు. సోదరుడు ఆనందుడు బౌద్ధ సన్యాసి అయ్యాడు. కొడుకు విమలుడు, మేనమామ ఆనందునిచేరి బౌద్ధుడయ్యాడు.  బింబిసారునితో ఆమె బంధనాలు తెంపుకొంది. ఈ విధంగా ఒక్కొక బంధం తెగిపోయింది. బింబిసారుని ఎడబాటుతో ఆమెలో తలచూపిన వైరాగ్యజ్యోతి, కరుణా సముద్రుడైన బుద్ధుని ధర్మోపదేశ తైలం తగలగానే ప్రకాశవంతంగా దీపం వెలిగించసాగింది. కానీ ఇప్పుడు ఆ వెలుగుకి స్వార్థంలేదు. బాంధవ్యం మీద మమకారం లేదు. ప్రపంచానికి వెలుగునివ్వాలి అనే నిస్వార్థం తప్ప. బుద్ధుని చూడగానే కుమారుని మీది మమకారం ఆమెలో ఆవేదనగా మారింది. తనకు శాంతిని చూపుమని ప్రార్థించింది. బుద్ధదేవుని వాగమృతం ఆమెకు సేదతీర్చింది. ఆమెలోని అవిద్యా నాశనాన్ని గుర్తించిన బుద్ధుడామె మమకారాన్ని  విశ్వప్రేమగా మరల్చాడు.

"అను బంధమ్ముల గోసి సంఘము శరణ్యంబంచు భావించెనన్
దనియున్ జిత్తము, వేదనల్ సురుగు, ధ్వాంతం బెల్ల పోవున్ సుమీ
నెనరుం జూపుచు గోటి మానవుల మన్కిన్ బుద్ధ మన్నింప నీ
కొనరుం శాంతి, వివేక బుద్ధి జనదారో తల్లి ! ధైర్యమునన్ !"

(సత్యనారాయణ కరటూరి  1980, పుట 7-101)

అని చెప్పి స్వార్థాన్ని పరార్థంగా మలచుకొనే రహస్యాన్ని బుద్ధుడు ఉపదేశించాడు. తన ముద్దులపట్టి

మీద మమకారం విశ్వపరీతమై చనన్ ఆమె హృదయంనిర్మలమైన భావాన్ని కవి ఇలా వివరించారు.

" వ్యక్తి సుఖము పైనన్ వ్యా
సక్తను కాను సంఘ సంక్షేమం బే
యుక్తము గాఁ దాలఁచుచు, నా
శక్తి కొలది పాటు పడెద సైచెద సిలుగున్ " (సత్యనారాయణ కరటూరి 1980, పుట 5-24)

అని నిర్ణయించుకొని ఆమె దీన మానవ సేవకు తన జీవితాన్ని అంకితం చేసుకొంది అంటూ ఆమ్రపాలి కథ ఏడు ఆశ్వాసాలలో రచించారు. ఇంకా కరుణాసౌగతం, రసమంజరి, తిష్యరక్షిత వంటి బౌద్ధ కావ్యాలు రచించారు కవి. రవీంద్రనాథ్ ఠాగూర్ ఆమ్రపాలి కావ్యాన్ని రామచంద్ర ఠాకూర్ హిందీలోకి అనువదిస్తే దానిని ఆకెళ్ళ సీతారామ్ తెలుగులోనికి అనువదించారు. ఈ కథను సత్యనారాయణగారు కావ్యంగా వ్రాశారు.

**2.8.2 కథలు - గాథలు** :

వేలూరి శివరామశాస్త్రి రవీంద్రుని "కథా ఓ కహానీ" లోని కథల్ని కథలు - గాథలు అనే పేరుతో అనువదించారు. వీరికి రవీంద్రుని రచనలంటే అభిమానం. బుద్ధుని బోధనలు అన్నా ఇష్టమే. దీనిలో కొన్ని కథలు క్షేమేంద్రుని అవధాన కల్పలత నుండి గ్రహించారు.

"కథా ఓ కహానీ"లో రవీంద్రులు కొన్ని శ్రేష్ఠబిక్ష 'మస్తక విక్రయం' 'ఋణ విమోచనం' 'కొలదినష్టం ' 'మూల్యప్రాప్తి' అను కథల్ని వ్రాస్తే శాస్త్రిగారు వీటికి ఖండికలుగా అనువదించారు. ఈ కథలన్నీ త్యాగానికి కరుణకు ప్రతీకలు. వీటిల్లో 'అభిసారిక' అనే పేరుతో వ్రాసిన కథలో వాసవ దత్త అంటువ్యాధితో భాదపడుతుంటే ప్రజలు ఆమెను ఊరిచివర వదిలేశారు. ఆమెకు ఉపగుప్తుడు చేసిన సేవ ఆమెలో మానవత, కరుణల్ని చిగురింపజేసింది. ఆ సందర్భాన్ని చక్కగా వర్ణించారు.

" అచట కూరుచుండి యతి పరుండ వశమౌ
దాని తలను జేర్చె దనదు తొడను
ఎండు పెదవులందు నిడె నీరు చల్లని
చందనంబు రాచెఁ జానమేన (3-15) "

(శివరామశాస్త్రి వేలూరి 1940 పుట - 3-15.)

అంటూ కరుణార్థంగా కవి వివరించారు.

### 2.8.3 బిక్షుకుడు :

రవీంద్రనాథ్ ఠాగూర్ రచించిన 'పద్మ పూజకు' కె.వి. రమణారెడ్డి అనువాదమే బిక్షుకుడు.

బుద్ధుని కోసం తమకున్న దానిలోకెల్లా అతివిలువైన దానిని అర్పించుకోవల్సిందని కంచు కంఠంతో అరుచుకొంటూ శ్రావస్తి నగరవీథులలో తెల్లవారుఝామున ఒక సన్యాసి వెళుతున్నాడు. బుద్ధుని కొరకు బిక్షపాత్ర చేతబట్టుకుని రండి, జనులారా, నిద్రలేవండి మీకున్న దేదైనా ఇచ్చుకోండి, మేల్కొండి, వినండి, మేఘాలు తమకున్న దాని నంతటిని భూమికిచ్చి వేస్తున్నాయి. ఉన్నదానిని వదలు కోవటం కంటే మిన్నయైనది లేదని ఆ గొంతు అరచింది. ఆ కంఠధ్వని రాజు చెవిన పడింది. అధికార పటాటోపమంతా నిరర్ధకమని గ్రహించాడు రాజు. ఎందుకో ఒక యువతి ఎక్కిఎక్కి ఏడ్చింది. ఇహలోక సుఖాలు, భోగాలు నలిగి తునకలైన పూలమాలలా కనిపించసాగాయి. వినండి సోదరులారా, వినండి ! మీకున్న దానిలో కెల్లా ఉన్నతమైనదానిని అయ్యగారికి సమర్పించుకోండి అంటున్నాడు సన్యాసి. అతడు కోరిన ఉన్నతమైన బిక్ష ఇవ్వలేక గొప్పవారు రాజులు అవమానం పాలయ్యారు. శ్రావస్తి సంపద అంతా అతని చెంత వాలినా, అతడు దానిని ముట్టుకోలేదు. సంపన్నుల వీధులు విడిచి సందులో మట్టిగోడల గుడిసెముందు ఆగాడు. ఆ గుడిసెలోంచి ఒక స్త్రీ బయటకు వచ్చి ఆయన పాద ధూళిని తొలగించింది. ఆయన్నొక క్షణమాగవలసిందని కోరి తాను లోపలికి వెళ్ళి తలుపుచాటు చేసుకొని, చీరవిప్పి ఆయన చేతుల్లోకి విసిరింది. తనకున్న యావదాస్తి అదే. దానిని అర్పించింది. వివస్త్ర అయి తలుపు చాటున నిలబడింది సన్యాసి ముఖం దీప్తమంతమైంది. ధన్యవు తల్లీ ధన్యవు, రాజులివ్వగలిగిన దానికంటే ఎక్కువే ఇచ్చావు అని ఆ వస్త్రాన్ని బుద్ధునికివ్వడానికి వెళ్ళాడు. రాజులు, వ్యాపారులు, తమకున్న దానికంటే ఎక్కువే ఇచ్చారు. ఏమీ లేని ఒక స్త్రీ తనకున్న సర్వం అర్పించింది తనకేమి మిగుల్చుకోకుండా అదీ దానం అంటే, అదీ త్యాగం అంటే అని అద్భుతంగా వివరించారు.

## 2.9 మహాత్మాగాంధి ప్రభావిత రచనలు :

గాంధీ మహాత్ముని శాంతి, అహింసా బోధనలు బౌద్ధమత పునవర్జీవానికి దోహదపడ్డాయి. ఇలా గాంధీ మహాత్ముని ప్రభావంతో బౌద్ధ ఇతివృత్తాల్ని స్వీకరించి రచనలు చేసిన వారు కొందరైతే బుద్ధుని అహింస, జీవ కారుణ్య మానవత, కులనిరసనలకు ప్రాధాన్యతనిచ్చి రచనలు చేసినవారు మరికొందరు.

### 2.9.1 అమరశ్రీ :

ఈ కావ్యాన్ని కొమరవోలు వెంకట్రావు గారు 1945 సం॥రలో ముద్రించారు. ఇది 270 పద్యాలతో

వ్రాయబడిన కావ్యం. దీనిలో మహాయన దర్శనాన్ని, బుద్ధుని కరుణను కవి చక్కగా వర్ణించారు. బౌద్ధ శిల్పాలలో నిర్వాణం, ధమ్మం, త్యాగం, భక్తి, కరుణలు కవిని ఆకర్షించి ప్రేరణ కలిగించాయి. మహాయాన సాంప్రదాయం ప్రకారం తను ముక్తి పొందితే సరిపోదు. ఇతరులు ముక్తులైన తరువాతనే తనకు ముక్తి అనే భావాన్ని ఇలా వర్ణించారు.

" ముక్తులయ్యు బరులముక్తి తీరముజేర్ప
దుఃఖ రూపమందు దూకి నిలిచి,
పడవ లట్లు జనుల భరించు పని కంటె
కలదె ముక్తి యార్ద్ర తులు వేఱె "

(వెంకటసుబ్బారావు కొమరవోలు 1945 పుట - 158)

కరుణ గూర్చి కవి, మహాకరుణను త్రాగి, జంతువులు వాటి జాతి విభేదాలు మర్చిపోయి సోదరభావంతో మెలిగి వర్ణించినట్లు ఇలా వర్ణించారు.

" సర్వ రసముల ధర్మ రసము మేటి
దానములకెల్ల ధర్మ దాన మెగువ
రతులన్నింట ధర్మ రతియె హెచ్చు
నుతుల నన్నింట సర్వజ్ఞనుతియె మిన్న "

(వెంకటసుబ్బారావు కొమరవోలు 1945 పుట - 26)

అశోకుని కుమారుడు మహేంద్రుడు బౌద్ధమత ప్రచారం నిమిత్తం సింహళం వెళతాడు. అక్కడి రాజు అయిన ధర్మ గుప్తునికి ఒక కుమార్తె ఉన్నట్లు కల్పించి ఆమె మహేంద్రునికి ధర్మబోధ చేసినట్లు వర్ణించి కావ్యానికి రసపుష్టిని కల్పించాడు. ఆనంద చైత్య విహారంలో ప్రత్యేక సముత్పాద తత్వాన్ని, త్రిపీటకాన్ని, ధర్మతత్వాన్ని పలువురికి వివరించి మహేంద్రుడు దీక్ష ఇచ్చాడు. ఈ సందర్భములో కవి మహాయాన్ తత్వాన్ని అద్భుతంగా వర్ణించాడు. కార్యకారణ వాదాన్ని వివరిస్తూ

"మబ్బు మరణించి వానగా మారిపో
సలిలముం జంపి సస్యముల్ మొలకరించు
సస్యము జంపి జీవించు జంతుకోటి
మృత్యువు కే దారమునసె సమించు జీవి"

(వెంకటసుబ్బారావు కొమరవోలు 1945 పుట - 192)

మబ్బు వానగా మారి, నీరు మొక్కల్ని మొలిపించి, మొక్కలు జీవులకు ఆహారమై జీవం పోస్తున్నట్లు మానవ జన్మలో మృత్యువే మానవులకు సుఖమిస్తుందని వివరించి మానవ సేవలో మహేంద్రుడు గడిపాడు. దీపవంశ, మహావంశ కథలు కావ్యంలో అంశాల్ని కవి ఇక్కడ వర్ణించాడు.

**2.9.2 ధర్మదీక్ష :**

ఈ కావ్యాన్ని ముదివర్తి కొండమాచార్యులు 1945వ సంవత్సరములో వ్రాశారు. దీనిలో పాఠకుని అజ్ఞానాంధ కారాల్ని తొలగించి జాన ప్రదీపికలు వెలిగించే ప్రయత్నం చేశారు. సత్యాన్ని దర్శించినవానికి భయం ఉండదు, దుఃఖం ఉండదు అని అంటాడు. మరి సత్యాన్ని ఎలా దర్శించాలి ? అంటే అష్టాంగ మార్గంద్వారా అని సమాధానమిస్తారు. అష్టాంగ మార్గంలో మొదటిది సమ్యక్ దృష్టి, వస్తువులు యథాతథంగా చూసే దృష్టిని అలవరచుకోవాలి. ఉన్నది ఉన్నట్లు చూడడమే సత్య సందర్శనం. మన కళ్ళలో దుమ్ము లేకుండా చూడాలంటాడు బుద్ధుడు. మనుషులకు అలవాట్లు సిద్ధాంతాలు, ప్రలోభాలు ఉంటాయి వీటిని తొలగించి చూడాలి అంటాడుకవి. బింబిసారుని కళ్ళలోని దుమ్ము అతణ్ణి నిజాన్ని చూడ నీయలేదు. ఈ రాత్రిని అతడెట్లు గడపగలడు అని భార్య కోమలాదేవి చేసిన పలవరింతలు అపార్థం చేసుకొని ఆమె శీలాన్ని శంకించి బింబిసారుడు ఆమెకు మరణశిక్ష విధించాడు. నిజంగానే ఆమె పలవరించింది కానీ వాస్తవాన్ని బింబిసారుడు చూడలేకపోయాడు. ఒక పరోపకారి వర్షంలో అనుభవించిన కష్టాన్ని చూసి ఆమె పలవరించింది, చివరికి నిజం తెలుసుకొని పశ్చాత్తప్తుడై కొడుకు ఇచ్చిన శిక్ష అనుభవిస్తాడు. అజాతశత్రువు తండ్రి గురించి ఆలోచిస్తూ " కర్మకు ఫలం ఉంటుంది, మంచికర్మకు మంచిఫలం, చెడ్డకర్మకు చెడ్డఫలం ఉంటుంది, కర్మలు తప్పించటం ఎవరి తరంకాదు అనుకుంటాడు. ఆ సందర్భాన్ని ఇలా వర్ణించాడు.

" నీవొనర్చిన పాపంబు నీవ కట్టి
కుడవకయ తీరునే, యిదే క్రూరచిత్త
అన్న పానీయములు లేక యలమటించి
కూలి పొమ్ముటులే చెరసాలలోన " ( కొండమాచార్యులు ముదివరి 1945 పుట -3-22)

తండ్రి అనుభవించిన పశ్చాత్తాపాన్ని గుర్తించకుండా త్వరపడి శిక్ష విధించిన అజాతశత్రు అందుకు తగిన ఫలాన్ని అనుభవించాడు. తాను పశ్చాత్తప్తుడై బుద్ధుని శరణు వేడతాడు. " బలిమి దుర్గంబు సాధించు

వానికంటే, మనస్సు స్వాధీన మందుంచు వాడు ఘనుడు " అని బుద్ధుడు అతనికి బోధ చేస్తాడు. ( కొండమాచార్యులు ముదివరి 1945 పుట -48) బుద్ధ భగవానుని శాంతి సందేశంతో ఈ కావ్యం ముగుస్తుంది.

**2.9.3 కాందిశీకుడు :**

ఈ కావ్యాన్ని గుర్రం జాషువ 1945వ సంవత్సరంలో వ్రాసారు. బౌద్ధమత లక్షణాలైన శాంతి, అహింసలు అంటే జాషువాకు ఇష్టం. తనను బౌద్ధమతం ఆకర్షించడానికి ముఖ్యకారణం బౌద్ధమతంలోని కుల వ్యతిరేఖ భావన బౌద్ధంపై మరింత ఆసక్తిని గౌరవాన్ని పెంచింది. కాందిశీకుడే కాదు, జ్ఞానబుద్ధుడు లాంటి పద్యఖండికలో జాషువా అంటరానితనం వల్ల పొందిన బాధలు అవహేళనలు, కష్టాలు వర్ణించాడు. కాందిశీకుడు ఖండికలో బర్మా యుద్ధం నుంచి తిరిగి వచ్చేసైనికుని కాలికి ఒక బౌద్ధ బిక్షువు 'పుర్రె' తగులుతుంది. ఆ పుర్రె సైనికునితో సంభాషిస్తుంది. ఆ సంభాషణలో బౌద్ధమత గొప్పతనాన్ని వివరించి శాంతి కేతనాన్ని ఎగురవేశాడు కవి, వారి సంభాషణలో ఆ కాలంనాటి పరిస్థితుల్ని కవి వివరించారు. "నిరపరాదులగు మానవుల్ని నిష్కారణంగా ఆహుతిగొంటున్న నేటి ప్రపంచ యుద్ధ భీషణకాలంలో శాంతి, అహింసల యౌత్కృష్ట్యములను స్థిరీకరించుటయే నా యాశయము" అని చెప్పుకొన్నారు. (విజయలక్ష్మి రాయదుర్గం 2001 పుట -120 )శాంతి అహింసలతోపాటు బౌద్ధమత ప్రాధాన్యత గొప్పతనాలు కవి వివరించారు.

మరణం సృష్టి పరిణామం కాబట్టి సర్వశూన్యమైన శ్మశానాన్ని గూర్చి చింతించవద్దని క్షణిక వాదాన్ని, మానవతావాదాన్ని, పరలోకాన్ని వివరించారు. ఒకప్పటి బౌద్ధబిక్షువు పుర్రె బౌద్ధాన్ని దూషించిన కాందిశీకునికి కపాల సందేశం ద్వారా దేశంలో బౌద్ధ సిద్ధాంతాల్ని కవి వినిపించారు.

ఎవరి సుఖ శాంతులు వారి ఆధీనం, శాంతి అశాంతులే స్వర్గ నరకాలు. దుఃఖ విముక్తిమార్గం చూపించినందుకు బౌద్ధులు బుద్ధదేవుని సత్కళాపుంజాన్ని ఆరాధిస్తారు. తాను ఆనాడు చేసిన ధర్మసేవ, ఆచరించిన అహింస వివరించి "ఆ ధర్మ సిద్ధాంతాలీనాడు భారతదేశంలో మిగిలిఉన్నవా? భూమీశులు ఆ ధర్మప్రభావంచే యుద్ధంచేయాలనే కోరిక రణేచ్ఛను త్యజించిరలా?" అని కూతూహలంగా ప్రశ్నించింది. అటు దోషనివారణోద్యమంతో మొగ్గదొడిగిన అస్పృశ్యత నిరసన ఫలించే విధానాన్ని తెలుసుకోవాలి. " బౌద్ధ శాసనం శాంతి నెలకొల్పింది కదా" అని ఆ పుర్రె అడిగింది. కపాలపు అమాయకత్వానికి కోపం తగ్గిన సైనికుడు ఆంధ్రదేశంలో బుద్ధుడు పోసిన శాంతి మందు వల్ల శాంతంగా ఉంది. (విజయలక్ష్మి రాయదుర్గం 2001 పుట -110 )

శౌర్యప్రతీకలైన బ్రహ్మనాయుడు, నాయకురాలు నాగమ్మ నేడు శిలలై, దేవతలై మొక్కులకు గురి అవుతున్నారు అని విగ్రహారాధన మౌఢ్యాన్ని వివరించి వర్ణించారు. విశ్వశాంతి ఔన్నత్యాన్ని గుర్తింప లేకుండావున్న సైనికుని హెచ్చరించి 'చిఱుత చీమ శిరసు చిదిమిన మరల దాని అతుక పెట్టగలమా!' అని ప్రశ్నించింది.

" అలుగుల జయమాశింపకు

మలుగులచే నలుగు శాంతి, యఖిల జగంబున్

నలుగున్, సద్ధర్మంబే

యలుగు సుమీ! ముజ్జగజ్జగా కాంక్షులకున్. " (జాషువా గుర్రం 1945 పుట 37)

అని పుర్రె బోధించింది. నేటి పరిస్థితులలో అహింసాచరణ అసాధ్యమన్న కాందిశీకునికి కపాలమిచ్చిన జవాబు అహింసా తత్వాన్ని చాటే బౌద్ధం గురించి వివరించింది. పూర్వం బుద్ధుని సన్నిధిలో సర్పరాజు తలమీద కప్పలు వసించాయి కదా. అని ప్రారంభించి, అహింస, సమానతలను వివరించింది.

" చితుక దహింసా జ్యోతి

ర్లతిక ధరాచక్రమెల్లలయమైన సమం

చిత బుద్ధ దివ్యచరణ

ద్వితీయము మన్నించి యున్న దిగ్దేశములన్ " (జాషువా గుర్రం 1945 పుట 107)

కపాల సందేశం విన్న కాందిశీకుడు మనసు మార్చుకొన్నాడు. యుద్ధాలు ఆగిపోయి విశ్వలోకంలో సమానత్వం, శాంతి, సమతా కల్యాణ సంపత్తులు ఏనాడు సమకూరుతాయో అని ఆ రోజుకోసం ఎదురుచూశాడు. విశ్వకళ్యాణానికి కపాలం ఒక మార్గం చూపింది కులభేదాలు నశించి విశ్వసోదర భావం ప్రబలాలి అని కోరుకుంది.

" సమరస భావ నిశ్చల పరిశ్రమకు బ్ర

హ్మాండంబు లున్ముఖం బయిన దాక,

వ్యత్యయంబైన తీవ్రాస్పృశ్యతా జాడ్య

మన్ని విధాల రూపఱిన దాక

నాజాతి నాయూరు నాదేశమని పొంగు

స్వాభిమానము శూన్యమయిన దాక

విశ్వ సౌభ్రాత్వంబు వెలయించు సైక్యసం

ఘావ్యాప్తి దిశల పెంపారుదాక

జ్ఞానమత సాంఘిక స్వేచ్ఛ నల్వురకును

నేకరీతి లాభించు నందాక, రాదు

భావి భారత కల్యాణ పరమ సుఖము

కాక చల్లారదెప్పుడు సంగ్రామ మఖము !"

(విజయలక్ష్మి రాయదుర్గం 2002 పుట-111)

అంటూ అంతర్యుయుద్ధాలు రూపుమాసిపోతే బాహ్యయుద్ధాలు ఆగిపోతాయి. అంతర్గత శాంతి లభించినపుడు అశాంతికి తావుండదు. సంతృప్తివల్ల యుద్ధాలు జరుగవు. కనుకనే బుద్ధుడు వ్యక్తి సంస్కరణను నేర్పాడు. వ్యక్తివల్ల సంఘం బాగుపడుతుందని నేటి కల్లోలాలకు అహింసయే మందు. కాబట్టి బుద్ధుని బోధనలు నేటి సమాజానికి అవసరమని జాషువా వర్ణించారు.

### 2.9.4 త్యాగము :

త్యాగము అనే మూడు ఆశ్వాసాల కావ్యాన్ని రామమూర్తిగారు 1947 సంవత్సరంలో వ్రాశారు. అన్నీ ఉన్నవాడే ఏమైనా త్యాగం చేయగలడు. ఏమీలేనివాడు ఏమీ త్యాగం చేయలేడు అన్నాడు. తల్లి, తండ్రి, భార్య, కుమారుడు, సింహాసనం, సకల భోగభాగ్యాలుండి వాటిని త్యాగం చేయడం గొప్ప అని కవి బుద్ధుని త్యాగంతోపాటు బౌద్ధతత్త్వసారాన్ని వడపోసి కావ్యరూపంలో వర్ణించారు. కావ్యమంతా గౌతముని కరుణ, త్యాగమహిమ ప్రశంసలతో బుద్ధుని మానవత్వాన్ని ప్రచారం చేశాడు. కావ్యప్రారంభంలో ప్రకృతి వర్ణనలోనే గౌతముని త్యాగాన్ని తెలియజేస్తారు. గౌతముని మనస్సు వైరాగ్యం వైపు ఆకర్షితమౌతున్న తరుణంలో దేవతల చేత పంపిన దేవదూత రాకతో కథ ప్రారంభమవుతుంది. ఈ కావ్యంలో యశోధర బుద్ధుని జీవితంలోనే కాదు అతని త్యాగంలో కూడా అర్ధాంగిగా స్థానం సంపాదించింది సహజ కరుణామూర్తి అయిన గౌతముని మనస్సు కరిగిపోయే విధంగా చేసింది. కానీ గౌతమునికి తన భార్య ముఖంలో దుఃఖం కన్పించింది. విశ్వకళ్యాణకోసం శాంతి సమరానికి వెళ్ళే గౌతమునికి ధైర్యంగా వీడ్కోలు పలికిన వీరపత్ని యశోధర. ఈ జన్మ దుఃఖాలన్ని చూసి, దుఃఖవిముక్తికై చింతిస్తున్న గౌతమునికి దేవదూత చెప్పిన మాటలు మరింత వేదన కలిగించాయి.

" అది వర్షాభ్రము కాదు ధూమ నిచయంబాకాశముంగప్పె,న

య్యది విద్యుల్లత కాదు ఖడ్గరుచి దివ్యాక్షిద్వయిన్ మాసె, న

య్యది సాంధ్యాత పరక్తికాదు రుధిర వ్యాకీర్ణ మౌధాత్రి స్వ

ర్నదిలో బింబితమైన ఛాయ సముదగ్రంబై విడంబించెడిన్ "

(రామమూర్తి 1947 పుట - 25)

ఆ బాధ అగ్నికి ఆజ్యం తోడైనట్లు అయ్యింది. త్యాగాభిముఖంగా బయలుదేరిన గౌతముడు దీనుల దీనాలాపన వినగలిగాడు. దీనుల ఆర్తిని తీర్చడానికి, ప్రజావళిని కాపాడటానికి తాను బలిపశువు అవుతున్నాడు. " ప్రతితంబగు త్యాగ మహత్వశక్తిచే నరుల కనంత శాంతి సదనంబు సృష్టి యొనర్చి స్వర్గరమ ప్రతిష్ట సల్పుదును గాక దరిద్రుల పాడు గీతములన్" (రామమూర్తి 1947, త్యాగము 3వ భాగం, 62 పద్యం) అని ప్రతిజ్ఞచేశాడు. విశ్వప్రేమ సంపాదనకై వెళుతున్న తాను మొదట భార్య దగ్గరకు వెళ్ళాడు. యశోధర నిద్రపోతుంది ఆమె దగ్గరకి వీడ్కోలుకు వెళ్ళి

"ప్రేమ బలి కోరుతున్నది విశ్వమిపుడు

త్యాగమున కున్ముఖంబైన దాత్మ నాకు

విశ్వధార్మికోజ్జీవన వేళ కొరకు

నరులు నమరులు వేచియున్నారు చెలియ" (రామమూర్తి -1947 పుట - 70)

అని అనుకొని నిద్రలో మునిగిపోయిన యశోధర దగ్గర కడ సెలవు తీసుకొని - విశాల విశ్వంలోకి అడుగుపెట్టాడు.

యశోధర పతి వియోగాన్ని జయించే శక్తిలేనిదే కాబట్టి ఆమెను త్యాగం చేసి, తాను ఆర్జించబోయే 'సత్య సందర్శనం'లో ఆమెకు పాలు ఉంటుందని అనుకొని ఆమె అమరులకు అప్పగించి తాను వెళ్ళిపోయాడు. ముందు స్వార్థాన్ని జయించాలి. అప్పుడే దేనినైనా జయించగలం, సతిని, సంపదల్ని వదిలి జ్ఞానార్జన సాధనకు బయలుదేరిన గౌతముని త్యాగం అమూల్యమైందని కవి నమ్మకం.

### 2.9.5 అశోక రాజ్యం :

ఈ చారిత్రక కావ్యాన్ని కొండూరి నరసింహారావు రచించారు. ఇది మూడు ఆశ్వాసాల గ్రంథం. దీనిలో అలెగ్జాండరు దండయాత్ర వర్ణనతో ప్రారంభమై చంద్రగుప్త, బింబిసారుల వృత్తాంతం, అశోకుని రాజ్యపాలన, కళింగ విజయం, అశోకుని మనఃపరివర్తనం. బౌద్ధదీక్షాస్వీకారం, బౌద్ధ సేవలతో కూడిన అతని పరిపాలనతో ముగుస్తుంది

అశోకుడు వేటకోసం తిరుగుతూ అడవిలో ఒక బౌద్ధ ఆరామాన్ని చూస్తాడు. అక్కడికెవెళ్ళి శ్రమణక ముని ఉపదేశాన్ని వింటాడు. ఆ సందర్భంలో కవి

“ పెద్దలయందు గౌరవము, పేదలయందు దయారసంబు, దు
ర్బుద్దుల యంద పేక్ష సమబుద్ధి బ్రజావళింగల్గు వాఁడునై
యుద్దుర భావము ల్తొఱంగి, యుర్విని సజ్జన దుర్జనా వళిం
బుద్ది నెఱంగు వాఁడెగద ! పూజ్యతముండగు . . . . . ”

(నరసింహారావు కొండూరి, 1954 పుట - 2-7 )

దుఃఖోపశాంతికి అష్టాంగమార్గం, ఆనంద సాధనకు సచ్చీల వర్తనం, శాంతి సౌభాగ్య లాభాలకు తృష్ణనాశం, పురుషార్థ సంసిద్ధికి జీవకారుణ్యం అవసరమని వివరించాడు. కళింగ యుద్ధం తరువాత మనసుచెదిరి బౌద్ధ ధర్మాన్ని శరణు జొచ్చాడు, అటు బౌద్ధ బిక్షువు ఉపగుప్తునిచే కర్మ సిద్ధాంతం చెప్పించారు కవి ‘శాంతిని సాధించడానికి చిత్త ఏకాగ్రత ముఖ్యం’ వ్యక్తి తనలోని కామక్రోధాలు జయించాలి, ఉపవాసంతో దేహాన్ని శుష్కింపజేస్తే ప్రయోజనంలేదు. నిష్కపట క్రియాశీలులై సత్య సమతా దయాప్రపూర్ణుడై చపలత వీడిన వాడే సద్గతికి అర్హుడు. వంచన బుద్ధి సద్గతి నివ్వదు. దురాశా పూర్ణ చిత్తాలకు శాంతి కలుగదు. అని సమ్యక్ జీవనానికి కావల్సిన సూక్తులు ఉపదేశించాడు.

“ విను నిర్వాణము జన్మలక్ష్యమగు నుర్వీనాథ ; సంయోగ సం
జనితం బైన యనిత్వ కాయమున నాసత్యంబు నిత్యంబు సా
ధన సాధ్యంబగు ధర్మకాయమును బౌద్ధమ్మైన జ్ఞానమ్మునం
గనగా నయ్యది లక్ష్య సిద్ధియగు, నిక్కంబైన యోగం బగున్ ”

(నరసింహరావు కొండూరి, 1954 పుట - 3-13 )

మానవ కర్మలే పునర్జన్మకు కారణమనే బౌద్ధ ధర్మాన్ని కవి స్పృశించారు. మానవత్వమనేది సద్వృత్తి చేతనే అలవడుతుంది. సంఘదోషాలకు సంఘమే కారణం. చెడ్డపనులుచేసే సంఘజీవుల వల్ల సంఘానికి హానికలుగుతుంది. మానవ జాతి ఉద్ధరణకు మానవ సంఘమే పాటుపడాలి కానీ ఈశ్వరధ్యానం, జాతిభేదాలు మాయా మంత్రాలు ఉద్ధరించలేవు. దుఃఖ విముక్తికి స్వయంకృషి అవసరమనే నీతిని ఇలా వివరించారు.

“ ఒక్కట రాజ్యపాలనము నొక్కట బౌద్ధమత ప్రచార మిం

కొక్కట మానవాభ్యుదయ మొక్కట నిశ్చిత పాశు పాల్యముం

జక్కఁగఁ దీర్పుచేసి, మనసారంగనేలు నశోక భూవరుం

డెక్కడి మానవుండు పలికింపగా దైవతమూర్తి యేయగు ! ”

(నరసింహరావు కొండూరి, 1954 పుట - 4-18 )

అంటూ సమ్యక్ జీవనాన్ని వివరించారు. ఈ విధంగా అశోకునిలో మానవత్వాన్ని కవి దర్శించారు.

**2.9.6 మహాబోధి** :

ఈ కావ్యాన్ని మహాపద్మ జాతకం, ఛాంపేయ జాతక, భదంత జాతక కథల నుండి గ్రహించి దాశరథి కృష్ణమాచార్య మహాబోధి కావ్యాన్ని రచించారు. దీనిలో వరుసగా శాంతి, దయ, సమతాభావాలతో వ్రాశారు.

“ ప్రాక్ప్ర పంచమందు వ్యాపించి వెలిగిన

బుద్ధ తేజ మెచట పుట్టు గనెనొ

అట్టి భరత భూమి యందు మానవ కోటి

బుద్ధ మూర్తి మరిచి పోదగునె ” (కృష్ణమాచార్య దాశరథి 1963 పుట - 1)

అంటూ బుద్ధుని భావాలు, బౌద్ధమత సారాన్ని, త్యాగాన్ని, కరుణ సన్నివేశాలు సృష్టించి జాతక కథలు అనువదించారు.

“ దయకు సాగరమ్ము, ధర్మమునకు గని

సర్వమునకు ఠావు, శాంతమునకు

పుట్టినిల్లు, సత్యమున కాలవాలమ్ము

జ్ఞానమునకు తానకాణయాచి ” (కృష్ణమాచార్య దాశరథి 1963 పుట - 10)

అయిన బుద్ధుని జననాంతర గాథావళి వినగానే ఆతని త్యాగభావం, సర్వమానవ సౌభ్రాతృత్వం, విశ్వశాంతి భావాలు యెదను కదలిస్తాయి అని దాశరథి అభిప్రాయం. కవి ఈ కావ్యంలో బుద్ధుని జీవితంలో తనకు నచ్చిన సన్నివేశాలకు తాత్విక సిద్ధాంతాలు, జాతక గాథలకు కావ్యరూపమిచ్చారు. గొఱ్ఱెపిల్ల కాలికి ముల్లు గుచ్చుకొన్నప్పుడు బుద్ధుడు చూసి విలవిలలాడిన ఆ సన్నివేశాన్ని ఇలా వర్ణించారు

“ గొఱ్ఱెపిల్ల కాలగ్రుచ్చిన ములు సూచి

యెంతగానో తపియించినాడు

అనుగు దమ్ముడు నందుడంగ నాసక్తుడై

చెడుట జూచి చికాకు చెందినాడు

జంతు హింసలతోడ స్వర్గ సాధన చేయ

జూచు వారల తప్పు జూపినాడు " (కృష్ణమాచార్య దాశరధి 1963 పుట - 14)

నాగార్జున కొండ శిధిల శిల్పాలు కవికి బుద్ధ జీవితాన్ని, అతని ధర్మాన్ని గుర్తుచేసాయి. మార విజయానికి మురిసిన కవి దుఃఖానికి తృష్ణకారణం. తృష్ణనాశనమే నిర్వాణసాధనం అనే సత్యాన్ని గుర్తించారు.

నీతికై పాకులాడిన గాథ మహాపద్మ జాతకము. ఇది, సవతి తల్లి అసంబద్ధమైన కోర్కె నిరాకరించి మరణ దండనకు గురై, నాగజాతి రక్షణపొంది సన్యసించిన బోధిసత్వుని గాథ. చాంపేయ జాతకములో బోధి సత్వుడు పాముగా జన్మించి, తన నీచజన్మకు దుఃఖించి భూలోకానికి వచ్చి ఉపవాస దీక్షతో సమ్యక్ జీవనాన్ని గడుపుతాడు. ఒకసారి పాముల వాడికి దొరికిపోతాడు. తన అహాన్ని విడిచి నాగస్వరానికి ఆడుతూ ఉంటే తనను వెదుక్కుంటూ వచ్చిన భార్య 'సుమనని' చూసి సిగ్గుపడ్డాడు. సుమనవల్ల విషయం విన్న రాజు చాంపేయుని సమ్యక్ వ్యాయామానికి అబ్బురపడ్డాడు. మూడోదైన భదంతక జాతకం త్యాగానికి ప్రతిరూపం. 'భదంతుడు' ఆరు దంతాలు గల ఏనుగుగా జన్మిస్తాడు. దీనికి 'ఖుల్లసుభద్ర', 'మహాసుభద్ర' అనే ఇద్దరు భార్యలు. సవతి పై అసూయతో ఖుల్లసుభద్ర మరణించి మరుజన్మలో కాశీరాజు భార్యయై భదంతుని పై పగతీర్చుకోవడం దీనిలో వృత్తాంతం. వారణాసి రాజు తన భార్య కోరిక తీర్చడం కోసం గజము కోరలు తెచ్చియిమ్మని ఆజ్ఞ యిచ్చాడు. వేటకాడు ఆ ఏనుగు కోరలు కోయడానికి ప్రయత్నించి కోయలేక పోయినపుడు ఆ ఏనుగు నేనే నా దంతాలు కోసి ఇస్తానని చెప్పిన సందర్భాన్ని కవి ఇలా వర్ణించారు.

" రాణి మనసు శాంతిలగ నాదు దంతాళి

గోసి యిత్తు వీని గొంచు పొమ్ము

ఒకరి మనసు శాంతికల యున్న నాకును

శాంతి లేదు, మదిని వంత పోదు " ( కృష్ణమాచార్య దాశరధి 1963 పుట - 28 )

అంటూ తానే స్వయంగా రంపాన్ని పట్టుకొని దంతాలను కోసి ఇచ్చిన భదంతుని త్యాగం అద్వితీయం. వందలకొద్ది జాతక కథలనుండి ఈ మూడింటిని గ్రహించి త్యాగ, సమ్యక్ వ్యాయామ, శాంత స్వభావాలు అద్భుతంగా వర్ణించారు.

### 2.9.7 బుద్ధయానము :

ఈ కావ్యాన్ని బర్మా యుద్ధంలో జరిగిన వాస్తవ కథ ఆధారంగా రచించారు. ఆ యుద్ధంలో జపాన్ నోడించి, అక్యాబు వశపరచుకొన్న 'పంకజసేన్' కలలో బుద్ధ భగవానుడు కనపడి అహింసా ధర్మాన్ని ఉపదేశించడం ఇందులో ఇతివృత్తం. యుద్ధం నుండి తిరిగివచ్చిన వారి ద్వారా కవి పిళ్లా వెంకటరత్నం విని 1945 ప్రాంతంలో ఈ కావ్యాన్ని వ్రాశారు. వాస్తవంగా జరిగిన చిన్న విషయాన్ని విస్తరించి బౌద్ధధర్మాన్ని వివరించడానికి అనువైన సన్నివేశాలను కవి కల్పించుకొన్నాడు. విజయం సాధించిన భారతసేనాపతి యుద్ధరంగాన్ని చుట్టివస్తూ, శవాలతో సంకులమై నిండిన ఆ యుద్ధ భూమిలో తల్లి శవం దగ్గర దిక్కులు చూసే శిశువును చూసి కలత చెంది హృదయం నీరైపోగా. కరుణ అలలైపొంగు లెత్తగా ఆ పాపని అక్కున జేర్చుకొన్నాడు. బుద్ధుడెందుకు సర్వస్వాన్ని వదులుకున్నాడో, అశోకుడెందుకు కళింగ హింసతో జాలిపడి, శాంతి మత సారధి అయ్యాడో పంకజ్‌సేన్ తెలుసుకోగలిగాడు. బౌద్ధం శాంతికి మరొక రూపమని కవి అభిప్రాయం అందుకే దానిని శాంతి మతమని పిలిచారు.

అహింసా మూర్తి శాక్యసింహుని శిరస్సు నెత్తురు మరకలతో శవాలదగ్గర ఉండటాన్ని చూసి కలత చెందిన పంకజసేనుడు 'జీవకారుణ్య సామ్రాజ్య సత్యార్థశీలునికా' ఈ గతి అని చింతించాడు.

" పారము లేని భూతదయ పాకముఁబట్టి అహింసపేరుతో
క్రూర మృగాల గుండియలఁ గూరిన దంష్ట్రికిఁ గత్తికిన్ దయా
సారము నద్ది శాంతి సుఖ శయ్యల భూ ప్రజ నిద్రపుచ్చి, యీ
దూరపు భూములన్ గృపను జూచిన దేవున కేన యీ గతుల్ "

(వెంకటరత్నం పిళ్ళా 1959 -పుట - 2 )

అని దుఃఖించాడు. మహాకరుణ ఉపదేశించిన బుద్ధుడు నేటి స్థితికి విచారించి భారతభూమిలో పుట్టిన బౌద్ధధర్మం సాగరాలు దాటి పరదేశాలు చేరి హింసా రుధిర ప్రవంతుల మధ్య తేలుతున్నదని చింతించాడు. తన కాలపు ప్రజల మానవత్వాన్ని తెలియజేయడానికి ఒక కథ చెప్పాడు. నేటి దాస్యాన్ని చూచి కరుణ, ఆత్మ గౌరవాన్ని వదలి ఆకలితో మాడిపోతున్న ప్రజల్ని వదిలేస్తారా అని ప్రశ్నించాడు? కవి

" మీదేశ స్వాతంత్ర్య
ప్రాదుర్భావమ్ము గోరి భవ్యహింసా
వాదము ఖడ్గము గాఁ గొని

వాదా డెడి గాంధి నాకు వారసుఁడగుచున్ ? " (వెంకటరత్నం పిళ్ళా 1959 -పుట - 3-46)

అని గాంధీని గూర్చి ప్రస్తావించి వర్ణించారు.

### 2.9.8 విశ్వజ్యోతి :

ఈ కావ్యాన్ని గుంటి సుబ్రహ్మణ్య శర్మ వ్రాశారు. ఇది ఐదు ఆశ్వాసాల గ్రంథం. బుద్ధుని జీవిత సంఘటనల్లో జననం నుంచి పరినిర్వాణం వరకు వర్ణించారు. విష్ణువు యొక్క దశావతారాల్లో బుద్ధుణ్ణి ఒక అవతారంగానే కవి భావించారు. బుద్ధుడు జ్ఞాని అయిన తరువాత దయాచిత్తంతో లోకానికి దుఃఖ పరిహారమార్గాన్ని చూపాడని. తాను కనుగొన్న సత్యం తన స్వానుభవం అని బుద్ధుని గురించి చెప్పాడు. బుద్ధుని కాలంనాటి సాంఘిక పరిస్థితుల్ని చక్కగా విమర్శించాడు. కవి భావాలు తెలియజేస్తూ నాడున్న శ్రమణ, వైదిక మతాలలో రెండోమతానికి వేదోపనిషత్తులు ఆధారం కాగా శ్రమణ మతం వర్ణాశ్రమ ధర్మాన్ని పాటించలేదు అంటారు. బుద్ధుని బోధనలు ఉపనిషత్ బోధనలు సన్నిహితమైనవి అంటారు కవి. రాధాకృష్ణ, వివేకానందులు చెప్పినట్లుగా బుద్ధుణ్ణి హిందువుగానే చూస్తారు.

### 2.9.9 ఆమ్రపాలి :

యస్.టి. జ్ఞానానంద కవి - కర్మ, పునర్జన్మ సిద్ధాంతాల ఆధారంగా ఆమ్రపాలి జీవితాన్ని విశ్లేషించాడు. పూర్వజన్మలో నెమలిగా జన్మించి. మంటల్లో కాలి బూడిదై పోతున్న పక్షుల ఆర్తనాదాలు విని హృదయం ద్రవించి తన పింఛంతో నీటి చుక్కలు చల్లి ఆ మంటలు ఆర్పేందుకు ప్రయత్నించి వాటిలో పడి ఆహుతైపోయింది. ఆ నెమలి ఈ జన్మలో ఆమ్రపాలిగా జన్మించింది. పూర్వజన్మలో ఎలా తాను ఇతర జీవులకోసం ప్రాణత్యాగం చేసిందో, ఈ జన్మలో తన జాతి వారికోసం వేశ్యఅయి జీవితాన్ని త్యాగం చేసింది. ఆమ్రపాలిని బౌద్ధ దర్శనానికి అర్హురాలుకాదని ఆనందుడు అడ్డుకున్న సందర్భంలో జ్ఞానానందకవి అద్భుతంగా వర్ణించారు.

" బుద్ధ దర్శనం పతితుల కలభ్యంకాదు

వేశ్యకావడం జ్ఞానానికి అనర్హంకాదు " (జ్ఞానానందకవి టి.యస్. 1980 పుట- 7)

అని ఆమెకు సాంత్వనము చేకూర్చాడు. వేశ్యా జీవితంలో ఆమె అజ్ఞానాంధకారంలో జీవించేది కాగా, బుద్ధదర్శనం ఆ ముసుగు తొలగించింది . ఆమెలో జ్ఞాన దీపిక వెలిగించింది. ఆమెకు ఆర్యసత్యాలు, అష్టాంగ మార్గాన్ని బోధించాడు బుద్ధుడు.

" నిష్కళంకమైన నీతిదాయకమైన

మానవీయమైన మానవతకు

ప్రణతులందజేసి పట్టము గట్టఁగా

వలయు సంతతము కువలయమందు " (జ్ఞానానందకవి టి.యస్. 1980 పుట- 8-15)

ఈ బౌద్ధసారాన్ని తనది చేసుకొన్న ఆమ్రపాలి, కర్మ సంస్కారంతో అకుశల కర్మ ఫలాలు పరిహరించుకొని నిర్మాణ పథానికి చేరువైంది. కర్మ సిద్ధాంత ప్రధానంగా కవి ఎనిమిది ఆశ్వాసాల కావ్యం వ్రాశారు.

**2.9.10. 'పరాజిత' :**

ఈ కావ్యాన్ని కనపర్తి లక్ష్మయ్య గారు వ్రాశారు. హిందీ రచయిత స్వర్గీయ గోవింద వల్లభ్‌పంత్ 'వాసవదత్త ' నాటిక వీరి 'పరాజిత' కావ్యానికి ఊపిరిపోసింది. 'వాసవదత్త' అనే వేశ్య ఇతివృత్తంతో చాలామంది కావ్యాలు వ్రాసారు. లక్ష్మీనరసయ్యగారు ఈ కావ్యాన్ని మాత్రాఛ్ఛందో గేయాలతో నాలుగు ఆశ్వాసాలుగా వ్రాశారు.

ఒక రోజు ఉపగుప్తుడనే బౌద్ధభిక్షువు బిక్షకోసం రాజనర్తకి వాసవదత్త వాకిట ముందు నిలబడ్డాడు. అతని అందాన్ని చూసి ఆమె మనసు పారవేసుకొంది. అతడామె కోర్కె తిరస్కరించి తగిన సమయంలో వచ్చి కలుస్తానని అప్పటికి వెళ్ళిపోతాడు. ఆమె అతని మాట నమ్మింది. ఆమె వేశ్యావృత్తిమాని అతనిపై మోహం పెంచుకొని సచ్ఛీలంతో అతని రాకకోసం ఎదురుతెన్నులు చూడసాగింది. ఈలోపు ఒక రోజు ఆ దేశ రాజపుత్రుడు ఆమెను కోరుకుని బలవంతంగా ఆక్రమించాడు. శీలరక్షణార్థం ఆమె అతనిని కత్తితో పొడిచి శిక్షకు పాత్రురాలైంది. సౌందర్యం మోసకరమైందని భావించి ఉపగుప్తుడు ఆమెలోని అవిద్య తొలగించడానికి సమయం ఆసన్నమైనందని తెలుసుకొన్నాడు. రాజపుత్రుణ్ణి చంపిన సమయంలో ఉ పగుప్తుడు ఆమెను చేరి ఆమెకు ఉపచారాలు చేశాడు. ఈ ఉపచారాలతో అతని మహాకరుణ, త్యాగం, అంతఃసౌందర్యం బహిర్గతమౌతాయి. ఆనాడు అతని బాహ్యసౌందర్యానికి ఆమె ముగ్ధురాలైతే, నేడు అతని అంతః సౌందర్యానికి చలించి పోయింది వాసవదత్త. సమయానుకూలంగా ఆమె అవిద్యను పలుచబార చేశాడు. అతని పట్ల ప్రేమ, ఆమె సచ్ఛీలగా మార్చి ఆమెకు సమ్యక్ జీవనాన్ని నేర్పింది. కానీ సమ్యక్ వ్యాయామం కొరవడినందువల్ల తొందరపడి మంత్రి తనయునికి సంహరించి తన శిక్షకు తానే కారకురాలైంది. సమ్యక్ ఆలోచనం లేకపోవడం వల్ల చిత్రవధ అనుభవించాల్సి వచ్చింది. పరిణతుడైన ఉపగుప్తుడు ఆమె అంతిమ సమయంలో పునర్జన్మ కారకమైన ఆమె కర్మశేషాన్ని గుర్తించి, 'అక్షయంగీ' అని సంబోధించాడు. మరణావస్థలో ఆమెకు కావల్సింది మానసిక చికిత్సయే కాబట్టి ఉపగుప్తుడు జ్ఞాన

దీపిక స్నేహభావంతో నింపాడు. మరోజన్మకు కావల్సినంత వెలుగు నింపాడు. ఆమెకు ప్రత్యేకంగా దీక్ష ఇవ్వలేదు. కానీ పునర్జన్మాభిముఖంగా సాగే కర్మశేషాన్ని సంస్కరించి బోధిసత్త్వుడయాడు ఉపగుప్తుడు.

" సర్వాంగ రహితనై సమసితిని ! యనెనామె
నీవిపుడె నిజమైన జీవిక వనె భిక్షుండు.
సౌందర్య సంపదలు సమసెననె నా వెలది
ఆత్మ సౌందర్యమ్ము నరయు మనె సన్యాసి
కడసారి మిము జూడ కనులు లేవా యెననె
ఆత్మ చక్షువులతో నరసి కనుగొనుము " (లక్ష్మయ్య కనపర్తి ;1970 పుట - 97 )

అనే సంభాషణలో కవి ఆమెలోని అవిద్యానాశాన్ని జ్ఞానాన్ని ఉపగుప్తునిచే చెప్పించి ఆమె సాధించిన సమ్యక్ స్మృతి మరుజన్మకవసరమని ఆమెకు సందేశం అందించారు.

### 2.9.11. బుద్ధ హృదయము :

ఈ అనువాద గ్రంథాన్ని పి.వి. రమణారెడ్డి రచించారు. ఇది హిందీలో శ్రీ దర్బారీలాల్ సత్య భక్తస్వామి రచించిన "బుద్ధ హృదయ్" నుండి అనువదించబడింది. ఈ కావ్యంలో బుద్ధుని అతని మనస్సంఘర్షణకు ఆంతరంగిక ఆలోచనకు దర్పణంగా కన్పిస్తుంది. సుఖభోగాలు అనుభవిస్తున్నపుడే ఆనంద తరంగాలలో తేలి ఆడుతున్నపుడే బుద్ధుని హృదయంలో నిక్షిప్తమైన తపన, మానవ శ్రేయస్సుకై నూతన మార్గాన్ని అన్వేషిస్తుంది అతని మనసు. బుద్ధుని మాటతో ప్రారంభమై ఉత్తమ మానవత్వ నిరూపణతో ముగుస్తుంది ఈ కావ్యం.

సుఖం మనస్సుకు సంబంధించిదని గుర్తించకుండా సంపాదనే సౌఖ్యమని భ్రమపడే ప్రజలమూర్ఖత్వానికి జాలిపడ్డాడు బుద్ధుడు. సంపదను అందరికి పంచడానికి ధనికులకు దీక్ష ఇవ్వడం సమంజసం అంటారు. రోగనివారణ చేయదలచిన వైద్యుడు రోగిబాధ లెక్క చేయనట్లే సమాజరోగాన్ని పోగొట్టే ప్రయత్నంలో ఎదురయ్యే కష్టనిష్టూరాలు భరించడానికే నిశ్చయించుకొన్నాడు బుద్ధుడు. పూర్వం వృత్తి పోషణకై సృజించిన కులభేదాలు ప్రామాణికం అంటారేగానీ ప్రజల గుణాన్ని బట్టి మానవుని గొప్ప ఎందుకు తలచరు అని బుద్ధుని బాధ !

" . . . . . . . జగతికి నైతిక స్థాయి బెంచి
విశ్ర మించుచు నున్నాడ వేడు కలర

గావ వలయు ఏమి ? యింక జీవితమును

క్షుద్రదేహంబు శుద్ధిగా భద్రపడితి ” (రమణారెడ్డి పి.వి. 1967, పుట -14-28)

తాను ఆశించిన లక్ష్యం ఫలించింది. మానవ శ్రేయస్సుకై మార్గాన్ని సాధించాడు బుద్ధుడు. సంఘమార్గాన్ని నిర్దేశించాడు. అటువంటి బుద్ధుని భావాలు ఈ కావ్యంలో విశదీకరించడం జరిగింది.

తెలుగు, ఇంగ్లీషు సాహిత్యాలలో బౌద్ధ ఇతివృత్త రచనలను పరిశీలిస్తే కవులు బుద్ధుని జీవితం - బోధనలకు మాత్రమే ప్రభావితులై రచనలు చేసారు. బుద్ధుని బోధనల్లోని తాత్మిక అంశాలను ఎక్కువ మంది కవులు వర్ణించలేదు. బౌద్ధ ఇతివృత్త రచనలు చేసిన రచయితకు ఎక్కువమంది వైదిక మతాభిమానం కలవారు. కాబట్టి బుద్ధుణ్ణి వైదిక మత పరిధిలోని వర్ణించారు. బుద్ధుని బోధనల్లోని తాత్విక అంశాల ప్రాధాన్యతను వర్ణిస్తూ భారతీయ సాహిత్యాన్ని రచనలు రావలసి అవసరం ఎంతైనా ఉంది.

-:o:-

# 3. ఎడ్విన్ ఆర్నాల్డు, తిరుపతి వేంకటకవుల జీవితం - రచనలు

భారతీయ ప్రజల ఆచార వ్యవహారాలు, జీవన పద్ధతులు, ఆధ్యాత్మిక జీవనం మొదలైన విషయాల్ని పాశ్చాత్యులకు వివరించిన వ్యాఖ్యాతల్లో సర్ ఎడ్విన్ ఆర్నాల్డు గొప్ప కవి. కవులు, తత్వవేత్తలు వెలిబుచ్చిన అనేక విషయాలతోపాటు వారి ఆలోచనలు, ఉద్వేగాలు, వారి తాత్త్విక మూలాలు పాశ్చాత్యులకు వర్ణనాత్మకంగా ఆర్నాల్డు తన రచనలలో వర్ణించి, భారతదేశం మరియు ఆసియా దేశాల పట్ల పాశ్చాత్యులకున్న అపోహలు తొలగిపోయేట్లు చేసారు. ఆర్నాల్డుకు భారతదేశంలో పూనా ప్రభుత్వ కళాశాలకు ప్రిన్సిపాల్‌గా పనిచేసిన కొద్ది కాలంలోనే ఆయన వ్యక్తిత్వంలో ప్రత్యేక లక్షణాలు చోటు చేసుకున్నాయని తాను బ్రిటీష్ దేశస్తుడిగా ఉండి తన వ్యక్తిత్వంలోని లోపాలు తెలుసుకొనేట్లు ఈ దేశం తనను తీర్చిదిద్దినట్లు ఆర్నాల్డ్ తన రచనల్లో వ్రాసుకున్నారు.భారతదేశంలో ఉన్న కాలంలోనే తన జీవన దృక్కోణమే మారిపోయిందనీ, తన స్వభావాల్లో భారతీయ జీవన విధానం కొట్టవచ్చినట్లు కన్పిస్తుండేదనీ ఆయన చెప్పుకొన్నారు. ఈ భావాలను ఆర్నాల్డు `Sadi in the garden`లో ఇలా వివరించారు.

“ Some that he dreamed that West and East would meet
on some far day, by some fresh opened path,
In sisterly new Truths, and strove for that
I think he did but find Wisdom’s wide stream
Nearest the fountain clearest, India’s air
Softer and warmer than his native skies;
And liked the gentle speech, the grave reserve
the piety and quiet of the land,
Its old-world manners and its reverent ways,
And kind simplicity of Indian homes,
And classic come lines of Indian girls.
More than his proper people and his tasks
He was to blame, but he loved India.

( Edwin Arnold 1893, Page -27)

ఈ వర్ణనలో ఒక ఆంగ్లేయుని ఆలోచనలను / కలను వర్ణించారు. ఇది రచయిత ఆలోచనే అని చెప్పవచ్చు.

ఆర్నాల్డు భారతదేశంలో ఉద్యోగిగా తన భాధ్యతలు నిర్వర్తిస్తూనే మరో ప్రక్క పాశ్చాత్యులకు తూర్పు దేశాల గొప్పతనాన్ని (వ్యాఖ్యానిస్తూ ఉండేవారు. భారతీయ అభిరుచుల్ని వీరి `Sadi in the garden` ముందుమాటలో ఇలా వర్ణించారు.

“ Sweet friends ! who loved the music of the sun,
And listened - glad and gracious - many an one
while on a light strung lyre, I sought to tell
Indian sidhartha's wisdom ; and the spell -
of Jayadev's deep verse, and proud deeds wrought
By pandu princes, and how gems are fraught
with meanings, and to count his golden bead
of allah's names of Beauty and to read
High tender lessons upanishads teach
'Secret of Death' and subtle soul of speech
In holy Om, and to con - line by line
the lofty glory of the “ Lay Divine “
Arjuna's speech with Krishna ; once more come
And listen to the vina and the drum !
come once more with me from our sombre skies
to hear great sadi's tuneful mysteries“ .

( Edwin Arnold 1893, Page -VII)

భారతీయ తాత్విక చింతనను అందంగా పద్యాత్మకంగా ఇలా వర్ణించారు. భారతదేశంమీద ఆర్నాల్డుకు వున్న అపారమైన ప్రేమ వారి రచనల్లో అధికంగా కన్పిస్తుంది. వారి ప్రేమకు వారి రచనలే బలమైన సాక్ష్యం. ఆర్నాల్డు రచనల్లో ఆయనకు పేరు ప్రఖ్యాతులు తెచ్చిపెట్టిన రచన 'లైట్ ఆఫ్ ఆసియా' (Light of Asia). ఆర్నాల్డు మిగతా రచనలమీద ఆర్నాల్డు పేరుక్రింద 'లైట్ ఆఫ్ ఆసియా'

రచయిత అని ముద్రించుకున్నారు. దీనిని బట్టి ఆర్నాల్డుకు కవిగా 'లైట్ ఆఫ్ ఆసియా' ఎంతపేరు తెచ్చిపెట్టిందో అర్థం చేసుకోవచ్చు. అయినప్పటికీ ఈ కావ్యం అనేక విమర్శలకు గురికావాల్సి వచ్చింది. ఈ కావ్యాన్ని బ్రిటన్ దేశంలోని క్రైస్తవ మత పెద్దలు, క్రీస్తు భక్తులు, విమర్శకులు అనేక విధాలుగా విమర్శించి, శపించారు. కానీ ఆర్నాల్డు తొణక లేదు బెణకలేదు. ఆర్నాల్డు యొక్క వెలుతురుదీపం L(ight) స్థిరంగా నిలబడింది. ఈ విమర్శలు ఆర్నాల్డుని ఇంకా ఉత్తేజితుణ్ణి చేశాయి. ఈ మహా యాత్రికుడు తన యాత్రను కొనసాగించాడు. ఆర్నాల్డు రెండవ యాత్ర ఆయన దృక్కోణాన్ని మరింత విశాలపరిచింది, ఆసియాదేశాలపట్ల ప్రేమను రెట్టింపు చేసింది.

## 3.1. ఆర్నాల్డు జననం, విద్యాభ్యాసం :

ఎడ్విన్ ఆర్నాల్డు 1832 సంవత్సరం, జూన్ 10వ తేదీన ఇంగ్లాండ్‌లో గ్రేవ్ సెండ్ (Gravesend) లో రోజర్ కోల్స్ ఆర్నాల్డు, వార్టన్ ఫ్రేం (Whartons frame field )దంపతులకు రెండవ కుమారుడిగా జన్మించాడు. ఎడ్విన్ ఆర్నాల్డు రోచస్టర్ (Rochester)లోని కింగ్స్ స్కూల్ (Kings School)లో ప్రాథమిక విద్య అభ్యసించాడు. అక్కడ నుండి లండన్‌లో కింగ్స్ కాలేజ్ (Kings College)లో హైస్కూలు విద్య అభ్యసించి, ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటి కాలేజీలో విశ్వవిద్యాలయ విద్య అభ్యసించి, 1854 సంవత్సరంలో గ్రాడ్యుయేట్ పట్టా పొందాడు. 1856 సంవత్సరంలో (M.A.) యం.ఎ. పట్టా పొందారు. విద్యలో పెద్దగా ప్రతిభ కనపరచలేక - 3వ శ్రేణిలో ఉత్తీర్ణుడైనా, గ్రాడ్యుయేషన్‌లో క్లాసికల్ పొయిట్రీని ప్రత్యేక అంశంగా ఎంచుకుని ఆర్నాల్డు అమితమైన ఆసక్తి, మక్కువతో చదివి కవిత్వంపై మోజుతో 1852 సంవత్సరంలోనే "Belshazzar's Feast" అనే పద్యం వ్రాశారు. ఈ పద్యానికి "New digate" అనే బహుమతి (ప్రైజ్) వచ్చింది. తరువాత ఈ పద్యాన్ని ఇంకొన్ని పద్యాలతో కలిపి 1853 సంవత్సరంలో " Poems Narrative and Lyrical" పేరుతో ముద్రించాడు. బర్మింగ్‌హామ్ (Birmingham) లోని ఎడ్వర్డ్ (Edward) స్కూల్లో రెండవ మాస్టర్‌డిగ్రీని కొంతకాలం మాత్రమే చదివాడు. అప్పుడే 1856 సంవత్సరంలో భారతదేశంలోని పూనా డక్కన్ కాలేజికి ప్రిన్స్‌పాల్‌గా ఇంగ్లాండ్ ప్రభుత్వం నామినేట్ చేసింది. ఇదే ఆయన జీవితాన్ని మార్చివేసిన సంఘటన. పూనాలో ఉన్న కాలంలోనే తన జీవితానికి అందమైన మార్గం ఏర్పడినట్లు ఆర్నాల్డు వ్రాసిన"East and West" పుస్తకంలోని "The Garden of Respose" చాప్టర్‌లో వ్రాశారు. విద్యార్థులు తన పట్ల చూపుతున్న నిర్మలమైన ప్రేమ, గౌరవాలను గురించి తరచూ చెప్పుకొనేవారు. భారతదేశంలో ఆర్నాల్డు నివసించిన కాలం ఆయన ఆత్మీయ, మానసిక ఎదుగుదలకు

కారణమైంది. ఈ కాలంలో ఆర్నాల్డు బొంబాయి విశ్వవిద్యాలయంలో Fellow గా తూర్పుదేశభాషల్ని అద్యయనం చేశారు. తూర్పుదేశభాషలతోపాటుగా టర్కీ, పర్షియా భాషలు కూడా అధ్యయనం చేశారు. ఈ సమయంలో సంస్కృతంలోని హితోపదేశాన్ని ఆంగ్లంలోనికి అనువదించారు. వీరి అనువాదానికి హారిసన్ వెయర్ (Harrison Weir) వర్ణనాత్మకతను (Illuestrations) జోడించి ముద్రించారు. 1960 సంవత్సరంలో భారతీయ విద్యావిధానంలో రావాల్సిన మార్పుల్ని శాస్త్రీయంగా అధ్యయనంచేసిScientific of Westron Knowledge` అనే కరపత్రాన్ని (Pamphlet) ముద్రించారు. భారతదేశంలో గవర్నర్ జనరల్‌గా పనిచేసిన 'లార్డ్ డల్‌హౌసీ' పరిపాలనా చరిత్రను కూడా వ్రాశారు. దీనిలో డల్‌హౌసీ పాలన లోపాలు భారతీయులతో చేసుకున్న ఒప్పందాలతోపాటు ఆ కాలంలో బ్రిటీష్ వారి దోపిడీ విధానాల్ని కూడా చర్చించారు. 1861 సంవత్సరంలో ఇంగ్లాండు దేశానికి తిరిగి వెళ్ళి అక్కడ 'డైలీ టెలిగ్రాఫ్' పత్రికలో లీడర్ రచయితగా చేరారు. ఈ పత్రికలో చేరిన తరువాత భారతీయులకు - ఇంగ్లీషు వాళ్లకు ఉన్న అనుబంధాలు, జార్జి అగస్టస్ సాలా భారతదేశం గురించి వర్ణించిన అంశాల్ని 1862 సంవత్సరం డైలీ టెలీగ్రాఫ్ పత్రికలో వివరించారు, ఇవి ఆంగ్లేయుల్ని బాగా ఆకర్షించాయి. అప్పటినుండి డైలీ టెలీగ్రాఫ్ పత్రికతో ఆర్నాల్డుకి మంచి అనుబంధం ఏర్పడింది. చివరికి ఆ పత్రికలో ఎడిటర్‌గా స్థిరపడ్డారు. 1873 సంవత్సరం నాటికి చీఫ్ ఎడిటర్ స్థాయికి చేరి 28 సంవత్సరాలపాటు ఆ పదవిలో కొనసాగారు. ఈ కాలంలోనే ఎడ్వర్డ్ డైసీ (Edward Diecy), జేమ్స్ మాక్‌డోనాల్డు, (James Macdonell), హెచ్.డి. ట్రైల్ (H.D. Trail) మొదలైన ప్రముఖులు ఈ పత్రికలో పనిచేసేవారు, వారితో కలిసి ఆర్నాల్డు పనిచేశారు.

1877 సంవత్సరం జనవరి 1 తేదీన బ్రిటీష్ ప్రభుత్వం ఆర్నాల్డును C.S.I (Companion at the order of the Star at India ) అనే అవార్డుతో సత్కరించింది. అంతేకాకుండా బ్రిటీష్ అసోసియేషన్ మెంబరుగా మరియు కౌన్సిలింగ్ ఫిజియోథెరఫీలో సభ్యులుగా కూడా నియమించింది. 1879వ సంవత్సరంలో ఎడ్విన్ ఆర్నాల్డు "లైట్ ఆఫ్ ఆసియా" ముద్రించారు. ఈ పద్యకావ్యానికి అపారమైన పేరు ప్రఖ్యాతులు వచ్చాయి. ఇంగ్లాండులో, అమెరికాలోనే గాకుండా ప్రపంచంలో అనేక ముద్రణలకు ఈ పుస్తకం నోచుకుంది. 1891 సంవత్సరంలో ఈయన క్రీస్తు చరిత్రకు సంబంధించిన లైట్ ఆఫ్ ది వరల్డ్ (Light of the World) పుస్తకం ముద్రించారు. ఇవికాకుండా అనేక పుస్తకాలు ముద్రించారు. పెరల్స్ ఆఫ్ ఫెయిత్, శాది ఇన్ ది గార్డెన్, ది సీక్రెట్ ఆఫ్ డెత్, అజడుమా నాటకం, పొటిఫర్స్ వైఫ్ అండ్ అదర్ పోయమ్స్, ఇన్ మై లేడీ ఫ్రెజ్, ఇండియన్ పొయిట్రీ, ది ఒగెయ్ ఆఫ్ ఇతోబాల్, వండరింగ్ పార్ట్స్,

జపానికా, సీ అండ్ ది లాండ్, ఈస్ట్ అండ్ వెస్టు, ఇండియా రీ విజిటెడ్, ఇన్ టెంట్ అండ్ బంగ్లా, ది క్వీన్స్ జస్టిస్ మొదలైన రచనలున్నాయి. 1888లో బ్రిటీష్ ప్రభుత్వంKnight Commander of the Indian Empire (K.C.I.E) బిరుదుతో సత్కరించింది. 1889 సంవత్సరంలో ఆయన తన కుమార్తెతో కలసి ఆసియా ఫసిఫిక్ దేశాల యాత్రకు బయలుదేరి వెళ్ళారు. ఈ యాత్రలో ఫసిఫిక్ తీరాలు, జపాన్ దేశాలను దర్శించారు. ఇంగ్లాండు చేరిన తరువాత జపాన్ దేశ కళలు జీవనపద్ధతులు ఎంతగానో ఆకర్షించటంవల్ల జపాన్ దేశాన్ని సందర్శించి అక్కడ జీవన పద్ధతులు అలవాట్ల మీద రచనలు చేశాడు. ఈ రచనలు వల్ల ఇంగ్లాండు ప్రజలకు జపాన్ అంటే ఉండే తక్కువ భావం తొలగిపోయి, జపాన్ పట్ల ఆంగ్లేయుల దృక్పథాన్ని మార్చివేశాయి. డైలీ టెలిగ్రాఫ్ పత్రిక మరియు న్యూయార్క్ హెరాల్డ్ పత్రిక సంయుక్తంగా ఆఫ్రికాలోని కాంగో దేశ - జీవన విధానం అధ్యయనం చేయటానికి ఏర్పాటు చేసిన బృందంలో ఎడ్విన్ ఆర్నాల్డుని డైలీ టెలిగ్రాఫ్ యాజమాన్యం ఎంపిక చేసింది. ఈ యాత్రలో ఎడ్విన్ ఆర్నాల్డు 1891 సంవత్సరంలో ఆఫ్రికా దేశాల రోడ్డు మార్గానికి నమూనా రూపొందించాడు. ఆర్నాల్డు అనేక దేశాలు, సంస్థానాలు దర్శించి అనేక మంది రాజుల చేత సత్కారాలు పొందాడు. టర్కీ దేశ రాజు పర్షియా, సయాం, జపాన్ దేశాధిపతుల నుండి అనేక బహుమానాలు అలంకరణలు పొందాడు.

టెన్నిసన్ మరణం తరువాత ఇంగ్లాండు దేశ ఆస్థాన కవి పదవిని (Leureateship) ఆర్నాల్డు ఆశించాడు కానీ పొందలేక పోయాడు. జీవితంలో ఎన్నో ఉన్నత పదవులు పొందినప్పటికీ ఆశించిన ఆస్థానకవి పదవి దక్కలేదు, వృద్ధాప్యంలో కూడా సమకాలీన సంఘటనలపట్ల ఎంతో ఆసక్తితో ఉండేవాడు. జీవిత చరమాంకంలో జపాన్ దేశస్తురాలైన మూడవ భార్యతో గడిపాడు. 10 సంవత్సరాలలో ఎడ్విన్ ఆర్నాల్డు మరణిస్తాడనగా కంటిచూపు కోల్పోయాడు. కానీ తన ఆసక్తి మాత్రం వదులుకోలేదు. చివరికి 1904 సంవత్సరం మార్చి 24 వ తేదీన లండన్‌లోని తన స్వంత గృహమైన బోల్టన్ (Bolton) గార్డెన్‌లో మరణించారు. బ్రూక్‌ఉడ్‌లో ఆర్నాల్డు చదువుకున్న (Old) వోల్డు ఆక్స్‌ఫర్డ్ కాలేజి చర్చి వద్ద సమాధి చేశారు.

ఎడ్విన్ ఆర్నాల్డు లో కన్పించే మహోన్నత లక్షణం కళలు, మత ఆదర్శాల పట్ల లోతైన అధ్యయనం, వీటిని ప్రత్యేకమైన దృష్టితో పరిశీలించి ప్రపంచంలోని వేల మంది స్త్రీ పురుషుల్ని ఆకర్షించారు. ప్రపంచంలో గొప్ప సంస్కృతి, నాగరికతల్ని అధ్యయనం చేసి విలువైన సమాచారాన్ని అందించారు. ఈ కోణంలో ప్రపంచంలో ఇంగ్లీషు మాట్లాడే ప్రజలందరు ఆర్నాల్డు కవికి ఋణపడి ఉన్నారు. ప్రపంచ ప్రసిద్ధిగాంచిన

ఇస్లాం, బౌద్ధ, క్రైస్తవ, హిందూ, మతాల్ని నిబద్ధతతో అధ్యయనం చేసి ఆ మతాల మీద ఉన్న ప్రేమ అభిమానాలతో వివరణాత్మక రచనలు చేశారు.

ప్రజల్ని మభ్యపెట్టే మత సమూహాలు, మతప్రబోధకులను ఈయన రచనలు కొంత వరకైనా సంస్కరించి ఒక్క త్రాటిపైకి తెచ్చాయి. చీకటిని పారద్రోలే ఉద్దేశ్యంతో దీపాలు వెలిగించే ప్రయత్నం ఎక్కడ జరిగినా, వారిని లోతైన అధ్యయనం వైపు ఆర్నాల్డు రచనలు నడిపించాయి. ఆర్నాల్డులో కన్పించే మరో గొప్పగుణం అందానికి లోబడే తత్వం. అది ప్రకృతి అందమైనా కళాత్మకమైనా సరే దాసుడైపోయేవాడు. ఇలా ఇంద్రియ నిగ్రహంలేని కామగుణం కూడా ఆర్నాల్డు  కలిగిఉన్నాడు. స్త్రీల అందాలకు దాసుడై అనేక విమర్శలకు కూడా గురికావాల్సి వచ్చింది. ఈతని స్వభావం ఆంగ్ల సాహిత్యంలో కీట్స్, టెన్నిసన్ కాలాన్ని గుర్తుకు తెచ్చినట్లుగా అన్పిస్తుంది. ఆర్నాల్డు కవిలో కనిపించే మరో ఉత్తమ గుణం ఆచార సంప్రదాయాలను రుచిచూసే గుణం. ఏ ప్రాంతంలో ఉంటే ఆ ప్రాంత ఆచారాల్ని పాటించేవాడు. కానీ తన స్వభావాన్ని మార్చుకునే గుణం కాదు. ఆర్నాల్డు రచనా శైలి గంభీరమైంది. ఏఏ అంశాలు ఎలా ఎక్కడ చెప్పాలో, ఎలా పద్యాలు అల్లితే రమ్యంగా  ఉంటుందో బాగా తెలిసినవాడు. ఆర్నాల్డు వ్రాసిన పద్యాలు టెన్నిసన్ శైలిలో (మాడ్యూల్) చదవడానికి సులువైన ఉచ్చారణతో ఉంటాయి. కొన్నిసార్లు గ్రాంధికతతో ఛందస్సుకు అనువుగా, కొన్నిసార్లు గొప్ప స్వర మాధుర్యంతో వ్రాయగలిగిన నేర్పరి ఆర్నాల్డు కవి.

## 3.2. భారతీయ సంస్కృతి, కళలు, జీవన విధానం పట్ల ఆర్నాల్డు అభిప్రాయం

ప్రాచీన కాలంనుండి ఆంతర దృష్టితో పరిశీలిస్తే భారతీయ జీవనంలో స్త్రీ, పురుష జీవనానికి సంబంధించి కొన్ని ప్రత్యేకతలున్నాయనీ,  వీరి జీవనంలో ప్రత్యేకమైన ప్రేమపూర్వక గుణాలున్నాయనీ ఆర్నాల్డు అభిప్రాయం. వీరి జీవన విధానంలో ప్రశాంతత, పరిశుద్ధత నిండి, ప్రత్యేకమైన ప్రణాళికాబద్ధమైన జీవితం ఉందని ఆర్నాల్డు నమ్మారు.  ప్రతి హిందువూ అతడు శైవుడైనా, వైష్ణవుడైనా వారి మధ్య చిన్న చిన్న విభేదాలున్నా వారితో కలిసి  జీవించడంలో ఎన్నో అనుభూతులు పొందాడు. ఆర్నాల్డు కవికి భారతీయ తాత్విక  అంశాలమీద ఉన్న నిజమైన ప్రేమ, గౌరవ మర్యాదలు, కామ భావాలపై లేవు. భారతీయ కళలపట్ల ఆర్నాల్డుకు చెప్పలేనంత ప్రేమాభిమానాలున్నాయి. భారతీయులు మాత్రమే ప్రకృతి రమణీయత ఉట్టిపడేట్లు చిత్రాలు, శిల్పాలు తీర్చి దిద్దగలవారనీ, మొక్కల అందం సహజంగా చిత్రించడం కానీ, వికసించిన కలువ రేకుల శోభ అనుకరించడం కానీ, ప్రపంచంలో వీరికి మాత్రమే సాధ్యం అని నమ్మాడు.

భారతదేశంలో పారశీకుల్ని పరిశీలిస్తే వారి శక్తి సామర్థ్యాలు వికాసం, విజ్ఞానం ఎంతో ఉన్నతంగా ఉందనీ, భారతీయ నాగరికతాభివృద్ధిలో వారిని మించిన గొప్పజాతి లేరేమో అనిపిస్తుంది అని ఆర్నాల్డు అన్నారు. విద్యావంతులైన వారి కుటుంబాలలో ప్రేమపూర్వక పిలుపులు, ఆహ్వానాలు కన్పిస్తాయి, నిజం చెప్పాలంటే ఈ దేశం శుద్ధమైన నడవడికకు జీవన విధానానికి నిలయమని ఆర్నాల్డు భావన. రాజపుత్రులు ఈ దేశంలో చాలా ప్రాచీనులని, దేశంలో అద్భుతమైన కళాఖండాల్ని నిర్మించి జాతి ఔన్నత్యానికి కారకులైనారని వర్ణించారు. మొఘలులు భారతదేశంలో ఎన్నో చారిత్రక కట్టడాల్ని రాక్షసుల్లాగ శ్రమించి, రూపొందించి అత్యద్భుతంగా తీర్చిదిద్దారు. భారతీయ స్త్రీల గురించి వివరిస్తూ, భారత స్త్రీ దేవతారూపం. భారతీయులు స్త్రీలను తల్లిగా, నమ్మకమైన స్త్రీమూర్తిగా, పవిత్రమైన ఆనందకరమైన ఆత్మలుగా పూజిస్తారు అని వారి రచనల్లో వ్రాశారు. భారతదేశం గురించి ఆర్నాల్డు మనస్ఫూర్తిగా చెప్పిన మాటలివి.

" I leave my heart behind me on leaving these Indian peoples, who have taught me, as I have wandered among them, that manners more noble and gentle learning more modest and profound, loyalty more sincere, refinement more natural, and sweeter simplicities of life and love and duty exist in the length and breadth of smilish Briton Asia than even I had gathered from my old experiences, before India was revisited. " ( Edwin Arnold 1886, Page 324)

## 3.3. ఎడ్విన్ ఆర్నాల్డు రచనలు :

### 3.3.1 లైట్ ఆఫ్ ఆసియా (1879) :

ఎడ్విన్ ఆర్నాల్డు రచనలో పేరు ప్రఖ్యాతులు పొంది, ఆధ్యాత్మిక కావ్య ప్రపంచానికి శిరస్సుగా చెప్పబడే కావ్యం "లైట్ ఆఫ్ ఆసియా" బుద్ధుని బోధనలను, అత్యున్నత నీతి ధర్మ మార్గాల్ని చక్కని సన్నివేశాలతో ఆలోచనాత్మకంగా, చాలా సరళంగా సంగీతాత్మకంగా ఆర్నాల్డు వర్ణించాడు. సంస్కృత సాహిత్యంలో అశ్వఘోషుని బుద్ధ చరితలో అంశాలకుతోడు స్థానికంగా దొరికిన కొన్ని ఆధారాల్ని జోడించి గొప్ప సాక్ష్యంగా కవి వివరించాడు. బుద్ధుని తాత్విక సౌరభం కావ్యంలో ప్రతి పుటలో పరిమళిస్తుంది. జన్మించినపుడు శుద్ధోదనునికి కుమారుడు వచ్చిన సందర్భంలో ఆర్నాల్డు ఇలా వర్ణించాడు.

" Know o King !

This is the Blossom on our human tree

Wich opens once in many myriad years

But opened, fills world with wisdom's seent
And love's dropped honey; form they royal root
A heavenly lotus springs."

(Edwin Arnold 1879, Page -17 )

ఈ కుమారుడు దైవాశసంభూతుడనే అర్థంలో అద్భుతంగా వర్ణించాడు.

``So, with brow he touched her feet, and bent
the farewell of fond eyes, unutterable,
upon her sleeping face, still wet with tears
And thrice around the bed in reverence
As though it were and altar, softly stepped
with clasperd hands laid up on his beating heart``.

హంస ప్రాణ రక్షణ సందర్భంలో ఆర్నాల్డు అద్భుతంగా వర్ణించారు. అసితముని కన్నీరు కార్చి, పవిత్ర కుమారుడా పడుకున్న మంచం చుట్టూ మూడుసార్లు ప్రదక్షణం చేసి, వీడ్కోలు తీసుకున్నట్లు వర్ణించాడు.

సిద్ధార్థుడు మానవ జీవితంలో కష్టాలు, బాధలు పోగొట్టే మార్గాన్వేషణకు, మానవ జీవ ముక్తికి రాజ్యసుఖాలన్నీ విడిచి పెట్టి, సిద్ధార్థుడు బుద్ధుడిగా మారి తిరిగి వచ్చిన సందర్భంలో భార్య యశోధరతో మాట్లాడిన సన్నివేశాన్ని ఆర్నాల్డు అనన్యసామాన్యంగా వర్ణించాడు.

" Nay, though we locked up love and life with lips
So close that night and day our breaths grew one,
Time would thrust in between to filch away
My passion and they grace, as block night steals
The rose gleams from yon peak, which fade to grey
And are not see to fade, this have I found,
And all my heart is darkened with its dread,
and all my heart is fixed to think how love
night save its sweetness from the slayer, time
who makes men old.

(Edwin Arnold 1884, Page -61 )

బుద్ధుని బోధనల్లోని మౌలిక అంశాలను అందంగా వర్ణించి ప్రచారంలోకి తెచ్చింది ఈ కావ్యం. ఆర్నాల్డు ఈ కావ్యానికి రాసిన ముందు మాటలలో ఇది తూర్పు-పశ్చిమ దేశాల విజ్ఞానానికి వారధి అన్నారు. అంతేగాకుండా బుద్ధుని బోధనలకు - ఆధునిక శాస్త్రవిజ్ఞానానికి చాలా సన్నిహిత సంబంధం ఉన్నట్లు తన రచనలలో వివరించారు.

### 3.3.2 The Song Celestial :

మహాభారతంలో శ్రీకృష్ణుడు అర్జునునికి బోధించిన భగవద్గీత ఎడ్విన్ ఆర్నాల్డు "The song celestial" పేరుతో వ్రాశారు. ఆర్నాల్డు ఈ పుస్తకం అచ్చువేసేనాటికి భగవద్గీత ఆంగ్ల అనువాదాలు చాలా ఉన్నప్పటికీ భగవద్గీత సారాన్ని సులభమైన శైలిలో సుందరంగా సంగీతాత్మకంగా, వినసొంపుగా హృదయానికి హత్తుకొనే విధంగా వ్రాయటం వల్ల ఇంగ్లీషు ప్రజలు ఈ కావ్యాన్ని ఆదరించారు. ఈ కావ్యాన్ని ఆర్నాల్డు భారతీయ కవి (Writer of India) కి అంకితమిచ్చాడు, అంకితమిచ్చే సందర్భంలో ఆర్నాల్డు ఇలా వ్రాసాడు.

“ So have I read this wonderful and spirit - thrilling speech, by Krishna and Prince Arjuna held, discoursing each with each" ;

" So have I writ its wisdom here, its hidden mystery for England ; O our India ! As dear to me as she" ! (Edwin Arnold 1893, Page 5 )

భారతదేశం పట్ల ఆయనకు ఎంత ప్రేమ ఉందో తెలుస్తుంది. మహాభారతంలో 18 పర్వాల కావ్యాన్ని ఈ 18 పుస్తకాలుగా వ్రాశారు. ఒక్కొక్క పుస్తకానికి ఒక్కొక్క పేరు పెట్టాడు. ఉదాహరణకు ``The book of Doctrines``, ``The book of virture in work, ``The book of self restraint`` ఇలా రకరకాల పేర్లు పెట్టారు.

"Find full reward
of doing right in right ! Let right deeds be
thy motive, not the fruit that comes from them"

( Edwin Arnold 1893, Page 18)

ఫలితాన్ని ఆశించకుండా నీవు చేయాల్సిన పనిని సరిగా చేయమంటారు. ఇంకా రెండవ చాప్టర్‌లో

" To his true - seeing eyes -
Such in the saint !
And like the ocean, day by day receiving

floods from all lands, which never over flows
Its boundary - line not leaping, and not leaving ;
Fed by the rivers, but unswelled by those :-
So is the perfect one ! to his souls ocean
The world of sense pours streams of witchery
They leave him, as they find, without commotion
Taking their tribute, but remaining sea “

( Edwin Arnold 1893, Page 23)

ఆరవ చాప్టర్‌లో యోగి గురించి ఇలా వర్ణించారు.

" By streas of sence - then is he Yukta - See !
stead fast a lamp burns sheltered from the wind
such is the likeness of the yogi’s mind
shut from sense - storms burning bright to Heaven “

( Edwin Arnold 1893, Page 53,54)

ఇలా భగవద్గీత సహజత్వం ఉట్టి పడేలా వర్ణించారు.

### 3.3.3 The Pearls of the Faith :

దీనినే Islams Rosary అని అంటారు కవి. దీనిలో అల్లాహ్‌కున్న 99 అందమైన పేర్లు అలంకారాత్మక వర్ణనతో, వేదాంత ఆధారాలతో, అద్భుతమైన పద్యశైలితో ఎడ్విన్ ఆర్నాల్డు వ్రాశారు. ముందుమాటలో ఈ కావ్యరచనకు భారతీయ ముస్లింలు అనుసరించే పద్ధతులే ఈ రచనకు మూలం అని వర్ణించారు. ఈ పద్యకావ్యాన్ని తన అమెరికా మిత్రులకు అంకితమిచ్చారు. ప్రతి ముస్లిం అల్లాహ్‌కు సంబంధించిన జపమాలను (Theo stringed chaplet) ఖాళీసమయంలో స్మరిస్తూ ఉండటం ఆచారం. దీనిలో ఒక్కొక్క వరుస (String)లో 33 పూసలుంటాయి. అటువంటి వరసలు 3 ఉంటాయి, మొత్తం 99 పూసలుంటాయి. ఇంకా ఇస్లాం మత సాంప్రదాయంలోని జిఖార్ (Zikhr)ని జపమాలను (Masbahah) గురించి వర్ణించారు. ఆర్నాల్డు అక్కడక్కడ ఖురాన్‌లోని అంశాలను ప్రస్తావించారు. ఇస్లాం మతానికి, క్రైస్తవ మతానికి ఉన్న సోదర భావాల్ని, సమానత్వాల్ని, భేదభావాల్ని వివరించారు. మరణించినవారి ఆత్మలు దేవునిలో ఐక్యం కావటం మొదలైన అంశాలు వివరించారు. ఈ కావ్యంలో 15వ పద్యంలో

అబ్రహాం చేసిన పొరపాటు గురించి మహమద్ ప్రవక్త వివరణను ఆర్నాల్డు ఇలా వివరించారు.

" Unto the blessed prophet for If One
Be buredened with a thousand woes, his work
Dismisses them and makes the sorrow joy "

( Edwin Arnold 1893, Page 56,57)

57వ పద్యంలో దురాత్మ గురించి ఆర్నాల్డు ఇలా వర్ణించారు.

" The likeness of the evil heart, bestowing
That men may praise, is as the thin - clad peak,
Where from the rain washes all soil for growing
Leaving the hard rock naked, fruitless, bleak"

( Edwin Arnold 1893, Page 183)

### 3.3.4 Light of The World (1890) :

ఇది క్రీస్తు జీవిత చరిత్రను వర్ణించిన కావ్యం, మానవునికి దివ్యత్వం అవసరమనే విషయం ఈ కావ్యంలో వివరించారు. లైట్ ఆఫ్ ఆసియాలోని కవితా సౌందర్యం, ఆ గొప్పతనం ఈ కావ్య వర్ణనలో కన్పించదు. దీనిలో ఆరు భాగాలున్నాయి. ఒక్కొక్క భాగానికి ఒక్కొక్క పేరు పెట్టారు. మొదటి భాగానికి 'బెత్లెహేం' అని పేరు పెట్టారు, ఇది క్రీస్తు పుట్టిన స్థలం. కావ్య ఆరంభంలో క్రీస్తు కలలో కనిపించి తన మీద కావ్యం వ్రాయమన్నట్లు, కవి ఏమి రాయాలి అని క్రీస్తునడిగినట్లు దివ్యవాణి రూపంలో క్రీస్తు తన పాట్లు చరిత్ర వ్రాయమన్నట్లు కవి వివరించారు. రెండవ భాగానికి 'మగ్దలేని మరియ' అని పేరు పెట్టారు. ఈ అధ్యాయంలో మగ్ధలేని మరియకు తూర్పుదేశాల నుండి వచ్చిన ముగ్గురు జ్ఞానులకు సుదీర్ఘమైన సంభాషణ ఉంటుంది. ఒక నక్షత్రం క్రీస్తుపుట్టిన బెత్లెహేంకు వారిని తీసుకొనివెళుతుంది. మూడవ అధ్యాయం 'మగుస్' (Mangus) పేరుతో, తరువాతి అధ్యాయాలకు అలబస్టర్ బాక్స్, పొరబుల్స్, లవ్ ఆఫ్ మేన్, గ్రేట్ కన్‌సైన్‌మెంట్ అని వివిధ అధ్యాయాలుగా వ్రాసి, క్రైస్తవ మతంపై తన ప్రేమను వ్యక్తంచేసారు. ఈ కావ్య రచన పద్ధతులు పోల్చి చూస్తే " లైట్ ఆఫ్ ఆసియా " రచనా విధానానికి చాలా దగ్గర పోలికలున్నట్లుగా స్పష్టంగా కన్పిస్తుంది.

### 3.3.5 Indian Poetry (Song of songs) :

జయదేవుని గీత గోవిందాన్ని ``The Indian song of songs`` పేరుతో, సంస్కృతంనుండి స్వీకరించి అనువదించారు. మహాభారతం సౌప్తిక పర్వంలోని కొన్ని అంశాలు తీసుకొని పాండవుల వనవాస ప్రయాణాన్ని, పాండవులు స్వర్గస్థులైన అంశాల్ని వర్ణించారు.

గీతగోవిందంలోని పదకొండు సర్గల్లో ఒక్కొక్క సర్గ ఒక్కొక్క పేరుతో వర్ణించారు. ఉపోద్ఘాతం వినాయకుని పూజతో ప్రారంభమౌతుంది. తరువాత విష్ణునామ స్తోత్రంతో కావ్య రచన ప్రారంభమౌతుంది. దీనికి ``Hymn to vishnu`` అని వ్రాశారు. దీనికి పాటించవలసినవి అంటూ సంగీతం మాళవ (Malava) అని, రూపకతాళం అని వ్రాశారు. " Sarga the First the sports of Krishna అని, Second the penitence of krishna, krishna troubled krishna cheered, the longings of Krishna, Krishna made bolder, Krishna supposed false, the Rebuking of Krishna, the end of Krishna trail, Krishna in paradise, the union of Radha and Krishna" శ్రీకృష్ణలీలలు, కృష్ణుని పశ్చాత్తాపం, శ్రీకృష్ణుని కష్టాలు, శ్రీకృష్ణుని ఆనందం అంటూ వర్ణించారు. (Edwin Arnold 1893, Page 5)

### 3.3.6. Miscellaneous Oriental Poems :

The Rajpoot wife, King saladin, The caliph's draught, Hindoo funeral song, Song at the surpent charmers, Song of the flour mill, Taza ba taza, Musalman Paradise, Dedication of a poem from the sanskrit, The Raja is ride. మహాభారతం నుండి స్వీకరించిన కొన్నింటిని కూడా వ్రాశారు. The great journey, The entry in heven the night of slaughter, the morning prayer. ఇంకా proverbial wisdom లో హితోపదేశ శ్లోకాలు స్వీకరించి అనువదించారు.

ఈ కావ్యంలో ఆర్నాల్డు రచనా విధానం వల్ల సంస్కృత పద్యాల్లో ఉండే మాధుర్యం, ఆహ్లాదం సహజత్వం సౌరభం ఇంగ్లీషులో కన్పిస్తుంది. ప్రతీపద్యం హృదయానికి హత్తుకొనే విధంగా వర్ణించాడు. వినాయక స్తోత్రంలో

" O Radha, Radha ! take this soul, that trembles

In life's deep midnight, to the golden house "

So Nanda spoke and led by Radha's spirit.

(Edwin Arnold 1886, Page 9)

- అంటూ వర్ణించారు. జయదేవుడు గీతగోవిందంలో బోధించిన ప్రేమతత్వం గురించి మరియు ప్రేమ గొప్పదనే భావాన్ని ఆర్నాల్డు ఇలా వర్ణించాడు.

" Love - the mighty master,
Lord of all the stars that cluster
In the sky, swiftest and slowest
Lord of highest, lord of lowest
Minifests himself to mortals,

ఇండియన్ పోయిట్రీ రెండవ భాగంలో మిస్‌లేనియస్ ఆర్డర్ పోయిమ్స్‌ని, దీనిలో ఈ క్రింది శీర్షికల ద్వారా ఆర్నాల్డు చూసిన వాటిని పద్యాత్మకంగా వర్ణించారు.

"winning them towords the portals
of his secret house, the gates
of that bright paradise which waits
the wise in love . . . . . "

(Edwin Arnold 1886, Page 19)

శ్రీకృష్ణుడు గోపికలతో క్రీడిస్తున్నప్పుడు రాధ తన చెలికత్తెల్ని పంపిన సందర్భంలో ఆర్నాల్డు సంస్కృత శ్లోకంలోని మాధుర్యం ఉట్టి పడేట్లు ఇలా వర్ణించాడు.

" To yield him up my bosom's maiden splendour,
And fold him in my fragrance, and braid
My shining hair for him, and clasp him close
to the golden heart of his Rose "

(Edwin Arnold 1886, Page 27)

The Rajput wife అనే పద్యంలో సతీసహగమన ఆచారాన్ని వివరణాత్మకంగా వర్ణించారు. రాజపుత్ర స్త్రీ చూపిన ధైర్యసాహసాలు వర్ణించారు. చితిలోకి వెళ్ళేముందు ఆమె చేసిన ఆచారాలు కుసా గడ్డిని తన ఎడమచేతిలో పెట్టుకొని కుడి అరచేతిలో నీటిని త్రాగి చేసిన సంస్కారాలు వర్ణించారు.

చివరిగా సంతోషంతో మనస్ఫూర్తిగా ఆమెచే ఈ మాటలు అనిపించారు.

" I die by fire that I May enjoy with my husband the fesilicities of heaven . . . . . that pardon may be givento my lords sin's I call upon you guadions of the eight regions of the world of sun moon, air, of the five, the either, the earth, and the water, and my own soul, king of the death and you day, night and twilight ! witness that I die for my beloved by his side upon his funeral pile " ( Edwin Arnold 1886, Page 267 ) అని వర్ణించాడు.

హితోపదేశంలోని శ్లోకాల్ని చివరగా వర్ణించాడు. వర్ణనలో సంస్కృతంలో వర్ణించినట్లు వాటి సౌందర్యానికి ఏమాత్రం వన్నెతగ్గకుండా వర్ణించాడు. ఉదాహరణకు

" Two fold is the life we live in fate and will together run, Two wheels bear lifes charist onward- will it move on only me ? / Master of himself, and stevnly stead fast to the right ful way : Very mindful of past service, valiant, faithfully, true of heart Unto such comes lakshmi smiling comes and will not lightly part".

( Edwin Arnold 1886 , Page 243 )

### 3.3.7 Indian Idyllys :

ఈ పేరుతో వ్రాసిన పద్యకావ్యం మహాభారతంలో "సావిత్రి", నలదమయంతుల కథ, యక్షప్రశ్నలు, చావుపుట్టుకలు, పాండవుల మహాప్రయాణం, పాండవులు స్వర్గస్థులైన అంశాలు స్వీకరించి వర్ణించారు. ఈ పుస్తకం అట్టమీద కుమారస్వామి బొమ్మ ముద్రించటం మరోవిశేషం. రచన ప్రారంభానికి ముందు ఆర్నాల్డు వ్రాసిన గ్రీకు కవుల పుస్తకంలోని మాటలు ముద్రించారు.

" Who so has tasted the honey - sweet fruit from the stems of the lotus, never wishes to leave it, and never once longs to go homeward. their would he stay if he could content, with the eaters of lotus, plucking and eating the lotus forgetting that he was returing (Edwin Arnold 1883,Page 6) అంటూ ఈ రచనలోని మాధుర్యం గురించి వివరించారు. ఈ పుస్తకాన్ని The Rev. W.H. Channing కి అంకితమిస్తూ whose virtues and leaning add honour to a name already rendered Illustrious అని వ్రాసారు.

మహాభారతం గొప్పతనం గురించి ఆర్నాల్డుThe reading of this Mahabharatha destroys all sin and produces virtue, So much so, that the pronunciation of a single shloka is

sufficient to wipe a way much guilt this Mahabharatha conains the history of Gods...... and ascend to heavan after his death. ( Edwin Arnold 1883 Page 10 ) అని వర్ణించారు. మహాభారతం చదివితే మన పాపాలు తొలగిపోయి జ్ఞానం లభిస్తుందని, ఇది దేవతల చరిత్ర అని శ్రీకృష్ణ భగవానుని గొప్పతనం వివిధ దేవతల చరిత్ర మొదలైన విషయాలు చర్చించి మహాభారతం మోక్షాన్ని ప్రసాదించే గ్రంధమని వివరించారు.

" From these mighty poems the author well describes these Indian epics, compared with which homer is modern. he has translated some beautiful and touching episodic legends and readers of savitri or love and death, for example will feel greatful to him for having revealed to the some what jaded sensibilities of our poets today such a mine of inexhaustible spiritual fertility and such treasures of emotional tenderness and maginative freshness and simplicity " (Edwin Arnold 1883, Page - XI)

అంటూ సావిత్రి కథ వర్ణించారు. Savitri or love and death అనే పేరుతో వ్రాశారు. సావిత్ర కథలో చావుకంటే ప్రేమ గొప్పది అనే అంశాన్ని సాహిత్య సౌరభం వెదజల్లే విధంగా ఆర్నాల్డు వర్ణించారు. మూలకథలో కొన్ని అంశాలు వదిలిపెట్టినా అందమైన వర్ణనలతో ఆర్నాల్డు వ్రాశారు. ఉదాహరణకు

" Departed From her neck and arms she stripped
Jewels and gold, and O'er her radiant form
folded the robe of bark and yellow cloth
which hermits use, and all hearts did she gain
by gentle actions, self government,
patience and peace the queen had joy of her "

(Edwin Arnold 1883, Page -XV )

యమధర్మరాజుతో సంభాషణలను చక్కగా వర్ణించారు. ఉదాహరణకు

" The Raja answered : " Goddess ! for the sake
Of children I did bear my heavy vows :
If thou art well content, grant me, I pray
Fair babes, continuers of my royal line ;

This is the boon I choose, O beying law ;

For say the holy seers the first great law

Is that a man leave seed "

(Edwin Arnold 1883,Page -III )

చక్కని సంభాషణలతో యమధర్మరాజు దగ్గర తన భర్త ప్రాణాల్ని తిరిగి పొందుతుంది.

మరోకథ నలదమయంతి కథ. దీనిని కూడా మహాభారతంలో వనపర్వం 2073 లైను నుండి స్వీకరించినట్లు వివరించారు. చాలాపెద్ద కథ. అంతగొప్పగా వర్ణించలేకపోయినా ఆర్నాల్డు శైలిలో ఉండే తియ్యని మాధుర్యం ఉంది. దమయంతిని అడవిలో ఇలా వర్ణించారు ఆర్నాల్డు.

" But, gazing on her gracess, scantly clad

With half a cloth, those smooth ful sides those breasts / Beauteously swelling, from of faultless mould

Sweet youthful face, fair as the moon at full

And dark eyes by longh curving lashes swept "

(Edwin Arnold 1883,Page -84 )

దమయంతి అందచందాల్ని ఇలా అద్భుతంగా వర్ణించాడు. ఇంకా

" So that unmet, unknowing, unseen - in each for each

A tender thought and longing grew up from seed of speech

And love (thou son of kunthi) those gently hearts did reach"

(Edwin Arnold 1883,Page -41 )

" Glared on her Splendidly in visible

In weakness, loftily defying force

A living flame of lighted chastity"

(Edwin Arnold 1883,Page -85 )

" Bright- browed, long-tressed large - hipped, full bosomed, fair

With pearly teeth and honeyed mouth in gait

Right queenly still having those long, black eyes "

(Edwin Arnold 1883,Page -96)

" That like to rati's own, the queen of love

Beam, each a love lit star, filling the worlds

with longing. ah ! fair lotus - flowers plucked up . . . " అంటూ వర్ణించారు.

(Edwin Arnold 1883,Page -125)

యక్షప్రశ్నలు మహాభారతం నుండి స్వీకరించి వర్ణించారు. అలాగే " The Saints temptation " లో పవిత్రమైన హృదయం కలిగిన ఋష్యశృంగుడి కథ వర్ణిస్తూ వర్షం కురిపించటం గురించి ఒక స్త్రీ తపన పడే అంశాన్ని ఇలా వర్ణించాడు.

" Once more she clasped her soft brown arms

About him, and with eyes fixed on his eyes

withdrew ; having enkindled passion's flame,

where only fires of scrifice had burned"

(Edwin Arnold 1883,Page -214)

### 3.3.8 The Birth of Death :

అనే పద్యంలో భగవంతుడు మృత్యువును సృష్టించింది, మానవునిలో పశ్చాతాపం కలిగించడానికే గానీ కేవలం చంపడానికి కాదనే విషయాన్ని చక్కగా వర్ణించాడు. దీనిని మహాభారతంలోని ద్రోణపర్వం 2040 పద్యం నుండి స్వీకరించారు. సుభద్ర - అర్జునుని కుమారుడైన అభిమన్యుడు యుద్ధంలో మరణించినపుడు ధర్మరాజు చాలా బాధపడతాడు. అప్పుడు వ్యాసుడు చావు అంటే ఏమిటి ? ఈ చావు ఎక్కడుంది? అనే ప్రశ్నకు సందర్భాన్ని ఇలా వర్ణించారు.

" I Pray thee rather give me leave to live

In holy silences and pains and prayers

this boon I crave, grearte father grant the boon ;

And I, thy child, will go to dhenuka"

(Edwin Arnold 1883,Page -229)

తరువాత నారదుడు ప్రజలపాట్ల గురించి బ్రహ్మకు వర్ణిస్తాడు. బ్రహ్మ ఇలా సమాధానం చెపుతాడు.

" Mrityu ! thou art created unto this

To make an end of all that lives. Go child !

Make them to end, each at his time ; spare none !

Such is my will, and never other wise,

Thou shalt be blameless, doing Brahma's will "

(Edwin Arnold 1883,Page -231)

అంటూ చక్కగా వర్ణించాడు.

3.3.9. : The Night of Slaughter అనే పద్యం మహాభారతంలో సౌప్తిక పర్వం నుండి స్వీకరించారు. దీనిలో ద్రోణుడి కుమారుడు అశ్వద్ధామ పాండవుల అధికారులను (chiefs) ని హతమార్చడం ఇలా వర్ణించబడింది.

" So did the son of Drona steel his soul

To break upon the sleeping pandu chiefs

And slay them in the darkness. "

(Edwin Arnold 1883, Page -243)

3.3.10. : The Great Journey అనే పద్యాన్ని మహాభారతంలోని మహాప్రస్థానిక పర్వం నుండి స్వీకరించి పాండవులు స్వర్గస్థులైన అంశాల్ని చక్కగా వర్ణించారు.

" And Kunti's son, the great Arjuna, Said ;

Let us go forth to die ! Time slayeth all ;

We will find Death, who seeketh other men;

And Bhimasena, hearing awered ; Yea !

(Edwin Arnold 1883,Page -245)

చివరలో అందరికి అగ్నిదేవుడు ప్రత్యక్షమై వారిని స్వర్గానికి పంపుతాడు.

" And glittering bow then led by Agni's light

lnto the south they turned, and so south west,

And after wards right west, until they saw

Dwaraka, washed and bounded by a main

Loud - thundering on its shores : and here - O - Best."

(Edwin Arnold 1883,Page -252)

ఇలా పాండవుల మరణాన్ని వర్ణించారు.

3.3.11. The Entry in to Heaven అనే పద్యాన్ని మహాభారతంలో స్వర్గారోహణ పర్వంనుండి స్వీకరించారు. దీనితో స్వర్గలోకంలోనికి ధర్మరాజు ప్రవేశించిన వృత్తాంతం మొదలుకొని అక్కడ దుర్యోధనుని చూసి సంభాషించిన వైనం మొదలైన సంఘటనలు వివరించబడ్డాయి.

3.3.12. Secret of Death అనే పద్య సంకలనాన్ని ఎడ్విన్ ఆర్నాల్డు సంస్కృతంలోని కొన్నిముఖ్యమైన శ్లోకాలు స్వీకరించి 56 ఇంగ్లీషు పద్యాలుగా వ్రాశారు. ఈ కావ్యాన్ని తన కుమార్తె అయిన `Kate` కి అంకితమిచ్చాడు. ఇది The secret of Death తో ప్రారంభమౌతుంది. Hero and leander, The epic of the lion, Neneia, The Rajpoot wife, The caliph's daught, Start ford pilgrims, Vernier, King saladin, The Rajah's Ride, A bihari mill song, To a sleeping lady, To stella, He and she On a dead lady, The three students, On the Death of the Princess Alice, The four crowns. A Duet, The Altar of pity, Dante and his verse, Lydia, The twelve months, A dedication, Translations from the greek మొదలైన పద్యాల శీర్షికలతో వ్రాశారు. సాహిత్యపరంగా ఈ పద్య సంకలనానికి పెద్ద గుర్తింపు రాలేదు.

The secret of death మొదటి పద్యాన్ని పూనా పట్టణ సమీపంలో ఉన్న మోటా - మోలా (Moota - Moola) నది ప్రక్కన బ్రాహ్మణపూజారి - ఇంగ్లీషు సాహెబ్‌తో సంస్కృతశ్లోకాలు చెప్పటం కథా ఉపనిషత్‌కు సంబంధించిన అంశాలు పండితుడు, సాహెబ్‌చే చెప్పించటం సంభాషణ రూపంలో కొనసాగుతుంది.

ఉదాహరణకు - పూజారి

``True ! the sense is so !

And Yama coming home, and seeing there

Young Nachiketas, all unhonoured, saith ;

Tisiro Ratriryadavatsir Grihe - read !

చెప్పిన మాటలకు సాహెబ్

" Three days and nights, Oh, Brahman ! tarriedest thou

None bringing thee, who art a noble guest

Food and foot water ! there fore how to thee

Repentant salutations ! and to me

For giveness for this sin ! But ere thou diest

Ask me three boons, for each pastnight one boon "

" Then Nachiketas said ; that Gautama

Be cant orted ; and restful in his mind ;

Thinking fair thoughts of me, who die for him

This of thy three boons, Yama ! First I ask "

Answered the god of Death ; this boom I grant

(Edwin Arnold 1885 Page - 12 )

అంటూ చివర్న కథా ఉపనిషత్ మొదటి భాగాన్ని ముగించి - రెండవ వల్లిని వివరించాక మూడవ వల్లి (Valli)ని ముగించాడు. Hero and leader అనే పద్యంలో గ్రీకు దేశానికి చెందిన వీరుని మరణంతో కథ సుఖాంతం అవుతుంది. The epic of the lion అనే పద్యం ఫ్రెంచ్ దేశానికి చెందిన విక్టర్ హ్యూగో కథనుండి స్వీకరించబడింది.

ఇలా ఈ కావ్యంలో రకరకాల పద్యాలు వర్ణించారు.

### 3.3.13. Lotus and Jewel :

అనే పద్యకావ్యాన్ని In An Indian Temple " A casket of gems, A Queen Revenge with other poems " అనే ప్రధాన శీర్షికలతో ముద్రించారు. In an Indian Temple లో శివాలయం అందచందాలు, శైవ పూజావిధానం, ఆచారవ్యవహారాలు, పద్ధతులు, దేవతల వర్ణన, ప్రజలభక్తి మొదలైన అంశాలను వర్ణనాత్మకంగా పద్యశైలిలో అద్భుతంగా వర్ణించారు.

A Casket of Gems లో తన భార్య మరణించిన తరువాత ఆమె తీపిగుర్తుల్ని జ్ఞాపకం చేసుకుంటూ వ్రాసిన రచన ఇది ఇంతకు మునుపు రచయిత My Lady praise అనే పేరుతో ప్రచురించారు. దీనిలో తన భార్య పేరైన 'FANNY MARIA A DELAIDE' లోని ప్రతి అక్షరానికి ఒక్కొక్క పద్యం వ్రాసి, దానికి "Casket of Gems" పేరు పెట్టారు. ఇంకా లైలా, ఇన్ వెస్ట్‌మినిసర్ట్, అట్లాంటా, లైఫ్, ది డెప్త్ ఆఫ్ ది సీ, ది ఇండియన్ జడ్జి, ఎ రాజపుట్ నర్స్, ఫ్రం ఎ సిక్ హైమ్, ఎ ఫేర్‌వెల్ మొదలైన పద్యాలున్నాయి. వీటి తరువాత From the Sanskrit పేరుతో గ్రీష్మ ఋతువర్ణన, ఎ క్వీన్ రివేంజ్ పేరుతో పద్యాలు వ్రాశారు. ప్రతిపద్యంలో కవితా సౌందర్యం

ఉట్టిపడుతుంది. ఉదాహరణకు

" For lovely is the flower of chastity,

Lasting its fragrance, and its fruit more fair,

than chance fruits borne on boughs whence all my pluck "

(Edwin Arnold 1887 , Page - 27 )

అంటూ శృంగార పరమైన అందాలను వర్ణించారు.

భారతదేశం జీవన పద్ధతుల పట్ల రచయితకు సానుభూతి, ఆత్మీయత ఉందన్న విషయం ఇక్కడ మరోసారి స్పష్టమౌతుంది.

" Oh and full well I know what happy hear this

Are here in India, and what stainless wives

Live their sweet lives and die their gentle deaths

under your suns."

(Edwin Arnold, 1887, Page - 28 )

ముగింపులో

" Life is not life, If we must live thinking of love’s last day ;

Oh, never come, my love and life ! or never go away “

(Edwin Arnold, 1887, Page - 50)

ఇంకా భారతదేశంలో తనకు వీడ్కోలు చెప్పిన అంశాలను ఇలా వర్ణించారు.

" India ! farewell ! I shall not see again

They shining shores, thy people of the sun

Gentle, soft mannered, by a kind word won

To such quick kindness ! Oe’r the Arab main

Our flying flag streams back and back ward stream

My thoughts to those fair open fields I love

City and village, maidan, jungle, grove

The temples and the rivers ! must it seem

Too great for one man's heart to say it holds

So many many Indian Sisters dear,

So many Indian brothers that it folds

Lakhs of true friends in parting ? Nay ! but there

Lingers my heart leave taking ; and it roves

From hut to hut whispering he knows and loves ! "

(Edwin Arnold, 1887, Page - 173 )

సంస్కృతం నుండి స్వీకరించిన అంశాలలో కాళిదాసు వ్రాసిన గ్రీష్మఋతువర్ణన, మహాభారతంలోని కీచక వధ ఘట్టం మొదలైన అంశాలు స్వీకరించి, కీచకుడు ద్రౌపదితో సంభాషించిన సంఘటన ఇలా వర్ణించారు.

" How wilt thou dwell

Dear Draupadi ! whose life

Was glad with garlands, fragrant with fine airs

Dainty with gems and flowers and golden cloths ? "

(Edwin Arnold, 1887, Page - 224)

అంటూ సందర్భానికి అనుగుణంగా ఎటువంటి భాషావరోధం లేకుండగా, భావాల్ని అందంగా, అద్భుతంగా వర్ణించారు.

### 3.3.14 After Death in Arabia :

అనే పద్యం అబ్దుల్లా మరణం తరువాత వ్రాసిన పాడవాటి పద్యం అబ్దుల్లా మరణించాక ఆయన అనుయాయులు పడుతున్న దుఃఖాన్ని వారి ఏడ్పులను పైనుండి అబ్దుల్లా చూస్తూ వారిని ఓదార్చుతున్నట్లుగా వ్రాశారు. ఎండ తరువాత వర్షం ఎలావస్తుందో, అలాగే పుట్టుక తరువాత మరణం తప్పదని చక్కగా మరణం గురించి ఈ పద్యాలలో వ్రాశారు అర్నాల్డు కవి.

### 3.3.15 Poems, Narrative and Lyrical :

అనే పద్యసంకలనాన్ని ఎడ్విన్ ఆర్నాల్డు 1853 వ సంవత్సరంలో ముద్రించారు. దీనినిFrances, Countess dowager waldegrave కి అంకితమిచ్చారు. ఈ సంకలనంలో 55 పద్య శీర్షికలతో రకరకాల అంశాలను స్పృశిస్తూ కవి రచించారు. దీనిలో జీవితం, వివాహం, పుష్పాలు, స్త్రీ గొప్పతనం, అకాడమీ,

జయం, క్షమాపణ, దేవుని డబ్బు, వెన్నీసు నగరం, పోలాండ్ విభజన, ఇటలీదేశాన్ని విడిచివెళ్ళటం, పరుసవేది, ఆలే, మాతల్లికి మొదలైన శీర్షికలున్నాయి.

వివాహం గురించి The Marriage శీర్షికలో పెళ్ళినాటి వధూవరుల గురించి చక్కగా వర్ణించారు. రాబోయే జీవితం కష్టసుఖాల సమాహారంగా వివాహాన్ని వర్ణించారు. ఉదాహరణకు

" The light plume dances
The proud steed prances
Gaily a long the good show advances ;
With mantle untied
And cap at his side "
The Stranger is preesing to reach the bride "

(Edwin Arnold 1887, Page - 10 )

అని వర్ణించి మిగిలిన శీర్షికల్లో ఆయా సందర్భాలను బట్టి చక్కగా వర్ణించారు.

### 3.3.16 "Potiphar's wife and other poems" :

ఈ పద్య సంకలనాన్ని 1892వ సంవత్సరంలో లండన్‌లోని లాంగ్‌మాన్ గ్రీన్స్ అండ్ కో వారు ముద్రించారు. దీనిలో మూడు శీర్షికలున్నాయి. ఈజిప్టు దేశానికి సంబంధించిన పద్యాలు, ఈ శీర్షిక క్రింద పొటిపర్స్ వైఫ్, టు ఎ పెయిర్ ఆఫ్ ఈజిప్టియన్ స్లిప్పర్స్, ది ఈజిప్టియన్ ప్రిన్సెస్ అనే పద్యాలున్నాయి. తరువాతి శీర్షిక జపనీస్ పోయమ్స్. ఈ శీర్షిక క్రింద ది గేట్‌ఫుల్ ఫాక్సెస్, పుజియమా, ది ముస్‌మే, వాన్ ఇంట్రడక్షన్, ది ఎంపరెర్స్ బ్రేక్ ఫాస్ట్, సయొనర, యట్ ది సీ, ది నోడాన్స్ అనే పద్యాలున్నాయి. ఇతర పద్యాలలో ఎసాంగ్, మదర్స్, సొసెట్ టు అమెరికా ది బ్రిటీష్ యంపేర్, దిసుల్తాన్స్ రింగ్, చాప్టర్ ఆఫ్ ది దమ్మపద మొదలైన శీర్షికలున్నాయి.

పొటిపర్స్ వైఫ్ లో ఖురాన్ నుండి స్వీకరించిన అంశాలను ఇలా వర్ణించారు.

" In memphis, underneath the palms of Nile,
The lady Asenath a house did build
For love of Hebrew Yu suf ; who erewhile
With flame unquenchable her breast had filled ,
The treasures of prince It fir stablished it

A summer palace for her fancies fit."

(Edwin Arnold 1892, Page - 3 )

ప్రతి పద్యంలో సందర్భానికి తగినట్లు చక్కగా వర్ణించాడు.

3.3.17 " Selected poems National and Non - Oriental " :

ఈ పద్య సంకలనాన్ని 1888 సంవత్సరంలో వ్రాశారు. దీనికి ప్రచురణకర్త ముందు మాట వ్రాస్తూ ఆర్నాల్డు కవి తూర్పు దేశాలకు సంబంధించిన విషయాలు మాత్రమే వ్రాస్తాడనే అపవాదు పోగొట్టడానికి అతని ఇతర రచనలలోని పద్యాలు సేకరించి ముద్రిస్తున్నట్లుగా ప్రకటించారు. ఈ పుస్తకంలో 94 పద్య శీర్షికలతో రకరకాల అంశాలను గురించి రచయిత వ్రాశారు. వీటిల్లో వివిధ సంస్కృతులు, జీవనవిధానం, రాజకీయపరమైన అంశాలు, అలవాట్లు చారిత్రక సంఘటనలు మొదలైన అంశాల్ని ఆర్నాల్డు చక్కగా వర్ణించారు. ది ఫోర్ క్రౌన్స్, టు హెచ్.ఆర్.హెచ్, ది ప్రిన్స్ ఆఫ్ వేల్స్, ఇన్‌మెమోరియం, ఫ్లోరెన్స్ నైటింగేల్, కంగాట్యులేటరీ అడ్రస్, టు అమెరికా, టు మాత్యూ ఆర్నాల్డు, సాంగ్ ఆఫ్ జర్మన్ సోల్జర్స్ ఇన్ ఆల్‌సెస్, బెర్లిన్ ది సిక్స్‌టీంత్ ఆఫ్ మార్చ్, ది హిరో అండ్ లియాండర్, ది ఫీస్ట్ ఆఫ్ బెల్‌షజర్, ది త్రీరోజస్, హి అండ్ షి, డ్రీమ్ లాండ్, సోనెట్, ఆల్ సెయింట్స్ డే, జాంసటీస్, లవ్ అండ్ లైఫ్, ది స్టిల్ ప్రెయర్ టు ద ముసెస్, ఆక్స్‌ఫర్డ్ రివిజిటెడ్, ది ఆల్టర్ ఆఫ్ పిటీ, ఎ హోం సాంగ్, ది షాడో ఆఫ్ ది క్రాస్, క్రైస్ట్ బ్లెసింగ్ లిటిల్ చిల్డ్రన్, ది లైఫ్, ఎ ఫేర్‌వెల్, ఇన్‌మెమరీ ఆఫ్ ఎస్, ఎస్, మొదలైన శీర్షికలున్నాయి. ఫ్లోరెన్స్ నైటింగేల్‌లో ఇలా వర్ణించారు.

" Tis well that in all homes,
when they sweet story comes,
And brove eyes fill - that plesant sounds be heard
Oh voice ! in night of fear
As night's bird, soft to hear
oh great heart ! raised like city on a hill
oh watcher ! worn and pale
Good florence Nightingle.

(Edwin Arnold 1892, Page 15 )

ఈ పుస్తకంలో ప్రతి పద్యానికి చారిత్రక నేపథ్యం, ఇచ్చి ఆయా సందర్భాలకు అనుగుణంగా ఆర్నాల్డు కవి వ్రాసారు.

A fare well అనే పద్యంలో

" To four score years my years have come ;
At such an age to shuffle home
Fulltime it seems to be,
So how without regret, I go
Gaily my packing up I do
Bon soir, la comapgnie !
When no more in this world I do well
Where I shall live I can't quite tell
Dear God ! be that with thee ! n+³Ö e]'+#◎sÁT.

(Edwin Arnold 1892, Page 365)

### 3.3.18 The Book of Good Counsels :

సంస్కృతంలోని హితోపదేశాన్ని ఆర్నాల్డు ద బుక్ ఆఫ్ గుడ్ కౌన్సిల్స్ అనే పేరుతో అనువదించారు. దీనిలో 4 భాగాలున్నాయి. మిత్రలాభాన్ని The Winning of Friends గా 6 కథలతో వ్రాశారు. మిత్రభేదానికి The Parting of Friends గా పేరు పెట్టారు. దీనిలో తొమ్మిది కథలు అనువదించారు. యుద్ధానికి WAR అని, సంధికి Peace అనే పేర్లతో భారతీయ జీవన గుణాల్ని పాశ్చాత్యులకోసం కథల రూపంలో వర్ణించారు.

### 3.3.19 The Tenth Muse and Other Poems :

ఆర్నాల్డు 1895 సంవత్సరంలో The Tenth Muse and Other Poems వ్రాశారు. దీనిని Her Royal highness of Duchess of York`కి అంకితమిచ్చారు. దీనిలో రకరకాల అంశాలకు సంబంధించి 50 పద్యాలున్నాయి. The Tenth Muse అనే శీర్షిక క్రింద మహమద్ మరణం, లార్డ్ టెన్నిసన్ మరణం, క్రేతీచర్స్ ది స్టోరీ ఆఫ్ స్నేక్, మైగిఫ్ట్ అనే ఉపశీర్షికలున్నాయి. అలాగే జపాన్ పద్యాలు అనే శీర్షిక క్రింద ఎ జపనీస్ లవర్, ది సాడ్‌నెస్ ఆఫ్ లవ్ (Love) ప్రయిజ్ ది కియోటో ఇన్ స్ప్రింగ్, ది వేనిటీ ఆఫ్ బ్యూటీ, ఎ క్వషన్ అనే పద్యాలున్నాయి. పర్షియాదేశం నుండి అనే శీర్షికలో నాలుగు పద్యాలున్నాయి. మొదట గజల్ ఆఫ్ హాఫిజ్ అనే అంశంలో నాలుగు గజల్స్‌ను వర్ణించారు. గులిస్థాన్ శీర్షికలో ఎట్ కోర్టు, బ్యూటీ, ది టెస్ట్, హోప్‌లెస్ లవ్ మొదలైన శీర్షికలున్నాయి.

ఈ కావ్యానికి ది టెన్త్ మూస్ అని పేరు పెట్టడానికి కారణం గ్రీకు మైథాలజీలో 'జెసూ' (Zeus) యొక్క తొమ్మిదవ కుమార్తె పేరు 'మూస్'. ఈమె కళలు మరియు శాస్త్రవిజ్ఞానానికి పరిరక్షకురాలిగా కొలుస్తారు. ఒక పత్రిక ఈమెను స్మరిస్తూ ఈ కావ్యం వ్రాసినట్లు తెలుస్తుంది. The Tenth Muse లో 18 భాగాలున్నాయి.

ఉదాహరణకు ఆరవ భాగంలో ఆర్నాల్డు ఇలా వర్ణించారు.

" High muses ! be not slow
Her rights to know
who comes to sit on the pierian Hill
Turning your nine to ten ;
For born, albeit of men
She by high emprise, is Goddess still
The tenth muse treads to day
This lofty way
Not less than ye of Heaven - divine no less
Room ! ye who proudly dwell
Here on the asphodel !
your youngest sister great the modern press,

(Edwin Arnold 1895, Page 7 )

`The passing of Muhmnud` ను చిన్న డ్రామా రూపంలో వ్రాశారు. రంగం మహమద్ భార్యలలో ప్రియమైన భార్య ఆయెషా ఇంట్లో మరణశయ్య మీద మహమద్ ఉంటాడు. ఆయేషాతోపాటు అతని ఇతర భార్యలు ఇంకా అరబ్ స్త్రీలు సేవలు చేస్తున్న సందర్భాన్ని నాటకీయంగా వర్ణించారు. ఇలా ప్రతి పద్యానికి నేపథ్యం ఉంది. సన్నివేశాలను చక్కగా వర్ణనాత్మకంగా ఆర్నాల్డు ఈ కావ్యంలో వర్ణించారు.

3.3.20 Japanica :

దీనిని ఆర్నాల్డు 1891 సంవత్సరంలో ముద్రించారు. ముందుమాటలో ఆర్నాల్డు ఈ పుస్తకం ముద్రించడానికి మూడు కారణాలు వివరించారు. అప్పటి వరకు జపాన్ దేశంలో ఉండి విడిచివెళ్ళ

బోతున్న తరుణంలో స్రైబ్నర్ మేగజైన్ వారు ఆర్నాల్డు వ్రాసిన వ్యాసాలను “జపానిక” పేరుతో ముద్రించాలని అనుకుంటున్న విషయాన్ని తెలియజేయటానికి దీనికి ముందుమాట వ్రాస్తున్నట్లుగా చెప్పారు.

ఈ వచన రచనలో జపాన్‌దేశం గురించి అన్ని కోణాలలో రాజకీయంగా, సాంఘికంగా ఆ దేశప్రజల జీవన పద్ధతులు, వారి ఆలోచనలు, వారి ఆచార వ్యవహారాలు, వారిలో ఉన్న సుగుణాలు, లోపాలు మొదలైన అంశాలు ఆర్నాల్డు సాహిత్యపరమైన వర్ణనలతో వివరించారు. ఆర్నాల్డు జపాన్‌లో ఉన్న కాలంలో నివసించిన ఇల్లు, ప్రకృతి అందాలు, ఆ చుట్టు ప్రక్క ప్రదేశాలు చక్కని చిత్రాలతో ముద్రించారు. జపాన్ దేశ ప్రజలు ఉపయోగించిన వస్తువులు, నివసించిన ఇళ్ళు, తినే ఆహారం, పంటలు, కట్టుకొనే వస్త్రాలు, పూజించే దేవతలు, దేవాలయాల చిత్రాలు కూడా ఈ పుస్తకంలో ముద్రించారు. ఇంతకుముందు వచ్చిన సందర్శకులు జపాన్ సంస్కృతిని కించపరుస్తూ వ్రాశారు కానీ నిశితంగా పరిశీలిస్తే జపాన్‌లో మంచి అంశాలు మనం చూడవచ్చు అని ఆర్నాల్డు వ్రాసారు. జపాన్ దేశానికున్న 660 సంవత్సరాల చరిత్రను అనేక కోణాల నుండి పరిశీలించాలని సూచించారు. జపాన్ దేశం ప్రకృతి అందచందాలకు నిలయమని, ప్రకృతి ఆరాధికులకు స్వర్గం లాంటిదని వర్ణించారు. పుస్తకం మొదటలోనే ‘ముసుమే’ (Musmee) బొమ్మ ముద్రించారు. ఈమె జపాన్ దేశ ప్రకృతి దేవత. ఈ అందాలు ఏ పాశ్చాత్యుడు కూడా చిత్రించలేడని వర్ణించాడు. ఈ రచనలో జపాన్‌ను రెండు భాగాలుగా వర్ణించారు. ఒకటి యువదేశం. ఇప్పుడే వయసులోకి వచ్చిన దేశం. ఈ దేశంలో యూరప్ దేశాలలో కన్పించే అభివృద్ధి కన్పిస్తుంది. ఉదాహరణకు రైల్వేలు, టెలిఫోన్ మొదలైనవన్నీ ఆధునిక సౌకర్యాలు మనకు ఇక్కడ కన్పిస్తాయి. మరోదేశం పురాతన జపాన్ ఇది జపాన్‌లో పార్లమెంట్ చుట్టు ప్రక్కల ప్రాంతం ఈ ప్రాంతంలో నివశిస్తూ, పర్షియా దేశ ఆచారవ్యవహారాలు కనిపిస్తాయి. ఈ రచనలో జపాన్ దేశ చారిత్రక, రాజకీయ అంశాలు, జపాన్ వ్యవసాయం, వ్యవసాయ పనిముట్లు, జీవన పద్ధతుల గురించి విపులంగా చర్చించారు. క్రిస్టఫర్ కొలంబస్ జపాన్‌లో కనుగొన్న అంశాలను కూడా చర్చించారు. ఒక్కమాటలో చెప్పాలంటే ‘జపానికా’ జపాన్ దేశ చారిత్రక, సాంస్కృతిక, వికాస గ్రంథంగా చెప్పవచ్చు.

### 3.3.21 Wandering words :

అనే పుస్తకంలో ఎడ్విన్ ఆర్నాల్డు వివిధ దేశాలలో పర్యటించి పరిశోధించిన అంశాల్ని వర్ణనాత్మక వివరణలతో వ్రాసారు. వాస్తవానికి దీనిలో ఉన్న వర్ణనలు వివిధ జర్నల్స్ ముఖ్యంగా ది డైలీ టెలిగ్రాఫ్ పత్రికలో వచ్చిన వ్యాసాలకు Ben Boothy by చిత్రాలతో ముద్రించారు. ఈ పుస్తకాన్ని తనతోపాటు

చాలాకాలం పనిచేసిన సహచరుడు, మిత్రుడైన J.M లీసేజ్‌కి అంకితమిచ్చాడు. దీనిలో An earthy paradise, watching the stars, An adventure on the Nile, In the Holy land. Indian prince at home, love and marriage in japan, at Indian Christmas time, A lucky news paper, Days at sea tent life అనే రకరకాల శీర్షికలతో 20 అంశాలు వ్రాశారు. ఈ రచనల్లో ముఖ్యంగా జపాన్ మరియు భారతదేశ జీవన విధానమే కన్పిస్తుంది. ఆర్నాల్డు మాటల్లోనే

" To see popular gatherings alive and brilliant with happy colour and to find the lost repose and delightfulness of daily life extant, and visible, and placidly prized. one must wander today among Indian cities and enter the precinets of the temples of their gods and the courts of the Hindu princes. " (Edwin Arnold 1894, Page 97 ) ఇలా భారతీయ జీవనం గురించి గమనించవచ్చు.

వీరి వర్ణనలో భారతీయ - జపాన్ దేశ స్త్రీ స్వభావాల తారతమ్యాలను కూడా వివరణాత్మకంగా ఒక్కొక్క అంశాలను వివరించారు. ఈ రచన ఆర్నాల్డు వర్ణనాత్మక రచనా సామర్ధ్యానికి నిదర్శనంగా నిలుస్తుంది.

3.3.22 " India Revisited ":

అనే పుస్తకం చక్కని యాత్రాగ్రంథంగా చెప్పవచ్చు. దీనిలో చక్కని చిత్రాలతో అంశాల్ని ఆర్నాల్డు వర్ణించాడు. దీనిలో 18 శీర్షికలున్నాయి. భారతదేశంలోనివి మరియు వెలుపల ఉన్న యాత్రాస్థలాల్ని వాటి అందచందాల్ని, గొప్పతనాన్ని వర్ణించాయి. వాటిలో "On the queen's Highway, the mediterranean, the canal and the red sea, perim to Bombay, New Bombay, the ghauts and poona, NautchDancess, Plays and jewels, A model Native state, Agra and the Taj, ceylon and the Buddhists, the south country and ooty' Hyderabad of the Nizam" మొదలైన శీర్షికలతో ఆయాప్రాంతాలను వర్ణించారు.

New Bombay లో హిందూ మహాసముద్రం గురించి అద్భుతంగా వర్ణించారు. ఎలిఫెంటా గుహల అందచందాలు అపూర్వంగా వర్ణించారు. గుహల్లోని అర్ధనారీశ్వరుని శిల్పంగురించి ఇలా వ్రాసారు.

" This satute of colossal size, is never theless very delicately cut and the limbs and features possess and almost tender beauty, But the right half of the deity from head to foot is male and the left moiety female on one side of the figure are the

knoted hair, the breast, the limbs of a good - like man ; on the other the smooth and braided tresses, the swelling bosom the rounded contour at a goddess " (Edwin arnold 1886 Page 66) ఆర్నాల్డు తను పనిచేసిన పూనా కళాశాల గేటు దగ్గర ఉన్న వాచ్‌మన్ గురించి కూడా ఈ పుస్తకంలో వర్ణించారు. భారతీయ శిల్పకళ గురించి ఇలా వ్రాశారు.

" Every where on plinth and abacus, frieze and entablature appears the same lavish welth of work fancy : for it is characteristic of the Hindu art. which the moslem also in this respect adopted, to leave no naked places in the stone " (Edwin Arnold 1894, Page 122 ) కుతూబ్ మీనార్ అందం గురించి వర్ణిస్తూ

" The Kuteb Mirar Lifts its lofty beauty to the sky, a pillar of fluted
Masonry two hundred and forty feet high " అని చెప్పారు.

(Edwin Arnold 1894, Page 183 )

తాజమహల్ అందాలను వర్ణిస్తూ . .

" When the full glory of this snow-white wondor comes into sight. One can no more stay to criticize its details than to analyse a beautiful face suddenly seen. Admiration, delight astonishment blend in the absorbed thought with a feeling that human affection never struggled more ardently, passionately, and triumphantly against the ablivion of death. ఇంకా " that tender elegy in marbles which by its beauty has made immortal the loveliness that it commemorates " (Edwin Arnold 1894, Page 209 ) అని వ్రాశారు. మద్రాసులో మీనాక్షి దేవాలయం గురించి ఇలా వర్ణించారు.

" Each gopuram looks like a mountain of bright and shifting hues in the endless detail of which the astonished vision becomes lost . . . . Imagine four of these carved and decorated pyramidal pagodas. Each equally colosal and multi - coloured with fine minor ones clustering near, any one of which would singly make a town remarkable !" (Edwin Arnold 1894,Page 291 )

ఇలా భారతదేశం యొక్క గొప్పతనాన్ని ఈ గ్రంథంలో ఆర్నాల్డు వర్ణించారు. బెనారస్ పట్టణం గురించి భారతదేశంలో పాటించే ఆచారాలు వారి ఆటలు - పాటలు, కళలు, ధరించే వస్త్రాలు, ఆభరణాలు

మొదలైన అంశాలను వర్ణించారు.

ఈ రచనలేకాక ది బర్త్‌డే బుక్, టర్కిష్ గ్రామర్, సీ అండ్ లాండ్స్, ది క్వీన్ జస్టిస్ మొదలైన రచనలను కూడా ఆర్నాల్డ్ రచించారు.

**3.3.21** The Poets of Greece (1869) :

దీనిని Cassel, Petter and galpin వారు ముద్రించారు. ఈ పుస్తకంలో ఎడ్విన్ ఆర్నాల్డు గ్రీకు దేశానికి చెందిన కవులందనీ కొన్ని వర్గాలుగా వర్గీకరించారు. ఉదాహరణకు The cyclic poets అనీ, the elegiac poets అనీ the lyrical poets, Ionian, Dorian, the later orphic poets the other poets of and after the age of perieles, the Alexandrions the sicilians, poets of the decline అని విభజించి కవుల రచనలు వారి శైలి మొదలైన అంశాలు వ్రాశారు. దీనిని ఒక రకంగా గ్రీకు సాహిత్య చరిత్ర అని చెప్పవచ్చు.

## 3.4. తిరుపతి వేంకట కవుల జీవితం - రచనలు :

నన్నయ ఆంధ్ర మహాభారత రచనతో అవతరించిన తెలుగు సాహిత్య సుందరి నిత్యనూతనంగా అనేక పోకడలుపోతున్నా 19వ శతాబ్ధి నాటికి కొన్ని క్లిష్టపరిస్థితులు ఎదుర్కొనవలసి వచ్చింది. ఈ కాలం నాటికి ఆంగ్లేయులు పాలకుల అవతారమెత్తారు. సమాజంలో ఇంగ్లీషు చదువుకున్న వారికే గౌరవ మర్యాదలు అన్న భావన ఒక ప్రక్క, మరో ప్రక్క సంస్కృత విద్వాంసులు తెలుగు భాష ఒక భాషేకాదని, ఆ సాహిత్యం ఒక సాహిత్యమే కాదని వాదించేవారు. ఆ కాలంనాటికి బక్కచిక్కిన, బలహీనమైన తెలుగు సాహిత్యం ఇటు సంస్కృతం, అటు ఆంగ్ల భాషలను కలిగి మధ్యన నల్లపూసైంది. అటువంటి పరిస్థితులల్లో మొదట కాకినాడ పట్టణంలో తెలుగు సరస్వతికి ప్రభకట్టి రాజవీధులలో ఊరేగించారు తిరుపతి వేంకటకవులు. ఆంధ్రప్రాంతంలో ఆంగ్ల భాషతోపాటు పాశ్చాత్య వేషధారణ గర్వకారణంగా భావించే రోజుల్లో తిరుపతి వేంకట కవులు తెలుగువారి ప్రాచీన వేషధారణతో, మెడలో రుద్రాక్షపేరులు, నొసట కుంకుమ బొట్లు, బిళ్ళగోచీలు పెట్టుకొని సంస్కృత పండితుల గుండెలు దద్దరిల్లేట్టు, ఆంగ్లభాషా కోవిదుల అంతరంగం బద్దలైయ్యేట్టు ఆంధ్ర కవితా శంఖం తిరుపతి వెంకట కవులు పూరించారు. కవులు వేదికలెక్కి సంస్కృత, ఆంధ్రభాషల్లో ఆకృతిదాల్చిన సాహిత్యదేవతల్లాగ, రూపంధరించిన సరస్వతీ మూర్తుల్లాగ, ధారాళంగా కవిత్వం చెప్పారు. దాదాపు మూడు వందల సంవత్సరాలు పూజా, పురస్కారం లేక నానాటికీ క్షీణిస్తూ, హీన స్థితిలోకి దిగజారుతున్న తెలుగుసాహిత్యానికి చైతన్యం కలిగించి, పునరుద్ధరించటానికి

అవతరించిన సాహితీమూర్తులు, తిరుపతి వెంకటకవులు ఆధునిక తెలుగు సాహిత్యంలో తిరుపతి వెంకటకవుల్ని యుగపురుషులుగా కీర్తించవచ్చు. ఈ కవులు రసవంతమైన రచనలు చేసి వారు జీవించిన కాలంలోనే కాకుండా వారు మరణించిన తరువాత కూడా తెలుగు సాహిత్యం పై వారి ప్రభావ ముద్ర వేశారు. తిరుపతి వేంకట కవులు ప్రసన్నం, మధురం, సరసమైన తేలికైన పద్యరచనకు  నాంది పలికి వందకుపైగా వివిధ ప్రక్రియల్లో రచనలు చేశారు. తెలుగు సాహిత్యంలో తిరుపతి వెంకట కవుల తరువాత పేరున్న రచయితలు వీరికి ప్రత్యక్షముగా గానీ, పరోక్షముగా గానీ శిష్యులే. ఆరోజులలో వీరిని గురువులుగా చెప్పుకోవడం గొప్పగా భావించేవారు.

తెలుగు సాహిత్యంలో శతావధాన ప్రక్రియకు ఆద్యులని కృష్ణమూర్తి గారి అభిప్రాయం. (కృష్ణమూర్తి సల్వా 1985, పుట 6) తిరుపతి వేంకట కవులకు అవధాన విద్య, స్వార్జిత విత్తమై, వారి హక్కు భుక్తమైంది. ఈ అవధానాల మూలంగానే తిరుపతి వేంకట కవులు అఖండ కీర్తి సంపాదించారు. వీరికి ఎన్ని బిరుదులున్నా తిరుపతి వేంకట కవులు శతావధానులు అని వ్రాసుకున్నారు.

సాహిత్యం, సమాజహితం కోసం ఉపయోగపడాలని తిరుపతి వేంకట కవులు భావించారు. అందుకే కవులు బాధ్యతల గురించి నానారాజ్య సందర్శనలో ఇలా చెప్పారు.

" చదువఁగా వలె శబ్దశాస్త్రాది కమ్మును
వీక్షింపగా వలె విద్య లెల్లఁ
జూడఁగావలె రాజ చూడామణుల సభల్
పొందఁగా వలె మహాభోగములను
దిరుగఁగా వలె దేశాల వెంబడిఁ
పడవలెఁపడరాని పాటు లెల్ల
వినఁగా వలెను బూర్వ విద్యత్ చరిత్రముల్
దర్శింప వలెను ఛందః ప్రశంస
కవులు కవులన్న మాత్రానఁ గవులు గారు"
ఎంత భారము కలదో కవీశ్వరులకు " (లక్ష్మీ కాంత శాస్త్రి శిష్టా 1963, పుట -4)

అని కవుల లక్ష్యాలు, బాధ్యతల్ని వివరించారు. ఇక్కడ "నాన్నృషిః కురుతే కావ్యం" అన్నట్లు ఋషి

కానివాడు కావ్యకర్త కాలేడు, ఋషి అంశతో పుట్టిన వాడే కవి అని, కవి అని పిలిచినంతమాత్రనే కవి కాలేడు అని తిరుపతి వేంకట కవులు నిర్వచించారు. వీరి అపారమైన కృషి ఫలితంగా తెలుగు కావ్యకన్య వారి వశమైపోయినట్లుగా కన్పిస్తుంది. కవిత్వం గురించి ఈ కవులు ఎప్పటికప్పుడు క్రొత్తగా కన్పించేదే కవిత్వం అన్నారు. "తరచిన కొలది రసవంతమగు భావాలు పొడమునదే సాహిత్యం" అని నిర్వచించారు". తెలుగు కావ్యకన్య గురించి కవులు ఇలా వర్ణించారు.

" ముద్దు ముద్దుగఁ జెప్పఁ బూనితిమా వన్నె

లాడి తీయని మోవి లంచమిచ్చుఁ

కఠినమ్ముగా ఁజెప్ప గడఁగితిమా ప్రౌఢ

కాంత వక్షోజముల్ కాన్క లొసఁగుఁ

దీక్ష రీతినిఁ జెప్పఁ దొర కొంటిమా వాలుఁ

గంటిలేఁ జూపు సుంకమ్మొసంగు

మిశ్రరీతినిఁ జెప్ప మే కొంటిమా బోఁటి

బిగువుఁ గౌగిలి పన్ను పెట్టి పోవు

నాశుధారా కవిత్వమ్ము నందుకొంటివ

మేని యభిసాంకయు దండమిచ్చి తీఱు

నాంధ్ర ర్వాణ భాషల యందుమాకు

దళిత పండితులో ! గద్వాలభూప !"

(వేంకటావధాని దివాకర్ల 1973, పుట.125)

తిరుపతి వేంకటకవుల కాలంనాటికి రాజులు సంస్కృత భాషా ప్రియులు. సంస్థానాలలో సంస్కృత భాషా పండితులు గురుపీఠాలు ఆక్రమించారు. ఆ కాలంలో తెలుగు కవులు వారికి దాసులు. సంస్కృత పండితుల్ని ఎదురించి వాదోపవాదాలు చేసి స్వాతంత్ర్యం సంపాదించుకొనే శక్తి ఆనాటి తెలుగు కవులకు లేదు. ఇటువంటి పరిస్థితులలో తిరుపతి వేంకటకవులు గురువు చర్ల బ్రహ్మయ్యశాస్త్రిచే పొందిన శాస్త్రపాండిత్యం ఒకవైపు, స్వయంప్రతిభచే రచించి సిద్ధం చేసుకొనిన సాహిత్యం ఒక వైపు, ఇలా రెండు వైపులా పదునుగల కత్తిలాగా ఏ రాజాస్థానానికి వెళ్ళినా దిట్టంగా నిలబడి గెలిచివచ్చేవారు. తెలుగు

సాహిత్యంలో శ్రీనాథునిలాగా అనేక ఆస్థానాలు సందర్శించి గౌరవ మర్యాద మన్ననలు పొందారు. రాజదర్శనంలో రాజులకిష్టమైన పాతకాలపు యమకాలు, శ్లేషలు, అలంకారాలతోపాటు సామాన్యప్రజలకు అర్థమయ్యే విధంగా రసవంతమైన పద్యాలు రచించేవారు. వీరు కవిత్వంలో చదువురాని వారికి కూడా అర్థమయ్యే వాడుక పదాలనే చెప్పేవారు. అద్దంలో ప్రతిబింబం చూసుకున్నట్లుగా పద్యభావం తేలికగా అర్థమవుతుంది. కానీ వక్రోక్తులు, వ్యంగ్యాలు బాగా పరిశీలిస్తేగానీ అర్థంకావు. అవధానం చేస్తున్నపుడు వారి మాటలు వినటానికి విసుగుపుట్టదు వాటిలో చమత్కారాలు, పరిహాసాలు, వెక్కిరింతలు, వక్రోక్తులు, వ్యంగ్యాలు ఒకటేంటి ఏరుకోవాలేగానీ, రత్నాల రవ్వలు వర్షించేవి.

కవుల్ని సన్మానించటం రాజుల విధి అని నిష్కర్షగా తిరుపతి వెంకట కవులు చెప్పారు. మమ్మ నిరసించుట అంతక్షేమం కాదు మీకు అని రాజుల్ని ఘాటుగా హెచ్చరించారు. కవుల్ని నిర్లక్ష్యం చేసిన రాజులు చరిత్రలో ఏమైపోయారో తెలుసా ? అంటూ.......... ఈ పద్యం వర్ణించారు.

" మదనాభి రామ రాణ్మణి బిల్హణ కవీంద్రు
తో విరోధించి తాఁజేవ చెడఁడె
రాజకళింగ గంగ్రాజు భీమ కవీంద్రు
తో విరోధించి తాఁజేవ చెడఁడె
అల్ల నీలాద్రి రాజుల జగ్గ సుకవీంద్రు
తో విరోధించి తాఁజేవ చెడఁడె
మున్ను దమ్మన పిండిప్రోలు లక్ష్మణ కవి
తో విరోధించి తాఁజేవ చెడఁడె
ఏము గెల్చితి మను మాట కీవె సాక్షి
తగవెరింగియు పక్షపాతమ్మపూని
మమ్మ నిరసించుటంత క్షేమముకాదు" (లక్ష్మీ కాంత శాస్త్రి శిష్టా 1963, పుట -36)

అని నిర్భయంగా పలికారు. పూర్వపు రాజులు ఎందుకు కవుల్ని సన్మానించారో మీరు ఎరుగరా? "మీరు ఆ రాజుల కంటే గొప్పవారా? అని నానా రాజ సందర్శనంలో ప్రశ్నించారు.

" అమ్మవంకను జుట్టమా యేమి భోజ భూ

పాల వర్యునకల్ల కాళిదాసు

అబ్బవంక ను జుట్టమా యేమి విక్రమ

ప్రభువరేణ్యునకల్ల భట్టి సుకవి

అత్తవంక జుట్టమా యేమి రాజ ధ

రాధీశ్వరునకు నన్నయ్యభట్టు

మామ వంకను జుట్టమా యేమి కృష్ణ రా

డ్ధరనీశ్వరునకు పెద్దనగారు

కవియయిన వానినెల్లను గారవింప

రాజయిన వానికెల్ల ధర్మమ్ముగాక " (లక్ష్మీ కాంత శాస్త్రి శిష్టా 1963, పుట -41)

అని హెచ్చరించినట్లుగా రాజులతో నిర్భయంగా పలికారు. రాజులు కవుల శక్తికి గడగడలాడి కానుకలిచ్చి, ఏనుగుమీద ఊరేగించి పంపేవారు. " వనపర్తి రాజుతో చిన్న వివాదం వచ్చినప్పుడు మేము రాజులకు శత్రువులం కాదు అని అయినా మీదగ్గరకు ధనం కోసం రాలేదు అని ఇలా వివరించారు.

"రాజమిత్రులమది కాక రాజ బంధు

వులము కవి రాజులము పదుగురు గలట్టి

కులము వారము మాకెందు కొదవ లేదు

కీర్తికై రాక సుమి వనపరి భూప!

ధనార్థులమై రాలేదు. " (వేంకటావధాని దివాకర్ల 1973, పుట - 119)

ఇంత గుండె నిబ్బరంతో రాజుల్ని గద్దించినట్లు చెప్పినవారిలో శ్రీనాథుని తరువాత తిరుపతి వెంకట కవులే కనిపిస్తారు. కవులు శ్రీనాథుని లాగానే రాజులనే గాక వారు పూజించే, ఉపాసించే కాళికాదేవిని కూడా లెక్కపెట్టలేదు.

ఇలా దైవాన్ని ఎదురించిన వారిలో సంస్కృతంలో కాళిదాసు కవి తరువాత తెలుగులో తిరుపతి వేంకట కవులు. తిరుపతి వేంకట కవులు రాజాస్థానాలు దర్శించటం రాజులకు అదృష్టమని చెపుతుండేవారు. అందుకే బొబ్బిలి మహారాజు కవుల్ని ఆహ్వానించిన సందర్భంలో ఇలా చెప్పారు.

“ ఎలమిందిర్పతి వేంకటేశ్వరులచే నెందులో దెలుంగన్ ధరా

స్థలి నేతల్ పలుమంది చూడఁబడుటన్ దత్తద్యశమ్ముల్ నభ

స్థలి రిక్కల్ బలె వెల్గు ; బొబ్బిలికిఁ దద్భాగ్యమ్ములేదన్న య

న్నలుపున్నీ పరిపాలనమ్ము దొలచెన్ నన్నిట్లు రప్పించుటన్ ” (లక్ష్మీ కాంత శాస్త్రి శిష్టా 1963, పుట -46)

కావ్యరచనలో కూడా వీరిది భిన్నశైలి వీరు ఒక సందర్భంలో పండిత రాయల్లాగా ధీమాగా కవిత్వం చెప్పారు. ఆ కవినే ఆదర్శంగా తీసుకున్నట్లు వివరించారు.

“ కవుల మిప్పటి రూల్సుకు కట్టుబడము

ఘనులు పండిత రాయాది కవులు చూపు

త్రోవలం బట్టి పోదుము దేవుఁడైనా

లక్ష్యపెట్టము మాకు వల్లభులు లేరు ” (లక్ష్మీ కాంత శాస్త్రి శిష్టా 1963, పుట -28)

ఆంధ్రదేశంలో వారు దర్శింపని రాజులేరు, వారు కాలుపెట్టని నగరం లేదంటే అతిశయోక్తికాదు. ఆంధ్రప్రాంతంలో విజయనగరం నుండి చెన్నపట్టణం వరకుగల సంస్థానాధిపతులు తిరుపతి వేంకట కవుల్ని సన్మానించారు. కొందరు ఏనుగులెక్కించారు, కొందరు బిరుదులిచ్చారు, కొందరు హారాలిచ్చారు, కొందరు భూములిచ్చారు, ఒకటేమిటి అడగకుండానే సకలం లభించాయి, ఈ అంశం మీద కవులు ఇలా చెప్పారు.

“ అనుభవించితిమి దివ్యద్భోగములను రా

జాధి రాజులకన్న నధికము గను

సంచరించితిమి రాజ్యాస్థానములఁ బూర్వ

కవుల కన్నను నిరాఘాట ముగను

ఆర్జించితిమి యింత యతిథుల కిడిమేము

ననుభవింపంగఁ జాలునట్ట వృత్తి

రచియించితిమి వచోరమణి తోడుగ రస

వంతమ్ములైన ప్రబంధములను ......” (లక్ష్మీ కాంత శాస్త్రి శిష్టా 1963, పుట -47)

తెలుగు సాహిత్యంలో ఇంత ఆత్మ విశ్వాసంతో కవిత్వం చెప్పి తెలుగు సాహిత్య సరస్వతికి అఖండ ధూప, దీపారాధనలు చేయిస్తూ నవీన కవితా రాజమార్గ నిర్మాతలుగా నవ్యసాహిత్యానికి యుగపురుషులుగా వెలుగొందారు. "ఉభయ భాషా సాహిత్యసామ్రాజ్యాలకు మేమే సార్వభౌములము మమ్ము ఎదురించండి" అని సవాలు విసిరారు.

" దోసమటం చెఱింగియును దుందుడుకొప్పఁగా బెంజినారమీ
మీసము రెండు భాసలకు మేమె మగండ్ల మటంచు దెల్పంగా
రోసము గల్గినం గవివరుల్ మముగెల్వుండు గెల్తురేని యీ
మీసము దీసి మీపద సమీపములందల లుంచి మ్రొక్కమే "

(వేంకటావధాని దివాకర్ల 1973, పుట - 124)

అని వారి ప్రతిజ్ఞ నెగ్గించుకొన్నారు. ఇటువంటి ప్రతిభ కలిగిన కవులు ఆంధ్రసాహిత్య చరిత్రలో ఇప్పటివరకు లేరు. ఇటువంటి కవితా గుణాలు పూర్వకవులలో లేవు, ముందు కవులలో ఉండవు, సమకాలికులలో కన్పించవు కాబట్టే వీరిని నవీన యుగానికి ఆదిపురుషులు అనడమే సమంజసం.

తెలుగు సాహిత్యంలో మొదటి జంటకవులు నందిమల్లయ, ఘంటసింగనలు కాగా రెండవ జంటకవులు తిరుపతి వేంకట కవులు. వీరిలో మొదటివారు దివాకర్ల తిరుపతి శాస్త్రి, రెండవవారు చెళ్ళపిళ్ళ వేంకటశాస్త్రి. వీరి శాఖలు వేరు, పుట్టుక వేరు కానీ ఒక గురువు దగ్గర చదువుకోవటం వల్ల ఒకటయ్యారు. వేంకట శాస్త్రిగారు జాతక చర్యలో వారి స్నేహం గూర్చి

" అడవియుసిరి కాయ యలసముద్రపుటుప్ప
గలి యురీతి మైత్రి గలిగి వీరలచటఁ జదువు చుండిరి" (లక్ష్మీ కాంత శాస్త్రి శిష్టా 1963, పుట-17)

అని వర్ణించారు. తిరుపతి వేంకట కవుల పేర్లు తిరుపతి పుణ్యక్షేత్రానికి శ్రీ వెంకటేశ్వర స్వామికి లాగ వీరికి అవినాభావ సంబంధం ఏర్పడింది.

వీరి తరువాత ఎంతోమంది జంటకవులు కలిసి పేర్లుపెట్టుకున్నా వీరి పొందికగానీ, ఏకత్వంగానీ మచ్చుకుకూడా తెలుగు సాహిత్యంలో కన్పించలేదు.

### 3.4.1 తిరుపతి శాస్త్రి :

దివాకర్ల తిరుపతి శాస్త్రిగారిది హరిత గోత్రం, వెలనాటి బ్రాహ్మణ శాఖకు చెందినవారు. వీరి

పూర్వులు దివాకరోపాసన చేయటంచేత దివాకర్లవారు అనే పౌరుషనామం వచ్చింది. వీరి వంశీయులు చాలా కాలంనుండి నేటి పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం తాలుకాలోని యండగండి గ్రామంలో నివసిస్తున్నారు. దీనికే జల్లిసీమ అనే పేరు ఉండేది. తిరుపతి శాస్త్రిగారు వారి పూర్వీకుల గురించి దేవీ భాగవతంలో ఇలా చెప్పుకున్నారు.

" సతతాగ్నిహోత్ర దీక్షాశాలి ధన్యుఁ డం
తర్వేది యెవని ముత్తాత తాత
యెవని తాతకుఁ దాత యీరేడు విద్యల
పాటవమ్మున మించు పానకాలు
చదువులోఁ దండ్రితో సముఁడు వేంకట జోగి
తతకీర్తి యెవ్వాని తాత తండ్రి
సాంగ వేదాధ్యేత యనఘ చర్యుండు సుం
దర రాముఁడెవ్వాని తండ్రి తండ్రి
సర్వ కర్మ స్వతంత్రుండు, శాస్త్రవేత్త
యనఘుఁడు త్రయీమయుఁడు వేంకటావధాని
యెవని జనకుండు, శేషమ యెవలి తల్లి
ముగురన్న లెవనికిఁ తమ్ముండొకండు. " (వేంకటావధాని దివాకర్ల 1973, పుట - 3)

అంటూ వారి పూర్వుల చరిత్ర చక్కగా వర్ణించారు. వీరి ముత్తాత వెంకట జోగిగారు, ఈ రాజు విద్యల పాటమ్మున మించిన వాడు. తాత సుందరరామ శాస్త్రిగారు ఆయన సాంగ వేదాధ్యేత్త , తన తండ్రి వెంకటావధాని అనీ అతని గొప్పతనం ఘనాంతరం స్వాధ్యాయపరుడు, శాస్త్ర విదుడు, షోడశ కర్మాధికారి, సాహితీవేత్త, బుద్ధిసూక్ష్మత కలవాడు, అతని తల్లిపేరు శేషమ్మ అని ఆమె అన్నపూర్ణ లాంటిదని వర్ణించారు. " అతిధులెవరొచ్చినా వండి పెట్టి తరువాత తను భుజించేదట. పై పద్యములో తిరుపతి శాస్త్రిగారికి ముగ్గురు అన్నలు ఉన్నట్లు వివరించారు. వారు సూర్యనారాయణ, సోమయ్య, సుందరరామయ్య వీరి తరువాత తిరుపతి శాస్త్రి వీరికి తమ్ముడు కామేశ్వరశాస్త్రి, వీరి ఆడపడుచు వెంకమ్మ.

వేంకటవధాని - శేషమ్మల దంపతులకు ప్రజోత్పత్తి నామసంవత్సరం ఫాల్గుణ శుద్ధదశమినాడు

(22-3-1872) కుంభలగ్నమున తిరుపతి శాస్త్రి జన్మించాడు. తల్లిదండ్రులు ఇతనికి తిరుపతయ్య అని పేరు పెట్టారు. తిరుపతయ్య యండగండిలో బూర్ల సుబ్బారాయుఁడు అనే ఉపాధ్యాయుని దగ్గర అక్షరాభ్యాసంచేసి, తరువాత తండ్రి దగ్గరే రఘువంశం, కూమారసంభవం నేర్చుకున్నారు. పిమ్మట గరిమెళ్ళ లింగయ్యగారి వద్ద, తదుపరి పిప్పర గ్రామంలో పమ్మి పేరి శాస్త్రుల దగ్గర విద్యాభ్యాసం చేసారు.

ఆ రోజుల్లో తాడేపల్లిగూడెం దగ్గర కడియం అనే గ్రామంలో చర్ల బ్రహ్మయ్య శాస్త్రిగారు అనే పండితోత్తములు కాశీలో వ్యాకరణం అభ్యసించి వచ్చి సంస్కృత పాఠశాల స్థాపించి విద్యార్థులకు ఉచితంగా భోజనం పెడుతూ, విద్య బోధిస్తున్నారని తెలుసుకొని వ్యాకరణం మీద ఆసక్తిచే గురువుల దగ్గర చేరాడు. అక్కడే వెంకటశాస్త్రితో పరిచయమేర్పడింది.

### 3.4.2 వేంకట శాస్త్రి :

చెళ్ళపిళ్ళ వెంకట శాస్త్రిగారు ఆరామ ద్రావిడ కుటుంబానికి చెందినవారు. వీరి నివాసము నేటి తూర్పు గోదావరి జిల్లాలోని కడియం గ్రామం. ప్రమోదనామ సంవత్సరం శ్రావణ శుద్ధ ద్వాదశీ సోమవారం (10.8.1870) మిధున లగ్నాన చంద్రమ్మ, కామయ్య దంపతులకు లేక లేక పుట్టిన కుమారుడే వేంకటశాస్త్రి. తల్లిదండ్రులు పెట్టిన పేరు "వేంకటాచలం" వీరి పూర్వుల గురించి దేవీ భాగవతంలో ఇలా వివరించారు.

" పెద్ద కవీంద్రుఁడై పేరు చెందినవాఁడు
పిన్న ముత్తాత నర్సన్నగారు
ప్రతిలేని సంపత్తిఁ బరిఢవిల్లినవాఁడు
తాత వెంకన్న విఖ్యాతి కురుఁడు
కామయ మనుమండు, రామాంబ కొమరుండు
తండ్రి కామయ్య సత్య నిరతుండు
తదనుగుణ ప్రవర్తన గలిగి వర్తించు
సాధ్వి చంద్రమ్మ మజ్జనని యేను
వేంకటేశుండ, లక్ష్మి నా వెలది. " (వేంకటావధాని దివాకర్ల 1973,పుట - 6)

అని వివరించాడు. వేంకటాచలాన్ని ఐదవ సంవత్సరంలో బడికి పంపినా చదువు మీద ఆసక్తి లేక బడికి వెళ్ళేవాడు కాదు. వీరి తాత వెంకన్నగారు లౌక్యుడు. తెలివి గలవాడు, విద్యాధికుడు కాకపోయినా మాట

చతురత కలవాడు. తాత లౌక్యం వేంకటాచలానికి వచ్చింది. తరువాత 7వ సంవత్సరంలో బడికి వెళ్ళి రెండు సంవత్సరాల చదువు ఒక నెలలో నేర్చుకున్నాడు.

కామయ్యగారు తన సంసారాన్ని కడియం నుండి యానాంకు మార్చవలసి వచ్చింది. అక్కడ ఫ్రెంచ్ పాఠశాలలో బోధించే తెలుగు వేంకటాచలానికి నచ్చలేదు. ఆంధ్ర, ఆంగ్ల భాషలు నేర్చుకొన్నాడు. చదువుమీద ఆసక్తి తగ్గి  ఇతర విద్యల మీదికి దృష్టి మళ్ళింది. వీటితోపాటు గానం, మృదంగం, కుస్తీ, ఇంకా కొన్ని విద్యలు నేర్చుకున్నాడు. అప్పుడే సంస్కృతం నేర్చుకోవాలనే బుద్ధి పుట్టింది. కామకుర్తి భుజంగరావుగారి దగ్గర రఘువంశ కావ్యం చదవటం మొదలు పెట్టాడు. విద్యాశక్తి పెరిగి శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రిగారి వద్ద కుమార సంభవం, మేఘసందేశం చదివాడు. అక్కడే కవిత్వపాటవము అబ్బింది. తరువాత యానాం వచ్చి వేంకటేశ్వరస్వామి మీద ఒక శతకం రచించాడు. దాన్ని పండిత సభలో వినిపించగా సంస్కృత సమాస గత సంధి కార్యాల  గురించి పండితులు ప్రశ్నించారు. సంస్కృత వ్యాకరణం రాకపోవటం వలన తలదించుకోవల్సివచ్చింది. ఇక పాణినీయం చదవాలనే కోరిక కలిగింది. వ్యాకరణం కోసం సామర్లకోట వెళ్ళి ప్రతివాది భయంకర రాఘవాచార్యుల వద్ద భారవిలో మూడు సర్గలు, లఘుకౌముదిలో పంచ సంధులు నేర్చుకొన్నాడు. తరువాత చర్ల బ్రహ్మయ్య శాస్త్రిగారి వద్ద చేరి సంస్కృతం నేర్చుకొన్నారు. "శ్రేయాంసి బహు విఘ్నాని" అన్నట్లు కంటి జబ్బు చేసింది. అందుచేత పగలు పగలయ్యె నిశి తన బంధువయ్యె" అలా అహోరాత్రులు శ్రమించి విద్య నేర్చుకొన్నారు. వెంకట శాస్త్రి కంఠస్వరం అత్యంత మనోహరమైనది. పద్యం చదువుతుంటే సంగీత స్రవంతి స్నిగ్ధమోహన గంభీర స్వరంతో శ్రోతలను మంత్ర ముగ్దులను చేసేది. వెంకటశాస్త్రి  మాటకారి. పలుకుల నేర్పరి తనం ఎక్కువ. ఇంటిదగ్గర కానీ సభల్లోకానీ ఎప్పుడూ మాట్లాడవలసిందే కానీ ఆ మాటలు వినటానికి విసుగు పుట్టదు. ప్రతిపక్షి ఎదురు కన్పిస్తే ఆషామాషీ పొడుపులతో వడగళ్ళవర్షం కురిసేది. సభలో పొడుం పట్టించి ఉపన్యాసం మొదలుపెడితే కథల మీద కథలు సంగతులమీద సంగతులు అల్లుకొని పోతూ మధ్యలో రాగం తీస్తూ పద్యం విసురుతూంటే గంటలు గంటలు గడిచిపోవాల్సిందే. చర్ల బ్రహ్మయ్య శాస్త్రిగారి వద్ద తిరుపతి శాస్త్రితో పరిచయమేర్పడి, అక్కడ చదువుకునే విద్యార్థులోకెల్లా తిరుపతి శాస్త్రి తగిన సహపాఠిగా ఎంచుకొని కౌముదిని చదవటం మొదలు పెట్టాడు.

" ప్రేమం బొల్చెడి మిర్వురం దతఁడు దావెల్నాటివాఁడీతఁడా

రామద్రావిడ శాఖవాడు, మరి తద్గ్రామంబు జల్లాఖ్యమౌ

సీమం బొల్చెడి యెండగండిత(డు తత్సీమే తరంబైన యానా

మన్ గ్రామమువా(డు దైవమెటు సంధానంబు గల్పించెనో"

ఈ విధంగా ఇద్దరూ దైవ సంకల్పం మూలంగా ఒకటయ్యారు. (వేంకటావధాని దివాకర్ల 1973 పుట -9)

### 3.4.3 విద్యాభ్యానం, కవితావధాన ప్రారంభం :

తిరుపతి శాస్త్రి, వేంకట శాస్త్రి ఒకే చోట చదువుకుంటూ, సంస్కృత సాహిత్యం, తర్కశాస్త్రం, వ్యాకరణ శాస్త్రాలలో పట్టుసాధించారు, కానీ కవిత్వం చెప్పటం తిరుపతి శాస్త్రిగారు మొదలు పెట్టలేదు. వేంకట శాస్త్రిగారు తెలుగులో కవిత్వం చెప్పటం అప్పుడే మొదలు పెట్టారు. సహాధ్యాయులుగా ఉంటున్నప్పటికి కొంతకాలం వరకు ఇద్దరికీ స్నేహం కూడా లేదు. సమాన బుద్ధి వైభవం గల వీరు ఏదో విషయంలో వాదోపవాదాలు చేసుకుంటూ విద్యార్థుల్ని రెండు వర్గాలుగా ఏర్పాటు చేయటం, గురువుగారు వీరికి సర్ధిచెప్పటం జరిగేది. ఈ వాదం ఇద్దరి మధ్య స్పర్ధ కలిగి విజ్ఞానాభివృద్ధికి తోడ్పడిందేకానీ విరోధిభావానికి దారితీయలేదు. గణేశ నవరాత్రులు భక్తితో జరిపితే విద్యాభివృద్ధి జరుగుతుందని గురువుగారు చెప్పడంతో విద్యార్థులు పోటీపడి శ్రద్ధతో పండుగ చేసేవారు.

తిరుపతి శాస్త్రి మొదటినుండి సంస్కృత గ్రంథాలు పఠించేవాడు కానీ తెలుగు గ్రంథాలను అంతగా పరిశీలించలేదు. వేంకట శాస్త్రి గురువుగారి దగ్గరకొచ్చేసరికే తెలుగులో కొంత కవిత్వం చెప్పటం ప్రారంభించాడు. తిరుపతి శాస్త్రి, వేంకటశాస్త్రి దగ్గర నుండి ఆంధ్రఛ్ఛందో లక్షణాలను నేర్చుకొన్నాడు. అందుకే " నా యొద్ద నిత(డు వితండ వాద పురస్సరముగా( గవితా రహస్యముల నభ్యసించె కానీ, గురుభ్యోనమః అని పుస్తకం పట్టి చదివిన వాడు కాడని" వెంకట శాస్త్రిగారు వ్రాసారు. తిరుపతి శాస్త్రి వెంకటశాస్త్రిని ఎప్పుడూ గురుభావంతో చూసేవాడు.

చర్ల బ్రహ్మయ్య శాస్త్రి గారు శిష్యులతో కలసి వివిధ సంస్థానాలు దర్శిస్తూ ఉండేవారు. ఒకసారి శిష్యుల భోజనం కొరకు ధాన్యం సేకరించడానికి అనేకచోట్ల తిరుగుతూ జల్లిసీమకు వెళ్ళారు. అక్కడ తిరుపతి శాస్త్రి తండ్రి - వెంకటావధాని ఆతిథ్యమిచ్చాడు. ఈ సమయంలోనే వేంకటశాస్త్రికి కాశీ వెళ్ళాలనే సంకల్పం మళ్ళీ చిగురించటంతో గురువుగారికి చెప్పకుండానే నిడమర్రు, గుండుగొలను మొదలగు ప్రాంతాలలో అష్టావధానం చేసి డబ్బు సంపాదించుకొని కాశీకి వెళ్ళి ద్రావిడ సుబ్రమణ్య శాస్త్రుల దగ్గర విద్యాభ్యాసం చేసి మరల బ్రహ్మయ్య శాస్త్రుల దగ్గరకు వచ్చి తిరుపతి శాస్త్రితో కలసి వ్యాకరణం అభ్యసించాడు. అప్పటినుండి ఇద్దరు కలిసి కవిత్వం చెప్పటం ప్రారంభించారు.

" ఇరువురఁగూడి యేరచన యెప్పుడుఁ జేయుదు రొక్కవేళనొ
క్కరొకటి యొక్కరింకొకటి కైకొని చేయుదు రందు హెచ్చుత
గ్గొరులకుఁ గానరాక యది యొక్కరు చేసిన భంగి నుండు నొ
క్కరు రచించిరేనియును గాఁదగుఁ దిర్పతి వేంకటీయమై"

(వేంకటవధాని దివాకర్ల , 1973 పుట 13)

వీరిద్దరు కలిసి రచించిన మొదటి రచన 'ధాతురత్నాకరమనే' సంస్కృత చంపూరచన. తరువాత 'శృంగార శృంగాటకం' అనే వీధి రూపకం రచించారు. గురువుగారు పెట్టే వాదాలలో తిరుపతి శాస్త్రి ప్రతిపక్షం వారిని నోరెత్తకుండా చేసేవారట. అప్పుడు గురువుగారిని కూడా ఇబ్బంది పెట్టేవారని ఆ సమయంలో గురువుగారు తిరుపతి శాస్త్రిని కర్ణాట - సీతారామశాస్త్రితో పోల్చి ప్రశంసించే వారు.

తిరుపతి వేంకట కవులచే కాకినాడలో దురిసేటి శేషగిరిరావుగారు అష్టావధానం ఏర్పాటు చేయించారు. అది పూర్తి అయిన తరువాత బాదం వెంకట రత్నంగారు అనే ధనవంతులు శతావధానం చేయమని కోరితే, ఆ పట్టణంలో ఒకవైపు ఉన్న కొబ్బరి తోటలోకి వెళ్ళి ఆ చెట్లనే పృచ్ఛకులుగా భావించి అవధానం ప్రారంభించారు. ఆ సందర్భంలో

" అవియే కోరిన రీతి నందొకఁడు పద్యంబున్ బదార్థంబుదా
ను విధింపన్ మఱి యొక్కఁడద్ది గొని యందుం బాద యొక్కండసె
ప్పి విరామం బొనరింపఁబై చరణమున్ వేఱొక్కఁడాద్యుండు
మూడవ పాదంబు చతుర్థమింకొకఁడుగా నాపద్యముల్ పూర్తిగాన్
విరచించి వాని నన్నింటిఁ జెఱియొక చరణమ్ముగాఁగ శీఘ్రఫణితిమైఁ
బరిశీలనముగఁ జదివి యపరిమిత సమ్మోద గరిమ భావంబలరన్"

(వేంకటావధాని దివాకర్ల 1973, పుట - 14)

తిరిగి ఇంటికి వచ్చేసరికి కవులు శతావధానమే కాక సహస్రావధానంకూడా ముగించారు. వీరి మొదటి శతావధానం కాకినాడ లోనే చేసారు. తరువాత గురువుల దగ్గరకొచ్చి కవిత్వ రచన, అవధాన చరణం, విద్యాభ్యాసం కొనసాగించారు. ఇక అనేక చోట్ల అష్ట, శతావధానాలు చేసి మంచి పేరు సంపాదించారు. ఒకసారి బందరులో ఆంగ్లభాష వ్యస్తాక్షరిని చూసి అనిబిసెంటు శిష్యుడైన సిడ్నీఎడ్జి చాలా సంతోషించి

వారిని మదరాసులోని అడయారుకు ఆహ్వానించారు. అక్కడ అనిబిసెంటు వీరి అవధానము చూసి "మా దేశంలో ఇటువంటి ప్రతిభలేదు" అని చెప్పి వారికి బహుమతులిచ్చింది.

### 3.4.4 రాజసందర్శనాలు - సత్కారాలు :

తిరుపతి వేంకట కవులు అనేక చోట్ల అవధానాలు, ఆశుకవిత్వ చెప్పి సభలో ప్రజలను ఆనందింప జేసేవారు. వీరు 1895 సంవత్సరంలో గద్వాల సంస్థానాన్ని దర్శించారు, తరువాత నరసాపురం, మొగల్తూరు, పాలకొల్లు, కొణితివాడ, కాకినాడ, పిఠాపురం మొదలగు ప్రాంతాలు దర్శించారు. ఆత్మకూరు సీతారామభూపాలుని కోరికమేరకు శ్రీనివాస విలాసమనే సంస్కృత కావ్యాన్ని తెలుగులోనికి అనువదించారు. ఆత్మకూరు నుండి తిరిగివచ్చేటప్పుడు రంగాపురభూపాలుని దర్శించారు. ఆ కాలంలో కవులు శ్రవణానందం, దేవీభాగవతం, లక్ష్మణపరిణయం కూడా రచించారు. కిర్లంపూడి చినరాయ భూపాలుని దర్శించి అవధానం చేసి సన్మానం పొందారు. పిఠాపురం వెళ్ళి శ్రవణానందం కావ్యాన్ని వాడరేవు వెంకటరత్నంగారికి అంకితమిచ్చారు. అక్కడే ఏలామహాత్మ్యం మొదలు పెట్టారు. ఈ కాలంలోనే పోలవరం జమిందారు శ్రీ కృష్ణారావుగారితో స్నేహం, పరిచయం ఏర్పడింది. వారికోరికమేరకు లైట్ ఆఫ్ ఆసియాని అనువదించటానికి పూనుకున్నారు. వికారి నామ సంవత్సరములో వీరి గురువులు చర్ల బ్రహ్మయగారు మరణించారు. తిరుపతి శాస్త్రిగారు పోలవరం జమీందారు కృష్ణారావుగారి ఆస్థాన కవిగా అంగీకరించారు. 1901 సంవత్సరంలో తిరుపతి శాస్త్రి కాపురాన్ని కాకినాడకు మార్చి, జమీందారు గారి సరస్వతీపత్రిక నడిపించారు.

వేంకటశాస్త్రిగారు 1904 సంవత్సరంలో బందరులోని హిందూ హైస్కూలులో తెలుగు పండితునిగా నియమించబడ్డాడు. వేంకటశాస్త్రి బందరు మారిన తరువాత స్థానిక కవులతో అనేక వివాదాలు తలెత్తాయి. ఆ సమయంలోనే గీరతం, గుంటూరుసీమ అనే వివాద కావ్యాలు వ్రాశారు. బందరులో వేంకటశాస్త్రి వద్ద చదివిన శిష్యులు ఎంతోమంది కవులుగా పేరుపొందారు. వారిలో పింగళి, కాటూరి, విశ్వనాథ సత్యనారాయణ మొదలగువారున్నారు. .

తిరుపతిశాస్త్రి పోలవరం జమీందారుతో కలిసి ఉండటంవలన అనేక రాజకీయ ఉద్యమాలతో ఆయనకు పరిచయం కలిగింది. ఈ కాలంలోనే ఎడ్వర్డు పట్టాభిషేకం నాటకం, విక్టోరియారాణి మరణించినపుడు పద్యాలు వ్రాసారు. పాండవ విజయం, సువర్ణపత్రికామండలి సంస్కృత నాటకం మొదటి భాగం అనువదించారు. తిరుపతి శాస్త్రిగారు తిలక్, ఠాగూర్ గార్లపై ప్రశంసా పద్యాలు వ్రాసి,

వారిని దర్శించారు. 1918 సంవత్సరంలో పోలవరం జమీందారు మరణించడంతో తిరుపతిశాస్త్రిగారు "కృష్ణ నిర్యాయణం" పేరుతో పద్యకావ్యం వ్రాశారు. తిరుపతి శాస్త్రి ఠాగూరు మహాకవి కథలను తెలుగులోకి అనువదించారు. తరువాత చెలికాని లచ్చారావుగారు కొంతకాలం తిరుపతి శాస్త్రిని పోషించారు. లచ్చారావుగారి 'ఆంధ్రభాషా విలాసిని' అనే పత్రికలో ప్రభావతీప్రద్యుమ్నం అనే నాటకం సీరియల్‌గా వచ్చేది అది పూర్తి కాకుండానే తిరుపతి శాస్త్రి మరణించారు, తరువాత వేంకటశాస్త్రిగారు కొనసాగించారు. ఆ సమయంలో వేంకటశాస్త్రి 'దివాకరాస్తమయం' అనే చిన్న గ్రంథాన్ని వ్రాసారు.

" అంతప్రాణమిత్రుఁడైన శ్రీ తిరుపతి
శాస్త్రి స్వర్గమేగె నగము దాన
బుద్ధి బలము దేహము బలంబునుగూడం
దగ్గె దైవ నియతి దాఁట వశమే "

(వేంకటవధాని దివాకర్ల 1973, పుట 25)

అని చింతించినారు. తిరుపతి శాస్త్రి మరణించిన తరువాత వెంకటశాస్త్రి 30 సంవత్సరాలు జీవించారు. తిరుపతి శాస్త్రిగారు అన్నవరం, చల్లపల్లి, మద్రాసు, ముక్త్యాల, బొబ్బిలి, పాలకొల్లు, నూజివీడు, ఏలూరు, రాజమహేంద్రవరం మొదలగు ప్రాంతాలను దర్శించారు. మచిలీపట్నంలో వెంకటశాస్త్రిగారి షష్టిపూర్తి మహోత్సవంలో శిష్యులు పింగళికాటూరి కవులు తమ సౌందరనందన కావ్యాన్ని, శ్రీసర్వాశేషయ్యగారు సుదర్శనోపాఖ్యానాన్ని, శశికళాస్వయంవర కావ్యాలంకితమిచ్చారు. తిరుపతి శాస్త్రి మరణం తరువాత వేంకటశాస్త్రిగారు రచించిన ముఖ్య కావ్యాలు శివలీలలు, పూర్వహరిశ్చంద్ర చరిత్రం, గోదాదేవి, పతివ్రత, శివభక్తి, సుశీల, మల్లేశ్వర విజ్ఞప్తి, పురాణగాథలు, వ్రతకథలు, చెళ్ళపిళ్ళ జయంతి పద్యకృతులు, దివ్యతిరుపతి అనే గేయకావ్యం, క్షమాపణం అనే సంస్కృత కావ్యం మొదలైనవి.

1949 సంవత్సరంలో తిరుపతి శాస్త్రిగారు ప్రభుత్వం వారిచే ప్రథమ ఆస్థాన కవిగా నియమించబడ్డారు. 1950 సంవత్సరం ఫిబ్రవరి 15వ తేది మహాశివరాత్రినాడు పరపదించారు. వేరువేరు ప్రాంతాలలో జన్మించి, విద్య అభ్యసించి, మహాపండితులై, జంటకవులై, శతాధికంలైన కావ్యనాటక గద్యరచనలుచేసి, రాజసందర్శనం చేత అనేక బిరుదులు, సన్మానాలు పొంది ఆధునిక వాఙ్మయంలో యుగ కర్తలుగా గౌరవం పొందారు. వీరి కవిత్వం మధుర ప్రసన్నమైంది. దైవప్రేరితమైంది వీరు కారణజన్ములు.

## 3.4.5. తిరుపతి వేంకట కవుల రచనలు

### 3.4.5.1 కల్పిత కావ్యాలు :

కావ్యం ఒక దర్పణం లాంటిది. కావ్యంలో ఇతివృత్తం ఏదైనా కవి కాలం నాటి సాంఘిక, మానసిక ప్రవృత్తులు కన్పిస్తాయి, వాటిని ఎంత సున్నితంగా చిత్రించగలిగితే కావ్యం అంతమనోహరంగా ఉంటుంది. వాల్మీకి, వ్యాస మహర్షులు వారి రామాయణ, భారతాలలో ఆ కాలంనాటి సాంఘిక, రాజకీయ, నైతిక వ్యాపారాలు చక్కగా చిత్రించారు కాబట్టే ఆ కావ్యాలు ఈ నాటికీ సజీవంగా నిలిచాయి.

తెలుగుసాహిత్యంలో శ్రీనాథుని వరకు ఉన్న కావ్యాలన్నీ సంస్కృత అనువాదాలే, కవి స్వతంత్రించి వ్రాయటానికి అవకాశం తక్కువ కాబట్టి ఆ కాలంనాటి సాంఘిక పరిస్థితులు, ఆచారవ్యవహారాలు చిత్రించటానికి వీలు లేకపోయింది. శ్రీనాథుని తరువాత కావ్యాల్లో కవులు పురాణాలలోని కథలనే కావ్యాలుగా వ్రాసారు కాబట్టి కథల్లో మార్పు కన్పించింది, కానీ కొత్తదనం కన్పించలేదు. దీనికి తోడు కావ్యలక్షణాలు, అలంకారాలు కూడా అడ్డుపడ్డాయి. తెలుగు కావ్యాలలో నూతనత్వం కన్పించలేదు. శ్రీకృష్ణదేవరాయల విష్ణు చిత్తీయంలో వైష్ణవ మతవైషమ్యాలతో క్రొత్తదనాన్ని ప్రతిపాదించాడు. విప్రనారాయణ చరిత్రతో  కావ్యం నూతన మార్గాన్ని పట్టింది. మానవ ప్రవృత్తి చక్కగా చిత్రించింది. 16వ శాతాబ్దం తరువాత కవులలో ప్రతిభ తగ్గి కవులు పాతదారులనే పట్టి రచనలు చేసారు. 19వ శతాబ్ది వచ్చేసరికి దేశం మొత్తం ఆంగ్లభాషామయం అయింది. కవులంటే షేక్స్పియర్, షెల్లీ, మిల్టన్ అన్నట్లుగా ఉండేది. తెలుగు సాహిత్యంలో సాంఘిక కావ్యాల లోటు కన్పించింది ఆ లోపం గుర్తించి రచనలు చేసినవారు తిరుపతి వేంకటకవులు.

#### 3.4.5.1.1 శ్రవణానందం :

ఇది తిరుపతి వేంకటకవులనాటి సంఘజీవితాన్ని ప్రతిబింబింపజేసిన శృంగార ప్రబంధం, 'శ్రవణానందం'. ఇందులో నాయకుడు మధుసూదనుడు, నాయకురాలు బాలామణి. శ్రవణానందం ఐదు ఆశ్వాసాల గ్రంథం. ఐదు వందల ముప్పై ఏడు పద్యాలున్నాయి. ఈ కావ్యాన్ని వాడరేవు వెంకటరత్నం మంత్రిగారికి అంకితమిచ్చారు. ఈ కావ్యం ప్రబంధ పద్ధతిని అనసరించి పురవర్ణనతోనే ప్రారంభించారు.

" కలదొక పట్టణంబు కలకాల మపార సుధాశనంబు చే

నలరు రసజ్ఞయన్నమున కాసలుచేయ ధరాతలమ్ములో

పల జనియించి పాఱుల నెపమ్మున నుండెడి దేవకోటినాఁ

జెలగెఁడు శిష్టకోటికిఁ బ్రసిద్ధ మనంత పురాభిధానమున్ ”

(లక్ష్మీకాంత శాస్త్రి శిష్టా 1963, పుట 53)

ఈ పురవర్ణనలో మేడలు నగరాన్ని వర్ణించకుండా బ్రాహ్మణుల్ని వర్ణించారు. పుర పౌరుల వర్ణన చదవగానే పెద్దన మనుచరిత్రలో “జిహ్వాత్రుప్పుడుల్ల నామెల్‌లెణింగె నీ తుషారాద్రి కతన” అనేపాదం గుర్తుకువస్తుంది. ఆ నగరంలో విశిష్టాద్వైత మతస్థుడు మధుసూదనుడనే సుకవి ఉన్నాడు. అతడు ఉత్తమ విద్యలన్నీ అభ్యసించిన ఒక్కగానొక్క కుమారుడు. ఇతనికి ముందు అసలు ఓనమాలే రావు. ఆటలమీద ఆసక్తితో తిరిగేవాడు. అదృష్టంచేత విచిత్రంగా విద్యావంతుడైనాడు. మహాకవిగా కీర్తి గడించాడు. అతని ప్రతిభగురించి

“ కవిత చెప్పంగ నేర్చుఁ గఱువుదీరఁగ వేయి

గంటాలకైన నిష్కంటకముగఁ

జదువు చెప్పఁగ నేర్చు శబ్ద శాస్త్రాదికం

బది మేలనుచుఁ బండితాళి మెచ్చ

మద మడంపఁగ నేర్చుఁ బదిమంది కవులొక్క

టైదుష్టవాదంబు నందు కొనిన

మాటలాడఁగ నేర్చు మధురమ్ముగా విన్న

వారలెల్లరును నహ్వాయనంగ

బాగు బాగని యనఁ బాటఁ బాడనేర్చు

నతులితంబుగఁ జదరంగ మాడ నేర్చు

వడివడిగా ముత్యముల రీతి వ్రాయనేర్చు

సుందర గుణాఢ్యుఁడమ్మధుసూదనుండు.” (లక్ష్మీకాంత శాస్త్రి శిష్టా 1963, పుట 54)

తిరుపతి వేంకట కవుల కవిత్వం చెప్పగానే నేర్చుకుంటున్నాడు, చదువుచెప్పంగానే నేర్చుకుంటున్నాడని, మాటలు వింటుంటే మధురంగా ఉంటున్నాయనీ మంచి గుణాలకి నిలయం మధుసూధనుడని వర్ణించారు. ఆ కవి నివసించే వీధిలో ఆ నగరంలోనే బాలామణి ఉండేది. ఆమె

గురించి వర్ణిస్తూ.

“ పాడెనా గంధర్వపాట లాధరల వీ

ణా నా నినాదంబు చిన్న తన మూను

ఆడెనా రంభాముఖాప్సరో భామినీ

వర్గమెల్లను దలల్ వంచుకొనును

కూడెనా యక్షేశు కొడుకైన ఋణవిము

క్తికిఁ దగ్గ ధనమిచ్చి తేలలేఁడు

వేడెనా వేదాంత విద్యా విశేషజ్ఞుఁ

డైనను మారుమాటలాడ లేఁడు

అనుచుఁ దనుఁజూచు జనులెల్లి నభినుతింప

సాటి బోటులలో నీటుగోటు గల్గి

వరలె నౌరౌర! భళిర! వహ్వా! వహవ్వ!

మేలు మేల్ రాజధాని యా బాలసాని.” (లక్ష్మీకాంత శాస్త్రి శిష్టా 1963, పుట-55)

ఈ బాలామణి విద్యావంతుడైన మధుసూదనుని వలచింది. అతనితో ఉండే సుఖం గూర్చి వివరించి, వివాహం చేయమని తల్లిని అడిగిన సందర్భంలో

“ సాహిణీ మారుండు చచ్చిపోవుట చూడఁ

గవి వరేణ్యుల కోప కలనఁ గాదె

రాజ కళింగ గంగ్రాజు భిక్షకుఁడౌట

కవి వరేణ్యుల కోపకల నఁ గాదె

పోత నరేంద్రుండు పోలియు సంగతి చూడఁ

గవివరేణ్యుల కోప కలనఁ గాదె

పెద్దపురపు కోట పెద్దమ్మ కిట్లౌట

కవి వరేణ్యుల కోప కలనఁ గాదె

కరుణ కల్గిన నిల్లు బంగార మౌను

కరుణ తప్పిన నడవి యౌ గడియలోన

బ్రహ్మ కొడకైన కవులకు భయ ముఁ జెందు

మన మనఁగ నెంత యమ్మక్క మదిని జూడ " (లక్ష్మీకాంత శాస్త్రి శిష్టా 1963, పుట -55, 56)

అని కుమార్తెకు హితవు బోధించింది. మధుసూధనుడికి, వేశ్యామాతకు సంభాషణ జరుగుతున్న సందర్భంలో కవుల వర్ణన అద్భుతం. బాలామణికి తల్లికి జరిగిన సంభాషణలో కవులు బాలామణిని అద్భుతంగా వర్ణించారు.

" ముంగాల సింగార ముంగారు మేలు బం

గారు రంగారు లంగా ధరించి

దబ్బ కాయలఁ జూచి యబ్బగారని పిల్చు

గబ్బిగుబ్బలఁ గంచు కమ్ము తొడిగి

చందమామ మిటార మొందు మోమున గంగ

సిందుర నామంబు పొందు పఱచి

కలువ రేకుల జాలు గెలువ జాలెడు సోగ

చెలువు కందోయి కజ్జలము దీర్చి

లీల కీల్జడఁ జుట్టి చొల్లెమ్ము వెట్టి

లలిత రుచి గొప్పచున్న బులాకి తోడ

మించి ముసిముసి నగవులు మేల మాడ

విప్రుదరిఁజేరె నప్పు డవ్వేశ్య తనయ" (లక్ష్మీకాంత శాస్త్రి శిష్టా 1963, పుట -57)

ఒక అద్భుతమైన శిల్పాన్ని చెక్కినట్లు కవులు వర్ణించారు. ఇటువంటి వర్ణనలో తిక్కన నేర్పరి. ఇక్కడ అటువంటి వర్ణన కన్పిస్తుంది. ఈ పద్యం చదువుతుంటే నిండు యవ్వనంలో ఉన్న కన్య కళ్ళముందు కదులుతున్నట్లు ఉంటుంది.

ముంగాళ్ళ మీదికి వ్రేలాడే కుచ్చిళ్లతో బంగారు రంగుగల లంగా ధరించి, దబ్బకాయలకు కొంచెం

చిన్నవగు బిగుగుబ్బలమీద తొడిగిన రైక, చంద్రుని వంటి గుండ్రని ముఖం మీద పెట్టిన గంగ సింధురపు బొట్టు. కాటుకతో దిద్దుకున్న వాలుకనులు, ముక్కున బులాకి పొడవాటి, జడచుట్ట, ముసిముసి నవ్వుతో ఆమె వచ్చి

"పైట తొలంగి పాదములపైఁబడ గాజులుమ్రేయ సర్వదే

శాటన పావనంబుగు ధరామరు పాద సరోజయుగ్మమా

బోటి నమస్కరించె నల పుష్పశరాసుఁడు బాణపంక్తి కిన్

లాటము గాక తాగిరట వైచిన చాపమనంగ నత్తరి " (లక్ష్మీకాంత శాస్త్రి శిష్టా 1963, పుట -58)

పైట తొలగి పాదముల మీదపడింది,గాజులు మ్రోగినవి అంటూ రసవంతంగా వర్ణించారు. తిరుపతి కవుల వర్ణనల్లో అన్నీ మానవానుభవంలో ఉన్న విషయాలు కన్పిస్తాయి.

"అత్తతోఁ బోరాటమంది పోయిన యట్టి

జామాత తను తాన సఖ్యపడియె

భార్యతోడ విరోధ పడిపోయిన మగండు

మగుడ భార్యను బ్రతిమాలు కొనియె

సన్యసించుటకు నిశ్చయ మందిన విరాగి

రాగాంధుడై తన రమణిఁ గవిసెఁ

గార్యార్థియై దూర గతుఁడైన సంసారి

దత్తరమ్మున నూరి దారిపట్టె

బ్రహ్మచారులు పెండ్లి కై పాట్లు పడిరి

వేశ్య మాతల తోడను విగ్రహించి

నట్టి విటు లెల్ల నద్దాని ననుగురించి

రహహ! యేమన నవ్వసంతాగమమున" (లక్ష్మీకాంత శాస్త్రి శిష్టా 1963, పుట -58)

అంటూ వసంతాన్ని అద్భుతంగా వర్ణించారు. అలాగే వేసవి వర్ణనలో కూడా భిన్న పద్ధతిని అనుసరించారు. ఆ పద్యాలు చదువుతుంటే ఆనందం, చక్కని హాస్యం విలాసంగా, శృంగారసరం అంతర్గతంగా కన్పిస్తాయి.

ప్రాచీన కావ్యాల్లాగ శ్లేషలు రసపుష్టికి అడ్డం పడవు.

పెండ్లిళ్ళు ఇతర శుభకార్యాలలో వేశ్యల ఆటపాటలు ప్రదర్శించటం ఆ కాలంలో గొప్పగా భావిస్తుండేవారు. మధుసూదనుని దగ్గర చుట్టాల ఇంట్లో పెళ్ళికి బాలామణి వచ్చినపుడు వారి కలయికను అద్భుతంగా వర్ణించారు.

ఈ కావ్యంలో బూతుల బుంగ, ముండల ముఠాకోరు, గాడిదపిల్ల కోమలము, జూటా మాటలు, శ్రీరంగనీతులు, బెట్టుసరి, మాయలమారి ముండలు, బుట్టపెట్టు, చుక్కెదురు, కైసరుబొజ్జ, బూడిదె బుస్స, చచ్చినచావు, సోలెడి పద్యాలు మొదలైనవి ప్రజల్లో వాడుకలో ఉన్న దేశీయపదాలు సందర్భానుసారంగా, రసానుగుణంగా పొందుపరిచి పద్యాలువ్రాసారు. ఈ కావ్యంలో అనేక సామెతలను కూడా సందర్భానుసారంగావ్రాశారు. లోకాన్నిమూసే మూకుడున్నదా! నిప్పున కంటునే చెదలు, దాసరి తప్పు దండముతోసరి, అందనిమావిపండు, మాటకు మాట తెగులు నీటికి నాచు తెగులు, రంకొక్కటి నూరు నోములను మొక్కంజాలు, తిన్నమ్మకు తిన్నంతయుఁ కన్నమ్మకు కన్నంత, రంకు సాగినఁ బెండ్లింకేల, గతిలేనమ్మకు గంజియే పానకం, వలపుసానికి బలుపు దెబ్బ, దంపినమ్మకు బొక్కినదే కూలి మొదలైన చాలా ఉన్నాయి. ఈ విధంగా 'శ్రవణానందం' వీరికి మంచిపేరు తెచ్చినది.

**3.4.5.1.2 పాణి గ్రహీత :**

పాణి గ్రహీత కావ్యాన్ని శ్రీ పుచ్చా సీతారామయ్యగారి కోరికమేరకు రచించి వారికే అంకితమిచ్చారు. విటులకు బుద్ధివచ్చేలాగ, వేశ్యలకు తలవంపు తెచ్చే విధంగా సులభమైన శైలిలో వ్రాయమని కోరినట్లు తెలుస్తుంది. ఈ కావ్యంలో నాయకురాలు జలజాక్షి, నాయకుడు విటుడు. ఈ కావ్యంలో ప్రధానరసం శృంగారాభాసం, హాస్యం. ఇందులో భాషా సౌలభ్యం కోసం కవులు ఆంగ్ల భాష వాడారు.

" ఏ కలెక్టరుకు లేదింత వర్కను భంగి
నుత్తరమ్ముల బ్రత్యుత్తరములు
ఏ డాక్టరుకును లేదీ యల్లడి యన్న
చందాన నిలుగాచు సారటులను
ఏ జనానాకు లేదే చందమను భంగి

నూడిగ మ్మొనరించి చేడియలును

ఏ దేవతలకు లేవిక్కాన్కలను రేవ

ఫలపుష్పముఖవస్తు పటలములను

దన కొలమ్మునఁ బొడమిన మనుజు నొకనిఁ

గట్టుకొని కాఁపురము సేయు కలికి కేట్లు

గలుల నేర్చునుసానియై వలచి వలపు

గలుగఁ జేసెడి కలికి మిన్నలకుఁ దక్క "(లక్ష్మీకాంత శాస్త్రి శిష్టా 1963, పుట -72)

అనివేశ్య తల్లి ఒక విటుడితో అంది. ఇక్కడ కలెక్టరు, వర్కు, డాక్టరు, సారటు, జనానా మొదలగు పదాలు హాస్యానికి జీవం పోస్తున్నాయి. ఏ పదాలు ఎక్కడ ఎలా వాడాలో తిరుపతి కవులకు తెలుసు. ధనవంతులు, ఉన్నత ఉద్యోగులు, నడివయసులో ఉన్నవారు మనసాంప్రదాయాలు ప్రక్కనపెట్టి త్రాగుబోతులై వేశ్యలతో తిరిగే కూమారుని ఒక తల్లి చీవాట్లు పెట్టిన సందర్భంలో ఇలా వర్ణించారు.

" అన్నా! వైనట బ్రాందియంట విసికేయంటక్కటా నీకునీ

విన్నాణం బెటులబ్బెరా ద్విజకులా విర్భూతియుం బానమున్

మున్నెచ్చోవినలేదు నీదు తలనే మున్గెను మహాపాపము

చ్ఛిన్నంబయ్యెఁ గులమ్ము నీకతన ఛీ! ఛీ! గోత్ర విద్వంసకా!"

(లక్ష్మీకాంత శాస్త్రి శిష్టా 1963, పుట 73)

ఇలా ప్రవర్తించటం నాగరికత అని ఆ కాలంలో చాలామంది అనుకునేవారు. వారి ప్రాణాలు సంపదలు పడుపు కత్తెల పరం చేసారు. ఇటువంటి వారిలో పరివర్తనం కొరకు కవులు ఈ కావ్యం వ్రాశారు. ఈ కావ్య రచనలో క్రొత్తపద్ధతి జనసామాన్యంలో బాగా ఆదరణ పొందింది.

## 3.4.5.2 పౌరాణిక కావ్యాలు

### 3.4.5.2.1 లక్షణా పరిణయం :

తాటికొండ సంస్థానాధీశునితో తిరుపతి వేంకట కవులకు పరిచయం ఏర్పడినది. ఒకసారి సంస్థానాధిపతి రామరెడ్డిగారు మాటవరసకు లక్షణాపరిణయం రచించండి అని అడిగారట, వేంకట

శాస్త్రిగారు వారి ఇష్టానికి అనుగుణంగా లక్షణా పరిణయకావ్యం వ్రాసి వారిని కృతిపతిని చేశారు. ఈ కావ్యం మూడువందల ఇరవై పద్యాలతో మూడు ఆశ్వాసాల కావ్యం. ఈ కథకు భాగవతం మూలం. బృహత్సేనునికి 'లక్షణ' అనే కుమార్తె ఉంది. ఆమె పెరిగి పెద్దదై "మన్మథుని బాణంలాగ వున్న" యౌవన సౌందర్యాన్ని కవులు వర్ణించారు.

" జాఱు ముడివైనఁ గటిపైఁ బచారుఁ సేయు
జడ ఘటించిన మడమలఁ దొడరి యాడుఁ
గొప్పల వెట్టినఁ దలకన్నఁ గొప్ప గాంచుఁ
జొల్లె మిడు టొప్పదే యట్టి సుదతి కురులు"

ఆమె పొడవాటి కురుల్ని

" పరి వేషమ్ములు గట్టిపూగ శకలప్రాయంబులై యంత బం
గరు గోలీల నతిక్రమించి లికుబాకారామ్ములై పిమ్మటన్
సరసీజమ్ముల మీరి గట్టిపడి విన్నాణంపుఁ బల్కుప్పలై
పరిమాణింప నశక్యమై యెసఁగె నప్పద్మాక్షి వక్షోజముల్ "

(లక్ష్మీకాంత శాస్త్రి శిష్టా 1963, పుట 83)

ఈ పద్యంలో ఒక్కపదం కూడా వ్యర్థం కాకుండా వర్ణించారు. వారి ఉహాశక్తికి ఈ పద్యం నిదర్శనం. బృహత్సేనుడు, త్రిలోక సంచారియైన నారదుని తన కుమార్తెకు తగిన వరుని తెల్పమని అడిగాడు. నారదుడు శ్రీ కృష్ణుడు ఈమెకు తగిన భర్త అని వివరించాడు. శ్రీకృష్ణుని ఎలా వస్తాడు అని ప్రశ్నిస్తే నారదుడు ఉపాయం చెప్పాడు. ఇది కాళిదాసు కుమారసంభంలోని సంగతిని గుర్తుకు తెస్తుంది.

ద్వితీయాశ్వాసంలో సాయంకాల వర్ణన అద్భుతంగా కవులు వర్ణించారు.

" పశ్చిమాచలమునఁ గాంతి పరిఢవిల్లెఁ
గాని తూరుపుఁగొండ రిక్త దశ నందె
నొకఁడు చెడిపోవు పైఁగాని యొకఁడు బాగు
పడుట లేదని జనులాడు పలుక నిజము "(లక్ష్మీకాంత శాస్త్రి శిష్టా 1963, పుట 86)

కొంతసేపటికి ప్రసవించనున్న చంద్రుని తన గర్భంలో తూర్పుదిక్కు ధరించినట్లు వ్యంగ్యంగా చెప్పారు. అందుకనే వెలవెల పోతుందని చక్కగా వర్ణించారు. కాబోయే చంద్రోదయాన్ని సూచించారు. చంద్రుడు ఉదయించి విజృంభించిన తరువాత లక్షణకు మన్మథ తాపం అధికమైనట్లు తరువాతి పద్యాలలో అందంగా వర్ణించారు. ఇలా కావ్యంలో రకరకాల వర్ణనలతో శృంగార రసం పండించారు.

### 3.4.5.2.2 ఏలామహాత్మ్యం :

ఈ కావ్యాన్ని 358 పద్యాలతో రచించి దీనిని వీరవరం మఠాధిపతి తోట సర్వారాయునికి అంకిత మిచ్చారు. దీనిలో సూతుడు, శౌనకాది మహా మునులకు కథ చెప్పటతో ప్రారంభమౌతుంది. కిమ్మార్దుడనే రాక్షసుడు వేగి దండకారుణ్యంలో ఒంటి కాలిమీద నిలబడి శివుని కొరకు తపస్సు చేయగా, శివుడు ప్రత్యక్షమౌతాడు. ఆ సందర్భంలో కవులు శివుని అద్భుతంగా వర్ణించారు.

“ తలమీది గంగ కడలి రాచ పసిబిడ్డ
యగు చందురుని ముద్దులాడుచుండ఼
జేతిలో఼ దనరారు జింక కొమ్ములు తూగి
జీరాడు జడలలో఼ జిక్కు వడ఼గ
బులితోలు పై వ్రేలు పుక్క దండల చాలు
చిలువ రా తలల మణులను నొరయ఼
గందోయి఼ దొర఼గెడు కరుణామృతపు వెల్లి
మిసిమినా఼ దెల్లని మేను మెరయ఼
గొండరాచూలి తనకొక దండ కా఼గ
గిబ్బ తత్తడిపై నెక్కి కెలన నడచు
భృంతో఼ గొన్ని ముచ్చట తెంచి కొనుచు
నసుర మ్రోలకు఼ బ్రత్యక్షమయ్యె శివుడు ” (లక్ష్మీకాంత శాస్త్రి శిష్టా 1963, పుట 92)

ఈ పద్యంలో గంగచాటున చంద్రరేఖ ఉంది అనటానికి, గంగ చంద్రుని ముద్దులాడుతుంది అని వర్ణించారు. ఇది ఎంతవరకు సమంజసం ? అని ఆలోచిస్తే గంగ సముద్రునికి ఇల్లాలు. చంద్రుడు కడలికి తనయుడు, తల్లి కుమారుణ్ణి ముద్దుపెట్టుకోవడం సమజసమే కానీ పెద్దవాడైన కుమారుణ్ణి ముద్దు

పెట్టుకోదు. కాబట్టే బాలచంద్రుడని వర్ణించారు. ఇలా కావ్యంలో ప్రతివాక్యం వెనుక చక్కని ఆలోచనలు ఉన్నాయి. గౌతమముని ఆశ్రమాన్ని వర్ణిస్తూ ఏలానదీ తీరంలో ఉన్న కోటిలింగాలు, అమృతపుత్రం, ఉ లిమేశ్వరం, తిరుపతి, పిఠాపురం, మొదలగు క్షేత్రాల మహిమలు చక్కగా వర్ణించారు. తిరుపతి వేంకట కవుల రచనలలో ఒక కావ్యంలోని వర్ణనలు మరోకావ్యంలో కన్పించవు. కథలను బట్టి సందర్భాన్ని బట్టి కాలపరిస్థితులను బట్టి మారుతుంది.

### 3.4.5.2.3 అనువాద కావ్యాలు :

తిరుపతి వేంకట కవులు కావ్య అనువాదాల విషయంలో పూర్వ కవుల పద్ధతులనే పాటించారు.

#### 3.4.5.2.3.1 శ్రీనివాస విలాసము :

దీనిలో ఇతివృత్తం సీతారామ భూపాలుని కులదైవమైన కుర్మతి గిరివల్లభుని ఉత్సవ వర్ణన. ఈ కావ్యమంతా శబ్దాలంకారాలతో, భావకల్పనలతో, సుదీర్ఘమైన సమాసాలతో వ్రాశారు. స్వతంత్ర్య కావ్య రచన అంటే అనువదించటం చాలా కష్టం. అందులో రసప్రధాన కావ్యాలను అనువదిస్తే సరసమతుల మన్నన పొందవచ్చు. శబ్ద ప్రధానమైన ప్రబంధలను అనువదించి జనాదరణ పొందటం కష్టం.

శ్రీనివాసవిలాసం మొదటి ఆశ్వాసంలో కుర్మతిగిరి వర్ణన, విష్ణుమూర్తివర్ణన, వర్షఋతువర్ణన మొదలైనవి ఉన్నాయి. ద్వితీయాశ్వాసం శరదృతువర్ణనతో ప్రారంభమై శ్రీహరి సర్వసేనాని అగు విష్వక్సేనుడు భక్త జనులను హెచ్చరించటం ఇందులో వర్ణించబడ్డాయి. తృతీయాశ్వాసంలో గిరికందనంలో నివసించే శ్రీమహావిష్ణువు ప్రొద్దున బంగారు చవికె ఎక్కి శిఖరం వరకు వెళ్ళుట, భక్తజనుల సేవలు స్వీకరించి, సాయంకాలం గుహకు రావటం, ఈ సందర్భంలో సూర్యోదయం, సూర్యాస్తమయం, చంద్రోదయాలు, చక్ర, ఛత్ర, చామర దీపికలు అనేకరకాలుగా వర్ణించారు. చతర్థాశ్వాసంలో ఉత్సవం చూడటానికి వచ్చిన బ్రాహ్మణులకు సంభావనలు ఇవ్వటం, అక్కడమూగిన జనసమ్మర్ధనం గురించి కొంతహాస్యం జోడించి వర్ణించారు. చివరి రోజు ఉత్సవం పంచమాశ్వాసంలో వర్ణించబడింది. ఈ విధంగా శ్రీనివాస విలాస కావ్యం అనువదించి ఆత్మకూరు ప్రభువు సీతారామ భూపతికి తిరుపతి కవులు అంకితమిచ్చారు. ఈ కావ్యం తిరుపతి కవుల శ్రవణానందం తరువాత మంచి కీర్తి తెచ్చిపెట్టిన కావ్యం.

**3.4.5.2.3.2 బుద్ధచరిత్రము :**

బుద్ధ చరిత్రను అనువదించడానికి కారణం పోలవరం జమిందారు శ్రీ కొచ్చర్లకోట వెంకట కృష్ణారావుగారు తిరుపతి కవులను ఆర్నాల్డు లైట్ ఆఫ్ ఆసియాను అనువదించమని కోరితే అనువదించారు. కృష్ణారావుగారు ఆర్వేల నియోగి బ్రాహ్మణులు, తిరుపతి శాస్త్రిగారు ఈయన ఆస్థానంలో చాలాకాలం కవిగా ఉన్నారు. తిరుపతి వెంకటకవులు ఆర్నాల్డు కావ్యంతో పాటు, కనిష్కుని ఆస్థానకవి అయిన అశ్వఘోషుని బుద్ధచరిత్రను కూడా దృష్టిలో పెట్టుకొని అనువదించారు. బుద్ధ చరిత్రలో ఇతివృత్తం ప్రాచీనమైనది. దానికి అనుగుణంగా ప్రాచీన కావ్యపద్ధతిని అనుసరించి కపిలవస్తు పురవర్ణనతో కథ ప్రారంభించారు.

" వీటఁ బొడవయి చదలంటుకోటగోడ
హరిపదము ముట్టెనన్నను నగును గాని
కడలి వలె లోతు గల్గు నగడ్త కూడ
హరి పదము ముట్టెననుట మహాద్భుతంబు
. . . . . (తిరుపతి వేంకట కవులు 1956, పుట 14)

కవులు బుద్ధ చరిత్రను కవులు మొదట కర్మ ప్రభోదాత్మకంగా,తరువాత మోక్ష సాధనలో జ్ఞానాన్ని బోధించే గ్రంథంగా కవులు తీర్చిదిద్దారు.

**3.4.5.2.3.3 దేవీ భాగవతం :**

దేవీభాగవత పురాణాన్ని అనువదించి గురువులైన చర్ల బ్రహ్మయ శాస్త్రిగారికి అంకితమిచ్చారు. దీనిలో 12 స్కందాలున్నాయి. ఈ పురాణాన్ని తిరుపతి వేంకట కవులతోపాటు నిశ్శంకుల కృష్ణమూర్తిగారు, ఆకొండ రామమూర్తిగారు, వెంకటశాస్త్రి పిన తండ్రి కుమారుడు చినవెంకట శాస్త్రిగారు కూడా అనువదించినట్లు పీఠికలో వ్రాశారు. దేవీ భాగవతాన్ని అంతకు పూర్వమే త్రిపురాన తమ్మనగారు, పాపయారాద్యులు, దాసు శ్రీరాములుగారు అనువదించారు. ఈ కావ్యాను వాదంలో తిరుపతి కవులు తిక్కన చూపిన దారిలో ప్రయాణించి కథకు అనుగుణంగా ఒక్కొక్క చోట పెంచి, మరోచోట తగ్గించి, అనవసర వర్ణనలు తీసివేసి దీనిని రసవంతంగా రమణీయ ఆకృతి కలదానినిగా చేసారు. అశ్వినులు సుకన్యను కలుసుకొన్నపుడు, ఆమె అంద చందాలకు ఆశ్చర్యపోయారు.

" ఒక్కింత నిలువు మోజల

ముక్క చ ! అశ్వినుల మేము మోదమ్మునని

న్నొకటి యడిగెద మిక్కడ

కెక్కతమున వచ్చి తేడ కేగెదు చెపుమా?

స్తుతి కాదు నీకు నెవ్వఁడు

పతి ? జనకుండెవఁడు? (లక్ష్మీకాంత శాస్త్రి శిష్టా 1963, పుట 125)

అని నిగూఢ ప్రణయంతో ప్రశ్నించారు. తరువాత చ్యవనుని మీద ప్రేమను సుకన్యవ్యక్తం చేసింది. పూర్వ కవుల వర్ణలలో సుకన్య పాత్రలో ఉన్నదోషాలను అధిగమించి కవులు ఆ పాత్రను చక్కగా తీర్చిదిద్దారు. సుకన్య పాత్ర భావగాంభీర్యతను జతచేసి రసవంతంగా ఒక చిన్నకావ్యంలాగా, నాటక రచనను సంభాషణతో మనోరంజకంగా తేట తెలుగు పదాలతో అనువదించారు.

## 3.4.5.4 వివాద కావ్యాలు :

తిరుపతి వేంకట కవులు రాజుల మన్ననలు పొందుచూ, ప్రజల ఆదరాభిమానాలతో దేశమంతా తిరిగారు. ఏన్గులెక్కారు, ఎన్నోబిరుదులు పొందారు, గండపెండేరాలు తొడిగించుకున్నారు, ఎన్నో పతకాలు ధరించారు. తెలుగు సరస్వతి కీర్తి దిగంతాలవరకు వ్యాపింపజేసి, విజయ శంఖారావాలు పూరించి, తెలుగు సరస్వతిని బంగారు పల్లకిలో ఊరూరా ఊరేగించారు. తిరుపతి కవులను ఎదురించిన వారిపై కూడా విజయం సాధించారు. ఆ విజయాల్ని గ్రంథస్తం చేశారు అవే వివాదకావ్యాలు.

### 3.4.5.4.1 గీరతం :

భారతానికి నిందార్థం గీరతం అని అంటారు. గీ అంటే మాట, రతాః అంటే ఆసక్తి, అంటే మాటలందు ఆసక్తి కలవారని అర్థం. రామకృష్ణ కవులు కవిత అనే మాసపత్రికలో తిరుపతి వేకంట కవుల గ్రంథాల్ని విమర్శించారు. అందుకు వ్రాసిన కావ్యం గీరతం. రామకృష్ణ కవులలో మొదటివారు - ఓలేటి వేంకట రామశాస్త్రిగారు, రెండవవారు వేదుల రామకృష్ణ శాస్త్రిగారు. ఈ జంట కవులు మేనత్త, మేనమామ బిడ్డలు. వేంకటరామశాస్త్రిగారు సిద్ధాంత కౌముది, స్త్రీ ప్రత్యయం చెళ్ళపిళ్ళ వేంకట శాస్త్రిగారి దగ్గర చదువుకొన్నారు. రామకృష్ణశాస్త్రిగారు కూడా తిరుపతి కవుల దగ్గర కొంతకాలం చదువుకున్నట్లుగా తిరుపతి కవుల దగ్గరే వీరు అవధాన విద్య నేర్చుకున్నారు. రామకృష్ణకవులు పిఠాపురం సంస్థానాధిపతులు

శ్రీరావు వెంకట కుమార మహీపతి సూర్యరాయేంద్రుల ఆస్థాన కవులుగా స్థానం సంపాదించారు. వీరికవిత అనే పత్రికలో వచ్చిన విమర్శమూలంగా తిరుపతి శాస్త్రిగారు శిష్యభావంతో గద్దించారు. దానికి సమాధానంగా కాకికోకిల అనే వ్యాసం రామకృష్ణకవులు వ్రాశారు. స్పర్థలు ఏర్పడ్డాయి. మంటలు చెలరేగి గీరతం బయటపడింది.

గీరతంలో నాలుగు భాగాలున్నాయి. అధిక ప్రసంగదమనం 15 పద్యాలు, గురుదక్షిణ 10 పద్యాలు, విగ్రహారాధన 2 పద్యాలు, లోకాభిరామాయణము 2 పద్యాలు మొత్తం 27పద్యాల కావ్యం గీరతం. ఈ కావ్యంలో ప్రతిపద్యం చదవగానే వారివారి వివాదాలు జనసామాన్యానికి సులువుగా అర్థం కావాలనే తలంపుతో వ్రాసారు. రామకృష్ణ కవుల్ని తిరుపతి కవులు కయ్యానికి ఆహ్వానించారు. రామకృష్ణ కవులమీద కోపావేశం గీరతంలో ప్రతి పద్యంలో కన్పిస్తుంది. తిరుపతి కవులలో ఒకమంచి గుణమున్నదని శత్రువుల్లోకూడా సుగుణాలుంటే వాటిని ప్రసంశిస్తారు. రామకృష్ణ కవులు చక్కని కవితాధార కలవారని తిరుపతి కవులు గుర్తించారు.

“ కల్లు ద్రావుదు రొక్కొ కలఁడల్ల బలరాముఁ
డని యెంచి యెవ్వరే నలఘు మతులు
జూద మాడుదు రొక్కొ సూరులేరేని ధ
ర్మాత్మ జాతండు దృష్టాంత మనుచు
తల్లిఁపంపు దురొక్కొ తగవేది యెనరేని
పరుశు రాముండన్న వాఁడటంచు
కుక్క మాంసము తిందు రొక్కొ విశ్వామిత్ర
ముని మౌళి యున్నవాఁడని తలంచి
ఉత్తమ గుణంబు నేర్చుకో నొప్పుఁగాని
యధమ గుణమున కకట ! దృష్టాంతమేల
కోకిలముగాఁగ జక్కని గొంతు మలయుఁ
గాని కృతమును మఱచుటగాదు సూవె ” (లక్ష్మీకాంత శాస్త్రి శిష్టా 1963, పుట 143)

అని రామకృష్ణులను మందలించారు. ఇలా అవకాశమున్న చోటల్లా చక్కగా సున్నితంగా కుమారా, పుత్రకా

అంటూ కూడా మందలించారు. చివరికి రామకృష్ణ కవులు పశ్చాతాప పడ్డారు. తిరుపతి కవులు మన్నించి ఊరుకున్నారు. గీరతం ముగిసింది.

### 3.4.5.4.2 : గుంటూరు సీమ :

కొప్పరపు కవులు సోదరకవులు. గంటకు రెండువందల పద్యాలు పైన చెప్పగల సమర్థులు. ఆశుధారా కవిత్వంలో తిరుపతి కవులను మించినవారు కొప్పరపు కవులని ఆ కాలంలో ప్రచారంలో ఉంది. కొప్పరపు కవులు నియోగి బ్రాహ్మణులు. ఆశుధారా కవిత్వంలో గ్రామాలు, నగరాలు సంచరించుచు, శత,అష్టావధానాలలో కూడా వేలు పెట్టారు. అందుచేత కొప్పరపు కవులు తిరుపతి కవుల మీద దూకుడుగా ప్రవర్తించారు. వివాదం మొదలైనది. చివరికిది రానురాను నియోగి, వైదిక కక్షలుగా పరిణమించాయి.

“ మామ యు నల్లుడే వెనుక మాటకు నత్తయుఁ గోడలే యటుల్
భూమియు నియోగు లెల్లరును బూర్వము వైదికులయ్యు నెందుకీ
సాములు సాముచేసెద రసత్యము నూఁతగ నూని వైదిక
స్వాముల మీఁద నేడది విచారణ సేయఁగదమ్మ శాంకరీ!

(లక్ష్మీకాంత శాస్త్రి శిష్టా 1963, పుట 148)

అంటూ గుంటూరు సీమ కావ్యం ప్రారంభించారు. వీరి వివాదానికి ప్రధాన రంగం గుంటూరు, అక్కడ జరిగిన విశేషాలు ఈ గ్రంథంలో వర్ణించారు. వీరి వివాదం ముదిరి పత్రికల్లో ఉత్తరాలు వ్రాసుకొనేవరకూ వచ్చింది. పాకం ముదిరి ఆవేశంతో పద్యాలు వ్రాశారు. ఈ కావ్యంలో ఏ పద్యం చూసినా ఆవేశం అల్లుకొని, ఆగ్రహమంతర్భాగమైంది.

### 3.4.5.4.3 శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రిగారితో సంవాదం :

శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రిగారు భాష్యాంతం, వ్యాకరణ శాస్త్రం క్షుణ్ణంగా చదువుకున్న పండితులు. యజ్ఞయాగ క్రతువులు,కర్మలు చేయించగల సమర్థులు. అష్టావధానాలు చేయగలవారు, ఆశువుగా కవిత్వం చెప్పగలరు. వీరు వెంకట శాస్త్రిగారి గురువులు. కృష్ణమూర్తిశాస్త్రిగారు ఉభయభాషల్లో అనర్గళంగా కావ్యాలు రచించగలరు. శతాధిక గ్రంథకర్త, ప్రభుత్వంవారు వీరిని మహామహోపాధ్యాయ బిరుదుతో సత్కరించారు. విద్వత్‌కవి వేంకట శాస్త్రిగారి తరువాత ఆంధ్రరాష్ట్రానికి ఆస్థానకవి. తిరుపతి వేంకట కవులకు సమానమైన ప్రతిభకలిగిన కవి. కానీ తిరుపతి కవులకున్న సాధన కృష్ణమూర్తిశాస్త్రిగారికి లేదు. కొంచెం కోపమెక్కువ,

తొందరపాటు గుణం కలవారు. వారి కవిత్వంలో నూతనత్వం ఉండదు. ఏకారణంచేతనోకానీ గురుశిష్యులకు వైరం మొదలైంది. శ్రీపాదవారు తిరుపతి కవుల బొబ్బిలి పట్టాభిషేక గ్రంథంలో తప్పులు పట్టుకున్నారు. దానికి సమాధానంగా జయంతి అనే గ్రంథాన్ని కవులు ప్రకటించారు. జయంతి గ్రంథపీఠికలో వేంకటశాస్త్రిగారికి శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రి మీద గౌరవం, భక్తి ఉందని తెలుస్తుంది. గురుశిష్యుల సంవాదం వెంకట శాస్త్రిగారు మరణించేవరకు కొనసాగింది. ఈ వార్త విని శ్రీపాదవారు గంటలతరబడి కన్నీరుకార్చి, నాలుగు రోజుల వరకు అన్నం తినలేదట, నిద్రలోకూడా వేంకటశాస్త్రినే కలవరించారట, ఈ విధంగా గురుశిష్యుల సంవాదం పూర్తయ్యింది.

## 3.4.5.5 లఘు కావ్యాలు :

తిరుపతి వేంకట కవులు వేంకటగిరి, విజయనగరం, గద్వాల, మొగల్లూరు, చిత్రాడ మొదలైన వివిధ సంస్థానాలకు వెళ్ళినపుడు ఎదురైన చిన్న చిన్న సంఘటనల్ని లఘుకావ్యాలుగా వ్రాశారు వాటిని సందర్శించి వారి ఆస్థాన కవులచేతనే దండంపెట్టించుకొని విజయపతాకాలు ఎగురవేసారు.

### 3.4.5.5.1 శనిగ్రహం :

కవులు ఆత్మకూరు సందర్శించినపుడు ఆ సంస్థానాధిపతి సీతారామభూపతి ఆయన విద్యాపోషకుడు, కవితాప్రియుడు, కళారాధకుడు, కవులను పండితుల్ని పోషిస్తూ ఉండేవారు. వీరి ఆస్థానంలో ధర్మాధికారిగా ఒక వైష్ణవ పండితుండేవాడు. తిరుపతి వేంకట కవులు ఆత్మకూరు సంస్థానం వెళ్ళినప్పుడు ధర్మాధికారి కవుల్ని పరీక్షించాల్సి వచ్చింది. కవులు చక్కగా పూరణలు చెప్తున్నా రంధ్రాన్వేషణ చేసి ప్రయోజనం లేదని రాజుగారితో చెప్పాడు, కానీ తిరుపతి వేంకట కవులు వారి పనిని నెరవేర్చుకొని వెళ్ళారు. ఆ సందర్భంలో ధర్మాధికారిని పరోక్షంగా నిందిస్తూ వ్రాయబడినదే ఈ శనిగ్రహం.

ఇది ఇరవై ఏడు పద్యాలలో చెప్పబడిన లఘు కావ్యం, అయినా దీనికున్న ప్రచారం మాత్రం ఎక్కువే. ఈ పద్యాల అందచందాలు చమత్కారాలతో అద్భుతంగా వ్రాశారు. ఈ రచన పేరులోనే నింద ఉంది. శని గ్రహం నీచగ్రహం ఎంత జాతకుడినైనా నాశనం చేస్తుంది. ఆ ధర్మాధికారి చేసినపని అటువంటిదే, ధర్మాధికారిని పుట్టుపూర్వోత్తరాలతో తూర్పరబట్టారు. తిట్టినా నేర్పుగా తిట్టడంలో తిరుపతికవులకు ఎవరూ సాటిరారు. ఉదాహరణకు " ధరణీ కాయకుడు "డుత్తముఁడ" నిన్ ధర్మాధికారమ్మునం" . . . . ఇలా చక్కని పదాలతో నిందిస్తూ వ్రాసిన లఘుకావ్యం.

**3.4.5.5.2 బిడాలోపాఖ్యానం :**

ఇది 47 పద్యాలతో వ్రాసిన లఘుకావ్యం. ఇందులో చక్కని హాస్యం పండించారు. ఈ రచనలో బిడాలములు, రామకృష్ణ కవులు ; తిరుపతి కవుల రచనల్ని రామకృష్ణ కవులు విమర్శించినపుడు వచ్చిన వివాదం మూలంగా రచించారు. ఇందులో పులులు - తిరుపతి కవులు, సింహము - చర్లబ్రహ్మయ్య శాస్త్రిగారు.

" కలదొక్క పెద్దపులి తి

ర్మల గుహలో వేంకటేశ్వర దయాధిగతో

జ్వల పౌరుష భరితము మెక

ముల దొరయునఁగ వన రాజ్యముం బాలించున్ " (లక్ష్మీకాంత శాస్త్రి శిష్టా 1963, పుట 179)

అని కథ ప్రారంభించారు. ఈ పులి వెంకట శాస్త్రిగారు. తరువాత " చాలా విధంబుల దాని పోలగల్గిన అంటూ వర్ణించిన మరో పులి - తిరుపతి శాస్త్రి. అక్కడక్కడ చక్కని హాస్యంతో రామకృష్ణ కవులను నిందిస్తూ చక్కని శైలిలో వ్రాసిన నిందా లఘుకావ్యం ఈ బిడాలోపాఖ్యానం. ఇది ఇంగ్లీషు సాహిత్యంలోని సెటైర్ ప్రక్రియకు చెందింది.

**3.4.5.5.3 గ్రామ సింహము :**

ఈ కథకు భారతంలోని శాంతిపర్వ తృతీయాశ్వాసం మూలం. దీనిని కవులు చక్కగా మలుచుకొని రచించారు. కుక్క విశ్వాసం గల జంతువు. ఒక ఋషి దానిని అన్ని విధాల రక్షిస్తూ దానిని అభివృద్ధిలోకి తెచ్చి దానిని గ్రామానికి సింహంగా చేసాడు. కుక్క గ్రామానికి సింహమయ్యే సరికి అది తనని ఈ స్థితికి తెచ్చిన ఋషినే చంపాలని చూసింది. దానిని తెలుసుకని ఋషి మరలా కుక్కగా మార్చాడు కథలో చక్కని నిందా పద్యాలతో కవులు రామకృష్ణ కవుల్ని లక్ష్యంగా చేసుకొని వ్రాశారు.

## 3.4.5.6 నాటకాలు :

**3.4.5.6.1 ప్రభావతీ ప్రద్యుమ్నము :**

పింగళిసూరన రచించిన ప్రభావతీ ప్రద్యుమ్న కావ్యాన్ని తిరుపతి కవులు నాటకంగా వ్రాసారు. దీనిలో ఐదు అంకాలున్నాయి. దీనిని కోలంకవీరాన్ని పాలించే జమీందారిణి శ్రీరావు రామయాంబికకు

అంకితమిచ్చారు. ఈ నాటకాన్ని రంభా, నారదుల సంభాషణ రూపంలో ఉన్న విష్కంభంతో ప్రారంభించారు. నాటకంలో ప్రభావతి తన చెలికత్తెలతో వనవిహారానికెళ్ళి రాత్రి తనకు వచ్చిన కలగురించి వివరిస్తుంది తన ఆ కలలో తన తండ్రి వసుదేవునిచే కృష్ణ యాగం చేయించటం, ఆ యాగంలో తాను పాల్గొనటం మొదలగు సంగతులన్నీ ప్రభావతి చెపుతుంది.

నాటకంలో ప్రభావతీ, చంద్రావతీ గుణవతుల సంగీత, నాట్యకళా పాండిత్యం పరీక్షించి వారికి గురువులైన రంభ, ఊర్వశుల కళానైపుణ్యం నిర్ణయించటానికి నారధుని వజ్రనాభుణ్ణి నియమించటం జరుగుతుంది, నాటకంలో వజ్రనాభునికి క్రోధం, ఉద్రేకం ఎక్కువని కవులు వర్ణించారు. ఈ విధంగా కావ్యాన్ని నాటకంగా తిరుపతి కవులు రచించారు

### 3.4.5.6.2 అనర్ఘ నారదం :

ఈ నాటకంలో కథ రమణీయమైంది. స్త్రీలస్వభావమైన చిత్తప్రవృత్తి అంతర్లీనంగా ఉంది. యౌవనంలో ఉన్న స్త్రీలను ఆకర్షించే సౌందర్య విద్యగురించి, పురుషుని ఆకృతి, విశేషాలకు మనసు ఇచ్చే స్త్రీ స్వభావం గురించి మరియు సౌభాగ్యసుందరి అందచందాలతోపాటు ఆమె కోకిల వంటి గొంతువిని శృంగారభావాలు రేకెత్తటం లాంటి అనేక విషయాలున్నాయి.

ఒకరోజు నారదమహాముని వైకుంఠాన్ని సందర్శించటానికి వచ్చాడు. మహాముని నియమపరుడు, లోకోత్తర గాయకుడు, కావున పతివ్రత అయిన లక్ష్మీదేవి నారదుని చూడగానే లోపలికి వెళ్ళింది ఈ సన్నివేశంతో నాటకం ప్రారంభమవుతుంది. తరువాతి అంకంలో నారదుని మాయారూపం, సౌభాగ్యసుందరీ, దమయంతుల కథగా విస్తరించిన వైనాన్ని తిరుపతి కవులు ఈ నాటకంలో వర్ణించారు.

### 3.4.5.6.3 దంభ వామనము :

ఇది ఆరు అంకాల నాటకం, ఈ నాటకానికి భాగవతంలో బలిచక్రవర్తి కథ మూలం. ఈ నాటకంలో అద్భుత రసం ప్రధానం, శృంగారం అంగరసం.

### 3.4.5.6.4 సుకన్య :

ఇది ఐదు అంకాల నాటకం. దేవీ భాగవతంలోని చ్యవనుని కథ అనుసరించి ఈ నాటకం కవులు వ్రాసారు. తపస్సు చేసుకొంటున్న చ్యవనుని కంటిని సుకన్య కంటకంతో పొడుస్తుంది, ఫలితంగా ఆ రాజ్యంలో ప్రజలకు రోగాలు వస్తాయి. ప్రజలు నగర పాలకుడైన శర్యాతికి మనవి చేసుకుంటారు.

ప్రభుత్వ వైద్యులు ఎక్కడని అడిగితే లంచమిస్తేగాని మంచి మందులు ఇవ్వటం లేదని వివరిస్తారు. ఇక్కడ కవులు ప్రభుత్వ వైద్యశాలల్ని, వైద్యుల్ని విమర్శిస్తారు. చివరికి రాజు సుకన్యను చ్యవనునికి భార్యగా అర్పిస్తాడు. చ్యవనుడు యవ్వనుడవుతాడు. కథ సుఖాతం అవుతుంది.

### 3.4.5.6.5 పండిత రాజము :

తిరుపతి వెంకట కవులకు పండిత రాయలంటే అధికమైన గౌరవం. అందుకే వారు "పండిత రాయాది ఆ కవులు చూపుత్రోవలం బట్టి పోదు" (లక్ష్మీకాంత శాస్త్రి శిష్టా 1963 పుట 266 )అని చెప్పారు. కాశికి వెళ్ళినపుడు పండితరాయల గురించి కథలు వినడం వల్ల తెలుగువాడైన పండిత రాయలమీద మరింత అభిమానం కవులకు కలిగింది. మహాకవి, పండిత లోక పూజ్యుడైన రాయలు ఢిల్లీపాదుషా షహబుద్దీన్ కుమార్తె అయిన లవంగిని వివాహం చేసుకోవడం ఈ నాటకం లోని కథ. ఇది తిరుపతి కవులు వ్రాసిన సాంఘికనాటకం. ఈ నాటకం పండిత రాయలు తన శిష్యులతో ఢిల్లీ వెళ్ళడంతో ప్రారంభమౌతుంది. " వేంకటేశ్వరు నంత వేల్పు యవన కన్యను పెండ్లియాడి మార్గమ్ము వెట్టె" అనే వాక్యంతో నాటకం ముగుస్తుంది.

## 3.4.5.7 పాండవ నాటకాలు

### 3.4.5.7.1 పాండవ జననం :

ఇది మహాభారత కథ ఆధారంగా చేసుకొని రచించబడిన ఏడు అంకాల నాటకం. ఈ నాటకంలో నాయకుడు కన్పించడు. రసములేని ప్రబంధంగా కన్పిస్తుంది. పరాశరముని యాత్రచేస్తూ యమునా నదికి రావడంతో నాటకం ప్రారంభమవుతుంది. సత్యవతి పరాశరుల సంభాషణ, వ్యాసుని జననం, కుంతి వరాన్ని పరీక్షించుకోవడం, కౌరవుల జననం, పాండవుల జననం, జ్యోతిష్యుని పాత్ర ద్వారా జరగబోయే కథచెప్పటం, మొదలైన అంశాలతో నడుస్తుంది.

### 3.4.5.7.2 పాండవ ప్రవాసము :

భారతం సభాపర్వంలోని పాండవ రాజసూయం ప్రధాన ఘట్టంతో రచించబడ్డ ఏకాంకిక ఇది. తిరుపతి వెంకట కవులు దీని రచనలలో క్రొత్తపద్ధతిని అనుసరించారు. దీనిలో నాందిగాని, కవిప్రశంసగానీ, నటీ సూత్రధారుల సంభాషణగానీ లేవు. శిశుపాల వధ ప్రదర్శించడానికి ఇది ఉపోద్ఘాతం. ఇరవై పద్యాలతో, చిన్న కల్పిత కథతో రచించబడింది.

### 3.4.5.7.3 పాండవోద్యోగం :

ఇది ఆరు అంకాల నాటకం. తిరుపతి వేంకట కవులు వ్రాసిన నాటకాలలో దీనికున్న పేరు, ఆదరణ ఏ నాటకానికి లేదు. తెలుగు దేశంలో ఎడ్లబండి తోలుకొనే వాడి దగ్గరనుండి మహా పండితుడి వరకూ ప్రతివ్యక్తికి ఈ నాటకంలో పద్యాలు కంఠతా వచ్చు అనటం అతిశయోక్తి కాదు. ఇంత ప్రచారం తెలుగు భాషలో ఏ పద్యాలకు లేవు. ఈ నాటకంలో శ్రీకృష్ణుని అపూర్వ రాజనీతి చక్కగా చిత్రించారు, శ్రీకృష్ణుని రాజకీయవేత్తగానే గాక, దైవ మూర్తిగా కూడా చిత్రించారు. రాయబార ఘట్టం అద్భుతంగా చిత్రించబడింది. పాత్రపోషణలో గానీ, పద్య రచనలోగానీ తిరుపతి కవుల నైపుణ్యం ఈ నాటకంలో మనం చూడవచ్చు.

నాటకంలో అర్జునుడు శ్రీకృష్ణుని సహాయం కోరి బయలుదేరతాడు. అంతకుమునుపే పురోహితుని రాయబారం విఫలమౌతుందని, యుద్ధం తప్పదని అనుకుంటూ మనసులో ఆలోచించుకుంటూ ద్వారక చేరుకొనే సందర్భంలో

" అదిగో ! ద్వారక యాలమంద లవిగో ! నందందుఁ గోరాడు న

యదియే కోట, యదేయగడ్త, యవేరథ్యల్, వారలే యాదవుల్

యదుసింహుండు వసించు మేడ యదిగో ! నాలాన దంతావళా

భ్యుదయంబై వరమం దురాంతరతురంగోచ్ఛండమై పర్వెడన్ "

(తిరుపతి వేంకటకవులు 1997,పుట 4)

అనే పద్యంతో నాటకం మొదలౌతుంది. మనిషి ఆలోచనల స్వభావాన్ని కవులు చక్కగా చిత్రించారు. ఏదైనా పనిమీద బయటకెళ్ళేపుడు ఆతని ఆలోచనలు పనిమీదనే లగ్నమై ఉండటం సహజం, ఇక్కడ భావోద్రేకం కన్పిస్తుంది. ఆలమందలు, కోట, అగడ్త, యాదవుల్ని చూసే సరికి అర్జునుని మనసు చంద్రోదయంలో పాల సముద్రం ఉప్పొంగినట్లు ఉప్పొంగిపోతుంది.

అర్జునుడు శ్రీకృష్ణుని మేడలోకి ప్రవేశించినపుడు శ్రీకృష్ణుని కవులు వర్ణించిన వర్ణన అద్భుతం..

" అర విందాక్షుడు శేషశాయి జగదేకారాధ్యుడంభోధిజా

వరుఁడార్తావనుఁ డంగజాంగజుఁడు శ్రీ వత్సాంకుడు

. . . " (తిరుపతి వేంకటకవులు 1997, పుట 6)

ఇన్ని భావాలతో ఇంత చక్కగా పద్యాలు వ్రాయటం తిరుపతి కవులకే చెల్లింది. అర్జునుడు రాగానే శ్రీకృష్ణుడు కపట నిద్ర మేల్గొని వారిని పలకరించిన పద్ధతిలోనే తేడా కన్పిస్తుంది.

" ఎక్కడ నుండి రాక యిట కెల్లరున్ సుఖులేకదా ? యశో

భాక్కులు నీదు నన్నలును భవ్యమనస్కులు నీదు తమ్ములున్

జక్కగ నున్నవారె భుజశాలి వృకోదరుఁడగ్ర జాజ్ఞకున్

దక్కక నిల్చి శాంతుగతిఁదాను జరించునె తెల్పుమర్జునా!

(తిరుపతి వేంకటకవులు 1997, పుట 8)

దుర్యోధనునికి భీముని పేరు ఎత్తితేనే కోపం. ఇక్కడ భీముని పేరు ఎత్తడం భారతమంతా భావం నిండింది. దుర్యోధనుని ప్రశ్నించిన విధం.

" బావా! యెప్పుడు వచ్చితీవు సుఖులే భ్రాతల్ సుతుల్చుట్టముల్

నీ వాల్లభ్యము పటుకర్ణుఁడును మన్నీలున్ సుఖోపేతులే

. . . . . . " తిరుపతి వెంకట కవులు (తిరుపతి వేంకటకవులు 1997, పుట 9)

ఈ నాటకం మూడవ అంకంలో రాయబార ఘట్టం అద్భుతంగా చిత్రించారు. శ్రీకృష్ణుడు ధృతరాష్ట్రునితో తాను వచ్చిన పనిని తెలియజేస్తూ. .

" తమ్ముని కొడుకులు సగపా

లిమ్మని రటు లిష్టపడవ యేనియునై దూ

ళ్ళిమ్మని రైదుగురకు ధ

ర్మమ్ముగ నీ తోచినట్లు మనుపుము వారిన్ " (తిరుపతి వేంకటకవులు 1997, పుట 18)

అని మూడు మాటల్లో సంధి సారాంశం ముగించారు. ఈ నాటకంలోని

" చెల్లి యొ చెల్లకో తమకుఁజేసిన యెగ్గులు సైఁచిరందు ఋం

. . . . . . . . . యేర్పడఁ జెప్పుము కౌరవేశ్వరా!

" అలుగుటయే యేఋంగని మహామహితాత్ముఁ . . . . . . లోకులఁగావు మెల్లరన్ "

" జెండా పైఁకపిరాజు ముందు సితవాజి . . . . . . . . కురుక్ష్మానాధ సంధింపగన్ "

" సంతోషంబున సంధి సేయుదరే . . . . . . . . ఛేదించువాఁడేనియున్ "

(తిరుపతి వేంకట కవులు 1997,పుట 46, 47)

ఈ నాలుగు పద్యాలకు కాళిదాసు కృతశ్లోక చతుష్టయంకంటే ఎక్కువ ప్రచారం ఉన్నాయి. ఆంధ్రప్రాంతంలో ఈ పద్యాలు రాని తెలుగువాడు లేడు. ఆరవ అంకంలో యుద్ధరంగం ధర్మరాజు భీష్మద్రోణుల్ని సందర్శించటం ఉంది. ఈ విధంగా పాండవోద్యోగం వ్రాయబడింది.

**3.4.5.7.4 పాండవ విజయం :**

ఇది ఎనిమిది అంకాల నాటకం. కవులు దీనిని సరస్వతి పత్రికలో వ్రాశారు. ఈ నాటకాన్ని బందరు రాయల్ థియోటర్ వారు ప్రదర్శించేవారు. వెంకటశాస్త్రి గారు స్వయంగా వారికి తర్ఫీదుఇచ్చి ప్రదర్శించేవారు చాలా పెద్ద నాటకం. భారత యుద్ధంలో మూడవ రోజు యుద్ధంనుండి దుర్యోధనుని మరణం వరకు దాదాపు యుద్ధపంచకంలో ప్రధాన కథా ఘట్టాలన్నీ మనోహరంగా ఈ నాటకంలో వ్రాశారు. ప్రదర్శనకు ఎక్కువ సమయం పడుతుందని వెంకట శాస్త్రిగారు గ్రహించి దీనిని పాండవోద్యోగము, పాండవ విజయం అనే పేరుతో రెండుగా విభజించారు. తిరుపతి శాస్త్రికి ఇది నచ్చలేదు. తరువాత క్రొత్తగా ఇంకో అంకం చేర్చి దీనిని రెండు భాగాలుగా విభజించారు. తరువాత పాండవజనన, ప్రవాస, రాజసూయాశ్వమేధాలు పేర్లతో నాటకాలు వ్రాసారు.

**3.4.5.7.5 పాండవాశ్వమేధం :**

ఇది ఆరు అంకాల నాటకం. దీనిలో భారతంలోని సౌప్తిక పర్వం ద్వితీయశ్వాసం నుండి అనుశాసన, అశ్వమేధ పర్వాలలోని కథ దీనిలో ఉంది అశ్వత్థామ ఉపపాండవుల్ని సముదాయించి అస్త్రపరిత్యాగం చేయించ, భీముడు, అర్జునుడు, శ్రీకృష్ణుణ్ణి వెతుకుచూ వచ్చి అశ్వత్థామను చూడటం, అశ్వతామ బ్రహ్మశిరోనామకాస్త్రం వదలటం, విదురుడు ధృతరాష్ట్రునికి దుఃఖ ఉపశనం చేయటం, వ్యాసుని ఆగమనం, గాంధారి శ్రీకృష్ణుని శపించటం, తృతీయాంకంలో నారదుడు కర్ణుని వృత్తాంతం విడిపించటం, ధర్మరాజు మనస్తాపం, తమ్ముల ఓదార్పు, భీష్ముని పట్టుదల ధర్మజునికి పట్టాభిషేకం చేయటం, మొదలైన సంఘటనలున్నాయి. తిరుపతి కవులు షష్టాంకంలో అంతర్నాటకాన్ని వ్రాసారు. ఇది తెలుగు సాహిత్యంలో క్రొత్తపోకడ!

### 3.4.5.8 అనువాద నాటకాలు :

స్వతంత్ర రచనల్లో రచయితకు స్వేచ్ఛ ఉంటుంది. కానీ అనువాదాల విషయంలో రచయితకు అంత స్వేచ్ఛ ఉండదు. పదప్రయోగం దగ్గరనుండి అన్ని విషయాల్లో రచయిత పరిధి దాటి వెళ్ళకూడదు. కాబట్టి రసజ్ఞులైనవారు భావం దాటివెళ్ళకుండా అనువాదం చేస్తారు. తిరుపతి వెంకట కవులు భావాన్నే స్వీకరించి అనువదిస్తూ ఉండేవారు.  వారి అనువాద రచనలు స్వతంత్ర రచనలుగా అనిపిస్తాయి.

#### 3.4.5.8.1 బాల రామాయణం :

బాలరామాయణాన్ని సంస్కృతంలో మహేంద్రపాలుని ఆస్థాన విద్వాంసుడు రాజశేఖరుడు రచించాడు. ఇది పది అంకాల నాటకం. ఇతడు ప్రౌఢ కవి. ఈ నాటకంలో రావణుడు సీతాదేవి స్వయంవరానికి మిధిలానగరం రావటంతో ప్రారంభమవుతుంది. జనకుడు శతానందుడు అతనికి ఎదురెళ్ళి ఆహ్వానించి, ఆ పెద్ద విల్లు, సీతాదేవిని చూపించారు. సీతాదేవిని చూసిన సందర్భంలో

“ తన మదికి తోచినట్లు విధాత యీవి

శాల లోచన రూపు సంసార సార

కవితముగఁజేసి మదనుఁబైఁగాపు వెట్టఁ

బోలు లేకున్న మరుఁడు నన్నేల యేచు ” (లక్ష్మీకాంత శాస్త్రి శిష్టా 1963, పుట 82)

అని తలంచుకొని శివధనస్సు దగ్గరకు వెళ్ళి, దానిని ఎత్త ప్రయత్నించి విఫలుడయ్యాడు. “ ధనురారోపణంబు పణంబుగా సీతం బెండ్లి యాడుటకై యత్నింపఁగూడ” దని తలంచి, వింటిని నేలమీదకు జారవిడిచాడు. జనకునికి ఆతని మీద కోపం వచ్చింది. రావణునితో యుద్ధానికి సిద్ధమయ్యాడు. ఈ సందర్భంలోని వర్ణనలు పద్యాలు పరిశీలిస్తే దీనిని అనువాదం అని ఎవరు అనుకోరు.

“ శిథిలమై త్రుప్పు వట్టిన శివుని ప్రాఁత

ధనువు పఙ్క్తిముఖుఁడు దోర్మదమున విడిచె

జనకుఁడిది సైప కనికి దొచ్చునట పోరు

తగదనుచు నవ్వుఁడొకపెట్ట మొగములార !” (లక్ష్మీకాంత శాస్త్రి శిష్టా 1963, పుట 183)

అని పకపక నవ్వెను. “నవ్వు డొక్కపెట్ట మొగములార” అనేది చక్కని దేశీయ పదం. తరువాత

అంకంలో రావణుడు సీతను తలచుకొని పరితపించటం, అంతలో పరశురాముడు అక్కడికి రావటం, వాగ్వివాదం తరువాత వారి పోరాటం చక్కగా వర్ణించబడింది. సీతను తలచుకొని మదన తాపంతో తల్లడిల్లిపోతున్న రావణుడు భరతాచార్యుడిచే సీతాస్వయంవర నాటకం ఆడించాడు. ఇది అంతర్నాటకం, తరువాత అంకంలో దశరథుల వివాహం, రావణుడు సీతను తలంచుకొని తాపజ్వరంతో బాధపడుతుంటే, విశారదుడు తయారుచేసిన విగ్రహం పెట్టి ఇదే సీత అని చూపించేసరికి కొంత సంతోషపడతాడు. నాటకం చక్కని రసానుభూతిని కలిగించే సందర్భంగా కవులు ఈ సన్నివేశం చిత్రించారు. కైక దశరథునికి రెండు వరాలు అడగటం, దశరథునికి నిందరావటం, రాముడు అరణ్యానికి బయలుదేరటం, దశరథుడు అమరావతిని రావటం, సీతాపహరణ వృత్తాంతం, రాముడు సముద్రునిమీద బాణప్రయోగం, సముద్రుడికి రామునికి సంభాషణ మొదలైన సన్నివేశాలలో ఇలా తిరుపతి కవులు తమ ప్రతిభను చూపారు. ఈ నాటకం వీరి అనువాద నైపుణ్యానికి చక్కని ఉదాహరణ.

**3.4.5.8.2 ముద్రారాక్షసం :**

ఈ నాటకం విశాఖదత్తుడు సంస్కృతంలో వ్రాశాడు. కౌటిల్యుని అర్థశాస్త్రంలోని కథ దీని ఇతివృత్తం. ఇది చారిత్రాత్మక నాటకం. తిరుపతి వేంకట కవులకు ముందు ఈ నాటకంలోని ఇతివృత్తాన్ని స్వీకరించి, స్వతంత్ర రచనగా చాలామంది వ్రాశారు. కానీ తిరుపతి కవుల రచనకు వచ్చిన ఆదరణ ఏ రచనకు లేదు.

" ముడి చెనెవఁడు వటంబున ఘన జ్వాలాక
రాళమై దావాగ్ని గోళకంబు
బంధించె నెవ్వఁడు పంజరంబున దంతి
దానవాసిత సటంబైన హరిని
నిలిపె నెవఁడు పగ్గముల చేతఁగట్టిక
ల్పాంత కాలకులం బైన వారిని
నిలిపె నెవఁడు పగ్గముల చేఁ గట్టిక
ల్పాంత కాలాకులంబైన గాలి
నీదె నెవ్వాఁడు బాహోదండముల నక్ర

లీలఁగొన వ్రేలఁ బెకలింపఁజాలె నెవఁడు

త్రిపుర సంహార కాలోగ్ర దేవ దేవ

కంఠ భూషణ ఫణిఫణాకలిత రత్న

కోరకంబులతోఁ గూడఁ గోర లెల్ల" (లక్ష్మీకాంత శాస్త్రి శిష్టా 1963, పుట 194)

అంటూ అద్భుతంగా వర్ణించారు. ముద్రారాక్షసంలో ఇటువంటి ధారాశుద్ధికల పద్యాలు అనేకం ఉన్నాయి.

**3.4.5.8.3 మృచ్ఛకటికం :**

ఈ నాటకం సంస్కృత సాహిత్యంలో సాంఘిక నాటకాలకు ఆద్యుడైన శూద్రకునిచే రచించబడింది. దీనిని కూడా తిరుపతి కవులకు ముందు అనేకమంది అనువదించారు. వారిలో కందుకూరి వీరేశలింగంగారి శాకుంతలం, వడ్డాది సుబ్బారాయుడుగరి వేణీసంహారం మొదలగునవి మృచ్ఛకటికానికి ప్రసిద్ధ అనువాదాలు. ఆ కాలంలో సమాజంలో ధనికులకు వ్యభిచారం, సామాన్యులకు జూదం అలవాటుగా ఉండేది. ఈ అలవాట్ల మూలంగా వచ్చే నష్టాల్ని చక్కగా చిత్రించి, ప్రజల్లో చైతన్యం కలిగించి, నీతిమార్గంలో నడిపించడానికి చేసిన ప్రయత్నం ఈ నాటకం. దీనిలో శాంతవీరము (దానవీరం) ప్రధానరసం నాయకుడు ధీరశాంతుడు. నాయకురాలు సామాన్యహాస్యం అంగరసం. ప్రతినాయకుడు శకారుడు, రాజుగారి ఉంపుడుగత్తె సోదరుడు. విచిత్రమైన మనిషి. ఈ నాటకంలో వచ్చే మిగిలిన పాత్రలన్నీ నీచపాత్రలే, భాషకూడా ఆయాపాత్రలకు అనుకూలంగా వాడబడింది. శకారుడు వట్టిమూర్ఖుడు. తాను మహాపండితుడనని, రసికుడనని వసంతసేనకు తెలియజేయాలి అని అతని ఆశయం.

" గల్లురని నగల్మ్రోయఁగ వెళ్లెదేల?

రామునకు జంకి పరువెత్తు ద్రౌపది వలె

హనుమ విశ్వావసుని చెల్లెలగు సుభద్ర

పగిది నిను బల్మి హరియించువాఁడఁజూవె

ఏను దుశ్శాసనుని వలె నిపుడు నీదు

కొప్పు దొరకొందు జమదగ్ని కొడుకు భీమ

సేనుఁడేతెంచి యాఁపునో? చాన కుంతి

కాత్మజుండగు దశకంఠుఁ డాపగలఁడో "

(వేంకటావధాని దివాకర్ల 1973, పుట 58)

అని వసంతసేనతో అంటాడు. వాడి పాండిత్యం తెలియజేయాలని అతని కోరిక వసంతసేన వాడి మాటలు విని "పాపము శాంతించునుగా" అంటుంది. ఇంత అందంగా బిగువు సడలని పద్యాలతో చక్కగా వ్రాయబడిన నాటకం మృచ్ఛకటికము.

## 3.4.5.9 వచన రచనలు :

వచన రచనలు చేయడం అంత సులువైన పనికాదు. కవి ప్రతిభా విశేషాలకు వన్నె తేవడానికి పనికి వచ్చే నిజమైన రచనలు ఈ వచన రచనలు. తెలుగు సాహిత్యంలో వచన కావ్య రచనకు పూనుకున్న మొదటి వ్యక్తి సుముఖం వెంకట కృష్ణప్ప నాయకుడు. జైమినీ భారతాన్ని వచన కావ్యంగా వ్రాశాడు. పరవస్తు చిన్నయసూరి నీతి చంద్రికను ప్రారంభించి మిత్రలాభం, మిత్రభేదంగా వ్రాసారు. కందుకూరి వీరేశలింగం పంతులకు సమకాలికులైన తిరుపతి వేంకట కవులు తెలుగులో వ్రాసిన వచన రచనలు.

### 3.4.5.9.1 విక్రమాంక దేవ చరిత్ర :

సంస్కృతంలో బిల్హణుడు వ్రాసిన విక్రమాంక దేవ చరిత్రకు తిరుపతి వేంకట కవులు వ్రాసిన వచన కావ్యం ఇది. దీనిలో 18 సర్గాలున్నాయి.

### 3.4.5.9.2 చంద్రప్రభ చరిత్రం :

ఈ కావ్యాన్ని సంస్కృతంలో వీరనంది అనే పండితుడు వ్రాశాడు. దీనిలో 18 సర్గలున్నాయి. దీనిని తిరుపతి వేంకటకవులు అనువదించారు.

### 3.4.5.9.3 హర్ష చరిత్రం :

ఈ కావ్యాన్ని సంస్కృతంలో బాణభట్టు వ్రాసాడు. సంస్కృత హర్షచరిత్రలోని మొదటి మూడు ఆశ్వాసాలను తిరుపతి కవులు తెలుగులోకి అనువదించారు. ఈ రచనలేగాక జాతకచర్య, దివాకరాస్తమయం, జార్జి పట్టాభిషేకం, బొబ్బిలి పట్టాభిషేకం, కామేశ్వరీ శతకం, సీతా శతకం, ఆరోగ్య బాస్కర శతకం, శివభక్తి, గోదాదేవి, పతివ్రత, సుశీల, దైవతంత్రం, పూర్వ హరిశ్చంద్ర చరిత్రము, సతీస్మృతి, కృష్ణ నిర్యాణం, పోలవరం జమీందారు సానిమహదాస, సుఖజీవిలాంటి పద్య కావ్యాలు, శివలీలలు,

పురాణ గాథలు, రసికానందం, వ్రత కథలు, వైరాగ్య శతకం, బాలరామాయణం, ముద్రారాక్షసం, మృత్య కరిక, విక్రమాంక దేవచరిత్ర, హర్ష చరిత్ర, రవీంద్రనాథ్ ఠాగూర్ కథలు మొదలైన అనువాద రచనలు, ధాతురత్నాకరం, శృంగార శ్రీకాంత, కవి సహస్రం, మూలస్థానేశ్వర స్మృతి, సుఖ రంభాసంవాదం మొదలైన సంస్కృత రచనలు, భారతవీరులు, షష్ఠిపూర్తి, సతీ శతకం వంటి గద్య రచనలు కూడా తిరుపతి వేంకటకవులు వ్రాసారు. ఇలా తిరుపతి కవులు తమ రచనా కౌశల్యంతో తెలుగు సాహిత్య సరస్వతికి ఎంతో సేవ చేసారు.

-:o:-

# లైట్ ఆఫ్ ఆసియా, బుద్ధచరిత్రము తులనాత్మక అధ్యయనం

తులనాత్మక అధ్యయనం అనే ఈ అధ్యాయంలో లైట్ ఆఫ్ అసియా, బుద్ధచరితము కావ్యాల మధ్య ఉన్న పోలికలను చర్చించడం జరుగుతుంది. లైట్ ఆఫ్ అసియా గ్రంథాన్ని ఎడ్విన్ ఆర్నాల్డ్ ఎనిమిది ఆశ్వాసాలుగా భజించుకొన్నాడు. ఈ ఎనిమిది ఆశ్వాసాలలోను భిన్న అంశాల వర్ణనను తులనాత్మకంగా తెలుసుకోవచ్చు.

## 4.1 ప్రథమా శ్వాసం

### 4.1.1. అవతార వర్ణన

ఎడ్విన్ ఆర్నాల్డ్ 'లైట్ ఆఫ్ ఆసియా' కావ్యాన్ని అవతార వర్ణనతో ప్రారంభించారు.

The Scripture of the Saviour of the World,

Lord Buddha -- Prince Siddártha styled on earth --

In Earth and Heavens and Hells Incomparable,

All-honored, Wisest, Best, most Pitiful;

The Teacher of Nirvana and the Law."

(Edwin Arnold 1949, Page 9)

కావ్య ప్రారంభంలోనే లేఖనాలు ప్రస్తావించారు. ఇవి క్రీస్తు రెండవ రాకడను తెలియజేసే లేఖనాలను పోలిన లేఖనాల్ని ప్రస్తావించి తన క్రైస్తవ మతాభిమానం చాటుకున్నారని చెప్పవచ్చు. బుద్ధుని లోక 'రక్షకుడు' గా సిద్ధార్థుడనే పేరుగల రాకుమారుడిగా జన్మిస్తాడని, స్వర్గ నరక, భూలోకాల్లో ఈయనకు సాటి వచ్చే వారే లేని ఈయన న్యాయం మరియు నిర్వాణాన్ని బోధించే గొప్ప జ్ఞాని అనీ ఉత్తమోత్తముడని, అత్యంత కరుణామూర్తి అని అందరూ గౌరవిస్తారని జన్మించబోయే బుద్ధుని గురించి వివరించారు. అవతార వర్ణన ప్రారంభం లైట్ ఆఫ్ ఆసియాకు మూల కావ్యంగా చెప్పబడే అశ్వఘోషుని బుద్ధచరిత్రలో లేదు. ఆర్నాల్డ్ మాత్రమే చేశారు.

"Below the highest sphere four Regents sit

Who rule our world, and under them are zones

Nearer, but high, where saintliest spirits dead
Wait thrice ten thousand years, then Eve again;
And on Lord Buddha, waiting in that sky,
Came for our sakes the five sure signs of birth
So that the Devas knew the signs, and said
"Buddha will go again to help the World."
"Yea!" spake He, "now I go to help the World
This last of many times; for birth and death
End hence for me and those who learn my Law.
I will go down among the Sâkyas,
Under the southward snows of Himalay,
Where pious people live and a just King."

(Edwin Arnold 1949, Page 9)

పై వర్ణనలో పునర్జన్మ గురించి వివరిస్తూ ఎత్తైన గోళం క్రింద నలుగురు కూర్చుని ప్రపంచాన్ని పాలిస్తున్నారని ఆ గోళం క్రింద కొన్ని విభాగాలున్నాయని, వాటిలో మృత సాధువుల ఆత్మలు 30 వేల సంవత్సరాల నుండి ఎదురు చూస్తున్నాయి అనీ ఆర్నాల్డ్ కవి వర్ణించారు. ఇక్కడ కూడ క్రైస్తవ మత ప్రభావమే కన్పిస్తుంది క్రైస్తవ మతంలో తండ్రి, కుమార పరిశుద్ధాత్మలు ఉన్నట్లుగా త్రండి తన ప్రియకుమారుని భూలోకం పంపినట్లు మానవ రూపంలో జన్మించడంతో పోలిక కన్పిస్తుంది. ఈ భావన బౌద్ధ మతంలో ఏ శాఖలో కూడా లేదు. ఈ విధంగానే బుద్ధ భగవానుని ఆత్మ కూడా ఆకాశంలో ఎదురు చూస్తుందని, వర్ణించారు. బుద్ధుని జన్మసమయంలో ఐదు నిర్ధిష్ట జన్మసంకేతాలు కన్పించినట్లు దేవతలు ఆ సంకేతాల్ని గ్రహించి బుద్ధుడు వస్తాడని, ప్రపంచానికి మేలు చేస్తాడని, శాక్యవంశంలో పుడతాడని ధర్మంగా జీవించే సాధుజనులు నివశించే ఎత్తైన హిమాలయ పర్వతాలలో దక్షిణ దిక్కుగా ఉండే కొండల్లో సాత్వికుడిగా వుండే రాజుగా మాత్రమే జన్మిస్తాడని వివరిస్తారు. బుద్ధుడు నేను మళ్ళీ వెళ్ళి ఈ ప్రపంచాన్ని రక్షిస్తాను ఇంతకు మందు జన్మించటం మరణించటం జరిగింది. అదే ఆఖరు, ఈ సారి వెళ్ళి ప్రపంచాన్ని రక్షిస్తాను నా పద్ధతుల్ని ఎవరైతే నేర్చుకుంటారో వారి మధ్యకే నేను వెళతాను” అని అన్నట్లు ఆర్నాల్డ్ కవి వర్ణిస్తారు, కానీ బౌద్ధ గ్రంథాలలో బుద్ధుడు తనపుట్టుక గురించి ముందుగా చెప్పుకున్నట్లు లేదు. క్రైస్తవ

మత ఛాయలే అధికంగా కన్పిస్తున్నాయి. క్రీస్తు తన రెండవ రాకడ గురించి ముందుగానే ప్రవచనాల్లో చెప్పటం బైబిల్లో ప్రకటన మొదటి అధ్యాయం. 1:4-7 వుంది. కాబట్టి ఇక్కడ కూడా ఆర్నాల్డ్ బైబిలు అనుసరించి వర్ణించారు.

## 4.1.2 నగర వర్ణన :

తిరుపతి వేంకట కవులు రచించిన బుద్ధచరిత్ర కావ్యం కపిలవస్తు నగర వర్ణనతో ప్రారంభమైంది. భూలోకంలో అయోధ్య పురానికి సమీపంగా రోహిణి నది ఒడ్డున కపిలవస్తు నగర సకల విద్యా సంపద యశస్సు కలిగిందని ఆ నగరంలో భవనాల్ని మేఘాలు చూసి హిమాలయ పర్వత శిఖరాలన్ని భ్రమపడి అక్కడ విశ్రమిస్తున్నాయనీ ఆ నగర పౌరులు కూడా తమ భవంతులు హిమాలయ పర్వతాలతో సరి సమానమైనవని భావిస్తూ వుంటారు, వారి భావనలను ఆ భవంతులు యదార్థం చేస్తున్నాయి, నగర సౌధాల్ని చూసి పేదరికం భయపడుతుంది, రత్నాల కాంతుల్ని చేరటానికి చీకట్లు కూడ సంశయిస్తాయి కదా.! ఆ నగరం తమ పౌరుల్ని చూసి ఉత్తమ నడవడి కలవారని ఆనందిస్తూ రాత్రి చాలా ప్రశాంతంగా కన్పిస్తుంది. ఆ కపిలవస్తు నగరంలో మేడలపై ఏర్పాటు చేసి సింహపు బొమ్మ చెవులకు తాపడంగా పెట్టిన రత్నాల అందమంతా రంగురంగుల అలంకరణలలోనే వుంది. బొమ్మ తోరణాలు, ఇళ్ళతోరణాలతో పోటీ పడుతుందా అన్నట్లుంది. ఆ నగరంలో స్త్రీలు చంద్రముఖులు వారి ముఖాల్ని చూసి తామరలు ముడుచుకుపోతున్నాయట, సూర్యునితో స్నేహం కలిగిన ఆ తామరల్ని ముడుచుకొనే విధంగా చేసిన నగర కాంతల మీద కోపంతో సూర్యుడు ఆ కాంతల్ని ఎంత వెతికినా ఆ స్త్రీలు కన్పించటం లేదు, ఆ కోపంలో సూర్యుడు ఎరుపు రంగు వెదజల్లుతూ పశ్చిమ సముద్రంలో పడుతున్నాడు, ఆ నగర కోట గోడలు ఎత్తైనవి, ఆ కోట అగడ్త కూడా హరిపాదం అంటుతుంది అని వర్ణించారు, ఆ నగరం నిండా ఏనుగు రూపం కలిగిన కొండలు, పర్వతాలు ఉన్నాయి అంటూ కవులు నగరాన్ని వర్ణించారు.

పై వర్ణనను పరిశీలిస్తే తిరుపతి వేంకట కవులు ప్రబంధ రీతిలో కావ్యాన్ని ప్రారంభించారు. ప్రబంధ పద్ధతిలో పురవర్ణన, నాయక , నాయికీ వర్ణన ఉంటుంది కావ్య ప్రారంభ పద్యంలోనే (అయోధ్యపురానికి )

" ఇలా సాకేత పురాంతి పంబునను రోహిణ్యాపగా తీరమం

........................................................................................ సంధిల్లఁగన్".

(తిరుపతి వేంకటకవులు 1956, పుట 15)

అంటూ మొదలుపెట్టారు. సాకేతిక పురం = అయోధ్యపురం, రాముని జన్మస్థలం, హిందూమత పవిత్ర స్థలవర్ణనతో ప్రారంభించారు, కవులు హిందూమతాభిమానం కలవారు కాబట్టి వారు అయోధ్యకు ప్రాధాన్యత ఇచ్చి వర్ణించారు.

ఆ కపిలవస్తు నగరంలోని మేడల్ని చూసి మేఘాలు, హిమాలయ పర్వతాలని భ్రమించటం , ఆ మేడలు శిఖరాలు చూసి పేదరికం భయపడటం, ఆ నగరంలోని మేడలు, తోరణాలు పరస్పరం పోటీ పడటం, ఆ నగరంలోని భవంతుల మీద తొండాలు కలిగిన జంతు సమూహం చూసి ఏనుగులేమో అని భ్రమించటం ఇలా అనేక చోట్ల భ్రమల్ని చెప్పడం కన్పిస్తుంది.

శుద్ధోధన మహారాజు విస్తారమైన కీర్తి సంపదలు కలవాడుగా, శాక్యవంశ పాలకుడుగా ఇంద్రునితో సమానుడిగా కావ్యం వర్ణించింది, ధర్మరాజు వంటి ధర్మ ప్రవర్తన గల ఆ రాజుతో సకల సామంతరాజులు వారి కిరీటాలు శుద్ధోదనుని పాదాలకు తాకేట్లుగా పాదాభివందనం చేస్తున్నారు. ఆ పాదాలు రత్న కాంతులతో మెరిసిపోతున్నాయని, రాజు యుద్ధ విద్యల్లో ఆరితేరినవాడు, అతడు యుద్ధ రంగంలో యవ్వనంతో ఉరకలేసే గుర్రములెక్కే విధానం చూసి రౌతులే ఆశ్చర్యపోతున్నారు. తన కత్తితో ఏనుగు కుంభ స్థలాన్ని నరికితే ముత్యాల శేరులు జారుతున్నాయి, మదగజాలు మరణిస్తున్నాయి. చీకట్లు తొలగించి సూర్య భగవానుడు లోకానికి మేలు చేస్తున్నట్లు శుద్ధోధనుడు శత్రువుల్ని అంతమొందించి ప్రజలకు ఉపకారం చేస్తున్నాడని, రాజ్యాన్ని పరిపాలించటంలో దాసునితో సమానుడని, ప్రజలందరిని సమానమైన దృష్టితో చూసేవాడని శుద్ధోధనుడు తన ఇద్దరి భార్యలతో (మాయాదేవి, గౌతమి) సుఖంగా జీవిస్తున్నాడని కవులు మాయాదేవి గుణాల్ని వర్ణిస్తూ దైవభక్తికి, సాధుజనుల పట్ల గౌరవమున్న స్త్రీ అనీ, చుట్టాలకు పట్టుగొమ్మగా, భర్తకు పంచ ప్రాణాలుగా, సేవకులకు కరుణామయమూర్తిగా, కుల స్త్రీలందరికి గురువుగా, పరిశుద్ధతకు పాలవెల్లిగా ఉన్న పతివ్రతా స్త్రీ గా వర్ణించి, ఆమె వంటి స్త్రీ ముల్లోకాల్లో కూడా లేదని మాయాదేవిని అభివర్ణించారు.

ఈ విధంగా తిరుపతి వేంకట కవుల రచన ప్రబంధ పద్ధతిలో నాయికా, నాయకుల వర్ణన, వాతావరణ వర్ణనలతో, కావ్యం ప్రారంభం కన్పిస్తుంది. కవులు అశ్వఘోషుని బుద్ధచరిత అనుసరించి ఈ వర్ణన చేశారు.

### 4.1.3 స్వప్న వృత్తాంతం :

మాయాదేవి తన భర్త ప్రక్కన నిద్రిస్తుండగా ఒకనాటి అర్ధరాత్రి కలలో అరుణ కిరణాలు గల

నక్షత్రం దివ్యమైన వెలుగుతో ఆకాశం నుండి వచ్చి తన గర్భంలోనికి ప్రవేశించింది. ఆ కల గురించి మాయాదేవి తన భర్తకు వివరించగా, శుద్ధోధనుడు పండితుల్ని పిలిచి కల గురించి చర్చించి, విచారించగా ఇది శుభసూచకమని తెలియజేశారు. ఆ రాజ్యంలోని ప్రజలు ఆ వార్త విని వేడుకలు చేసుకున్నారు. అంతకు పూర్వంకన్న రాజ్యంలో పాడి పంటలు సమృద్ధిగా పండటానికి కారణం మహారాణి కలే అని అందరూ ఆనందించారు.

వర్షాన్ని గర్భంలో ధరించిన మేఘంలాగా, బోధిసత్వుని గర్భంలో ధరించి లోకంలోని దారిద్ర్యం పాప భారాన్ని పోగొట్టడానికి మాయాదేవి ధనవృష్టిని కురిపించినట్లు కవులు వర్ణించారు.

తే॥ " షట్కిరణ యుక్తమైన నక్షత్రమొకఁడు

పాటల ప్రభదిక్కుల దీటు కొనగాఁ

నాకసమునుండి కుడి ప్రక్కఁ దారిఁ తనదు

గర్భమునఁ జొచ్చినట్టు లక్కల తెఱంగు. "

(తిరుపతి వేంకట కవులు 1956, పుట 15)

మాయాదేవి భర్తతో కలసి నిద్రిస్తుండగా కలలో అరుణకిరణము గల " నక్షత్రమొకటి" అంటూ నక్షత్రాన్ని పుంలింగంగా కవులు వర్ణించారు. నక్షత్రాలలో స్త్రీ పుంలింగాలు మన శాస్త్ర ప్రకారం ఉన్నాయి. ఉదాహరణకు స్వాతి నక్షత్రం, రేవతి నక్షత్రం, అరుంధతి మొదలైనవి స్త్రీ లింగానికి చెందినవి. ఇది పురుష నక్షత్రం అని కవులు భావించి వర్ణించారు. సాధారణంగా నక్షత్రానికి ఐదు కిరణాలు ఉంటాయి కానీ ఈ నక్షత్రానికి ఆరు కిరణాలు ఉన్నట్లు కవులు వర్ణించారు. ఆ నక్షత్రం కుడివైపుగా గర్భంలోకి ప్రవేశించిందని వర్ణించారు. ఇక్కడ కూడా శాస్త్రీయంగా పరిశీలిస్తే గర్భవతి అయిన స్త్రీ గర్భంలో పిండం కుడివైపున ఉంటే పురుష సంతానంగా, ఎడమ వైపున పిండం పెరుగుతుంటే స్త్రీ సంతానంగా గుర్తించడం ఆ కాలంలోనే తెలుసునని మనకు అర్థమవుతుంది.

సీ॥ " తానకం బేకాంత దైవభక్తికి సాధు

గురుజనాసక్తి కేతరుణి కుదురు

ప్రజలపాలింటి కేభామిని జనయిత్రి

చుట్టాల కేసాధ్వి పట్టుఁగొమ్మ

పతి కేసరోజాక్షి పంచ ప్రాణంబులు

పరిశుద్ధి కేతల్లి పాలవెల్లి

కరుణానివాస మేకలికి భృత్యుల కెల్లఁ

గులకామినులకు నేలలన యొజ్జ

తే.గీ నిజముగఁ గటికచీఁకటి నియతి గలుగు

కలికికొలముల కేదేవి వెలుఁగుఁ దెచ్చు

మణి యగుచు నట్టి పతిరత మాయవంటి

నెలఁ తుకలు ముజ్జగంబున నిండుసున్న''

(తిరుపతి వేంకట కవులు 1956, పుట 15)

అంటూ తిరుపతి వేంకట కవులు బుద్ధచరిత్రంలో వర్ణిచారు. తెలుగు సాహిత్యంలో 13 వ శతాబ్ది నుండి 16 వ శతాబ్ధి వరకు వచ్చిన కావ్యాలలో పురాణసంబంధ వ్యాఖ్యానాలు ఎక్కువగా కన్పిస్తున్నాయి. బుద్ధ చరిత్రంలో కూడా శుద్ధోధనుని ఈశ్వరునితో పోల్చి వర్ణించారు. ''ప్రవృత్త దాసుండై ..........''. అని చెప్పడంలో కూడా పురాణ కథనాన్ని తిరుపతి వేంకట కవులు అనుసరించినట్లు కన్పిస్తుంది.

చ॥ '' వెనుకటికన్న నెల్ల పృథివీ వలయంబును బాడిపంటలం

దనరుట యాదిగాఁ గలుగు తత్తద శేష విశేషముల్గనుం

గొనుట నృపాలు రాణి కల కుంబిని కెల్లను మోదదాయి

య్యెనని యపారమైన సుఖమెందును జెంది రనేక భంగులన్''

(తిరుపతి వేంకట కవులు 1956, పుట 16)

మహారాణికి వచ్చిన కల మూలంగా రాజ్యంలో ప్రజలు సుఖశాంతులతో సంతోషంగా జీవిస్తున్నారని వర్ణించటంలో జనపదుల నమ్మకానికి కవులు ప్రాధాన్యత ఇచ్చినట్లు కన్పిస్తుంది.

క. '' పదపడి యమ్మానిని దౌ

హృదలోణము న్వహించె హృదయేశుఁడు స

మ్మదమందఁ బ్రథమగర్భం

బది భర్తకు మోద మిచ్చుటబ్రం బగునే.''

ఉ॥ ఈరుచిరంపు వార్త వినునెల్లర నెమ్మది మోదమట్ల వి

స్ఫారతఁ గాంచె గర్భ మల సాధ్వికి దానఁ బ్రతిక్షణంబున

న్గోరుకు లీరిక ల్గొలిపె గోమలికి న్మోగ మెల్ల వెల్లనసై

యారయ నయ్యె జూచుకములం దొదవె న్నలు పంతకంతకున్."

(తిరుపతి వేంకట కవులు 1956, పుట 16)

ఈ పద్యంలో కవులు స్త్రీ సహజ లక్షణాలను వర్ణించారు. మాయాదేవిని పల్లకిల్లో మోస్తున్న భగవంతుడు లోకంలోని దు:ఖం, కోరికలు రూపుమాపటం కొరకు జన్మించబోయే బుద్ధుడు కోరికలను త్యజించి జనులకు మంచి మార్గం చేస్తే భగవంతుని తల్లి ఇలా కోర్కెలతో ఉండటం బుద్ధ భగవానుని బోధనలకు విరుద్ధంగా కన్పిస్తుంది. గర్భవతియైన స్త్రీకి కోరికలుండటం సహజమని మాత్రమే గమనించాలి. బుద్ధుడు జన్మించాడనే వర్తమానం అన్ని లోకాల్లోని ప్రజలకు ఆనందం కలిగించింది అనే ఆర్నాల్డ్ భావాన్ని తిరుపతి కవులు ఈ సందర్భంలో వర్ణించారు. కుమారుడు జన్మించిన వర్తమానం రాజ్యాన్ని చేరినప్పుడు ఆర్నాల్డ్ ఇలా వర్ణించారు.

బాలుని జనన సమయంలో ప్రకృతి పులకించిందని ప్రకృతి వర్ణనను అద్భుతంగా వర్ణించారు. దేవతలు ఆనందంతో స్వర్గలోకం నుంచి మందార పూల వర్షం కురిపించినట్లు భూమండలంలోని చెట్లు ఆనందంలో ఊగిపోయినట్లు, సూర్య చంద్రులు మునిపటి కంటే ఎక్కువగా ప్రకాశించినట్లు దిక్కులను పాలించే ఏనుగుల ఆనందం అతిశయించినట్లు, కొండ మల్లెలు వికసించినట్లు సముద్రాలు పొంగి పొర్లినట్లు వర్ణించారు.

తే.గీ॥ మొగిలు తెర దాఁటి రవి వచ్చుపగిది మాతృ

కుక్షి వెడలిన యాజగద్రక్షమూర్తి

యొడలి సంచులు వన మెల్లయెడల నిండి

పండు వోనరించె బాలాతపంబుమాడ్కి

క.॥ చందనయూపముతో సరి

యందముగల శాక్యభూవరార్భకు మీఁద

న్మందారపుష్ప వర్షము

బృందారకు లెల్లరుఁ గురిపించిరి పేర్మిన్"

(తిరుపతి వేంకట కవులు 1956, పుట 18)

లైట్ ఆఫ్ ఆసియాలో శుద్ధోదనుని గురించి ఎటువంటి వర్ణన లేదు. ఆర్నాల్డ్ కవి ఈ భావాన్ని ఇలా వర్ణించారు.

“Dreamed a strange dream; dreamed that a star from heaven --
Splendid, six-rayed, in color rosy-pearl,
Whereof the token was an Elephant
Six-tusked and whiter as milk of kamadhuk
Shot through the void and, shining into her,
Entered her womb upon the right. Awaked,
Bliss beyond mortal mother's filled her breast,
And over half the earth a lovely light
Forewent the morn. The strong hills shook; the waves
Sank lulled; all flowers that blow by day came forth
As 'twere high noon; down to the farthest hells
Passed the Queen's joy, as when warm sunshine thrills
Wood-glooms to gold, and into all the deeps
A tender whisper pierced. "Oh ye," it said,
"The dead that are to live, the live who die,
Uprise, and hear, and hope! Buddha is come!"
Whereat in Limbos numberless much peace
Spread, and the world's heart throbbed, and a wind blew
With unknown freshness over lands and seas.”

(Edwin Arnold 1949, Page 10)

ఆర్నాల్డ్ కవి నక్షత్రపు రంగులు వర్ణిస్తూ ‘ Rosy Pearl ’ అని వర్ణించటంలో క్రైస్తవ మత ప్రభావం కన్పిస్తుంది. ఆ కలలో కన్పించిన నక్షత్రం చివరికి ఆరు దంతాలు కల్గిన ఏనుగుగా మాయాదేవి గుర్తిస్తుంది. ఆ ఏనుగు ఎంత తెల్లగా ఉందంటే “ White as milk at Kamadhuk” అని కవి వర్ణించారు. కామధేనువు యొక్క పాలంత తెల్లగా ఉన్నదని వర్ణించారు.

‘ Bliss beyond mortal mother's filled her breast, ’

(Edwin Arnold 1949, Page 10)

అమృత తుల్యమైన ఆత్మ మాయాదేవిని బుద్ధునికి మానవ రూప తల్లి (Mortal Mothers) వి కమ్మని ఆశీర్వదించింది. ఈ ప్రపంచానికి అమరత్వాన్ని ప్రసాదించే తల్లిగా దీవించింది. ఇక ఆమెలో మార్పు కన్పించినట్లే, ప్రకృతిలో కూడా మార్పు కన్పించిందని వర్ణించారు. ఈ వర్ణనలో క్రైస్తవ ప్రభావం పరిశీలిస్తే క్రీస్తు మానవ రూపం ధరించడానికి తల్లిగా మరియమాతను ఆ భగవంతుడు ఎన్నుకుని దేవదూత ద్వారా ఆ వర్తమానం వినిపించగా ఆమె గర్భంలో శిశువు ఆనందంతో గంతులు వేసిందని బైబిలు వివరిస్తుంది. అటువంటి భావన ఇక్కడ కన్పిస్తుంది.

ప్రభాతానికి ముందే సూర్యోదయమైందనీ, పర్వతాలు ఆనందంతో కదిలాయనీ, భూదేవి సంతోషంతో కదలాడిందనీ, కెరటాలు నిశ్శబ్దంగా కదులుతున్నాయనీ, పుష్పాలన్నీ సూర్యోదయానికి మునుపే వికసిస్తూ, రోజురోజుకు క్రొత్తదనం నింపుకుంటున్నాయనీ, ప్రకృతిని ఆర్నాల్డ్ కవి వర్ణించారు. చెట్లు బంగారు వన్నెతో మోసుకొస్తున్నాయని ప్రకృతి రోజురోజుకి మరింత రమణీయంగా మారుతున్నట్లుగా మాయాదేవిలో మార్పుల్ని పరోక్షంగా కవి వర్ణించారు.

మయాదేవి స్వప్న వృత్తాంతం చదివిన పండితులు " ఇది ఎంతో శుభకరమైన స్వప్నమని " కర్కటరాశిలో రవి ఉన్నాడని, రాణి పవిత్రుడైన కుమారునికి జన్మనిస్తుందని ఆ కుమారుడు జ్ఞానంతో వికసిస్తాడని, మానవజాతి రక్షకుడవుతాడనీ ఆ మానవజాతిని అజ్ఞానమనే అంధకారం నుండి జ్ఞానమనే వెలుగులోనికి నడిపించి ప్రపంచాన్నే శాసించ గల కుమారుడని వివరిస్తారు.

ఆర్నాల్డ్ కవి వర్ణనలో The Dead that are to live, the live who die అనేది క్రీస్తు రాకడ తరువాత ఆత్మలకు తీర్పు ఉంటుంది. ఆ తీర్పు ప్రకారం, మరణించిన వారు పునర్జీవించబడతారు, జీవించిన వారు మరణించబడతారు అనేది క్రైస్తవ మత సిద్ధాంతం. ఆర్నాల్డ్ క్రైస్తవ మత సిద్ధాంతం ఆధారంగా ఇక్కడ వర్ణించారు. పునర్జన్మకు సిద్ధంగా వున్న ఆత్మలారా! ఆ బుద్ధభగవానుని మీద నమ్మకం ఉంచండి. బుద్ధుడు వచ్చాడు, బుద్ధుడు జన్మించగానే ఆ ఆనంద తరంగాలు, ప్రశాంతత అన్నివైపులకు వ్యాపించినదనీ, భూమి, సముద్రాలు సమస్త జీవకోటి ఏవో తెలియని స్వచ్ఛత పొందినట్లు కవివర్ణించాడు.

Profiting all ........... అనే సందర్భంలో కూడా క్రైస్తవ మత ప్రభావం కన్పిస్తుంది. క్రీస్తు మానవ జాతి రక్షకుడని, మానవుల్ని రక్షించుటకే తాను జన్మించినట్లు బైబిలు చెబుతుంది. ఇక్కడ కూడా బుద్ధుడు మానవులను రక్షించు రక్షకుడుగా చిత్రించబడ్డాడు.

“But when they brought the painted palanquin
To fetch him home, the bearers of the poles
Were the four Regents of the Earth, come down
From Mount Sumeru -- they who write men's deeds
On brazen plates -- the Angel of the East,
Whose hosts are clad in silver robes, and bear
Targets of pearl: the Angel of the South,
Whose horsemen, the Kumbhandas, ride blue steeds,
With sapphire shields: the Angel of the West,
By Nâgas followed, riding steeds blood-red,
With coral shields: the Angel of the North,
Environed by his Yakshas, all in gold,
On yellow horses, bearing shields of gold.
These, with their pomp invisible, came down
And took the poles, in caste and outward garb
Like bearers, yet most mighty gods; and gods
Walked free with men that day, though men knew not:
For Heaven was filled with gladness for Earth's sake,
Knowing Lord Buddha thus was come again.

(Edwin Arnold 1949, Page 11)

ఆర్నాల్డ్ కవి బుద్ధుని జననం తరువాత కుమారుని తీసుకొని రావటానికి అందంగా అలంకరించబడ్డ పల్లకీ తెచ్చినట్లుగా వర్ణించారు. ఆ పల్లకీ మోసేవారు మాత్రం దిక్పాలకులు, వారు మేరు పర్వతంనుండి దిగివచ్చినట్లు వర్ణించారు. వచ్చిన దేవతల గురించి వర్ణిస్తూ తూర్పు దిక్కు అధిపతి అయిన దేవతా గణం వెండి వస్త్రాలు ధరించారని వారు ముత్యాలు డాలులు కూడా కలిగియున్నారని వర్ణించారు. దక్షిణ దిక్కు అధిపతి నీలపు రంగు అలంకరణలు కలిగిన గుర్రాలని అధిరోహించి వచ్చారని వారు నీలాల కవచాలు ధరించారని పశ్చిమ దిక్కు అధిపతి నాగ బలంతో ఎర్రని రక్తపు రంగు అలంకరణలతో వున్న గుర్రాలను

అధిరోహించి పగడపు కవచాలు ధరించి వున్నారని వర్ణించారు. ఉత్తరాధిపతి యక్షగణం అధిరోహించి వారు బంగారు అలంకరణలతో

పసుపు పచ్చని రంగులతో అలంకరించడిన గుర్రాలని కలిగివున్నారని బంగారు కవచాలతో ఆ బాలుని అనుసరిస్తునట్లు వర్ణించారు. దిక్పాలకులు శక్తివంతులైన దేవతలతో పాటు వారి అనుచర గణంతో ఎంతో వైభవంగా పల్లకీలు మోయడానికి వచ్చారు. వారు పల్లకీలు మోసే బోయల్లాగ సామాన్య జనంలో కలిసిపోయారు. మానవులెవ్వరికి ఈ రహస్యం తెలియదు.

### 4.1.4 సిద్ధార్థుని జననం :

సిద్ధార్థుని జనన సమయంలో 'ఆర్నాల్డ్' కవి భారతీయ సాంప్రదాయాల్ని గౌరవించి వాటికి ప్రాధాన్యత ఇచ్చి వర్ణించారు. జనన సందర్భంలో వర్ణన ఆర్నాల్డ్ మాయాదేవి నిలబడిన స్థలం 'ప్యాలెస్ గ్రౌండ్' అని వర్ణించారు. ఇది లుంబినీవనం. అక్కడి చెట్లను ప్రకృతిని వర్ణిస్తూ ఆర్నాల్డ్ కవి నిటారుగా పెరిగిన దేవాలయపు గోపురం ఆకారంలో ఉన్న చెట్లని దాని ఆకులు కిరీట రూపంలో మెరుస్తున్నాయని ఆ చెట్టునుండి సుగంధ భరితమైన చల్లని గాలులు వీస్తున్నాయి అని వర్ణించారు.

Queen Maya stood at noon, her days fulfilled,

Under a Palsa in the Palace-grounds,

A stately trunk, straight as a temple-shaft,

With crown of glossy leaves and fragrant blooms;

And, knowing the time come -- for all things knew --

The conscious tree bent down its boughs to make

A bower about Queen Maya's majesty,"

........................................................"

(Edwin Arnold 1949, Page 10)

అని వర్ణించటంలో చెట్టుకు దివ్యత్వం ఆపాదించినట్లు, భూదేవి వేల పూవుల్ని వెదజల్లిందని జన్మించిన బాలునికి స్నానం చేయించడానికి అప్పటికప్పుడు ఒక సెలయేరు పుట్టిందని ఆ నీరు చాల స్వచ్ఛంగా పవిత్రంగా ఉన్నట్లు వర్ణించారు.

తిరుపతి వేంకట కవులు బాలుని జనన సమయంలో ఆర్నాల్డ్ భావాన్ని గ్రహించి చిన్న చిన్న

మార్పులతో వర్ణించారు.

కII "పరిపూర్ణ గర్భవతియై
సరసిజముఖి పుట్టినింటి ఛాయకు వెంటం
బరివారము రా(జను నవ
సరమున దారి నుపవనముచక్కటి నొకటన్"

(తిరుపతి వేంకట కవులు 1956, పుట 17)

గర్భవతి అయిన మాయాదేవి పరివారంతో పుట్టింటికి బయలు దేరిందని వ్రాయటం మూలంగా కవులు తెలుగింటి సాంప్రదాయానికి ప్రాధాన్యత ఇచ్చినట్లు కన్పిస్తుంది. మాయాదేవికి ప్రసవ సమయం ఆసన్నమైందని గమనించి ఆమె లుంబినీ వనంలో పలాస వృక్షం క్రిందికి వెళ్ళిందని ఆ వృక్ష కొమ్మను పట్టుకొని వేదనా వశమైందని వాస్తవికతను కవులు వర్ణించారు. ఆర్నాల్డ్ కవి "కాన్షియస్ ట్రీ" అన్నారు. కవులు ఈ భావాన్ని అనుసరించి వర్ణించినట్లు కన్పిస్తుంది.

మII తన కొమ్మల్దిగవంచి యెల్లడల బత్రవ్యాప్తి గావించి సూ
ర్యనిరోధం బొనరించె గొడ్గుగతి నౌరా! వింత, యాసాధ్వి ని
ల్చినచోట న్నయనీయ మట్ల మొలచె న్లేజొంపము ల్పూలు మీ(
దను నేజొక్కటి వచ్చెదాపునకు నేత్రప్రీతి సంధించుచున్

ఉII ఇట్టి విచిత్ర చర్యలకు నెల్లను నెల్ల స్తవిద్యలం
దట్టు(డు కా( గలా(డు పరతత్వ విశారదు( డార్యసంతతు
ల్గట్టినభాగ్యరేఖ యలకాంతకు( బుత్రకు(డై క్షణంబునం
బుట్టె సమస్తలక్షణసముజ్జలమై తనమూర్తి యొప్ప(గన్

(తిరుపతి వేంకట కవులు 1956, పుట 17)

అని శుభ లక్షణాలకు విచిత్ర చర్యలకు నిలయంగా జన్మించిన కుమారుడిగా తిరుపతి వేంకట కవులు వర్ణించారు. పరతత్వ విశారదుడని వర్ణించారు. మబ్బులను దాటి ఉదయించు సూర్యునిలాగా తల్లి గర్భం నుండి బయటకు వచ్చిన బుద్ధుని జగద్రక్షక మూర్తిగా వర్ణించారు. లేత ఎండలు తగలక వనమంతా పండు బారిందని వర్ణించడంలో ఇప్పటి వరకు లోకం వెలుగు కోల్పోయి వుందని కవి వర్ణించారు.

బాలుని జన్మ సమయంలో తిరుపతి వెంకట కవులు ప్రకృతిలో వచ్చిన మార్పులతో పాటు బుద్ధుని, యశోధర గొప్పతనాన్ని కూడా వర్ణించారు.

మ॥ "అహహా! యెంత మహానుభావుడా కదా యాతండు దిక్పాలకు
లౌహి కేతెంచి ప్రసూసమేతముగ భర్మస్ఫీతమై యెక్కుడౌ
రహి నొప్పారెడి యానమం దునిచి గర్వం బింతయు న్లేక తా
ర్వహియింపఁ దగువారలై నగరికిం బ్రాపించి రప్పట్టునన్."

(తిరుపతి వేంకట కవులు 1956, పుట 18)

తల్లి ఒడిలోని శిశువు ఎర్రని కాంతులతో మెరసిపోతున్నట్లు దిక్పాలకులు ఆ పల్లకీని మోస్తున్న విషయం పౌరులెవ్వరికి తెలియదని వర్ణించారు. ఎంత మాత్రం కూడా గర్వం లేకుండా మోస్తున్నట్లు వర్ణించారు. మాయాదేవి గొప్పతనం గురించి దేవతలే స్వయంగా ఆమెను పొగిడినట్లు కవులు వర్ణించారు.

సీ. ఐరావతమునైన నక్కుఁ దన్నఁగ జాలు
చేవగల్గు ననేక పావళులును
నుచ్చైశ్శ్రవసముతో నొఱపుఁ జూపెడి చక్క
నైన వేగమువొల్చునశ్వతతులు
పవితోడ నెదిరించి బవరం బొనర్పంగఁ
జాలిన యాయుధసముదయములు
చింతామణికి సిగ్గుచేయఁజాలెడి మంచి
నిగ్గు గల్గిన రత్న నకరములును

తే.గీ॥ బునుఁగు గస్తురియు జవాజియును ససర్ఘ
మైన ముత్యాలహారమ్ము లట్టినేలు
వులు సుపాయనముగ నృపావళులు చూడం
దరలి వచ్చిరి తండోపతండములుగ ."

(తిరుపతి వేంకట కవులు 1956, పుట. 19)

సామంత రాజులు శిశువును చూడటానికి బహుమానాలతో వచ్చిన విషయాన్ని అద్భుతాన్ని వర్ణించారు. వారు ప్రయాణించే ఏనుగులు ఇంద్రుని ఐరావతాన్ని కూడా ఓడించగలవని వారు అధిరోహించిన

గుర్రాలు శబ్ద వేగంతో పోటీ పడగలవనీ వారు తెచ్చిన బహుమతులు గురించి వర్ణిస్తూ చింతామణికే సిగ్గు కలిగేరత్నాలట, పునుగు, కస్తూరి, జవ్వాజి, అనర్ఘమైన ముత్యాల హారాలతో వచ్చి దర్శించినట్లు అద్భుతంగా వర్ణించారు. ప్రజలు ఆనందంతో మంగళవాయిద్యాలను మధురంగా మ్రోగించి, అందరూ ఏకగీతం ఆలపించినట్లు వర్ణించారు. ఈ విధంగా ఆ శిశువు జననం సందర్భంగా మాయాదేవి, దేవతలు, పౌరులు సామంతరాజులు అందరూ ఆనందించినట్లుగా వ్రాసారు. కానీ శుద్ధోధనుడు శకునాలను చూసి విచారించినట్లు వర్ణించారు. శకునాలు చదివే గణకులు వివరించే వరకు అతను దుఃఖంతో ఉన్నట్లు వర్ణించారు.

" But King Suddhodana wist not of this ;
The portents troubled, till his dream readers
Augured a Prince of earthly dominance
A Chakravartin, such as rise to rule
Once in each thousand years; seven gifts he has
The Chakraratna, disc divine ; the gem
The horse, the Aswa - ratna, that proud steed
Which tramps the clouds ; a snow - white elephant,
The Hasti - ratna, born to bear his king
The crafty Minister, the General "
In con quered and teh wife of peerless grace
The Stri-ratna, love lier than the Dawn”.

(Edwin Arnold 1949, Page 11),

ఆర్నాల్డు తన పద్యంలో ఈ కుమారుడు వేయి సంవత్సరాలు ఈ జగత్తును పరిపాలించగల ప్రతిభ కలిగిన వానిగా వర్ణించాడు. ఇతనికి సప్త రత్నాలు ఉన్నాయి అని గణకులు వివరించారు. అవి చక్రరత్న ,రత్నం, చక్కని మంత్రి, స్త్రీ రత్న, అంటూ సప్త రత్నాలను వర్ణించారు. చక్రవర్తి చక్ర సంపద ( Wheel Tresure ) గురించి వివరిస్తూ ఈ చక్రానికి వెయ్యి ఆకులుంటాయి. వీటికి రత్నాలు పొదిగి వుంటాయి. ఒక చక్రవర్తి పుట్టినప్పుడు ఈ చక్రం కన్పిస్తుంది. అతడు చనిపోయినప్పుడు అంతర్ధానమౌతుందని బౌద్ధ మత గ్రంథాలు వివరిస్తున్నాయి. (వెంకటేశ్వరరెడ్డి అన్నపరెడ్డి 2008, పుట 134). ఈ సప్త రత్నాల వర్ణన తిరుపతికవుల బుద్ధ చరితలో కన్పించదు. అశ్వఘోషుని బుద్ధ చరితలో

ఈ సందర్భాన్ని పాదముద్రలను చూసి ఆ చిహ్నాలు సప్తఋషుల సమాహారంగా వర్ణించారు.

భారతీయ జీవనంలోని నమ్మకాలను బాగా అవగతం చేసుకొని ఆర్నాల్డ్ వర్ణించినట్లు ఇక్కడ గమనించాలి.

కుమారుని గొప్పతనం గురించి విన్న శుద్ధోధనుడు మహారాజు గొప్ప పండుగ జరపాలని పురజనులకు ఆజ్ఞాపించాడు.

" The King gave order that his town should keep
High festival ; there. fore the ways were swept
Rose - odoues sprinkled in the street, the trees
Were hung with lamps and flags, while merry crowds
Gaped on the sword - players, and posturers,
The nautch - girls in theire spangled skirts and bells
............................... Wrapped in skins of bear and dear".

(Edwin Arnold 1949, Page 12)

ఈ ఉత్సవ వర్ణన అశ్వఘోషుని బుద్ధచరిత్రలో లేదు. ఆర్నాల్డు కవి ఆ కాలం నాటి ఉత్సవాలను, పండుగలను చూసి వర్ణించారు. పండుగ సమయంలో ఇటువంటి వేడుక జరగటం మన సాంప్రదాయం. రోడ్లన్నీ శుభ్రంచేసి గులాబీ రేకులను రోడ్ల పొడవునా చల్లి, దారిపొడవునా చెట్లకు జెండాలు, దీపాలతో అలంకరించారు. నాట్య కత్తెలు వారి నాట్యంతో ఇంద్రజాలకులు వారి కనికట్లతో, కొందరు వివిధ రకాలైన జంతువు వేషాలతో ప్రజలను పరవశింపజేస్తున్నారు. తాళ్ళపై నడిచేవారు, రింగుల్లో గిర్రున తిరిగేవారు, పులుల్ని మచ్చిక చేసుకుని ఆడించేవారు, మల్లయుద్ధంచేసేవారు, కుస్తీపట్లు పట్టే వారితో వీధి అంతా నిండిపోయింది. డప్పులు వాయించేవారు, వీణానాదం చేసేవారు మొదలైన వాటితో రసిక సమాజాన్ని ఆనందడోలికల్లో ముంచేస్తున్నారు. శుద్ధోధన మహారాజుకి కుమారుడు జన్మించాడన్న వార్త విన్న వర్తకులు దూరప్రాంతాలనుండి విలువైన వస్తువులను బహుమతులుగా తెచ్చారు. బంగారు పళ్ళెంలో వివిధ బహుమతులు తెచ్చారు. కాశ్మీరునుండి శాలువాలు, టర్కీ దేశంనుండి సాయంత్రపు వెన్నెలను పోలిన పట్టువస్త్రాలు, వివిధ ద్వీపాలనుండి రప్పించిన మణిమాణిక్యాలు, సాగరతీరం నుండి తెచ్చిన శ్రేష్ఠమైన ముత్యాలు శ్రేష్ఠమైన మంచిగంధం, వివిధ రకాలైన ఆటవస్తువులు, అత్యంత సుందరమైన ఆభరణాలు, వస్త్రాలు, ప్రేమాభిమానాలతో, ఆనందోత్సాహాలతో సమర్పించి, తమ రాజభక్తిని చాటుకున్నారు. వారు ఆ రాజకుమారునికి ''సర్వార్థ సిద్ధుడు'' అనే అర్థం వచ్చేలాగ 'సిద్ధార్థుడు' అని పేరుపెట్టుకున్నారు. ఈ వర్ణన

అశ్వఘోషుని బుద్ధచరితలో కన్పించదు. తిరుపతి వేంకట కవులు ఈ వర్ణనను స్వీకరించలేదు. ప్రజలు ఆనందోత్సాహాలతో వేడుక చేసుకున్నట్లు ఒక పద్యంలో మాత్రమే వర్ణించారు.

## 4.1.5 అసిత ముని సందర్శనం :

శుద్ధోదనమహారాజుకి కుమారుడిగా బుద్ధభగవానుడు జన్మించిన విషయం గ్రహించి, ఆ భగవంతుని దర్శించి తన భక్తిని చాటుకోవడానికి 'అసితముని' వెళ్ళిన వృత్తాంతాన్ని తిరుపతి వెంకట కవులు, ఆర్నాల్డు కవి వారి భావాలకు అనుగుణంగా భిన్నరీతులలో వర్ణించారు. ఈ సన్నివేశాన్ని ఆర్నాలు కవి 32 పంక్తులలో వ్రాస్తే, తిరుపతి వెంకటకవులు దాదాపు 30 పద్యాలలో వ్రాసారు.

"A grey haired Saint Asita, one whose ears
Long closed to earthly things, Caught heavenly sounds,
And heard at prayers beneath his peepul - tree
The Devas singing songs at Buddha's Birth."

(Edwin Arnold 1949, Page 12)

ఆర్నాల్డు కవి అసితమహామునిని " A grey haired saint Asita" అన్నారు. చాలాకాలం ఈ భూమిమీద నివసించిన ముని అనీ, స్వర్గలోకపు శబ్దాలను గ్రహించే ప్రతిభావంతుడు, అందుకే బుద్ధుని జనన సందర్భంలో బుద్ధుని కోసం దేవతలు పాడిన పాటలు విన్నాడు. రావి చెట్టు క్రింద కూర్చుని ధ్యానముద్రలో ఉండే అతడే ఈ బుద్ధుడు అని గ్రహించి దర్శించటానికి వచ్చాడు. ఈ బాలుడు పెరిగి పెద్దవాడైయ్యే కొద్దీ అత్యంత జ్ఞాన సంపన్నుడు, తేజస్వి అవుతాడని ఆ బాలుని సమీపించంగానే శుద్ధోధన మహారాజు ఆ ముని గౌరవార్థం నమస్కరించాడు, మాయాదేవి ఆ బాలుని అసితముని పాదాల చెంత నేలమీద ఉంచి ఆశీర్వదించమని కోరింది.ఆ వృద్ధముని గట్టిగా ఏడ్చాడు " ఓ రాణి ! ఏమిచేస్తున్నావు అలా చెయ్యవద్దని, ఆ బాలుని నేల మీద పెట్టిన చోటులోని మట్టిని ఎనిమిది సార్లు ముఖానికి పూసుకున్నాడు. తర్వాత ఆ ముని ఓ బాలుడా ! నేను ప్రార్థిస్తున్నాను. నీవు అతడివే ! నేను గూలబీ రంగుకాంతిని చూశాను, పాదముద్రతను , మృదువైన ఆ స్వస్తిక్ చిహ్నాలను పవిత్రమైన ముప్పై రెండు చిహ్నాలను, పునీతమైన ఎనబైకి ముద్రలను చూశాను అన్నాడు. బౌద్ధ సాహిత్యంలో 32 చిహ్నాలు ఇవి.

ఈ చిహ్నాల్ని మహాపురుష లక్షణాలంటారు. ఇవి ఎవరి శరీరం మీద అతడు మహాచక్రవర్తి, బుద్ధుడుగాని అవుతాడు. ఈ లక్షణాలతో పాటు 80 గౌణ లక్షణాలు కూడా ఉంటాయి. 32 లక్షణాలు ఇవి

1. పాదముద్రలు సమతూకంతో పడతాయి
2. అరికాళ్ళలో ఇరసు - వేయి ఆకులున్న చక్రాలుంటాయి.
3. మడమలు పొడుచుకు వచ్చి ఉంటాయి.
4. చేతి వ్రేళ్ళు పొడవుగా ఉంటాయి.
5. చేతులు, కాళ్ళు కోమలంగా ఉంటాయి
6. చేతులు, కాళ్ళ వేళ్ళు వలలాగ ఉంటాయి.
7. గిలకలు ఎత్తుగా ఉంటాయి.
8. కాళ్ళు జింక కాళ్ళను పోలి ఉంటాయి.
9. వంగకనే చేతితో మోకాళ్ళను తాకగలడు.
10. అతడి పురుషాంగాలు ఒక కోశంలో మూయబడి ఉంటాయి.
11. రంగు మిసిమి ఛాయ
12. చర్మం కోమలం, స్నిగ్ధం - ధుమ్ము, ధూళి అతుక్కోలేవు.
13. శరీరంలో రంధ్రానికి ఒక్క రోమం చొప్పునే ఉంటుంది.
14. రోమాలు పైకి పెరుగుతాయి రోమం కాటుక రంగులో ఉంటుంది.
15. దేహం, బ్రహ్మ శరీరంలా అవక్రం - తిన్నగా ఉంటుంది.
16. సప్త కుంభాకార తలాలుంటాయి.
17. ముందరిభాగం - సింహం ముందరి భాగంలా ఉంటుంది.
18. భుజాల మధ్య పల్లం ఉండదు.
19. వటవృక్షంలా అవయువాలు అనుగుణ నిష్పత్తిలో ఉంటాయి. అతడి ఎత్తు అతడి బారకు సమానం.
20. ఊర్ధ్వ కాయం సమవర్తులం
21. అతడి అభిరుచి పరిపూర్ణం
22. దవడలు సింహపు దవడలు
23. అతనికి 40 పళ్ళు ఉంటాయి.
24. పళ్ళు సమానంగా ఉంటాయి.

25. పళ్ళ మధ్య సందులుండవు

26. కోరపళ్ళు ప్రకాశమానాలు

27. నాలుక సుదీర్ఘం

28. స్వరం కరవీక పక్షి స్వరం

29. నేత్రాలు గాఢ నీలాలు

30. రెప్పలు ఆవుకనురెప్పలు

31. భ్రూమధ్యంలో జుట్టు, దూది, ఈకలల్లా తెల్లగా మెత్తగా ఉంటుంది.

32. తలరాజు తలపాగలాగ ఉంటుంది.

వీటి గురించి బౌద్ధ సాహిత్యం వివరిస్తుంది.

(వెంకటేశ్వరరెడ్డి అన్నపరెడ్డి 2008, పుట 232)

ధర్మసంస్థాపనార్థం, మానవ లోకాన్ని రక్షించడానికి అవతరించాడు. ఎవరైతే ఈతనిని అనుసరిస్తారో, వారు ఈ సంసారమనే భవసాగరాన్ని దాటగలరు మరియు తొందరగా తనువు చాలించి జీవితపరమార్థం పొందుతారు, అని పలుకుతూ, ఓ రాజా! మానవజాతి అనే చెట్టుకిది మొగ్గ, ఇది కొన్ని సంవత్సరాలు తరువాత వికసిస్తుంది. అప్పుడు ఈ జగత్తు అంతా జ్ఞానమనే సౌరభంలోనూ, ప్రేమనే మకరందంతోనూ నిండిపోతుంది. ఈ రోజు రాజప్రసాదంలోనూ, మీ రాజకులంలోనూ ఒక అరవిందం వికసించింది, ఇది సంతోషకరమైందే కదా. కానీ అంతా సంతోషమే కాదు, కొంత దుఃఖం కూడా కన్పిస్తుంది. ఓ రాణి, లోకానికి కళ్యాణప్రదమైన జన్మనందించావు. నరులను, దేవతలను కలిపే ప్రవృత్తికి మార్గం వేసావు. బాధలు నిర్మూలించే జన్మనందించావు, ఈ జీవనక్లేశాలు, శాశ్వతం కాదు. కాబట్టి ఈ రోజునుండి ఏడు రోజులలోపు నీ కష్టాలు దుఃఖాలు పోతాయి అని ఆసితముని వివరించాడు. ఈ సన్నివేశాన్ని ఆర్నాల్డు ఇలా వర్ణించాడు.

" Henceforth art grown too sacred for more woe

And life is woe, therefore in seven days

Painless thou shalt attain the close of pain"

(Edwin Arnold 1949, Page 13)

ఆర్నాల్డు కవి అసితముని బోధనను చక్కగా వివరించారు. తిరుపతి వేంకట కవులు ఇదే భావాన్ని వర్ణణాత్మకంగా వివరించారు. అసితముని రాకను ఇలా వర్ణించారు.

చ॥ " చిరమున నుండి తాఁదపము సేయుచు యోగ సమాధినున్న స
త్పురుషుఁడు వృద్ధమూర్తి యసితుండను నొక్క మహాను భావుఁడు
ద్ధురగుణుఁడైన బుద్ధుఁడొక తొయ్యలికిం జనియించె నంచు నం
బరమున నొక్క వార్తవిని పట్టగ రాని కుతూహలంబునన్ "

(తిరుపతి వేంకట కవులు 1956, పుట - 20)

అసితముని ఈ లోకంలో చాలాకాలం నుండి తపస్సు చేసుకుంటూ యోగ సమాధిలో ఉన్న సత్పురుషుడని, బుద్ధుడు జన్మించాడని వార్తవిని పట్టరాని సంతోషంతో వచ్చినట్లు వర్ణించారు. మహారాజు ఆ మునిని తగిన విధంగా సత్కరించాడు. శుద్ధోదనుని అసితముని ప్రశంసించాడు. సంతోషంతో రాజు కుమారుని చూడటానికి తీసుకొని పోగా ఆ పుణ్య చరితుని దర్శించిన సందర్భంలో కవులు

తే॥గీ॥ " గౌరి తొడమీఁద నున్న కుమారుపగిదిఁ
దల్లి యొడినున్న పాపనిఁ దనియఁగాంచి
మరలె యతియును గన్నుల దొరలు నీరు
వంచి ఱెప్పలచే నప్పళించు కొనుచు ".

(తిరుపతి వేంకట కవులు 1956 పుట - 20)

అంటూ వర్ణించారు, ఇక్కడ పార్వతిదేవి, తనయుడు కుమారస్వామితో బుద్ధుని పోల్చడం కవులకు గల హిందూ మతాభిమానమే, ఆ కుమారుని చూసి కంట తడిపెట్టిన మునిని చూసి శుద్ధోధనుడు ఒక సాధారణ తండ్రిగా కలత చెందాడు. తనకాళ్ళు, చేతులు వణికాయి, దగ్ధస్వరంతో, దీనత్వంతో ఏమికథ మహాత్మా ! అని ప్రశ్నించాడు. తను మరణానికి సిద్ధంగా ఉన్నవాణ్ణి, నాకు కోరికలన్నీ తీరిపోయాయి, జలాంజలి ఇచ్చి నన్ను నా కుమారుడు తరింపజేస్తాడేమో అనుకున్నాను. నా ఉత్సాహం అంతరించిపోయే విధంగా, ఈ కుమారుడు దీర్ఘాయుష్కుడు కాదా! ఏమి జరగబోతుందో తెలియజేయండి, మహాత్మా మీకు నమస్కరిస్తాను అని శుద్ధోదనుడు వేడుకుంటాడు. నాకుమారుడు దుర్గుణాలు కలిగిన వాడు అవుతాడా? ప్రజల మేలు కోరడా? శత్రువులకు భయపడేవాడా ? ఇతరుల భార్యల్ని కోరుకొనేవాడా ! జూదరిగా మారతాడా ? వైరాగ్యంతో సంసారాన్ని విడిచిపెట్టేవాడా ? అంటూ శుద్ధోధనుడు భయపడతాడు. ఇటువంటి వర్ణన లైట్ ఆఫ్ ఆసియాలో లేదు. మన సాంప్రదాయానికి ప్రాధాన్యత ఇచ్చి కవులు వర్ణించారు. జాతకం చూపించి తల్లిదండ్రులు పిల్లల భవిష్యత్ తెలుసుకోవడం ఆనవాయితీ, మహారాజైన శుద్ధోధనుడు కుమారుని భవిష్యత్ గురించి ఆందోళన చెందుతుంటే తల్లి మాయాదేవి భిన్న కోణంలో తన కుమారుని గూర్చి ఉన్నతంగా ఆలోచిస్తుంది.

శా॥ “ అంతంతం గని యమ్మహామహుని మాయాదేవి లో నెంతయు

న్సంతోషం బిగు రొత్తనమ్ముని పదాబ్జాతద్వయిన్ వైచె శ్రీ

మంతుండుం గుణవంతుఁడు న్మిగుల ధీమంతుండు నాయుర్యశో

వంతుండు న్సుతుఁడౌ నటంచు; నటువైవ. న్యోగి దౌదవ్వులన్ ”

(తిరుపతి వేంకట కవులు 1956, పుట - 22)

తన కుమారుడు శ్రీమంతుడు, గుణవంతుడు, నిర్మలధీమంతుడు, ఆయుర్యశోవంతుడు అవుతాడని ఆ కుమారుని ముని పాదాల చెంత ఉంచగానే, ముని భయం, భక్తి కన్పించేట్లు ఆశ్చర్యంతో ఎంతటి పెద్దవారైనా ఈతనికి నమస్కరించాల్సిందే , ఈ మహానుభావుడు ఎవరికీ నరస్కరించదగ్గవాడు కాదు, అంటూ ఎవరికీ తెలియటం లేదని చేతులు జోడించి ఆ బాలునికి నమస్కరించాడు. బాలుడిని నేల మీద ఉంచిన ప్రదేశంలోని ధూళిని భక్తితో తన శిరస్సుకు ఎనిమిది సార్లు అద్దుకున్నాడు. ఆ శిశువు పాదాలకున్న చిహ్నాలు చూసి చెప్పలేనంత ఆనందంలో తన దైవభక్తి వ్యక్తమయ్యేట్లుగా.

క॥ “ బుద్ధుఁడవై జగముల కవి

రుద్ధం బగుజ్ఞాన మిచ్చిప్రోచుచును నసం

బద్ధపు మతములఁ ద్రుంచుచు

నిద్ధ చరిత నెగడఁ బుట్టితీవు మహాత్మా ”!

(తిరుపతి వేంకట కవులు 1956, పుట - 22)

అంటూ బుద్ధుని గొప్పతన్నాన్ని వర్ణించారు. అంతేకాకుండా మునిచేత ఇలా చెప్పించారు. దేవా నేను అతివృద్ధుడను, కాబట్టి జ్ఞానం నీవల్లపొందేందుకు నోచుకోలేదు, అయినా జగమంతా నిన్నుచేరి జ్ఞానం నీవల్ల పొందుతుంది, తరిస్తుంది దానిలో ఏ అనుమానం లేదు ప్రాప్తంలేని దానిని పొందలేము కదా! అయితే ఏమైంది.

క॥ “తన కప్రాప్యం బైనది

కొనవచ్చునె దానికేమి గుణఖని వగు నిన్

గనుఁగొనఁ గల్గెను సంతస

మును బొందితి నింతకన్నఁ బుణ్యమువలదే ”

(తిరుపతి వేంకట కవులు 1956, పుట - 22)

అని ముని సంతోషించాడు. శుద్ధోధన మహారాజుతో ముని ఓ రాజా! ముసలితనం తరంగాలుగా, మరణం కెరటాలుగా, రోగము నురుగుగా గల సంసారమనే సముద్రాన్ని దాటటం వీలుకాని జనులకు, ఆ

సంసారాబ్ధిని దాటించే దిక్కు ఈ కుమారుడు. కోరికలనే పాపాలలో చిక్కుకున్న పాపాత్ములకు మోక్షాన్ని ప్రసాదించేవాడు ఇతడే, కోరికలనే దావాగ్నిలోపడి కాలిపోయే మూర్ఖులకు ప్రాణదానం చేసే వాడు ఇతడే, పాపాలను కడిగేసే మేఘం ఈ శిశువే అంటూ అసితముని తాత్విక బోధచేసాడు. ఈ తాత్విక బోధ అడ్విన్ ఆర్నాల్డు రచనలోగానీ, అశ్వఘోషుని బుద్ధచరితలో గానీ కన్పించదు.

ఆ కుమారుని గొప్పతనం గురించి కవులు

మ॥ " నరపాలైక శిరోవతంస ! కడుధన్యం బయ్యె నీపుట్టు, వె
వ్వరు నీకు న్సరిగారు; నీ గృహము సౌభాగ్యంబగణ్యంబు ; జ్ఞా
నరసా యత్తత నెల్లలోకముల యజ్ఞానంబు వోకార్పని
ట్టరు తా మెచ్చుటనో జనింత్రు చిర రూఢిన్ దేవతాంశంబునన్ "

(తిరుపతి వేంకట కవులు 1956, పుట - 23)

దేవతాంశ వల్ల ఎక్కడోకాని ఇటువంటి వారు పుట్టరు అని బుద్ధుని గొప్పతనం గురించి వర్ణించారు తిరుపతి కవులు. తరువాత శుద్ధోధనమహారాజుతో తన భార్యకు రాబోయే మరణంగురించి వివరిస్తారు. ఆ సందర్భంలో కవులు చక్కని నాటకీయ శైలి పాటించారు.

శా॥ " ఏతాదృక్ష మహానుభావునకు మాతృత్వంబు చేకొన్న స
త్పాతివ్రత్యగుణాభిరామ వగు నీ బాముల్చ్యుతిం బొందుటే
లా తప్పున్ ? విను నేఁటి కేడవదినంబందున్ భవత్కాయసం
పాతంబౌ ; నిఁక సౌఖ్యదుఃఖముల సంబంధంబు నీకేటికిన్ "

(తిరుపతి వేంకట కవులు 1956, పుట - 24)

ఇటువంటి ఉత్తమ గుణాలు కలిగిన కుమారునికి జన్మనిచ్చావు. నీపాపాలు నశించకుండా ఉంటాయా! అంటూ నీవు మరణిస్తున్నావు అని పరోక్షంగా, ఇక సుఖదుఃఖాలతో సంబంధం నీకెందుకు అని ప్రశ్నిస్తాడు. . అలా ఆ యోగి చెప్పినట్లే జరుగుతుంది.

### 4.1.6 మాయాదేవి మరణం :

అసితమహాముని మాట ప్రకారం మయాదేవి ఆ రోజు నుండి ఏడవ రోజుకు మరణిస్తుంది. ఈ సన్నివేశాన్ని తిరుపతి కవులు

మ॥ " అని యయ్యోగి తనంతఁదా జనియె ; మాయాదేవియున్ యోగి చె
ప్పిన కాలంబునకున్ మృతింగని జగద్వేద్యంబుఁగా దేవతాం

గన లెల్లం దనుఁగొల్వ స్వర్గమున వేడ్కల్మీ అఁగా నొప్పె; స

త్యనిధుల్ యోగుట, సెప్పు వాక్యములవంధ్యమ్ముల్గదా యేరికన్ ”

(తిరుపతి వేంకట కవులు 1956, పుట - 24)

మాయాదేవి యోగి చెప్పిన కాలానికి మరణించింది. దేవతాస్త్రీలు ఆమెను సేవిస్తుండగా స్వర్గలోకానికి వెళ్ళింది. యోగులు చెప్పేమాటలు తప్పకుండా జరుగుతాయి అని కవులు వర్ణించారు. ఆర్నాల్డు కవి ఈ సన్నివేశానికి “ త్రయత్రింశ ” స్వర్గాన్ని జోడించారు.

" Which fell : for on the seventh evening

Queen Maya smiling slept, and waked no more

Passing content to " Traystrinshas" - Heaven

Where countless Deva worship her and wait

Attendant on that radiant Mother head "

(Edwin Arnold 1949, Page 13)

ఆర్నాల్డుకు భారతీయ తత్వశాస్త్రంమీద అవగాహనకు ఈస్వర్గలోక వర్ణన ఒక ఉదాహరణ. తరువాత మహాప్రజాపతి గౌతమ బుద్ధుణ్ణి పెంచే తల్లి బాధ్యతల్ని ఇలా వర్ణించారు.

" But for the Babe they found a foster - nurse,

Princess Mahaprajapathi - her breast

Nourished with noble milk the lips of Him

Who se lips comfort the Worlds "

(Edwin Arnold 1949, Page 13)

ఏ పెదాలైతే ప్రపంచానికి శాంతి సౌఖ్యం కతిగిస్తున్నాయో ఆ బాలునికి మహాప్రజాపతిగౌతమి తన చనుబాలు ద్వారా పవిత్రమైన అందించు భాగ్యం పొందినట్లు వర్ణించారు. ఈ విషయాన్ని తిరుపతి కవులు చాలా తేలికగా వివరించారు. బాలుని పెంచే బాధ్యత తన రెండవ భార్యకి అప్పగిస్తే ఆమె తన కన్న బిడ్డలాగా చూసుకున్నట్లు వివరించారు.

క॥ “ జ్ఞాని యగు నీతఁడితరుల

జ్ఞానం బిడియిట్లు ప్రోవంగలఁడను గతిన

ద్దాని చనుఁబాలుని

ప్రాణంబులు నిలిపి పెనిచె బలుపు మిగలంగన్ ".

(తిరుపతి వేంకట కవులు 1956, పుట - 24)

గౌతమి తన చనుబాలతో ఆ బాలుని ప్రాణాలు నిలిపి, శక్తివంతునిగా పెంచినట్లు వర్ణించారు. తిరుపతి కవులు ఆ కుమారునికి ఇక్కడ పేరుపెట్టారు.

" శుద్ధోదనుఁడును బదియవదినంబున సర్వార్థ సిద్ధుండను నామంబొనరించని . . . ."

భారతీయ సాంప్రదాయాన్ని కవులు పాటించారు. ఆర్నాల్డు కవి, సామంతులు, ప్రజలు ఆ బాలునికి పేరు పెట్టినట్లుగా వ్రాసారు.

ప్రజాపతి గౌతమి పెంపకంలో బాలుడు పెరుగుతున్నపుడు రాజ్యం సుభిక్షంగా ఉన్నట్లు కవులు చక్కగా వర్ణించారు. ఈ వర్ణన ఆర్నాల్డు కావ్యంలో కన్పించదు. ఇక్కడ తిరుపతి కవులు అశ్వఘోషుని అనుకరించారు.

సీ॥ ' నెల మూఁడు వానలు నియతిగా వర్షించెఁ

బుడమి సదా సస్యపూర్ణమయ్యెఁ

..................... బిన్న నెలమాడ్కిఁ బుత్రుండు పెరుఁగుచుండ

(తిరుపతి వేంకట కవులు 1956, పుట - 25)

ఆ రాజ్యంలో నెలకు మూడు వానలు నియమంగా పడుతున్నాయని భూమి ఎల్లపుడూ పంటలతో నిండిందనీ, గోవులు కుండలు నిండేట్లుగా పాలు ఇస్తున్నాయినీ, రాజ్యంలో చతురంగ బలాలు విస్తరించాయనీ, దుర్మార్గులు పట్టణానికి దూరమయ్యారనీ, రాజ్యంలో చోరులు, జారుల బాధలేకుండా పాపం నశించిపోయిందనీ, రాజ్యంలో గొడ్రాలు లేకుండా పోయిందనీ, రాజ్యంలో కరువు, లేమి, దారిద్ర్యం కనిపించకుండానే పోయాయి అనీ వర్ణించారు. కుమారుడు కపిలవస్తు నగరంలో చందమామలాగ పెరుగుచున్నాడని వర్ణించారు.

ఇంకా అడగ్గానే ఇవ్వనివారు, వ్రతం చెయ్యనివాడు, అబద్ధం ఆడేవాడు, బంధువుల మేలు కోరనివాడు, అసూయ మనస్సులో కలవాడు. ఒక్కడుకూడా భోదిసత్వుడు పెరుగుతున్న రాజ్యంలో లేరనీ శుద్ధోధన మహారాజు ప్రజల కొరకు పూలతోటలు, నూతులు, బావులు, దేవాలయాలు, పెద్దపెద్ద సత్రాలు కట్టించాడనీ, ఆ రాజ్యంలో కోరికలు తీర్చుకొనేందుకు ఒక్కడు కూడా డబ్బు దాచుకోకుండా, ధర్మం చేసేవారనీ ఇలా కపిలవస్తు రాజ్యంలాగానే సర్వార్థసిద్ధుడు కూడా వృద్ధి పొందుతున్నట్లు వర్ణించారు. ఇక్కడ తిరుపతి కవులు అశ్వఘోషుని బుద్ధ చరితను అనుసరించి వర్ణించారు.

### 4.1.7 సిద్ధార్థునికి విద్యాబోధన :

కుమారునికి ఎనిమిదవ సంవత్సరంలో విద్యాబోధన శుదోధనుడు తన మంత్రులను సమావేశపరిచి, వారితో ఆలోచించి తన కుమారునికి విద్య నేర్పేందుకు తగిన గురువు ఎవరో చెప్పమని అడిగిన సందర్భంలో విద్యావశ్యకతను ఆర్నాల్డు చక్కగా వర్ణించారు.

" All that a Prince should learn for still he shunned

The too vast presage of those miracles

The glories and the suffering of a Buddh "

(Edwin Arnold 1949, Page 13)

అశ్వఘోషుడు బుద్ధుని విద్యార్థన సందర్భంలో అనేక శాస్త్రాలో వాటిల్లో ప్రావీణ్యం సంపాదించడానికి కొన్ని సంవత్సరాలు పడతాయి వాటిని అని క్లుప్తంగా ముగించాడు. ఆర్నాల్డు ఈ సంఘటనను విస్తరించి వర్ణించారు. "పంచ భూతాలతో నిండిన సృష్టి అంతా ఆ మహానీయుని ముందు అలరారుతుందనే సత్యాన్ని తెలుసుకోలేకపోయాడు " అని బిడ్డల మీద తల్లిదండ్రుల వాత్సల్యం అన్నింటినీ మరిపిస్తుంది కదా ! ప్రశ్నిస్తాడు.

తిరుపతి వేంకట కవులు ఈ సందర్భంలో కుమారుని విద్యాబుద్ధుల్ని గురించి ఇలా వర్ణించారు.

ఉ॥ " అంతియె కాని యీతఁడు మహాత్ముఁడు వీనికి నిట్టి విద్యలా
వంతయు జ్ఞానదాయకత నందమి నిక్కము భూత పూర్వమై
యంత యు నిమ్మహామహునియం దలరారునటం చెఱుంగ ; డౌ
సంతతి యందు వత్సలత సర్వమును న్మఱపింపఁ జేసెడిన్ "

(తిరుపతి వేంకట కవులు 1956, పుట - 26)

ఆ సమయంలో మంత్రులందరూ విశ్వామిత్రుని గుణాల గొప్పతనం వివరించి, అతనొక్కడే ఈ బాలునికి విద్యబోధించడానికి అర్హుడని వివరిస్తారు. ఈ సందర్భంలో తిరుపతి కవులు భారతీయ సాంప్రదాయ ప్రాధాన్యత నిచ్చి, అక్షరాభ్యాసం సమయంలో చేసే వేడుకను వర్ణిస్తారు. ఈ వర్ణన అశ్వఘోషుని బుద్ధచరితలో లేదు, ఆర్నాల్డు కావ్యంలోనూ లేదు.

చ॥ " అనవుడు నట్లకాక యని, యానృపుఁడా బుధుఁ బిల్వఁ బంచి పు
త్రుని శుభ, మౌముహర్తమునఁ దోరపుటుత్సవ మాచరించి, య
య్యనఘున కొప్పగించి మణిహార పరంపర లగ్రహారముల్

ధనమును ధాన్యమున్యము చితంబులు వస్త్రములిచ్చి పుచ్చుచున్. ”

(తిరుపతి వేంకట కవులు 1956, పుట - 26)

వేడుక జరిపించి విశ్వామిత్రునికి మణిహారాలు, అగ్రహారాలు, ధనం, ధాన్యం వస్త్రాలిచ్చి సత్కరించినట్లు వర్ణించారు. కవులు ఈ సన్నివేశాన్ని 4 పద్యాలలో ముగించారు. ఆర్నాల్డు కవి ఈ సంఘటనను విస్తరించి శాస్త్ర రహస్యాలకు ప్రాధాన్యత ఇచ్చి వర్ణించారు.

" Thus Viswamitra came and heard commands

And, on a day found fortunate, the Prince

Took up his slate of ox-red sandal - wood,

All beautified by gems around the rim ,

And sprinkled smooth with dust of emery,

These took he, and his writing stick, and stood

With eyes bent down before the Sage, who said,

"Child, write this Scripture," speak slow the verse

Gayatri named, which only High born hear :-

“Om tatsaviturvarenyam

Bhargo devasya dhimahi

Dhiyo yo na prachodayat "

(Edwin Arnold 1949, Page 14)

పలకను వర్ణిస్తూ రాతితో తయారుచేయబడింది. దాని చుట్టూ రత్నాలు తాపడం పెట్టి అలకరించి, మృదువైన గంధాన్ని చుట్టూ పూసి అలంకరించారని వర్ణించాడు. కుమారుడు వినయంగా నిలబడి గురువు చెప్పిన విధంగానే నెమ్మదిగా గాయత్రి మంత్రాన్ని పఠించినట్లు వర్ణించాడు. ఆర్నాల్డు గాయత్రీ మంత్ర పవిత్రత గురించి వివరిస్తూ,

ఉన్నత కులంలో జన్మించిన వారుమాత్రమే వినాలనే నియమాన్ని వివరిస్తారు. గురువు చెప్పటం ముగించగానే వెంటనే “ ఆచార్య” అని వినయంగా సంబోధిస్తూ నేను వ్రాశాను అనే సమాధానం వస్తుంది. గురువు చెప్పిన మంత్రాన్ని ఒక లిపిలోనే గాకుండా అనేక లిపుల్లో వ్రాసినట్లు ఆర్నాల్డు వర్ణిస్తాడు.

" Not in one script, but many characters -

The sacred verse, Nagri and Dakshin, Ni,

Mangal , Parusha, Yava, Tirthi, UK,
Darad, Sikyani, Mana, Madhyachar,"

(Edwin Arnold 1949, Page 144)

ఈ వర్ణనను బట్టి ఆర్నాల్డు కవికి భారతీయ భాషలు, లిపిల మీద గల అవగాహన అర్థం చేసుకోవచ్చు. పాదసూచికలో కవి ఈ లిపుల వివరాల గురించి ప్రాచీన భారతదేశంలో చలామణి ఉండే లిపులు అనీ, వాటిలో నాగరి లిపి మాత్రమే ఇప్పటికాలంలో చలామణి అవుతుందని వివరించారు.

" The pictured writings and the speech of signs,
Tokens of cave-men and the sea people
Of those who worship snakes beneath the earth,
And those who flame adore and the Sun's orb,
The Maginas and the dwellers on the mounds;
Of all the nations all strange scripts he traced
One after other with his writing - stick
Reading the masters verse in every tongue
And Viswamitra said, it is enough
Let us to numbers "

(Edwin Arnold 1949, Page 15)

వారి లిపులగురించి, వారిభాషలు, చిహ్నాలగురించి వివిధ ప్రాంతాలలో నివసించే ప్రజలగురించి పద్యరూపంలో విశ్వమిత్రుడు వివరించాడు. గుహల్లో నివసించే ప్రజలు, సముద్రతీరంలో, పాతాళలోకంలో నివసించే ప్రజలు వారు పూజించే నాగదేవతలు, సూర్యచంద్రులను ఉపాసించే ప్రజలగురించి, ఇలా అన్ని లోకాల్లోని ప్రజల గురించి యక్షులు, కిన్నెరలు, నాగ, ఖరేష్ఠీ, మొదలగు ప్రజల లిపులగురించి, జీవన విధానం గురించి, ప్రతినాలుక మీద వచ్చే శబ్దంగురించి వివరించి ఇది చాలు ఇక మనం గణితం నేర్చుకుందాం అని అనగానే విశ్వామిత్రుడు కుమారుడిని సంఖ్యా శాస్త్రం మొదలు పెట్టి లక్షవరకు గురువు చెపితే అక్కడనుండి శిష్యుడు తరువాతి మానం చెపుతాడు

" After him the child
Named the digits, decades, centuries, nor paused,
The round Lakh reached, but softly murmured on

Then comes the koti, nahut, ninahut,
Khamba, viskhamba, abab, attata,
To kumuds, gundikas, and utpalas,
By pundarikas unto padumas,
Which last is how you count the utmost grains "

(Edwin Arnold 1949, Page 15)

అలా కోటి తరువాత నక్షత్రాలను కొలిచేమానం, అష్టగ్రాహిం అనే ధూళిని కొలిచే మానం, కోటి కథ (Koti - Katha) సముద్రంలో నీటి బొట్టును కొలిచే మానం, వృత్తాలను కొలిచేమానం, ఇంకా అనేక కొలమానాలను అభ్యసించాడు.

" Sarvanikchepa, by the which you deal
With all the sands of Ten Crore Gungas, If one seeks
More comprehensive scale, the arithmic mounts
By the Asankya, which is the tale
Of all the drops that in ten thousand years
Would fall on the worlds by daily rain ;
Thence unto Maha Kalpas by the which
The Gods Compute their future and their past "

(Edwin Arnold 1949, Page 16)

అనంతం వరకు అధ్యయనంచేసి, కల్పం, మహాకల్పలను కూడా చదివాడు. కుమారుని తెలివితేటలకు మెచ్చుకొని - చాలా బాగుంది కుమారా ఇక మనం క్షేత్రమితి గురించి తెలుసుకుందాం అనగానే చాలా వినయంగా అలాగే ఆచార్య అని సమాధానమిస్తాడు.

" Humbly the boy replied, Acharya ! "
Be pleased to hear me Paramanus ten
A parasukshma make ; ten of those build
The trasarene, and seven trasarenes
One motes length floating in the beam, seven motes
The whisker point of mouse, and ten of these

One likya ; likhyas ten a yuka, ten

Yukas a heat of barley, which is held

Seven times a was P-Waist. So unto the grain.

(Edwin Arnold 1949, Page 16)

పది పరమాణువులు కలిసి ఒక పరసూక్ష్మం అంటారు. పది పరసూక్ష్మాలు కలిసి ఒక త్రిసరేణువు అవుతుంది. ఏడు త్రిసరేణువులు కలిసి ఒక కణమవుతుంది, ఏడు కణాలు కలిసి ఒక కేశాగ్రంగా చెపుతారు. పది కేశాగ్రాలు కలిస్తే ఒక 'లిఖ్య' అవుతుంది. పది లఖ్యలు ఒక 'యుక', పది యుకలు కలిసి ఒక 'గింజగా' చెపుతారు. పది గింజలు కలసి ఒక 'వేలి కణుపు', 12 కణుపులు ఒక బెత్తెడు, ఇంకా వివిధ రకాల కొలతల గురించి చారెడు, మూరెడు, బారెడు, మొదలైన కొలతల్నీ చెప్పాడు. తరువాత శ్వాసల దూరం గురించి వివరిస్తాడు. ఊపిరి తిత్తులనిండా గాలిపీల్చి వేగంగా వదిలే దూరాన్ని శ్వాస అంటారు. అటువంటి శ్వాసలు (Breath) 40 ని ఒకగో (gow) అంటారు. నాలుగు గోలు కలిసి ఒక 'యోజన' అవుతుంది. గురు దేవా! ఒక యోజనంలో ఎన్ని అణువులుంటాయి అని ప్రశ్నిస్తే, తరువాత అణుయోగం గురించి వివరించాడు. అవన్నీ విన్న విశ్వామిత్రుడు -

" Prostrate before the boy ; "for thou," he cried,

Art Teacher of they teachers - thou not I

Art Guru Oh I worship thee, Sweet Prince!

That camest to my school only to show

Thou knowest all without the books, and know'st

Fair reverence besides "

(Edwin Arnold 1949, Page 17)

విశ్వామిత్రుడు సిద్ధార్థుని తెలివితేటలు తెలుసుకుని నీవు సకల గురువులకు గురువువి, నీవే నాకు గురువువి నేను నీకు గురువునుకాను. నీకు నా ప్రణామాలు. నీ పదములు పరమపావనమైనవి. నా పాఠశాలకు నీవు కేవలం దర్శనార్థం వచ్చావు. పుస్తకం లేకుండానే సకల తత్వాలు నీకు తెలుసు. తపసంపన్నులకు గురువులకు ఆధారభూతమైన విద్యనీకు తెలుసు అని ప్రశంసించాడు. బుద్ధుడు సగౌరవంగా లేచి నిలబడి, గురుజనులందరికీ వినయ, విధేయతతో, అపారజ్ఞాన సంపదతో ముఖవర్చసు రాజతేజము గోచరించుచుండగా, ఎంతో మృదుబాషియై, మనసు ఎంతో కోమలమైనదై, శూరత్వం కలవాడై కన్పిస్తూ సిద్ధార్థుడు స్నేహితులతో కలిసి తిరుగుతున్నాడు. రాజభవనం ఎదురుగా రథాన్ని నడుపుతుంటే

తనంత సాహసవంతుడు, తనకు సాటి వచ్చేవారు ఎవరూ లేరనిపిస్తుంది. అన్ని పోటీల్లో పాల్గొని అందరి మన్ననలు పొందుతున్నాడు, ప్రతిరోజూ అన్ని విషయాల్లో ఆసక్తి చూపుతుండేవాడు. ఏ విషయంలో అయినా అపజయం సంభవిస్తే చింతాక్రాంతుడై కూర్చుండేవాడు. ఈ విధంగా సిద్ధార్థుని విద్యాపాటవాన్ని ఆర్నాల్డ్ అద్భుతంగా వర్ణించారు.

తిరుపతి వేంకట కవులు ఆర్నాల్డు కవి వ్రాసిన భావాన్నే అనుకరించి రచించారు. అనంతరం ఈ విషయాన్ని విశ్వామిత్రుడు శుద్ధోధన మహారాజుకు వివరించినట్లు వర్ణించారు.

బంగారం, పట్టువస్త్రాలు, అగ్రహారాలు మొదలైనవి బహుమానంగా పొంది వెళ్ళినట్లు వర్ణించారు.

### 4.1.8 హంసప్రాణరక్షణ :

ఎడ్విన్ ఆర్నాల్డు రచించిన లైట్ ఆఫ్ ఆసియా కావ్యంలో రసవత్తరమైన కథలలో చెప్పుకోదగ్గది హంసప్రాణ రక్షణ. అశ్వఘోషుని బుద్ధచరిత్రలోకూడా లేని కథను రసవత్తరంగా తీర్చిదిద్ది బుద్ధుని కరుణకు ప్రతీకగా వర్ణించారు. ఈ కథను తిరుపతి వేంకట కవులు స్వీకరించి రమ్యత చెడకుండా వివరణాత్మకంగా రసవత్తరంగా రచించారు. హంస ప్రాణ రక్షణ కథ ఆర్నాల్డ్‌కవి ఇలా ప్రారంభించారు.

" In the Royal garden on a day of spring
A flock of wild swans passed, Voyaging north
To their nest placess on Himalaya breast.
Calling in love notes down their snowy line
The bright birds flew, by fond love piloted ;
And Devadatta, cousin of the Prince
Pointed his bow, and loosed a wilful shaft
Which found the wide wing of the foremost swan
Broad - Spread to glide upon the free blue road
So that it fell, the bitter arrow fixed,
Bright scarlet blood - gouts staining the pure plumes.
Which seeing, Prince Siddartha took the bird
Tenderly up, rested it in his lap -
Sitting with knees crossed , as lord Buddha sits -

And, soothing with a touch the  wild things fright ............................".

(Edwin Arnold 1949, Page 18)

అంటూ మొదలు పెట్టారు. వసంత ఋతువులో ఒక రోజు సిద్ధార్థుడు తోటకూర్చుని తెల్లని హంసలను చూస్తున్నాడు. అవి ఉత్తర దిశగా, తమ గూళ్ళవైపు కలకలారావాలు చేసుకుంటూ బారులుగా ఎగురుకుంటూ పోతున్నాయి. దేవదత్తుడు తన విల్లు ఎక్కుపెట్టి హంసను లక్ష్యంగా చేసుకొని వేసాడు. అది వెళ్ళి హంస రెక్కలకు తగిలింది, వెంటనే అది నేలకూలింది. తెల్లని హంస యొక్క రెక్కలు రక్తసిక్తమయ్యాయి. ఆ హంసను తన ఒడిలోకి తీసుకొని పద్మాసనం వేసుకొని ప్రేమామయమైన హస్తం ఆ ప్రాణికి తగలగానే కంపించింది. దడదడలాడే ఆ పక్షికి స్వాంతన చేకూర్చాడు, లేత అరిటాకు వంటి చేతులతో ఎత్తుకుని ముద్దాడాడు. ప్రేమతో పలకరించే వ్యక్తిని చూసి బాధ ఇనుమడించింది. సిద్ధార్థుడు ఆ గాయంమీద ఆకుపసరు తెచ్చి పిండి ఎంతో ఉపచారం చేసాడు. ఆ పక్షి బాధతో కన్నీళ్ళ పర్యంతమయింది.

" Then some one came who said " My Prince hath shot
A swan, which fell among the roses here
He bids me pray you send it. Will you send ?"
" Nay", quoth Siddhartha, ' if  the bird were dead
To send it to the slayer might be well,
But the Swan lives, my cousin hath but killed
The God-like speed which throbbed in this white wing."

(Edwin Arnold 1949, Page 18)

వచ్చిన సేవకుడు మారాజు ఆ హంసను కొట్టాడు. నిన్ను అడిగి తీసుకురమ్మన్నాడు. పక్షినిచ్చి పంపమని అంటాడు. సిద్ధార్థుడు లేదు, నేను పంపనన్నాడు " ఒకవేళ పక్షి మరణించి ఉంటే వేరు, కానీ అది జీవించి ఉంది", దానిమీద అతనికి ఎటువంటి అధికారం లేదు అని వివరించాడు. దేవదత్తుడు వచ్చి, జీవించినా మరణించినా ఎవరైతే నేలకూల్చారో వారి దేపక్షి ఆకాశంలో ఎవరూ లేరు, క్రిందపడింది కాబట్టినాదే ఈ పక్షి ఇస్తావా లేదా ? అని వాదిస్తాడు

" ............................. Then our lord
Laid the swans neck besides his own smooth cheek
And gravely spake, Say no ! the bird is mine
The first of myraid things which shall be mine

By right of mercy and love's lord liness

......................................................”

(Edwin Arnold 1949, Page 18)

సిద్ధార్థుడు ఆ పక్షి కంఠాన్ని సున్నితంగా తన బుగ్గలకు తాకించుకొని గంభీరంగా ఇలా అన్నాడు. నీవు పలికింది సబబుగా లేదు. ఈ విహంగమము నాది, నీకు ఇవ్వను. జీవులు సుసారంలో పలురకాలుగా ఉంటాయి. ప్రేమ, దయకల్గి ఉండటం, దైవత్వం, మానవజాతికి దయాధర్మం నేర్పిస్తాను. మూగజీవుల మనసులోనికి మాటలు నింపుతాను. మనిషి ఒంటరివాడు కాడు. వచ్చిన ఈ కష్టాన్ని తొలగించడానికి ఈ విషయాన్ని విజ్ఞుల దృష్టికి తీసుకెళదాం, వారి తీర్పుకై మనం ఎదురు చూద్దాం అని రాజసభలో ఈ సమస్య చర్చించారు. ఒక్కొక్కరు ఒక్కొక్క రీతిలో పలికారు. అలా ఉండగా అందరి మధ్యలో నుంచి ఒక అపరిచిత పండితుడు లేచి ( unknown priest)

" If life be aught, the saviour of a life

Owns more the living thing than he can own

Who sought to slay - the slayer spoils and wastes

. . . . . . .  . . . . . . . . "

(Edwin Arnold 1949, Page 19)

“ జీవరక్షకుడికి జీవం మీద అధికారం ఉంది, కూల్చాడంటే అతడు నాశనాన్ని కోరుకుంటువాడు రక్షించిన వ్యక్తి సిద్ధార్థుడు కాబట్టి హంసమీద అధికారం తనకే ఉంది, అతనికే ఇవ్వండి ”అని పల్కగానే సభాసదులందరికీ అది

ఉచితమైన సలహాగా తోచింది అందరూ ఒక్కసారిగా లేచి అతనికోసం వెతికారు. కానీ అప్పటికే ఆ పండితుడు సభలో నుండి వెళ్ళిపోయాడు.

" And some one saw a hooded snake glide forth

The god come oft times thus ! So our Lord Buddha

Began his works of Mercy. ”

(Edwin Arnold 1949, Page 19)

అక్కడదారిలో పాము ప్రాకుతూ వెళ్ళిపోవటం చూసారు అని ఆర్నాల్డు వర్ణించారు. భగవంతుడే వచ్చినట్లు, పామురూపంలో మరలా వెళ్ళిపోయినట్లు వర్ణించారు. ఇక్కడ హిందూ మత విశ్వాసాలకు ఆర్నాల్డు ప్రాధాన్యతనిచ్చి వర్ణించారు. ఈ విధంగా మన దేవుడైన బుద్ధుని దయామయ కార్యక్రమాలు

ప్రారంభించినట్లు వర్ణించారు.

తిరుపతి వేంకట కవులు ఈ భావాలను యథాతథంగా స్వీకరించి పద్యాత్మకంగా అందంగా వర్ణించారు. తీర్పుచెప్పిన విద్వాంసుని గురించి కవులు వచనంలో " భగవంతుండగు నొక విద్వాంసుడు నిష్పక్షపాతంబగు మతంబులో ఇట్లనినె" అని వర్ణించారు. ఆ విద్వాంసుడు వెళ్ళిపోయిన సందర్భం కవులు దాటవేసారు, కానీ ఆనాటినుండి సమాజంలో మార్పు వచ్చినట్లు వర్ణించారు.

క॥ " నాఁటఁ గొఁలె నెల్లనరులకు నే ప్రాణి
నేని హింసచేయు టెగ్గ టంచుఁ
దేట తెల్లముగను దెలియంగనయ్యె : న
హింసఁబోలు ధర్మమెందుఁగలదె ! "

(తిరుపతి వేంకట కవులు 1956, పుట 30-31)

సమాజం హింసించడానికి సిగ్గు పడటమే గాక, అహింస గొప్పతనాన్ని సమాజం గ్రహించినట్లు వివరించారు. తరువాత సిద్ధార్థుడు ఆ హంసను పూర్వదశకు తెచ్చి ఆకాశానికి వదిలేయగా సంతోషిస్తూ వెళ్ళిందని ఇటువంటి మంచిపనులు బుద్ధుడు ఎల్లపుడూ చేస్తున్నాడని వర్ణించారు. ఆర్నాల్డ్ కథకు కొన్ని అంశాలు జోడించి మరింత రసవంతంగా తిరుపతి కవులు ఈ కథ వర్ణించారు.

**4.1.9 సిద్ధార్థుని యవ్వనశోభ వర్ణన :**

సిద్ధార్థుడు యుక్తవయసుకొచ్చి అందచందాలను సంతరించుకొనే వర్ణన తిరుపతి కవులు మాత్రమే చేసారు. ఇది ఆర్నాల్డు లైట్ ఆఫ్ ఆసియాలో కనిపించదు. కవులు అశ్వఘోషుని బుద్ధచరితను అనుసరించి భావాన్ని స్వీకరించినా తమదైన శైలిలో ప్రబంధరీతిలో అద్భుతంగా వర్ణించారు.

సీ॥ " ఆజానులంబంబులై కరంబులు గ్రాలె
వక్షంబు తులితకవాట మయ్యెఁ
గందోయి కర్ణాంతకమనీయకమ్మయ్యె
నారవం బబ్దగంభీర మయ్యె
బలము సింగముతోడితులన కెక్కువయయ్యె
ధైర్యంబు మదిలోనఁదా వొనర్చె
మొగము శ్మశ్రులమయి ముద్దుఁజూపగఁసాగె ఫాలంబు మిగుల విశాలమయ్యె "

తే॥గీ " దేహమున నొక్కలవణిమ దీటుకొని యె

జంఘలకుఁ బాటవంబు విస్తార మయ్యె

నతులసుగుణాబ్ధియైన సిద్ధార్థునకు"

నిండుజవ్వన మదిమేన నిండునంత."

(తిరుపతి వేంకట కవులు 1956, పుట - 31)

యుక్తవయసులో మోకాళ్ళను దాటిన పొడవాటి చేతులతో, వక్షస్థలం విశాలమైనదై, కనులు రెండూ చెవులవరకూ వ్యాపించి, చూడటానికి కమనీయమై, కంఠస్వరం సముద్ర గంభీరమైనదని, సింహంతో సమానమైన బలం కలిగి ధైర్యం మదిలో స్థిరమైనదని, గడ్డం, మీసాలతో ముద్దులొలకించే ముఖం , నుదురు భాగం విశాలమై, శరీరం బిగువై, పిక్కలబలం విస్తారమై సకల గుణాలు కల సిద్ధార్థుడు నిండు యవ్వనం సంతరించుకున్నట్లు వర్ణించారు.

**4.1.10 వసంత ఋతువర్ణన :**

సిద్ధార్థుడు సంపూర్ణ యవ్వనవంతుడౌతున్న సందర్భంలో తిరుపతి వేంకట కవులు ప్రబంధరీతిని అనుసరించి ప్రకృతిని వర్ణించారు. ఈ వర్ణన - ఆర్నాల్డు లైట్ ఆఫ్ ఆసియాలో కన్పించదు. కవులు అశ్వఘోషుని అనుకరించి వర్ణించారు.

క॥ " ఋతువులకు రాజు, తతదు

ర్గతులకు ధనికులకు నొక్కగతిసౌఖ్యమ్ముఁన్

జతకూర్చుజాణ, కుంజన

సతుల యదృష్టం బొదవె వసంతం బంతన్ "

(తిరుపతి వేంకట కవులు 1956, పుట - 31)

ఋతువులకు రాజైన వసంతం, దరిద్రాలకు, ధనవంతులకు ఒకే విధంగా సౌఖ్యం అందించే జాణస్త్రీవలె, పొదరిళ్ళవలె కనిపించి లోకమంతా వ్యాపించింది. పండుటాకులు రాల్చివేసి చెట్లు వాడిపోయే సమయానికి చిగురులు తెచ్చింది. నిగనిగలాడే చిగురులనుండి పసరు మొగ్గలు పుట్టుకొచ్చాయి, ఆ మొగ్గలు అంతలోనే కాస్త సౌరభాన్ని పొంది అరవిచ్చి, పువ్వులై పరిమళాన్ని మోసుకొచ్చాయి. వసంతం, ఆ పువ్వులలో పుప్పొడలో, మకరందం ఎక్కువగా ఉండటం వల్ల తుమ్మెదలు వాటిచుట్టూ తిరుగుతున్నాయి అన్ని దిక్కులోను సుగంధం వెల్లివిరిసింది. వసంతం విస్తరించే కొద్దీ పట్టణంకన్నా పల్లె, పల్లెకన్నా ఉద్యానవనం, ఉద్యానవనం కంటే అడవి అత్యంత సౌఖ్యంగా మారాయి. నదీ తీరాలు, ఉద్యానవన నీడల్లో సముద్రం ఒడ్డున కట్టిన మేడల్లో ప్రజలు సేదతీరుతున్నారు. చెట్లుబాగా పెరిగి రసవంతం సుగంధభరితమైన ఫలాలతో ఉన్నాయి. తుమ్మెదలు, కోకిలలు, చిలుకలు, గోరువంకలు, శ్రావ్యంగా

కూయటం వలనో, చల్లని గాలులవలనో వసంత ఋతువు సాయంత్రం చాలా ఉన్నతంగా ఉన్నట్లు ప్రకృతిని అద్భుతంగా తిరుపతి కవులు వర్ణించారు.

సీ॥ " లత లన్నియును బుష్పవతులై నగంబుల
నంచితంబుగఁగౌఁగిలించు కొనియె
మందంబులై మంచిగంధపుఁదావితో
జెలరేగి నునుగాడ్పులలము కొనియె
దోర ముగ్గినపండ్లు నోటిచేఁగొఱుకుచుఁ
గొదమ చిల్కలదండు కూయఁ దొగఁగాఁ
న్నగముల నింపు దనర్చె నయనంబులకున్

(తిరుపతి వేంకట కవులు 1956, పుట - 33)

పూలు పుష్పవతులై (పూలు వికశించినవి) భవనాలను కౌగిలించుకొన్నాయి. మదించిన మంచిగంధపు సువాసనలతో పిల్లగాలులు చెలరేగినవి, దోరగా ముగ్గిన పండ్లను ముక్కుతో కొరుకుచూ కుర్ర చిలుకల దండు కూస్తుంది, అవి పండు టాకులమీద పడిన పూలసమూహం పండు వెన్నెల కంటె తెల్లగా ప్రకాశవంతంగా వుంది. ఆ సమయంలో తెల్లని పూలసమూహం రాలుతూ ఆలూమగల మీద పడుతుంటే వారు మన్మథుని పూలబాణం తాకినట్లు ఆనందించారు. పొగడచెట్లు, తమాలవృక్షాలు, మోదుగు ఇప్పచెట్లు మొదలగు చెట్లన్నీ చిగురులతో అడవికి ఆనందాన్ని కలిగించాయి. రక్తాశోక వృక్షాలను, మోదుగు, కోలపొన్నాలు, నీలఅశోకం, నీలచెంగల్వ, బాడిద, మొల్లలు, బారంగి చెట్లును, మారేడు వృక్షం,బొట్టుగు చెట్టు, దిరిసెన, దాసనం, మరికెన, నల్లయిరుగుడు, వావిలి చెట్టును అంటూ - అడవిలోని రకరకాల చెట్లను కవులు వర్ణించారు. ఈ వర్ణన అశ్వఘోషుని బుద్ధ చరితలో లేదు. ఆంధ్రప్రాంతంలోని వృక్షాలను, పక్షులను కవులు వర్ణించారు. కోకిలకూత, నెమలికూత, బెగ్గురుపక్షికూత, అడవిమొల్ల, పువ్వులు గురివింద, బట్టకొడమి చెట్లతో కూడిన వాతావరణం సరసులకు వసంతలక్ష్మి ఆనందాన్ని కలిగించినట్లు ఆనందించారు.

### 4.1.11 సిద్ధార్థుని నగర సందర్శన :

వసంత ఋతువులో కుమారునికి ప్రకృతి అందాలు చూపించి తనమనసులో శృంగార భావాలు కలిగించాలని శుద్ధోధనుడు తలచి కుమారుని తీసుకొని వెళ్ళే సందర్భంలో ఆర్నాల్డు కవి ఇలా వర్ణించారు.

"Sweet son ! and see the pleasaunce of the spring,
And how the fruitful earth is wooed to yield
Its riches to the reaper ; how my relam -

Which shall be thine when the pile flames for me -
Feeds all its mouths and keeps the Kings chest filled
Fairs is the season with new leaves, bright blooms,
Green grass, and cries of plough - time So they rode
In to a lane of wells and gardens, where -
All up and down the rich red loan, the strees
Stained their strong shoulders in the creaking yoke."

(Edwin Arnold 1949, Page 19)

ఇలా వసంతఋతువులో ఉన్న ఆనందాన్ని చూపించాడు. ఆర్నాల్డు కావ్యంలో సిద్ధార్థునితోపాటు, శుద్ధోధనుడు కూడా ప్రయాణించినట్లు వర్ణించారు. కానీ తిరుపతి కవులు సిద్ధార్థుడుతోపాటు రథచోదకులు వెళ్ళినట్లు వర్ణించారు. ఇలా ఉద్యానవనాలు, కాలువలు తిరిగారు. పచ్చని పచ్చిక చిగుళ్ళతో,పుష్పాలతో ఉన్న వనాలు దర్శించారు. ఎత్తుపల్లాలుగా ఉన్న ఎఱ్రటి నేలలు, నాగళ్ళతో దున్నే చదును నేలల నుండి బయటకు వచ్చే మెత్తని మట్టి చూస్తున్నారు. అడవులలోని రకరకాల జంతువులు, సరీసృపాలు, బల్లులును, తేనెటీగలు నాట్యాన్ని చూసారు. కోకిల తన గళం ఎత్తి పాటలు పాడుతుంది. అందమైన సీతాకోక చిలుకలు రంగురంగుల ఆభరణాలు ధరించినట్లుగా సంచరిస్తున్నాయి. నెమలి పురివిప్పి నాట్యం చేస్తుంది. పెళ్ళివాయిద్యాలు వినిపిస్తున్నాయి. ఇలా ఎటుచూసినా ఆనందం తాడవం చేస్తున్నా ప్రపంచాన్ని రాజకుమారుడు చూస్తూ దీర్ఘఆలోచలో మునిగిపోయాడు. ఈ సన్నివేశంలో ఆర్నాలు సిద్ధార్థుని ఇలా వర్ణించాడు.

"The thorns which grow upon this rose of life;
How the swart peasant sweated for his wage,
Toiling for leave to live ; and how he urged
The great - eyed oxen through the flaming hours,
Goading their velvet flanks ; then marked he too,
How lizard fed an ant, and snake on him
And kit on both ; and how the fish hawk robbed
The fish tiger of that which it had seized ;"

(Edwin Arnold 1949, Page 20)

సిద్ధార్థుడు ఈ ప్రపంచాన్ని తాత్విక దృక్పథంతో చూసినట్లు ఆర్నాల్డు రసవంతంగా వర్ణించారు.

జీవానికి వెనుక పెరిగే ముళ్ళను చూసాడు. దీనజనులు జీవించడంకోసం పడుతున్న శ్రమ తెలుసుకున్నాడు. ఎద్దులు కాడిని లాగుతూ గంటల కొద్దీ భూమిని దున్నటం చూశాడు. ఆహారం కోసం బల్లి పురుగుల్ని, ఈ రెండిటిని పాములు, చేపల్ని పక్షులు, ఇలా ఒకరిని మరొకరు ఎలా చంపుకుతింటున్నాయో వాటి గురించి ఆలోచించాడు, చంపబడే వారొకరు, చంపేవారొకరు ఒకరి మరణం, మరొకరి జీవంగా ఎలా పరిణమిస్తుందో పరిశీలించాడు. సబలునికి, దుర్బలునికి మధ్య జీవన సంఘర్షణచూసి నిట్టూర్చాడు. చూడండి ప్రపంచం ఎలాఉందో అని అనుకుంటూ జంబూక వృక్షం క్రిందికి వెళ్ళి పద్మాసనం వేసుకొని ఆలోచనా ముద్రలో మునిగిపోయాడు. భవిష్యత్ అంతా సిద్ధార్థునికి  భయంకరంగా కన్పించింది. తానుచూసిన కష్టాలు, దోపిడి, మరణాలు గుర్తుకొచ్చాయి దీనికి మూలం ఏమిటి ? పరిష్కారమేమిటి ? అనే ప్రశ్నలతోపాటు మనసులో అత్యంత దయ ఉత్పన్నమైంది. ఈ మనోక్లేశాన్ని నివారించాలి అనే ఆలోచన బయలుదేరింది. ఇవన్నీ ఆలోచిస్తూ ధ్యాన నిమగ్నుడైపోయాడు. ధర్మానికి మొదటి మెట్టయిన ధ్యానముద్రలో నిమగ్నుడైయ్యాడు

తిరుపతి వేంకట కవులు సిద్ధార్థుని పర్యటనను మిత్రులతో కలసి విహారానికి వెళ్ళినట్లు వర్ణించారు. ఆ వర్ణన శృంగారాత్మకమైన వర్ణనలతో ప్రబంధ రీతిని పాటించారు.

“ తారాగణంబు తోడం
దారానాథుండు మింటఁదరలు విధముగా
నా రాజసుతుఁడు మిత్రుల
తో రాజ పంథాంతరమునఁదో తెంచె వెసన్ ”.

(తిరుపతి వేంకట కవులు 1956. పుట 31).

నక్షత్ర సమూహంతో చంద్రుడు ఆకాశ్యాంన వెళ్ళినట్లు రాజకుమారుడు - మిత్రులతో కలిసి వెళ్ళినట్లు వర్ణించారు. మనధుని వంటి కాంతి కలవాడు, చంద్రుని వంటి అందం కల తమ రాజకుమారుని చూడడానికి స్త్రీలందరూ వచ్చారు. వివిధ వయస్సు గల స్త్రీలను శృంగారాత్మకంగా తిరుపతి కవులు వర్ణించారు.

మ॥ “ తవులం జాఱిన కేశపాశ మొక చేతం దాల్చి డాకేలగ
త్యవరోధం బొనరించు కాలినగలల్లల్లార్చుచు న్వచ్చి ముం
దవనీ నాథ కుమారు నొక్కసతి జాలాంతః ప్రవిష్టా స్యయై
యవలో కించెఁ గరంబుసాచి నిజక న్యాపాళికిం జూపుచున్. ”

సీ॥ “ ఒడిఁ గ్రాలు పసిబాలు విడిచి యొక్కడు గున

వచ్చి భూపతిఁ జూచెవనిత యెకతె

మొల నూలి పైఁడి మువ్వలు జాఱుటైనఁజూ

డక వచ్చి విభుఁగాంచె సకియ యెకతె

......................................................".

(తిరుపతి వేంకట కవులు 1956, పుట 35)

వివిధ రకాల స్త్రీలను వర్ణిస్తూ, ఒడిలో ఉన్న పసిబాలుణ్ణి విడిచి ఒక్క అడుగులో వచ్చిచూసిందనీ, మొలలో ఉన్న బంగారు మువ్వలు జారిపోయినా చూడకుండా వచ్చి చూసిందట, భర్త ఆజ్ఞను పట్టించుకోకుండా ఒక స్త్రీ సిద్ధార్థుని చూడడానికి, వచ్చిందట, రాత్రిపూట ధరించిన వస్త్రాలు మార్చుకోవటం మరిచిపోయి వచ్చిందట మరోస్త్రీ, అత్తగారు చూస్తుందేమో అనే భయంతో మరోప్రక్క నుండి వచ్చి చూసిందట, ఇలా గోడలు, మేడలు, గుడులు, గోపురాలు మొదలైనవి ఎక్కి, ఆ స్త్రీలందరూ తమ మనసులు రాజుమీద నిలిపి చూడటం ప్రారంభించారు. అదేమి మహిమోగానీ ఆ పాపరహితుని చూసిన వేశ్య అయినా మనసులో నీతిపాటించి వికారాన్ని పొందటంలేదు. కొందరు స్త్రీలు పెళ్ళికి ఎదిగిన తమ కుమార్తెలను ముందుంచుకొని రాజకుమారుడు చూస్తాడని ఆశించారు. ఈ సమయంలో కొందరు స్త్రీలు మాయాదేవిని తలచుకొన్నారు. మాయాదేవిని తిరుపతి వేంకట కవులు  కవులు - సీతాదేవికి సమానురాలు అని వర్ణించారు. ఆ చండాల దైవం కొంత కాలం అమెకుఆయువును ఇవ్వలేకపోయిందా ? అంటూ వాపోయారు. కిటికీలు, తలుపుల చాటున నుండి చూసే ముఖాలను తుమ్మెదలతో సరస్సులోని తామరల సౌందర్యంతో వర్ణించారు. ఈ విధంగా పుణ్యస్త్రీలు అక్షితలు చల్లుచూ ఉండగా, వృద్ధ బ్రాహ్మణులు ఆశీర్వచనాలు పలుకుతుండగా, మందిమాగదులు స్తోత్రాలు చదువుతూ ఉండగా, గుర్రపురౌతులు అశ్వాలను నడుపుతుండగా రాజమార్గం గుండా వెళుతున్న సమయంలో బుద్ధుడు చూసిన వాటిని కవులు సీసపద్యం, తేటగీతిలో క్లుప్తంగా వర్ణించారు. హింసా ప్రవృత్తి విచారిస్తూ - ఆ సమీపంలో ఉన్న నేరేడు చెట్టుక్రింద కూర్చుని మిత్రులు పిలిచినా పలుకకుండా ధ్యానంలో ఉన్నాడు. ఆ సమయంలో ఆకాశవీధిలో దేవతలు ప్రయాణిస్తున్న పుష్పకవిమానం నెమ్మదించి, ఆకాశంలోనుండి  ఈ మాటలు వినిపించాయి.

క॥ " ఈతఁడు పరసంరక్షణ

కై తా జన్మంబు నెత్తినట్టిఁడు సుగుణా

న్వితుఁడు మహానుభావుఁడు

చేతమ్మునఁగరుణఁ దక్కఁజేర్పఁడి తరమున్ "

(తిరుపతి వేంకట కవులు 1956, పుట 38)

పరులను రక్షించడానికి జన్మించిన మహానుభావుడు, కరుణ చూపించటం తప్ప హాని చేయడని చెప్పి ఆకాశవాణి సర్వార్ధ సిద్ధునికి నమస్కరించి తమదారిన వెళ్ళిపోయారు. ఆ కుమారునికి ఎండ తగలకుండా నేరేడు చెట్టు ప్రేమతో కాపాడింది. ఆకాశం వీనిని ధ్యానం నుండి లేపవద్దని తానే సమయం వచ్చినపుడు లేస్తాడని అని వినిపించగానే భయభ్రాంతులయ్యారు. సూర్యాస్తమయం కాగానే ధ్యానం పూర్తిచేసి రాజనగరుకు వెళ్ళాడు. దేవతల విమానంలో ఆర్నాల్డు కవికి, పంచదేవతలు ప్రయాణిస్తున్నట్లు వివరించారు. వారి విమానాన్ని ఏదో శక్తి వెనక్కి లాగినట్లు వర్ణించారు.

# 4.2 ద్వితీయాశ్వాసం

## 4.2.1 శుద్ధోధనుడు కుమారునికి విలాసవంతమైన భవనాలు నిర్మించుట :

సిద్ధార్ధునికి 18 ఏళ్ళ వయసు వచ్చేసరికి తండ్రి శుద్ధోధన మహారాజు కుమారుని మూడు కాలాలలో సుఖంగా ఉండే మూడు భవనాలను కట్టించాడు. వాటికి 'శుభ', 'సురమ' 'రామ' అనే పేర్లు పెట్టాడు. ఈ సందర్భంలో ఆర్నాల్డు కవి ఆ భవననిర్మాణం భవంతుల గొప్పతనం వాటిలోని సుఖ సౌఖ్యాలగురించి ఇలా వివరించారు.

" Three stately houses one of hewn square beams
With cedarlining warm for winter days;
One of veined marbles, Cool for summer heat,
And one of burned bricks, with blue tiles bedecked
pleasant at seed - time, when champaks bud -
Subha, Suramma, Ramma were their names.
Delicious gardens round about them bloomed,
Streams wandered wild and musky thickets stretched.

(Edwin Arnold 1879, Page -23)

ఆ భవనాలకు అన్ని వైపులా చక్కని ఉద్యానవనాలు, సెలఏర్లు, మండపాలు, లతామండపాలు మొదలైన వాటితో ఆనందం, సుఖం అనుభవించడానికి అన్ని ఏర్పాట్లు చేసే విధంగా రూపొందించినట్లు వర్ణించాడు. ఇన్ని ఏర్పాట్లు చేస్తున్నా సిద్ధార్ధుడు విచారంతోనే ఉన్నట్లు శుద్ధోధనుడు గ్రహించాడు.

భవంతుల గొప్పతనాన్ని వర్ణించటంలో

తిరుపతి వేంకట కవులు, ఆర్నాల్డు భావాన్ని స్వీకరించి అందంగా వర్ణించారు.

"వాసము సల్పుచు న్విమలవాః కలితంబు సరోవరంబు మ

బ్బే సరణింగలంచు నటులెంతయు మానసము న్విచారము

ల్గాసిలఁజేయ నెయ్యెడ వికాసము దక్కిన వాఁడు వోలెఁదా

నే సుఖముం గ్రహింపమికి హెచ్చిన దుఃఖమునన్విభుండొగిన్"

(తిరుపతి వేంకట కవులు 1902, పుట - 41)

స్వచ్ఛమైన నీటితో వుండే సరోవరం కలత చెందితే ఎలా తల్లడిల్లి పోతుందో ఆ విధంగా శుద్ధోదన మహారాజుకు దుఃఖాన్ని కల్గించేవిధంగా, సిద్ధార్థుడు వికాసం కోల్పోయిన వాడివలె దుఃఖంతో ఉన్నాడని, సిద్ధారుడు జీవితంలో ఏ సుఖం పొందలేదని తండ్రి ఆవేదన పడుతున్నట్లు కవి వర్ణించాడు. తిరుపతి వేంకట కవులు, ఆర్నాల్డు వర్ణన యధాతథంగా వర్ణించి భావానికి భాష అడ్డంకి కాదు అని నిరూపించారు.

సిద్ధార్థుని స్థితి గమనించి శుద్ధోధనుడు కార్యవిశారదులైన మంత్రుల్ని పిలిపించి, తన కుమారున్ని విషయ పరాఙ్ముఖత్వాన్ని వివరించి ఉపాయం చెప్పమని వేడుకొంటాడు. ఆ సందర్భంలో అసితముని చెప్పిన విషయాలు గుర్తుచేస్తూ తిరుపతి వేంకట కవులు ఇలా వర్ణించారు.

తే॥గీ॥ " స్వప్నఫలము వచించు నప్పట్టు నందుఁ

బండితులు రెండు రీతులఁ బలికి రందు

మత్సుతుమనంబు రెండవ మార్గ మంద

నడచుచున్నదిఁ కేమి యొనర్చు వాఁడు "

(తిరుపతి వేంకట కవులు 1902, పుట - 41)

తన కుమారుడు రాజ్యకార్యాలు విడిచిపోయే రెండవమార్గంలో నడుస్తాడేమోనని నాకనిపిస్తుందని తన అనుమానాన్ని వ్యక్తంచేస్తాడు. ఈ సన్నివేశంలో ఆర్నాల్డు కవి ఇంకాస్త విపులంగా మంత్రుల్ని ప్రశ్నిస్తూ తండ్రిగా తన ఆతృత వ్యక్తంచేసినట్లు వర్ణించాడు.

" This boy more dear to me than mine heart's blood,

Shall be of universal dominance

Trampling the neck of all his enemies

A King of kings - and this is in my heart;

Or he shall tread the sad and lowly path

Of self denial and of pious pains. "

(Edwin Arnold 1879, Page -23)

తండ్రికి సహజంగా ఉండే కోరిక, ప్రేమ, ఆవేదన ఈ వర్ణనలో కన్పిస్తుంది. నా ప్రాణంకంటే ఎక్కువ నా కుమారుడు అంటాడు. ఇతడు జగత్తునంతా జయిస్తాడు, శత్రువుల కంఠం మీద కాలువేసి నడుస్తాడు. రాజాధిరాజు అవుతాడు అని తన మనసులో కోరిక వ్యక్తంచేసాడు. తనకోరిక నెరవేరకపోతే పవిత్రమైనమార్గం లోనికి వెళతాడు. కానీ సర్వస్వం కోల్పోయి సాధించేదేమిటి అని తన విముఖత తెలియజేస్తాడు. ఇక తన మనసులోని గాఢమైన కోరిక నెరవేరేట్లు ఎవరుచేయగలరు అని అడుగుతాడు.

ఈ వర్ణనలో తండ్రి తన పిల్లలు ప్రయోజకులు కావాలని కోరుచుంటారు. అలాగే శుద్ధోధనుడు సామాన్య తండ్రిగా కోరుకున్నట్లు వర్ణించారు.

### 4.2.2 ప్రేమ గొప్పతనం గురించి వృద్ధ మంత్రి వివరణ :

శుద్ధోధన మహారాజు మంత్రులతో చర్చింస్తుండగా ఒక వృద్ధ మంత్రి సలహా ఇస్తూ స్త్రీ సహచర్యం వల్ల నీ కుమారునిలో మార్పు వస్తుందని, పురుషుని స్త్రీల ప్రభావం వివరిస్తాడు. ఈ సందర్భాన్ని ఆర్నాడ్డు ఇలా వర్ణించారు.

" ..... ..... Maharaja ! love

Will cure these thin distempers ; weave the spell

Of woman's wiles about his idle heart.

What knows this noble boy of beauty yet,

Eyes that make heaven forgot, and lips of balm ?

Find him soft wives and pretty play fellows ;

The thoughts ye connot stay with brazen chains

A girls hair lightly binds "

(Edwin Arnold 1949, Page -24)

ప్రేమే అన్నింటికి మందు. స్త్రీ హావభావాల ద్వారా వచ్చేకెరటాలు నీ కుమారుని మనసుని జ్వలింపజేస్తాయి. స్త్రీల కళ్ళు ప్రపంచాన్ని మరిపిస్తాయి. పెదవులు అమృతంతో సమానం, ఇనుపగొలుసుతో బంధించలేని భావాల్ని స్త్రీలకేశాలతో బంధించవచ్చు అని తగిన వధువుని వెతకమని సలహా ఇస్తాడు.

ఈ భావాన్ని స్వీకరించి తిరుపతి వేంకట కవులు ఎనిమిది పద్యాలలో విస్తరించి వ్రాసారు. ప్రబంధరీతిలో శృంగారాత్మక వర్ణనతో రసవంతంగా తిరుపతి కవులు రచించారు.

మ॥ "మది రాక్షీపరిరంభముల్మఱియునమ్మానిన్యపాంగం బులున్
హృదయంబు ల్గర౾గించు నేరికిని ; మత్తేభేంద్ర కుంభస్తను
ల్గదియన్ ధ్యానము జ్ఞానము న్నిలుచునే ? కాంతా శిరోజంబున
న్బదముల్గట్టఁగ వచ్చు సంకెలలకుం బద్ధుండు గాఁడేనియున్ "

శా॥ " హేలావత్యధరామృతంపుఁజవి యింతే నీతనిన్సోఁక వే
ఱేలా యయ్యది మిమ్ముమమ్మితర మెప్డేనిన్ స్మృతిం జొన్పనీ "
కాలా వణ్యరసామృతమ్మున నిమగ్నాత్ముం బొనర్చున్నపా
హాలా పానము గారనె స్త్రీసుఖము వెఱం డెందుఁగన్పట్టునే.

(తిరుపతి వేంకట కవులు 1902, పుట - 41)

స్త్రీ సాంగత్యం వారి శరీర సౌందర్యం ఎవరికైనా మనసును కరిగిస్తాయి. మదగజాలవంటి కుంభస్థలం తగిలితే ధ్యానం, జ్ఞానం నిలుస్తాయా? సంకెళ్ళకు కూడా కట్టుబడని పాదాలను స్త్రీ శిరోజాలతో కట్టివేయవచ్చు. స్త్రీ అధరం అమృతంతో సమానం, స్త్రీ ముఖం హాలాహలపానం (విషపానం) లాంటిది. ఆ సుఖం ఇంకా ఎందులోనూ దొరకుదు వారి మాయమాటలు, మంచితనపుటక్కులు, హొయలు స్త్రీలను విడవకుండా ఇంటి దగ్గరే కట్టపడేస్తాయి, పురుషుల్ని భార్యల బంటుగా మార్చేస్తాయి అంటూ ప్రేమ యొక్క గొప్పతనం వివరించి ఒక ఉపాయం కుడా చెపుతాడు. రాబోయే శాక్యుల పండుగరోజు మంచి వయస్సు, సొంపులుగల కన్నెల్ని రప్పించి సిద్ధార్ధునితో ఆ కన్నెలకు బహుమానాలు ఇచ్చేట్లు ఏర్పాట్లు చేయించండని శాక్యుల సాంప్రదాయప్రకారం జరిగేట్లు యువతులకు పోటీలు ఏర్పాటు చేయమని చెపుతాడు.

" This do my King ! Command a festival

Where the realms maids shall be competitors

In youth and grace, and sports that Sakyas use

Let the Prince give the prizes to the fair

And when the lovely viotors pass his seat

There shall be those who mark if one or two

Change the fixed sadness of his tender cheek,

So we may choose for love with loves own eyes

And cheat Highness in to happyness. "

(Edwin Arnold (1949) - Page -24)

ఇలా పండుగ జరిపించాలనీ, రాజ్యంలో అందగత్తెలందరూ ఒక దగ్గరికి వస్తారనీ రాకుమారుడు వారికి బహుమతులిస్తాడనీ, ఎవరిమీదైతే రాకుమారుడు దృష్టిసారిస్తాడో, ఎవరిమూలంగా అయితే మనసులో చింతపోయి, కళ్ళలో ప్రేమ భావన కన్పిస్తుందో, ఆమెని అనుకూలవతిగా మలచుకొందాం అని చెప్పిన కన్యాస్వయంవరం ఏర్పాటు చేయించండనే సలహా అందరికి ఆమోదయోగ్యంగా అనిపించింది. ఉత్సవానికి ఏర్పాట్లు చేస్తున్నారు. అందరికీ తగిన పారితోషికం ఏర్పాటు చేయబడింది.

తిరుపతి వేంకట కవులు, ఆర్నాల్డు భావం గ్రహించి కన్యాస్వయంవరం తరువాత యశోధర తండ్రి అనుమతి తో వివాహం జరిపించి ఇక్కడ వేంకట కవులు సాంప్రదాయానికి ప్రాధాన్యత ఇచ్చారు.

కll " చతురబ్ధి పరీతంబగు

క్షితి యెల్లను నేలు నృపతిశేఖరునకునీ

సుతునకు సుతనీనెంచని

మతిహీనులు గలరె శాక్యమనుజాధీశా !

(తిరుపతి వేంకట కవులు 1956, పుట - 42) )

నాలుగు సముద్రాల వరకు విస్తరించిన భూమండలానికి రాజువు నీవు, నీ కుమారునికి వివాహంచేయవలెనే తెలివి లేనివారు ఎవ్వరైనా ఉంటారా అని ఏ మాత్రం సంశయించకుండా ఏర్పాట్లు చేయించమని మంత్రి శుద్ధోధనునికి సలహా ఇచ్చిన సంఘటనను తిరుపతి వేంకట కవులు అందంగా వర్ణించారు.

### 4.2.3 పురోహిత మిత్రుని వచనాలు :

పురోహితుడు, సిద్ధార్థుని బాల్యమిత్రుడు, కన్యకా స్వయంవరం జరిగే సమయంలో పురోహితపాత్ర ద్వారా సిద్ధార్థుడు వివాహానికి ఒప్పుకున్నట్లు తిరుపతి వేంకట కవులు వర్ణించారు. ఈ పురోహిత పాత్ర ఆర్నాల్డు కావ్యంలో కానీ, అశ్వఘోషుని బుద్ధచరితలోగానీ కన్పించదు. కేవలం తిరుపతి వేంకట కవుల బుద్ధచరిత్రలో మాత్రమే కన్పిస్తుంది. వివాహ ప్రాధాన్యత గురించి పురోహితుడు సిద్ధార్థునికి పలువిధాలుగా వివరిస్తాడు. వివాహం గురించి సిద్ధార్థుని ఆలోచనలు వర్ణిస్తూ తిరుపతి కవులు ఇలా వ్రాశారు. సంసారం కష్టాలతో నిండిందని, యవ్వనం రోగాలతో నిండిందని, మృత్యువు అనివార్యమైందని, వ్యాధులు తప్పించుకొనే వీలులేనిదని విచారిస్తూ, వివాహం చేసుకోవాలనే కోరికతో నిండినవాడై కూడా, ఉన్మత్తునిలాగా, జడునిలాగా ఉన్న సిద్ధార్థుని దగ్గరకు పురోహితుడు వెళ్ళినపుడు మంచి మిత్రుడి గుణాలను వర్ణిస్తారు. నీ దగ్గర నున్న చనువుతో ఒక విన్నపాన్ని చెప్పాలని వచ్చానని పురోహితుడు సిద్ధార్థునికి హితవు చెపుతాడు. నీ తండ్రి నీకు వివాహం చేయాలనే తలంపుతో రాజకన్యల్ని పిలిపించి పండుగ చేస్తున్నాడు. నీ తండ్రి మాట వృథాచేయక నీ మనసుకు నచ్చిన ఒకదానిని వివాహం చేసుకొమ్మని చెపుతాడు! అపుడు సిద్ధార్థుడు

క॥ : “ పరిణయ మొల్లక నే న
స్థిరమగు సంసారమనెడు తెరువునఁబడకాం
తరమగు తత్త్వ జ్ఞానాం
తరమునఁ జరియింతు నన నతండిట్లనియెన్ ”

(తిరుపతి వేంకట కవులు 1956, పుట - 43)

సిద్ధార్థుని ఆలోచనల్ని మిత్రునికి వివరిస్తాడు. నేను పెళ్ళిచేసుకోను, సంసారమనే తెరువులో పడను. జ్ఞానం కోసం ప్రయత్నిస్తానని అంటాడు.

క॥ : “ కామము పురుషార్థంబుల
లో మహనీయంబు దానిలోపల గృహినెం
దే మన్నింతురు గావున
నామాటలు వినుమ, రాజనయముం గనుమా.”

క॥ : “ పరతత్త్వాదరమగు మదిఁ

దిరమయ్యును దొంటిమునులు ధీమంతులున

స్థిరమని యెఱింగియు భార్యా

పరిగ్రహము మానిరే, తపంబులు చెడెనే ?

చ॥ “ కొడుకులఁ గొమ్మలం బడిసి కొండొక కాలము ధాత్రియేలి మే

ల్నడవడిఁ జేసి మీకుల మలంకృతముం బొనరించి తండ్రికిం

గడుముదమేద జేయవెలెఁ గొని నరేంద్రులు చేయరానియీ

వెడఁగుఁ దనంబుఁ బూనఁ దగవే భగవంతుఁడు పైన మెచ్చునే.”

( తిరుపతి వేంకట కవులు 1956, పుట - 44)

అంటూ తిరుపతి వేంకట కవులు పురోహితుని బోధను అద్భుతంగా వర్ణించారు. కామం పురుషార్థాలలో మహనీయమైందని, దానివల్లే గృహస్థ జీవనం సార్థక మౌతుందని కాబట్టి నా మాటవిను, రాజకుమారుడవు, ధీమంతుడివి, నీ వంశం అభివృద్ధి చేసుకొనేందుకు వివాహంచేసుకో, నీకు పూర్వం తపస్సు చేసిన మునులు సంసారం అస్థిరమని తెలిసికూడా వివాహం చేసుకున్నారు కదా! వారి తపస్సు చెడిపోయిందా? కాబట్టి వివాహం చేసుకొని కొడుకుల్ని కని, కొంతకాలం భూమిని పాలించి, మంచిప్రవర్తనతో మెలిగి, ఇతరులకు మేలు చేసి మీ కులానికి తండ్రికి మిక్కిలి ఆనందాన్ని కలిగించాలి గానీ, రాజకుమారులు ఇలా చెయ్యవచ్చా? భగవంతుడు నిన్ను మెచ్చుకుంటాడా ? స్నేహితుడైన పురోహితుడు వివరిస్తాడు.

### 4.2.4 కామ నిగ్రహణ గురించి పురోహిత బోధ :

అంతేగాకుండా కామపురుషార్థాలు తెచ్చే, ఉపద్రవంవల్ల చదువు, సంధ్యలు నిలువవు సంవత్సరాల తరబడి నిద్రమాని ఆకులు, అలములు తిని తపస్సుచేసినా స్త్రీలముందు ఆ తపస్సు నిలబడకుండా చెడిపోలేదా ? అయినా ఈ వైరాగ్యాన్ని నమ్మవద్దు, అది నిన్ను అంటిపెట్టుకొని ఉన్నంతసేపేకదా ? అదినిన్ను విడిచిపెట్టిన తరువాత కోర్కెలకు దాసుడవుకావాలి.

సీ॥ “ జడదారి సకితోడ జతగూడె వేవేలు

వెలఁదులు గలవాడు వేల్పుఱేఁడు

జాబిల్లి పడఁతితో సరసంబుఁ గావించెఁ

దపసి లోపాముద్ర ధర్మభర్త

దైవతగురుని కాంతాలలామముతోడఁ

గలగూడె శిష్యుఁడై కలువఱేఁడు

ఔతద్య ఋషి పత్నియగు మరుత్పుత్రితో

సావాసమొనరించే దేవగురుఁడు. ... .. ..

... ... గామమును గెల్చువారు లోకమునఁగలరె! ”

(తిరుపతి వేంకట కవులు 1956, పుట - 45)

వేలమంది స్త్రీలు కలిగిన దేవతలరాజైన ఇంద్రుడు గౌతమముని భార్య అయిన అహల్యతో జతకూడాడు. లోపాముద్ర ధర్మభర్త అయిన - అగస్త్యుడు తపస్సంపనుడు. ఆయన జాబిల్లి పడతితో సరసమాడాడు. దేవతల గురువైన బృహస్పతి భార్య తార, శిష్యుడైన చంద్రునితో కూడింది. ఔతద్యఋషి భార్య అయిన మరుత్ పుత్రికతో దేవగురువు బృహస్పతి సహవాసం చేశాడు. పట్టపగలు నదీతీరంలో పరాశరుడు మత్యగంధిని కలయిక పొందాడు. ఈ వింతలన్నీ చూస్తే కామాన్ని గెలిచేవారు ఈ లోకంలో ఎవరైనా ఉన్నారా ? అనిపిస్తుంది మరియు వశిష్టమహర్షి అక్షమాలా అనే మాతంగ కన్యను కలిసి కపింజలాందుడనే కుమారుని కన్నాడు. యయాతి అనే రాజమహర్షి ముసలివాడైన తరువాత విశ్వాచి అనే అప్సరసతో చైత్రరథంలో క్రీడించాడు. పాండురాజు మృత్యువును కూడా లెక్కచేయకుండా మాద్రీసాంగత్యానికి పూనుకున్నాడు. చాలాకాలం చేస్తున్న తపస్సు భగ్నం అవుతుందని కూడా లెక్కచేయకుండా విశ్వామిత్రుడు మేనకను ముద్దుపెట్టుకున్నాడు. కరాల జనకుడనేవాడు ఒక బ్రాహ్మణ కన్యను అపహరించి చావడానికైనా అంగీకరించాడుకానీ వదలడానికి ఒప్పుకోలేదు. ఇలా అనేకమంది అనేకవిధాలుగా కామపురుషార్థానికి లోబడ్డవారు ఉన్నారు. వేయిమాటలెందుకు ఇలా కామ సుఖాల్ని కోరుకునేవారు ఇంతమంది ఉండంగా ఏ సుఖం ఎరుగని నీలాంటివాడు ఇక అడగడానికి ఏముంటుందన్నప్పుడు సిద్ధార్థుడు ఇంద్రియ సుఖాల్ని ఎరుగను కానీ వాటిని అనుభవించేవారిని ఎరుగుదును, లోకం శాశ్వతమైనది కాదని, ఇంద్రియ సుఖాలను నా మనస్సు ఆకర్షించటంలేదు, ముసలితనం, చావు, రోగం, ఈ మూడూ ప్రాణులకు లేకుండా ఉన్నట్లయితే, సంసారంలో కష్టాలు

రాకుండా ఉన్నట్లయితే ఈ ఇంద్రియ సుఖాలు నా మనస్సుకు నచ్చకుండా ఉంటాయా ? అంటూ సంసారం పట్ల వికారాన్ని ప్రకటించిన రాకుమారుని మాటల్ని తిరస్కరిస్తూ పురోహితుడు మరలా ఇలా వివరించాడు.

రాకుమారా ! నీవు వివాహం మానినా సరే, నిన్ను కలుసుకోవాలనే కోరికతో వచ్చిన రాకుమార్తెలకు బహుమానాలు ఇవ్వు, ఎందుకంటే మహారాజు - రమ్మని ఆహ్వానించాడు, నీతండ్రి కోరిక వ్యర్థం చేయవద్దు. కొడుకులు కొడుకులంటూ సంతానాన్ని పొందే తండ్రుల్ని ఇబ్బందిపెట్టవచ్చా ? నే చెప్పిన ఈ విషయాలన్నీ నీ తండ్రి చెవిన పడితే ఆయన మరణించకుండా ఉంటాడా ? కాబట్టి రాకుమారా! నా విన్నపాన్ని పెడచెవిన పెట్టవద్దు అంటూ ఇతిహాసగాథల్ని బోధించి, గారంచేసి చివరికి అంగీకరించేలా చేశాడు. ఈ వర్ణన అంతా తిరుపతి కవుల బుద్ధచరితలోనే ఉంది.

ఆర్నాల్డు రచనలో మిత్రుని హితబోధ కామగుణ ప్రభావం కన్పించవు. బహుమానాలు స్వీకరించడానికి వచ్చిన ఆ రాజకుమార్తెల అందచందాలను వర్ణిస్తూ ఆర్నాల్డు ఇలా వ్రాశారు.

" Eye lashes lustred with the soorma - stick,
Fresh - bathed and sented all in - shawls and cloths
Of gayest ; slender hands and feet new stained
With crimson and the tilka - sports stamped bright,
Fair shows it was of all those Indian Girls. ".

(Edwin Arnold 1879, Page -25)

అంటూ భారతీయ అందాల్ని వర్ణించాడు. వీరందరిని చూస్తూంటే మనసు ఆనంద డోలికల్లో తేలియాడే భావాన్ని వర్ణించాడు. ఆ యువతులందరూ భయంతో కూడిన గౌరవంతో యువరాజుని సమీపిస్తున్నారు. ఆ బహుమతులు తీసుకొనేటప్పుడు కవి -

" ... ...... Each maid took
With down each dropped lids her gift afraid to gaze
And if the people hailed some lovelier one
Trembling of favour so divine he seemed
So high and saint like and above her world "

(Edwin Arnold 1879, Page -25)

అలౌకిక ఆనందాన్ని సిద్ధార్థుడు పొందుతున్నట్లు వర్ణించాడు.

తిరుపతి వేంకట కవులు రాకుమారుణ్ణి బహుమానాలు ఇవ్వడానికి తీసుకొని రావడంలో స్నేహితుడే ఇతిహాస గాథలు చెప్పి, గారం చేసి ఎట్టకేలకు ఒప్పించినట్లు వ్రాశారు. బహుమానాలు అందుకోవడానికి వచ్చిన కన్యల అందాలను శృంగారాత్మకంగా తిరుపతి కవులు వ్రాశారు.

ఉ॥ : "చేరెఁడు కన్నులుం దళుకుఁజెక్కులుఁ గుల్కుపిసాళిగుబ్బల
బ్జారిని గేరు మోము కనదం ఘ్రులు వింతగుచాయనీనశృం
గార రసంపు దీవియనఁగా నొక కన్నియ వచ్చెఁ దత్సభా
స్తారులు తేఱి చూడఁగ మితస్థితిభూషణ భూషితాంగి యై"

(తిరుపతి వేంకట కవులు 1956, పుట - 47 )

మంచుకన్నా తెల్లని స్వచ్ఛమైన వస్త్రాలు ధరించి నునుసిగ్గులతో సరస్వతీదేవి ముఖ కాంతితో వన్నెలు చిన్నెలు గల ఒక కన్య సభాస్థలికి వచ్చిందని, మేలి జరీ కాంతులు వెదజల్లే గాగర, రైకలు (లంగా, జాకెట్టు) ధరించి ఆమె అందాన్ని మరింత పెంచే మణిభూషణాలు ధరించి మరొక కన్యవచ్చిందని, పొడవాటి జడతో ఎంతో మధురమైన నడకతో వచ్చే ఆ స్త్రీ శరీరకాంతికి బంగారం సాటి వస్తుందా అని? ఆమె ఎత్తైన వక్షానికి ఏడుకొండలు సాటివస్తాయా అనే మాటలు సభలోనుండి వినిపిస్తున్నాయని. బొండు మల్లెలు కొప్పులో ధరించి నల్లని చీర కట్టి హంసగమనంతో వచ్చే స్త్రీ ఒకతిని - చంప జడలు వేసుకొని వంకరగా ఉన్న కనుబొమ్మల మధ్య చందనంతో దిద్దిన చంద్రరేఖ, ముత్యాల శేరు శిరస్సున ధరించిన స్త్రీ ఒకతి; బిగువైన శరీరపు చక్కదనంతో, కస్తూరి సువాసనలతో యవ్వనవతియైన చంద్రముఖి మరొకతి ప్రేమగల చూపుతో, సూర్యకాంతికి సమానమైన కాంతికలిగిన హారాలు ధరించి మాటిమాటికి పైట సరిచేసుకుంటూ చేతివేళ్ళను విచిత్రంగా త్రిప్పుతూ వచ్చే కాంత ఒకతి; కులుకుచూ చూపరుల్ని చూసి ఉలుకుతూ తడబడుతూ వచ్చే కన్యవన్నెల కుప్పలాగా వచ్చేది మరో కన్య. ఇంతమంది సుందరాకారులకు తండ్రి ఆజ్ఞ చొప్పున తన దగ్గరకొచ్చే కాంతల వైపు చూడకుండానే వారికి చీరలు రత్నాభరణాలు బహుమానాలుగా ఇస్తున్నాడు. ఆ కన్నెల మనసులు పులకించేట్లు సభాసదులు మాట్లాడుతున్నారు కానీ రాజకుమారుడు కొంచెం కూడా వారి గురించి ఆలోచించటం లేదు. ఈవిధంగా తండోపతండాలుగా వచ్చి బహుమానాలు తీసుకుంటున్న సమయంలో తుమ్మెదల సమూహం కట్టిన విధంగా, జడ మడమలదాక

సాగి పద్మపు చాపలమీద మణులు తాపడం పెట్టిన విధంగా శరీరంమీద ఆభరణాలు అందాన్ని పెంచగా, నడుంమీద పావడ కళలు పెంపొందేటట్లు చక్రవాక పక్షుల కలయికకు అవకాశం కల్పించబడిందా అన్నట్లు హంసవంటి నడకతో, కోమలదేహంతో, ఉన్నతమైన వక్షం కలది, చెంపల సువాసనకలది, అందమైన ముఖవర్చస్సు కలది అయిన యశోధర అనే కన్యను రాజకుమారుడు చూశాడు. ఈమెను ఎవరితోనూ పోల్చలేం మరి ఆ బ్రహ్మ ఆమెను ఎవరికి రాసిపెట్టాడో అని ఆలోచిస్తుండగా ఆమెమీద అనురాగంతో ఉన్న సమయంలో కొంచెమైనా కూడా భయం కుడా లేని చనువుతో "కానుకలిస్తే తీసుకొని వెళతాను" అనగా సిద్ధార్థుడు కొంచెం నవ్వుకొని వనజాత "కానుకలు అయిపోయినవి" ఈ కన్యలలో ఎవ్వరికీ ఇవ్వనటువంటి బహుమానం అంటూ అందరూ చూస్తుండగానే మెడలోని శ్రేష్ఠమైన పచ్చలహారాన్ని ఆమె మెడలో వేశాడు. ఆమెకూడా రాకుమారుని మీద ఎంతో అనురాగంతో ఉంది. అక్కడున్నవారు ఎంతో ఆశ్చర్యపోయారు.

కన్నెలవర్ణన తిరుపతి వేంకట కవుల రచనలోనే కన్పిస్తుంది. కానీ ఆర్నాల్డు రచనలో కన్పించదు.

యశోధరను చూసిన సందర్భంలో ఆర్నాల్డు వర్ణించిన విధం తిరుపతి కవులకంటే కొంత భేదం కన్పిస్తుంది.

" Was ending and the prizes spent when last
Came young Yasodara, and they that stood
Nearest Siddhartha saw the princely boy
Start, as the radiant girl approached, A form
Of heavely mould ; agait like Parvatis
Eye like a hind's love time, face of fair
Words cannot paint its spell, and she alone
" Gazedfull - folding her palms across her breasts
On the boys gaze, her stately neck unbent.
" Is there A gift for me ? she asked and smiled
" The gifts are gone the Prince replied " yet take
This for amends dear sister of whose grace

Our happy city boasts; there with he loosed

The emerald neeklet from his throat, and clasped

Its green beads round her dark and silk - soft waist

And their eyes mixed and from look sprang love "

- - - - - - - - - - - - - - "

(Edwin Arnold 1949, Page - 25, 26 )

యశోధర సిద్ధార్థుని దగ్గరు వచ్చిన పార్వతి దేవిలా పురుష సాంగత్యం కోరుకొనే లేడి పిల్లలా, స్వర్గదేవతలా నిలబడిందని ఆమె భావాన్ని ఏ చిత్రకారుడు కూడా చిత్రించలేడని ఆ సమయంలో తన చేతుల్ని తన వక్షాలకు అడ్డుపెట్టుకుని ఏ పురుషుడు కూడా తన అందాలన్ని చూడకుండా కాపాడుకుంటునట్లు ఆర్నాల్డు వర్ణించాడు.

ఈ భావాన్ని తిరుపతి వేంకట కవులు ఇలా వర్ణించారు.

ఉ॥ " పచ్చల హారమిట్లు నరపాల సుతుండవలగ్న సీమపై
నచ్చపలాక్షికిం పొదువు నట్టులు చుట్టిన యంత నామెకున్
హెచ్చు నృపాల సూతిపయి నింతన రాని మనోరథంబు ; పే
రచ్చెరువంది రందఱు నరాధిపుఁడు న్వినిసంతసింపఁగన్ "

(తిరుపతి వేంకట కవులు 1956, పుట - 50)

వేడుకకు వచ్చిన స్త్రీల వర్ణనలో మరియు యశోధర అందచందాలు వర్ణించినపుడూ ప్రబంధ పద్ధతిని అనుసరించి శృంగారాత్మకంగా వర్ణించారు. తిరుపతి వేంకట కవులు పచ్చలహారాన్ని యశోధర మెడలో వేయించారు. ఇది తరువాత జరగబోయే వివాహానికి సూచనగా కన్పిస్తుంది. కానీ ఆర్నాల్డు ఆమెను పార్వతీ దేవితో పోల్చాడు. ఆమె కన్నులు హరిణాక్షతలవలే ఉన్నాయని, ఆమె రాకుమారుని కన్నుల్లోకి చూసింది. రెండు చేతులు జోడించి వినయంగా తనకోసం బహుమానం ఉందా ? అని అడిగింది. అప్పుడు ఆమెకోసం తన మెడలోనుండి మరకతం తీసి ఆమె చేతిలో పెట్టినట్లు ఈ విధంగా కవులు కొంత బేధం పాటించి వర్ణించాడు. ఆర్నాల్డు రచించిన యశోధర సిద్ధార్థుని ఇంకా దూరంగా వుంటుంది. తిరుపతి వేంకట కవుల యశోధర సిద్ధార్థునికి దగ్గరయిపోయినట్లు కన్పిస్తుంది.

**4.2.5 పూర్వజన్మ వృత్తాంతం :**

పూర్వజన్మ వృత్తాంతం వివరించేపుడు తిరుపతి కవులు చాలా తేలికగా ఒక్కమాటలో వర్ణించారు.

“ ఇట్లు పురాకృత సంస్కారవశంబునం చేసి . . . .

యందు బుద్ధాను రాగుండగు నయ్యెడ”

(తిరుపతి వేంకట కవులు 1956 పుట- 50)

అన్నారు. ఆర్నాల్డు మాత్రం సిద్ధార్థుడు బుద్ధుడైన చాలాకాలానికి వారి ప్రేమ భావానికి సమాధానం చెప్పినట్లు వర్ణించారు.

" Long after - when enlightenment was full -

Lord Buddha - being prayed why thus his heart

Took fire at first glance of the Sakya girl,

A swered, We were not strangers, as to us

And all it seemed : in ages long gone by

A hunters's son, playing with forest girls

By Yamuna's spring, where Nandadevi stands

State umpire while they raced beneath the firs

Like hares at eve that run their playful rings - - - - - - - - - - "

Lo ! as hid seed shoots after rainless years,

So good and evil, pains and pleasures, hates

And loves, and all dead deeds, came forth again

Bearing bright leaves or dark, sweet fruit or sour

Thus I was he and she Yasodhara ;

And while the wheel of birth and death turns round,

That which hath been must be between us two "

(Edwin Arnold 1949, Page - 26)

అంటూ బుద్ధుడు సమాధానం ఇచ్చాడు. ఎన్నో జన్మల క్రిందట యమునా నది ఒడ్డున నందాదేవి

నిలబడిన చోటున ఒక వేటగాడి కుమారుడిగా బుద్ధుడు జన్మించి ఆ అడవి వెన్నెలలో ఆహ్లాదకరమైన వాతావరణంలో ఆడుకుంటూ ఉండేవాడని చక్కగా అలంకరించుకొన్న యశోధరపై ఆ జన్మలోనే ప్రేమబీజం పడినట్లు వివరించాడు, అది ఎలా అంటే బీజం భూమిలో పడి, వర్షం వచ్చిన తరువాత ఎలా మొలకెత్తుతుందో ఆ విధంగా కర్మబీజాలు ముందు జన్మలోవి అని వివరించాడు. రాగద్వేషాలు, సుఖదుఃఖాలు, మంచిచెడులు సమయం ఆసన్నమైనపుడు తీయని లేదా చేదు ఫలితాల్ని మన కర్మలననుసరించి పొందుతామని వివరించాడు. ఇప్పుడు యశోధరని చూసేసరికి అన్నివిషయాలు వెనక్కి వెళ్ళిపోయాయి. ఒక్కప్రేమమాత్రమే మిగిలిందని వారికి గతజన్మకథ వివరించాడు.

ఈ వర్ణనలో ఆధ్యాత్మికతకు, కర్మసిద్ధాంతానికి ప్రాధాన్యమిచ్చి ఆర్నాల్డు వర్ణించాడు. ఈ భావాన్ని స్వీకరించి తిరుపతి కవులు కథా సందర్భానికి అనుకూలంగా పూర్వజన్మ కథ వర్ణించారు.

మ॥ : " యమునా తీరమునందు నొక్కెడ సునందా ఖ్యా చెన్నారునొ

క్క మహాశక్తి వసించు నాదరిని నక్కానంగనద్దేవదా

రుమహీజంబుల నీడఁగ్రీడలు పొనర్చున్వన్యకాన్యాజనం

బమలాత్ముండొక వేఁటకాని కొడు కత్యంతంబుఁదోడైతగన్"

ఉ॥ : "వాఁడొకనాఁడు మేలు గలవస్తువుల ....... క్రమ్మఱన్ "

(తిరుపతి వేంకట కవులు 1956, పుట - 51)

బాల్యంనుండీ వైరాగ్యంతో కూడిన మనస్సుగల సిద్ధార్థుడు యశోధరను చూసి అనురాగం పొందడానికి కారణం పూర్వజన్మబంధమనీ, యమునా నదీ తీరంలో ఒకచోట సునంద అనే పేరుగల సరస్సు సమీపంలో ఉన్న అడవిలో మనస్సులో చెడుభావం లేని ఒక వేటగాని కొడుకు వనకన్యకు తోడుగా ఉండేవాడని ఆ కన్య దేవదారు చెట్ల నీడలో ఆటలాడుకొనే వారని ఒకరోజు ఆ కుమారుడు మేలైన వస్తువులు కొన్ని తెచ్చి ఆ ఆటల్లో ఆరితేరిన వన కన్యలకు బహుమతులిస్తూ, ఆనందంతో వారిలో పద్మంవంటి కన్నులుగల ఒక కన్యకు కూడా బహుమానాలిచ్చి ఆమెను పెళ్ళిచేసుకొని స్నేహంగా జీవిస్తుండేవాడు. కాలప్రభావం వల్ల ఆమెతో కలిసి సునందా సరస్సులో పడి వారు మరణించారు. విత్తనాలు వానాకాలంలో మొలిచినట్లు పూర్వజన్మలో సంపాదించుకొన్న సుఖదుఃఖాలు తరువాతి జన్మలో అనుభవించాల్సినందువల్ల వేటగాని కొడుకు సర్వార్థసిద్ధుడిగా, అతని భార్య యశోధరగా జన్మించినట్లు కవులు వర్ణించారు.

వీరి వర్ణనకు ఆర్నాల్డు వర్ణనకు వస్తుగత బేధం కన్పిస్తుంది. శుద్ధోధన మహారాజు కుమారుడు యశోధర మీద ఆసక్తి కలిగివున్నాడనే విషయం యశోధర తండ్రి సుప్రబుద్ధుడు తెలుసుకొని సార్వభౌముడైన శుద్ధోధనునికి ఇలా వర్తమానం పంపాడు.

క॥ : " మన శాక్యులలో విలువి
ద్యను దక్కిన విద్యలను సమధిక ప్రజ్ఞ
దన రెడు వానికి మత్క
న్యనొసంగెద దేవదత్తుఁడట్టి డగుఁగదా "

(తిరుపతి వేంకట కవులు 1956, పుట - 52)

మన వంశంలో విలువిద్య మరియు ఇతర విద్యలలో ఆరితేరిన వాడికి నా కుమార్తెను ఇస్తాను, అటువంటి వాడు ఒక్క దేవదత్తుడే కదా! అతనికే నా కుమార్తెను ఇచ్చి వివాహం చేస్తానని తన మనస్సులోని మాటను బయటపెడతాడు. నిత్యం ధ్యానాసక్తి కలిగిన నీ కుమారునికి నా కుమార్తెను ఇవ్వటానికి ఒప్పుకోను అంటాడు. ఆ వార్త విని శుద్ధోదనుడు బాధపడటం చూసి తండ్రితో సిద్ధార్థుడు ఇలా అంటాడు.

క॥ : " జనకా ! మత్ప్రియ వస్తువు
గనున్న యిచ్చాన యొరులకడ కరుగునె? నా
కును నేర్పుగలదు విద్యల
మనమున ననుమానమింక మానుము తండ్రీ "

(తిరుపతి వేంకట కవులు 1956, పుట - 52)

అంటూ నాకు ప్రియమైన ఈ కన్య ఇతరుల వశం కానిస్తానా? నాకు కూడా విద్యలలో నేర్పరితనంవుంది. నేను నా విద్యా పాటవాన్ని చూపిస్తానని తండ్రికి సిద్ధార్థుడు వివరిస్తాడు.

ఈ విషయాన్ని తెలియచేయటంలో ఆర్నాల్డు పద్ధతి, తిరుపతి కవులకు భిన్నంగా ఉంది.

" Let messengers be sent to ask the maid
In marriage of my son " but it was law
With Sakyas, when any asked a maid
Of noble house, fair and desirable

He must make good his skill in martial Arts

Against all suitors who should challenge it

Nor might this custom break itself for kings

Therefore her father spake "

(Edwin Arnold 1949, Page - 27 )

అంటూ ఇది శాక్యుల ఆచారంగా ఆర్నాల్డు వర్ణించాడు. కానీ తిరుపతి కవులు సుప్రబుద్ధుడు తన కుమార్తెను దేవదత్తునికి ఇచ్చి చేయటానికి సుముఖంగా ఉన్నట్లు, దేవదత్తుడు సకల విద్యల్లో ఆరితేరినాడు, విలువిద్యలో అర్జుననితో సమానుడు, సామువిద్యలో ఎదురులేనివాడు, అశ్వాల్ని మెలుకువగా ఎక్కగలవాడు కావున తన కుమార్తెను దేవదత్తునికిస్తానని చెప్పినట్లు వర్ణించాడు.

**4.2.6 దేవదత్తుడు - సిద్ధార్థుల - విద్యాప్రదర్శన :**

తిరుపతి వేంకట కవులు రాజకుమారుల విద్యాప్రదర్శనలో అవలీలగా సిద్ధార్థుడు ఆ పరీక్షలు నెగ్గినట్లు వర్ణించారు. ముందు సుప్రబుద్ధుడు ఒక యంత్రాన్ని తెచ్చి దానిని ఎవరు తెగగొడతారో వారిని నాకుమార్తె ను యిచ్చి వివాహం చేస్తానన్నాడు. అప్పుడు రాజపుత్రులు ఆ యంత్రాన్ని కొట్టలేకపోయి తలలు వంచుకున్నారు. అప్పుడు సిద్ధార్థుడు అగ్నిశిలలా ఉన్న 'సింహహ' అనే పేరుగల విల్లుతో అవలీలగా ఆ యంత్రాన్ని నరికాడు. తరువాత సుప్రబుద్ధుడు చెట్టుమ్రానుని ఒక్కవేటుతో నరకాలి అని చెప్పగా, రాజకుమారులు ఇంతకు పూర్వంలాగానే నరకలేక పోతారు. అప్పుడు సిద్ధార్థుడు ఇతరులు నరికిన చెట్టుకన్నా బలమైన చెట్టును నరకగా అది తెగి కూడా తెగనిదానిలా పడకుండా ఉంది. దానిని చూసి ఈ పని సిద్ధార్థుని వల్ల కాదని, సాములో నేర్పుగల పురుషుడు మాత్రమే నరకగలడని హేళన చేయగా దేవతలు గాలితోకూడిన పూలవర్షాన్ని కురిపిస్తే ఆ చెట్టు నేలకూలుతుంది. అక్కడున్నవారు ఆశ్చర్యపోతారు. తరువాత తనకు గుర్రపు స్వారీ పెడతారు. సిద్ధార్థుడు తన గుర్రం అయిన 'కంటకాభిక్యం'తో తక్కిన రాజకుమారుల గర్వాన్ని అణిచాడు, ఈ గుర్రం అతనిది కాబట్టి మేము ఒప్పుకోమని వారు నిందిస్తారు. అప్పుడు మిక్కిలి అవలక్షణాలు గల ఒక గుర్రాన్ని తెచ్చి, దానిని పరీక్షించటంకోసం అర్జునుడనే రాజకుమారుడు ఎక్కగా ఒక్కక్షణం నిలవలేక అది దుర్మదంతో వాణ్ణి కరిచి, నేలమీద పడవేసి, కొంతదూరం ఈడ్చుకునిపోయి విడిచిపెట్టింది. అది చూసినా సిద్ధార్థుడు ఆవగింజతైనా భయంలేకుండా దానిని ప్రేమతో నిమురుతూ కళ్ళెం కూడా వేయకుండా ఎంతోనేర్పుతో గుర్రపు పందెంలో గెలిచాడు. అందరూ సిద్ధార్థునికి ప్రతిభకు

మెచ్చుకున్నారు. సుప్రబుద్ధుడు కూడా ఆనందంతో పులకించి నేను కోరుకున్న ధృతిమంతుడే నా కుమార్తెకు భర్తగా దొరికాడని ఆనందించాడు. యశోధర మధూక పుష్పమాలతో మన్మథుని మించిన అందగాడైన సిద్ధార్థునికి వేసింది. దేవతలు మిక్కిలి ఆనందంతో పుష్పవర్షం కురిపించారు. అప్సరసలు ఆటపాటలతో ఆనందాన్ని కలిగించారు. యశోధర సిద్ధార్థుని వరించింది.

విద్యాప్రదర్శనలో ఆర్నాల్డు కవి యశోధరను మరియు రాకుమారుల్ని ఇలా వర్ణించాడు.

" Amid her kins folk, carried as a bride,
With music, and with litters gaily dight,
And gold - hornered Oxen, Flower Caparisoned.
Whom Devadatta claimed, of royal line,
And Nanda and Arjuna, noble both,
The flower of all youths there, till the Prince came
Riding his white horse Kantaka,which neighed,
Astonished at this great strange world without."

( Edwin Arnold 1949, Page - 28 )

యశోధరను పరిణయమాడాలనే కోరికతో రాకుమారులు వచ్చారు. దేవదత్తుడు, నందుడు, అర్జునుడు ఇంకా రాజకుమారులు తగిన అలంకారాలతో వచ్చారు. వీరందరికి శిరోమణి వంటివాడు, సకల విద్యాకళాప్రవీణుడైన సిద్ధార్థుడు కందకమనే తెల్లని అశ్వం మీద వచ్చాడు. అది అక్కడ ఉన్నవారిని చూసి పెద్దగా సకిలించింది.

ఉత్సాహంగా గుర్రం దిగి ఇలా అన్నాడు.

" He is not worthy of this pearl
Who is not worthiest ; let my rivals prove
If, I have dared too much in seeking her. "

(Edwin Arnold 1949, Page - 28 )

ఈ రత్నానికి వేరే ఎవరు యోగ్యులుకారు. నా బలం తేల్చుకుంటాను ఆమెను పొందటం కోసం ఎంతైనా తెగిస్తా అని సిద్ధార్థునిచే ఆర్నాల్డు అనిపిస్తాడు. తిరుపతి వేంకట కవులలో ఈ భావం కన్పించదు.

నందుడు విలువిద్యలో సిద్ధార్థునితో పోటీకి పూనుకున్నాడు. సిద్ధార్థుడు ఆరుగజాల దూరం (gow) లక్ష్యంగా ఎంచుకున్నాడు. అర్జునుడు అంతేదూరం ఎంచుకొన్నాడు. ఆ పోటీకి దేవదత్తుడు కూడా వచ్చి ఎనిమిది గజాలు లక్ష్యంగా ఎంచుకున్నాడు, సిద్దార్థుడు తన లక్ష్యాన్ని పదిగజాలుగా మార్చుకున్నాడు. పోటీలో సిద్ధార్థుడు విజయం సాధించాడు. తరువాత పురాతనమైన " సింహహ" అనే విల్లుఎక్కుపెట్టి యంత్రాన్ని ంచడానికి రాకుమారులందరూ విఫలమయ్యారు. ఒక్క సిద్ధార్థుడు మాత్రమే బాణాన్ని ఎక్కుపెట్టి వంచుతాడు. ఆర్నాల్డు విలువిద్యపోటీల వర్ణనను అజంతా గుహల్లోని చిత్రాలనుండి మరియు ఫెర్గుసన్ పుస్తకం Cave temple of India నుండి స్వీకరించి వర్ణించారు. ఈ వర్ణన

" Kept in the temple since we know not when,
Which none can string, nor draw if it be strung"
"Fetch me", he cried, " that weapon of a man ! "
They brought the ancient bow, wrongh of black steel,
Laid with gold tendrils on its branching curves,
(Edwin Arnold 1949 - Page - 29 )

అంటూ విల్లు గొప్పతనం వివరించాడు. ఆర్నాల్డు ఆ విల్లు దేవాలయంలో ఎప్పటి నుండి ఉంటుందో ఎవరికి తెలియదని, దానిని ఇప్పటి వరకు ఎవరూ ఉపయోగించలేదని కంచుతో చేయబడిందని వెండి దారంతో మరియు చుట్టూ బంగారు తీగలతో అందంగా అలంకరించబడినదంటూ వర్ణించాడు. దీనిని ఎవరైతే ఎక్కుపెడతారో వారికి ఈ ప్రపంచంలో ఎదురులేదని వర్ణించాడు. చివరికి సిద్ధార్థుడు దానిని వంచినపుడు అతి కఠినమైన ఢంకారావం గాలిలో ప్రతిధ్వనించింది. ఈ శబ్దంవిని అందరూ ఎక్కడనుండి ఈ శబ్ధం వచ్చిందని ఆశ్చర్యపోయారు. అది సింహహ ధనస్సు రాజకుమారుడు ఎక్కుపెట్టటం వల్ల వచ్చిన శబ్ధమని వివరించారు. ఖఢ్గవిద్యలో దేవదత్తుడు ప్రతిజ్ఞ పూనాడు, ఖఢ్గవిద్యలో మరియు గుర్రాల పందెంలో కూడా సిద్ధార్థుడు విజయం సాధించాడు. ఈ పందాల్ని ఆర్నాల్డు అందంగా వర్ణించాడు. గుర్రపు పందెం గురించి వర్ణిస్తూ.

" High meltted nobly - bred, and three times scoured
Around the maidan white Kantaka
Left even the fletest for behind so swift,

That are the foam fell from his mouth earth

Twenty spear lengths he flew ; but Nanda said,

We to might win with such as Kantaka

Bring an unbroken horse and let men see'

(Edwin Arnold 1949, Page - 30)

నలుగురు రాజ కుమారులు వారి గుర్రాల్ని ముందుకు దూకించారు. ముగ్గురూ మైదానంలో నాల్గు దిశలకూ పరిగెత్తారు. "కంథక్"అనే నాల్గవ గుర్రం పరిగెడుతుంది. అపుడు నందుడు అటువంటి గుర్రం మాకు ఉంటే మేము కూడా జయించగలం అన్నాడు. 'కంథక్' సిద్ధార్థుని గుర్రంపేరు. సిద్ధార్థుడు పుట్టినరోజే పుట్టిన తెల్లని అశ్వం. మహాభినిష్క్రమణంలో సిద్ధార్థుడు "అనొమా నది" దాటి అవతలి ఒడ్డుకెళ్ళినపుడు దుఃఖంతో అక్కడే అది మరణిస్తుంది. కాబట్టి ఒక పొగరుబోతు గుర్రాన్ని తీసుకురండి అన్నారు. అందరూ చూస్తుండగా దానిని ఎవరు వశపరుచుకొంటారో వారే విజేత అన్నాడు. గొలుసుతో కట్టబడిన గుర్రాన్ని తీసుకొనివచ్చారు. చీకటితో సమానమైన రంగుతో భయంకరమైన కన్నులతో ఉంది. నందుడు దానిమీద ఎక్కి దాని పగ్గాలు పట్టుకున్నాడు, రోషంతో నడ్డిమీద కాలితో తన్నాడు. భయంతో వేగంగా పరుగెత్తి పంటపొలాల్లో దూకి తిరిగింది. అటువంటి గుర్రం గొలుసులు విప్పి దానిని నిమురుతూ కోపంతో ఉన్న దానిని దగ్గరకు తీసుకున్నాడు. ప్రజలందరూ చూస్తుండగా ఆ నల్లటి భయంకరమైన అశ్వాన్ని వశపరుచుకున్నాడు. అప్పుడు ప్రజలందరూ " Strive no more, for siddartha is the best" అన్నారు. రాజకుమారులు కూడా సిద్ధార్థుడే గొప్ప అని ఒప్పుకున్నారు. అప్పుడు సుప్రబుద్ధుడు కూడా మెచ్చుకొంటూ ఇలా అన్నాడు.

" And Suprabuddha, father of the maid,

Said It was in our hearts to find thee best,

Being dearest, yet what magic taught thee more

Of manhood mid thy rose - bowers and thy dreams

Than war chase world's work bring to these ?

But wear fair Prince, the treasure thou has won,

- - - - - - - - - - - - - "

(Edwin Arnold 1949, Page - 31 )

సుప్రబుద్ధుడు సిద్ధార్థుని దగ్గరకు వచ్చి, రాకుమారికి మాకు ఎంతో ప్రియమైన వాడివని ప్రశంసించి, అన్నిటినీ మించి నా మనస్సు నిన్ను కోరుకుంటుంది. ఇంతటి అద్భుతమైన పురుషార్థాలు, యుద్ధచేతనం నీకు ఎక్కడనుండి వచ్చాయంటూ ప్రశ్నించి తండ్రి అనుమతితో యశోధర మోర్గాపుష్పాలతో (Morga Flowers) తయారుచేసిన జయమాల మెడలో వేసింది.

అనంతరం ఆర్నాల్డు కవి సిద్ధార్థుడు బుద్ధుడైన తరువాత సంఘం గురించి ప్రజలు ప్రశ్నించినట్లు వర్ణించారు. విజ్ఞానం పొందిన తరువాత ప్రజలు బుద్ధుణ్ణి యశోధర స్వయంవరంలో " ఎందుకు బంగారం మరియు నలుపు రంగు కలిసిన చీర ధరించింది, హృదయమంతా అనురాగం, గర్వంతో ఎందుకుంది" అని ప్రశ్నించారు.

" Long after enlightenment was come
They prayed Lord Buddha touching all and why
She wore this black and gold, and stepped so proud"
And the world - honoured aswered, Unto me
This was unknown, albeit it seemed half known ;
For while the wheel of birth and death turns round,
Past things and thoughts, and buried lives come back"

( Edwin Arnold 1949 - Page - 31, 32 )

ప్రజలకు సమాధానంగా వారి గత జన్మ వృత్తాంతాన్ని వివరించాడు.

" .... ....... My riad rains ago
What time I roamed Himala's hanging woods
A tiger, with my striped and hungry kind;
I who am Buddh, couched in the Kusagrass
Gazing with green blinked eyes upon the herds
Which pastured near and nearer to their death
Round my day - lair ; or underneath the stars
I romed for prey, savage, insatiable

Shiffing the paths for track of man deer

(Edwin Arnold 1949, Page - 32)

అంటూ పూర్వకథ వర్ణించాడు. జననమరణాల చక్రం తిరుగుతున్నపుడు గతించిన విషయాల ఆలోచనలు మరలా తలంపుకు వస్తాయి. ఎంతోకాలం క్రింద హిమాలయాలలో స్వంతవర్గంతో కలిసితిరుగుతున్నపుడు పచ్చిక బయళ్ళమీద పరుండి, విశ్రాంతి తీసుకుంటూ ఉండగా, ఆకలిగొన్న పులి మెరుస్తున్న కళ్ళతో పశులమందవైపు చూస్తుంది. పశువులు చావుకి చాలా దగ్గరగా వచ్చాయి. నేను, నా చుట్టూ పృధ్వి నక్షత్రాలు సంచరిస్తున్నాయి. ఆవులు నిట్టూర్పులు విడుస్తూ ఆశతో మనుష్యుల కోసం, జింకలకోసం ఎదురుచూస్తున్నాయి. ఆడ పులి వచ్చి నాతో యుద్ధం చేయటం ఆరంభించింది. దాని చర్మం బంగారువన్నెలో ఉంది, నల్లటి మేలిముసుగుతో యశోధరలావుంది. అరణ్యం మధ్యలో నా సఖులందరూ ఉండగా ఆడ పులి దంతముతో, గోళ్ళతో భయంకరమైన పోరాటంచేసింది. రక్తసిక్తమైన తనువులతో వనదేవతవైపు పయనించాము. నా శరీరంలో జీవం ఉంది. నాతో కల్సి ఉత్సాహంతో పరుగెడుతూ, ఎంతోగర్వంగా నడిచింది అని పూర్వజన్మ కథ వివరించాడు.

మరణమనే చక్రం క్రిందికి పైకి తిరుగుతూ ఉంటుదని వివరించారు. తిరుపతి కవులు జనన మరణాల పూర్వజన్మ కథ స్వీకరించలేదు. బహుశా స్పష్టత లోపించటం వల్ల కావచ్చు. లేదా కథనం మధ్యలో ఇది అప్రస్తుతం అని భావించి ఉండవచ్చును. ఈవిధంగా తిరుపతి వేంకట కవులు ఆర్నాల్డు వర్ణన యథాతథంగా స్వీకరించక బేధం పాటించారు.

### 4.2.7 వివాహ వేడుక వర్ణన :

ఈ వర్ణన కూడా తిరుపతి కవులు విస్మరించారు. ఆర్నాల్డు లైట్ ఆఫ్ ఆసియాలోనే ఇది కన్పిస్తుంది. భారతీయ సాంప్రదాయం ఈ వర్ణనలో కన్పిస్తుంది. వివాహముహూర్తం గురించి వర్ణిస్తూ

" A Willing spoil and When the stars were good

Mesha, the Red Ram, being Lord of heaven -

The marriage feast was kept, as sakyas use,

The golden gadi set, the carpet spread

The wedding garlands hung, the arm threads tied,

The sweet cake broke, the rice and attar thrown.

The two straws floated on the reddended milk,

Which, coming close, betokened " love till death;"

(Edwin Arnold 1949, Page - 32 )

మేషరాశిలో నక్షత్రాలు బాగున్నాయి కాబట్టి ముహూర్తం నిర్ణయించారు. వివాహానికి అలంకరణలు మొదలైనాయి, తోరణాలు, మండపాలు అలంకరించారు. పురోహితుల్ని పిలిపించారు, బంగారు పల్లకీలు తెప్పించారు. తివాసీలు పరిచారు, ద్వారాల వద్ద మంగళవాయిద్యాలు స్వాగతం పలుకుతున్నాయి, నగరమంతా ఆనందడోలికల్లో తేలియాడుతుంది. మధుపర్కాలు, గాజులు మొదలైనవి తెప్పించారు. ఏర్పాట్లు ఘనంగా జరుగుతున్నాయి. బ్రాహ్మణులు దానాలు చేస్తున్నారు. పెండ్లి కుమార్తె తండ్రి వరుని సమీపించి ఈమెకు నీవే ఆధారం దయతో ఉండు మరణించేవరకు ప్రేమించమని చెప్పి కన్యాదానం చేస్తారు. ఆమెతో కలిసి ఏడుఅడుగులు మూడుసార్లు హోమం చుట్టూ తిరిగారు అంటూ ఆర్నాల్డు హిందూ వివాహ తంతునంతా ప్రేమమయం అని వివరించి వర్ణించాడు.

తిరుపతి వేంకట కవులు శాక్యవంశ వివాహ తంతులో మొదటిదైన పాలలో రెండు బెండులు వేసి అవి రెండు తమంతట తాము కలుసుకొనేదాక ఎదురుచూసి మీరు కూడా ఇలా కల్సిమెల్సి ఉండాలనీ ఆశీర్వదించి పెద్దలు వివాహం చేసే సాంప్రదాయాన్ని వర్ణించారు.

**4.2.8 భోగలాలస కాలం :**

(Honey moon) వివాహానంతరం భోగలాలస కాలం గూర్చి తిరుపతి వేంకట కవులు శృంగారాత్మకంగా అద్భుతంగా వర్ణించారు.

“ సీ, తేఱి చూచిన మాత్రఁ బేరిన మంచునఁ

దగుమలల్ చూపట్టుఁ దగిన చోటఁ

గృత్రిమ వృక్షసంకీర్ణమౌ క్రీడా కు

ధరము దాదాపునఁ బరఁగుచోట

నుత్కృష్టమగు గంగ కుపనది యైన రో

హిణి యెడనెడఁ బ్రవహించు చోట

నే కాలము సుమమ్ములెన్నే నిఁ బుష్పించు

పొదరిండ్లు నల్దెసఁ బొదలు చోటఁ

తే.గీ. బండి తమయంత రాలిన ఫలములు గల

వృక్షజాతు లెల్లడలను వెలయు చోటఁ

బంకజాది నుసుమ్ములఁ పరిఢవిల్లు

నమలములగు తటాకమ్ము లమరుచోట"

(తిరుపతి వేంకట కవులు 1954, పుట-54, 55)

అంటూ కళ్ళు తెరచి చూడగానే పేరుకున్న తెల్లని మంచు కన్పించే ప్రాంతం కృత్రిమంగా వృక్షాలతో ఉండే క్రీడా వనానికి దగ్గరగా, గంగానదికి ఉపనదియైన రోహిణీ నది ప్రవహించే చోట, ఏకాలంలోనైనా పూలు పూసేచోట పండి తమంత తాముగా రాలిన ఫలాలుండే చోటు, తామరవంటి పుష్పాలతో స్వచ్ఛమైన జలాలతో నిండిన తటాకాలుండే అందమైన ప్రాంతంలో కన్నులపండుగగా కుటీరాన్ని కొడుకు కోడలికి ఏర్పాటు చేయించాడు. ఆ ఆరామంలో కేళి భవనంలో ప్రేమబంధన చిత్రాలు చిత్రించారు. ఆ ఆరామానికి అందంపెంపొందే విధంగా చిలుకలు, నెమళ్ళ వంటి పక్షి సమూహాల్ని వాటిని సంరక్షించే సేవకులను నియమించాడు. నృత్య, గీతాలలో మేలైన వేశ్యల్ని నియమించాడు. ఆ భవనంలో ముసలితనం, దుఃఖం, రోగం అనే మాటలు అక్కడికి చేరకుండా చేశాడు. కొడుకు కోడలికి తగిన భద్రత ఏర్పాటు చేయించి కేళీ సదనం పేరుతో కారాగార సదనాన్ని ఏర్పరచాడు. అక్కడ సిద్ధార్థుని పరిస్థితిని తిరుపతి కవులు అద్భుతంగా నైపుణ్యంతో వర్ణించారు.

సీ ॥ : " లలన యొనర్చు విలాసమ్ములటిట్టు ఁ

జననీని సంకెల లనఁగ రాదె?

కను గాన నీక పైకొను నను రాగంబు

గాఢాంధకారంబు గావుటరుదె ?

పంజరస్థములైన పక్షులు తన సాటి

బందుల దుస్థితిఁ బడయుటరుదె ?

చంద్రా నిలాంగజుల్ జముదూతలం బోని

యదయు లౌ బంద్రౌతులనుట తప్పె ?

తే.గీ. ప్రణయ కోపపరా జ్ము ఖిఁ బడఁతిఁ దేర్పఁ
బడెడి పలుపాటు లచ్చటి పనులకంటె
నల్పములె ? యెన్ని విధములైనఁ జూడ
బంధనా గార తుల్యంబు పడు కటిల్లు ”

(తిరుపతి వేంకట కవులు 1956, పుట -55, 56)

స్త్రీలు చేసే విలాసాలు అటు ఇటు కదలనివ్వని సంకెళ్ళేకదా ? కంటికి కన్పించని అనురాగం గాఢాంధకారమే కదా! పంజరాల్లో బంధించినట్లు సంసారంలో బంధించినారని శృంగారం అయిష్టమైనపుడు చంద్రుడు, మలయమారుతం, మన్మథుడు ముగ్గురు యమదూతలు అనటం సబబేకాదా ! ప్రణయకోపంతో ఎడముఖంగల స్త్రీ అలకతీర్చడానికి పడేపాట్లు అక్కడిపనులకంటె తక్కువెలా అవుతాయి? ఏవిధంగా చూసినా పడకటిల్లు బంధనాగారంవంటిదే అని వర్ణించారు. ఆ భవనంలోనికి ఇతరులెవరు వెళ్ళకుండా కావలివారినీ, త్రిలోక సుందరులైన యువతుల్ని తన కుమారుని మనసు లోబర్చుకొమ్మని నియోగించాడు. సిద్ధార్థుడు ఆ కేళీకా గృహంలో యశోధరతో ఎడతెగని సంభోగాల్ని అనుభవిస్తూ పూర్వపు వృత్తాంతాలన్నీ మరిచి ఆపద అనే మాట కలలోనైనా వినకుండా సుఖాతిశయాలతో రోజులు గడుపుతున్నాడు.

సీ॥ : “ వికసిత ప్రసవగుచ్ఛకదంబ సంభ్రమ
భ్రమదురు భ్రమర విభ్రా జితంబు
పల్లవగ్రాస సంపుల్ల శీతారావ
వాచాల కోకిల లాభాసురంబు . . . .
పుత్రుఁడరిగె ననుంగుఁ బూఁడితోడ”

(తిరుపతి వేంకట కవులు 1956, పుట - 56, 57)

వికసించిన కదంబ వృక్షాలతో నిండిన తుమ్మెదఝుంకార నాదాలతో మ్రోగుతున్నది. లేతగడ్డి పువ్వులు,చిగుళ్ళు విచ్చుకొనే ఆహ్లాదకరమైన వాతావరణంలో కోయిల పాటలతో ఉన్న వాతావరణంలో పూదోటకు రాజకుమారుడు తన భార్యతో కలిసి క్రీడకు వెళ్ళాడు. కావలివారు దూరంగా వెళ్ళగా చ్చెలులు తోడుగా వెళ్ళారు. ఆ సందర్భాన్ని తిరుపతి వేంకట కవులు ఇలా వర్ణించారు.

క॥ : “ సరసిఁ గరిణీవృతంబగు

కరిపగిది పరస్సహస్రకాంతల నడుమన్

ధరిణీంద్ర కుమారుడును

గరము ప్రకాశించెఁ బుష్పకానన మందున్ ”

(తిరుపతి వేంకట కవులు 1956, పుట - 57)

సరస్సు నందు ఆడ ఏనుగుల సమూహంతో ఆవరించబడిన ఏనుగువలె చెలికత్తెల నడుమ రాజకుమారుడు పూదోట యందు మిక్కిలి ప్రకాశించారు. ఆ స్త్రీలు ఒక్క గడియలోపల మన్మథునికి బడిపిల్లవానిగా చేశారు. పడతులు చేయలేని పనులుంటాయా?

ఈ విధంగా తారలచే చుట్టబడ్డ చంద్రునివలె స్త్రీ జనంతో చుట్టబడిన రాజకుమారుడు నిరంతరం ఉత్సాహసంపన్నుడై క్రీడించు సమయంలో కాళ్ళు తడబడినవని ఒక యువతి భుజాలనే తీగలతో రాజకుమారుని వక్షాన్ని తన గుండ్రని, ఎత్తైన, బలమైన వక్షంతో అదిమి కౌగిలించుకొంది. ఏదో చెప్పబోతున్నట్లు మరో యువతి తన ఎర్రని పెదాలు తగులునట్లుగా రాజకుమారుని చెవిలో చెప్పింది. మరోయువతి చెట్లకొమ్మలను అందుకొనే నెపంతో బలమైన యెద చూపింది. మొలనూలు అనేకసార్లు కదుపుతూ సన్ననైన నడుం చూపింది. మరోకాంత పాటపాడుతూ, మరోయువతి నాట్యంచేస్తూ, ఇంకొక యువతి రాజకుమారుని చేతులను దండలతో కట్టివేసింది. ఇలా మదోన్మత్తులైన ఆ సుందరాంగుల వికార చేష్టలతో విరక్తుడైన సిద్ధార్థుడు తన భార్య యశోధర మీద మాత్రమే అనురాగంతో ఉద్యాన వనంలో విహరిస్తూ ఉండేవాడు. ఈ విషయాలు శుద్ధోధనుడు తెలుసుకొని కుమారుని చేష్టలకు విచారించినట్లు వర్ణించారు.

ఆర్నాల్డు కవి వివాహానంతరం భోగజీవిత వర్ణనలో అక్కడి అందచందాలు, ప్రకృతి రమణీయతకు, చిత్తరువులకు, పక్షులు జంతువులతో ఉండే ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అద్భుతంగా వర్ణించాడు. వర్ణనకే ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చాడు. శృంగార భావనకు తావు లేకుండా అక్కడ సిద్ధార్థుడు యశోధర ఆనందంగా గడిపినట్లుగానే వర్ణించాడు. ఈ వర్ణనలో ఆర్నాల్డు ఆద్యాత్మిక చింతనకు ఎక్కువ ప్రాధాన్యతనిస్తే తిరుపతి వేంకట కవులు శృంగారానికి స్థానం కల్పించారు.

" . . . . . . . .  Yet not to love

Alone trusted the King ; loves prison - house

Stately and beautiful he bade them build,

So that in all the earth no marvel was
Like Vishramvan, the Princes pleasure - place,"

(Edwin Arnold 1949, Page - 33 )

రాకుమారుడు విశ్రాంతి భవనంలాంటి ఆనందభవనం మధ్యలో భూమి కన్పించకుండా విచిత్రమైన ధామాన్ని తయారు చేయాలన్నాడు. వాటి మధ్యలో ఆకుపచ్చని పర్వతాలు, పర్వతాలమధ్య నిర్మలమైన జలం ప్రవహించు సెలయేళ్ళతో ఉండే రోహిణినదీ ప్రాంతంలో హిమాలయాల నుండి వచ్చే గలగలరవాలు గంగానది దిశనే మార్చివేసాయి. దక్షిణ దిక్కు వటవృక్షాలతో, సాలలు, మాలతీ పుష్పాలతో ఆహ్లాదంగా ఉంది. ఎవరు అక్కడికి వచ్చినా ఆహా ఎంత అందంగా ఉందో అని తలపోస్తున్నారు. ఉత్తరవైపు హిమాలయ పర్వతాలు నీలిరంగు ఆకాశం మధ్యలో ధవళ అందాల్ని ఇలా వర్ణించాడు.

" Infinite wonderfull - whose up lands vast
And lifted Universe of crest and crag,
Shoulder and shelf, green slope and icy horn,
Riven, ravine, and splintered presipice "

(Edwin Arnold 1949, Page - 33 )

మధ్యలో ఉన్న భూదేవి అద్భుతంగా దర్శినమిస్తుందని శృంగ, తుంగ, తుషారాలతో కూడిన విలాసమైన వృక్షాలు ఆకాశంలో నిలబడి దేవునితో మాట్లాడుతున్నట్లుగా ఉన్నాయి. క్రింద తెల్లని మంచు నల్లని అడవంతా విస్తరించింది. ఎత్తైన జలపాతాలు మంచు ముసుగుతో మేఘాల్ని సైతం కమ్మేస్తున్నాయా అన్నట్లు ప్రకృతిలో జీవరాశులు కూడా ఆ అందాల్ని చూసి ఆనందిస్తున్నట్లు వర్ణించాడు. సభామండపం గురించి వర్ణిస్తూ

" The builders set the bright pavilion up
Fair - planted on the terraced hill, with towers
On either flank and pillared cloisters round.
Its beams were carved with stories of old time
Radha and Krishna and the sylvam girls
Sita and Hanuman and Draupadi;
And on the middle porch God Ganesh,

With disc and hook to bring wisdom and wealth
Propitious sate, wethering his side long trunk "

(Edwin Arnold 1949, Page - 34 )

మండప స్థంభాలమీద పురాతన గాథలు చెక్కబడ్డాయి. రాధాకృష్ణ, గోపాలుడు గోపికలు, ద్రౌపది చీరలాగిన దృశ్యాలు, హనుమంతుడు సీతాదేవికి చెప్పిన సందేశం మొదలైనవి ఉన్నాయి. సింహద్వారంమీద వక్రతుండుని చిత్రవైభవంతో కూడిన బుద్ధిదాయక విఘ్నేశ్వరుడు విరాజితుడై ఉన్నాడు. ఆ ప్రాంగణం దాటి లోపలికి ప్రవేశించగానే, పాలరాతి ద్వారాలు, చందన వృక్షాలతో తయారుచేయబడిన కిటికీలు ముందుకు వెళితే బృహత్మండపం, సువాసనలు వెదజల్లే శీతల ధామంతో హరిత, రక్త, సువర్ణమయమైన జలాలతో వనాలు విహరిస్తున్నాయి. అనేక మృగాలు సంచరిస్తున్నాయి. అనేక పక్షులు కిలకిల రావాలు చేస్తున్నాయి. కొన్ని పక్షులు ఎగురుతుంటే రంగురంగుల రెక్కలు హరివిల్లు వలె ఉన్నాయంటూ అక్కడి రమణీయత అద్భుతంగా వర్ణించాడు.

ఈ అందాలన్ని దాటి వెళితే ఒక గుప్త భవనం ఉందని వర్ణించాడు.

" Beyond the richness of those hundred halls
A secret chamber lurked, where skill had spent
All lovely fantasies to lull the mind -
The entrance of it was a cloistered square -
Roofed by the sky and in the midst a tank
Of milky marble built, and laid with slabs
Of milky - white marble, bordered round the tank
And on the steps, and all along the frieze
With tended in laid work of a gate stones ."

( Edwin Arnold 1949 Light of Asia - Page - 35 )

ఈ భవనం దాటి వెళితే ఒక గుప్త భవనం ఉంది దానిలో శిల్పుల యొక్క ప్రతిభాపాటవాలు మనోరంజకంగా ఉన్నాయి. విశాలమైన చలువరాతి ప్రాంగణం అత్యంత సుందరంగా ఉంది. పైన నీలిరంగు ఆకాశం, మధ్యలో హిమాలయ సరస్సు, చలువరాతి సోపానాలు నాల్గు ప్రక్కలా ఉన్నాయి. రంగురంగు ఫలకాలతో అందంగా ఉంది. గ్రీష్మరుతువు కల్గించే వేడిని ఈ మందిరం తగ్గించగల్గుతుంది.

గవాక్షాలనుండి సూర్యుని మృధుకిరణాలు నిత్యం ప్రసరిస్తూ ఉంటాయి. అవి స్వర్ణకాంతుల్లాగా మెరుస్తూ ఉంటాయి. మృదుజ్యోతుల కాంతి వెండిబిందువుల్లాగా మెరుస్తుంది. అక్కడికివచ్చిన వారికి అది పగలో రాత్రో తెలియటంలేదు. బంగారువర్ణంతో కూడిన సుందరమైన పటాలు ద్వారాల దగ్గర అలంకరించారు. రకరకాల పిండివంటలు, షడ్రసోపేత భోజనాలు, చల్లటి పానీయాలు, చక్కటి పాకంతో తయారుచేసిన మిఠాయిలు, మధురమైన ఫలాలు మొదలైనవన్నిటినీ కావల్సినవి సేవకులు అమరుస్తున్నారు. వారు నిద్రకు ఉపక్రమిస్తే వింజామరలతో వీస్తున్నారు అని ఆర్నాల్డు వర్ణించారు .

తిరుపతి కవులు వీరికి భిన్నమైన వర్ణన చేసారు. ఈ విధంగా ద్వితీయాశ్వాసంలో తిరుపతి కవులు వస్తు, రూప భేదాన్ని పాటించి రచించారు.

# 3. తృతీయాశ్వాసము

## 4.3.1 ఆనందధామ వర్ణన

లైట్ ఆఫ్ ఆసియా మూడవ పుస్తకం ఆనందధామ వర్ణనతో మొదలౌతుంది. నందధామంలో కోరికల్లేవు, బాధల్లేవు, దు:ఖం, మరణం అంటే కూడా తెలియని సుఖవంతమైన జీవితం సిద్ధార్థుడు గడుపుతున్నాడు! హాయిగా తండ్రి నిర్మించిన ఆనందదామంలో నిద్రపోతున్నాడు. ఆ నిద్రలో వచ్చిన కలలకు కలత పడినట్లు కవి వర్ణించాడు.

"Save as when sleepers roam dim seas in dreams,
And land a wearied on the shores of day.
Bringing strange merchandise from that black voyage.
Thus off times when he lay with gentle head
Lulled on the dark breasts of Yasodhara,
Her fond hands fanning slow his sleeping lids,
He would startup and cry, "My world! oh world!
I hear! I know! I come!" And she would ask
What ails my Lord?" with large eyes terror-struck;
For at such time the pity in his look
Was awful, and his visage like a god's ".

(Edwin Arnold 1879, Page No 38)

కలలో సముద్రం మసకబారడం (Dim seas) ఆనందకర జీవనం ముందు కాలములో అంతరించి రాబోయే విపత్తుకు సూచన కావచ్చు. కలత చెందిన రాకుమారుడు యశోధర వక్ష స్థలంమీద సేద తీరుతున్నాడు. ఆర్నాల్డ్ ఈ సందర్భంలో " Dark Breasts " అని వర్ణించాడు. ఇహ లోక సుఖాలు చీకటివంటివేననే ఆలోచనని పాఠకులకందిస్తున్నారు. లోకం గురించి కలత పడుతున్న సిద్ధార్థుని ఇలా వర్ణించాడు. "My World ! Oh my World. I hear, I know, I come..........."

ఓ నా ప్రపంచామా! నేనువిన్నాను, నేను వస్తున్నాను అంటూ లోకం కొరకు పరితపించే వానిగా వర్ణించారు. రాకుమారుని సంతోష పెట్టడానికి యశోధర వీణానాదం చేస్తుంది. ఆ సందర్భంలో అక్కడి ప్రజలందరూ వీణానాదం వింటారు కానీ సిద్ధార్థునికి మాత్రం అది దేవలోకంలో పాడే దైవ గానంలా వినిపించిందని వర్ణించారు. దాని " ...................... Siddhardha heard the dears play " అన్నారు

ఆనంద ధామ వర్ణనను బుద్ధచరిత్రము ద్వితీయాశ్వాస 94 వ పద్యం నుండి తిరుపతి వేంకట కవులు వర్ణించారు. కేళికా భావన వర్ణనతో ప్రారంభించి, వేడుకల్ని, రాసక్రీడల్ని శృంగార, తాత్విక భావాలతో కవులు వర్ణించారు. ఆరామాన్ని వర్ణిస్తూ

శా॥ "ఆరామమ్మునఁ గేలికా భావన మాహర్మ్యంపుఁ గుడ్యంబునం
దారన్ వ్రాసిన బంధ చిత్రములు, నాయాచోట్ల మారాగమ
శ్రీ రాణింపఁగఁజేయు కీరముఖపక్షి శ్రేష్ఠముల్, నృత్తగీ
తా రూఢింగడు నాఱితేఱఁదగు వేశ్యల్గల్గ సంధింపుచున్."

క॥ అందుంగొడుకుం గోడలిఁ
బొందుగ వసియింపఁ బనిచె; ముసలి తనము, నా
నందా భావము, రోగమ
నందగు నిమ్మాటల టఁజనక యుండంగన్.

క॥ "పదిల పఱచి తగిన భటస
ముదయముఁ గాపుండఁ జేసి మొగి సుతుఁడెందేఁ
గదలక యుండఁగఁ గారా
సదనం బేర్పఱచఁ గేళిసదన మనుమిషన్"

(తిరుపతి వేంకట కవులు 1956, పుట 55)

కేళికా భవనం చుట్టూ ఆకాశమంత ఎత్తుగా నిర్మించిన గోడలు, ఆ గోడల మీద ప్రేమ బంధన చిత్రాలు చిత్రించబడ్డాయని, ఆ ఆరామంలో అక్కడక్కడ పక్షుల జంటలు మరియు సంగీత, నాట్యాలలో ఆరితేరిన వేశ్యలతో ఆహ్లాదంగా ఉన్న ఆ భవనంలో కొడుకుని, కోడల్ని, నివసించమని శుద్ధోధనుడు పంపాడు. అక్కడ ముసలితనం, దు:ఖం, రోగం అనేమాటలు వినిపించకుండా భటుల్ని నియమించి కేళికాసదన పేరుతో కారాగార సదనం ఏర్పాటు చేసినట్లు కవులు వర్ణించారు.

సీ॥ "లలన యొనర్చు విలాసమ్ములట్టిటుఁ
జననీని సంకెల లనఁగారాదె?
కను గాననీకపైకొను నను రాగంబు
గాఢాంధకారంబు గావుటరుదె?
పంజరస్థములైన పక్షులు తనసాటి
బందుల దుస్థితిఁ బడయు టరుదె?
చంద్రానిలాంగజుల్ జముదూతలంబోని
యదయులౌ బంట్రౌతులనుట తప్పే?
తే.గీ॥ ప్రణయ కోపపరాజ్ముఖిఁ బడఁతిఁ దేర్పఁ
బడెడి పలుపాటు లచ్చటి పనుల కంటె
నల్పములె? యెన్ని విధములనైనఁ జూడ
బంధనా గార తుల్యంబుపడుకట్టిల్లు."
(తిరుపతి వేంకట కవులు 1956, పుట 56)

స్త్రీలు వారి విలాసం చేత అటూ ఇటూ కదలనివ్వకుండా బంధిస్తుంటే అవి సంకెళ్ళేకదా? వారి ప్రేమానురాగాలతో కళ్ళు కన్పించకుండా కప్పేస్తుంటే గాఢాంధకారమైపోదా? పంజరంలో బంధించిన పక్షులు తన బంధువుల దురవస్థలని చూడగలవా? చంద్రవంకల్ని పోలిన అందమైన స్త్రీలు యమదూతల మీద కూడా కరుణ చూపించకుండా కావలి కాస్తుంటే వారిని బంట్రోతులనటం తప్పా? ఇలా ఎన్ని విధాలుగా చూసినా పడకటిల్లు కారాగార సమానమే అని తిరుపతి కవులు వర్ణిస్తారు. ఆ కేళికా సదనంలోని వారు బయటకురాకుండా, బయటి వారు లోపలికెళ్ళకుండా, సేవకుల్ని నియమించినట్లు, త్రిలోక సుందరాంగులైన స్త్రీల్ని ఏవిధంగానైనా సిద్ధార్థుని మనస్సు లొంగ దీసుకోమని నియమించినట్లు, ఆ

కేళికా సదనంలో యశోధరతో ఎడతగని ఆనందం అనుభవిస్తూ గత కాలపు విషయాలన్నీ మరిచిపోయి, ఆపద అనే మాట కలలో కూడా వినపడకుండా సుఖంగా, ఆనందంగా, అప్సరసలతో కాలంగడుపుతున్నట్లు వర్ణించారు.

క॥ "సరసిఁ గరణీవృతం బగు
కరిపగిది పరస్సహస్ర కాంతల నడుమున్
ధరణీంద్రకుమారుండును
గరము ప్రకాశించెఁ బుష్పకాననమందున్.

క॥ కడుకొని విరక్తుఁడగు రా
కొడుకుం గడెలోనఁ బుష్పకోదండునికిన్
బడిపిల్లనిగాఁ జేసిరి
పడఁతులు చేయింపలేని పనులుం గలవే"

(తిరుపతి వేంకట కవులు 1956, పుట 57)

" సరసిఁ గరిణీవృతంబగు కరి పగిది" అనే ప్రయోగం గజేంద్రమోక్షంలోని యేనుగును కవులు గర్తుకు తెస్తున్నారు. వేల మంది పరస్త్రీల మధ్య పుష్ప వనంలో సిద్ధార్థుడు సరస్సులోని ఏనుగు ప్రకాశిస్తునట్లు వర్ణించారు. ఈ విధంగా నక్షత్ర సమూహాల మద్య వెలిగిపోతున్న చంద్రుని లాగా మదోన్మత్తులైన స్త్రీలు విజృంభించి చేసే వికార చేష్టలకు విరక్తుడై కొంతసేపు యశోధరతో ఉద్యానవనంలో విహరించినట్లు వర్ణించారు.

### 3.2 పవన సందేశం:

ఆర్నాల్డ్ పవన సందేశం సిద్ధార్థుని ఆలోచింప చేసిందని వ్రాసారు.

"we are the voices of the wandering wind,
Which moan for rest and rest can never find;
Lo! as the wind is so is Mortal life,
A moan, a sigh, a sob, a storm, a strife.
...........................................................
.........................................................".

(Edwin Arnold 1879, Page no 38)

పవనాలు సిద్ధార్థునితో మాట్లాడుతూ, పవన గొంతులమేము ఈ విలాపం, విశ్రాంతి కోసం, కానీ అది దొరకడం లేదు. చూడు గాలి లాగే ఈ జీవితం కూడా ఒక విలాపం, ఒక నిట్టూర్పు, ఒక కలహం, తుఫాను రావటానికి హేతువేమిటో తెలియదు. జీవితం ఎప్పుడు వికసిస్తుందో దెలియదు. నీవు ఎలాగో మేమూ అంతే. అందరు శూన్యం నుంచి వచ్చిన జీవులమే. ఈ మార్పు చెందే క్లేశాలతో సుఖం పొందలేం. పరివర్తన రహితమైన భోగంలో సుఖంలేదు. ఒక వేళ ప్రీతి లేకపోతే సుఖం పొందవచ్చు. జీవన గీతం - పవన గీతం ఒకలాంటివే. అన్ని వస్తువులు క్షణికాలు, ఈ స్వరాలన్నీ తీగల మీదనుంచి వచ్చేవే, మాయాసుతుడా! ఈ పృథ్వీ అంతా తిరిగాం. ఈ విలాపం అంతా తీగలదే గాని ఇందులో ఆనందం లేదు. అన్నిదేశాల్లో బాధ, విపత్తులు చూశాం. ఎంతో మంది రోదిస్తూ, పశ్చాత్తాప పడుతూ నీళ్ళు నిండిన కళ్ళతో కన్పించారు. అనేక ఉపాసనాల ఫలితమే మా విలాపం. కొందరు జీవితాన్ని ఎంతో ప్రియమైందని భావిస్తారు. కానీ నిస్సారమైందనే వాస్తవం వారు గుర్తించరు. నిలబడి కదిలే మబ్బుల్ని ఆహ్వానించాలనీ, పరుగులు పెట్టేదాన్ని చేతులతో బంధించాలనీ ప్రయత్నిస్తుంటారు అంటూ ఆర్నాల్డ్ సిద్ధార్థుని కలలో పవనాలు సందేశ మందించినట్లు వర్ణించారు. దీనిలో పవన సందేశంలో ఆర్నాల్డ్ వర్ణించిన ఎనిమిది పద్యాలు అద్భుతమైన ఆధ్యాత్మిక చింతనకు నిదర్శనాలని చెప్పవచ్చు. ఆర్నాల్డ్ ఈ సందేశంలో చివర సిద్ధార్థుని పవనాలు విశ్రమించవద్దని బోధిస్తాయి. ఆ సందర్భంలో కవి ఇలా వర్ణించాడు.

"But thou that are to save, thine hour is nigh!
The sad world waiteth in its misery,
The blind world stumbelth on its round of pain;
Rise, Maya's child! Wake! slumber not again!
We are the voices of the wandering wind;
Wander thou, too, O prince, thy rest to find;
Leave love for love of lovers, for woe's sake
Quite state for sorrow, and deliverable make.
***So sigh we, passing o'er the silver strings,***
To thee who know'st not yet of earthly things;
So say we; mocking, as we pass away,
These lovely shadows wherewith thou dost play.

(Edwin Arnold 1879, Page no 39 )

సిద్ధార్థుని ఆ పవనాలు మేల్కొల్పుతున్నాయి. నీవు కారణ జన్ముడవు, నీ సమయం ఆసన్నమైంది.

ఈ వికలమైన జగత్తంతా దాని దుర్గతికి చింతిస్తుంది. ఈ జగత్తంతా బాధలనే వలయాల చుట్టూ తిరుగుతుందని మాయా తనయుడా లే! మేలుకో బద్దకించకు అంటూ ఉత్తేజితుడిని చేస్తాయి, నీవు కూడా మాతో తిరుగు ఓ రాకుమారా! వెతకడం వల్లే దొరుకుతుంది. ప్రేమని ప్రేమించే వారికి వదిలేయి, మనస్సులో దు:ఖాన్ని తెచ్చుకో. ప్రపంచంలో వున్న నిస్వార్థాన్ని, విషాదాన్ని చూడు. గుండె నిండా నిట్టూర్పుతో నీ సమీపంలో దు:ఖిస్తున్నాం. మేము నీతో పరిహాసమాడటం లేదు, మోసపూరితమైన ప్రపంచం మనల్ని ఆడిస్తుంది అంటూ పవనాలు బోధించసాగించాయి. ఈ పవన బోధలో ఆధ్యాత్మిక వర్ణన పతాక స్థాయికి చేరింది. పవన వర్ణనలో ఇటువంటి స్థాయిని తిరుపతి కవులు పొందలేక పోయారు. తిరుపతి కవులు ఈ సందర్భాన్ని దేవతలు సిద్ధార్థుని కలలో కన్పించి మాట్లాడినట్లు వర్ణించారు.

" ఎందులకుం జనించితి, మఱేమి యొనర్చుచునంటి, వీ జగఁ

బందు నహింస యెల్లెడల వ్యాప్త మొనరుము రాజ్య పాలనం

బందును నిట్టి సౌఖ్యముల యందును మున్గక వ్యర్థమైనవే

ఙ్కందిగఁ ద్రావి వైళముపకారము లోకులకుం బొనర్చుమా!

(తిరుపతి వేంకట కవులు 1956, పుట 59)

ఎందుకు జన్మించారు ఏమి చేస్తున్నావు, వ్యర్థమైన కలల్లో మునిగి పోకుండా ఈ లోకంలో అహింసవ్యాప్తి చేయమని పవన బోధలో వర్ణించారు.

### 4.3.3. చిత్ర అనే దాసి కథ:

సిద్ధార్థుడు రకరకాల ఆలోచనలతో యశోధర చేయి పట్టుకొని ఆసనం మీద కూర్చున్న సమయంలో ఒక పురాతన దాసి వచ్చి కథ చెప్పిందని ఆర్నాల్డ్ చిత్ర అనే దాసి కథను వర్ణించాడు. ఈ కథను Mrs Manning's ancient and Medavid India, Vol.II నుండి ఆర్నాల్డ్ గ్రహించినట్లు వివరించారు. (Edwin Arnold 1869 Page XIX) గా వివరించారు.

"With breaks of music when her rich voice dropped.

An ancient tale to speed the hour of dusk

Of love, and of a magic horse, and lands

Wonderful, distant, where pale people dwelled

And where the sun at night sank in to seas.

Then spake he sighing “Chitra brings me back”

The winds song in the strings with that fail tale

(Edwin Arnold 1879, Page 40)

చిత్ర కథ సిద్ధార్థునికి పవన బోధ మరలా గుర్తు చేసినట్లు, చిత్ర తన కథకు రంగులద్దినట్లు వర్ణించాడు. ప్రేమ సంబంధ చర్చ, ఎగిరే తరంగాల గురించి, పీత వర్ణ ప్రజల నివాసం, భూదేవి అద్భుతాలు, సాయం సమయంలో సూర్యుడు సముద్ర గర్భంలో ఎక్కడ కలసిపోతాడో మొదలైన విషయాలు విన్న సిద్ధార్థుడు “ఓ చిత్ర ఇన్ని కథలు వినిపించి పవన సంగీతం నా మనస్సులోకి తెచ్చావు” అని కృతజ్ఞతా పూర్వకంగా యశోధర యొక్క ముత్యాలహారం బహుమానంగా ఇవ్వమంటాడు. సిద్ధార్థునికి అనేక సందేహాలు కలుగుతాయి, ఆ సందేహాలు యశోధరతో చర్చిస్తాడు. ఈ సంభాషణలో అనేక ఆధ్యాత్మిక అంశాలు మనకు కన్పిస్తాయి. తూర్పు దిక్కు స్వర్గ మార్గంగుండా నడుస్తున్నప్పుడు నేను నిశ్చేష్టుడనయ్యానని. ఎవరు మొటమొదటి ఉదయభానుని కిరణాలు ఆహ్వానిస్తారో కదా! అంటూ యశోధరతో ‘ఓ ప్రియా సూర్యాస్తమయం చూడాలనిపిస్తుంది. ఆ విధంగా అస్తమించే ప్రజలు ఎంత మంది ఉన్నారో కదా ! మనం వారిని ప్రేమించాలి, వారి హితం కోరాలి, నేను ఇప్పుడు బాధతో వున్నాను, ప్రియా ఇప్పుడు నీ మధురమైన పెదాలు కూడా చుంబించలేను’ అన్నాడు.

తిరుపతి కవులు చిత్ర అనే దాసి కథ చాలా తేలికగా ముగించారు. సిద్ధార్థుడు ప్రపంచ విషయాలు తెలుసుకొని వాటికి సంబంధించిన విషయాలు చిత్ర అనే దాసిని అడగగా ఆమె “ మహాత్మా! యీయవి వచింప నా బోంటి బోటికెట్లు సాధ్యం?” (తిరుపతి వెంకట కవులు : 1956: బుద్ధ చరిత్రము పుట ద్వితీయ పుట - 59) అని సమాధానం చెబుతుంది. చిత్ర కథను ఒక వాక్యంతో కవులు ముగించారు, కానీ ఆర్నాల్డ్ కావ్యంలో చిత్ర కథ చాలా ప్రాధాన్యత కలిగి వర్ణించబడింది.

### 4.3.4 సిద్ధార్థుని నగర పర్యటన :

పవన సందేశం తరువాత చిత్రకథ సిద్ధార్థుని ఆలోచనల్లో ముంచేసింది. మనం రక్షించాల్సిన ప్రజలు, ప్రేమించాల్సిన ప్రజలు చాలా మంది వున్నారు. ఏ విధంగా వారిని చేరాలనే తపన కలిగినట్లు

ఈ ప్రకృతి అందాల్ని దర్శించాలనే ఉత్సాహం కలిగి తన చుట్టూ ఏం జరుగుతుందో తెలుసుకోవాలనే కోరికతో సిద్ధార్ధుడు "Tell me what lives beyond our brazen gates?" (Page No 41) అని ప్రశ్నిస్తాడు. సేవకులలో ఒకడు సమాధానంగా రాజ మందిరం నుండి వెలుపల ఉన్న అంశాలు వివరిస్తూ

"……………….. The city first, fair prince!

The temples and the gardens, and the groves,

And then the fields, and afterwards fresh fields,

With nullahs maidans, Jungles, koss on koss

And next king Bimbasaras reach and then

The vast flat world, with crores on crores of folk"

"Good," said siddartha let the word be sent

That channa yoke my chariot –at noon

Tomarrow I shall ride and see beyond

( Edwin Arnold 1879, Page No 41 )

తరువాత మొదట పట్టణం, మందిరం, ఉద్యానవనాలు, చిన్న అరణ్యాలు, ఆ తరువాత పొలాలు, పచ్చని పంట కాలువలు, మైదానాలు, అరణ్యాలు తరువాత బింబిసారుని రాజ్యం అంటూ అతి విశాలమైన ప్రపంచం, ఎక్కడ చూసినా జనపదం అనగానే సిద్ధార్ధుడు బాగుందని, రథచోదకుడైన ఛెన్నునికి రథం తీసుకొని రమ్మని కబురు చేయండి, నేను రథం నడుపుతూ అన్నీ చూడాలి. రేపు మధ్యాహ్నమే ప్రయాణం అని సిద్ధార్ధుడు ఆజ్ఞాపిస్తాడు.

ఈ సందర్భాన్ని తిరుపతి వెంకట కవులు ఒక వాక్యంలో ముగించారు. సేవకుని వివరణ, ప్రపంచ స్థితిగతులు, ప్రకృతి అందాల వర్ణన స్వీకరించలేదు సిద్ధార్ధుడు, ఛెన్నుణ్ణి పిలిపించి తన కోరిక తెలియచేయిస్తాడు.

క॥ " ఊరంతయుఁ గనుఁగొనవలెఁ

దేరాయత్తం బొనర్చి తెమ్మన, నూరీ

కారంబని వాఁడంగి మ

హారాజునకు న్వచించె నది యెల్ల వడిన్"

(తిరుపతి వేంకట కవులు 1902, పుట - 59)

తిరుపతి కవులు శుద్ధోధనుడు కుమారునికి రాజ్యాన్ని చక్కగా పరిపాలించాలి, ప్రజల కష్ట సుఖాలు తెలుసుకోవాలని కోరికతో వెళుతున్నట్లు భ్రమ పడ్డాడని వర్ణించారు. పురవర్ణన కూడా తేలికగా రెండు పద్యాలలో, తిరుపతి వేంకట కవులు వర్ణించారు. రాజ్యం అలంకరించాలి అని ఆజ్ఞాపించగానే పౌరులు అలంకరించినట్లు సిద్ధార్థునికి కన్పించగూడనివి వివరించగానే, సిద్ధంచేసినట్లు అనంతరం వాటినన్నింటిని ఛెన్నుడు సిద్ధార్థుని మనసుకెక్కేట్లు చెప్పగా కొంతసేపు వీక్షించి స్వస్థానానికి వెళ్ళినట్లు వర్ణించారు.

ఆర్నాల్డ్ కవి నగరవర్ణనను విపులంగా వర్ణనాత్మకంగా వివరించారు. ఇక్కడ భారతీయ సాంప్రదాయాల్ని పాశ్చాత్యులకు తెలియజెప్పటం కవి ఉద్దేశ్యంగా మనం భావించవచ్చు.

»»My city deck itself, so there be met
No noisome sight; and let none blind or maimed,
None that is sick or stricken deep in years,
No leper, and no feeble folk come forth."
Therefore the stones were swept, and up and down
The water-carriers sprinkled all the streets
From spirting skins, the housewives scattered fresh
Red powder on their thresholds, strung new wreaths,
And trimmed the tulsi-bush before their doors.
The paintings on the walls were heightened up
With liberal brush, the trees set thick with flags,
The idols gilded; in the four-went ways
Suryadeva and the great gods shone
'Mid shrines of leaves; so that the city seemed
A capital of some enchanted land.

(Edwin Arnold 1879, Page -41)

చివర రాజాజ్ఞగా దండోరా వేయించాడు ఆర్నాల్డ్. ఎక్కడా కూడా పేలవంగా కన్పించకుండా జాగ్రత్తలు తీసుకుంటారు. రహదారులు శుభ్రతం చేసి చక్కగా అలంకరించమని కళ్ళాపి చల్లమని,

ఇల్లాళ్ళు అందమైన రంగ వల్లులు అద్దాలని, తోరణాలు కట్టి ఇంటి ముందు తులసి చెట్లుంచమని, నగరంలో చెట్ల మీద జెండాలెగురుతూ ఉండాలని, బంగారు దేవతామూర్తుల్ని నాలుగు మార్గాల కూడలిలో ఉంచాలని, పట్టణం దేవతల నివాసమైన అమరావతిని తలపించేలా ఉండాలని ఆజ్ఞాపిస్తాడు. రాకుమారుడు నగరం దర్శిస్తుంటే ప్రజలకు ఉల్లాసం కల్గింది. ఆ ప్రజలంతా ఆనందోత్సాహాలతో, చిరునవ్వుతో సుఖంగా వున్నట్లు కన్పించారు, అప్పుడు రాకుమారుడు ప్రపంచమంతా బాగుంది, నాలాగే వుంది రాజులు కాకపోయినా అందరూ సుఖంగా దయతో వున్నారు. ఇక్కడ వారికి తోబుట్టువులు వున్నారు, శారీరక శ్రమ చేసుకొని సంసారం చేసుకొనేవారు వున్నారు, వీరందరికి నేనేమి చేస్తానో తెలియదు, ఎంతోమంది చిన్న బాలురు వున్నారు. కానీ వారంతా నాలాగే రథంలో ఎందుకు కూర్చోరు? ఈ పట్టణాన్ని చిరునవ్వులతో, సంతోషంతో చూస్తే చాలు. “Enough to make our city full of smiles !” అని అంటాడు. కానీ సిద్ధార్థునిలో తనకు తెలియని విషయాలు ఇంకా తెలుసుకోవాలనే తపన ఉన్నట్లు కవి వర్ణిస్తారు.

“Drive Channa! through the gates, and let me see
More of this gracious world I have not known”.

(Edwin Arnold 1879, Page -42)

సిద్ధార్థుని ప్రయాణం కొనసాగుతుండగా ఆనంద భరితమైన గుంపు రథచక్రాన్ని ముందుకు తోస్తుంది. కొందరు ఎడ్లకు ముందు పరుగులు తీస్తున్నారు. కొందరు ఫలహారాలు తెచ్చి అందిస్తున్నారు. అందరూ రాజాజ్ఞకు కట్టుబడి ప్రసన్నవదనంతో జయ జయ ధ్వానాలు చేస్తున్నారు. ఇక్కడ ఆర్నాల్డ్ కవి “ All Crying jai ! Jai ! for our noble prince! ” అని వర్ణిస్తాడు. ఇక్కడ Cry అనే పదంలో ప్రజల హృదయాల్లో నిజమైన ఆనందం లేదని మనం గమనించవచ్చు.

## 4.4 నాల్గవ ఆశ్వాసము

ఎడ్విన్ ఆర్నాల్డ్ కవి 4 వ పుస్తకంలో వివరించిన అంశాలు. తిరుపతి వెంకట కవులు తృతీయా శ్వాసంలో వర్ణించారు. వీరిద్దరి దృక్పథాలలో తారతమ్యాలు వారి వర్ణనలో స్పష్టంగా కన్పిస్తున్నాయి.

### 4.4.1 సిద్ధార్థుని కృత్రిమ వన విహారం :

ఆర్నాల్డ్ కవి వర్ణనలో సిద్ధార్థుడు ఆ కృత్రిమ వనంలో సంచరిస్తున్న సన్నివేశంతో ఆరంభించాడు.

“The parting of our Lord -- which was to be --

Whereby came wailing in the Golden Home,

Woe to the King and sorrow o'er the land,

But for all flesh deliverance, and that Law

Which -- whoso hears -- the same shall make him free.

Softly the Indian night sinks on the plains

At full moon in the month of Chaitra Shud,

When mangoes redden and the asôka buds

Sweeten the breeze, and Rama's birthday comes,

And all the fields are glad and all the towns.

Softly that night fell over Vishramvan,

Fragrant with blooms and jewelled thick with stars,

And cool with mountain airs sighing adown

From snow-flats on Himâla high-outspread;

For the moon swung above the eastern peaks,

......................................................................"

(Edwin Arnold 1949, Page No 56)

కేళికా భవన సముదాయం సమీపంగా ఉన్న వనంలో సంచరిస్తూ జీవుల్ని బంధ విముక్తి కావించటానికి ఆలోచిస్తున్నాడు. అప్పటికే చైత్రమాసం ప్రారంభమై వసంత ఋతు ప్రభావంతో ప్రకృతి రమణీయంగా వుంది, మామిడి తోటలు విస్తారంగా కాసాయి, అశోక పుష్పాలు తీయని పరిమళాన్ని వెదజల్లుతున్నాయి. ఈ ఆహ్లాదకర వాతావరణం రాముని జన్మదినమైన శ్రీ రామనవమిని ఆహ్వానిస్తుంది, పట్టణాలు, పంటపొలాలు, ఎంతో సంతోషంగా,ఆహ్లాదకరంగా మారాయి. ఆ విశ్రామ వనంలో యామిని మృదుత్వాన్ని నింపి సుగంధపరిమళాలు వెదజల్లుతుంది. నక్షత్రాలే భవంతికి ఆభరణాలుగా కన్పిస్తున్నాయి. పర్వతాలమీదనుండి వచ్చే గాలి తెల్లని మంచుతో ఎంతో ఆహ్లాదకరంగా ఉంది. ఆకాశంలో చంద్రుడు, రోహిణి నక్షత్రాల కాంతులతో మెరుస్తున్నాడు. భూమండలమంతా నిద్రిస్తున్నప్పుడు రసధామంలో ఎటువంటి అలజడి లేదు, జన సంచారం లేదు కేవలం వీధి ద్వారం దగ్గర కాపలావారి శబ్దం వినిపిస్తుంది. అక్కడ " ముద్ర " అనే స్త్రీ కావలి కాస్తుంది ఆమె చేసే ధ్వనులు, ఒక్కోసారి తోరణాలశబ్దం వాయిద్యాలాగా

వినిపిస్తున్నాయి. మరలా ఆ  పృథ్వి అంతా నిశబ్దం అలముకొంటుంది. ఒక్కొక్కసారి నక్క ఊళలు, మరోసారి ఎగిరే చిన్న పక్షుల ఝుంకారం వినిపిస్తుంది. చంద్రుని కాంతి భవంతి గోడల మీద మరియు తరుణీమణుల మీద పడి దేవతలు నివసించు స్వరధామమా అన్నట్లుందని వర్ణించారు. ఆ  స్త్రీలు ఒకరిని మించిన అందంతో ఒకరు మెరుస్తుంటే ఇది రత్నాలహారంలో  పొదిగిన మణులరూపంలో ప్రకాశిస్తున్నారు అంటూ వారి అంద చందాల్ని వర్ణించారు. ఆర్నాల్డ్ ఈ సందర్భంలో స్త్రీ వర్ణన అద్భుతంగా వర్ణించారు.

Lamps of chased silver swinging from the roof
In silver chains, and fed with perfumed oils,
Made with the moonbeams tender lights and shades,
Whereby were seen the perfect lines of grace,
The bosom’s placid heave, the soft stained palms
Drooping or clasped, the faces fair and dark,
The great arched brows, the parted lips, the teeth
Like pearls a merchant picks to make a string,
The satin-lidded eyes, with lashes dropped
Sweeping the delicate cheeks, the rounded wrists,
The smooth small feet with bells and bangles decked,
Tinkling low music where some sleeper moved,
..........................................................................
Her veena by her cheek, and in its strings
.........................................................................
.........................................................................”

(Edwin Arnold 1949, Page No 57)

వెండి గొలుసులతో, బంగారు దివ్వెలతో, సుగంధ భరితమైన నూనెలో దీపాలు వెలుగుతున్నాయి. ఆ దీపాలు చంద్రవంకల వంటి చెప్పనలవి కాని అందంతో కాంతివంతమై కాంతుల మేనుపై పడి మెరుస్తున్నాయి. విల్లులా వంగిన పెదాలు చక్కటి ముత్యాల్లాంటి పలు వరుస ఎత్తైన కనురెప్పలతోను,  మెత్తని పాదాలకు అందమైన అందెలు మెరుస్తున్నాయి. మంద్రమైన వాయిద్య ఘోష నిద్రపోతున్న జగాన్ని మేల్కొల్పుతుంది. ఆ అందమైన నిద్రనుండి మేల్కోల్పటానికి రాకుమారునికి ఇష్టమైన

నాట్యం చేసి, ఉంగరాలు బహుమానంగా నాట్య కత్తెలు పొందుతున్నారు. అందమైన సుందరాంగనలు వీణ తమ వక్షాలకు తాకించుకుని, సుతారంగా మీటుతున్నారు. రాగాలాపన చేస్తున్న యువతి ఆ మధురిమకు కాంతివంతమైన ఆమె కన్నులు తన్మయత్వంతో మూతలుపడుతున్నాయి. అందమైన కాంతులు కొందరు చెట్ల పూలనే తలదిండుగా ధరించినట్లు, కొందరు వింత వింత కాంతులు వెదజల్లే కంఠహారం, మణిమాణిక్యాలు, మరకతాలు, ముత్యాలు ధరించి నాట్యం చేస్తుంటే నదుల ప్రవాహవడి అక్కడ వినిపిస్తుంది. నిద్రపోతున్న వారు ఉదయభానుని సూర్యకిరణాలు సోకగానే మేల్కొన్నట్లు ఆ అందమైన భవంతి అంద చందాలు, వాయిద్య సంగీతంతో అలరారుతున్నట్లు వర్ణించారు.

తిరుపతి వేంకట కవులు సిద్ధార్థుని రెండవ నగర పర్యటన తరువాతి రోజు ఉదయం మిత్ర సహితంగా కృత్రిమ వన విహారానికి  బయలుదేరినట్లు ఆ విహారానికి ఛెన్నుడు కంటకాన్ని అలంకరించి తెస్తే కొండలు, నదుల అందాలు చూడటానికి బయలు దేరినట్లు వర్ణించారు. అడవి మృగాలైన ఏనుగు, పులి మొదలైన మృగరాజులతో పాటు ఆ ప్రకృతి రమణీయత మంచు చూస్తూ ఈ మార్గంలో గుఱ్ఱం మీద వెళ్ళదగింది  కాదని అ గుఱ్ఱాన్ని అక్కడ వదిలి పెట్టి కాలినడకనే బయలుదేరి వెళుతూ తన మిత్రునికి ధైర్యం చెప్పుతూ మృగాలు చేసిన ప్రాణ హింస, ఘోరమైన అరణ్యాన్ని  చూస్తూ సృష్టిలో విచిత్రాలకు ఆశ్చర్యపోయినట్లు వర్ణించారు. ఇక్కడ తిరుపతి వేంకట కవులు సిద్ధార్థుని స్నేహితులతో పయనం ఆయనకు ఆనందం కల్గించే ప్రయాణంగా వర్ణించారు. కానీ ఆర్నాల్డ్ రచనలో జీవుల రక్షణకోసం సిద్ధార్థుడు విహరిస్తునట్లు వర్ణించారు. వీరిద్దరి దృక్పధాలు విభిన్నమైనవిగా ఇక్కడ కన్పిస్తున్నాయి.

### 4.4.2 సన్యాసి దర్శనం :

వన విహారంలో బోడిగుండుతో చేతిలో దండకంతో ఒంటరిగా ఉన్న మునిని చూసినట్లు అతనితో సంభాషించినట్లు తిరుపతి కవులు వర్ణించారు. ఈ వర్ణన ఆర్నాల్డ్ లైట్ ఆఫ్ ఆసియాలో  కన్పించదు. సిద్ధార్థుడు మునిని నీవెవ్వరు, ఏమిచేస్తున్నావని ప్రశ్నిస్తే ముని ఇలా సమాధానం ఇచ్చాడు.

క॥ “ నే నొక సన్న్యాసి నర
ఙ్యానం దపమాచరింప నరుదెంచితినా
ధ్యానము మోక్షము చెందుట
కై నాపుడు రాజసుతుఁడు క్రమ్మఱఁబలికెన్ ”

సీ ॥ తల్లిదండ్రులు నీకుఁ దపమాచరింపఁగ

నిందుఁ బొమ్మని యానతిచ్చినారె ?

వా రేమి యైరి ? నీ పరిణయంబైన యి

ల్లాలి నెచ్చట డించితయ్య ? యనుచు

నడగ, నయ్యో! వెఱ్ఱిపడుచుండ వెందేనిఁ

బరిణయంబాడిన బంధముక్తి

నెనయునే! తల్లిదండ్రులెవరైనఁ గొడుకు స

న్న్యాసంబుఁ గొనుమనియంపువారే!

తే.గీ " యవని మోక్షేచ్ఛ గలవార లఖిలబంధు

పుత్ర మిత్ర కళత్రాంబు పూరితమగు

సంసరణ వార్ధిఁబడకయే చనఁగవలయు

నుగ్రకాంతారముల వంక కూరు విడిచి "

(తిరుపతి వేంకట కవులు, 1956 పుట 68)

సిద్ధార్థుని అమాయకత్వాన్ని కవులు వర్ణించారు. ఆ మునిని చూసి నీవు ఎవరవు? ఇక్కడ ఏమి చేస్తున్నావు? అంటే, ఆ ముని నేను ఒక సన్యాసిని, ఈ అరణ్యంలో తపస్సు చేస్తున్నాను. నా ధ్యానం మోక్షం సంపాదించటానికని సమాధానమిస్తే సిద్ధార్థుడు అమాయకత్వంగా నీ తల్లిదండ్రులు నిన్ను తపస్సు చేసుకోవటానికి పంపారా ! నీవు పెళ్ళిచేసుకున్న నీ భార్యని ఎక్కడుంచావు, అని ప్రశ్నిస్తే ఆ ముని వెర్రి పడుచువాడా ! పెండ్లి చేసుకుంటే ఎవరైనా బంధాలనుండి విముక్తులౌతారా ? తల్లిదండ్రులెవరైనా సన్యాసం తీసుకోమని పంపుతారా! ఈ భూమి మీద మోక్షాన్ని సంపాదించాలనే కోరిక కలవారు సమస్త బంధువులు, భార్యపిల్లలతో కూడిన సంసారమనే సముద్రంలో పడక, స్త్రీల మీద ప్రేమ విడిచిపెట్టాలి. కాబట్టి నేను మోక్ష సంపాదనకు పెళ్ళి అనే పాశానికి దగలకుండా తల్లిదండ్రుల కళ్ళు కప్పివచ్చి ఈ ఘోర అరణ్యప్రదేశంలో ఈ విధంగా తపస్సు చేసుకుంటున్నాను. సత్యం, జ్ఞానం సంపాదించడానికి స్త్రీ అనే పాశంలో చుట్టుకోకుండా ఉండాలనే తత్వమిదే! ఈ విధంగా దండం కాషాయవస్త్రాలు ఎప్పుడువేసుకోవాలి? తల బోడిచేసుకోవటానికి కారణం? ఏంటి అని అడిగిన సిద్ధార్థునికి ముని ఈ విధంగా సమాధానం చెపుతాడు.

సీ॥ సాంసారికులతోడి సావాసము ముముక్షు

జనులకు దగదు సాంసారికులకు
సన్యాసులగువారి సహవాసమునుగూడ,
దటులైన నిరు దెగలడఁగు నిజము;
కావున మోక్షేచ్ఛ గలవారి కడవియు,
సాంసారికుల కెల్ల జనపదంబు
వాసంబుగా నేఱు పఱిచిరి తొల్లిఁటి
పెద్దలు, వేషంబు వేఱుగాఁగఁ

తే॥గీ బుట్టములఁ గావి రంగును బోడితలయు
యోగులకు నిర్ణయించిరి యుక్తి చేసి
కాని ముక్తికి నిది యొక్క కారణంబు
గాదు, ప్రతి బంధకంబును గాదు తలఁప ”

(తిరుపతి వేంకట కవులు 1956, పుట 68)

ముక్తి కాంక్షించే వారికి సంసారులతో సహవాసం కుదరదు, సంసారులకేమో సన్యాసులతో సహవాసం కుదరదు! కాబట్టి మోక్షం సంపాదించాలనే వారికి అడవి, సంసారులకు జన పదాలు నివాసంగా పెద్దలు ఏర్పాటు చేశారు. ఆలోచించి వారి వేషం వేరు చేసి కాషాయ రంగు బట్టలు యోగులకు నిర్ణయించారు కానీ మోక్షానికి ఇది కారణం కాదు, అడ్డంకి కాదు అని వివరించారు. ఆ మాటలు విని మునికి మ్రొక్కి వీడ్కోలు తీసుకొని సిద్ధార్థుడు స్నేహితులతో కలసి గుఱ్ఱాల మీద వెళ్తుంటే అడవిలో మృగరాజు వెళుతున్నట్లుగా వుందని కవులు వర్ణించారు. సిద్ధార్థుని “ కరిరాజు ” అనటం బౌద్ధమతంలో ఏనుగుకున్న ప్రాధాన్యత గుర్తుచేశారు. అప్పటి నుండి సిద్ధార్థునిలో కన్పించిన మార్పును కవులు రమణీయంగా వర్ణించారు. అతని మనస్సు దైవధ్యానం మీద నిల్పి మోక్షం కోసం తపించినట్లు వర్ణించారు.

తే॥గీ “ జంద్రుఁ డుదయించెఁ, జక్రముల్సంచలించెఁ
జంద్రికాపక్షు లెలమిమై సంచరించె,
సరసకై రవసంతతి సంతసించెఁ
బద్మినీకాంత తలవంచి పవ్వళించె ”

(తిరుపతి వేంకట కవులు 1956, పుట 70)

సూర్య, చంద్రుల్ని ప్రకృతి వర్ణించారు. చంద్రోదయమైంది, చక్రవాకి పక్షులు చలించి పోయాయి, అవి ఆకాశమే హద్దుగా పయనిస్తున్నాయి. సరసాలాడటానికి ఆ సమూహం సంతోషపడుతుంది, కాని పద్మినీ కాంతలు తలవంచి పవళిస్తున్నారు, అలా ప్రకృతి పులకించిపోతుంటే ఆ సమయంలో సిద్ధార్థుడు 'విశ్రామమనే' పేరు గల ఆ ఉద్యానవనంలో పూర్వంలాగా యశోధరతో కలసి ఆనందంగా గడుపుతున్నాడు. ఆవనంలో బొమ్మలు, కృత్రిమ ద్రాక్షా తీగలతో అలంకరించారు. అనేక మంది పరిచారికలు అలరారే సౌధంలో ఉన్నారు, వారి అందచందాల్ని కవులు అద్భుతంగా వర్ణించారు.

భవంతి అందచందాల గురించి ఆర్నాల్డ్ కవి రమ్యంగా వర్ణించారు. రాజ మందిరం లోని స్త్రీల అందచందాల వర్ణనలో ఆర్నాల్డ్ కంటే తిరుపతి కవులు కొంత భిన్నంగా వర్ణించారు. ఆ స్త్రీలు పగలు జరిగిన సంఘటనలు నిద్రలో కలలు కంటునట్లు వర్ణించారు. ఆర్నాల్డ్ ఇలా వర్ణించలేదు.

సీ ॥ "కలలోఁ బవటి సంగతుల నృత్యాదుల
నెరిచి సారె కలవరించు నొకతె
కం కణా రావమ్ముగానమ్ముగా నిటు
నటుఁగదలుచు నిద్రనందు నొకతె
వీణ మీటుచు రసవివశయై యారీతిఁ
గదలక నిద్రిం పఁగడఁగు నొకతె
శృంగాము ల్వ్వకుచ సంసంగమ్ముగన లేటి
తన ప్రక్క నొలయు నిద్రగనునొకతె

తే॥గీ -- పోలఁతు ల్విరు రోక పోగడపూలమాల
గ్రుచ్చు చుండగ నందొక్క కోమలాంగి
యలసి యాదండ యుపధానమగు గతిఁ బవ
ళింప నద్దాని పైఁ బవళించె నొకతె"

(తిరుపతి వేంకట కవులు 1956, పుట -72)

ఉదయం ప్రదర్శించిన నృత్యాన్ని అనేక సార్లు కలవరించే స్త్రీ ఒకతి, నిద్రలో గానం, తాళం చేస్తూ అటు, ఇటు కదిలేది మరొకతి, వీణమీటుతున్నట్లు రసవివశురాలయ్యేది ఒకతె అంటూ శృంగారాత్మకంగా స్త్రీల వర్ణన సాగింది.

#### 4.4.3 యశోధర కలలు:

ఆర్నాల్డ్ కవి యశోధరకు దుష్టస్వప్నాలు కలిగిన సన్నివేశాన్ని ఆర్నాల్డ్ తిరుపతి కవులు భిన్న దృక్పథాలతో వర్ణించారు.

" The chuddar fallen to her waist, her brow
Laid in both palms, the lovely Princess leaned
With heaving bosom and fast falling tears.
Thrice with her lips she touched Siddârtha's hand,
And at the third kiss moaned, "Awake, my Lord!
Give me the comfort of thy speech!" Then he —
"What is it with thee, O my life?" but still
She moaned anew before the words would come;
Then spake, "Alas, my Prince! I sank to sleep
Most happy, for the babe I bear of thee
Quickened this eve, and at my heart there beat
That double pulse of life and joy and love
Whose happy music lulled me, but — aho! —
Is slumber I beheld three sights of dread,
with thought where of my heart is throbbing yet."

(Edwin Arnold 1949, Page - 59)

యశోధర నిద్రలోంచి లేచింది, కొంగు క్రిందికు జారింది, ముఖాన్ని అరచేతిలో చేర్చుకుంది, ఆతృతతో ఆగి, ఆగి శ్వాస తీసుకుంటుంది, ప్రియుని వంక చూసింది, నీరు నిండిన కళ్ళతో మూడుసార్లు భర్త చేతిని ముద్దాడి గద్గద స్వరంతో "లే నాథ! నీ భాషణాలతో నన్ను సంతృప్తి పరచు" అంటే అప్పుడు సిద్ధార్థుడు "నా జీవితంలో నీ వెక్కడున్నావు ప్రియా" అంటాడు, ఆ మాటలకు ఆమె నోటి వెంట మాటలు రాక వణుకుతూ ఇలా అంటుంది. "ఓ నాథా ! నేను నిద్రలో
ఉండగా నాకు మూడు కలలు వచ్చాయి, వాటిని గుర్తుచేసుకుంటే నా శరీరం ఇప్పటికి వణుకుతుందని తను స్వప్నంలో చూసిన విషయాలు వివరిస్తుంది.

" I saw a white bull with wide branching horns,

A lord of pastures, pacing through the streets,
Bearing upon his front a gem which shone
As if some star had dropped to glitter there,
Or like the kantha-stone the great Snake keeps
To make bright daylight underneath the earth.
........................................................................"

(Edwin Arnold 1949, Page 60)

నేను కలలో ఒక తెల్లని ఎద్దుని చూసా! దాని కొమ్ములు చాలా పెద్దవి అది అటు ఇటు తిరుగుతూ మధ్యలో దాని కొమ్ములెత్తింది. దాని మస్తకం మీద ఉజ్వలమైన, నిర్మలమైన రత్నం ధరించింది. ఆ రత్నానికి నక్షత్రాలు వాటికి కాంతిని ఎరువిచ్చాయో అన్నట్లు మెరుస్తూ నాగమణి రేయింబవళ్ళు ఏవిధంగా వెలుగు ప్రసరిస్తుందో అలా వెలుగుతుంది. అది మందంగా నడుస్తూ నగర ద్వారం వైపు చేరుకున్న ఆ ఎద్దును ఎవరూ ఆపలేక పోయారు. అంతలో ఇంద్రభవనం నుండి ఒక ఆకాశవాణి " ఈ ఎద్దును ఎవరూ ఆపకపోతే ఈ నగరం నాశనం అవుతుంది, అయినా ఎవరూ ఆపలేకపోయారా!" అంటుంది. అప్పుడు నేను పెద్దగా ఏడ్చాను, నా రెండు చేతులు దాని మెడకు బిగించాను, ద్వారం మూసేయమని ఆజ్ఞాపించాను, కానీ ఆ ఎద్దు రంకెలేస్తూ నా చేతుల్లోనుండి తప్పించుకొని వేగంగా పరిగెడుతూ ద్వారాన్ని తన్ని వెళ్ళిపోయిందని మొదటి కలను వివరించింది.

రెండవ కల వివరిస్తూ ఆర్నాల్డ్

" The next strange dream was this: Four Presences
Splendid, with shining eyes, so beautiful
They seemed the Regents of the Earth who dwell
On Mount Sumeru, lighting from the sky
With retinue of countless heavenly ones,
Swift swept unto our city, where I saw
The golden flag of Indra on the gate
Flutter and fall; .........................................
......................................................................".

(Edwin Arnold 1949, Page 60)

నలుగురు గంధర్వ కన్యలు అద్భుతమైన అందంతో మెరుస్తున్న కళ్లతో సుమేరు పర్వతాన్ని తొలుస్తున్న దూతల్ని చూశారు. దూతలు కన్యల్ని తీసుకొని రాజ్యంలోకి ప్రవేశించారు. ద్వారం దగ్గర పాతబడి చిరిగిన ఇంద్రుని జండా (ధ్వజం) ఉంది. దాని దగ్గర ఒక గులాబి ఉంది. దేవతలు ధరించిన వస్త్రాలు వెండి దారంతో పాటు కెంపులు మిరుమిట్లు గొలిపే కాంతితో మెరిసి పోతున్నాయి. ఆ కాంతి కిరణాలు శబ్దంలాగా అద్భుతమైన సందేశం పంపుతున్నాయి. ఆ సందేశం సమస్త జగత్తును ఆనందంతో ముంచేస్తుంది. తూర్పు నుంచి వచ్చే ప్రాతకాల సమీరంలా ఆ సందేశం అందరికీ అందుతుంది. అది దిగంతాల వరకు వ్యాపించింది, జనులంతా చదివారు, అక్కడికి ఒక అలౌకికమైన కుసుమం వచ్చింది. అది ఎక్కడ నుండి వచ్చిందో తెలియదు. అంటూ రెండవ కల వివరించింది.

రాకుమారుడు ఆ కలలు విని, ఓ కమలనయనీ స్వప్నాలు బాగున్నాయి అని అంటే, ఓ ఆర్యపుత్రా ముందు దు:ఖమయమైన సమయం ఆసన్నమైనదని మూడవ కల వివరించింది.

“ ...................... The time is nigh! the time is nigh!’
Thereat the third dream came; for when I sought
Thy side, sweet Lord! ah, on our bed there lay
An unpressed pillow and an empty robe —
Nothing of thee but those! — nothing of thee,
Who art my life and light, my king, my world!
And sleeping still I rose, and sleeping saw
Thy belt of pearls, tied here below my breasts,
Change to a stinging snake; my ankle-rings
Fall off, my golden bangles part and fall;
The jasmines in my hair wither to dust;
...............................................................
.....................................................................”.

(Edwin Arnold 1949, Page 61)

ప్రాణనాథా! మన మంచం ఖాళీగా ఉంది, నామమాత్రంగా నీవున్నావు కానీ నేను లేచే వరకు నిద్రపోతునే ఉన్నావు, నా నడుం పై భాగంలో ముత్యాల హారం వంటి తాళ్ళతో బంధించారు. కదల లేని పాములా నన్ను మార్చారు, నా కాలి మెట్టెలు క్రింద పడున్నాయి, నా బంగారు గాజులు విరిగి ముక్కలైనాయి,

సువాసన వెదజల్లే నా కురులు మట్టికొట్టుకున్నాయి. సౌభాగ్యదాయకమైన మంచం భూమి మీద పడింది. ఎఱ్రని పరదాలు చిరిగి నేల మీదపడ్డాయి, దూరం నుంచి మళ్ళీ నేను ఆ ఎద్దు రంకెలు విన్నాను, సమయం ఆసన్నమైనదని విలాపంతో వెంటనే లేచాను. అప్పటికీ నా శరీరం వణుకుతుంది, రాజా ఈ స్వప్నాల అర్థం ఏమంటే నేను మరణిస్తాను లేదా మరణం కంటే భయంకరమైంది ఏదో జరిగి వుండాలని యశోధర పలికింది .

తిరుపతి వేంకట కవులు యశోధర కలల్ని భర్తకు వివరించే సమయంలో ఆర్నాల్డ్ భావం గ్రహించి వర్ణించారు కానీ యశోధర దు:ఖంతో ఎంతో విలపించి, చెప్పలేక ఎడతెగక ఏడ్చిందని చివరకు తన పాడు కలల గురించి వివరించిందని వర్ణించారు. మేలైన కొమ్ములున్న దున్నపోతు మణులతో మెరిసిపోతూ, వింత ముఖంతో శిల్పాకృతితో ఉన్నదని వివరించారు.

తే॥గీ "విచ్చలవిడిఁదిరిగెడి యావృషభరాజుఁ
బట్టలేకున్నఁ బోవు మీభాగ్య మనుచుఁ
బలికె వంబర వాణి: యప్పలుకు వినియు
నెవ్వరును బట్టలేకుండి రించుకేని "

(తిరుపతి వేంకట కవులు 1956, పుట - 74)

విచ్చలవిడిగా తిరిగే ఆ వృషభరాజుని పట్టలేకపోయాను. మీ భాగ్యమంటూ ఆకాశవాణి పలకగా పలుకులు దీనిని ఎవ్వరూ పట్టుకోలేకున్నారని అప్పుడు తన రెండు చేతులతో గట్టిగా పట్టుకున్నానని వెంటనే హుమ్మని తన పర్వతం లాంటి శరీరంతో విదుల్చుకొని పంతంతో నా కంటే ఎత్తుగా దాని కాళ్ళెత్తి అక్కడి వారిని పొడిచి దాని అహంకారం చూపిందని వివరించింది. తిరుపతి కవులు రెండవ కల వర్ణిస్తూ

తే॥గీ "ఇది యెక కల యికనొక్కఁ డెట్టు లనిన;
దేవ దూతలు నల్వురు తివిరి సపరి
వారముగ నిప్పురమునకు వచ్చి వైజ
యంతిక నొకండు నాటిన యంతలోన"

కం ॥ రవి యుదయమందె మఱివా
యువు వీచెన్: దాన నద్దియు నిర్వఁబాఱెన్
వివిధ గతి నక్కరములు

న్నవి దాన " ననంగ సతికి నయ్యన ఘుండున్"

(తిరుపతి వేంకట కవులు, 1954, పుట - 74)

నలుగురు దేవదూతలు సపరివారంతో ఈ పట్టణానికి వచ్చి ఒక జెండా నాటారు. అంతలోనే సూర్యోదయమైంది, గాలి వీచింది, అది విరిగిపోయింది. దానిపై రకరకాల చేతులున్నాయి. అని వివరించగానే సిద్ధార్థుడు ఈ కలలు శుభప్రదమైనదే కదా! ఏడ్వటం ఎందుకంటే యశోధర మూడవ కల వివరించింది.

తే॥గీ " ప్రాణ నాథ! మూడవ కల యవధరింపు

కాలము సమీపమయ్యె నింకఁదడవేల ?

యనుచుఁ బలు కొండు వినఁబడెనంతట నుప

ధానము దెసనిగిడ్చితి నేను దృష్టి

గీ॥ "అచట దేవర ధరియించునట్టి వస్త్ర

ములు గనంబడెఁగాని మిమ్ముఁ గాననైతి

మున్న మీరు నాకిచ్చిన చిన్ని మాల

నడుమునం జూడఁగబాముగా నాకుఁదోచె.

క ॥ అందెలుఁగంకణములు జా

ఱెందిల కింపంగ శయ్య పృథివింబడె నే

మందు న్మర్యాదాపట

మొందె న్మిథిలత్వ, ముక్షమొక్కండఱచెన్",

........................................................................................

(తిరుపతి వేంకట కవులు 1954, పుట - 74)

కాలం సమీపించిందని ఆకాశవాణి వినిపించడంతో నా దృష్టి అటు మరల్చాను. అక్కడ దేవతలు ధరించే వస్త్రాలు కన్పించాయి. అక్కడ మిమ్మల్ని చూడలేదు, మీరు నాకిచ్చిన దండ పాములాగా కన్పించింది, నా కాలి అందెలు జారి పోయాయి. మన మంచం భూమి మీద పడింది. నేను అక్కడ ఒక్కదాన్నే చీకటిలో అరుస్తున్నా వెంటనే ఈ కలల ఫలితం తెలుసుకొన్నా మనిద్దరిలో ఒకరి మరణం తప్పదని యశోధర సిద్ధార్థునికి వివరించి ఏడ్చింది. ఇలా కలల వర్ణనలో తిరుపతి కవులు స్పష్టంగా వర్ణించారు.

**4.4.4 సిద్ధార్థుడు యశోధరను ఓదార్చుట:**

కలల్ని భర్తకు వివరించి యశోధర విలపిస్తుంటే సిద్ధార్థుడు ఆమెను ఓదార్చే సన్నివేశంలో ఆర్నాల్డ్ కవి కంటే భిన్నంగా తిరుపతి వేంకట కవులు వర్ణించారు.

లైట్ ఆఫ్ ఆసియాలో

" Siddârtha bent upon his weeping wife.
"Comfort thee, dear!" he said, "if comfort lives
In changeless love; for though thy dreams may be
Shadows of things to come, and though the gods
Are shaken in their seats, and though the world
Stands nigh, perchance, to know some way of help,
Yet, whatsoever fall to thee and me,
Be sure I loved and love Yasôdhara.
Thou knowest how I muse these many moons,
Seeking to save the sad earth I have seen;
.........................................................................."

(Edwin Arnold 1949, Page 61)

అస్తమించే సూర్యునిలా కాంతి హీనమైన నవ్వుతో సిద్ధార్థుడు రోదిస్తున్న భార్య వైపు వంగాడు. ఓ సఖీ ధైర్యం తెచ్చుకో, నా ప్రేమలో నీకు ధైర్యం లభిస్తుంది. ఒక వేళ నీ కలలు నిజమే అయినా, దేవతలు వారి ఆసనాలలో కన్పించకపోయినా ఈ లోకం ఏమైనా, మిన్ను విరిగి మీద పడినా నీవు నిబ్బరంగా వుండు. ఏది ఏమైనా తప్పని సరిగా నేను నిన్ను ప్రేమిస్తున్నాను, ప్రేమిస్తూనేవుంటాను. నీకు తెలుసా, రాత్రి, పగలు నేను ఎంతగా ఆలోచిస్తుంటానో, ఈ ధరిత్రిని కాపాడటానికి నేను చేసే ప్రయత్నం నీకు తెలుసా, సమయం వస్తే ఏది ఎలా జరుగుతుందో అలా జరుగుతుంది. మనం కలిసి దేనినైనా భరిద్దాం, ప్రజల సుఖం కోసం మనం కష్టపడదాం, పరుల దు:ఖం భరిద్దాం, నీవు కూడా ఆలోచించు, నా మనసు అంతరిక్షంలో విహరిస్తుంది. ఈ ప్రజల జీవితం నాకెంతో ప్రియమైంది, ప్రియతమా నీవు నాకు చాలా ఆప్తురాలివి, నా వంశాంకురాన్నిచ్చే తల్లివి. ఈ ప్రేమమయమైన జీవితంలో నన్ను బంధించావు. కారణమేమిటంటే నీవు సుశీలవతివి, నాకు అందరి కంటే దగ్గరదానివి, చాలా కోమలమైన దానివి, కాబట్టి ఏ రకమైన కలలు నీకు వచ్చాయో మరోసారి ఆ రంకెలు పెట్టే ఎద్దును తల్చుకో మరియు

రత్నవంతమైన ధ్వజాన్ని తల్చుకో, మరల నీ మనసు ఆధీనంలోకి తెచ్చుకో, అందరినీ ప్రేమిస్తున్నాను, నిన్ను అందరి కంటే ఎక్కువగా ప్రేమిస్తున్నా, అందరి హితం కోరుతూ, నీ హితం అంతకంటే ఎక్కువ కోరుతున్నా, మనస్సులోని చింతల్ని వదలి ధైర్యంగా వుండు, మనం ఎన్ని కష్టాలైనా భరించి భూమి మీద శాంతి ప్రసాదిద్దాం, ఇటువంటి మనో నిబ్బరం కల్గి నా మనసులోని భావాల్ని గ్రహించి మసలుకో, ప్రేమభావన గొప్పది, స్వార్థం చాలా బలహీనమైంది.

"Too little, seeing love's strong self is weak -
Yet kiss me on the mouth, and drink these words,
From heart to heart therewith, that thou mayst know -
What others will not - that I loved thee most
Because I loved so well all living souls."

(Edwin Arnold 1949, Page No 62)

నా పెదవుల్ని చుంబించి, నా మనోభావాల్ని సేవించు, నా హృదయ భావాల్ని అవగతం చేసుకో, ఇలా ఇతరులెవ్వరు తెలుసుకోలేరు, ఎందుకంటే నిన్ను ఎంతో ప్రేమిస్తున్నా, అలాగే జీవ కోటిని కూడా ప్రేమిసున్నాను, ప్రియతమా నేను మేల్కొని అన్నీ గమనిస్తా నీవు నిశ్చింతగా వుండు అని సిద్ధార్థుడు యశోధరను ఓదార్చాడు. ఆర్నాల్డ్ వర్ణనలో ఆధ్యాత్మిక పాళ్ళే ఎక్కువగా దర్శనమిస్తాయి.

తిరుపతి వేంకట కవులు సిద్ధార్థుడు, యశోధరనోదార్చే వర్ణన క్లుప్తంగా ముగించారు.

కం ॥ " అని యనునయించి మఱియు
ట్లను సిద్ధార్థుడు " దు:ఖమందు మునుఁగు భూ
జనుల కుపకారములు నా
కొనరింపగ వలసి యున్నవో గజగమనా !"

కం ॥ ఏనేమార్గంబునకై
పోనుంటినొ యట్టి మార్గమున కీవును రాం
గానయ్యెడి శోకింప
గా నేటి "కటంచు బేర్మి గడులుగొనంగన్

ఆ.వె కౌఁగిలించుకొని మొగమ్మున మొగమిడి
ముద్దు పెట్టుకొని సుముఖిని జేసి
కంటనీరు దుడిచి కాంతకు సిద్ధార్థుఁ

డిట్టుల నియె మరల నెసక మెసఁగ "

కం ॥ " జ్ఞానోపదేశమును నా

చే నెందఱు గాంతు రట్టిశిష్యులలోని

న్మానింతు నగ్రగణ్యగ

నీ నా సంబంధ మెందు నిక్కంబ సుమీ"

(తిరుపతి వేంకట కవులు, 1954, పుట - 74)

యశోధరను ఓ గజగమనా అని సంబోధించి, దు:ఖంలో మునిగిన ఈ భూప్రజలకు నేను ఉపకారం చేయాల్సి ఉందేమో, అయినా నేను ఏమార్గంలో వెళ్తే ఆ మార్గంలో నీవు రా, దు:ఖ పడటం ఎందుకు అని ఓదార్చి సిద్ధార్థుడే యశోధరను కౌగిలించుకొని ముద్దుపెట్టుకొని ఆమెనానందింపజేసి, కన్నీరు తుడిచి ఇలా అన్నాడు, నాచే ఎంతమంది శిష్యులు జ్ఞానోపదేశం పొందుతారో వారందరి కంటే నీవు గొప్పదానివిగా పరిగణించబడతావు. నీకూ నాకూ ఉన్న సంబంధం శాశ్వతమైంది సుమా అని సిద్ధార్థుడు ఓదార్చినట్లు వర్ణించారు. తిరుపతి కవుల బుద్ధచరిత్రములో సిద్ధార్థుడు భగవంతుని ఆలోచనతో ముందుకు సాగినట్లు కన్పిస్తాడు. ఈ విధంగా ఇద్దరూ ఈ సన్నివేశ వర్ణనలో భేదం పాటించారు.

### 4.4.5 అధిక, అల్పశక్తి గల దేవతలు :

యశోధర నిద్రిస్తుంటే సిద్ధార్థుడు ఈ లోకం గురించి జీవుల కష్టాలు, బాధలు, చావు పుట్టుకల గురించి పలురకాలుగా ఆలోచిస్తాడు, నా హృదయం ప్రపంచ పరిస్థితులు చూసి దయతో నిండి పోయిందంటాడు. కఠినమైన త్యాగ నిరతితో కార్య ప్రయత్న శీలతతో మాత్రమే వీరి కష్టాల్ని నేను దూరం చేయగలను, ఎంతో మంది దేవి, దేవతలున్నారు, వారిలో సహృదయులు, సమర్థులు ఎందరు? అయినా భక్తులు వారికి సేవలు చేస్తూనే ఉన్నారు, ఇటువంటి వారిని ఆరాధించటం ఫలితంగా వారు ఏమి పొందుతున్నారు ? అని ప్రశ్నిస్తాడు ఆ భావాన్ని ఆర్నాల్డ్ కవి ఇలా వర్ణించారు.

" What have they wrought to help their worshippers?

How hath it steaded man to pray, and pay

Tithes of the corn and oil, to chant the charms,

To slay the shrieking sacrifice, to rear

The stately fane, to feed the priests, and call

On Vishnu, Shiva, Surya, who save

None — not the worthiest — from the griefs that teach

Those litanies of flattery and fear

Ascending day by day, like wasted smoke?

......................................................................”

(Edwin Arnold 1949, Page 64)

ఈ దేవతలకు మంత్రోచ్చారణతో పూజలు చేస్తూ, నైవేద్యాలు సమర్పిస్తున్నారు. యజ్ఞయాగాలు చేసి పశువుల్ని బలిస్తున్నారు. పెద్ద పెద్ద మందిరాలు కడుతున్నారు, విష్ణువు, శివుడు. సూర్యుని అనేక విధాలుగా స్తుతించి కీర్తించారు అయనా వారేమి ఉద్ధరించ బడలేదు, ప్రజలు చేసిన పూజలు, స్తుతులు వారి కష్టాల్ని తీర్చలేదు. ఇక ఆ ప్రజల కష్టాలు ఎవరు తీరుస్తారు? రోగం, వృద్ధాప్యం, మృత్యువు నుండి వీరిని ఎవరు రక్షిస్తారు! ప్రజల్ని రక్షించడానికి ఆ భవబంధం నుండి దూరంగా వెళ్తానని సిద్ధార్థుడు అంటాడు.

ఈ వర్ణన ఆర్నాల్డ్ కవి రాజస్థాన్‌లోని బరోలి దేవాలయం నుండి గ్రహించారు. దీనిని “ From a Sculptured which in the temple at Barolli”. అంటూ వివరించారు. (Edwin Arnold 1885 the Light of Asia Page 78) (See Todd’s Rajasthan, Vol. II. Page 707)

తిరుపతి వెంకట కవులు ఈ వర్ణనకు అసలు చోటివ్వలేదు. దీనిని ప్రస్తావించనే లేదు.

### 4.4.6 సిద్ధార్థుడు సర్వాంగ పరిత్యాగిగా ఇల్లు విడిచి వెళ్ళుట:

సిద్ధార్థుడు ఈ జీవుల్ని రక్షించటానికి రాజ్యం, సర్వసంపదలు, సుఖసంతోషాలు వదిలి చివరికి భార్యని కూడా విడిచి వెళ్తాడు. ఈ సందర్భంలో ఆర్నాల్డ్ కవి ఆధ్యాత్మిక చింతనకు ప్రాధాన్యతనిచ్చి వర్ణించారు.

“ If such a one, having so much to give,

Gave all, laying it down for love of men,

And thenceforth spent himself to search for truth,

Wringing the secret of deliverance forth,

Whether it lurk in hells or hide in heavens.

Or hover, unrevealed, nigh unto all:

..................................................................

..........................................................................

And Death might find him conqueror of death.
This will I do, who have a realm to lose
Because I love my realm, because my heart
Beats with each throb of all the hearts that ache,
Known and unknown, these that are mine and those
Which shall be mine, a thousand million more
Saved by this sacrifice I offer now.”

(Edwin Arnold 1949, Page - 66)

శాస్త్రం ప్రకారం జరామరణ చక్రం తిరుగుతూ ఉంటుంది. ప్రతి మనిషి జీవితంలో ఆరోహణ అవరోహణ క్రమం ఉంటుంది. సకల మానవులు క్రిమి కీటకాలుగా ఉత్పన్నమై వారి పూర్వ జన్మ సంబంధాలు కల్గివుంటారు. ఎవరైతే త్యాగ గుణం కలిగి ఉంటారో వారు మృత్యుంజయులవుతారు. నేను నా యవ్వనాన్ని, ధనాన్ని, రాజ్యాన్ని, సుఖభోగాల్ని, బంధుబంధనాల్ని త్యజిస్తున్నాను. అన్నిటికంటే మిన్న అయిన నా భార్యను త్యజిస్తున్నా అని ప్రకటిస్తాడు. నిర్మలమైన అత్యంత కాంతి వంతమైన జ్యోతిని వెలిగించి, ధర్మాన్ని సకల మానవాళికి తెలియజేస్తాను, ఆశయ సాధనకై కృషి చేసి సఫలత పొందే వరకు తిరిగిరాను అని తన ప్రియమైన భార్య పాదాలు తాకి వీడ్కోలు పలుకుతాడు. ఆ వర్ణన ఆర్నాల్డ్ కవి ఇలా వర్ణిస్తాడు.

“ So with his brow he touched her feet, and bent
The farewell of fond eyes, unutterable,
Upon her sleeping face, still wet with tears;
And thrice around the bed in reverence,
As though it were an altar, softly stepped
With clasped hands laid upon his beating heart,
“For never,” spake he, “lie I there again!”
And thrice he made to go, but thrice came back,
So strong her beauty was, so large his love:
Then, o’er his head drawing his cloth, he turned
And raised the purdah’s edge;

.........................................................................".

(Edwin Arnold 1949, Page - 66)

ఆ సమయములో యశోధర నిద్రమోముతో వుంది, సిద్ధార్థుడు మంచం చుట్టూ మూడు సార్లు తిరిగాడు, అదిరే గుండెలు చేతితో అదుముకుంటూ " ఈ శయ్య మీద ఎప్పుడూ పడుకోను" అని పలికి మూడు సార్లు వెళ్ళటానికి ప్రయత్నించి మళ్ళీ వెనక్కి తిరిగాడు. యశోధర అద్భుతమైన సౌందర్యం, తన మీదున్న బలమైన ప్రేమ అతనిని వెనక్కి లాగుతుంది అంటూ ముందుకు నడిచి పరదా లాగి, నా సహచరీ! నీవు పరమ సుఖదాయనివి, నిన్ను దు:ఖంతో త్యజిస్తున్నా, నిన్ను త్యజించనిచో అంతం ఎక్కడవుంటుంది.? క్లేశం అనివార్యం, చూడు నిద్రలో ఉండగా నిమిషంలో మృత్యువు కబళించవచ్చు, వాడి పోయిన కుసుమంలో సువాసన ఎక్కడ వుంటుంది. కొడిగట్టిన దీపానికి కాంతి ఎక్కడ నుండి వస్తుంది? ఓ రజనీ! కనురెప్పల్ని గట్టిగా మూసుకొని, పెదాల్ని అదిమిపట్టి గట్టిగా నా కోసం కొన్నాళ్ళు అరువు, స్నేహపూరితమైన మాటలు రావు ఆ వెలుగే నా జీవితాన్ని తారుమారు చేస్తుంది. నీకు, నాకు మధ్య కష్టం ఉంటుంది. మిగిలిన వారు ఒకరి తర్వాత ఒకరు వసంతాన్ని ఆస్వాదిస్తారు. గ్రీష్మ, వర్షాకాలాన్ని అనుభవిస్తారు. ఆకుల వలె రాలి మరల చిగురిస్తారు. మూలానికి నరికిన చెట్లు కూడా వికసిస్తాయి. నాది దివ్యమైన జన్మగా భావిస్తాను. మీ అందరి నుండి వీడ్కోలు తీసుకుంటున్నాను. ఓ సహృదయులారా! సుఖసారవంతమైన నా జీవితం యావత్తు ఎవరికైతే అవసరమో వారికే అర్పిస్తున్నాను.! ఆ గుప్త జ్యోతి కోసం వెతుకుతూ ముక్తిని పొంటానని సిద్ధార్థుడు మహాభి నిష్క్రమణం చేసినట్లు ఆర్నాల్డ్ కవి హృద్యంగా వర్ణించారు.

తిరుపతి వేంకట కవులు సిద్ధార్థుని నిష్క్రమణాన్ని శృంగారాత్మకంగా వర్ణించారు.

కం॥ " వెనుదీయు మనము జ్ఞాన
ముృనకుందానకము చేసి పూర్ణ స్థైర్య
ముృను జెంది యశోధరవం
కను దృష్టినిగిడ్చి మిగులఁ గరుణార్ద్రుండై"

తే.గీ ॥ " ఆపె యవ యవ సౌష్ఠవ మరసి యరసి
తనివిఁ జెందఁగలేక నితాంత రాగ
గాఢ విజ్ఞానములు మదిఁ గదిసి పోరఁ

దుదకుఁ బోనించి తద్రదచ్ఛదము గాంచి ”

(తిరుపతి వేంకట కవులు 1956, పుట 77)

మనస్సులో జ్ఞానానికి ప్రాధాన్యత ఇచ్చి ముందుకు సాగాలనుకున్నా, యశోధర మీద దృష్టి మరల్చే సరికి కరుణచిత్తుడై వెనక్కి వస్తునట్లు, యశోధర అవయవ సౌష్టవం చూసి చూసి తనివి తీరక అనురాగం - విజ్ఞానం రెండు తలచుకొని చివరికి ముందుకు పోదలచినట్లు వర్ణించారు. ఇంకా

తే॥గీ “ మది నహింసయ పరమ ధర్మం బటంచు
గుఱు తెఱంగియు నినుఁ గొన గోటి పోటు
లం గలంచితినన్న చలంబు విడిచి
సెల వొసంగుమ యో కుచ సీమ! నాకు ”

తే॥గీ “ఎప్పుడేరస ముచితమై యెసఁగు నప్పు
డా రసమ్మున నా హృదయమ్ముఁ గంఁచు
నీకు నాకు ఋణము తీఱె నేఁటితోఁ గ
నుంగవా! యాన తిమ్మి చనుటకు నాకు ”

(తిరుపతి వేంకట కవులు 1956, పుట 77)

ఈ పద్యాల్లో సిద్ధార్థుడు భిన్న మనస్తత్వంతో ప్రవర్తించినట్లు కవులు వర్ణించారు. మనసులో ఒక భావం, బయట మరోటి వ్యక్తం చేసినట్లు వర్ణించారు. మనసులో మాత్రం అహింసే పరమధర్మం అని గుర్తెరిగి కూడా యశోధర కుచాల్ని సిద్ధారుడు కొనగోళ్ళతో పొడిచాను. ఇక నాకు సెలవివ్వండని వాటిని అడుగుతున్నట్లు వర్ణించారు. ఎప్పుడే రసం నాకు ఆనందం కలిగిస్తుందో తెలుసుకొని ఆ రసానందాన్ని అందించిన ఆమె అవయవ సౌష్ఠవాలకు నేటితో ఋణం తీరిపోయిందని, నేను వెళ్ళటానికి అనుమతి ఇవ్వండని అవయవాలను సెలవివ్వమని వేడుకుంటాడు. భార్యను విడిచి మంచందిగి మూడు సార్లు ప్రదక్షణం చేసి చివరికి ఆ శయ్యతో మాట్లాడుతూ ప్రేమతో జరిగిన మా కయ్యాలకు కూడా అనేక కష్టాలు ఓదార్చుకున్నావు. ఓ శయ్యా! నిను విడిచివెళతాను ఇక శెలవివ్వు అని దానిని అడిగినట్లు వర్ణించారు. ఇంకా ఆ రాజ మందిరంలో అనేక వస్తువులతో మాట్లాడినట్లు వర్ణించారు. దట్టమైన చీకట్లు పారద్రోలి వెలిగే రత్నదీపాల్లారా, మమ్మల్ని మీ అంతరాత్మలో దాచుకునే నిలువుటద్దాల్లారా, పరిచారికల్లా మాకు సేవలు చేసే బొమ్మల్లారా, ఎటువంటి అరమరికల్లేకుండా మా శరీరాలతో స్నేహం చేసే మంచి గంధాల్లారా,

ఓ పదార్థాల్లారా దయచేసి నన్ను ఇక పంపండి అని కవులు వర్ణించారు. ఈ వర్ణనలో తిరుపతి వేంకట కవుల దృక్పథం కంటే ఆర్నాల్డ్ దృక్పథం పూర్తిగా భిన్నమైంది, ఆర్నాల్డ్ వర్ణనలో ఆధ్యాత్మిక చింతన గాఢత కన్పిస్తుంటే, తిరుపతికవుల వర్ణనలో లోక సుఖాల మీదున్న ప్రీతి కన్పిస్తుంది. ఈ విధంగా కవుల వర్ణనలు సాగాయి.

**4.4.7 మహాభినిష్క్రమణ సమయంలో ఛన్నుని - సిద్ధార్థుని సంభాషణ:**

నిద్రిస్తున్న వారిని దాటుకుని సిద్ధార్థుడు బయటకు వచ్చి రథసారథియైన ఛెన్నుని లేపి రథం సిద్ధం చేయమంటే 'ఈ నిశ రాత్రిలో ఎక్కడికి రాకుమారా!' అని ప్రశ్నిస్తే మెల్లగా మాట్లాడమని ఛన్నుడికి చెప్తాడు. ఆ సందర్భములో సిద్ధార్థునికి రథచోధకుడైన ఛెన్నునికి జరిగిన సంభాషణ ప్రాధాన్యత సంతరించుకుంది. సిద్ధార్థుడు మొదట ఛెన్నుడికి సమాధానం చెప్పే సందర్భంలో ఆర్నాల్డ్ కవి

" This golden prison where my heart lives caged
To find the truth; which henceforth I will seek,
For all men's sake, until the truth be found."

(Edwin Arnold 1949, Page - 68)

ఈ బంగారు పంజరంలో ఎక్కడైతే నా మనస్సు భధించబడిందో అక్కడ నుండి సకల మానవాళి విముక్తికి సత్యమార్గాన్వేషణకు వెళ్తునట్లు వర్ణించారు. మరలా ఛెన్నుడు సిద్ధార్థునితో మేమంతా మీ పాలన కొరకు ఎదురు చూస్తున్నాం. ముఖ్యంగా నీ తండ్రి మిమ్ము రాజాధిరాజుగా చూడాలని ఆశ పడుతుంటే మీరు భిక్షపాత్ర చేత పూనుతారా? అని ప్రశ్నిస్తే సిద్ధార్థుడు దీని కోసమే నేను వచ్చాను కానీ సింహాసనం కోసం కాదు, మరణపు మూలాలు కనుగొంటే అన్నీ మారిపోతాయని సమాధానం చెబుతాడు. ఈసందర్భంలో ఆర్నాల్డ్ ఇలా వర్ణించారు.

" .................................... Friend, that love is false
Which clings to love for selfish sweets of love
But I, who love these more than joys of mine —
Yea, more than joy of theirs — depart to save
Them and all flesh, if utmost love avail".
Go, bring me kantaka! "

(Edwin Arnold 1949, Page 69)

ఛెన్నుణ్ని సంబోధిస్తూ ! స్నేహితుడా ఈ ప్రేమ స్వార్ధమైంది, కామవాంఛలతో కూడుకొంది, దీనిలో సత్యం లేదు, కానీ నేను సత్యవంతమైన, శాశ్వతమైన ప్రేమ కొరకు చూస్తున్నా అని ప్రేమ గురించి వర్ణించారు.

తిరుపతి వేంకట కవులు ఛెన్నుడు సిద్ధార్ధునితో మరింత చనువుగా ప్రవర్తించి హిత బోధ చేసినట్లు వర్ణించారు.

చ॥ ''మిసిమి నెసంగు ప్రాయమును మేటి సిరుల్కడలేని రాజ్యము
ద్రసికత యుం బసందొసఁగు రాకొమరుండవు సాధ్వియైన నీ
దుసతి న కారణంబ విడి దొంగతనమ్మున రాత్రివేళ స
న్న్య సనము పూననెంచె దకటా! సుఖ మౌనె విరాగ మేరికి''.

చ॥'' స్థలమునఁ బండఁగా వలెఁ బ్రసాదమటంచును సాధ్వులిచ్చు భి
క్షలు గ్రహియింపఁగా వలె బొసంగదు వేళకుఁ దిండి తిన్నచో
నిలువఁగరాదు నిల్చినను నిల్చిన చోటఁ బరుండ రాదు నీ
తల మగునే యతిత్వమును దాల్చుట యు న్నర పాల బాలకా''.

(తిరుపతి వేంకట కవులు 1956, పుట 78)

పతివ్రత యైన నీ భార్యని అకారణంగా విడిచిపెట్టి దొంగతనంగా రాత్రివేళ సన్యాసం తీసుకుంటావా? వృద్ధాప్యంలో నీ తండ్రి రాజ్యాన్ని నీకప్పగించాలని ఆశపడుతున్నాడు, నీ వైరాగ్యం ఎవరికి సుఖమిస్తుంది. అని ప్రశ్నించి సన్యానం స్వీకరించుట వల్ల కలిగే కష్టాలు వివరిస్తాడు. నేల మీద పడుకోవాలి, ప్రసాదమని పతివ్రతలు పెట్టే భిక్షనే తినాలి, సమయానికి తిండి దొరకదు. భిక్ష తీసుకున్న చోట నిలువకూడదు, నిలిచిన చోట పడుకోరాదు ఇవన్నీ నీ తరం జరుగుతాయా ? ఓ రాజ కుమారా! అని ప్రశ్నిస్తాడు. తిరుపతి వేంకట కవుల వర్ణనలో ఛెన్నుని హిత బోధ ప్రాధాన్యత కలిగివుంటే ఆర్నాల్డ్ కావ్యంలో సిద్ధార్ధుని సమాధానాలు ప్రాధాన్యత కలిగి ఉన్నాయి. ఈ విధంగా ఆర్నాల్డ్ పుస్తకం 4 లోని అంశాల్ని తిరుపతి వేంకట కవులు తృతీయాశ్వాసంలో వర్ణించారు.

### 4.4.8 తిరుపతి వేంకట కవులు అదనంగా వర్ణించిన అంశాలు :

#### 4.4.8.1 సిద్ధార్థుడు - ఛన్నుని సంభాషణ :

తిరుపతి వేంకట కవులు ఛెన్న, సిద్ధార్థుని సంభాషణను 28 పద్యాలలో వర్ణించారు. ఛన్నుడు సిద్ధార్థునికి అనేక రకాలుగా హితబోధ చేస్తాడు. అప్పుడు ఛెన్నుని రాజ భక్తికి మెచ్చుకొని

తే॥గీ " గాలి కెనయగు నీ కంటకంబు తోడ
నడుగు వెనుకకుం బడకుండ నడిచి వచ్చి
రాజభక్తియు నీదు పరాక్రమంబుఁ
దెల్ల మొనరించి తీవు నాయుల్లమునకు "

తే॥గీ "రాజ్య మేలఁగఁ దలఁచిన రాజ తయు
మీఁద భక్తియు విశ్వాస మాదరంబు
భృత్యులకుఁ గల్గుఁ గాని రాజ్యేచ్ఛలేని
వానిఁ గొల్తురె నీ వంటి వారు తక్క !"

(తిరుపతి వేంకట కవులు 1956, పుట 79)

నీలాంటి వారు తప్ప రాజ్య కాంక్షలేని వానిని కొలిచే సేవకులు అరుదు అని సిద్ధార్థుడు ఛెన్నుని భక్తికి మెచ్చుకొని నీవు నా కంటకాన్ని రాజ్యానికి తీసుకెళ్ళి, నా తండ్రి నన్ను మరచిపోయేటట్లు చేయమని అంటాడు. నిత్యం మృత్యువు ఈ మానవుల్ని వెంటాడుతూ ఉందని జనన మరణ రాహిత్యాల కొరకు సన్యాసం స్వీకరిస్తున్నానని సిద్ధార్థుడు ఛెన్నునికి తెలియజేస్తాడు. ఈ సందర్భంలో సిద్ధార్థుని గురించి ఛెన్నుని అందరూ నిందిస్తారనీ పైగా తండ్రికి నేను ఏమి సమాధానం చెప్పాలని ఛెన్నుడు విచారవదనుడై వివరించగా సిద్ధార్థుని సమాధానం తాత్వికమైన ప్రాధాన్యం వర్ణించారు. అనంతరం సిద్దార్థుడు కంటకంతో సంభాషించటం తిరుపతి వేంకట కవుల కావ్యంలోనే కన్పిస్తుంది. ఇవి లైట్ ఆఫ్ ఆసియాలో వర్ణించలేదు.

#### 4.4.8.2 సిద్ధార్థుని తపస్సు :

సిద్దార్థుడు తపస్సుకు సిద్ధమయ్యే సందర్భంలో తిరుపతి వెంకట కవులు ప్రకృతిలో వస్తున్న మార్పు, రాజ్యంలో మార్పుల్ని 18 పద్యాలలో వర్ణించారు. ఉదాహరణకు

చ॥ " పడమటి కొండ లేటి చెలువ ల్తమమూతులు సాఁచి నాకఁగా
నుడుపతి బింబమందు నెలవుండిన యిఱ్ఱి సుఖించెఁ ; బ్రాచియ

న్పడఁతుక భాస్కర ప్రసవ బాధకుఁ దాళక మూల్గుచుండెనా

వెడలెఁ గపోత హుంకృతులు వీనులకుం గడుసొంపునించున్"

సీ ॥ ఎంత వానికి వచ్చె నెంత దుస్థితి కటా !

యను వెరంగున వెల్లనయ్యె దెసలు

ఇవి రాజ సుతులు చేయవలసిన పనులు

గావు కావంచుఁ గాకంబు లఱచె

జగములం దున్న యజ్ఞాన మింక నశింపఁ

గల దన్న ఎగిదిఁ జీఁకట్లు విరిసెఁ

దొలఁగు నీగతి సర్వదుర్మతంబు లటంచు

నొడువు పోలిక జుక్కడఁగి పోయె

తే॥గీ దుష్ట లీగతి వాపోవుదు రను రీతి

నెసఁగె సుప్తోద్ధిత క్రూర మృగరవంబు

జ్ఞాన ముదయించు నింక నీకరణినను చు

వింట నుదయించెఁ బిచ్చుక కుంటు వేల్పు "

(తిరుపతి వేంకట కవులు 1956, పుట -83)

పడమటి కొండల మీది నీటి చెలువలు వాటి మూతులు చాచి నాకుతుండగా అప్పుడు ఉదయకాలమనే అనే స్త్రీ సూర్యుని ప్రసవించటానికి మూల్గుతుందా అన్నట్లు పావురాలు చెవులకు వినసొంపుగా శబ్దాలు చేస్తున్నాయనీ, ఎంతటి గొప్పవానికి ఇంతటి దురవస్థ అని దు:ఖంతో దిక్కులు ఏడుస్తున్నాయనీ, ఈ పనులు రాజకుమారులు చేయవలసినవి కావు అంటూ కాకులు కావ్ కావ్ అని అరుస్తున్నాయని, జగత్తులో ఉన్న అజ్ఞానమంతా ఇక నశిస్తుందన్నట్లు చీకట్లున్నాయి. సకల పాపాలు తొలగిపోతాయనే పోలికలో చుక్కలున్నాయని, ప్రకృతి రమణీయంగా, జగత్తులో జరిగే మార్పుల్ని వర్ణించారు సిద్ధార్థుని వర్ణిస్తూ

సీ ॥ "హరిహర బ్రహ్మల యాకార మగువేల్పు

వేదత్రయీ స్వరూపోదయుండు

ఘూకైక దృష్టి సంకోచ ప్రదకరుండు

కోక కాంతల పుణ్యకోరకంబు

పద్మినీకాంతకు బ్రమదమిచ్చు బొజుంగు

పంద్రెండు రూపులఁబ్రబలు జాణ

కాల చక్రము ద్రిప్పఁగల నేర్పుగల తేఁడు

గగనలక్ష్మికి వింతగలుగు తొడవు

తే॥గీ ఏక చక్రరథంబునఁ నేగు జోదు

చీఁకటుల గొంగ కలువలసిరికి దొంగ

వే వెలుంగుల దొర ప్రభవించె లోక

బాంధవుండగు నాసప్తసైంధవుండు ”

(తిరుపతి వేంకట కవులు 1956, పుట - 85)

సిద్ధార్థుడు, హరి హర బ్రహ్మ (త్రిమూర్తుల) ఆకారమని, మూడువేదాల స్వరూపుడని, స్త్రీలకు పుణ్యాలొసగేవాడని, పద్మినీకాంతకు (లక్ష్మీదేవికి) వెలుగునిచ్చే మూర్తి, (విష్ణువు), పన్నెండు రూపాలతో వెలుగొందు నేర్పరి అనీ, ఈ కాల చక్రాన్ని తిప్పగల నేర్పరి అని, ఆకాశలక్ష్మికి వింతలు గొలిపేవాడని, ఒకే చక్రంతో నడిచే రథం మీద ప్రయాణించి చీకట్లు పారద్రోలే వేవెలుగుల దొర, లోక బంధువు, సప్త సైంధవుడని వర్ణించారు. ఇలా 18 పద్యాలలో వర్ణన కొనసాగించారు. ఇంకా సిద్ధార్థునికి, దండం, కాషాయ వస్త్రాలు, కమండలం దైవ మహిమ వల్ల లభించాయని తన కోసం దేవతలు పంపారని వాటిని సిద్ధార్థుడు ధరించినట్లు వర్ణించారు

సిద్ధార్థుని కష్టాల్ని ఇలా వర్ణించారు.

సీ॥ సరిగంచు నెఱిమించు చల్వ వల్వలు దాల్చు

లలితుండు కావిశాటులు ధరించెఁ

బైఁడిపాత్రికలందుఁ బరమాన్నము భుజించు

రారాజు మాదుకరంబు గుడిచె

దూది పాన్పుల మీఁద దూఁగుటుయ్యెల లూఁగు

భోగి తృణాంకురంబుల శయించె

బొలుపారు క్రొత్త పూఁ బొదరిండ్ల విహరించు

భాగ్యశాలి మరణ్యపటలిఁ దిరిగె

తే॥గీ నెండకన్నును వాన కన్నెఱుఁగ కతుల

రత్న సౌధంబులఁ జరించు రాచ గున్న

శీత వాతాతపంబుల వాతఁ బడుచు

బడుగు జడదారి రాయని పగిదిఁ దిరిగె''

(తిరుపతి వేంకట కవులు 1956, పుట - 87)

ఆకాశాన్ని మించిన తెలుపు వర్ణంతో మెరిసే దుస్తులు ధరించే సుకుమారుడు కాషాయ వస్త్రాలు ధరించాడు, వెండి పాత్రల్లో పరమాన్నం భుజించే రారాజు భిక్ష ఎత్తాల్సి వచ్చింది, దూది పాన్పుల మీద, తూగుటుయ్యాల మీద భోగం అనుభవించే రాజు గడ్డి మొలకల మీద పరుండాల్చివచ్చిందని ,పూల పొదరిళ్ళలో విహరించే భాగ్యశాలి అరణ్యంలో తిరగాల్సి వచ్చిందని, ఎండ, వానలని చూడని రత్నాల భవంతులలో తిరిగే కుమారుడు, చలి, ఎండలకు తిరగాల్సి వచ్చిందని వర్ణించారు.

### 4.4.8.3 యశోధర విరహవర్ణన

భర్త తనను విడిచి వెళ్ళాడనే వార్త జీర్ణించుకోలేని యశోధర లోకానికి వెలుగునిచ్చే చంద్రుడు లేని ఆకాశం లాగా ఉందంటూ ఆమె దు:ఖంతో వున్న స్థితిలో భర్త లేని పాన్పు చూసి ఈ పాడు కలల ఫలమే అని వాటిని తలచుకొని దు:ఖించింది. ఆ స్థితిలో ఆమెను కవులు ఇలా వర్ణించారు

శా॥ " సంసారంబు పరిత్యజించి యెటకే సన్యాసిగాఁ బోయెరా

డ్డంసంబంచును నిశ్చయించుకొని యాయబ్జాక్షి మూర్ఛిల్లె ;ను

త్తం సీ భూతములైన పూవులు పకృత్యం బాత్మలోనెంచ మేన్

హింసం జెందక యుండఁ దల్పగతిఁ జెందె న్నేల నల్పక్కలన్ "

(తిరుపతి వేంకట కవులు 1956, పుట - 88)

సంసారం పరిత్యజించటానికే సన్యాసిగా వెళ్ళాడా అని ఆ తామర కన్నుల వంటి యశోధర మూర్ఛిల్లి పోయినట్లు ఆమె దు:ఖ బాధల్ని వర్ణించారు. పౌరులు సిద్ధార్థుని గురించి ఛన్నుని ప్రశ్నించగా, అతని మాటలు విని విలపించారు.

### 4.4.8.4 యశోధర - కంటకాన్ని నిందించుట :

కపిలవస్తు నగరమంతా అల్లకల్లోలంగా మారినట్లు కవి వర్ణించారు. ఈ సందర్భంలో యశోధర ' కంటకం' అనే సిద్ధార్థుని గుర్రాన్ని నిందిస్తున్నట్లు కవులు ఇలా వర్ణించారు.

క ॥ " పతి యెడ విశ్వాసము గల

మతిగల దానవని నిన్ను మన్నించితి దు

ర్మతి నెచటికిఁ బంపిన సం

గతి యును నా తోడఁ జెప్పఁగదవే వాజీ ”

కII సకిలింపకు కన్నీరిఁకఁ

బ్రకటింపకు నీ దు కోర్కె పండెంగద ! నా

యకు నెడపితి వింతటి కం

టకమా! నా మీఁద నక్కటా, కంటకమా!”

(తిరుపతి వేంకట కవులు 1956, పుట -94)

నీకు నా భర్త మీద ప్రేమ, నమ్మకమున్నాయని నిన్ను మన్నించాను. దుర్బుద్ధితో నా భర్త నెక్కడికి తీసుకెళ్ళావో చెప్పవే వాజీ అని, ఇక సకిలించవద్దు, కన్నీరు కార్చవద్దు, నీ కోరిక తీరిందా ? నా భర్త నెడబాటుచేశావు, నా మీద కోపమా ఓ కంటకమా! తెలివిలేని స్నేహితులకంటే, తెలివిగల శత్రువు మేలు, నీవు స్నేహంతో వున్న శత్రువువని, శాక్యవంశం అంతరించడానికి వచ్చావని యశోధర కంటకాన్ని నిందిస్తుంది. ఈ వర్ణన 18 పద్యాలలో కవులు వర్ణించారు. ఈ విధంగా ఆర్నాల్డ్ కావ్యం కంటే భిన్నంగా తిరుపతి వెంకట కవులు వర్ణించారు.

## 4.5 పంచమా శ్వాసము

### 4.5.1 రత్నగిరి కందంలో సిద్దార్థుని తపస్సు :

సిద్ధార్థుడు బింబిసారుని రాజ్య ముఖ్యపట్టణమైన రాజగృహ సమీపంగా వున్న రత్నగిరి అనే ప్రాంతంలో తపస్సుకు సిద్ధమౌతున్న సందర్భాన్ని ఆర్నాల్డ్ అద్భుతంగా వర్ణించారు.

“Round Rajagriha five fair hills arose,

Guarding King Bimbasâra's sylvan town:

Baibhâra green with lemon-grass and palms;

Bipulla, at whose foot thin Sarsuti

Steals with warm ripple; shadowy Tapovan,

Whose steaming pools mirror black rocks, which ooze

Sovereign earth-butter from their rugged roofs

South-east the vulture-peak Sailâgiri;
And eastward Ratnagiri, hill of gems.
A winding track, paven with footworn slabs,
Leads thee by safflower fields and bamboo tufts
Under dark mangoes and the jujube-trees,
Past milk-white veins of rock and jasper crags,
Low cliff and flats of jungle-flowers, to where
The shoulder of that mountain, sloping west,
O'erhangs a cave with wild figs canopied.
Lo! thou who comest thither, bare thy feet
And bow thy head! for all this spacious earth
Hath not a spot more dear and hallowed."

(Edwin Arnold 1949, Page 73)

సిద్ధార్థుడు తపస్సు చేసుకుంటున్న రత్నగిరి పచ్చని అందాలతో అలరారే బింబిసారుని పట్టణాన్ని రక్షించడానికి నలుగురు అంగ రక్షకులు దివినుండి భువికి అవతరించి ఆ ప్రాంతాన్ని రక్షిస్తున్నారు. వారిలో బైభహరుడు పచ్చని నిమ్మగడ్డి మరియు ఖర్జూర వనం నుండి సాగుతుండగా. బిపుల్లుడు సరస్వతీ నదీ నీలి నీడలలో చరిస్తూ తపోవనంలోకి ప్రవహించే స్వచ్ఛమైన జలాలలోని రాళ్ళను అద్దాలుగా మార్చి వెలుగులు విరజిమ్ముతున్నాడు. ఆ కాంతులు అతనికి కాలి మడమలకు వెచ్చని అలలు తాకుతున్నట్లుగా ఉందని ఆర్నాల్డ్ కవి వర్ణించారు. సరస్వతి నది అక్కడ నుండి కుంకుమ పూల తోటలోకి దారి చూపుతుంది దారికిరువైపులా వెదురుగడలు, చిక్కని దట్టమైన మామిడి తోపులు, జుజుబి మొక్కలతో వనంలోకి తీసుకెళు తున్నాయి. ఆ సన్నని దారి ఎక్కడైతే కొండ బాహువులు, ఎత్తైన ధారుఢ్యంతో పడమటి కనుమల్లోకి వంగిందో అక్కడ ఉన్న గుహ చుట్టూ అడవిమారేడు మానులతో నిండింది. అక్కడ నిశ్శబ్దంగా బుద్ధుడు తపస్సు చేసుకుంటున్నాడు. ప్రకృతి తనకు అనుకూలంగా లేకపోయినా తపస్సు చేసుకుంటూనే వున్నాడు అన్న విషయాన్ని ఆర్నాల్డ్ ఇలా వర్ణించారు. రాజగృహ నగరాన్ని బింబిసారుడు నిర్మించాడు. ఇది ఒక లోయలో ఉంది. దీనికి సహజసిద్ధంగా చుట్టూ ఏడు కొండలున్నాయి. వీటిలో ముఖ్యమైనది గృధకూట పర్వతం. బుద్ధుడు ఈ నగరాన్ని అనేక సార్లు దర్శించాడు. ఈ నగరం నుండే బుద్ధుని ప్రసిద్ధ శిష్యులైన

సారిపుత్ర, మహాకాశ్యపలు సంఘంలోనికి ప్రవేశించారు. (వెంకటేశ్వరరెడ్డి అన్నపరెడ్డి 2008, పుట -366)

సిద్ధార్థుడు తనస్సు జేసుకుంటునప్పుడు ప్రకృతిని ఆర్నాల్డ్ కవి ఇలా వర్ణించారు.

“ Lord Buddha sate the scorching summers through,

The driving rains, the chilly dawns and eves;

Wearing for all men's sakes the yellow robe,

Eating in beggar's guise the scanty meal

Chance-gathered from the charitable; at night

Couched on the grass, homeless, alone; while yelped

The sleepless jackals round his cave, or coughs

Of famished tiger from the thicket broke.

----------------------------------------------------".

(Edwin Arnold 1949, Page 73,74)

ఎండలు మండిపోతున్నా, కుంభవృష్టి పడుతున్నా, చలిగాలులు ఇబ్బందిపెడుతున్నా, మానవాళి క్షేమం కోసం బుద్ధుడు తపస్సు కొనసాగిస్తున్నే ఉన్నాడు. యాచకుడై దొరికిన పట్టెడన్నాన్ని బిక్ష పాత్రలో తింటున్నాడు, గృహం లేనివాడై గడ్డిపై పవళిస్తున్నాడు, నిద్రలేకుండా రాత్రిలో నక్కల అరుపులు, ముసలి పులుల ఘోషలు తట్టుకుంటున్నాడు,

రాత్రింబవళ్ళు ధాన్యం చేస్తూ ప్రపంచానికి సత్యాన్నందించటానికి కర్షకునిలా కృషిచేస్తూనేవున్నాడు.

తిరుపతి వేంకటకవులు బుద్ధుడు తపస్సుకు పూనుకున్న ఈ సందర్భాన్ని చాలా తేలికగా రెండు పద్యాలలో వర్ణించాడు.

తే.గీ ॥ “ రత్నగిరి కందరమ్మున రాజపుత్రుఁ

డొకఁడు రాజ్యమ్ము విడిచి భిక్షుకుని పగిది

న ణఁగి యున్నాఁడతండు మహానుభావుఁ

డనియెడు వదంతి రాజగృహమునఁ బ్రబలె”

(తిరుపతి వేంకట కవులు 1956, పుట 108)

రత్నగిరి గృహంలో రాజ పుత్రుడు ఒకడు రాజ్యాన్ని విడిచి భిక్షునిగా మారిపోయిన మహానుభావుడనే వార్త బింబిసారుని రాజగృహం వరకు చేరిందని వర్ణించారు. ఆర్నాల్డ్ కావ్యంలోని వర్ణన సాహిత్య

ప్రాధాన్యత సంతరించుకుంది. కవి ప్రయోగించిన ప్రతి పదంలో విశేషార్థం కన్పిస్తుంది. ఈ సందర్భంలో తిరుపతి కవులు ఆర్నాల్డ్ వర్ణనన అనుకరించలేదు.

### 4.5.2 యోగులు - మునుల తపస్సు :

బుద్ధుడు తపస్సు చేసుకుంటున్న రత్నగిరి పట్టణానికి మద్య కొందరు బ్రహ్మాచారులు, బిక్షువులు, యోగులు పలురకాలుగా తపస్సు చేస్తున్న స్థితిని ఆర్నాల్డ్ కవి ఇలా వర్ణించారు.

"Threaded their flesh with jungle thorns and spits,
Besmeared with mud and ashes, crouching foul
In rags of dead men wrapped about their loins.
Certain there were inhabited the spots
Where death-pyres smouldered, cowering defiled
With corpses for their company, and kites
Screaming around them o'er the funeral-spoils:
Certain who cried five hundred times a day
The names of Shiva, wound with darting snakes
About their sun-tanned necks and hollow flanks
One palsied foot drawn up against the ham.
So gathered they, a grievous company;
Crowns blistered by the blazing heat, eyes bleared,
Sinews and muscles shrivelled, visages
Haggard and wan as slain men's, five days dead;
Here crouched one in the dust who noon by noon
Meted a thousand grains of millet out,
Ate it with famished patience, seed by seed,
And so starved on; there one who bruised his pulse
With bitter leaves lest palate should be pleased;
And next, a miserable saint self-maimed,

Eyeless and tongueless, sexless, crippled, deaf;

The body by the mind being thus stripped

For glory of much suffering, and the bliss

Which they shall win -- say holy books -- whose woe

Shames gods that send us woe, and makes men gods

Stronger to suffer than Hell is to harm.”

(Edwin Arnold 1949, Page 76, 77)

తపస్సు చేసుకుంటున్న మునులలో కొందరు అడవిలోని ముల్లులు శరీరంలో గ్రుచ్చుకునేవారు, మరికొందరు వళ్ళంతా మట్టి, బూడిద పూసుకుని మంత్రాలు చదివేవారు, కొందరు స్మశానంలో దొరికిన గుడ్లపిలికల్ని మెడకు చుట్టుకుని శవాల్ని కౌగలించుకునేవారు కొందరు కృశించిపోయిన శరీరవయాలకు రెండు చేతులు జోడించి తపస్సు చేసేవారు కొందరు, ఆహారం మాని శరీరం కృశింప జేసుకునేవారు కొందరు, వేళ్ళను మడిచి అరచేతిలో గోళ్ళు దూర్చుకునేవారు కొందరు, సూదులమీద నడిచేవారు కొందరు, గొంతుచుట్టూ పాములు అల్లుకుని నాట్యం చేసేవారు కొందరు, శరీరమంతా గాయాలతో శివనామస్మరణ జపించేవారు కొందరు, రకరకాల విత్తనాలని చేదు ఆకుల్లో కలుపుకొని తినేవారు కొందరు, ఒక్కొక్క గింజ తింటూ తపస్సు చేసేవారు కొందరు, కళ్ళల్లో పొడుచుకునేవారు కొందరు, నాలుక తెగ్గోసుకునేవారు కొందరు, శృంగార వాంఛ విడిచి తపస్సు చేసుకునేవారు కొందరు ఇలా రకరకాలుగా తపస్సు చేసుకొనేవారందరిని బుద్ధుడు గమనించినట్లు తరువాత యోగులకు బుద్ధునికి జరిగిన సంభాషణ ఆర్నాల్డ్ కవి వర్ణించారు

తిరుపతి వెంకట కవులు ఈ వర్ణన తృతీయాశ్వాసంలో పది పద్యాలలో వర్ణించారు. చతుర్థాశ్వాస ప్రారంభంలో ఆర్నాల్డ్ భావాన్ని అనుసరించారు, కానీ సందర్భోచితంగా వీరి భావాల్ని ముందు వెనుకలకు మార్పులు చేస్తూ తిరుపతి వెంకట కవులు బుద్ధచరిత్రములో వర్ణన చేశారు.

#### 4.5.3 సిద్ధార్థుడు బింబిసారునికి అహింసాతత్వం వివరించుట :

బుద్ధుడు తపస్వులతో మాట్లాడిన తరువాత వారు ఆత్మవిముక్తి కోసం పడుతున్న పాట్లు చూసి మానవముక్తికి ఏదో మార్గం కనుగొనాలనే తలంపుతో ఆలోచిస్తుండగా అటుగా వెళుతున్న తెల్లని మేకలు, నల్లని గొర్రెల గుంపు నడుస్తుంటే ఆధూళి ఆయన కళ్ళలో పడుతున్నా మారేడు వనాల గుండా ముందుకు

సాగుతూనే వున్నాడు. ఆ గుంపులో ఒక ఆడ గొర్రె ప్రసవించింది. గొర్రెల కాపరులు పరధ్యానంతో కొనసాగుతూనే వున్నారు. ఒక ఆడ పులి ఆకలితీర్చుకోవటానికి ఆ పసికూనను పట్టుకోవడానికి ప్రయత్నిస్తుంది. ఆర్నాల్డ్ ఆ వర్ణన ఇలా కొనసాగించారు.

"Some hurt had lamed one lamb, which toiled behind
Bleeding, while in the front its fellow skipped,
And the vexed dam hither and thither ran,
Fearful to lose this little one or that;
Which when our Lord did mark, full tenderly
He took the limping lamb upon his neck,
Saying, "Poor woolly mother, be at peace!
Whither thou goest I will bear thy care;
'Twere all as good to ease one beast of grief
As sit and watch the sorrows of the world
In yonder caverns with the priests who pray."

(Edwin Arnold 1949, Page 80)

గాయాలపాలై, మరణముఖానికి చేరువైన ఆ పసికూనను దివ్యపురుషుడు వచ్చి రక్షించి మెడ మీద ఎత్తుకున్నాడు. ఆ తల్లిని ఓదార్చి, తల్లీ నీ పసికూనని రక్షించాను శాంతించు, నీ దు:ఖాల్ని నేను భరిస్తా! అని పలకగానే పదుగురు గొర్రెల కాపరులు వచ్చి మారాజు యజ్ఞానికి ఈ మందల్ని తోలుకొనిపోతున్నామని చెప్పగానే బుద్ధుడు నేను కూడా మీతో వస్తానని బయలు దేరాడు. గొర్రెల కాపరులతో కలిసి బుద్ధుడు పట్టణం చేరగానే ద్వారపాలకులు ఆయనను చూసి లేచి నిలుచున్నారు, ఆర్నాల్డ్ ఆ సన్నివేశాన్ని ఇలా వర్ణించాడు.

"....................................... But when these saw
Our Lord bearing the lamb, the guards stood back,
The market-people drew their wains aside,
In the bazaar buyers and sellers stayed
The war of tongues to gaze on that mild face;

The smith, with lifted hammer in his hand,

Forgot to strike; the weaver left his web,

The scribe his scroll, the money-changer lost

His count of cowries; from the unmatched rice

Shiva's white bull fed free; the wasted milk

Ran o'er the Iota while the milkers watched

The passage of our Lord moving so meek,

With yet so beautiful a majesty”

(Edwin Arnold 1949, Page 83)

బజారులోని వారు వారి సామాగ్రి ప్రక్కన పెట్టి బుద్ధుని మీద దృష్టి పెట్టారు. కమ్మరి తన చేతిలోని సుత్తితో దెబ్బకొట్టటం మరచిపోయాడు, నేతగాడు నేయడం మరచిపోయాడు, డబ్బులెక్కించే వ్యాపారి లెక్క మరచిపోయాడు. ఆవు తన పాలను బుద్ధుని పాదాల మీద పోయగా పాలవారు తన లోటా (గిన్నె) పట్టడం మరచిపోయాడు, ఆ భగవంతుడు అటువైపునుండి వెళుతుండగా ప్రసన్నవదనంతో నడుస్తుంటే ఆడవారు చేరి ఎవరతను అతని కులమేంటి? అతని కన్నులలో ఎంత మాధుర్యం? ఆయన దేవరాజా! లేక శక్ర (Sakra) అని ప్రశ్నించుకుంటుంటే మిగిలిన వారు ఆయన పవిత్రుడైన సన్యాసి కొండపై నివాసముంటున్నారు అంటూ రకరకాలుగా మాట్లాడుకుంటున్నారు.

బుద్ధుడు బింబిసారుని యజ్ఞ మందిరానికి వెళ్ళాడు. బ్రాహ్మణులు మంత్రాలు చదువుతూ, ఆ యజ్ఞగుండంలో ఆజ్యం పోస్తూనే వున్నారు, గంధపు చెక్కల మంటలు నాలుకలు చాస్తున్నాయి, ఇంద్రుని సంతృప్తి పరచడానికి అనేక బహుమానాలు ఇస్తూ, సోమరసాన్ని హోమగుండంలో పోస్తున్నారు. బింబిసారుడు ఆ యజ్ఞం చూస్తూ అక్కడే వున్నాడు.

గొర్రెల్ని బలిచ్చే సందర్భంలో ఆర్నాల్డ్ ఇలా వర్ణించాడు.

“From Bimbasâra: take ye joy to see

The spirted blood, and pleasure in the scent

Of rich flesh roasting 'mid the fragrant flames;

Let the King's sins be laid upon this goat,

And let the fire consume them burning it,

For now I strike."
But Buddha softly said,
"Let him not strike, great King!" and therewith loosed
The victim's bonds, none staying him, so great
His presence was. Then, craving leave, he spake
Of life, which all can take but none can give,
Life, which all creatures love and strive to keep,
Wonderful, dear and pleasant unto each,
Even to the meanest; yea, a boon to all
Where pity is, for pity makes the world
Soft to the weak and noble for the strong.
Unto the dumb lips of his flock he lent
Sad pleading words, showing how man, who prays
For mercy to the gods, is merciless,
Being as god to those; albeit all life
Is linked and kin, and what we slay have given
Meek tribute of the milk and wool, and set
Fast trust upon the hands which murder them.

(Edwin Arnold 1949, Page 85)

బుద్ధుడు యజ్ఞం దగ్గరే వుండి ఓ రాజా! దానిని నరకవద్దు అని పలకగానే అతని ముఖం చూసి, అందరూ ఆశ్చర్య చకితులైయ్యారు. ఆ సమయములో ప్రాణం విలువ జీవుల పట్ల కరుణ గురించి బుద్ధుడు వారికి వివరించాడు. ఈ పక్షులు, జంతువులు, జీవులే అవి రేపు మనిషి జన్మఎత్తుతాయి, ఇప్పుడు వీటినుండే మనకు పాలు, వెన్న, ఎరువు మొదలైనవి లభిస్తున్నాయి కదా! ఇవే మన నేల దున్నేవి, మన శ్రమకు సహకరించేవి, మీరు వీటిని ఎందుకు దేవుళ్ళ పేరిట వాటి ప్రాణాలు తీస్తున్నారు అంటూ ప్రసంగించగా అతని పలుకులు విని బింబిసారుడు చేతులు జోడించి ఆయనను సమీపించగా బుద్ధుడు కొనసాగిస్తూనేవున్నాడు, ఇటువంటి సామరస్యం, స్నేహం, జంతువులు, పక్షులు మనుష్యులు అన్ని జీవుల

మధ్య సఖ్యత వుంటే భూలోకం స్వర్గసీమ అవుతుంది. భూలోక ప్రజలందరికీ సరిపోయే శుద్ధమైన ఆహారం, స్వచ్ఛమైన జలం లభిస్తాయి. రక్తం చిందించకుండా కలిగిన కరుణతో గంగానదినిండి శాంతి ధామం, స్వర్గధామంగా అవుతుంది అంటూ బుద్ధుడు బోధిస్తుంటే యజ్ఞం చేసే స్థలం నుండి బ్రాహ్మణులు పారిపోయారు. బుద్ధుని బోధనలకు బింబిసారుడు ప్రసన్నుడై " ఈ రోజు నుండి తన రాజ్యంలో ఏ ప్రాణి కూడా ఒక్క రక్తపు బొట్టు చిందించకూడదని" శాసించాడు. ప్రజలు దానిని శిరసా వహించారు. ఇలా బుద్ధుని అహింసా సిద్ధాంతాన్ని ఆర్నాల్డ్ చక్కగా వర్ణించారు.

తిరుపతి వెంకట కవులు ఈ వర్ణన స్వీకరించి చిన్న చిన్న మార్పులు చేసారు. మేకల గుంపు వెలుతుంటే అందులో ఒక మేక పిల్ల కాలికి గాయమై కుంటుతుందని దానిని బుద్ధుడు చూసి చలించిపోయి తన భుజాల మీద ఎత్తుకుని, గొల్లవానితో పొద్దు చాలా వుంది మందల్ని ఈ మధ్యాహ్నంలో తోలుకొనిపోటానికి కారణం అడిగినట్లు వర్ణించారు. మా రాజు పెద్దవేడుక చేస్తున్న సందర్భంలో వీటిని బలి ఇవ్వబోతున్నట్లు గొల్లవారు వివరిస్తారు. హోమవర్ణనతో పాటు బలి ఇచ్చే సందర్భంలో ఆర్నాల్డ్ కవినే తిరుపతి కవులు అనుసరించారు. అహింసా తత్వాన్ని కవులు చక్కగా వర్ణించారు. చివరికి బింబిసారుడు బుద్ధుని బోధనలకు ప్రసన్నుడైన సందర్భాన్ని ఇలా వర్ణించారు.

చ॥ "యతివర! రాజ్యమేలఁ దగినట్టి మహా మహిమాను భావసం
గతి గలమీకు బిచ్చమనఁగా నొక వృత్తియె నాకుఁ బుత్రసం
తతి కఱవయ్యెఁ, గూఁతు నొకతం గనియుంటిని; దాని నిచ్చినా
యతుల విభూతి నిత్తు ముదమందుచు రాజ గృహంబు నేలుమీ "

(తిరుపతి వేంకట కవులు 1956, పుట : 120)

ఓ పుణ్యాత్ముడా ! రాజ్యం పాలించదగిన గొప్ప మహిమానుభావం కలిగిన మీకు బిక్ష మనే వృత్తా? నాకు పుత్రుడు లేడు, ఒక కుమార్తె వుంది, దానిని ఇచ్చి వివాహం చేసి నా సమస్తాన్ని ఇస్తాను సంతోషంగా రాజగృహాన్ని పాలించు అంటూ వేడుకున్నట్లు వర్ణించారు. ఈ వర్ణన ఆర్నాల్డ్ కావ్యంలో లేదు. ఇలా ఆర్నాల్డ్ కంటే కొంత భిన్నంగా తిరుపతి కవులు వర్ణించారు.

### 4.5.4 కిసగౌతమి కథ :

లైట్ ఆఫ్ ఆసియా కావ్యంలోని రసవత్తరమైన కథల్లో కిసాగౌతమి కథఒకటి. మరణం సహజమనే వాస్తవాన్ని తెలియచెప్పటానికి సిద్దార్థుడు గౌతమిని ఏ ఇంట్లో అయితే ఎవరూ మరణంచలేదో ఆ

ఇంటినుండి తులం నల్ల ఆవాలు తెస్తే నీ కుమారుడుని బ్రతికిస్తానని బుద్ధుడు చెపుతాడు. ఆ వర్ణన ఆర్నాల్డ్ ఇలా వర్ణించారు.

“Whom, when they came unto the river-side,
A woman -- dove-eyed, young, with tearful face,
And lifted hands -- saluted, bending low:
"Lord! thou art he," she said, "who yesterday
Had pity on me in the fig-grove here,
Where I live lone and reared my child; but he
Straying amid the blossoms found a snake,
Which twined about his wrist, whilst he did laugh
And tease the quick forked tongue and opened mouth
Of that cold playmate. But, alas! ere long
He turned so pale and still, I could not think
Why he should cease to play, and let my breast
Fall from his lips. And one said, 'He is sick
Of poison;' and another, 'He will die.'
But I, who could not lose my precious boy,
.....................................................................
....................................................................”.

(Edwin Arnold 1949, Page 81)

శోక సముద్రంలో మునిగిన ఆ యవ్వనురాలైన స్త్రీ పావురం వంటి కన్నులు కలది. చేతులు జోడించి ఆ మహాత్మునితో ప్రభూ నాకున్న ఒక్కగానొక్క పసివాడు, సుకుమారుడు, ఆటలాడుతూ అటూఇటూ పరుగెడుతూ నవ్వులు చిందిస్తుండగా ఒక నాగిని ఆ నవ్వువిని ఆతని కోసం వచ్చి విషపూరితమైన ముద్దు నా బాలునికి పెట్టి ఆ నవ్వుల్ని కబళించింది. దానిని నేను చంపలేదు. అదికూడా ఒక ప్రాణే కదా! ఒకరేమో విషం చేత నాకుమారుడు అనారోగ్యం పాలయ్యాడని మరొకరేమో అతడు మరణిస్తాడని అంటున్నారు. కాని నేను నాకుమారుణ్ణి వదులుకోలేను. నా కుమారుని కన్నుల కాంతిని

ఎవరు వెనక్కి తేగలరు అని ప్రార్థించింది. కొండ మీద పవిత్రుడైన ఋషి ఉన్నాడు. అతడు నీకుమారుణ్ణి రక్షించగలడని కొందరు చెప్పారంటూ రోధిస్తూ కిసాగౌతమి బుద్ధునికి వివరిస్తుంది. ఆమె రోధన విని బుద్ధుడు ఆమెతో

“ 'Yea! little sister, there is that might heal
Thee first, and him, if thou, couldst fetch the thing;
For they who seek physicians bring to them
What is ordained. Therefore, I pray thee, find
Black mustard-seed, a tola; only mark
Thou take it not from any hand or house
Where father, mother, child, or slave hath died;”
it shall be well it thou const find such seed ”

(Edwin Arnold 1949, Page 81, 82)

ఔను, నా చిన్న సోదరీ, నీ పుత్రున్ని పునర్జీవింపజేసే మార్గముంది, చావులేని ఇంటి నుండి కానీ, మరణం ఎరుగని వారి చేతుల్లోనుండి కానీ తులం నల్ల ఆవాలు తీసుకురా తల్లీ! అని చెప్పగా కిసాగౌతమి గడప గడపకు వెళ్ళి తన ధీన స్థితి వివరించింది. దానిని ఆర్నాల్డ్ ఇలా రసవంతంగా వర్ణించాడు.

"I went, Lord, clasping to my breast
The babe, grown colder, asking at each hut --
Here in the jungle and towards the town --
'I pray you, give me mustard, of your grace,
A tola -- black;' and each who had it gave,
For all the poor are piteous to the poor;
But when I asked, 'In my friend's household here
Hath any peradventure ever died --
Husband or wife, or child, or slave?' they said:
'O Sister! what is this you ask? the dead
Are very many, and the living few!'

So with sad thanks I gave the mustard back,

And prayed of others; but the others said,

'Here is the seed, but we have lost our slave!'

'Here is the seed, but our good man is dead!'

'Here is some seed, but he that sowed it died

Between the rain-time and the harvesting!'

Ah, sir! I could not find a single house

(Edwin Arnold 1949 Page 82)

తన వక్షోజాలపై చల్లగా జారుతూ, కట్టె కరుచుకుపోయిన ఆ పసి శవాన్ని మోస్తూ ఇంటింటికి వెళ్ళి అర్థించా, దీనులకే దీనమనిపించిన ఆ తల్లి దు:ఖానికి కరిగి, ప్రతి ఇంటివారు నల్లని ఆవాలు సేకరించి ఇచ్చారు. నేను మీ ఇంట్లో ఎవరైనా మరణించారా అంటే మా ఇంటి పెద్దాయన లేదా కుమార్తె లేదా కుమారుడో, సేవకుడో ఎవరో ఒకరు మరణించారన్న మాట నన్ను నిశ్చేష్టురాల్ని చేసింది. "స్వామి చావులేని ఇల్లు ఒక్కటి కూడ నేను చూడలేదు". అందుకే నాకుమారుణ్ణి వదిలేశా, నా కన్నీటి ధారలు వరదలా మారినా నా దు:ఖాన్ని దిగమింగుకున్నాను. పవిత్ర పాదాలు ముద్దాడి నా బాలుణ్ని వదిలాను. నేను ఆవగింజల్ని పొందాను కానీ చావులేని ఇంటిని కాదు అని చెప్పగా అప్పుడు బుద్ధుడు కిసాగౌతమితో

"My sister! thou hast found," the Master said,

"Searching for what none finds -- that bitter balm

I had to give thee. He thou lovedst slept

Dead on thy bosom yesterday: to-day

Thou know'st the whole wide world weeps with thy woe

The grief which all hearts share grows less for one.

Lo! I would pour my blood if it could stay

Thy tears and win the secret of that curse

Which makes sweet love our anguish, and which drives

O'er flowers and pastures to the sacrifice --

............................................................................".

(Edwin Arnold 1949 Page 83)

ఓ సోదరీ! మరణం బాధాకరమైన చేదుగుళికే! కానీ ప్రతి వారికీ అది అనివార్యం, అతను శాశ్విత మైన, అతిగాఢ నిద్రలోకి జారుకున్నాడు, ఆ బాలుని నిదురించనీ, ఏ భగవంతుడు చెప్పినా ఇదే సత్యం తెలుసుకో సోదరీ! భౌతిక ప్రేమ ద్వేషమౌతుంది. దు:ఖానికి దారితీస్తుంది. ఆ అనురాగం, విద్వేషం, అజ్ఞానం మనల్ని బలితీసుకుంటాయి. ఇక నీకు ఆ విశ్వరహస్యాన్ని బోధిస్తా. నీ పుత్రుణ్ణి సమాధి చెయ్యి అని కిసాగౌతమికి బుద్ధుడు వివరిస్తాడు. ఆ కథని ఆర్నాల్డ్ గాంధార శిల్పాలనుండి గ్రహించినట్లు వ్రాశారు. (Edwin Arnold 1985 Page 103)

తిరుపతి వేంకట కవులు కిసాగౌతమి కథ స్వీకరించి ఆంధ్ర ప్రాంత ఆచారాలకు స్థానం కల్పించి వర్ణించారు. కిసాగౌతమి కుమారుడు తోటి బాలురతో ఆడుకుంటుంగా పాము కాటుకు గురైనట్లుగా బుద్ధచరిత్రము ఇలా వర్ణించింది.

సీ॥ "గొణ గొణ నేదియో గొణఁగుచుఁ గేలుసా
రించి మార్జనుల మంత్రించువారు
విషము వో మందులు విషవస్తువులె యంచు
నూఱి కల్కేము కంటఁగూరు వారు
వన పత్రములు దెచ్చి పసరు గిన్నెలఁదీసి
ముకుఁజెవుల నొకింత పోయివారు
పురవైద్యశాలకు నరిగి భేషజనీర
ములు దెచ్చి గళమున నొలుకువారు

తే.గీ॥ "నెచటి ప్రాణము ! లేచి పోయిన దటంచు
నొరులకొరులకుఁ బెదవులు విఱిచి కొనుచుఁ
దుటదుట స్రవించు కన్నీరు దుడిచి కొనుచు
నరుగువారును నైరి తత్పు రజనంబు "

(తిరుపతి వేంకట కవులు 1956, పుట 109)

ఎవరైనా పాము కాటుకు గురైతే ఆంధ్ర ప్రాంతంలో పల్లెల్లో ఇటువంటి వాతావరణం సహజంగా

కన్పిస్తుంది. ఇక్కడ గొణగొణమంటూ మంత్రాలు వేసేవారు, విషానికి విరుగుడు విషమేనని వాటిని నూరి గొంతులలో పోసేవారు కొందరు, ఆకులు తెచ్చి పసరుపిండి ఆ పసరు ముక్కు, చెవుల్లో పోసేవారు. గ్రామ వైద్యశాలకు వెళ్ళి మందులు తెచ్చి గొంతులో వేసేవారు. ఇలా ఎవరికి తోచిన వైద్యం వారు చేస్తూంటే అక్కడేవుండి చూసేవారు ఇంకా ప్రాణాలెక్కడున్నాయి అంటూ, నిట్టూర్చేవారు, ఇంకొందరు, బాధపడుతూ కన్నీరుతుడుచుకుంటూ అక్కడనుండి వెళ్ళే గ్రామ ప్రజల్ని కవులు వర్ణించారు, గ్రామాల్లో ఒక ఆపద వచ్చినప్పుడు అందరూచేరి సహాయం చేయటం, వారితో బాధపడటం సహజం. ఈ వర్ణన ఆర్నాల్డ్ కావ్యంలో లేదు కిసాగౌతమి కథ తిరుపతి కవులు 22 పద్యాలతో అద్భుతంగా, రసవంతంగా వర్ణించారు.

**4.5.5 బ్రాహ్మణావతారిగా బుద్ధుడు:**

బ్రాహ్మణుడిగా జన్మిస్తాడని పురాతన గ్రంథాలలో వ్రాసివున్నట్లు లైట్ ఆఫ్ ఆసియాలో ఆర్నాల్డ్ వర్ణిస్తాడు.

> "That it is written in the holy books
> How, in an ancient age -- when Buddha wore
> A Brahman's form, dwelling upon the rock
> Named Munda, by the village of Dâlidd --
> Drought withered all the land: the young rice died
> Ere it could hide a quail; in forest glades
> A fierce sun sucked the pools; grasses and herbs
> Sickened, and all the woodland creatures fled
> Scattering for sustenance. At such a time,
> Between the hot walls of a nullah, stretched
> On naked stones, our Lord spied"
>
> (Edwin Arnold 1949, Page 86, 87)

పురాతన పవిత్ర గ్రంథాలలో చెప్పినట్లు బుద్ధుడు 'ముండా' అనే పేరుగల రాయి మీద నివసిస్తాడని, అది ఒక దళిత గ్రామంలో వుంటుందని, అతను జన్మించే కాలంలో కరువుకాటకాలు అధికంగా

వుంటాయని వర్షాలు పడక, పంటలు పండక అడవులు ఎడారిగా మారిపోయి, చెరువులు ఎండిపోయి గడ్డి మరియు చిన్న చిన్న మొక్కలు కూడా ఎండిపోయి, రాబందులు ఆ ప్రాంతంలో విహరిస్తాయనీ జీవి మనుగడే కష్టమయ్యే కాలంలో ఆ రాతిమీద మన భగవంతుడు ఉదయిస్తాడని వర్ణించినట్లు వ్రాశారు. ఈ వర్ణనన తిరుపతి కవులు స్వీకరించలేదు.

### 4.5.6 పులి శాకాహారిగా మారుట :

బుద్ధుని అహింసామార్గం అనుసరించిన ఒక ఆడపులి, తన పిల్లల ఆకలి తీర్చమని బుద్ధుని దగ్గరకే వెళ్ళి మొరపెట్టుకున్న సంఘటని ఆర్నాల్డ్ లైట్ అఫ్ ఆసియాలో ఇలా వివరించాడు.

"A starving tigress. Hunger in her orbs
Glared with green flame; her dry tongue lolled span
Beyond the gasping jaws and shrivelled jowl;
Her painted hide hung wrinkled on her ribs,
As when between the rafters sinks a thatch
Rotten with rains; and at the poor lean dugs
Two cubs, whining with famine, tugged and sucked,
Mumbling those milkless teats which rendered nought,
While she, their gaunt dam, licked full motherly
The clamorous twins, yielding her flank to them
With moaning throat, and love stronger than want,
Softening the first of that wild cry wherewith
She laid her famished muzzle to the sand
And roared a savage thunder-peal of woe.
Seeing which bitter strait, and heeding nought
Save the immense compassion of a Buddh,
Our Lord bethought, "There is no other way
To help this murderess of the woods but one.
By sunset these will die, having no meat:

There is no living heart will pity her,

Bloody with ravin, lean for lack of blood.

Lo! if I feed her, who shall lose but I,

And how can love lose doing of its kind

Even to the uttermost?" So saying, Buddh

Silently laid aside sandals and staff,

His sacred thread, turban, and cloth, and came

Forth from behind the milk-bush on the sand,

Saying, "Ho! mother, here is meat for thee!"

Whereat the perishing beast yelped hoarse and shrill,

Sprang from her cubs, and, hurling to the earth

That willing victim, had her feast of him

With all the crooked daggers of her claws

Rending his flesh, and all her yellow fangs

Bathed in his blood: the great cat's burning breath

Mixed with the last sigh of such fearless love.

(Edwin Arnold 1949, Page 87, 88)

ఆడపులి ఆకలితో అలమటించి పొదుగులు కూడా ఎండిపోయాయి. దాని పసికూనలకు పాలు కరువైపోయాయి. అటువంటి దుస్థితిలో బుద్ధుని అహింసా మార్గం పాటించటమెలా అని అహింసా మార్గం విడిచిపెట్టాలని అనుకుంటుంది. ఆడపులి తిరిగి బుద్ధుని దగ్గరకే వెళుతుంది. బుద్ధునికి తన స్థితిని వివరిస్తే బుద్ధుడు ధ్యానం మాని తననే తిని (ఆరగించి) నీ ఆకలిని తీర్చుకోమంటాడు. ఆకలితో అలమటించే ఆ పులి సంతోషించి, దాని పదునైన పసుపుకోరల్ని బుద్ధుని శరీరంలోకి దింపి ఆరగించటానికి సిద్ధమైంది. బుద్ధుని రక్తం పులిపంటిని తాకగానే పులి పశ్చాతాపంతో ఆయన గుండె నేను తినలేనంత పెద్దగావుంది, ఇంతటి విశాలహృదయాన్ని నేను ఎలా ఆరగించగలనని పులి అప్పటినుండి శాశ్వతంగా శాకాహారిగా మారిపోయినట్లు వర్ణించారు.

ఈ కథ తిరుపతి వెంకట కవులు బుద్ధ చరిత్రములో కన్పించదు.

### 4.5.7 ఉరువేల ప్రయాణం :

బింబిసారుడు బుద్ధునికి తన కుమార్తెతో పాటు రాజ్యాన్ని కూడా ఇస్తాను. సుఖంగా ఏలుకోమంటే బుద్ధుడు తిరస్కరించి ఉరువేలవైపు ప్రయాణమై వెళ్ళి ఆక్కడ అలారకాలమ ఉద్ధరక, గురువులు దగ్గర ఆరు సంవత్సరాల పాటు తపస్సు చేసినట్లు వర్ణించారు.

“But they upon the hill and in the grove --
Alâra, Udra, and the ascetics five --
Had stayed him, saying all was written clear
In holy Shasters, and that none might win
Higher than Sruti and than Smriti -- nay,
Not the chief saints! -- for how should mortal man
Be wiser than the Jnana-Kând, which tells
How Brahm is bodiless and actionless,
Passionless, calm, unqualified, unchanged,
Pure life, pure thought, pure joy? Or how should man
Be better than the Karmma-Kând, which shows
............................................................................ “.

(Edwin Arnold 1949, Page 89)

ఇక్కడే బుద్ధుని అనుసరించి ఐదుగురు సన్యాసులు (సమణులు), తపస్సు చేసుకుంటున్నారు, వారు శాస్త్రాలలో వివరంగా చెప్పిన విషయాలు వివరించారు, ఎవరు కూడా శృతి, స్మృతిని దాటలేరని, మానవుడు ఏవిధంగా జ్ఞానాన్ని సంపాదించగలడో, బ్రహ్మ ఎలా శరీరరహితంగా, కోరికలు లేకుండా, ఏమీ చేయకుండా, మౌనంగా ఏ మార్పు లేకుండా శుద్ధమైన ఆనందంలో, శుద్ధమైన ఆలోచనల్లో, పరిశుద్ధంగా జీవించగలడో? మానవుడు ఈ కర్మకాండ దాటి ఎలా జీవించగలడో, వ్యక్తి తనకు తానుగా బంధనాల నుండి ఎలా బయట పడగలడో, అవాస్తవం నుండి వాస్తవం లోనికి ఎలా పయనించగలడో, శాంతి నుండి నిత్యత్వం లోకి ఎలా పయనించగలరో మొదలైన అంశాల్ని వారు వివరిస్తే వాటిని విన్నప్పటికీ సిద్ధార్థునికి అవి అంతగా ఆనందాన్ని, సుఖాన్ని ఇవ్వలేదని ఆర్నాల్డ్ కవి వర్ణించారు.

ఉరువేల అడవుల్లో బుద్ధుని తపస్సును తిరుపతి వెంకట కవులు పది పద్యాలలో వర్ణించారు. సిద్ధార్థుడు తన ప్రయాణం కొనసాగించి ఉరువేల చేరి ఆరు సంవత్సరాలు గొప్ప తపస్సు చేశాడని అందుకే

ఆయన ముఖకాంతి తగ్గిపోయిందని శరీరం కృశించి అటు ఇటూ తిరగలేక మెల్లగా నడిచేవాడని వర్ణించారు. ఆ ఉరువేల ఎటువంటిదో వర్ణించారు.

సీ॥ పితరులు తరియింపఁ బిండప్రదాన మా
ర్యుల పరంపర చేయుచున్నచోటు
నురువలయమ్మను నొకకంట కారణ్య
మిసుము కొండలతోడ నెసంగు చోటు
"మిన్నంటు పొడవున మించు మోకల ముండ్ల
పొదలు తీవలు బ్రొఁగదిఁయు చోటుఁ
బూరి కొంపల చేతఁ బొలుపారు సేనాని
యను పేరలరు పల్లె దనరుచోటు

తే.గీ॥ వెలయు నేయేటి యొడ్డునఁ గలయు మోహ
నయు, నిలా జని యను గొప్ప నదులు రెండు
నే నదీ వార్ష్వంబున, దానిఁ గని యె
ఫల్గుని నామ కంబగు భవ్యతటిని "

(తిరుపతి వేంకట కవులు 1959, పుట - 127ఎ)

సిద్ధార్థుడు తపస్సుకు పూనుకున్న ఆ చోటు వర్ణిస్తూ అది పితరులకి పిండాలు పెట్టే చోటుని, పెద్ద వలయాకారంగా వుండే ముళ్ళతో వున్న అడవి, కొండకోనల్లో, ఆకాశాన్ని తాకేంత ఎత్తు ఎదిగిన ముళ్ళ పొదలు వాటికి తీగలు పాకిన చోటు, పూరి గుడిసెలతో వుంటే సేనాని అని పల్లె వున్న చోటున మోహన, నీలాంజని అనే రెండు గొప్ప నదుల ప్రవహించే యేటి ఒడ్డునున్న ఫల్గుణమనే పేరున్న స్థలంలో తపస్సు చేసుకున్నట్లు వర్ణించారు. అక్కడ బుద్ధుడు దేని గురించి తపస్సు చేస్తున్నాడో తిరుపతి కవులు వర్ణించారు. ఈ విధమైన వర్ణన ఆర్నాల్డ్ లైట్ అఫ్ ఆసియాలో వర్ణించలేదు.

సీ॥ "దైవ వశమున నొదవు విపత్తి గుఱించి
మనుజుల దు:ఖ మర్మముల గుఱించి
యడవి జంతువుల మర్యాద చొప్పునఁ దాను
దెలిసికోఁ దగిన నీతిని గుఱించి
య పరిమిత మత సిద్ధాంతమ్ముల గుఱించి

స్వర్గ మరణ రహస్యముల గుఱించి

చిత్ర చిత్రాబ్ద ప్రచిత శక్ర చాపతు

త్యంబుగ బ్రతుకు కాలమును గుఱించి

తే.గీ॥ మనము యోజింప ధ్యాన సమాధి మాని

యొంటి పాటున నేరికిఁ గంటఁడక

యుండు శౌద్ధోదనికి దాఁటు చుండె మాస

ములకు మాసమ్ము లవ్వనభూములందు ”

(తిరుపతి వేంకట కవులు 1956, పుట 128)

మానవుల దు:ఖం గురించి, భగవంతుడు కలుగజేసే కష్టాల గురించి, అడవి జంతువుల మర్యాద ప్రకారం బుద్ధుడు తెలుసుకోదగ్గ నీతి గురించి, అపరిమితంగా వున్న మత సిద్ధాంతాల గురించి, స్వర్గ, మరణ రహస్యాల గురించి, చిత్ర విచిత్రంగా బ్రతికే కాలం గురించి, ఇలా రకరకాల విషయాల గురించి తపస్సు చేసుకుంటూ ఎవ్వరికీ కన్పించకుండా నెలలు గడిచిపోతున్నా ఆహారం మాని కేవలం చెట్టునుండి రాలిన పండ్లు మాత్రమే తింటూ తపస్సు చేసుకున్నట్లు ఉరువేల తపస్సు గురించి వర్ణించారు.

ఈ విధంగా ఆర్నాల్డ్ కవి లైట్ ఆఫ్ ఆసియా 5 వ పుస్తకంలో వర్ణించిన అంశాల్ని తిరుపతి వెంకట కవులు, బుద్ధచరిత్రము చతుర్థాశ్వాసంలో వర్ణించినప్పటికీ, కొన్ని మార్పులు చేర్పులతో ఆర్నాల్డ్ కవి కంటే భిన్నంగా తెలుగింటి సాంప్రదాయానికి ప్రాధాన్యతనిస్తూ తిరుపతి కవులు వర్ణించారు.

## 4.6 ఆరవ ఆశ్వాసం

### 4.6.1 ఉరువేల ప్రాంత ప్రకృతి వర్ణన :

సిద్ధార్థుడు గంగానదిని దాటుకొని ‘గయకు’ వెళ్ళే మార్గంలో పురాతన కాలంలో “ఉరువేల” అని పిలువబడే ఆ ప్రాంత ప్రకృతి సౌందర్యాన్ని ఆర్నాల్డ్ కవి వర్ణించాడు.

“Thou who wouldst see where dawned the light at last,

North-westwards from the "Thousand Gardens" go

By Gunga's valley till thy steps be set

On the green hills where those twin streamlets spring

Nilâjan and Mohâna; follow them,

Winding beneath broad-leaved mahúa-trees,
'Mid thickets of the sansár and the bir,
Till on the plain the shining sisters meet
In Phalgú's bed, flowing by rocky banks
To Gâya and the red Barabar hills.
Hard by that river spreads a thorny waste,
Uruwelaya named in ancient days,
With sandhills broken; on its verge a wood
Waves sea-green plumes and tassels 'thwart the sky,
With undergrowth wherethrough a still flood steals,
Dappled with lotus-blossoms, blue and white,
And peopled with quick fish and tortoises.
Near it the village of Senáni reared
Its roofs of grass, nestled amid the palms,
Peaceful with simple folk and pastoral toils.”

(Edwin Arnold 1949, Page 90)

ఉదయకాలపు కాంతులు కనుపాపల్ని తాకగానే వేల నందన వనాలు వికసించగా ఆయన పవిత్రమైన పాదాలు గంగాలోయలో సుందర ప్రకృతిలో ముందుకు సాగుతున్నాయి. రంగురాళ్ళతో కూడిన నదీ ప్రవాహాలున్న ‘నీలాంజన’ మరియు ‘మోహన’ అనే నదులు ప్రవహిస్తూ, విరిగిన ఇసుక తిన్నెలు, మరియు ప్రవాహపు వంకరలలో పొదిగిన అడవులు, ఆ పచ్చని కాంతులతో సముద్రాన్ని పోలిన అలలు నీలి ఆకాశపు అంచులు, సముద్ర అంతర్భాగాన పురుడు పోసుకున్న వరదలు, తామర కొలనులు, నీలిశ్వేతపు కాంతులు అటు ఇటు ఎగురుతున్న చేపలు, నడుస్తున్న తాబేళ్ళని చూచి బుద్ధుడు సేనాని అనే గ్రామం చేరాననుకున్నాడు. ఆ గ్రామంలో గాఢంగా అల్లుకున్న ఎత్తైన చెట్ల మధ్య ప్రజలు సుఖంగా జీవిస్తున్నారు, వారి గుడారాలు గడ్డితో కప్పబడ్డాయి, కష్టపడేతత్వం గల ప్రజలు ప్రశాంతంగా దైవసంబంధమైన పాటలు పాడుకుంటున్నారని ఆర్నాల్డ్ కవి వర్ణించాడు.

తిరుపతి వేంకట కవులు ఉరువేల వర్ణన చాలా తేలికగా రెండు పద్యాలలో వర్ణించారు.

కం॥ "చని చని యురువేలాకా
ననమున వసియించెఁ గొన్ని నాళులు తనప
త్తనమును వదిలినది మొద
ల్చ నెనప్పటి కెన్న నాఱు సంవత్సరముల్ "

తే.గీ॥ " రాజ పుత్రకుఁడయ్యు నరణ్యమందు
నాఱు వత్సరముల నుండి యనుభవించు
ఘన పరిశ్రమమున ముఖకాంతి తఱిగె
నంగక బలంబు నుడిగె సిద్ధార్థునకును "

(తిరుపతి వేంకట కవులు 1956, పుట 127)

సిద్ధార్థుడు ప్రయాణించి చివరికి ఉరువేల అనే గ్రామం వద్ద వున్న అడవిలో ఆరు సంవత్సరాలు తపస్సు చేసుకున్నట్లు వర్ణించారు. ఈ ఆరు సంవత్సరాలు కఠినంగా తపస్సు చేయటం వల్ల ముఖ కాంతి తగ్గి, బలం కూడా తగ్గినట్లు కవులు తెలియజేశారు. ఆర్నాల్డ్ కావ్యంలోని అంశాలు గ్రహించిన తిరుపతి కవులు తమదైన శైలిలో వర్ణించి బేధం పాటించారు.

బుద్ధుని తపస్సు సందర్భంలో ఆర్నాల్డ్ కవి లోతైన భావాల్ని తిరుపతి వేంకట కవులు తెలుగులో మధురంగా వర్ణించారు.

## 4.6.2 గోపబాలుడు బుద్ధునికి మేకపాలిచ్చుట:

బుద్ధుడు మానవాళిముక్తి కొరకు కఠినంగా ధ్యానం చేస్తూ ఆహారం సమయం కూడా మరిచిపోయి ధ్యానం కొనసాగిస్తుండేవాడు. సూర్యోదయం నుండి మధ్యాహ్నం వరకు వేచిచూసినా బిక్షపాత్ర ఖాళీగానే వుండేది. అడవిలో చెట్టుకు పండి రాలిన పండ్లు మాత్రమే తినేవాడు లేదా పక్షులు కొట్టి రాలి పడిన పండ్లే ఆహారం, అలా కొన్ని రోజులు గడిచే సరికి అతని ముఖ కాంతి నశించి, శరీరం, ఆత్మ, శక్తిహీనమై నీరసించి రోజురోజుకు బుద్ధుని 32 చిహ్నాలు మరింత స్పష్టంగా కన్పిస్తూ ఇతడే బుద్ధుడని నిరూపిస్తున్నట్లున్నాయని కవి వర్ణించారు. అటువంటి స్థితిలో బుద్ధుడు నీరసించి సొమ్మసిల్లి పడిన సంఘటనని ఆర్నాల్డ్ కవి ఇలా వర్ణించారు.

"And once at such a time the o'erwrought Prince
Fell to the earth in deadly swoon, all spent,

Even as one slain, who hath no longer breath
Nor any stir of blood; so wan he was,
So motionless. But there came by that way
A shepherd-boy, who saw Siddârtha lie
With lids fast-closed, and lines of nameless pain
Fixed on his lips -- the fiery noonday sun
Beating upon his head -- who, plucking boughs
From wild rose-apple trees, knitted them thick
Into a bower to shade the sacred face.
Also he poured upon the Master's lips
Drops of warm milk, pressed from his she-goat's bag,
Lest, being of low caste, he do wrong to one
So high and holy seeming. But the books
Tell how the jambu-branches, planted thus,
Shot with quick life in wealth of leaf and flower
And glowing fruitage interlaced and close,
So that the bower grew like a tent of silk
Pitched for a king at hunting, decked with studs
Of silver-work and bosses of red gold.
And the boy worshipped, deeming him some God;
But our Lord gaining breath, arose and asked
Milk in the shepherd's lota. "Ah, my Lord,
I cannot give thee," quoth the lad; "thou seest
I am a Sudra, and my touch defiles!"

(Edwin Arnold 1949, Page 92)

నీరసించి కళ్ళు తెరవలేని స్థితిలో మరణించిన వాని లాగా కదలక, మెదలక ఎముకల గూడుకి

తోలు తొడిగి వుందా అన్నట్లు కన్పిస్తున్న సిద్ధార్థుని చూచి ఒక గొర్రెల కాపరి కుమారుడు తన దగ్గరున్న మేకల్లో ఒక ఆడమేక పొదుగుపాలని పిండి బుద్ధుని ఎండిపోయిన పెదాలపై చిమ్మాడు. మధ్యాహ్న సమయంలో ఎండ వేడి తీవ్రంగా సిద్ధార్థుని తలపై పడుతుంటే ఆపిల్ చెట్ల కొమ్మలతో బుద్ధుని ముఖంమీద ఎండపడకుండా కాపాడి ఆ బాలుడు జంబుక కొమ్మల రసం పిండి పోసి ప్రాణం నిలబెట్టాడు. గ్రంథాల్లో చెప్పిన వైద్యం తెలిసిన వాడు కాబట్టి అలాచేసి బుద్ధుని ప్రాణాలు కాపాడాడు. తేరుకున్న బుద్ధుని తేజస్సు చూసి ఏ భగవంతుడో అని బాలుడు బుద్ధుని పూజించాడు. బుద్ధుడు గొర్రెల కాపరి లోటా (పాత్ర) లో పాలు ఇమ్మని అడిగితే ఆ బాలుడు 'ఓ దేవా ! నేను ఇవ్వకూడదు, నేను శూద్రకులానికి చెందినవాణ్ణి, నేను ముట్టుకుంటే మీరు మలిన పడతారు అని కుల తత్వం గురించి వివరించగా, బుద్ధుడు ఆ బాలునితో మానవులందరి శరీరం మాంసంతోనే నిర్మితమైంది, రక్తంలో కులం లేదు, కళ్ళనీళ్ళలో కులం లేదు, అందరి కన్నీళ్ళు ఉప్పగానే ఉంటాయి. ఎవ్వరూ పుట్టుకతో నుదుట తిలకం పొందలేదుకదా! పవిత్రమైన మాలతో ఎవరూ జన్మించ లేదు కదా! అప్పుడు ఒకడు ద్విజుడు ఎలా అవుతాడు? అని కులతత్వాన్ని ప్రశ్నించి, నా సోదరుడా ఆ పాలు ఇవ్వు అని త్రాగాడు. బాలుడు ఆనందంగా పాలు అందించాడు! ఆ కాలం నాటి కులతత్వాన్ని ప్రశ్నించిన బుద్ధుని జీవిత సంఘటనల్ని ఆర్నాల్డ్ చక్కగా వర్ణించారు.

తిరుపతి వేంకటకవులు గోపబాలుని కథ ఎక్కువ భాగం వచనంలో వివరించారు. సిద్ధార్థుడు నిరంతర జిజ్ఞాసతో ఆహారం మరచిపోయి కృశించి పోయి స్పృహ తప్పి మరణించిన వానిగా మూర్ఛిల్లి పడిపోయిన వానిని (గోపకుల బాలుడు) గొర్రెలకాపరి కుమారుడు చూసి వడ దెబ్బతగిలిన వాడని తెలుసుకొని జంబూక కొమ్మలు నరికి నాలుగు దిక్కులలో పాతి నీడనిచ్చే విధంగా ఆకుల్ని పరిచి ఎండ పడకుండా పర్ణకుటీరం కట్టినట్లు వర్ణించారు. ఆ బాలుడు ఆ మహానుభావుని తాకితే పాపం తగులుతుందని తన మేకల్ని సిద్ధార్థుని దగ్గరకే తీసుకువెళ్ళి పాలు నోట పిండే వాడని వర్ణించారు. ఇలా కొంత కాలం జరిగేసరికి ఆ జంబూకపు కొమ్మలు చిగురించి పొదలాగ అల్లుకున్నాయి. ఆ బాలుడు బుద్ధుని దైవంగా పూజించినట్లు వర్ణించారు. ఒక రోజు సిద్ధార్థుడు తెలివి వచ్చిన తరువాత బాలుని చేతిలో వున్న పాలకుండ అడగగా వాడు నేను గోపాలకుణ్ణి నేను తాకిన వాటిని నీవు తాకితే దోషం అని కులం తత్వం వివరించగా, సిద్ధార్థుడు ఆ బాలునితో పలికిన పలుకుల్ని కవులు సీస పద్యంలో వర్ణించారు.

సీ ॥ నీ శరీరమునందు నెత్తురు నా శరీ
రము నుందు మంచి దుగ్ధములు గలవె
నా తల్లిదండ్రులు నన్నుఁ గాంచిన రీతి

నీ తల్లిదండ్రులు నిన్నుఁ గనరె

నాకున్న రీతిని గాక నీకఖిలావ

యవముల లోప మెండైనఁ గలదె

నీ కంట నుప్పనీరుండి నాకంటఁ

జప్పని రుచిగల జలము గలదే

తే.గీ॥ " మోముపయి బొట్టు, జందెంబు బుజమునందు

వర్తిలెనె జన్మమంద యెవ్వరికిఁ గాని

యీవుతాఁకిన మాత్రాన యేల పాలు

నేఁ గొనందగ దంటిని నిజము చెపుమ "

(తిరుపతి వేంకటకవులు 1956, పుట 129-130)

సిద్ధార్థుడు, గొర్రెల కాపరి కుమారునికి నీ శరీరంలో రక్తం, నా శరీరంలో మంచి పాలు లేవు, నీ తల్లిదండ్రులు నిన్ను కన్నట్టు, నన్ను కన్నారు నీకున్నట్టుగానే నాకు అవయవాలున్నాయి. అధికంగా నాకు ఏమి లేవు, నీకంట్లో ఉప్పని నీరు, నాకంట్లో రుచికల నీరుందా? పుట్టుకతోనే ముఖం మీద బొట్టు, జంధ్యం ఎవరికైనా వుందా? నీవు ముట్టుకున్నంత మాత్రానికే నేను పాలు ఎందుకు తాగకూడదో నిజం చెప్పు అని సిద్ధార్థుడు బాలుణ్ణి ప్రశ్నించినట్లు వర్ణించారు. ఈ కథలో తిరుపతి వేంకటకవులు ఆర్నాల్డ్ కవి భావం గ్రహించి స్పష్టంగా చిన్న చిన్న మార్పులతో వర్ణించారు.

### 4.6.3 ఇంద్ర దేవాలయంలో వేడుక :

సిద్ధార్థుడు ధ్యానం చేస్తుండగా అక్కడ ఇంద్రుని దేవాలయంలో వేడుక గురించి ఆర్నాల్డ్ కవి వర్ణించారు.

"A band of tinselled girls, the nautch-dancers

Of Indra's temple in the town, with those

Who made their music -- one that beat a drum

Set round with peacock-feathers, one that blew

The piping bánsuli, and one that twitched

A three-string sitar. Lightly tripped they down

From ledge to ledge and through the chequered paths

To some gay festival, the silver bells
Chiming soft peals about the small brown feet,
Armlets and wrist-rings tattling answer shrill;
While he that bore the sitar thrummed and twanged
His threads of brass, and she beside him sang --

"Fairgoes the dancing when the sitar's tuned;
Tune us the sitar neither low nor high,
And we will dance away the hearts of men.
The string overstretched breaks, and the music flies
The string o'erslack is dumb, and music dies;
Tune us the sitar neither low nor high."

So sang the nautch-girl to the pipe and wires,
Fluttering like some vain, painted butterfly
From glade to glade along the forest path,
Nor dreamed her light words echoed on the ear
Of him, that holy man, who sate so rapt
Under the fig-tree by the path.

(Edwin Arnold 1949, Page 93)

ఒక బృందం మెరుస్తున్న దుస్తులు, నెమలి ఈకలు ధరించిన వీధి నర్తకీమణులు నాట్యంచేస్తూంటే డప్పులు మరియు వాయిద్యాలు శ్రావ్యంగా సంగీతం వినిపిస్తున్నారు. వాటిలో భాంసురి, సితార ధ్వనులు వీనులకు విందు చేస్తున్నట్లు, ఇంద్రాలయంలో జరుగుతున్న ఉత్సవాన్ని వర్ణించారు. నాట్యకత్తెలు వెండి గంటలు, తెల్లని ముత్యాల దండలు, వజ్ర వైఢుర్యాలతో పొదిగిన ఆభరణాలతో అలంకరించబడ్డారు. ఒక స్త్రీ సితార పట్టుకుని గానం చేయటం మొదలుపెట్టింది. ఆ స్త్రీ తన మధురగాత్రంతో శూన్యంలో సీతాకోకచిలుక రంగులు తెచ్చి అద్దినట్లుగా పాడసాగింది. ఇద్దరు నాట్యకత్తెలు మాట్లాడుకుంటుండగా దారి ప్రక్కన వున్న మేడి చెట్టు క్రింద కూర్చున్న బుద్ధుడు వారి సంభాషణ విని నీచుల దగ్గర నుండి కూడా మేలైన వాటిని తెలుసుకోవచ్చుకదా అని అనుకున్నట్లు వర్ణించారు.

తిరుపతివేంకట కవులు ఈ సన్నివేశ సారాంసాన్ని మూడు పద్యాలలో వర్ణించారు.

కII “బిగువుగ సారించితివేఁ

దెగుఁ దంత్రులు, వదులు చేసితేనిని సరిగాఁ

దగతు శ్రుతి గాన సమముగఁ

దగుగతి సారింపు మీ చితారు లతాంగీ.

(తిరుపతి వేంకట కవులు 1956, పుట 131)

వీణ తీగల్ని బిగువుగా లాగితే తంత్రులు తెగిపోతాయని, వదులు చేస్తే శ్రుతి చేయటం కుదరదు కాబట్టి సమంగా, తగిన విధంగా మీటు ఓ లతాంగి అని సంభాషించుకోవటం బుద్ధుడు విని

ఉ॥ "నీచులనుండియుం దగిన నీతులు కొన్ని గ్రహింప వచ్చుఁ దం

త్రిచయముం బిగించి తెగఁ దీసినచో శ్రుతివోవు భంగిఁగా

ర్యా:య చరణంబు దేహమున కబ్బిన వేళలఁ దత్త్వ చింతయుం

దోఁచునె? యే నెఱుంగ కిటు తోరముగా మెయిఁ జిక్కఁ జేసితిన్

(తిరుపతి వేంకట కవులు 1956, పుట 131)

అల్పుల దగ్గర నుండి కూడా కొన్ని నీతులు గ్రహించవచ్చు తీగల్ని సాగతీస్తే శ్రుతి చెడి తెగిపోవునట్లుగా శరీరానికి అన్వయించుకుంటే తాత్త్వికమైన ఆలోచనలు వస్తాయా? వాస్తవం తెలుసుకోలేక శరీరాన్ని ఇలా శుష్కింప చేసుకున్నానే అని సిద్ధార్థుడు ఆలోచించి ఒక దేవాలయానికి చేరుకున్నట్లు వర్ణించారు.

### 4.6.4 సుజాత కథ :

బౌద్ధ సాహిత్యంలో సుజాత కథని ఎడ్విన్ ఆర్నాల్డ్ దీర్ఘంగా వర్ణనాత్మకంగా రచించారు. "పవిత్రుడనే" పేరుగల ఒక భూస్వామి, నీతికి నిలబడే తత్వం కలవాడు, పేదల బంధువు సేనాని అనే పల్లెలో సుఖంగా, సంతోషంగా జీవిస్తున్నాడు. అతని భార్య పేరు సుజాత అపురూప సౌందర్యవతి మృదుభాషిణి, భర్త అడుగుజాడల్లో సాంప్రదాయబద్ధంగా కుటుంబ జీవనం సాగిస్తున్నారు. కానీ వీరికి సంతానం లేకపోవడం చేత అనేక మంది దేవతల్ని పూజించేవారు మహాలింగానికి రోజుకు 9 సార్లు అనేక బహుమానాలిచ్చి పూజించేవారు. లక్ష్మీదేవిని కొలిచేవారు. చివరికి వన దేవతకు కూడా సుజాత మొక్కులు మ్రొక్కింది. తనకు చక్కని కుమారుడు పుడితే వన దేవతకు బంగారు పళ్ళెంలో శ్రేష్టమైన ఆహారం నైవేద్యంగా సమర్పిస్తానని మ్రొక్కింది. వారి కోరిక ఫలించి ఒక పండంటి కుమారుడు జన్మిస్తాడు. వన దేవతకు మొక్కుకుంది. తీర్చడానికి వెళ్ళుతుండగా బుద్ధుడు ఒక వృక్షం క్రింద నీతరసించి

పడివుంటాడు. సుజాత యొక్క సేవకురాలు బుద్ధుని గురించి చెప్తూ వనదేవతేమో? అని ఆమెకు తెలియజేస్తుంది. ఈ వృత్తాంతాన్ని ఆర్నాల్డ్ ఇలా వర్ణించారు.

“So, -- thinking him divine, -- Sujâta drew
Tremblingly nigh, and kissed the earth and said,
With sweet face bent "Would that the Holy One
Inhabiting this grove, Giver of good,
Merciful unto me his handmaiden,
Vouchsafing now his presence, might accept
These our poor gifts of snowy curds, fresh-made,
With milk as white as new-carved ivory!"
Therewith into the golden bowl she poured
The curds and milk, and on the hands of Buddh
Dropped attar from a crystal flask -- distilled
Out of the hearts of roses: and he ate,
Speaking no word, while the glad mother stood
In reverence apart. But of that meal
So wondrous was the virtue that our Lord
Felt strength and life return as though the nights
Of watching and the days of fast had passed
In dream, as though the spirit with the flesh
Shared that fine meat and plumed its wings anew,
Like some delighted bird at sudden streams
Weary with flight o'er endless wastes of sand,
Which laves the desert dust from neck and crest."

(Edwin Arnold 1949, Page 94)

మూడునెలల పసికందు ఇంకా ఆమె వక్షస్థలంపై తలవాల్చి నిద్రిస్తున్నాడు. ఆ బాలుని చిట్టి

వ్రేలు ఆమెకు పచ్చని చీర పట్టుకొని వుంటే తల్లి మనస్సు సంతోషంతో నిండిపోయింది. సుజాత సేవకురాలు బుద్ధుని చూసి కేకలు వేస్తూ అడవిలో వుండే దేవుడు ఇక్కడ వేంచేశాడు. అతని చుట్టూవున్న వెలుగు, ముడుచుకొని వున్న ముని వేళ్ళు, స్వర్గం వంటి ప్రశాంతమైన కళ్ళు భగవంతుణ్ణి తలపిస్తున్నాయని కేకలు వేసింది. సుజాత బుద్ధుని దగ్గరకెళ్ళి పరమాత్ముని పాదాలకు నమస్కరించి నేలను ముద్దాడి ప్రసాదాలు, పంచభక్ష్య పరమాన్నాలు స్వామికి సమర్పించి అత్తరు పూసింది ఎన్నోరోజుల నుండి ఆహారం లేక నీరసించి నిర్జీవంగా పడున్న బుద్ధునికి సుజాత పెట్టిన ఆహారంతో పునర్జీవం వచ్చినట్లైంది. బుద్ధుని పూజించి సూజాత మెల్లగా ఓ దేవా! నా కానుక స్వీకరించి నాకు మేలు చెయ్యమని వేడుకుంది. బుద్ధుడు ఏమిటది అనగా సుజాత " మా ఆవులమందలనుండి వంద (100) ఈనిన ఆవుల పాలు తీసి వాటి శ్రేష్టత్వాన్ని బట్టి వాటిలో నుండి పాతిక మరలా వాటిలో నుండి పదిహేను వాటిలోనుండి ఆరు అత్యుత్తమైన గోవుల నుండి పాలు పితికి, శ్రీగంధం , యాలుకలు, కుంకుమపువ్వు కలిపి వెండి పాత్రలో పోసి మేలైన ధాన్యంతో పాయసం వండి తెచ్చాను. ఇది నా సత్యమైన హృదయంతో సమర్పిస్తున్నాను అని ఆ బంగారు పాత్ర అందించింది. ముత్యాల్లా మెరుసున్న పాయసాన్నాన్ని ఆహారంగా స్వీకరించి బుద్ధుడు ఆమెను దీవించాడు. సంతృప్తితో తల్లీ నీ సోదరుని వంటివాడనైన నేను ఒక నాటి రాకుమారుణ్ణి, మానవజాతి విముక్తి కొరకై సత్యాన్వేషణకు ఆరు దుర్భర సంవత్సరాలు గడిపాను, సమయం వచ్చినప్పుడు నీకు సత్యాన్ని పంచుతాను అని శెలవిచ్చాడు. బుద్ధుడు సుజాతతో సంభాషిస్తూ జీవించటానికి ప్రేమమయమైన బ్రతుకు సరిపోతుందా? అని ప్రశ్నించగా సుజాత బుద్ధునికి తన జీవిత గమనాన్ని వివరిస్తుంది. ఆమె మాటల్లో భారతీయ స్త్రీల జీవన విధానాన్ని , వారి సాంప్రదాయాల్ని ఆర్నాల్డ్ కవి వివరణాత్మకంగా వర్ణించాడు.

> "It is enough for me to feel life's sun
> Shine in my Lord's grace and my baby's smile,
> Making the loving summer of our home.
> Pleasant my days pass filled with household cares
> From sunrise when I wake to praise the gods,
> And give forth grain, and trim the tulsi-plant,
> And set my handmaids to their tasks, till noon,
> When my Lord lays his head upon my lap
> Lulled by soft songs and wavings of the fan;

And so to supper-time at quiet eve,

When by his side I stand and serve the cakes."

(Edwin Arnold 1949, Page 96,97)

తన కుటుంబం ఆనందంగా గడపటానికి తన భర్త కరుణ, కుమారుని నవ్వులు ఎంతో సంతృప్తినిస్తాయి. ఇంటిని పరిరక్షించుకోవటమే తనకు మేలు అంటుంది. రోజూ ఉదయం లేచిన వెంటనే ఆ భగవంతుణ్ణి స్తుతించి అక్షింతలు చల్లుకొని తులసిమొక్కను పూజిస్తాను, దాసీలకు పనులు అప్పగిస్తాను. భర్తను తన ఒడిలో చేర్చుకొని ఆనందింప చేయటానికి పాటలు పాడుతూ, విసనకర్రతో విసురుతూ సేవలుచేస్తా, ఆకలితో వున్నప్పుడు ఆతని ప్రక్కనే ఉండి వడ్డిస్తూ సాయంత్రం భార్యగా ఆయనకు సేవలు చేస్తూవుంటా, దేవాలయంలో నా స్నేహితురాళ్ళతో కబుర్లు చెప్పుకుంటూ కాలం గడుపుతుంటే నేను అనందంగా ఎందుకు లేను, పవిత్ర గ్రంథాలలో చెప్పినట్లు ప్రయాణికులకు నీడనిచ్చే చెట్లు నాటటం కంటే ఇతరుల దాహం తీర్చే బావుల్ని త్రవ్వించటం కంటే కూడా పుత్రుడిని కలిగివుండటం మేలు అంటారు. మంచి చేసిన వారికి మేలు జరుగుతుంది. చెడు చేసిన వారికి కీడు తప్పక వస్తుంది అంటూ మంచితనం గురించి వివరిస్తుంది. జీవితంలో మోయాల్సిన బాధలున్నాయి వాటిని సహనంతో ఎదుర్కోవాలి, మరణం దు:ఖమైందే ఒకవేళ నా కుమారుడు నాకంటే ముందు మరణిస్తే నా హృదయం బ్రద్దలౌతుంది, నా భర్త నాకంటే ముందు మరణిస్తే ఆ చితిమీద నా ప్రాణాలు అర్పించుకుంటాను, నా భర్త కంటే నేను ముందు మరణిస్తే నా భర్త రాక కోసం ఎదురుచూస్తాను, నా భర్త ఆత్మకోసం ప్రేమతో నా తలమీద ప్రతి వెంట్రుకను అర్పిస్తాను, కాబట్టి నేను భయపడను అంటూ బుద్ధునికి బోధిస్తుంది, బుద్ధుడు సుజాతను పునర్జన్మ గురించి ప్రశ్నిస్తాడు. సుజాత సమాధానమిస్తుంది. చివరికి తన కుమారుని బుద్ధుని పాదాల చెంత ఉంచి వేడుకుంటుంది. ఆ బాలుణ్ణి ఉంచిన ప్రదేశంలో గొప్ప వృక్షం ఉంటుంది. అది బోధివృక్షంగా జ్ఞానానికి ప్రతీకగా పిలువబడుతుంది. లోకం సంతోషిస్తుంది.

తిరుపతి వేంకటకవులు సుజాత వృత్తాంతాన్ని స్వీకరించి ముప్పై పద్యాల్లో వర్ణించారు. సందర్భానుగుణంగా కథలో చిన్న చిన్న మార్పులు చేశారు.

ఫల్గుణీ నదీ తీరంలో సేనాని అనే పల్లెల్లో కాపురముంటున్న ధనవంతుడు, పశుసంపద అధికంగా కలవాడు, ధర్మబుద్ధికలవాడు, విజ్ఞుల్ని కొలిచేవాడు అంటూ అతని గుణాల్ని వర్ణిస్తారు. అతని భార్య పేరు సుజాత ఆమె గుణవతి వారికి సంతానం లేదనే బాధ తప్ప ఇతర కష్టాలు ల్లేవు, సంతానం కోసం చేస్తున్న పూజల్ని తిరుపతి వేంకటకవులు ఇలా వర్ణించారు.

క॥ "రాకా రాత్రుల యందు సు
తైకోదయ వాఁఛఁచేసి యేకాశీతి
ప్రాకార ప్రదక్షిణములు
తేఁ కువఁ గావించు విపిన దేవత గుడికిన్ "

సీ॥ ధ్యానంబుఁ గావించి యావాహన మొనర్చి
సింహాసనం బధిష్ఠింపఁజేసి
య ర్ఘ్యం బొసంగి పాద్యమ్మిచ్చి స్నానంబు
చేయించి నెమ్మేనుజేలఁ దుడిచి
యజ్ఞోపవీత వస్త్రాదులను నొసంగి
కుస్తూరియును మంచి గంధమలఁది
ధూప మాఘ్రూపించి దీపంబుఁ జూపించి
పదపడి మది భక్తిబాదుకొలిపి

తే.గీ॥ వన్య ఫలములు వడపప్పు వన్యమాక్షి
కంబు శాల్యోదనంబు శాకములుఁ దెచ్చి
వేడుక నివేదన మొనర్చి పాడి యిట్ట
లను దినము సేవ కావించు నాసుజాత (తిరుపతి వేంకటకవులు 1956, పుట - 132)

కుమారుని పొందాలనే కోరికతో ఇష్ట దేవత గుడి గోడల చుట్టూ ప్రదక్షిణాలు చేసి ధ్యానం చేసుకుని ఆవాహనం చేసి సింహాసనం మీద కూర్చుండపెట్టి, పాదాలు కడిగి స్నానం చేయించి చేతులతో తుడిచి యజ్ఞోపవీతం మరియు క్రొత్త బట్టలు ధరింపచేసి, కస్తూరి మంచి గంధం పూసి, ధూప దీపాలు పెట్టి నైవేద్యంగా వడపప్పు ఫలాలు అర్పించి వేడుకగా నివేదనం రోజూ చేస్తునట్లు వర్ణించారు. ఈ సందర్భంలో ఆర్నాల్డ్ కవి సుజాత దంపతులు అనేక దేవతలకు మ్రొక్కునట్లు వర్ణించారు. పై పద్యంలో పూజా సమయంలో పాటించే సాంప్రదాయాల్ని తిరుపతి కవులు వర్ణించారు. చివరికి వడపప్పు, పండ్లు ఆ భగవంతుడుకి నైవేద్యం అర్పించటం వారి అనుదిన చర్యగా వర్ణించారు. నెలతప్పి వేవిళ్ళు పడటం కూడా తిరుపతి కవులే వర్ణించారు. కుమారునికి జన్మనిచ్చిన సన్నివేశంలో సేనాని గ్రామవాసులంతా సంతోష సాగరంలో మునిగి తేలినట్లు వర్ణించారు. ఆ సందర్భంలో కవులు

క॥ " సేనానియు డెందమున న

నూనానందం బుఁజెంది నూఱులకొలఁదిన్

దానంబుఁ జేసె గోవుల

మానిత మర్యాదులైన మహిదేవులకున్ "

(తిరుపతి వేంకట కవులు 1956, పుట - 133)

సేనాని హృదయం ఆనందంతో పొంగిపోయి గొప్పవారు మర్యాదకల బ్రాహ్మణులకు వందలకొద్దీ గోవుల్ని దానంగా ఇచ్చినట్లు వర్ణించారు. కుమారుడికి మూడవ నెల వస్తుందనగా తన మొక్కు తీర్చుకోవటానికి ఆహార పదార్థాలు తల మీద పెట్టుకొని ఒక చేత్తో కుమారుణ్ణి ఎత్తుకొని ఆలయానికి సుజాత బయలుదేరి వెళ్ళుతుంది, ఆలయం అలంకరించటానికి ముందుగా పంపిన రాధ అనే దాసి వచ్చి బుద్ధుని వనదేవతగా భావించి వివరిస్తుంది. ఇక్కడ తిరుపతి కవులు సాంప్రదాయానికి ప్రాధాన్యత ఇచ్చారు. బాలింత మూడవ నెలలో బయటకు రావటం, దేవతలకి ఆ పదార్థాలు తల మీద పెట్టుకొని వెళ్ళటం మన సాంప్రదాయం ఇటువంటి సంఘటల్ని కవులు వర్ణించారు. ఇవి ఆర్నాల్డ్ కావ్యంలో లేవు. సుజాత బుద్ధునికి బోధ చేసినట్లు తిరుపతి వేంకట కవులు వర్ణించారు. బుద్ధుడు నీ వల్ల నేను తెలుసుకోదగ్గ అంశాలివి. సావధానంగా అనుమతి ఇవ్వమని అడుగగా ఆమె వివరిస్తుంది. ఆ సందర్భంలో సుజాత వినయాన్ని ఇలా వర్ణించారు.

ఆ.వె॥ " నేను మూర్ఖురాల నీ యడిగిన యర్థ

ములకు నుత్తరంబు మొదలెఱుంగ

నా యెఱింగినంత నాచే యునంత యుఁ

దెలియఁ చేతుఁ దేట తెల్లముగను"

(తిరుపతి వేంకట కవులు 1956, పుట - 135)

నేను తెలివిమాలిన దానిని. నీవడిగినదానికి మొత్తం వివరించలేను అయినా నాకు తెలిసిన దానిని వివరిస్తానని తన వినయాన్ని వ్యక్తం చేసినట్లు వర్ణించారు. చెరువులు త్రవ్వించటం, శివాలయాలు కట్టించటం, అగ్రహారాలు, ధనం,భూముల్ని దానమివ్వటం, మొక్కలు నాటించటం, కావ్య కృతుల్ని స్వీకరించటం, మొదలైన పుణ్యకార్యాలతో పాటు పుత్రుణ్ణి పొందటం అనేది కూడా స్వర్గాన్ని ప్రసాదించే సాధనాలలో ఒకటి అందుకే కుమారుని పొందటానికి అనేక మంది దేవతల్ని ఆరాధించినట్లు తెలియజేస్తుంది. ఇంకా మంచి బిడ్డల గురించి వివరిస్తూ, మంచి చేసిన వారికి మంచి జరుగుతుందని విశదపరుస్తుంది, కవులు సుజాత మాటల్ని ఇలా వర్ణిస్తారు.

కం॥ “దైవము వ్రాసిన పగిదిం

జావున్నది యే సమస్త జంతువులకుఁదాఁ

గావించు పుణ్య పాపము

లే వానికి నేని నూరకేపోవెపుడున్”.

(తిరుపతి వేంకట కవులు 1956, పుట 136)

భగవంతుడు వ్రాసిపెట్టినట్లు సమస్త జీవులకు మరణముంటుంది, చేసిన పుణ్యపాపాలు , ఊరికే పోతాయా! అంటూ నమ్మకాల్ని వర్ణిస్తారు. ఇంకా సుజాత బుద్ధునితో ఒక్క ఆవ గింజ భూమిలో నాటితే అది నశించి అనేక ఆవగింజలకు జన్మనిస్తుంది, అలాగే ఈ జన్మ నశించి అనేక జన్మలకు కారణమవుతుంది, అంతేగాకుండా జీవించి ఉంటే దుర్భరమైన కష్టాలు తండోప తండాలుగా వస్తాయని వివరిస్తుంది. భర్త తన కంటే ముందు మరణిస్తే అంటూ మొదలు పెట్టి మరణం గురించి మన సాంప్రదాయల్ని వివరిస్తుంది.

క॥ “ అపకృతి యొనరింపమియును

నుపకృతి యొనరించుచుటయును సత్కృతులం

దపియుంచుట లోనగుపు

ణ్య పరంపర నా యొనర్చు నట్టిది తలఁపన్”

(తిరుపతి వేంకట కవులు 1956, పుట 137)

మనం చేసిన పనుల బట్టి మనకు మంచి ప్రాప్తిస్తుందని కాబట్టి మరణించటం మంచి పరిణామమే అని ఉపదేశిస్తుంది. ఆసందర్భంలో సిద్ధార్థుడు

క॥ “ నీ యుపదేశము గడుభ

ద్రాయుతమై మదికినచ్చెఁదల్లీ పెరిమన్

నీయంత వాని నన్నుం

జేయుము దీవించి వృద్ధిఁజెందెద నీవున్”

(తిరుపతి వేంకట కవులు 1956, పుట 137)

నీ ఉపదేశం నా మనసుకు బాగా నచ్చి,ంది తల్లీ! నన్ను దీవించి నీయంత వాణ్ణి చేయి, నీవు ఇంకా వృద్ధి పొందుతావు అని సిద్ధార్థుడు సుజాతతో అంటాడు. సుజాత కథలో చిన్న చిన్న మార్పులతో దేశీయ సాంప్రదాయానికి ప్రాధాన్యతనిచ్చి ఆర్నాల్డ్ కంటే భిన్నంగా తిరుపతికవులు వర్ణించారు.

### 4.6.5 మరుని వృత్తాంతం :

బుద్ధుడు బోధివృక్షం క్రింద తపస్సు చేసుకుంటుంటే ఆయన్ని గుర్తుపట్టి, ఈ మానవాళిని రక్షించటానికి పూనుకుని సత్యాన్వేషణ చేస్తున్నది. అతడే అని చీకటికి అధిపతియైన 'మరుడు' బుద్ధుని ధ్యానం చెడగొట్టమని తన ఆధీనంలోని దుష్ట శక్తులకు ఆజ్ఞాపిస్తాడు. దీనిని ఆర్నాల్డ్ ఇలా వర్ణిస్తారు.

"....................But he who is the Prince
Of Darkness, Mara -- knowing this was Buddh
Who should deliver men, and now the hour
When he should find the Truth and save the worlds --
Gave unto all his evil powers command.
Wherefore there trooped from every deepest pit
The fiends who war with Wisdom and the Light,
Arati, Trishna, Raga, and their crew
Of passions, horrors, ignorances, lusts."

(Edwin Arnold 1949, Page 100)

దుష్ట శక్తులైన ఆర్తి (దు:ఖం) తృష్ణ (కోరిక) రాగ (అనురాగం) వీటి గుణాలు బుద్ధుని రకరకాలుగా బాధించసాగాయి. అజ్ఞానం, కామ, కోరికలు, దు:ఖాన్ని కలిగించి భయపెడుతూ రకరకాలుగా బాధించి, బుద్ధుణ్ణి అస్యహించుకొనేట్లు చేశాయి. ఇవన్నీ మనస్సు కుదిపేశాయి. ఇవి వెలుగు, విజ్ఞానంతో విపరీతంగా పోరాటం చేశాయి బుద్ధునితో ఆ రాత్రంతా పోరాటాలు చేస్తూనే వాటిలక్ష్యం సత్యాన్ని బుద్ధుడి నుండి దూరం చేయటం కోసం రకరకాల ప్రయత్నాలు చేశాయి. కొన్ని సార్లు ప్రలోభపెట్టి, కొన్ని సార్లు భయపెట్టి, పెద్ద పెద్ద ఉరుములు మెరుపులతో పెద్ద గాలులతో అంధకారమయం చేశాయి. ఆకాశం బ్రద్దలైపోయిందా అన్నట్లు భయానక వాతావరణం సృష్టించాయి. కొన్ని సార్లు బుద్ధుని మనసును కలవర పరిచాయి. జ్ఞానాన్ని దూరం చేసే ప్రయత్నం కొంత మేర నెరవేరింది. నరకం చూపించటానికి ప్రయత్నించాయి. ఆ నాటిరోజు రాత్రి సత్యం బుద్ధుని దరిచేయకుండా భీకర యుద్ధం చేశాయి, మృత్యు సంగీతం వినిపించాయి. కొన్ని సార్లు బుద్ధుని కి తనమీద తనకే అనుమానం కలిగేలా చేశాయి, ఆ ప్రాంతమంతా దెయ్యాలమయమైపోయింది. మేఘాలు క్రమ్మినట్లు కమ్మేశాయి, మోసపు మాటలు పలుకుతున్నాయి.

అవి ఎంత ప్రయత్నించినా చివరికి ఆ ప్రయత్నమంతా వ్యర్థమైపోయింది. బుద్ధుడు మాత్రం చలించకుండా అంతరాత్మలో ధ్యానిస్తూనే ఉన్నాడు. నేను వేదాల్లో చెప్పిన దాన్నే జరిగిస్తానన్నాడు. మరలా మరుడు తన ఆధీనంలో వున్న ప్రధాన పాపాల్ని పురిగొల్పాడు. ఆర్నాల్డ్ దానిని ఇలా వర్ణించాడు.

"The ten chief Sins came -- Mara's mighty ones,
Angels of evil -- Attavâda first,
The Sin of Self, who in the Universe
As in a mirror sees her fond face shown,
And crying "I" would have the world say "I,"
And all things perish so if she endure.
"If thou be'st Buddh," she said, "let others grope
Lightless; it is enough that thou art Thou
Changelessly; rise and take the bliss of gods
Who change not, heed not, strive not.
.......................................................
...................................................... ."

(Edwin Arnold 1949, Page 100,101)

ఆ పది ప్రధాన పాపాలు ఒక్కొక్కటి బుద్ధుని ధ్యానం నుండి తప్పించటానికి ప్రయత్నాలు చేస్తున్నాయి, ముందు అతివాది వెళ్ళి అహం అద్దంలో ముఖం చూసినట్లు చూసుకొని తల వంచుకుని బుద్ధునితో సంభాషించింది. ఒక్కొక్క పాపం బుద్ధునితో సంభాషిస్తున్నాయి. ఈ మానవాళిని మా విషపుకోరల నుండి, మా మాయలు మరియు చీకటిచెరల నుండి, మా అగ్ని కీలల నుండి, కాపాడేదెవరు? అని ప్రశ్నిస్తుంటే వాటికి బుద్ధుడు సమాధానాలిస్తూ, చిక్కుముడుల్ని విప్పి, ధర్మం తెలుసుకొనేట్టు చేస్తున్నాడు. బంధ విముక్తుడైన మానవుడు, రాళ్ళు, రప్పల్ని పూజించటం మానేలా చేసేవాణ్ణి నేనే అని వాటికి సమాధానమిచ్చాడు. ఇంతలో వేశ్య, విటుల స్వభావాలతో, చీకటే తన అభిమతమైన మూడవ పాప దేవత బుద్ధుని ముందు ప్రత్యక్షమైంది. అపనమ్మకాలతో, మంత్రతంత్రాలతో ఆత్మల్ని సైతం తన ఆధీనంలో నిలుపుకొని ఆడించే శక్తి కలది, నరకలోక తాళాలు తన ఆధీనంలో నిలుపుకొని, స్వర్గద్వారాలు తెరవగలిగే సామర్థ్యం కలది, ఎంత సాహసం, మా పవిత్ర గ్రంథాల్ని, మా దేవతల రాజ్యాన్ని నాశనం చేయగలవా?

మేము తలచుకుంటే మీ దేవాలయాల్ని నిర్మానుష్యంగా మార్చగలం, మీ పూజారుల్ని, దేవతల్ని, రాజ్యాల్ని కుదిపేయగలం అని పలుకగానే బుద్ధుడు సమాధానమిస్తూ, నన్ను ఆపగలవు కానీ ‘ సత్యం ’శాశ్వితంగా నిలుస్తుందని  అంటాడు. వెంటనే ప్రేమ రాజ్యానికి ప్రభువు, ఆనందకర రాజ్యానికి పాలకురాలైన ‘కామం’ ఎంతో ఉత్సాహంగా, ధైర్యంతో నవ్వుతూ బంగారు రంగు  విల్లు ధరించింది. ఆ వింటి చివర ఎర్రని వికసించిన పువ్వులు అలంకరించబడ్డాయి, పంచ కోరికలనే మంటలతో వేగంగా హృదయాంతరాలలోకి చొచ్చుకుపోగల బాణాలన్నీ బుద్ధుని చుట్టుముట్టాయి, ప్రేమ గొప్పతనాన్ని మధురమైన పదాలలో అందంగా సంగీతాత్మకంగా పాడుతున్నాయి. ఆ సంగీతం  వింటున్న నక్షత్రాలు, చంద్రుడే వాటి కక్ష్య తప్పి పాడుతుంటే మానవ మాత్రుడు ఈ మూడు లోకాల్లో ఇంకెక్కడ నిలువగలడు, అంటూ కామిడి గొప్పతనాన్ని ఆర్నాల్డ్ కవి ఇలా వర్ణించాడు.

“This the true heaven where mortals are like gods,
Makers and Masters, this the gift of gifts
Ever renewed and worth a thousand woes.
For who hath grieved when soft arms shut him safe,
And all life melted to a happy sigh,
And all the world was given in one warm kiss?
So sang they with soft float of beckoning hands,
Eyes lighted with love-flames, alluring smiles;
In dainty dance their supple sides and limbs
Revealing and concealing like burst buds
Which tell their color, but hide yet their hearts.
Never so matchless grace delighted eye
As troop by troop these midnight-dancers swept
Nearer the Tree, each daintier than the last,
Murmuring "O great Siddârtha! I am thine,
Taste of my mouth and see if youth is sweet!"
Also, when nothing moved our Master's mind,

Lo! Kama waved his magic bow, and lo!

.................................................................................. ."

(Edwin Arnold 1949, Page 102)

ఓ సిద్ధార్థుడా కాంతులతో నిండిన కన్నులు, ప్రేమ వెలిగించే అగ్ని, స్వచ్ఛమైన నవ్వు, ఇక్కడ ఆనంద తాండవం చేస్తున్నాయి, అద్భుతమైన రంగులతో నిండిన ప్రపంచంలోని వీటన్నింటిని స్వీకరించటానికి, నా వద్దకు రా! యవ్వనం ఎంత మధురంగా వుందో చూడని కాముడు మాట్లాడుతూ, సిద్ధార్థుని లొంగ తీసుకోవటానికి మాయాబాణాల్ని సంధించాడు. నృత్యకారుల సమూహం ముందుకొచ్చింది, వారు యశోధర ధరించే వస్త్రాలు అటువంటి హావభావాలతో, చూపులతో బుద్ధుని సమీపించి వారి చేతుల్ని చాపి బుద్ధుని ఆహ్వానిస్తూ అతని కౌగిలి కోసం పరితపిస్తూ నీ కోసం నేను మరణిస్తానంటుంది, మనం స్వర్గాన్ని చూసాము అంటూ ఏడుస్తూ తిరిగిరా! సిద్ధార్థ తిరిగిరా! నా పెదాల్ని మళ్ళీ ముద్దిడు నా పవిత్ర వక్షాల్ని నీకు ఒక్కసారి అందించనివ్వు ఈ పసలేని కలలన్నీ ఇక ముగిసిపోతాయి అంటూ బుద్ధుని సమీపిస్తుంది. అప్పుడు బుద్ధుడు కామవాంఛలో పుట్టిన అగ్ని స్వచ్ఛమైందికాదు, కోరికతో పుట్టిన నవ్వు స్వచ్ఛమైంది కాదు, మోహం వశమై ఉన్న వారు సత్యాన్ని తెలుసుకోలేరు, స్థిరచిత్తులు చివరికి సత్యమార్గానికే వెళతారు అని సమాధానమిచ్చాడు. అప్పుడు ద్వేషం ముందుకొచ్చి బుద్ధునితో ఇలా పలికింది, విషపూరితమైన పాలు తన రెండు చేతులతో పట్టుకుని దానిలో మత్తుపదార్థం కలుపుతూ, తిట్లు శాపనార్థాలు అందులో వేస్తూ కోపంతో బుసకొడుతూ, ఓ పుణ్యాత్ముడా ! అంటూ బుద్ధుని పలకరిస్తూనే నల్లని పాముని తన కొంగు వెనుక దాచి, రూపరాగంతో, అందంతో, మోహంతో, గర్వంతో, సుతిమెత్తగా ఆకళింపు చేసుకోవటానికి ప్రయత్నిస్తూ మూర్ఖత్వాన్ని, భయాన్ని, తప్పుని తోడ్కొనివచ్చి ఆచీకటి రాత్రిలో, వేళ్ళు రూడించుకుపోయిన కొండల మధ్య నుండి ఆకాశంలో ముక్కలుగా విరిగిన మబ్బుల్లో నుంచి, నల్లని గాలిలాగా మారిన ఆ రాక్షస ముఖాల వార్ని బుద్ధుడు చూశాడు. మీరంతా నరక లోతుల్లోకి వెళ్ళండని గద్దించగానే ఎవ్వరూ బుద్ధుని తాకలేకపోయారు, అప్పుడు బుద్ధుని ముఖం పున్నమినాటి చంద్రునిలా బోధివృక్షం క్రింద వెలిగిపోతుందని ఆర్నాల్డ్ రమ్యంగా వర్ణించారు.

కాముని వృత్తాంతాన్ని తిరుపతి వేంకట కవులు స్వల్పమార్పులతో స్వీకరించారు, నిర్వాణం కొరకు బుద్ధుడు తపిస్తున్నాడని తెలుసుకున్న కాముడు సహించలేక దు:ఖంతో చింతిస్తుంటే కాముని కుమారులు, కుమార్తెలు వచ్చి నీ దు:ఖానికి కారణమేమిటని ప్రశ్నించి బుద్ధుని తపస్సే కారణమని తెలుసుకొంటారు కాముడు తన సంతానంతో ఇలా జరిగితే మన వంశం నాశనమౌతుంది. ఇతడు జ్ఞానికాక ముందే నా

బాణాల చేత తపోభంగం చేయాలని నిర్ణయించుకొని తన పరివారంతో రాముని రూపంలో బయలుదేరినట్లు వర్ణించారు. ఈ రకమైన వర్ణన ఆర్నాల్డ్ కావ్యంలో లేదు. శ్రీరాముణ్ణి ఇటువంటి హీనమైన పనికి వినియోగించటంలో తిరుపతి వేంకట కవుల ఆంతర్యం ఏమై ఉంటుందో చర్చించాలి. రాముని రూపంలో వచ్చిన కాముడు కళ్ళు పెద్దవి చేసి గర్జిస్తూ

శా॥ "ఓరీ, క్షత్రియ పోత! ముక్తిఁ గనఁబో నుద్యోగమున్ మాని యిం
పారం గోరు మభీష్ట మిచ్చె దను ధర్మాసక్తి వర్జింపుమా
నారాచంబిది మేని మీఁదఁ బడెనే శాశంబుఁగావించు నీ
ధీ రత్వంబును నైష్ఠికత్వమును ఖ్యాతిన్నీతియున్ జాతియున్".

ఉ॥ పుట్టితి వార్య పూజ్యమగు భూవర వంశమునందు ముష్టిఁజే
పట్టుట ఖ్యాతియా! ప్రజల పాలనఁజేయుట ఖ్యాతిగాని, యి
ప్పట్టున నైన నాపలుకు పల్కులు సుంతశ్రవోయుగంబునం
బెట్టుము, పెట్టవేని మది బీరము ధైర్యముఁ గాచు కొమ్మిఁకన్".

(తిరుపతి వేంకట కవులు 1956, పుట 139)

ఓ క్షత్రియ పుత్రా! ముక్తి కనుక్కోవాలనే ప్రయత్నం మాను, నీకిష్టమైన దానిని కోరుకో ఇస్తాను అంతేకాదు, ధర్మం మీద ఆసక్తి మాను, ఇది నా రాజ్యం, నా మీదకి వస్తే నీ గొప్పతనం, ధైర్యం, నీతి, జాతి, సర్వ నాశనం చేస్తా అని హెచ్చరించాడు, అంతేగాకుండా, గొప్పవారిచే పూజింపబడే రాజ వంశంలో పుట్టి ముష్టెత్తుకోవడం గొప్పా? ప్రజల్ని పాలించటం గొప్ప గానీ ఇప్పటికైనా నా మాట చెవులారా అలకించు, లేకపోతే మనస్సులో ధైర్యం తెచ్చుకుని కాచుకోమని చెప్పి కాముడు తన విల్లుబాణాలు సిద్ధం చేసుకుని కుమారుల్ని, కన్యల్ని, ముందు పెట్టి బాణాలు వదిలాడు, కానీ బుద్ధుడు వాటికేమాత్రం చలించలేదు, కాముడు ఆశ్చర్యంతో పాటు మనస్సులో కృంగిపోయాడు. ఈ వర్ణనని తిరుపతి కవులు

చ॥ వలిమల రాచబిడ్డ యగు పార్వతికై మును శూలి చిత్తముం
గలఁచిన బాణమున్ సరకుగైకొనఁ డక్కట, నేను శంకరుం
గెలిచిన వాఁడఁగానొ! యిది కీడ్యడఁ జేసినయమ్మొ గాదొ! నా
బలము క్రమంబుగాఁ దఱఁగి పాడ్వడెనో, యనిలోఁ దలఁకుచున్".

(తిరుపతి వేంకట కవులు 1956, పుట 140)

పూర్వం పార్వతీదేవి మనస్సునే గెలిచిన ఈ బాణాన్నే బుద్ధుడు లెక్క చేయలేదు, నేను ఆ పరమశివుణ్ణి గెలిచిన వాణ్ణి, , నా అంతటి వాడికేమైనా కీడు సంభవించబోతుందా? లేక నా బలం తగ్గిపోయిందా అని తలంచుకొని రతీదేవి కూడా ఈతని ప్రతాపానికి సరిపోదువనీ కాబట్టి భూతగణాలకే ఇతడు లొంగుతాడు అనుకుని వాటిని తలంచుకున్నాడు. భూత గణాలు వెంటనే ప్రత్యక్షమై బుద్ధుణ్ణి అనేక రకాలుగా బాధించసాగాయి, కానీ ఆ శాక్యరాజు ఏమాత్రం భయపడకుండా, ధైర్యంగా కన్రలా బిర్రబిగుసుకుని తపస్సు చేసుకుంటూనే వున్నాడు. ఆ సమయంలో మన్మథునికి అకస్మాత్తుగా ఆకాశవాణి మాటలు వినిపించాయి.

శా॥ "ఓరీ!మార! యిఁకేల మానుమురు నీయుద్యోగ మీ మౌని యా
చారంబుం దెగఁదీయ నీతలమె? విజ్ఞానంబు నానాభవో
దారంబై ఘటియించె నీతనికి; సూర్య చంద్రమోవహ్నులుం
బారా వారము లాఱుఁగాని చలియింపండీ తఁడింతేటికిన్",

(తిరుపతి వేంకట కవులు 1956, పుట 141)

ఓ మారా! నీ ప్రయత్నం ఇంకెందుకు మానరా! ఈ ముని తపస్సు చెడగొట్టటం నీ తరమా! విజ్ఞానం అనేక విధాలుగా అతని వశమౌతుంది. సూర్య చంద్రుల నాశనమైనా, సముద్రాలు ఇంకినా ఇతడు చలించడు. ఇంకెందుకు నీ ప్రయత్నం, అజ్ఞానమనే చీకటి, రత్నం యొక్క తేజస్సు ఆర్పగలదా? అంటూ అనేక ఉదాహరణతో పోల్చి నీ తాహతకు మించిన పనికి పూనుకున్నావు. నీబుద్ధి బూదిగాను! గొప్ప కీర్తి నాశనం చేయుట తగునా! ఛీ పాడు తెగువ చాలించు మారా అని వినిపించింది. ఆ మాటలు విని బుద్ధుడు ఈ లోకంలో అజ్ఞానం పోగొట్టి, జ్ఞానం వెల్లివిరిసేట్లు చేస్తే నేను ఏ విధంగా తిరగగలను? దీనికి తగిన విధంగా చేస్తానని శత్రుగణాల్ని ప్రేరేపించాడు. అప్పుడు కామ, క్రోధ, లోభ, మోహం మొదలైనవి లలితుడైన బుద్ధుడుకి ఆశలు కల్గించి అతని మనస్సు కలవర పరచాయి, కోరికలు పుట్టాయి, క్రోధం పెరిగింది, మనస్సులో మదం చేరింది, అయనప్పటికీ అంతలోనే బుద్ధునిలో పంతం పెరిగింది, దుస్థితుల్ని మనస్సులో చేరనియ్యలేదు. ఈ చేష్టలన్నీ మదనుడివే అని బుద్ధుడు గ్రహించాడు. చివరికి మదనుడి ప్రయత్నాలు విఫలమయ్యాయి. తరువాత దిక్కులన్నీ తెల్లని కాంతులతో వెలుగుతున్నాయి, భూమండలం నిర్మలంగా కన్పిస్తుంది, జీవులకు (ప్రాణులకు) మేలు జరిగింది. దివ్య దృష్టి ఉదయించింది బుద్ధునికి జ్ఞానోదయమైందని వర్ణించారు.

### 4.6.6 బుద్ధుడు సంబోధిగా మారుట :

బుద్ధుడు పవిత్రమైన బోధివృక్షం క్రింద ఆసీనుడై తపస్సు కొనసాగిస్తూ జ్ఞాన లోతుల్ని శోధిస్తున్నాడు. ఆ స్థితిని వర్ణిస్తూ ఆర్నాల్డ్ కవి

"............................. In the third watch,
The earth being still, the hellish legions fled,
A soft air breathing from the sinking moon,
Our Lord attained Sammâ-sambuddh; he saw
By light which shines beyond our mortal ken
The line of all his lives in all the worlds,
Far back and farther back and farthest yet,
Five hundred lives and fifty. Even as one,
At rest upon a mountain-summit, marks
His path wind up by precipice and crag,
Past thick-set woods shrunk to a patch; through bogs,
Glittering false-green; down hollows where he toiled
Breathless; on dizzy ridges where his feet
Had well-nigh slipped; beyond the sunny lawns,
..........................................................................
.......................................................................... ."

(Edwin Arnold 1949, Page 104)

బుద్ధుడు జ్ఞానార్జనలో లీనమై సత్యం యొక్క అంతం శోధిస్తున్నాడు. ఆయన దృష్టి అంతరాలు దాటుతుంది. భగవంతుడు " సమ్మ సంబుద్ధుడిగా" (Samma - Sambuddha) మారినట్లు వర్ణించారు, " సమ్మ సంబుద్ధ' అంటే "పరిపూర్ణ జ్ఞానోదయం" అని అర్థం. (అన్నపరెడ్డి వెంకటేశ్వరరెడ్డి 2008 మహా బౌద్ధ విజ్ఞాన సర్వస్వ నిఘంటువు పుట 425) అని అర్థం. ఆయన దృష్టి ఈ భువినుండి మరొక లోకానికి వెండి వెన్నెల ద్వీపాల్ని దాటుకొని, వెలుగుల రాజైన సూర్యుని కంటికి కన్పించని సరిహద్దుల్ని దాటి ఎన్నెన్నో అంతులేని లోకాల్ని దర్శించాడు, ఐదు వందల యాభై తరాల జీవుల్ని దర్శించాడు, బుద్ధుని క్రొత్త

జీవితం ఎలా వికసిస్తుందో, పాత జీవిత బీజం ఎలా పాదుకుందో కూడా తెలుసుకున్నాడు. జీవిత లోతుపాతుల్ని చావు పుట్టుకల రహస్యాల్ని లాభనష్టాల్ని అన్నీ నిశితంగా తెలుసుకున్నాడు, ఆ స్థితిని ఆర్నాల్డ్ ఇలా వర్ణించాడు.

“Our Lord attained Abhidjna -- insight vast
Ranging beyond this sphere to spheres unnamed,
System on system, countless worlds and suns
Moving in splendid measures, band by band
Linked in division, one yet separate,
The silver islands of a sapphire sea
Shoreless unfathomed, undiminished, stirred
With waves which roll in restless tides of change.”

(Edwin Arnold 1949, Page 105)

జ్ఞానార్జనలో భగవంతుడు “అభిజ్ఞ” పొందినట్లు కవి వర్ణించారు. అభిజ్ఞ అంటే ‘ఉన్నత జ్ఞానం’ అని అర్థం. దీనిలో ఆరు ఉన్నత బలాలు పొందుతారు. అవి 1. దివ్యచక్షువు 2. దూర శ్రవణం 3. ఇతరుల మనస్సులు తెలుసుకోవటం 4. గత జన్మలు గుర్తుచేసుకోవటం 5. అద్భుతాలు చేసే శక్తి 6. లోకోత్తర బలం (వెంకటేశ్వరరెడ్డి అన్నపరెడ్డి 2008 పుట 23). అక్కడ నుండి లోకాలు దాటుకుంటూ భగవత్ లోకాలు దర్శించాడు, భగవంతులు వారి పరిధిలో ఎంత బలవంతులో తెలుసుకున్నాడు, కాల, లోకస్థితిగతుల్ని తెలుసుకున్నాడు విశ్వసృష్టి, ప్రతిసృష్టి (Kalpa, Mahakalpa) గురించి తెలుసుకున్నాడు, మానవులెవ్వరు పొందలేని ‘జ్ఞానం ’ బుద్ధుడు సంపాదించాడు, గంగానదిలో సముద్రం వరకు ఉన్న నీటి బిందువుల్ని లెక్కించగలిగాడు, జీవిత రహస్యాల్ని తెలుసుకున్నాడు, స్వర్గజీవనం నుండి చీకటి మయమైన కాలం వరకు, మారుతున్న కాలంలో విస్తరించిన వాక్కుల్లో రగులుతున్న అంత:శక్తిని తెలుసుకున్నాడు. భావానికి అందని పదాలతో పొదగలేని అనంతమైన అవ్యయీభావమైన , వినాశనం లేనిశక్తి ఎదుగుతూ పెరుగుతూ అద్భుతమైన శక్తి విశ్వవ్యాప్తమై మంచు బిందువులోనూ , నక్షత్రపు వెలుగులోను, ఆ కాంతి కనిపిస్తుంది. అందరినీ ఏకం చేసే అద్భుత కార్యం మొదలైంది, పుత్తడిని బంగారు పనివాడు నిప్పులలో కాల్చిన విధంగా దు:ఖ కారణమైన సత్యం దరిచేరింది. అవే చతురార్య సత్యాలు. వాటిల్లో మొదటిది

పుట్టుక, చావు అనివార్యం, ఈ మాంసపు ముద్ద ఏదో ఒక రోజు కుళ్ళి మట్టిలో కలవాల్సిందే, అనందం, దు:ఖం ఒకే నాణేనికున్న బొమ్మ బొరుసులాంటివి అని వివరించాడు. ఈ భావాన్ని లైట్ ఆఫ్ ఆసియా లో ఇలా వర్ణించారు.

"Then was the Dukha-satya opened him
First of the "Noble Truths;" how Sorrow is
Shadow to life, moving where life doth move;
Not to be laid aside until one lays
Living aside, with all its changing states,
Birth, growth, decay, love, hatred, pleasure, pain
Being and doing. How that none strips off
These sad delights and pleasant griefs who lacks
Knowledge to know them snares; but he who knows
Avidya -- Delusion -- sets those snares,
Loves life no longer but ensues escape.
A helpless mirror of all shows which pass
Across his heart; and so Vedanâ grows --
'Sense-life' -- false in its gladness, fell in sadness,
But sad or glad, the Mother of Desire,
Trishna, that thirst which makes the living drink
Deeper and deeper of the false salt waves
............................................................
............................................................"

(Edwin Arnold 1949, Page 107)

జీవితంలో దు:ఖాన్ని వర్ణిస్తూ "అవిద్య" అనే పదం కవి ప్రయోగించారు. " బౌద్ధ సాహిత్యంలో 'అవిద్య' అంటే చతురార్య సత్యాలు మరియు త్రిరత్నాల గురించి, కర్మ చేసే పని తీరు తెలియకపోవటం". (వెంకటేశ్వరరెడ్డి అన్నపరెడ్డి 2008, పుట 40) ప్రతీత్య సముత్పాద సిద్ధాంతానికి ఇది ఆరంభ బిందువు,

సంసారచక్రం మొత్తం ఇక్కడ నుండే మొదలౌతుంది. అవిద్య తొలగించుకుంటే తరువాత ప్రతీత్య సముత్పాదంలో ముందుకు సాగవచ్చు అంటే సంసారచక్రంలో కొనసాగటం, దు:ఖాన్ని అనుభవించటం నుంచి బయట పడుతూ ముందుకు వెళతాడు. వీటిలో పడి కొట్టుకుంటున్నంత కాలం వ్యక్తి వాస్తవాన్ని దర్శించలేడు. హృదయం చివరికి అసహాయ స్థితిలోనుండి వేదనకు గురవుతుందని ఆర్నాల్డ్ వర్ణించాడు. దానినే కవి "Sense - Life" అన్నాడు. అది అవాస్తవమైన ఆనందం, కాని వ్యక్తిని వేదనలో పడేస్తుందని వివరించాడు. వేదన అంటే ''అనుభూతి'', 'సంవేదన' అని నిఘంటుఅర్థం. బౌద్ధసాహిత్యంలోని పంచస్కందాలలో ఇది రెండవది. దీనికే మరో అర్థం విజ్ఞానం (వెంకటేశ్వరరెడ్డి అన్నపరెడ్డి 2008, పుట 403) బౌద్ధం దీని స్వభావాన్ని బట్టి ఐదు రకాలుగా విభజించింది. అవి 1. శారీరక సుఖ సంవేదన 2. శారీరక దు:ఖ వేదన 3. మానసిక సుఖ వేదన 4. మానసిక దు:ఖ వేదన 5. తటస్థ వేదన లేదా ఉపేక్ష, ఈ ఐదు రకాల వేదనలు ఇంద్రియ బాగాలలో 22 చోట్ల కలుగుతున్నట్లు బౌద్ధ సాహిత్యం వివరిస్తుంది. ఈ వేదనే తృష్ణ (కోరిక) ఉత్పాతం కావటానికి కారణంగా చెప్పబడింది. (వెంకటేశ్వరరెడ్డి అన్నపరెడ్డి 2008, పుట 403) ఈ తృష్ణ గురించి ఆర్నాల్డ్ వివరిస్తూ

"Whereon they float, pleasures, ambitions, wealth,
Praise, fame, or domination, conquest, love;
Rich meats and robes, and fair abodes, and pride
Of ancient lines, and lust of days, and strife
To live, and sins that flow from strife, some sweet, Some bitter."

(Edwin Arnold 1949, Page 107 )

అంటూ తృష్ణ అన్నిటికి కారణమని వర్ణించాడు. అసలు తృష్ణ అంటే " దాహం " అని అర్థం, రాగ, లోభాలు కూడ సమనార్థకాలు ఇది పునర్భవ చక్రానికి మూలం, ''సుఖ, సంతోష, '' లాలసలతో అనుసంధానమైన ప్రతీ నూతన జన్మకు 'తృష్ణే' కారణం (వెంకటేశ్వరరెడ్డి అన్నపరెడ్డి 2008, పుట 176) బౌద్ధం తృష్ణ గురించి విపులంగా వర్ణించింది. ప్రతీత్య సముత్పాదం 8వ లింకులో తృష్ణను, కామ తృష్ణ, భవ తృష్ణ, విభవ తృష్ణ గా వర్ణించారు. ఇంద్రియాలకు సదృశ్యంగా ఆరు రకాల తృష్ణలు వివరించారు. అవి రూప, శబ్ధ, గంధ, రస, స్పర్శ తృష్ణలు వివరించారు. మూడు విధాల అస్తిత్వాలకు సదృశ్యంగా మూడు అస్తిత్వ తృష్ణలున్నాయి. అవి 1. కామ తృష్ణ, 2. రూప తృష్ణ 3. అపురూప తృష్ణ వీటికి అంతర్గత ప్రేరితాలైన 18 తృష్ణ కాలువలున్నాయి. వీటికి బాహ్య

ప్రేరితాలు 36 ఉన్నాయి. ఇవి మరల గత, వర్తమాన, భవిష్యత్ కాలాల్లో ఉంటాయి. కాబట్టి 36 × 3 = 108 తృష్ణ కాలువల్ని బౌద్ధం వివరించింది. బౌద్ధం వివరించిన తృష్ణ భాగాల్ని ఆర్నాల్డ్ పరిగణలోనికి తీసుకొని వర్ణించారు. ఇంకా కర్మ సిద్ధాంతం వర్ణిస్తూ

"All ills which flow from foregone wrongfulness,

And so constraining passions that they die

Famished; till all the sum of ended life --

The Karma -- all that total of a soul

Which is the things it did, the thoughts it had,

The 'Self' it wove -- with woof of viewless time,

Crossed on the warp invisible of acts --

The outcome of him on the Universe,

Gross pure and sinless "

(Edwin Arnold 1949, Page 108)

కవి వర్ణనలో కర్మ, ఆత్మను. బంధించే బంధనం అన్నారు. మాటలు, చేష్టలు వికసించే ప్రతి పని కర్మ అన్నారు. బౌద్ధం కర్మ పదాన్ని చర్యల ఫలంగా స్వీకరించలేదు. లేదా విధి రాత కూడ గ్రహించలేదు. దీనిని 'సంకల్పంగా' లేదా 'చేతనగా' పరిగణించింది. (వెంకటేశ్వరరెడ్డి అన్నపరెడ్డి 2008, పుట 101) కర్మ అంటే చర్య లేదా పని వీటిని అనుసరించి వచ్చే మానసిక కారకాలు. ఈ కర్మ చేతనాలు, కామ, వాంఛ, మనో కర్మల ద్వారా అభివ్యక్తమౌతాయి. కర్మ మూడు విధాలు 1. ఈ జీవితంలోనే విపాకం చెందేది. 2. తరువాత జీవితంలో విపాకం చెందేది. 3. అనంతర జీవితంలో ఫలితానిచ్చేది. కర్మ, కుశల, అకుశల చేతనాల కారకాల ద్వారా జరుగుతుంది, అకుశల కర్మలకు మూడు మూలాలున్నాయి అవి రాగ, ద్వేష, లోభాలు, కుశల కర్మకు మూడు మూలాలున్నాయి. అవి అలోభ, అదోస, అమోహాలు కర్మ విపాకం చెందే పరిస్థితులు లేకపోయినా, బలహీనంగా వున్నా, వ్యతిరేక స్థితులు ఎదురైనా కర్మ విపాకం జరగదు. ఇలా తార్కికంగా ఒకొక్క మెట్టు దాటుకుంటూ బుద్ధుడు 'నిర్వాణం' వైపు ముందుకు సాగుతున్నాడు. ఆ స్థితిని వర్ణిస్తూ

"Thus "finishing the Path;" free from Earth's cheats;

Released from all the skandhas of the Hesh;

Broken from ties -- from Upâdânas -- saved”

(Sir Edwin Arnold 1949, Page 108)

ఈవర్ణనలో కవి స్కంధాల గురించి ప్రస్తావించాడు. బౌద్ధ సాహిత్యంలో ఇవి ఐదు రకాలు అవి 1) రూప 2) వేదన 3) సంజ్ఞ 4) సంస్కార 5) విజ్ఞాన స్కంధాలు బౌద్ధంలో వీటి ప్రస్తావన హృదయంసూత్రంలో ప్రముఖంగా కన్పిస్తుంది (వెంకటేశ్వరరెడ్డి అన్నపరెడ్డి 2008, పుట 235) వీటిలో ‘ రూప ’ స్కంధం మానవ ‘శరీరానికి ’ సంబంధించింది, ‘విజ్ఞాన స్కంధం’ అతని ‘మనస్సుకు’ మిగతా మూడు స్కందాలు మనస్సు చేసే పనులకు సంబంధించినవి. అనంతరం బుద్ధుడు ఉపాదానాల నుండి విముక్తుడై రక్షించ బడ్డాడని ఆర్నాల్డ్ వర్ణించాడు. ఉపాదానం అంటే తీవ్ర తృష్ణతో పట్టుకు వేళ్ళాడటం (Chingning). ఇది నాలుగు రూపాల్లో వుంటుంది. అవి 1. కామ ఉపాదానం అంటే సుఖకర ఇంద్రియానుభవానికి అంటిపెట్టుకోవటం 2. దృష్టి ఉపాదానం ఏమైన కొన్ని దృష్టులకు సిద్ధాంతాలకు వాదాలకు అంటిపెట్టుకొని వుండటం 3.శీల ఉపాదానం పరమాస, వ్రతాలు, పుణ్యాలు కర్మకాండ క్రతువుల్లో కూరుకుపోవటం 4. ఆత్మ ఉపాదానం ఆత్మనువిశ్వసించి ఆత్మవాదంతో కొట్టుకు పోవడం అంటే ఆత్మనమ్మకంలో మునిగిపోవటం. బౌద్ధంలో వీటిగురించి ప్రతీత్య సముత్పాద గొలుసుకట్టులో పన్నెండో లింకులో వివరించడమైంది. బుద్ధుడు చివరికి ఈ సంకెళ్ళ నుండి విముక్తుడై రాజులకే రాజై, దేవుళ్ళకే దేవుడై వారు కూడ పొందలేని ఆనందం పొంది , పునర్జన్మ లేని నిర్వాణం (Nirvana) చేత ఆశీర్వదించబడ్డాడు, పాపరహితుడుగా, నిశ్చలుడిగా ఏ మార్పులేని ‘నిర్యాణం’ సొంతం చేసుకున్నాడు. బౌద్ధం ప్రకారం ‘నిర్వాణం’ అంటే రాగ, ద్వేష మోహాల వినాశమే నిర్వాణం - సంయుక్త నికాయం - XXXVIII పదం యొక్క అర్థం ప్రకారం నిర్+వన = నిర్వాణ అంటే కోరిక నుంచి స్వేచ్ఛ అని అర్థం బౌద్ధ ఆకాంక్షలకు ‘నిర్వాణం’ పరాకాష్ట నిర్వాణాలు రెండు రకాలు అవి 1) క్లేశాల్ని పూర్తిగా ఊదివేయుటం అంటే ఇది పంచస్కంధాలతో కూడిన నిర్వాణం సాధకుడు అర్హుడైనప్పుడు ఈ స్థితి పొందుతాడు. 2) పూర్తిగా స్కంధాల నాశనం ద్వారా వచ్చే నిర్వాణం అంటే నామరూపం లేని భవం. ఈ స్థితి అర్హతుడు మరణించినపుడు పొందుతాడు. బుద్ధుడు నిర్వాణం పొందిన సమయంలో ప్రతి అణువు, సూర్యుని వెలుగు, రాత్రి చీకటి, సుదూరపు కొండలు, విచ్చుకున్న పువ్వులు, సుతిమెత్తని గడ్డి, కలువకళ్ళ జింకలు, లేళ్ళు ఆకాశం, మబ్బుల్ని చీల్చుకుంటూ ప్రసరిస్తున్న వెలుగు అన్నీ బుద్ధుని నిర్వాణానికి నమస్కరించాయి. పిల్లలు అద్భుతమైన కాంతిని చూసి పొగిడారు. కోయిల పాటలు, వేణు గానాలు, పక్షుల కిలకిలారవాలు, తేనె కుమ్మరిస్తున్న తేనెతుట్ట, బూడిద వర్ణపు ఆవులు, చిలుకపలుకుల గొల్ల భామల అడుగులు, మైనా

సొగసైన పిలుపులు, పావురాల ప్రేమ బాసలు, ఆ సూర్యకాంతికి తేజస్సు ఇనుమడింప జేశాయి. , తెలియని శాంతి, బుద్ధుని కరుణ, ఒక ప్రసన్నత దు:ఖానికి ఓర్చుకుని నవ్వగలిగే చిరునవ్వుతో కూడిన అద్భుత సూర్యోదయం ఉదయించింది. ఈ విధంగా బుద్ధుని నిర్వాణం తరువాత ప్రకృతితో పాటు ఈ విశ్వమంతా ఆనందడోలికల్లో తేలియాడుతున్న వర్ణనను ఆర్నాల్డ్ అద్భుతంగా వర్ణించారు.

తిరుపతి వేంకటకవులు బుద్ధుని నిర్వాణానికి దారితీసిన పరిస్థితులు గానీ,జ్ఞానోదయం సందర్భంలో వర్ణించిన వర్ణనలో ఆర్నాల్డ్ స్థాయిని అందుకోలేకపోయారు, ఆ సందర్భాన్ని తేలికగా వర్ణించారు. బుద్ధుని జ్ఞానోదయానికి ముందు ప్రకృతిలో వచ్చిన మార్పుల్ని ఇలా వర్ణించారు.

క "పదపడి దిక్కులు తెల్విం
బొదలెన్ ధర నిర్మలత్వముం గనెఁ గడు మే
లొదవెన్ సత్యములకు ది
వ్య దృష్టి యుద యించె నంత న య్యనఘునకున్."

(తిరుపతి వేంకట కవులు 1956, పుట -143)

అనంతరం దిక్కులకు తెలివచ్చింది. భూమండలం నిర్మలమైంది, జీవులకు మేలు జరిగింది. ఆ ఘనునికి మేలు జరిగిందని వర్ణించారు. దివ్య దృష్టి చేత ఐదువందల యాభై జన్మల వృత్తాంతమంతా కళ్ళకి కట్టినట్లు కన్పించిందని, బాగా పురాతన కాలం నాటి మంచి చెడ్డలు, సుఖదు:ఖాలు వాటికి కారణాలు బుద్ధునికి తెలుపబడ్డాయి. అంతట బుద్ధుడు ప్రతి మనుష్యుని యోగం, పూర్వజన్మలో చేసిన పనులకు కారణాలు తెలుసుకుని సంసారం నిస్సారమైందని ఆలోచించి అనంతమైనలోకాలు, సూర్యుడు మొదలైన గ్రహమండల విశేషాలు, వాటి పుట్టుక, గతులు, మొదలైన వాటికి ఒక మహాశక్తి కారణమని, అది మన కోరిక చేతనే చీకటి నుండి వెలుగులోకి, మరణం నుండి ప్రాణస్థితికి, శూన్యం నుండి పూర్ణత్వంలోనికి, రూపం లేని స్థితి నుండి రూపస్థితిని కల్పిస్తుందని దీనికి ఔను, కాదు అనేవారు లేరని ఇదే గొప్పదని, వికార శూన్యమని, ఇదే సృష్టి స్థితిలయలకు కారణమని తెలుసుకుని ప్రతి మనుష్యుడు బ్రతికినంతకాలం చిన్న పెద్ద, జాతి, గుణ, క్రియాభేదాలు తలంచకుండా, ప్రాణహింస చేయకుండా అంతా సమానమనే భావంతో ఉత్తమ జన్మ లభించింది కాబట్టి 'నిర్వాణం' కూడా ఉత్తమంగా పొందాలని బుద్ధుడు కనిపెట్టాడు. దీనిని

కం॥ " నావల జామున ధర్మో
న్మూలన మొనరించు పాపమున ద:ఖభరం

బేలీలఁ జెలఁగునో తా

నా లోకముఁ జూచె నిశ్చలాత్ముం డగుచున్ ”

(తిరుపతి వేంకట కవులు 1956, పుట 144)

తరువాతి జాములో ధర్మనిర్మూలనం వల్ల పుట్టిన పాపం, దు:ఖ భారం ఏవిధంగా వుందో ఆ లోకం నుండి నిర్మలమైన ఆత్మకలవాడై చూశాడని వర్ణించారు. చివరికి నిర్వాణం పొందిన స్థితిని వర్ణించారు. ఆ సందర్భాన్ని ఇలా వర్ణించారు.

తే.గీ॥ “అరుణుఁడదయించె నాతని కిరణములకుఁ

దారలిన్నియు వెలవెలఁ బాఱఁజొచ్చెఁ

గొండలం దెల్ల యెడల నీ రెండ ప్రబలెఁ

గమలకుట్మలములకు వికస మొదవె”

సీ॥ పచ్చిక పట్ల పైఁబడు మంచు బిందువుల్

వజ్ర శకల పరిభ్రాంతిఁ జేసెఁ

బృథివినెల్లడఁ గాంతి విస్తరింపఁగ జొచ్చెఁ

గెంజాయ మేఘపఙ్క్తిపయినెగడె

దాళద్రుపత్రముల్ తళ తళమీఱు బం

గారు జామురముల సౌరుఁ దాల్చె

హరిణంబు లాది యౌనతి సాధు జంతువుల్

క్రమముగా మేల్కాంచఁగాఁదొడంగె,

తే.గీ॥ శుక పికాది కసర్వ పక్షులును నిదుర

లేచి సూర్యని వినుతి సల్పెడు విధమునఁ

గూయ మొదలిడెనంత నర్కుండు వొడిచె

దిక్కులం దంతకంతకుఁ దెల్విహెచ్చె”.

(తిరుపతి వేంకటకవులు 1956, పుట146)

బుద్ధునికి జ్ఞానోదయమైన స్థితిని సూర్యోదయమైనట్లు వర్ణించారు. ఆ కాంతికి తారలన్నీ వెలవెల పోవటం అని వర్ణించడంలో అప్పటి వరకు బోధించిన మత ప్రక్తలు చిన్నబుచ్చుకున్న భావన కన్పిస్తుంది.

కొండలమీదున్న నీరెండ తొలగిపోవటం, అంటే అస్పష్టత తొలగిపోయి కమలకూటాలు, వెలుగు చూశాయని వర్ణించారు. అంటే ప్రజాసమూహాలకు వికాసం కలిగిందని కవి భావన. ఆ సమయంలో ప్రకృతిని అందంగా వర్ణించారు.పచ్చిక మీద పడిన మంచు బిందువులు వజ్రంలా మెరుస్తున్ననట్లు భ్రాంతి కలిగించాయి, మేఘాల సమూహం తొలగిపోవటంతో భూమండలమంతా కాంతి విస్తరించింది. లేళ్ళు మొదలైన సాధు జంతువులు మేల్కొన్నాయి. చిలుకలు, కోయిలలు మొదలైన పక్షులు అన్ని నిద్ర నుండి లేచి సూర్యుని స్తుతిస్తునట్లుగా శబ్దాలు చేస్తున్నాయి. అప్పుడు సూర్యుని కాంతి అన్ని దిక్కుల్లో హెచ్చింపజేసినట్లు వర్ణించారు. ఇక సమాజంలో అనేక మార్పులు చోటు చేసుకున్నాయి, వర్తకులు మోసం లేకుండా తూకం తూస్తున్నారని, దొంగలు దొంగతనాలు మానేశారు, కటిక వాళ్ళు కత్తిని విడిచిపెట్టి అజ్ఞానునికి జ్ఞానం పంచిపెడుతున్నారు, రోగంతో ఉన్నవారు ఆరోగ్యవంతులయ్యారు, అన్ని జంతువులకు ఆనందం కలిగిందని వర్ణించారు. పులులు, లేళ్ళు ఒకేచోట కలిసి తిరుగుతున్నాయని, పాములు, క్రూరత్వం మాని తలవంచుకుని పోతున్నాయని, కొంగలకు చేపలు భయపడకుండా గంతులేస్తూ తిరుగుతున్నాయని, ప్రపంచమంతా ఒక్కటే అనే భావనలో ఆనందమయమైన స్థితిలో సిద్ధార్ధుడు 'బుద్ధుడైనట్లు' వర్ణించారు.

ఈ విధంగా ఆర్నాల్డు కవి ఆరవ పుస్తకంలో వర్ణించిన అంశాల్ని, తిరుపతికవులు నాల్గవ అధ్యాయంలో వివరించారు. ఆర్నాల్డు వర్ణించినంత మధురంగా తిరుపతికవులు ఈ అధ్యాయంలో ఆయా సన్నివేశాల్ని వర్ణించలేకపోయారు.

-:o:-

# 4.7. ఏడవ ఆశ్వాసం

## 4.7.1 సిద్ధార్థుని రాక కొరకు నిరీక్షణ :

సిద్ధార్థుడు శాక్యవంశాన్ని విడిచి వెళ్ళి చాలాకాలం గడిచిపోతుంది కుమారుని గురించి ఆలోచిస్తూ శుద్ధోధనుడు విచారంతో కాలం గడుపుతున్నాడు. ఆ వంశస్థులతో కలిసి, మాట్లాడక చాలాకాలం అయ్యింది. భర్త దూరమై యశోధర జీవితంలో ఏ సంతోషం సుఖం లేక ఎటువంటి అలంకరణలు ధరించక, దు:ఖంతో ఉంది. ఆమె రూపు విధవ రూపు తలపిస్తుంది. ఎప్పటికైనా సిద్ధార్థుడు తిరిగి రాకపోతాడా అనే ఆశతో ఎదురు చూస్తున్నారు, శుద్ధోధనుడు గూఢచారుల్ని వివిధ దేశాలకు పంపుతూనే వున్నాడు. విదేశాల నుండి వచ్చే వ్యాపారుల నుండి సమాచారం సేకరిస్తున్నాడు. ఆర్నాల్డ్ ఈ సందర్భాన్ని ఇలా వర్ణించారు.

“Sorrowful dwelt the king Suddhodana
All those long years among the Sakya Lords
Lacking the speech and presence of his Son;
Sorrowful sate the sweet Yasodhara
All those long years, knowing no joy of life,
Widowed of him her living Liege and Prince.
And ever, on the news of some recluse
Seen far away by pasturing camel-men
Or traders threading devious paths for gain,
Messengers from the King had gone and come
Bringing account of many a holy sage
Lonely and lost to home; but nought of him
The crown of white Kapilavastu's line,
The glory of her monarch and his hope,
The heart's content of sweet Yasodhara,
Far-wandered now, forgetful, changed, or dead.”

(Edwin Arnold 1949, Page 112)

ఈ విధంగా శుద్ధోధనుని, యశోధర దు:ఖాల్ని ఆర్నాల్డ్ వర్ణించారు.

తిరుపతి వెంకటకవులు ఆర్నాల్డ్ భావాన్ని గ్రహించినా, యశోధర దు:ఖ వర్ణన సందర్భంలో స్త్రీ సహజ స్వభావాన్ని వర్ణించారు. శుద్ధోధనుడు ప్రతి దేశానికి గూఢచారుల్ని పంపి కుమారుడు భైరాగుల్లో కలిసి పోయాడేమో అని వెతికిస్తున్నాడు. కుమారుని జాడ తెలియక రాత్రి, పగలు మనస్సులోనే చింతిస్తూ కుమిలి పోతున్నాడని వర్ణించారు. యశోధర దు:ఖాన్ని వర్ణిస్తూ

ఉ॥ "ఇంటికి నెంత దవ్వయితొ యేగతి మార్పును జెందినాడవో
కంటికి నింత బర్వయితె కట్టిఁడి మాల విధాత కక్కటా;
చంటి కుమారునైనఁ గనఁజాలు నదృష్టము నోఁచవైతి, వే
వెంటఁ జర్చించుంటివొ కొ ? వేదన నే నెటులోర్తు నాయకా!

క. బ్రతికి యె యుంటివొ? లేదే
మృతియే గనినాఁడవో? మఱేమైతివొ ? నీ
స్థితి తెలియదా యె; నేనే
గతిఁ బ్రాణము నిల్పుదానఁ గఠినాత్మికనై

క. ఈ కపిలవస్తు పురమం
దేకచ్ఛాత్రిధిపత్య మెనయక సన్న్యా
సాకులత శోక మందుట
నీకెటు తగునయ్య? ధాత నిర్దయుఁడుగదా

క. మీ యయ్యకన్న వెండియు
నాయీసుతుకన్న మఱియు నాకన్న నృపా
లా? యెంత పుణ్యవతియో
మీ యమ్మకు ధాత మున్న మృతిఁ గల్పించెన్".

(తిరుపతి వేంకట కవులు 1956, పుట 149, 150)

సిద్ధార్థుని భార్య పరమ పతివ్రత. యశోధర అనుక్షణం తన భర్త కొరకు విలపిస్తూ, దూర ప్రయాణం చేసి వచ్చేవారిని అడిగి తెలుసుకుంటూ, భర్త కొరకు వెళ్ళిన గూఢచారుల నుండి సమాచారం రాక బాధపడుతూ ఉండేదనీ, ఇంటికి ఎంత దూరమయ్యావో, ఎలా మారిపోయావో, కంటికి కనిపించకుండా ఎంత కఠినుడివయ్యావో, చంటిపిల్లాణ్ణి కూడా చూసే అదృష్టానికి నోచుకోలేకపోయావు. ఎక్కడెక్కడ

తిరుగుతున్నావో, నీవు అసలు బ్రతికున్నావో, మరణించావో, మరి ఏమైయ్యావో, ఈ బాధ నేను ఎలా భరించగలనయ్యా! నీ పరిస్థితి అసలు తెలియకుండా ఇంత కఠినంగా నేను ప్రాణాలతో ఎలావుంటాను, ఈ కపిలవస్తు పట్టణాన్ని ఏక ఛత్రాధిపత్యంగా ఏలుకోకుండా సన్యాసులతో దు:ఖించటం నీకు తగునా, ఆ భగవంతుడు ఎంత కఠినాత్ముడు, ఓ రాజా! నీతండ్రికన్నా, నా కుమారునికన్నా, నిన్ను కన్న తల్లి ఎంత పుణ్యవతో కదా! ఆమెకు ఆ భగవంతుడు ముందుగానే మరణమిచ్చాడని బాధ, అవేశం ఆపుకోలేక, ఆవేశంతో శాక్యవంశంలో జన్మించిన చక్రవర్తినీ, అదీ ఏ పాపం తెలియనివాణ్ణి ఎందుకు ఎన్నుకుని సన్యాసిని చేసి అడవుల్లో కష్టాలపాలు చేశావు! ఆ భగవంతుడికి ఏది చెయ్యాలో ఏది చెయ్యకూడదో కొంతైనా తెలియదా! అని యశోధర ఆ భగవంతుణ్ణి నిందిస్తుంది. నిస్సహాయురాలై విలపిస్తుంది. ఈ రకమైన వర్ణన ఆర్నాల్డ్ కావ్యంలో లేదు. ఇక్కడ కష్టకాలంలో స్త్రీల పరిస్థితిని, మరియు వారి సహజ స్వభావాన్ని తిరుపతి వేంకట కవులు వర్ణించారు.

### 4.7.2 యశోధర వన విహారం :

దుఃఖవిముక్తికై యశోధర వసంత కాలంలో ఒక రోజు వన విహారానికి వెళ్ళింది. వసంత శోభ ఈ భూమండలాన్నంతా ఆక్రమించిందా అన్నట్లుంది. మామిడి చెట్ల మీద నుండి వచ్చే సువాసనలు ఆ ప్రాంతమంతా విస్తరిస్తున్నాయి. అటువంటి అందమైన ఉద్యానవనంలో తామరలతో ప్రకాశించే సెలయేరు ప్రక్కనే యశోధర ఆసీనురాలైంది. ఆ ఉద్యాన సౌందర్యం వర్ణిస్తూనే యశోధర ఎంత దు:ఖంతో వుందో ఆర్నాల్డ్ కవి చక్కగా వర్ణించారు.

“Their clinging hands and meeting lips. Her lids
Were wan with tears, her tender cheeks had thinned;
Her lips' delicious curves were drawn with grief
The lustrous glory of her hair was hid--
Close-bound as widows use; no ornament
She wore, nor any jewel clasped the cloth--
Coarse, and of mourning-white--crossed on her breast.
Slow moved and painfully those small fine feet
Which had the roe's gait and the rose-leaf's fall
In old years at the loving voice of him.”

(Edwin Arnold 1949, Page 112, 113)

ఏడ్చి ఏడ్చి యశోధర కనురెప్పలు బరువెక్కాయి, చెక్కిళ్ళు కన్నీటితో తడిసి కాంతిహీనమై చిక్కిపోయాయి. దు:ఖంతో పెదాలు తడారిపోయాయి, అందమైన కురులు శోభను కోల్పోయాయి, దు:ఖ సముద్రంలో మునిగిపోయిన యశోధర ఏ అలంకరణలు ఆభరణాలు లేక వైధవ్యం అనుభవిస్తున్న స్త్రీ లాగా కూర్చుందని వర్ణించారు. ఆ వనంలో భర్తతో గడిపిన మధురక్షణాలు గుర్తుకుతెచ్చుకొని ఆతృతతో ఆ స్థలాలకు వెళ్ళి చూసుకుని మరింత ఏడ్చింది.

ఈ సందర్భంలో ఆర్నాల్డ్ కవి భావాన్ని స్వీకరించి తిరుపతి వేంకట కవులు రసవంతంగా వర్ణించారు. ఆక్కడి చల్లగాలులు విశ్రాంతికి వెళుతున్నాయా అన్నట్లు వర్ణించారు.

మ “ అలరుల్సారెకు నించు పూఁబొదలయం దందంద విశ్రాంతికై
మలయుం, దానును భర్తయు న్మునుపు సన్మానించు వృక్షాళికిం
దలఁకున్, లోనులుకుం, దిటంబుగను వంతంగాంచు శంకించులోఁ
బలవించు చెలికాని చెయ్వులకు నప్పద్మాక్షి విభ్రాంతయై”.

మ “పదముల్తొట్రిల నెమ్మనం బవియ బాష్పప్రావృతంబై వసం
త దశం జూడఁగనీక కన్నుఁగవ వంతం గూర్ప నెమ్మేన్వడం
కఁ దదాయత్త మనస్కయై యొకట నక్కాంతాలలామంబుగ
ధ్గ దకఁతంబున నొక్క కాలువ దరింగాలూఁది యాలోలయై ”

(తిరుపతి వేంకట కవులు 1956, పుట 150)

చక్కని పూల పొదల్లోకి చల్లని గాలులు ప్రవేశించి విశ్రాంతికి పూనుకుంటున్న సమయంలో మునుపు తన భర్తతో కలిసి పూజించిన వృక్షాల్ని సమీపించే సరికి యశోధరకు దు:ఖం పొంగుకొచ్చిందని ఆ దు:ఖాన్ని దిగమింగుకొని తన భర్త చేష్టలకు ఆశ్చర్యపోయింది. ఆ బాధలో నడవలేక తన పాదాలు తొట్రిల్లుతున్నాయి. కళ్ళు నీళ్ళతో నిండిపోయేసరికి వసంత శోభను చూడలేకపోయింది. ఒక కాలువ దగ్గర ఆగి భర్తతో గడిపిన ఆ కాలం గుర్తుకు తెచ్చుకొన్న సందర్భంలో స్త్రీ సహజ భావాల్ని తిరుపతి వేంకట కవులు అద్భుతంగా వర్ణించారు. “శాక్య వంశరాజు ఉత్సవం ఏర్పాటు చేశాడంటూ నన్నెందుకు పంపావు తండ్రీ! పంపినా అందరి స్త్రీల్లాగా కాక అతని మనసు నామీద ఎందుకుపడాలి? మనసుపడినా ఆత్మవిద్య మీద ఆసక్తి కలవాడని తెలిసికూడా ఆ మహాత్ముని నేనెందుకు వరించాలి? పెండ్లి చేసుకుని నన్ను ఇంత ప్రేమగా గౌరవంగా చూసుకొని ఇప్పుడిలా ఎందుకు చేయాలి? ఇలా వెళ్ళి కూడా వెనక్కి వచ్చిన వారు ఎంత మంది లేరు? అని తలంచుకుని, ఆకాశం భూమి ఏకమైయ్యేట్లు విలపించినట్లు వర్ణించారు. పెళ్ళి

విషయంలో జరిగిన పొరపాట్లకు తల్లిదండ్రుల్ని నిందించటం ఆడపిల్లలకు సహజం. దీనిని తిరుపతి కవులు చక్కగా వర్ణించారు. తండ్రిని గూర్చిన ఇటువంటి వర్ణన ఆర్నాల్డ్ కావ్యంలో లేదు. అంతటితో ఆగకుండా తనకుమారుణ్ణి కూడా యశోధర నిందిస్తుంది.

మ॥ "కొడుకా! యెంతటి దుర్ముహూర్తమున నాకు న్నీవు గర్భంబునం
బడితో నాఁటి నిశీథమంద జనకుంబైరాగి గావించి పె
క్కిడుమల్పొందఁగఁ జేయుచుంటి వకటా! యేమందు నీ చంద మె
వ్వఁడు తండ్రి న్సుఖపెట్టు వానికిఁ గదా వర్తించుఁ బుత్రుండనన్"

(తిరుపతి వేంకట కవులు 1956, పుట 152)

కొడుకా! ఎంత దుర్ముహూర్తంలో నా కడుపులో పడ్డావో ఆ క్షణం నుండి తండ్రిని బైరాగిని చేసి అనేక కష్టాల పాలు చేస్తున్నావుకదా! నీ పద్ధతి ఏమని చెప్పమంటావు ఎవ్వరికైనా తండ్రిని సుఖపెట్టే వానికే కుమారుడుండుట మేలుకదా! అంటూ స్త్రీ సహజ నైజాన్ని కవులు వర్ణించారు. తల్లిపడే దు:ఖాన్ని బాధని తెలుసుకోవాలని రాహులుడు దగ్గర్లోని వికసించిన పుష్పాల్ని కోసి తెచ్చి ఆటలాడుతున్నాడని వర్ణించారు. యశోధర తన దు:ఖాన్ని హంసలు మొదలైన పక్షులతో పంచుకున్నట్లు తన దుస్థితిని బాధను తన భర్తకు తెలియజేయమని వేడుకున్నట్లు వర్ణించారు.

చ॥. "అవని సమస్తముం దిరుగు హంస వతంసము లార ! మేటి జ
క్కవ కవలార ! నా యెఱుకఁగాంచి చరించు పికమ్ములార ! కీ
రవరములార! యెం దయిన రాసుతుజాడ లెఱుంగవచ్చె నే
నవసరముం గ్రహించి నను నాతనికి న్వచియుంపుఁ డొప్పుగన్"

మ॥ సుతుఁడేడేండ్ల వయస్సు వాఁడని యునింజూడన్మనంబందు బ
ల్కుతుకంబారఁగ నున్నవాఁడని యుఁ గోర్కుల్మిన్ను ముట్టంగనీ
సతియైనట్టి యశోధరాతురుణి యుం జాలేక ప్రాణావశే
షితయై యాగతి నిల్చియున్న దనియు న్మీఘుంబు పంపందగున్"

(తిరుపతి వేంకట కవులు 1956, పుట 152)

భూమండలమంతా తిరిగే హంసల సమూహంలారా, నా సంగతులు తెలిసిన కోయిలలారా కీవరాల్లారా ఎక్కడైనా రాజకుమారుడి జాడ తెలిస్తే నాగురించి ఆయనకు వివరించండి, నీకుమారుడు ఏడేళ్ళ వయస్సు వాడై నిను చూడాలనీ, మనసారా కోరుకుంటున్నాడని, నీ భార్య యశోధర కోరికలు

ఆకాశాన్ని తాకేట్లుగా వున్నా ఆ చిన్నది ప్రాణాల్ని నిలుపుకుంటుందనీ వెంటనే సిద్ధార్థుని నా దగ్గరకు పంపండని వేడుకుంటుంది. ఆ వర్ణన బుద్ధచరిత్రంలో మాత్రమే వుంది. ఇలా తిరుపతి వేంకట కవులు ఆర్నాల్డ్ కంటే భిన్నమైన సన్నివేశాల్ని కల్పించుకుని వర్ణించారు.

### 4.7.3 త్రిపుష భల్లకుల సమాచారం:

విషాద వదనంతో ఆలోచనలల్లో మునిగిపోయిన యశోధర దగ్గరకు చెలికత్తెలు వచ్చి మన రాజమందిరపు దక్షిణ భాగంలో హస్తినాపురం నుండి త్రిపుషకుడు, భల్లుకుడనే ఇద్దరు వ్యాపారులొచ్చారు. వారి దగ్గర విలువైన వస్తువులు, వస్త్రాలు, దంతపు వస్తువులు, సుంగధద్రవ్యాలు, చిత్రమైన పక్షుల చిత్రపటాలు మొదలైనవి వున్నాయని సమాచారమిచ్చి  వారు ఒక భిక్షుని చూశారట, పవిత్రుడైన ఆ భగవంతుడు సిద్ధార్థుడే అయివుంటాడేమో? మనందరి ఆశాదీపాన్ని వారు ముఖాముఖిగా చూశారట, ఆరాధించారట, ఆ జ్ఞాన బోధకుణ్ణి ఈ విశ్వమంతా పూజించదగిన వాడని, పవిత్రుడని అద్భుత సామర్థ్యం కలవాడని 'బుద్ధ' అనే నామంతో మానవాళిని రక్షించే రక్షకుడనీ ఆయన గురించి చెప్పటానికి ఈ వైపుకు వచ్చారని  సేవకులు సమాచారం ఇవ్వగానే యశోధరలో వచ్చిన మార్పుల్ని ఆర్నాల్డ్ కవి అద్భుతంగా వర్ణించారు.

"Then--while the glad blood bounded in her veins
As Gunga leaps when first the mountain snows
Melt at her springs--uprose Yasodhara
And clapped her palms, and laughed, with brimming tears
Beading her lashes. "Oh! call quick," she cried,
"These merchants to my purdah, for mine ears
Thirst like parched throats to drink their blessed news."

(Edwin Arnold 1949, Page 114)

తన భర్త గురించిన వార్తలు ఆమె చెవిన పడగానే ఆనందంతో శరీరంలోని రక్తం ఉరకలు వేసింది. సెలయేటి ఉధృతితో ఒక్క సారిగా లేచి నవ్వుతూ చెలికత్తెల కొరకు చప్పట్లు కొట్టింది. ఆనందం, దు:ఖం కలిసి కన్నీళ్ళు ఉబికి వస్తూ ఆమె కంటి కాటుకను చెరిపేస్తున్నాయి అంటూ యశోధరలో వచ్చిన మార్పుల్ని వర్ణించారు. ఆ వర్తకులు బుద్ధుని చూశామని ఆరాధించామని తెలియజేస్తున్న సందర్భాన్ని

ఆర్నాల్డ్ ఈ క్రింద విధంగా వర్ణించాడు.

" ...................................."We have seen

That sacred Master, Princess! we have bowed

Before his feet; for who was lost a Prince

Is found a greater than the King of kings.

Under the Bodhi-tree by Phalgu's bank

..............................................................".

(Edwin Arnold 1949, Page 115)

పవిత్రుడైన రాజగురువుని మేము చూశాము, ఆయన పవిత్రమైన పాదాల్ని మ్రొక్కాము, తన రాజ్యాన్ని పోగొట్టుకున్నా, రాజులకే రాజుగా పల్గుణీ నదీతీరంలో ఆ బోధివృక్షం క్రింద లోకాన్ని రక్షించటానికి దీక్షపూని వున్నాడని బుద్ధుని గురించి త్రిపుషకుడు వివరిస్తాడు. మానవాళి పాపాల్ని తొలగించే మార్గాల్ని బోధిస్తూ గ్రామగ్రామాలు తిరుగుతాన్నాడని, అనేక మంది ఆయన బోధలు విని అనుచరులుగా మారిపోవటం మేము చూశామని వివరిస్తారు.

ఆర్నాల్డ్ కవి వర్ణించిన భావాన్నంతటినీ తిరుపతి వెంకట కవులు ఒక్క శార్దూలపద్యంలో స్పష్టంగా వర్ణించారు. ఆ మహానీయుడు ఇక్కడికి వస్తాడని మీకు ఎలా తెలుసు అని యశోధర ప్రశ్నిస్తే త్రిపుషకుడిలా అన్నాడు.

శా॥ "తల్లీ ! యయ్యమలాత్ముఁ జూచితిమి తత్పాదద్వయి న్భక్తిసం
ధిల్ల న్మ్రొక్కితి మగ్గురుం డఖిలపృథ్వీనాథ మౌళిస్థలో
త్ఫుల్ల శ్రీఖచితాగుఁడై సుఖముగా బోధ్యాహ్వయమ్మున్సము
ద్యల్లీలమ్మును నైన మఱ్ఱికడ బుద్ధత్వంబుఁ జెందెందగన్"

(తిరుపతి వేంకట కవులు 1956,పుట 154)

తల్లీ ఆ పవిత్రుణ్ణి చూశాము, ఆయన పాదాలకు మ్రొక్కాము, ఆ గురుడు సమస్త భూమండలాన్ని పాలించే భగవంతుడై సుఖంగా బోధిస్థితిలో మఱ్ఱిచెట్టు దగ్గర "బుద్ధత్వం" పొందాడని ఆ వటవృక్షం మగధ దేశంలో ఫల్గుణీనది ఒడ్డున వుందనీ ఆ మహానుభావుడు అందరికీ మంచి బోధిస్తుంటే ప్రజలు ఆయన వెంట సమూహాలుగా వెళుతున్నారని, అంతెందుకు గాలివెంట పలుచని పత్రాలు వెళుతున్నట్లు, గోపాలకుల వెంట గొర్రెల మందలు వెళుతున్నట్లు ఆ మహానుభావుని వెంట ప్రజలు వెళ్తున్నారని

వర్ణించారు. ఆ మాటలు విన్న తరువాత యశోధర ఆనందం, దుఃఖం భరించలేక మూర్ఛిల్లి పోయినట్లు వర్ణించారు.

చ॥ "అనుడు యశోధరాబ్జముఖి యందని మ్రాని ఫలంబు చేతికం
దినగతి సంతసించుచు మది న్మతి కోరుకు లెన్నియేని నిం
పును ఘటియింపఁ దన్మయతఁబొంది పొరిఁబొరి మూర్ఛ చెందెం, నం
గనులకు నింతకంటె సుఖకాలము వేఱొకఁడెందుఁగల్గునే"

(తిరుపతి వేంకట కవులు 1956, పుట 154)

పద్మం వంటి ముఖం కల యశోధరకు అందని చెట్టు పండు చేతికందినప్పుడు కలిగే సంతోషంతో మనస్సులో ఎన్నో కోరికలు నింపుకొని తన్మయత్వంతో మూర్ఛిల్లి పోయింది. భర్త గురించి ఆలోచిస్తూనే తన్మయులవటం భార్యలకు ఎంతో మధురమైందని కవులు వర్ణించారు. ఈ రకమైన వర్ణన ఆర్నాల్డ్ కావ్యంలో కన్పించదు. ఈ సన్నివేశంలో ఆర్నాల్డ్ ఆధ్యాత్మికతకు ప్రాధాన్యతనిచ్చి వర్ణించారు.

### 4.7.4. బుద్ధుని బోధనలకు శిష్యులుగా మారుట :

బుద్ధుని గొప్పతనం గురించి త్రిపుష భల్లకలు వివరించగా ఇవి మీకు ఎలా తెలుసు అని యశోధర ప్రశ్నించగా, భల్లకుడు బుద్ధుని జ్ఞానోదయ సమయంలో ప్రకృతిలో జరిగిన మార్పుల్ని వివరిస్తాడు. అప్పుడు ఆకాశవాణి బుద్ధునికి నీవు ఆర్జించిన జ్ఞానం ప్రపంచానికి పంచమని చెప్పినట్లు ఆర్నాల్డ్ వర్ణించారు.

"As the keen Sun gilding the lotus-lakes
Seeth which buds will open to his beams
And which are not yet risen from their roots;
Then spake, divinely smiling, "Yea, I preach!
Whoso will listen let him learn the Law."

(Edwin Arnold 1949, Page 116)

సూర్యకాంతి విస్తరిస్తుంటే కొలనులోని కలువలు వికసిస్తాయి, కానీ కొన్ని పుష్పాలు వాటి పూర్వ జన్మ పాపాలచేత వికసించలేవని ఆయన బోధిస్తాడు. ఎవరైతే నా మాటలు వింటారో వారే ధర్మాన్ని తెలుసుకోగలరు అని సమాధానమిచ్చినట్లు వర్ణిస్తారు. అలా బోధిస్తూ బెనారిస్ వరకు బుద్ధుడు వెళ్తాడని, అక్కడ చావు, పుట్టుకను ఎలా నాశనం చేయాలో వారికి వివరించాడనీ, మానవుడికి అదృష్టం అంటూ

ఏదీలేదు, తన చేష్టలతోనే స్వర్గ, నరకాలు సంభవిస్తాయని వివరిస్తాడు. బుద్ధుని బోధనలు విన్న ఋషులు శిష్యులుగా మారిపోయారని, వారిలో కౌండిన్యుడు ముందు చతురార్య సత్యాల్ని, మరియు వాటి మార్గాల్ని గ్రహించి బోధకుడిగా మారి మరికొందరికి బోధిస్తున్నాడు, తరువాత భద్రక, అశ్వజిత్ బసవ, మహానామ, మొదలైన వారు జింకలవనంలో బుద్ధుని పాదాలు సేవించి శిష్యులయ్యారని, అనంతరం యసద్ అనేరాజు తన యాభైనలుగురనుచరులతో వచ్చి బుద్ధునిచే ఆశీర్వదించబడి శిష్యగణంలో చేరిపోయాడనీ తరువాత దక్షిణ దిక్కుకి ప్రయాణించి 'ఇసిపట్టణం ' చేరుకుని బింబిసారునికి బోధించగా బింబిసారునితో పాటు తన ప్రజలు బుద్ధుని అనుసరించారని బహుమానంగా బింబిసారుడు బుద్ధునికి 'వేలువనమనే తోటను ఇచ్చాడని, అక్కడ బింబిసారుడు ఒక శిలాఫలకం మీద ఇలా వ్రాసాడని వర్ణించారు.

"Ye dharma hetuppabhawa

Yesan hetun Tathagato;

Aha yesan cha yo nirodho

Ewan wadi Maha samano."

"What life's course and cause sustain

These Tathagato made plain;

What delivers from life's woe

That our Lord hath made us know."

(Edwin Arnold 1949, Page 117,118)

"జన్మించుటకు కారణం అనంతం, కానీ తథాగతుడు జీవితంలో దు:ఖాల్ని తొలగించుకొనే మార్గాన్ని బోధించాడు" అని వ్రాసినట్లు వర్ణించారు. ఆ వనంలో బుద్ధుని బోధనలు విని తొమ్మిది వందల మంది శిష్యులుగా మారి పసుపు రంగు వస్త్రాలు ధరించి బుద్ధుని బోధనల్ని నాలుగు దిక్కులకు విస్తరింపజేసారు. బుద్ధుడు రాజ గృహంలో ఉన్నాడన్న విషయం తెలుసుకొని శుద్ధోధనుడు తన తొమ్మిది మంది సేవకుల్ని పంపగా వారు అక్కడికి వెళ్ళి బుద్ధుని మాటలకు మంత్ర ముగ్ధులై శిష్యులుగా మారిపోతారు. సమాచారం కోసం ఎదురుచూసి శుద్ధోదనునికి నమ్మకస్తుడు, సిద్దార్థునికి సహచరి మరియు బాల్యస్నేహితుడు ఉదయునితో వర్తమానం పంపగా, ఉదయుడు బుద్ధుని మాటలు వింటే మారిపోతాననే భయంతో చెవులు మూసుకుని వినిపించకుండా చేసుకొని బుద్ధునికి సమీపంగా వచ్చి బుద్ధునికి సమాచార మందించినట్లు వర్ణిస్తారు. ఈ విధంగా అనేక మంది బుద్ధుని శిష్యులుగా మారిపోతారు.

తిరుపతి వేంకట కవులు ఈ భావాల్ని స్వీకరించి తేలికైన పదాలతో రసవత్తరంగా వర్ణించారు. 'బుద్ధచరిత్రము' లో పతివ్రాతమణి 'కమ్మ' రాసి పంపే సన్నివేశాన్ని రసవత్తరంగా వర్ణించారు. ఇటువంటి వర్ణన తిరుపతి వేంకట కవులకే సాధ్యం అనిపిస్తుంది.

సీ॥ "కుముదిని శశిరాకఁ గోరెడి క్రియ నశో
కలతయుఁ బ్రోడ యౌకలిక కాలి
తాఁకు వాంఛించు విత్తమ్మున నీ రాక
చింతించు నామది సంతసం బొ
లయ నిట కొకసారి దయచేసి భవదవ
లంబితంబైన మతంబు నాకు
నుపదేశమొనరించి కృపచూపఁదగు మహా
త్ముల కనదలఁ బ్రోవఁ దలఁచుకంటెఁ

తే.గీ. గలదె సుకృతంబు ? వైళమ కదలి దర్మ
నంబొసంగి కుమారుని నన్ను జనకు
నసదృశానందవార్ధి నోలార్చి మరల
నేగు నవసర మేని యునేగు మనుఘ".

(తిరుపతి వేంకట కవులు 1956, పుట 158)

కలువ చంద్రుని రాకకోసం ఎదురు చూస్తున్నట్లు నీ భార్య నీ కోసం ఎదురుచూస్తూ దు:ఖంలో కాలిపోతున్న మనస్సుకు నీవు రావాలనే కోరిక తీర్చి, సంతోషింప చేయటానికి ఒకసారి ఇక్కడికి దయజేసి నీవు అనుసరించే మతం నాకు కూడా ఉపదేశించి పుణ్యం కట్టుకో, వెంటనే బయలుదేరి నీదర్శన భాగ్యం కలిగించి, నీకుమారుణ్ణి, నీతల్లిదండ్రుల్ని ఆనంద డోలికల్లో ఓలలార్చి (ముంచి) మరలా వెళ్ళు అని అన్నట్లు శుద్ధోధనుడు లేఖవ్రాసి పంపుతాడు, ఆ లేఖలో యశోధర వేదన వర్ణించినట్లు వ్రాశారు. సందర్భానుగుణంగా తిరుపతి కవులు ఇటువంటి సన్నివేశాలు కల్పించుకుని వారి కవితా పాటవాన్ని రుచిచూపించారు. ఈ సన్నివేశం ఆర్నాల్డ్ కావ్యంలో లేదు.

### 4.7.5 బుద్ధుడు కపిలవస్తు నగరాన్ని దర్శించుట :

ఉదయుని మాటలు (సమాచారం) విన్న బుద్ధుడు కపిలవస్తు నగరం వస్తున్నట్లు తెలియజేస్తాడు,

ఆ సన్నివేశం ఆర్నాల్డ్ ఇలా వర్ణించారు.

" .................................

Before the people: "Surely I shall go!

It is my duty as it was my will;

Let no man miss to render reverence

To those who lend him life, whereby ....................."

(Edwin Arnold 1949, Page 120)

బాల్య స్నేహితుడైన ఉదయునివైపు తల త్రిప్పి ప్రజలందరు వినేట్లుగా తప్పనిసరిగా నేను 'కపిలవస్తు ' పట్టణానికి వెళ్ళాలి, అది నా విధి. అంతే కాదు, అది నా కోరిక కూడా, ఏ మానవుడు కూడా పవిత్రతతో కూడిన గౌరవం పొందకుండా వుండకూడదు. ఎవరైతే జీవితానందాన్ని కోరుకుంటారో వారిని చేరుకోవాలని తెలియజేస్తాడు.

ఈ సన్నివేశంలో తిరుపతి వెంకట కవులు బుద్ధుడు, తన తల్లిదండ్రులు, భార్య మీద గౌరవ ప్రేమ భావాన్ని వ్యక్తం చేసినట్లు వర్ణించారు. ఆలా వెళ్ళటం ధర్మం అని అనిపించారు.

"తే॥గీ॥ "ముక్తి కారణమగు దేహమునకు హేతు
భూతులగు తల్లి దండ్రులచేతములకుఁ
బ్రీతి సల్పుట పెద్దయు నీతి పథము
నాకకా దీయది సమస్తలోకులకును".

తే॥గీ॥ "ధర్మగతిని జరించుచుఁ గర్మఫలము
ననుభవించుచు భూతమ్ములను సమస్త
విధములను దుష్టిచేయు వివేకధనుల
కబ్బునిర్వాణ పదము నిరర్గళముగ".

(తిరుపతి వేంకట కవులు 1956, పుట 160).

ముక్తికి కారణమైన దేహాన్నిచ్చిన తల్లిదండ్రులకు ఇష్టమైన పనులు చేయటమనే పనిని మించిన పని కంటే పెద్ద పని ఏముంటుంది. నాకే సమస్త లోకంలోని వారందరికీ అది నీతి మార్గం కూడా, ధర్మంగా జీవిస్తూ కర్మఫలితాలు అనుభవిస్తూ పంచభూతాల్ని తృప్తిపరిచే వివేక ధనులకు నిర్వాణమార్గం

ఎటువంటి ఆటంకం లేకుండా ఏర్పడుతుందని తిరుపతి వేంకట కవులు బుద్ధునిచేత చెప్పించారు. ఇటువంటి స్పష్టత ఆర్నాల్డ్ కావ్యంలో లేదు.

బుద్ధుని కొరకు కపిలవస్తు నగరం ముస్తాబైంది. నగర వర్ణనలలో ఆర్నాల్డ్, తిరుపతి కవుల వర్ణనలలో కొంత బేధం కన్పిస్తుంది. 'లైట్ ఆఫ్ ఆసియా' కావ్యంలో

"At the south gate a bright pavilion rose
With flower-wreathed pillars and the walls of silk
Wrought on their red and green with woven gold.
Also the roads were laid with scented boughs
Of neem and mango, and full mussuks shed
Sandal and jasmine on the dust, and flags
Fluttered; and on the day when he should come
It was ordained how many elephants--
With silver howdahs and their tusks gold-tipped--
Should wait beyond the ford, and where the drums
Should boom "Siddartha cometh!" where the lords
Should light and worship, and the dancing-girls
Where they should strew their flowers with dance and song
........................................................................................."

(Edwin Arnold 1949, Page 120)

బుద్ధుని రాక కోసం నగరంలో దక్షిణ దిక్కున అలంకరించబడిన పల్లకి సిద్ధంగా వుంది. మార్గాలకిరువైపులా సువాసనలు వెదజల్లే పదార్థాలతో పాటు చెట్ల కొమ్మలు అలంకరించారు. ఆ మార్గమంతా మల్లెలు, మంచిగంధం చల్లారు దారికిరువైపులా జెండాలు ఎగురుతున్నాయి. బుద్ధుని రాక సమయం కోసం ఏనుగులపై వెండి కుర్చీలు మరియు వాటి కొమ్ముల్ని బంగారు మొనలతో అలంకరించి సిద్ధంగా వుంచారు. డప్పులు మరియు వాయిద్యకారులతో పాటు చిందులేసే యువతుల నాట్యంతో పట్టణమంతా సంతోషంగా, సంగీత వాయిద్యాలు, నాట్య కళాకారులు, ప్రజలతో కిక్కిరిసిపోయిందని వర్ణించారు.

తిరుపతి వేంకట కవులు బుద్ధచరిత్రములో బుద్ధుని రాక ఒక పండుగ దినంగా భావించి పౌరులందరూ సంతోషంతో వారి గృహాలు అలంకరించుకున్నారని, శుద్ధోధనుడు కోట దక్షిణ భాగంలో ఒక వితానం (వేదిక) కట్టించాడని అక్కడ అరటి చెట్లు, కొబ్బరి ఆకులు, రకరకాల చిత్ర పటాలు సేకరించి అలంకరించారని, అక్కడ గాయకులు మంది మార్బలంతో పాటు గణిక స్త్రీల బృందాలు ఎక్కడ అవసరమో వారిని అక్కడ వుంచినట్లు వారందరూ పరమానందంతో రాకుమారుని కోసం ఆత్రుతగా ఎదురుచూస్తున్నట్లు వర్ణించారు. అక్కడి ప్రజలు బుద్ధుడు కన్పించుట లేదు? ఏ దారిలో వస్తున్నాడో? అని కొందరు అసలు వస్తాడా? అని అనుమానం వ్యక్తం చేస్తున్నట్లు వర్ణించారు.

చివరికి బుద్ధుడు భిక్ష పాత్రతో రావటం, ప్రజలు ఆయనను గుర్తించక పోవటం, బుద్ధుని తేజస్సు గమనించి యశోధర ఏడుస్తూ ఓ సిద్ధార్థా! నాదేవా! అంటూ ఆయన పాదాలపై పడినట్లు తరువాత అక్కడివారందరు బుద్ధుడు బోధిసత్వుడిగా మారటం చూసినట్లు వారందరికి బుద్ధుడు సత్య బోధ చేసినట్లు వర్ణించారు.

## 4.7.6 పూర్వజన్మ వృత్తాంతం:

అక్కడి ప్రజలందరికి సిద్ధార్థ యశోధరతో తన బంధం ఈనాటిది కాదని, ఆమెను రక్షించే బాధ్యత తనదే అని వారి పూర్వ జన్మ కథను ఆర్నాల్డ్ కవి బుద్ధునితో చెప్పిస్తాడు.

" So many rains it is since I was Ram,
A merchant of the coast which looketh south
To Lanka and the hiding-place of pearls.
Also in that far time Yasodhara
Dwelt with me in our village by the sea,
Tender as now, and Lukshmi was her name.
And I remember how I journeyed thence
Seeking our gain, for poor the household was
And lowly. Not the less with wistful tears
She prayed me that I should not part, nor tempt
Perils by land and water. 'How could love
Leave what it loved?' she wailed; yet, venturing, I
Passed to the Straits, and after storm and toil

And deadly strife with creatures of the deep,
And woes beneath the midnight and the moon,
Searching the wave I won therefrom a pearl
Moonlike and glorious, such as kings might buy
Emptying their treasury. Then came I glad
Unto mine hills, but over all that land
Famine spread sore; ill was I stead to live
In journey home, and hardly reached my door--
Aching for food--with that white wealth of the sea
Tied in my girdle. Yet no food was there;
And on the threshold she for whom I toiled--
More than myself--lay with her speechless lips
Nigh unto death for one small gift of grain.
Then cried I, 'If there be who hath of grain,
Here is a kingdom's ransom for one life
Give Lukshmi bread and take my moonlight pearl.'
.............................................................................
...........................................................................”

(Edwin Arnold 1949, Page 123)

అనేక (వర్షాల) సంవత్సరాల క్రితం నేను రాముడిగా ఒక లంకలో జన్మించాను, మేము ముత్యాల ద్వీపంలో నివసించేవాళ్ళం. ఆ కాలంలోనే మా సమీప గ్రామంలో జన్మించిన యశోధర ఇప్పటి లాగే నాకు భార్యగా వుండేది. ఆ జన్మలో ఆమె పేరు ‘లక్ష్మి’ మేము పేదరికంలో వుండి ఆకలితో అలమటించేవాళ్ళం, దు:ఖించే వాళ్ళం, పేదరికాన్ని జయించాలనే ఆలోచనలతో నేను దూర ప్రాంతాలకు ప్రయాణమైతే ఆమె తిరస్కరించింది, తనను వదిలి వెళ్ళవద్దని వేడుకుంది. అయినా నేను లక్ష్యం కోసం భయంకరమైన నేల, నీరు దాటి నిరంతరం వెదికి ముత్యాలు సంపాదించి ఇంటికి ఆనందంగా వచ్చే సరికి మా ప్రాంతం కరువుతో అల్లాడిపోతుంది. అనేక మంది మరణించారు. నా భార్య ఆకలి బాధతో మరణ శయ్యమీదవుంది. అప్పుడు నేను ఎవ్వరైతే నా భార్య అకలి తీర్చి రక్షిస్తారో వారికి ఈ విలువైన ముత్యాలు బహుమానంగా ఇస్తానని ప్రకటించా అప్పుడు ఒకడు తన దగ్గరున్న ఆహారం (Millet) ఇచ్చి

అందమైన ముత్యాలు తీసుకెళ్ళాడు. లక్ష్మి వాటిని తిని పుంజుకుని జీవం పోసుకుంది, నేను సంపాదించిన ముత్యాలతో ఆమెను బ్రతికించా, అప్పటినుండి ప్రతీజన్మలో నేను ఆమెని రక్షిస్తూనే వున్నాను, ఈ జన్మలో కూడా నేను పొందిన ఈ బహుమానం అందించి ఆమెను రక్షిస్తానని వివరిస్తాడు.

తిరుపతి వేంకట కవులు ఈ భావాన్ని స్వీకరించి 16 పద్యాలలో వర్ణించారు. యశోధర ఆలింగనాన్ని ఒక అంతేవాసి ప్రశ్నించిన సంఘటనతో బుద్ధుని పూర్వ జన్మ కథ వర్ణిస్తారు. అంతేవాసి ప్రశ్నకు ఆర్నాల్డ్ కావ్యంలో ప్రాధాన్యత లేదు. అంతేవాసి వినయంగా బుద్ధుని ప్రశ్నించిన తీరు తిరుపతి కవులు ఇలా వర్ణించారు.

చ॥ “అడుగఁగఁ గొంకు చుంటి నొకయుర్థము, దేవర సన్న్యసించియుం
బడఁతిని బిగ్గఁ గౌగిటను బట్టుట దోషము కాదె? జ్ఞాను లీ
యెడఁ గడు సంశయింపరె ? సతీచ్ఛ యతీంద్రుల కొప్పునే కటా!
వెడఁగు దనంబి దెట్టులొదవె న్వచియింపుఁడటన్న నిట్లునున్ ”

(తిరుపతి వేంకట కవులు 1956, పుట - 165)

ఒకటి అడగాలని అనుకుని సంకోచిస్తున్నాను అంటూ ఓ దేవరా! సన్యాసం తీసుకుని భార్యని బిగి కౌగిలిలో బంధించటం, చేతిలో పట్టుకోవటం, దోషంకదా? జ్ఞానవంతులు దీనినిచూసి అనుమాన పడరా? భార్య మీద కోరిక ఇటువంటి వారికి తగునా? ఇది ఏవిధంగా సమంజసమో వివరించమని ఆంతేవాసి ప్రశ్నించిన వృత్తాంతం వర్ణించారు. బుద్ధుడు సమాధానం తాత్త్వికంగా వివరిస్తూనే ఆ ఆలింగనం ఆమె చేసింది కానీ, నా మూలంగా జరిగిందికాదు. దీనిలో ఒక విషయముంది వివరిస్తానని నేను మరలా గృహస్తుడిగా మారటం జరగదని స్పష్టం చేస్తూ, వారి పూర్వ జన్మ వృత్తాంతాన్ని ‘తేటగీతి ’ పద్యంలో స్పష్టంగా వర్ణించారు.

తే.గీ॥ “ ఎన్ని యోజన్మములకు మున్నేను సింహ
లమ్మనెడి ద్వీపమున జననమ్ము నొంది
రాముడను పేరనుంటి, నీ రమణి యపుడు
లక్ష్మియను పేర నాకుఁ గళత్రమయ్యె” (తిరుపతి వేంకట కవులు 1956, పుట - 165)

ఎన్నో జన్మలకు ముందే సింహళం అనే, ద్వీపంలో జన్మించాం. అప్పుడు నా పేరు రాముడు, ఈ అందగత్తె లక్ష్మి అనే పేరుతో నా భార్య అయిందని చాలా తేలికైన పదాలలో వర్ణించారు. ఇటువంటి స్పష్టత ఆర్నాల్డ్ కావ్యంలో లేదు. ఆర్నాల్డ్ కవి సింహళం అనే పేరు ప్రస్తావించలేదు. ఇది తిరుపతి

కవులు మాత్రమే ప్రయోగించారు ఇలా తిరుపతి కవులు విషయ స్పష్టతతో వర్ణించారు.

శుద్ధోదనుడు కుమారులతో సంభాషించిన తరువాత బుద్ధుని బోధనల్లోని గొప్పతనం తెలుసుకున్న తండ్రి ఆశ్చర్యపోతాడు. ఆ సన్నివేశం ఆర్నాల్డ్ ఇలా వర్ణించారు.

“Then the King amazed
Inquired "What treasure?" and the Teacher took
Meekly the royal palm, and while they paced
Through worshipping streets--the Princess and the King
On either side--he told the things which make
For peace and pureness, those Four noble Truths
Which hold all wisdom as shores shut the seas,
Those Eight right Rules whereby who will may walk--
Monarch or slave--upon the perfect Path
That hath its Stages Four and Precepts Eight,
Whereby whoso will live--mighty or mean
Wise or unlearned, man, woman, young or old
Shall soon or late break from the wheels of life,
Attaining blest Nirvana. So they came
..........................................................................
.......................................................................... ”

(Edwin Arnold 1949, Page 126)

బుద్ధుడు బోధించి శాంతికరమైన పవిత్రమైన ఆంశాలు వాజ్ఞిన ద్వారాలు తెరిచే చతరార్యసత్యాలు అష్టాంగ మార్గం అందరినీ ఏకంచేసే మార్గం రాజు దగ్గరనుండి సేవకుని వరకు నడిచే మార్గం నిర్వాణ పొందేమార్గాన్ని బోధించిన తరువాత శుద్ధోధనుడు ఆ మాటల్ని జీర్ణివచుకుని బుద్ధుని బిక్షపాత్ర స్వీకరిస్తాడు. ఆ బోధనలు విన్న యశోధర తేజస్సుతో ఆరోజు రాత్రి శాంతి మార్గంలో పయనిస్తుంది. తిరుపతి కవులు ఈ భావాన్ని ఒక పద్యంలో వర్ణించారు.

ఈ విధంగా ఆర్నాల్డ్ ఏడవ పుస్తకంలో వర్ణించిన ఆంశాల్ని తిరుపతి వేంకటకవులు పంచమాశ్వాసంలో విపులంగా తేలికైన పదాలతో వర్ణించారు.

-:o:-

# 4.8. ఎనిమిదవ ఆశ్వాసం

## 4.8.1. బుద్ధుని కపిలవస్తు నగర సందర్శన :

'లైట్ ఆఫ్ ఆసియా' కావ్యంలో అధ్యాయాలన్నింటి కంటే ఎనిమిదవ అధ్యాయం చాలా ప్రాముఖ్యమైంది. బుద్ధుని బోధనల సారమంతా ఈ అధ్యాయంలో కవి రమ్యంగా వర్ణించారు. ప్రారంభం నుండి చివరివరకు ఒక క్రమ పద్ధతిలో బౌద్ధమత మౌళిక సిద్ధాంతాలన్ని స్పృశిస్తూ వర్ణించారు బుద్ధుని ఆగమనాన్ని వర్ణిస్తూ ఆర్నాల్డ్ కవి .....

"A broad mead spreads by swift Kohana's bank
At Nagara; five days shall bring a man
In ox-wain thither from Benares' shrines
Eastward and northward journeying. The horns
Of white Himala look upon the place,
Which all the year is glad with blooms and girt
By groves made green from that bright streamlet's wave.
Soft are its slopes and cool its fragrant shades,
And holy all the spirit of the spot
Unto this time: the breath of eve comes hushed
Over the tangled thickets, and high heaps
Of carved red stones cloven by root and stem
Of creeping fig, and clad with waving veil
Of leaf and grass. The still snake glistens forth
From crumbled work of lac and cedar-beams
To coil his folds there on deep-graven slabs;
The lizard dwells and darts o'er painted floors
Where kings have paced; the grey fox litters safe
Under the broken thrones; only the peaks,
.....................................................................................

(Edwin Arnold 1949, Page 127)

"................................................... Master sate
Eminent, worshipped, all the earnest throng
Catching the opening of his lips to learn
That wisdom which hath made our Asia mild;
Whereto four hundred crores of living souls
Witness this day. Upon the King's right hand
He sate, and round were ranged the Sakya Lords
Ananda, Devadatta—all the Court.
Behind stood Seriyut and Mugallan, chiefs
Of the calm brethren in the yellow garb,
A goodly company ......................................."

(Edwin Arnold 1949, Page 128)

తేనెలాంటి నీటిని ప్రవహింపజేసే విశాలమైన 'కొహన' (Kohana) నది ఒడ్డున 'నగర' (Nagara) అనే ప్రాంతాన ఏడు కాంతివంతమైన నక్షత్రాలతో మెరుస్తున్న వృషభం మీద ఐదు రోజుల్లో బెనారస్ ప్రార్థనా మందిరం నుండి ఒక పండితుడొచ్చాడని ఆయన తూర్పు నుండి ఉత్తరం వైపు ప్రయాణించి హిమలయాల నుండి అద్భుతమైన సోయగాల్ని మోసుకొస్తున్నట్లుగా కవి వర్ణించారు, ఆయన రాక మూలంగా ప్రకృతిలో కలిగిన మార్పుల్ని, సౌందర్యాన్ని ఆర్నాల్డ్ చక్కగా వర్ణించారు.

గడ్డి మరియు ఆకుల మీద అలల రూపంలో వుండే ఒక మేలిమి మనసు కప్పబడినట్లు మెరుస్తున్న సర్పం తన పూర్వపు వైభవాన్ని కోల్పోతున్నట్లు వర్ణించడంలో ఆంతర్యం సర్పజాతికి చెందిన మతాలకు ఇక కాలం చెల్లిపోతుందని కవి భావన. ఆ ఉన్నత స్థానంలోకి బల్లి ప్రవేశించినట్లు బల్లిని అందంగా రంగులతో అలంకరించినట్లు ఆ బల్లి చక్రవర్తులు చరిచే నేల మీద వేగంగా తిరుగుతున్నట్లు కవి వర్ణించారు. ఆ సమయంలో ప్రకృతి పులకించి కొండ శిఖరాలు సెలయేర్లు ఏటవాలుగా విస్తరించిన గడ్డిమైదానాల్ని అందంగా చల్లని గాలులు విస్తరించినట్లు వస్తువుల్లో వస్తున్న మార్పుల్ని వర్ణించారు. అటు చివరగా బంగారు కాంతులతో మెరుస్తున్న శుద్ధోధనుని పట్టణాన్ని వర్ణించారు. తండ్రి అయిన శుద్ధోధనునికి తాను అర్పించిన పవిత్రమైన జ్ఞానం పంచాలని బుద్ధుడు నిశ్చయించుకున్నట్లు వర్ణించారు. కుమారుడు వస్తున్న తీరుచూసి శుద్ధోధనుడు బుద్ధుని మహత్తు ఎన్ని మత గ్రంథాలు చదివినా అంతు చిక్కని ప్రేమ, అద్భుతమైన కరుణ, దివ్య తేజస్సు ఈ మహాపురుషునిలో కన్పిస్తున్నాయని ఆర్నాల్డ్ వర్ణించారు. శు

ద్ధోధనుని పెదాలు బుద్ధుని పవిత్ర జ్ఞానానికి అర్థిస్తున్నట్లు కవి వర్ణించారు. ఒక సమూహాన్నుద్దేశించి బుద్ధుడు బోధిస్తున్న సమయంలో అక్కడున్న వారు ఎంత ఆసక్తిగా వింటున్నారో వివరిస్తూ

“ .................................. Master sate
Eminent, worshipped, all the earnest throng
Catching the opening of his lips to learn
That wisdom which hath made our Asia mild;
Whereto four hundred crores of living souls
Witness this day. Upon the King’s right hand
He sate, and round were ranged the Sakya Lords
Ananda, Devadatta—all the Court.”

(Edwin Arnold 1949, Page 128)

రాజు కుడి ప్రక్కన బుద్ధుడు ఆసీనుడై వున్నాడు. అక్కడి సమూహాన్ని ఉద్దేశించి బుద్ధుడు బోధిస్తుంటే మహాపండితులు కూడా ఎంతో ఆసక్తిగా వింటూ మంత్రముగ్ధులై ఆయనను పూజిస్తున్నారు. ఆయన పెదాల నుండి జాలు వారే విజ్ఞానాన్ని అందిపుచ్చుకుంటూ 400 కోట్ల ఆత్మల సాక్షిగా ప్రసంగం కొనసాగుతుంది. శాక్యవంశవాసులైన ఆనందుడు, దేవదత్తుడు ఆ సభామందిరంలో కూర్చున్నారు. వెనక భాగంలో సెరియుత్ మొఘలాన్ వంశాధిపతులు(Seriyat and Mugallan) ఆసీనులై వున్నారు. అందరూ శ్వాసలు బిగబట్టి ఉత్కంఠంగా ఎంతో ఆసక్తితో వింటున్నారని ఆర్నాల్డు వర్ణించారు. బుద్ధుని కాళ్ళమధ్యలో రాహులుడు కూర్చొని అమాయకమైన బాల్య చేష్టలతో అటూ ఇటూ చూస్తున్నాడని, బుద్ధుని పాదాల దగ్గర యశోధర కూర్చొని తండ్రి దగ్గరకు కుమారుని చేర్చినందుకు మరియు ఇప్పటి వరకు పడిన మానసిక వేదన పోయినందుకు ఆనందించినట్లు వర్ణించారు. ఆనంద దేవదత్తులు బుద్ధుని బోధనలు విని భౌద్ధ సంఘంలో చేరినట్లు ఆర్నాల్డ్ కవి వర్ణించారు.

దేవదత్తుడు శుద్ధోధనుని తమ్ముడైన సుప్ప బుద్ధరాజు కొడుకు అంటే బుద్ధునికి దాయాది సోదరుడు జంతువుల మీద తన క్రూరత్వం చూపేవాడు. సిద్ధార్థుని మంచి తనాన్ని, నేర్పరితనాన్ని అందరూ మెచ్చుకుంటూంటే సహించలేక పోయేవాడు. సిద్ధార్థుడు బుద్ధుడవడంతో తన జ్ఞానసోదరులైన ఆనంద , అనిరుద్ధులతో సంఘంలో చేరాడు కానీ బుద్ధుణ్ణి చంపాలనే ఆలోచనతోనే అజాత శత్రువుతో కలసి కుట్రపన్ని ఒక రోజు బుద్ధుడు గృథకూట పర్వతసానువుల్లోకి వెళుతున్న సమయంలో కొండమీద నుండి పెద్దరాయిని దొర్లించాడు, అదృష్టవశాత్తు ఆ రాయి చితికిపోగా వాటిల్లో చిన్న ముక్క తగిలి బుద్ధునికి

చిన్నగాయం మాత్రమే చేసింది. తరువాత 'నాలాగిరి' అనే ఏనుగుకి మద్యం పట్టించి బుద్ధుని తొక్కించాలని చూశాడు. కానీ ఆ ఏనుగు బుద్ధుని పాదాల దగ్గర మోకరించింది. దీంతో పిచ్చెక్కిన దేవ దత్తుడు సంఘ నియమాలు మార్చాలని పట్టుపట్టాడు. అతని వల్ల కాలేదు చివరికి దేవదత్తుని మరణ సమయంలో బుద్ధుని మాటలు వినలేదని, సత్యానికి దూరమయ్యానని, అలా జరిగి వుండాల్సింది కాదనుకుని పశ్చాత్తాపంతో, చింతించినా చివరికి బుద్ధుని చేరకముందే ప్రాణాలు పోగొట్టుకున్నాడు. (వెంకటేశ్వరరెడ్డి అన్నపరెడ్డి 2008, పుట 197)

'ఆనందుడు శుద్ధోధనుని చిన్నతమ్ముడైన అమితోదనుని కుమారుడు బుద్ధునికి దాయాది సోదరుడు ఇతని పుట్టుక కుటుంబానికి ఆనందం కలిగించింది కాబట్టి ఆనంద అని పేరు పెట్టారు. బుద్ధుడు ధర్మబోధ మొదలు పెట్టిన రెండవ సంవత్సరంలో సంఘంలో చేరాడు. తరువాత కాలంలో అంటే బుద్ధునికి 55 సంవత్సరాల వయస్సు నాటికి వ్యక్తిగత ఉపచారకుడయ్యాడు. బుద్ధుని సలహా మేరకు జేతవవనంలో ఆనందుని చేత నాటించబడ్డ బోధివృక్షం మొక్క 'ఆనందబోధి' గా పిలవబడింది. భిక్షునీ సంఘ స్థాపనలో 'ఆనందుని' పాత్ర కీలకమైంది. మహాప్రజాపతి గౌతమి సంఘంలో చేరటానికి ప్రయత్నించగా మూడుసార్లు కూడా బుద్ధుడు నిరాకరిస్తే అప్పుడు "స్త్రీలు మనుషులు కారా? వారికి జ్ఞానోదయం అవసరం లేదా? అని బుద్ధుని ప్రశ్నించి ఒప్పించి, బిక్షునిల సంఘాన్ని కొన్ని నిబంధనలతో స్థాపించాడు. ప్రథమ బౌద్ధ సంగీతిలో బుద్ధుని బోధనల ధర్మసూత్రాల్ని అసాధారణ శక్తితో ఉచ్చాటనం చేశాడు, ఈ సమయంలో ఆనందుడు అర్హతుడయ్యాడు. (వెంకటేశ్వరరెడ్డి అన్నపరెడ్డి 2008, పుట 58) బుద్ధుని బోధనల ప్రభావం చేత సమాజంలో కులం, మతం, జాతులకు అతీతంగా వేలమంది బుద్ధుని ప్రేమలో ఒక్కటయ్యారు. ప్రకృతిలో మరియు జీవరాసుల్లో కూడా మార్పు కన్పిస్తుంది. జీవులన్నీ సోదర భావంతో జీవిస్తున్నట్లు కవి వర్ణించారు.

" Had sense of Buddha's vast embracing love
And took the promise of his piteous speech;
So that their lives—prisoned in shape of ape,
Tiger, or deer, shagged bear, jackal, or wolf,
Foul-feeding kite, pearled dove, or peacock gemmed,
Squat toad, or speckled serpent, lizard, bat,
Yea, or of fish fanning the river waves—
Touched meekly at the skirts of brotherhood
With man who hath less innocence than these;

(Edwin Arnold 1949, Page 129)

బుద్ధుని విశాలమైన ప్రేమ భావాన్ని గ్రహించి జీవిత గమనాల్ని మార్చుకున్నాయి. పులి, జింక, ఖడ్గ మృగం, నక్క, పావురం, నెమలి, విషసర్పం, బల్లి మొదలైన జీవరాసులన్నీ వాటి బంధనాల్ని తెంచుకున్నాయి. రాజైన శుద్ధోధనుని ముందు బుద్ధుడు బోధిస్తూనే వున్నాడు. ఆ బోధనల్లో విశ్వం లీనమైపోయింది. ఆ సందర్భంలో బుద్ధుని "Om, Amitaya!" అని ఆర్నాల్డ్ కవి వర్ణించారు. "అమితాభ" అనే సంస్కృత పదానికి సమానార్ధకంగా అమితమైన కాంతి(Infinite light) "అమితాయుస్సు" (Infinite life) కలవాడు అనే రెండు అర్ధాలున్నాయి. బుద్ధుడు విశ్వకరణకు మూలం అనే భావనతో ఈ రెండు పదాల్ని బుద్ధునికి ఉపయోగిస్తారు. (వెంకటేశ్వరరెడ్డి అన్నపరెడ్డి 2008, పుట 30) కవి బుద్ధుని గొప్పతనం కొలవలేనిదని (Immeasurable) అని "nor sink the string of thought Into the Fathomless" అని వర్ణించారు. ఆయన బోధలు నాశనం కావని వర్ణించారు. సృష్టి రహస్యాల్ని, బ్రహ్మతత్వాల్ని బుద్ధుడు వివరించాడు. జీవించివున్న ఏ కన్నులు దర్శించలేవు, ఏ మనస్సుకు తెలియదు కానీ ముసుగు తరువాత ముసుగు వుంటుందని దానిని తొలగిస్తే ఆ ముసుగు వెనుక మరో ముసుగు వుంటుంది. అదే విధంగా జీవితంలో కూడా అనేక తెరలుంటాయని బోధిస్తున్నాడు.

"That life and death and joy and woe abide;
And cause and sequence, and the course of time,
And Being's ceaseless tide,
Which, ever-changing, runs, linked like a river
By ripples following ripples, fast or slow—
The same yet not the same—from far-off fountain
To where its waters flow
Into the seas. These, steaming to the Sun,
Give the lost wavelets back in cloudy fleece
To trickle down the hills, and glide again;
Having no pause or peace."

(Edwin Arnold 1949, Page 150)

జననం, మరణం, దు:ఖం, సంతోషం, క్రమంగా వాటి సమయానుకూలంగా అకస్మాత్తుగా అలల మాదిరిగా వస్తుంటాయి ఎలా అంటే సెలయేర్లు, నదులు పల్లం వైపు వేగంగా ప్రవహించి సముద్రంలో

కలిసి ఆవిరై మేఘాల్లో చేరి వర్షం రూపంలో కొండలమీద వర్షించి విస్తరిస్తుంటాయో అలాగే జీవితం కూడా మారుతుంటుంది అంతే కాని నిలచిపోదు, దీనికి విశ్రాంతి లేదు అంటూ 'జీవనచక్రం' గురించి వర్ణించారు, భూమి, ఆకాశం, స్వర్గం కూడా చలిస్తుంది. మార్పే దాన్ని మారుస్తుందని కాల చక్రం బలీయమైందని ఎవ్వరూ దాన్ని నిరోధించలేరని చీకటి వెలుగవ్వాలని నిశ్శబ్దం మాట్లాడాలని ప్రార్ధించవద్దని, మీ దు:ఖకరమైన మనస్సుల్ని పవిత్రమైన నొప్పులతో విసుగెత్తిపోనివ్వకండి, ఓ సోదరీ, సోదరులారా? నిస్సహాయులైన భగవంతులకు బహుమానాలతో , ఆశలతో నెత్తుటితర్పణాలతో (లంచాలతో), పళ్ళు, ఫలహారాలతో ప్రార్ధించకండి, ముక్తి మీచేతుల్లోనే వుంది, మీకు మీరే భగవంతులు, అన్నీ మీ ఆధీనంలోనే వున్నాయి. ఆనందమెనా, దుఃఖమైనా మీరే సాధించుకోగలరనీ, అన్నా, అక్క, చెల్లి అంటూ చేతకాని దేవుళ్ళ వెంట పరుగెత్తకండి. గుళ్ళు గోపురాల చుట్టూ తిరిగి మిమ్మల్ని మీరు పంజరాలలో బంధించుకోకండి. ప్రతి ఒక్కరు ఎవరికి వారే రాజులు, ఏదైతే పైన వుందో అదే క్రిందకి వస్తుంది. నీవు వెలిగించ దలిచింది వెలిగిస్తావు, మార్చదలచింది మారుస్తావు, నీచాన్ని మంచిగా, మంచిని ఉత్తమంగా మార్చు, నీ వెంట వచ్చింది మంచి కాదు, చెడూ కాదు, సమయాన్ని వృథాచేసుకోకు, తక్కువ వాడిగా జన్మించినా కష్టించే వ్యక్తి మరొక జన్మలో రాకుమారుడిగా జన్మించవచ్చు, ఇంద్రుని సింహాసనానికి ఎగబడవచ్చు, లేదా పురుగుకంటే హీనంగా జీవించవచ్చు. ఈ మాయలన్నీ ఛేదించు, ఎప్పుడైతే ఈ కర్మ చక్రం తిప్పుతున్నావో ఆనందం, శాంతి వుండవు. ఈ చక్ర బంధంతో ఆత్మ బంధించబడుతుంది. కానీ దు:ఖం కంటే గొప్పది దృఢ సంకల్పం, దానిచేత నీవు మంచి నుండి ఉత్తమం, ఉత్తమం నుండి అత్యుత్తమానికి చేరవచ్చు. నేను బుద్ధుణ్ణి పలుకుతున్నాను, నేను ఈ బంధనాలన్నింటినుండి విముక్తుడనౌతున్నాను. నీ బంధనాలకు నీవే బాధ్యుడివి, దృఢ చిత్తుడవై విను, నేను అతీతమైన శక్తుల్ని చెపుతున్నాను. సత్యాన్ని ఆచరించు, నిశ్చయంగా సరైన దానిని ఆచరించు, "ధమ్మం" ద్వారా నీవు ఆ మార్గం పొందగలవు. నీవు ఇచ్చిన దాన్ని పొందుతావు కాబట్టి నీవు విత్తే విత్తనంపై ధ్యాసవుంచు, ఒక్కసారి విత్తిన విత్తనానికి అనేక పంటలు పొందవచ్చు. కారణమేమిటంటే నీ పూర్వ జన్మలో విత్తిన వాటిని నేర్చుకోవటానికి దాహం కలిగివుండు. నిర్వాణం చేరేవరకు నీ ప్రయాణం కొనసాగాలి అంటూ " ఓం మణి పద్మేహం" అనే పదాలు బుద్ధుని నోటి నుండి జాలువారాయి, నీ పాపాల్ని కడిగి వేయి అని తరువాత ఇలా అన్నాడు. నేను ఉన్నాను, ఉంటాను, ఎప్పుడూ ఉండేవాణ్ణి ఈ మాంసపు ముద్దలు, అస్తిపంజరాలు, ఈ సృష్టి అంతా అతి చిన్న కలాపం నుండి సృష్టించబడ్డాయి అంటూ పలు రకాలుగా బుద్ధుడు బోధించాడు. అనేక ఉపమానాలతో

బోధిస్తూనేఉన్నాడు  ఇంకా ధర్మ, కర్మ సిద్ధాంతాల్ని మరియు నిర్వాణ, సత్యమార్గాల్ని వివరిస్తూ బోధిస్తున్నాడు. ఎవరినడిగినా జీవితం దు:ఖం అనే తెలుస్తుంది, రోగి, బంధువుల్ని పోగొట్టుకొని విలపించే వాడు, సరిగా నడవలేనివాడు, నిస్సహాయుడు ఇలా అందరూ ఈ బాధలు అనుభవించవలసిందే అందుకే పుట్టిన పాప, పుట్టిన వెంటనే జీవితం దు:ఖమని ఏడుస్తుందని ఆర్నాల్డ్ కవి వర్ణించారు. దు:ఖ స్వభావం వివరించి దు:ఖ నివారణకు చతురార్య సత్యాలు తెలియజేసినట్లు ఆర్నాల్డ్ వర్ణించారు.

“The First Truth is of Sorrow. Be not mocked!
Life which ye prize is long-drawn agony:
Only its pains abide; its pleasures are
As birds which light and fly,
Ache of the birth, ache of the helpless days,
Ache of hot youth and ache of manhood’s prime;
Ache of the chill grey years and choking death,
These fill your piteous time.
Sweet is fond Love, but funeral-flames must kiss
The breasts which pillow and the lips which cling;
Gallant is warlike Might, but vultures pick
The joints of chief and King.
..................................................................”

(Edwin Arnold 1949, Page 138)

మొదటిది దుఃఖం సత్యం, జీవితంలో అన్ని దశల్లో దుఃఖం వుంటుంది. జననం దుఃఖం, యవ్వన ం దుఃఖం, మరణకాలంలో దుఃఖం అన్నిదశల్లో దీని ప్రభావముంటుంది, ప్రేమ మాధుర్యం కూడా మరణపు అగ్ని కీలలకు అంతమవ్వాల్సిందే, ఎంతటి వాడైనా దుఃఖానికి బానిస కావల్సిందే. అందుకే

“The Second Truth is Sorrow’s Cause. What grief
Springs of itself and springs not of Desire?
Senses and things perceived mingle and light
Passion’s quick spark of fire:
So flameth Trishna, lust and thirst of things.
Eager ye cleave to shadows, dote on dreams.
A false Self in the midst ye plant, and make

A world around which seems;

.........................................................................."

(Edwin Arnold 1949, Page 138)

రెండవ సత్యం, దుఃఖానికి కారణం కోరిక, కోరిక వెనకవున్న ఇంద్రియలోలత్వం, అందుకు కారణం తృష్ణ, రాగ ద్వేషాలు, వాంఛలు, మోహ, లోభం మొదలైన వాటికి అతుక్కుపోతున్న మనిషి కోరికలనే విషద్రవానికి బానిసై దానిని సేవించాలనే దాహంతో త్రాగి కర్మ ఫలం పునరాగమమై అతనిని తప్పు దోవలో నడిపిస్తుంది. చివరికి ఆత్మ శరీరాన్ని వేరు చేస్తుందని వర్ణించారు.

The Third is Sorrow's Ceasing. This is peace—

To conquer love of self and lust of life,

To tear deep-rooted passion from the breast,

To still the inward strife;

For love, to clasp Eternal Beauty close;

For glory, to be lord of self; for pleasure,

To live beyond the gods; for countless wealth,

To lay up lasting treasure

Of perfect service rendered, duties done

In charity, soft speech, and stainless days

These riches shall not fade away in life,

Nor any death dispraise.

.........................................................

........................................................."

(Edwin Arnold 1949, Page 138)

ఇంద్రియకోరికల్ని జయించి మనసులో పుట్టే ప్రేమ కామ కోరికల్ని అణుచుకుని శాంతి యుతంగా జీవిస్తూ మృదుమధురంగా మాట్లాడుతూ ఆత్మ శుద్ధి భూతదయతో జీవులకు సేవచేస్తే క్రమంగా పునర్జన్మలేని మరణం సంభవిస్తుంది. అప్పుడు దు:ఖం అంతమౌతుంది. జీవం, మరణం తొలగించబడతాయి. ఎలాగంటే దీపంలో చమురు అయిపోయిన తరువాత క్రమంగా ఆరిపోయినట్టు గత కాలంనాటి దు:ఖాలన్నీ పోయి, స్వచ్ఛతతో తృప్తి పొందుతాడు. నాల్గవ సత్యం గురించి వర్ణిస్తూ

" The Fourth Truth is The Way. It openeth wide,

Plain for all feet to tread, easy and near,
The Noble Eightfold Path; it goeth straight
To peace and refuge. Hear!
Manifold tracks lead to yon sister-peaks
Around whose snows the gilded clouds are curled
By steep or gentle slopes the climber comes
Where breaks that other world.
Strong limbs may dare the rugged road which storms,
Soaring and perilous, the mountain's breast;
........................................................................"

(Edwin Arnold 1949, Page 140)

ఆర్యసత్యాలలో నాల్గవది దుఃఖనిరోధన తెలిపే అష్టాంగమార్గం. ఈ మార్గం దుఃఖనిరోధానికి దారితీస్తుంది. బలవంతులు ఎత్తైన కొండలు సులువుగా ఎక్కగలరు, బలహీనులు ఎంత దూరమైనా ఓర్పుతో చేరుకుంటారు. వారికి  శక్తి చాలకపోయినా కొంతదూరం నడిచి విశ్రాంతి తీసుకొని కొంత కాలానికైనా లక్ష్యం చేరుకుంటారు. అలాగే కొంత  వ్యవధి అయినా నిర్వాణం పొందుతారు.ఈ మార్గంలో విశ్రాంతి తీసుకొని మెల్లమెల్లగా ఎక్కే కొన్ని మెట్లున్నాయి అవి వివరిస్తా అంటూ అష్టాంగమార్గం వివరించారు

"The First good Level is Right Doctrine, walk
In fear of Dharma, shuning all offence
In heed of Karma, which do the make man's  fate
In lord ship over sense".

(Edwin Arnold 1949, Page 140)

మొదటిస్థితి సమ్యక్ దృష్టి (Right Doctrine) సర్వపాపాల్ని విడిచిపెట్టి ధర్మానికి భయపడుతూ ధర్మబద్ధంంగా  జీవిస్తూ  కర్మఫలాన్ని చెల్లిస్తూ భగవంతుని ఇచ్ఛకు అనుగుణంగా జీవించడం. రెండవది సమ్యక్ సంకల్పం  (Right Purpose)  దురాశ, నిర్దయ, కోపమనే దుర్గుణాలు వదిలి అన్ని జీవులమీద కరుణతో మంచి సంకల్పంతో చూడాలి మెలగాలి. మూడవది సమ్యక్ వాక్కు(Right Discourse) రాజులు నివాసముండే కోట తలుపుల్లాగా పెదాలు ఎప్పుడూ మూసి ఉంచాలి. ఎప్పుడైనా తెరిస్తే శాంతి యుతమైన, స్వచ్ఛమైన మాటలతో నిండివుండాలి.

నాల్గవది సమ్యక్ కర్మ (Right Behaviour) ఏది మంచి పనైతే దాన్ని చేయాలని ఏ పని చేసినా ఉదాత్తమైవుండాలి ఎలాగంటే స్ఫటిక పూసలమధ్యవెండి తీగలాగ ఎటు చూసినా కృప కనిపించాలి. మిగిలిన నాల్గింటి గురించి ఆర్నాల్డ్ ఇలా వర్ణించారు.

"Four higher roadways be, Only those feet

May tread them which have done with earthly thing

Right purity, Right Thought, Right Loneliness,

Right Rapture spread no wings"

(Edwin Arnold 1949, page141)

పై నాలుగు పాదాలు నాలుగుమెట్లు వీటిపైన వుండే మెట్లు నుంచి స్వచ్ఛత, మంచి చింతన, ఏకాంతత్వం, సదా ఆనందమనే అనేవి వాటిని వివరించి వర్ణించారు. ఇది నిర్వాణానికి మొదటి మెట్టు మాత్రమే అని ఆర్నాల్డు వర్ణించాడు

"To such commencement hath the first stage touched;

He knows the noble Truths, the Eight fold Road;

Bay few or many steps such shall attain

NIRVANA's blest above "

(Edwin Arnold 1949, Page No 142)

నిర్వాణం పొందటానికి ఇంకొన్ని మెట్లున్నట్లుగా వర్ణించారు. రెండవ స్థాయిలో సాధకుడు అన్నిరకాల అనుమానాలు శంఖాలనుండి విముక్తుడౌతాడు, అన్ని రకాల కోరికల నుండి విముక్తుడౌతాడు. మూడవస్థాయిలో పవిత్రతపొందుతాడు. నాల్గవస్థాయిలో అంతిమ విజయం సాధ్యమౌతుంది. పవిత్రత చేకూరుతుంది తరువాత 'బౌద్ధులనే' పేరొస్తుంది. చివరికి 'నిర్వాణ' పదవి లభిస్తుందని ఆర్నాల్డ్ వర్ణించారు. తరువాత ఐదు నీతి సూత్రాల్ని బుద్ధుడు బోధించినట్లు వర్ణించారు.

"More is the treasure of the law than gems;

Sweeter than comb its sweetness; its delights

Delightful past compare. There by to live

Hear the five Rules aright.

(Edwin Arnold 1949, Page 143.)

జ్ఞాన మార్గానికి ఈ ఐదు సూత్రాలు ఎంతో  అవసరం అవి ఎటువంటివి అంటే సంపదలు , మణులు మాణిక్యాల కంటే విలువైనవి, మధురమైనవి ఆనందాయకమైనవి.  వీటిని ఆచరించేవారికి కర్మలు దరిచేరవని వర్ణించారు.

అవి మొదటిది

1. " Kill not for pitys sake and lest ye slay

The meanest thing upon its upward way".

ఎవరిని చంపకూడదు, దయ కలిగి వుండాలి.

2. "Give freely and receive, but take from none."

నీకు కలిగిన దాన్ని ఉచితంగా ఇవ్వు, ఇతరులెవరన్నా దానమిస్తే స్వీకరించు

By greed, or Force or graud what is his own.

బలవంతంగా గానీ, మోసంతో గానీ, ఆశతో గానీ ఇతరుల సొమ్ము హరించకు

3. Bear not false witness,slander not, nor lie

"Truth is the speech of inward purity"

అబద్ధ సాక్ష్యం పలక కూడదు పరోక్షంగా ఎవరిని నిందించకూడదు అబద్ధమాడకూడదు, ఆత్మశుద్ధితో సత్యం పలకాలి.

4 "Shun drugs and drinks which work the wit abuse

Clear minds,clean bodies, deed no soma juice"

తాగుడు, మత్తు పానీయాలకు దూరంగా వుండు, నీ పవిత్రమైన మనస్సు, శరీరాన్ని మలిన పరిచే సోమరసం జోలికి పోకు వెళ్ళకు.

5) "Touch not thy Neighbours wife, neither commit

Sins of the flesh unlawful and unfit.",

శారీరక పాపాలకు దూరంగా ఉండు, ఎదుటి వారి భార్యను తాకవద్దు.అంటూ పంచశీలాన్ని బోధించాడు. ఈ విధంగా భగవానుడు బోధించిన అంశాల్ని విని తండ్రీ, తల్లి, పిల్లలు, సహచరులు స్నేహితులు ఎలా ఇంద్రియ సుఖాలకు బానిసలై వున్నారో తెలుసుకుని వేగంగా వారిని ఉన్నత పథం వైపు నడిపించిన వారు అష్టాంగ మార్గం అనుసరించి, జీవులపట్ల శుద్ధమైన పవిత్రమైన  జాలి, సహనంతో తమను తాము ప్రేమించుకున్నట్లు ఇతరుల్ని కూడా ప్రేమిస్తూ, ఆదరిస్తూ జీవించేలాగా చేసినట్లు  వర్ణించారు.

ఎడ్విన్ ఆర్నాల్డు కవి వర్ణించిన అంశాల్ని తిరుపతి వెంకట కవులు 'బుద్ధచరిత్రము' 'షష్ఠా శ్వాసం' లో వర్ణించారు ఆర్నాల్డు భావాల్ని స్వీకరించి అవసరమైన చోట్ల ఉదాహరణలతో కవులు తేటతెల్లం చేశారు. విషయస్పష్టత కోసం కొన్ని అంశాల్ని జోడించి వర్ణించారు. బుద్ధుడు బోధిస్తుంటే అక్కడ వున్నవారేగాకుండా సూర్యుడు, భూమి, తారకల (నక్షత్రాల) సమూహం , పితృదేవతలు ఎలా వింటున్నారో అద్భుతంగా వర్ణించారు. ఈ వర్ణన ఆర్నాల్డ్ కావ్యంలో లేదు.

"చ అమృత రసంబుఁ వెల్లివిరియంగ మహాత్ముఁడు బుద్ధుఁడెల్లలో
కములకు జ్ఞానబోధ మెసకంబున జేయుచునుండ సూర్యుఁడ
స్తమితుఁడు గాక భూద్ధరనితంబసమీ పతలంబు లందని
క్కము వసియించుచు న్వినియెఁగాని తలంపడు కాల దైర్ఘ్యమున్.

క. పితృదేవతలును దేవత
లతిముదమున నాకసంబునంద నిలిచి య
మ్మతిమంతు నుపన్యాసం
బిత రేచ్ఛా శూన్యబుద్ధి నెనసి వినిరొగి

తే.గీ॥ ఆతఁ డొనరించు నయ్యుపన్యాసము వినఁ
గ నొ యనంగఁ దమంబు చక్కటికి రోగఁ
దాను నయ్యాది వినుచుఁ బోఁదలఁపని గతి
సంజకెంజాయ కొంత మసలఁ దొడంగె.

తే.గీ॥ తార కావళి హరవిధమున దనర
నిండు జాబిల్లి తిలకమై నెగడ నీర
దములు తల దువ్వు చెలులు విధమున మెఱయ
సంజయను ప్రోడకన్నియ చదల నొలిచె

క. తనభర్త యైన సూర్యుఁడు
చనుచుండం గొంతదవ్వు సారెకుఁ గని సం
జ నిగిడ్చెడు నిట్టూరుపు
లనఁగ మలయమారుతమ్ములలమఁ దొడంగెన్.

(తిరుపతి వేంకట కవులు 1956, పుట 170)

అమృత రసం వెల్లి విరిసేటట్లు, ఆ మహాత్ముడు బుద్ధుడు సమస్త లోకానికి జ్ఞానబోధ చేస్తుండగా సూర్యుడస్తమించడం మాని, భూదేవి పిరుదుల సమీపంగా వుండి వింటున్నాడు కానీ, సమయం మించి పోతుందని ఆలోచించడమేలేదు.. దేవతలు, పితృదేవతలు ఎంతో సంతోషంగా ఆకాశంలో నిలుచుని తెలివి గలిగిన బుద్ధుని ఉపన్యాసం ఏ కోరికలు లేకుండా వింటున్నారు. ఆ ఉపన్యాసం వింటానికే వెళ్తున్నట్లు సంధ్య కొంత ఎరుపు రంగులో అటువైపు వాలి ఉంది. నక్షత్రాలన్నీ మెడలో హారం లాగా, నిండు చంద్రుడు నుదుటి తిలకం లాగా, మేఘాలు తలదువ్వే చెలికత్తె లాగా, సంధ్య అనే కన్య నిలబడినట్లు ఉందని, తన భర్త అయిన సూర్యుడు వెళ్తుంటే మాటి మాటికి చూస్తు సంధ్య నిట్టూర్పులు విడిచినట్లు వర్ణించారు. ఈ ప్రకృతి వర్ణన తిరుపతి వేంకట కవుల బుద్ధచరిత్రములో మాత్రమే ఉంది.

కర్మఫలం గురించి వివరిస్తూ ఎవరు చేసిన కర్మలకు వారే బాధ్యులు ఇతరుల్ని నిందిస్తూ నీ మూలంగా ప్రేరేపించ బడ్డానని నిందించవద్దనే బుద్ధుడు బోధించే సందర్భంలో

సీ : “ఆద్యంతములు లేక యజలోమునకంటెఁ
బై నొప్పు నక్షత్రపటలి దాఁటి
వెలుఁగు చుండెడు నొక్క విమలాత్మయగు శక్తి
యది యెల్ల వస్తువు లందుఁ దత్త
దనుగునగణముల ననుఘటించుచు నెల్ల
యెడలను వ్యాపించి యెల్లరకును
మంచి మార్గమ్ము నేమఱక సూచించుచు
నుచ్చై స్థితికిఁ దెచ్చు చుండు నిదియ.

తే.గీ : చిన్ని చీమలు మొదలగు చేతనముల
కును ననుఘటించు సంతానమున ననూన
రాగ, మీయదియ పయోధరములుసార్థ
కములుగా జేయు నిసువులు గలుగు నెడల”

(తిరుపతి వేంకట కవులు 1956, పుట -173)

ఆది అంతం లేని స్వర్గలోకం కంటే పైనున్న నక్షత్ర మండలందాటి వెలిగే దివ్యాత్మ శక్తి వెలుగుతుంది. అది అన్ని వస్తువుల్ని తనకి అనుకూలంగా మలుచుకుని అన్ని చోట్లా వ్యాపించి ఎవ్వరూ మంచి మార్గం తప్పకుండా అందర్నీ ఉన్నత స్థితికి తెస్తుంది. చిన్న చీమలు మొదలుకొని మానవునితో పాటు ప్రాణమున్న

ప్రతి జీవి సంతానంపై ప్రేమానురాగం కురిపించి ప్రయోజకుల్ని చేస్తుందని వర్ణించారు. దివ్యాత్మశక్తి గురించి ఇలా ఆర్నాల్డ్ కావ్యంలో వర్ణించలేదు. తిరుపతి కవులే ఈ వర్ణన చేశారు. సృష్టిలో మానవజన్మ ఉత్తమమైంది. మానవుడిగా జన్మించినవాడు నిర్వాణమనే మేడ ఎక్కేవాడిగా ఉండాలని తెలుసుకోవాలి. అలా చేయనివారు మళ్ళీ అధమజన్మ ఎత్తుతారని వర్ణించే సందర్భంలో తిరుపతి కవుల వర్ణన ఇలా సాగింది.

క : ఎవరు పటాటోపమ్మునఁ
దవులక మంచితన మూనఁ దలఁతురొయమ్మా
నవులు మనశ్శాంతికి సౌ
ఖ్య విధికి భాజనములగుచు నలరుదురెందున్.

క : ఎవరు రహస్యమ్మున ద్రో
హ విధుల నొనరించి పైకి ననఘులగతి దు
ర్వ్యవసాయ ప్రక్రియఁ దా
ము వహింతురొవారి కొదువు ముప్పున బాధల్.

క : వినుఁడొక్కటి తెల్పెద, మన
మనుకొని యెడి యముఁడు బాధలందింపక యు
న్నను శక్తి సర్వసాక్షిణి
తనంత నొడఁగూర్చు కష్టదశ దుష్టులకున్.

ఉ : "దానికిఁ కోపమున్ క్షమయు దబ్బఱ,నిబ్బరమైన దృష్టి నెం
తేనిఁ బ్రమాదముం గనక యెల్లర కర్మములందు న్యూనతా
న్యూనతలం గ్రహించి నయమొప్పఁగఁ ద్రాసునఁ దూఁచినట్టులె
వ్వానికి నేది భోగ్యమది వానికిఁ దానొసఁగున్క్రమంబునన్".

(తిరుపతి వేంకట కవుల 1956, పుట -174)

ఎవరైతే ఆడంబరాలతో కాక మంచితనంతో వుంటారో ఆ మానవులకి మనశ్శాంతి, సుఖయోగం ఎప్పుడూ కలుగుతుంది. ఎవరైతే రహస్యంగా ద్రోహం చేస్తూ పైకి ఏ పాపం తెలియనట్లు నటిస్తారో వారికి కష్టాలు, బాధలు కలుగుతాయి. ఒకటి చెపుతా వినండి, మనమనుకొనే యముడు మనల్ని బాధ

పెట్టకపోయినా, అన్నిటికి సాక్షియైన శక్తి దుర్మార్గులకి కష్టాలు కల్గిస్తుంది. దానికి కోపం, క్షమ పట్టవు. దానికి నిబ్బరమైన దృష్టి ఒక్కటే, ప్రమాదం గురించి కానకుండా వారి కర్మల్ని తక్కెట్లో తూచి ఎవ్వరికి ఏ భాగ్యమైతే వస్తుందో దానిని ప్రసాదిస్తుందని తిరుపతి కవులు వర్ణించారు. ఇక్కడ మానవుల స్వభావాన్ని భగవంతుని లీలల్ని ఉదాహరణలతో కవులు వర్ణించారు. ఈ రకమైన వర్ణన ఆర్నాల్డ్ కావ్యంలో లేదు. అలా ఆర్నాల్డ్ భావాల్ని గ్రహించి ఆయా సందర్భాల్ని విపులంగా వర్ణించారు.

చతురార్య సత్యాల్ని వర్ణించే సందర్భంలో అన్ని దు:ఖాలకు కారణం కోరిక, అంటూ దాని స్వభావాన్ని తిరుపతి వేంకట కవులు రమ్యంగా వర్ణించారు.

సీ: “ఆకాశ హర్మ్యంబు లల్లింపఁగా జేయు
గగనసుమంబులు గలుగఁజేయు
నన్యోన్యవైరంబు నందించు మోహాదు
లను బ్రతి క్షణము వృద్ధిని బొనర్చు
ద్రోహమీర్ష్యయసూయ దొలకరింపఁగఁజేయు
స్వప్నమ్ముపోలె నసత్యమైన
మిథ్యాప్రపంచబు తథ్యంబనెడు బ్రాంతి
గలిగించు నీ తృష్ణ; కాన దీని

తే.గీ : దౌలఁగారాదు దీని సందర్భమున న
భూమి పాపభూయిష్ఠమై పొలుపు దఱుఁగుఁ
గలుపు బలిసిన పై నవకాశ మెట్లు
మంచి విత్తనమునకులభించుఁ జెపుఁడు”

(తిరుపతి వేంకట కవుల 1956, పుట -179)

కోరిక తక్కువది కాదు ఆకాశంలో మేడలు కట్టిస్తుంది, గగనంలో పూలు పూయిస్తుంది. అన్యోన్యంగా ఉండేవారి మధ్య శతృత్వం పుట్టిస్తుంది, మోహాన్ని ప్రతిక్షణం పెంచుతుంది, ద్రోహం, అసూయ, ఈర్ష్య పుట్టిస్తుంది. కలల్లాగ అసత్యాల్ని సత్యమైనట్టు భ్రాంతి కలిగిస్తుంది, కాబట్టి దీన్ని తరమలేము, దీని మూలంగా భుమి పాప భూయిష్టమైపోతుంది. కలుపుమొక్కలు బాగా బలసినచోట మంచి విత్తనాలు మొలకెత్తడానికి అవకాశమెక్కడుంటుంది? చెప్పండని రమ్యంగా వర్ణించారు, ఈ రకమైన

ఉదాహరణలతో ఆర్నాల్డ్ కవి వర్ణించలేదు. ఇలా అవకాశం కల్పించుకుని తిరుపతికవులు బుద్ధ చరిత్రములో ఆర్నాల్డ్ భావాలకి (ఆలోచనలో) ప్రాధాన్యమిస్తూనే రసవత్తరంగా బుద్ధ చరిత్రము రమ్యంగా వర్ణించారు.

### 4.8.2 సింగలుడు బుద్ధుని పాదాలపై పడి వేడుకోవటం :

బుద్ధుని బోధనల తరువాత రాజగృహం వైపు వెళుతుండగా ఒక గృహస్తుడు బుద్ధుని పాదాలపై పడి వేడుకోగా అతని తలపైవున్న అక్షతలు చూసి బుద్ధుడు అవేమిటని ప్రశ్నిస్తాడు. ఆ సందర్భాన్ని ఆర్నాల్డ్ కవి చక్కగా వర్ణించారు.

“..........The householder Singala newly bathed

Bowing himself with bare head to the earth,

To Heaven , and all four quarters ; while he threw

Rice, red and white, from both hands ,” Wherefore thus

Bowest thou, Brother?” said the Lord; and he,

It is the way,Great Sir! our fathers taught

At every dawn, before the toil begins,

To hold off evil from the sky above

And earth beheath, and all the winds which blow”

(Edwin Arnold 1949 Light of Asia Page 144)

సింగళుడనే పేరు గల గృహస్తుడొకరు అప్పుడే స్నానం చేసి తలమీద, భూమి మీదా, ఆకాశంలో నాలుగు దిక్కులకి అక్షితలు చల్లుకున్నాడు. తన రెండు చేతుల్లో తెల్లనివి, ఎర్రనివి బియ్యం(అక్షింతలు) ఉన్నాయి. బుద్ధభగవానుడు సోదరుడా ఎక్కడనుండి వస్తున్నావు అని అడగ్గా, అయ్యా మా పితరులు చెప్పిన విధంగా నేను ప్రతి ఉదయం పనులు మొదలు పెట్టక మునుపే పంచ భూతాలని పూజించి అక్షింతలు చల్లుకొని వస్తున్నానని చెప్పాడు. అప్పుడు బుద్ధుడు బియ్యం చల్లాల్సిన పని లేదు. మీ పితరుల ఉద్దేశ్యం అది కాదని నీ చేష్టలు, ఆలోచనల్లో, ప్రేమ పంచమని చెప్పి నాలుగు దిక్కులలో తూర్పు దిక్కుని నీకు జన్మనిచ్చిన తల్లి దండ్రులుగా, దక్షిణదిక్కు నీకు విలువైన బహుమానాలిచ్చిన గురువులుగా, పశ్చిమదిక్కు ప్రేమ, ఆనందం పంచే నీ భార్య పిల్లలుగా, మిగిలిన మానవులు, తూర్పు దిక్కు నీ

స్నేహితులు, సహచరులు  పుణ్యాత్ములు, దేవతలు నీపై కరుణ చూపించి అన్నిరకముల కీడుల్ని దరిచేర నివ్వరని, బుద్ధుడు సింగళునికి వివరిస్తాడు. ఈ సింగళుని కథ తిరుపతి వేంకట కవులు స్వీకరించి ఎనిమిది (8) పద్యాల్లో వర్ణించారు. సింగళుడని ఆర్నాల్డ్ వర్ణిస్తే ఇతని పేరు సింగళకుడని గ్రహించారు. ఆర్నాల్డ్ భావాల్ని యథాతథంగా గ్రహించి తేలికైన పదాలతో అర్ధవంతంగా వర్ణించారు.

తరువాత బుద్ధుడు అక్కడి వారికి బౌద్ధమతంలో దశశీలాలు, త్రిరత్నాలు, పంచవర్గీయాలు మనస్సు యొక్క ఆరు స్థితులగురించి, మరియు ఇది (Iddhi) ఉపేక్ష సిద్ధాంతాల గురించి, అమృతం కంటే మధురమైన ధ్యాన మార్గం మొదలైన అంశాలతో పాటు సంఘనియమాలు, బిక్షువులు పాటించాల్సిన నియమాలు, విషయాల్ని బోధించాడు. అనంతరం రాహులుణ్ణి పట్టాభిషికుణ్ణి చేసినట్లు వర్ణించారు. తిరుపతి వేంకట కవులు ఆరవ అద్యాయం మొదట్లోనే రాహులుడు రాజ్యం స్వీకరించినట్లు వర్ణించారు.

## 4.8.4 బుద్ధుని సార్థక నామాల వర్ణన :

బుద్ధుని పేర్లను తిరుపతి వెంకట కవులు మాత్రమే వర్ణించారు,ఆర్నాల్డ్ కావ్యంలో వీటి ప్రస్తావన లేదు.

| | | |
|---|---|---|
| సర్వజ్ఞుండు | - | సర్వం తెలిసినవాడు కాబట్టి బుద్ధుడు 'సర్వజ్ఞుండని' అర్ధం |
| సుగతుడు | - | పునర్జన్మ లేని నిర్వాణపథం అధిరోహించి మంచి గతి పొందాడు. కాబట్టి 'సుగతుడని' (అర్ధం) |
| తథాగతుడు | - | ఏ లక్ష్యం కోసమైతే రాజ్యాన్ని సర్వ సుఖాల్ని వదిలాడో,దానిని సాధించి మరలా వచ్చాడు కాబట్టి తథాగతుడనీ |
| భగవంతుడు | - | ధైర్యం, మహాత్యం, కీర్తి, సంపద, జ్ఞానం, వైరాగ్యం అనే షడ్వర్గాలు కలవాడు కాబట్టి భగవంతుడనీ |
| మారజిత్తుడు | - | స్కందమార, క్లేశమార, మృత్యుమార,దేవపుత్రమారలనే చతు:మారల్ని జయించాడు కాబట్టి మారజిత్తుడనీ |
| లోకజిత్తు | - | తపస్సుచే లోకాన్ని జయించాడు కాబట్టి 'లోకజిత్తుడ'నీ |
| జినుడు | - | సంసారంపై విజయం సాధించాడు కాబట్టి 'జినుడ'నీ.. |
| షడబిజ్ఞుడు | - | దివ్యదృష్టి,దివ్య శ్రోత్రము, పూర్వజన్మశృతి, పరాజిత్తు విజ్ఞానం, అప్రత్యక్ష విజ్ఞానం, వియద్గమనం గల అభిజ్ఞాలు కలవాడవటంచే షడభిజ్ఞుడనీ |

దశబలుడని - బుద్ధి, ఉపేక్ష, ధ్యానం ,క్షాంతం , వీర్యం , జ్ఞానం , కృప , శీలం , బలం , దానం , అనే పది బలాలు కలవాడు కాబట్టి 'దశబలుడని'.

బుద్ధుడు - బోధి సత్వ సంపన్నుడు కాబట్టి 'బుద్ధుడనీ'

సిద్ధార్థుడు - సర్వార్థ సిద్ధి కలవాడు కాబట్టి సిద్ధార్థుడు.

అనే పన్నెండు బిరుదనామాల్ని (సార్థక) కవులు వర్ణించారు.

**4.8.5 మతవ్యాప్తి :**

ఆ మాయాదేవి కుమారుడు తన తండ్రికి బోధించిన రోజునుండి ఐదు సంవత్సరాలు ఒకే దీక్షతో సర్వ భాషల్లో సకల దేశాలకు సమస్తలోకంలో మతాన్ని వ్యాపింపజేశాడని ఈ మతాన్ని పంచశతకోటి' జనం అనుసరించారని తిరుపతి వేంకట కవులు వర్ణించారు. శంకరాచార్యులు ఈ మతాన్ని బలహీన పరచినా బలం పుంజుకొని నేటికీ కొనసాగుతుందని కవులు వివరించారు చివరగా

తే.గీ: "బుద్ధునకుఁ గల యెక్కుడు భూతదయను
గూర్చి మా నేర్చుగతి నిట్లు గొంతుదనుక
వ్రాసినారము తద్గుణ వైభవంబు
సారె సారెకుఁ బ్రేరణం బారఁ జేయ ".

(తిరుపతి వేంకట కవులు 1956, పుట -179)

బుద్ధుని భూతదయను మేము నేర్చుకున్న పద్ధతిలో కొంతవరకు వ్రాశాము. గొప్ప గుణాలు మళ్ళీ మళ్ళీ ప్రేరణ కల్గిస్తున్నాయని కవులు ఈ కావ్యాన్ని ముగించారు.

లైట్ ఆఫ్ ఆసియా కావ్యాన్ని అశ్వఘోషుని బుద్ధచరితము అనుసరించి ఆర్నాల్డ్ వ్రాశారు. బుద్ధచరిత కావ్యంలోని అంశాలతో పాటు భారతదేశంలో ఆర్నాల్డ్ చూసిన అంశాలను వర్ణనాత్మకంగా వివరించారు. ఇవి పాశ్చాత్యులకు ఎంతో క్రొత్తగా అనిపించాయి. బుద్ధుని బోధనలు మరింతగా ఆకర్షించాయి. ఇలా లైట్ ఆఫ్ ఆసియా కావ్యం పేరు గాంచింది. ఈ కావ్యాన్ని చదివి దాదాపు ఐదు లక్షల మంది ఈ మతం వైపు ఆకర్షితులయినారు.

లైట్ ఆఫ్ ఆసియా కావ్యాన్ని అనుసరించి బుద్ధచరితము తిరుపతి వేంకట కవులచే వ్రాయబడినది. లైట్ ఆఫ్ ఆసియా లోని 8 భాగాలలో 2,3 భాగాలను కలిపి ద్వితీయాశ్వాసంగా, 5,6 భాగాలను కలిపి పంచమాశ్వాసంగా తిరుపతి వేంకట కవులు వ్రాసారు. కథామూలాన్ని లైట్ ఆఫ్ ఆసియా నుండి తీసుకున్న

సందర్భానుగుణంగా అశ్వఘోషుని బుద్ధచరిత అంశాలను కూడా గ్రహించారు. బుద్ధ చరితంలో 1002 పద్యాలున్నాయి. వీటిలో 600 పద్యాలు లైట్ ఆఫ్ ఆసియా కావ్యంలోని భావం నుండి రచించారు. మిగిలిన 402 పద్యాలలో సుమారు 200 పద్యాలు అశ్వఘోషుని బుద్ధచరితము నుండి మిగిలిన పద్యాల్ని స్వీయవర్ణనతో కలిపి క్షేమేంద్రుని బుద్ధచరితము నుండి స్వీకరించినట్లు తెలుస్తుంది. వీటిలో నగర వర్ణన, పురోహిత కుమారుడు సిద్ధార్థునికి హితబోధ చేయుట, మహాభినిష్క్రమణలో కపిలవస్తు ప్రజలందరూ విలపించుట సిద్ధార్థుడు బింబిసారునికి చేసిన బోధ, బుద్ధుని జనన సమయంలో కన్పించిన శు భపరిణామాలు, యశోధర వనవిహారం, మొదలైనవి అశ్వఘోషుని బుద్ధచరిత నుండి కవులు స్వీకరించారు.

ఈ కావ్యంలో తిరుపతి వేంకట కవులు బుద్ధుని మహిమల్ని వర్ణించటం వల్ల బుద్ధచరితము మత స్థాయి కల్గిన కావ్యంగా గుర్తింపు పొందినది. ఈ కావ్యంలో దయావీరం, శాంతం, కరుణ రసాలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి వర్ణించారు. వీటికి తోడు శృంగార బీభత్స రసాలు అంగి రసాలుగా ఆయా వర్ణనలు కొనసాగించారు.

-:o:-

# 5. ముగింపు

శాంతివాది, కరుణామయుడైన బుద్ధుడు సర్వసుఖాల్ని, సంపదలను విశ్వమానవాళి ముక్తి కోసం త్యాగం చేశాడు. ఈ జీవితానికి మూలం ఏమిటి? మానవుని దుఃఖానికి కారణాలేమిటి? అని ఆలోచించి మానవజీవితం నుండి దుఃఖాన్ని తొలగించే మార్గం ప్రతిపాదించాడు. మతం పేరుతో జరిగే మారణకాండలు, దోపిడీలు, బలుల్ని ఖండించాడు. మీరు మిమ్మల్నే నమ్మి ఆశ్రయించండి, ఇతరుల్ని ఆశ్రయించవద్దు, మీకు మీరే వెలుగు, మీకుమీరే శరణు, మీకు ధర్మమే దీపం, ధర్మమే శరణు అని ఏ వ్యక్తిని, ఏ గ్రంథాన్ని పరమ ప్రమాణంగా స్వీకరించవద్దని బోధించాడు. ఇతరుల మాట విని వారి సాయంపొంది జీవించటం మూర్ఖత్వం, అగౌరవం అని బుద్ధుడు బోధించాడు. అతిశయించిన సుఖభోగాలతో జీవితం మంచిది కాదనీ, అలాగని అన్నపానాలు లేకుండా, శరీరం శుష్కింపజేసుకోవటం కూడా అవివేకమని వివరించాడు. కర్మకాండలు, భక్తి కంటే 'జ్ఞానం, బుద్ధి'పైనే ఎక్కువ మక్కువ చూపాడు. బుద్ధుడు హేతువు, చింతనను ప్రోత్సహించాడు.

బుద్ధుడు తన సిద్ధాంతాల్ని  శీలం, సమాధి ప్రజ్ఞ అనే మూడు స్కంధాల్లో చెప్పాడు. బుద్ధుడు బోధించిన పంచశీలలో అహింస అత్యంత ప్రధానమైంది. బుద్ధుడు ప్రతి విషయాన్ని సామాజిక ప్రయోజనం దృష్టితోనే చూశాడు. బౌద్ధ దర్శనం ప్రకారం ప్రపంచం, సమాజం, మనుషులు సర్వం క్షణం క్షణం మార్పు చెందేవే అని క్షణిక వాదాన్ని బోధించింది. అందరూ గుర్తుంచుకోండి ఈ ప్రపంచంలో నిర్మితమైన ప్రతీవస్తువు క్షణం క్షణం మార్పు చెంది అనిత్యమై నశించేదే,  మీరు మాత్రం అప్రమత్తంగా శ్రమించి సాధన చేసి జీవిత లక్ష్యాన్ని సాధించుకోండి అని బోధించాడు. బుద్ధుని భైషజ్య గురు రూపాన్ని స్వీకరించిన బౌద్ధులు, మానవులు, పశువుల చికిత్సకోసం ఆసుపత్రులు, ఉపశమనశాలలు తెరిచారు. వ్యక్తి ప్రయోజనం కంటే సమాజ ప్రయోజనానికే బుద్ధుడు ప్రాధాన్యత ఇచ్చాడు. సమాజంలో ఒకరు ఎక్కువ ఒకరు తక్కువ అనే కులబేధాల్ని నిరసించాడు. అందుకే పేదలకు బౌద్ధమతం మీద గౌరవం పెరిగింది.

ఇలా సరికొత్త ఆలోచనల్ని ప్రచారం చేసిన బౌద్ధమతం, సాహిత్యం, తత్వశాస్త్రం కళలమీద అధికంగా ప్రభావం చూపింది. ఫలితంగా బౌద్ధ ఇతివృత్తం రచనలు వచ్చాయి. కళల్లో నూతన ప్రయోగాలు జరిగాయి. జ్ఞాపకార్థ చిహ్నాలుగా బౌద్ధ చైత్యాలు రూపొందాయి. ధర్మచక్రం, నాలుగు తలల సింహపు చిహ్నం, ఏనుగు తలకు ఎద్దును కలిపే చిత్రం, ఒకే తలతో ఉన్న నాలుగు జింక శరీరాల్లాంటి బౌద్ధ చిత్రాలు వెలిశాయి. బౌద్ధమత ప్రభావం భాషలపై కూడా పడింది. బుద్ధుడు ప్రజలభాషయైన పాళీలో

ధర్మబోధచేసి వ్యవహారిక భాష ఆవశ్యకతను గుర్తించాడు. బుద్ధుడు సోక్రటీస్, ప్లేటో అరిస్టాటిల్ కంటే ముందే న్యాయ సిద్ధాంతాన్ని రాజ్య ఉనికిని అభివృద్ధి సిద్ధాంతాన్ని బోధించాడు. భారతదేశంలో నూతన సంస్కృతి సాహిత్యాలు అభివృద్ధి చెందడానికి బౌద్ధమతం కారణమైంది. ద్రావిడాంధ్ర సంస్కృతి వర్ధిల్లడానికి బౌద్ధమతమే కారణం ఇలా కరుణ, సమత, ప్రజ్ఞ, స్వేఛ్ఛ సౌభ్రాతృత్వంతో పాటు ప్రేమ, జ్ఞానం, విద్య, వైద్య, ప్రాముఖ్యతల్ని బుద్ధుడు బోధించాడు.

ఆసియా దేశాల సంస్కృతి, రాజకీయ, సామాజిక, కళారంగాల్ని ఎంతగానో ప్రభావితం చేసిన బౌద్ధమతం దాని జన్మ స్థలమైన భారతదేశంలో కొన్ని శతాబ్దాల పాటు ఉనికి కోల్పోవలసి వచ్చింది. మరలా ఆధునిక కాలంలో పాశ్చాత్యుల ఆంగ్ల రచనల ప్రభావంతో బుద్ధుడు భారతదేశంలో పునర్దర్శనమిచ్చాడు. ఎడ్విన్ ఆర్నాల్డ్ లైట్ ఆఫ్ ఆసియా కావ్యం భారతీయ సాహిత్యంలో బౌద్ధ ఇతివృత్త రచనలకు కారణమైంది. భారతదేశ స్వాతంత్రోద్యమ కాలంలో గాంధీజీ బోధించిన శాంతి, అహింస, సిద్ధాంతాలతో పాటు ఆనాటి రాజకీయ, సామాజిక పరిస్థితుల ప్రభావంతో కొంత మంది రచయితలు క్రొత్తదనం కోసం బౌద్ధ ఇతి వృత్తాల్ని స్వీకరించి రచనలు చేశారు. మరికొంత మంది రచయితలు సాహిత్య పోషకుల కోరిక మేరకు బౌద్ధ ఇతివృత్తాలను స్వీకరించి రచించారు. ఇలా భారతీయ సాహిత్యంలో బౌద్ధ ఇతివృత్త రచనలు ఆరంభమైయ్యాయి. సరోజిని నాయుడు వ్రాసిన 'To a Buddha seated on a lotus' దగ్గర నుండి, రవీంద్రనాథ్ ఠాగూర్ వ్రాసిన నతిర్ పూజ, ఛండాలిక, అంబపాలి నాటకాలు, అచ్యుత్ బోస్ నిర్వాణ, హరీంద్రనాథ్ ఛటోపాధ్యాయ వ్రాసిన మ్యాన్ ఆఫ్ పీస్, అమరేంద్ర కాంచనమాల, ఆసిఫ్ కరీం బాయ్, ఓం మనే పద్మేహం, విమలారైనా, అంబపాలి, రాజారావు సర్పెంట్ అండ్ రోప్ మొదలైన రచనలన్నీ ఈ ప్రభావాలతో రచించబడినవి.

తెలుగు సాహిత్యంలో తిరుపతి వేంకట కవుల బుద్ధచరిత్రము మొట్టమొదటి బౌద్ధ ఇతివృత్త కావ్యం, పోలవరం జమీందారు కృష్ణారావు గారి కోరిక మేరకు లైట్ అఫ్ ఆసియా కావ్యాన్ని అనుసరించి కవులు వ్రాశారు. ఈ కావ్యానంతరం రచించబడ్డ రచనల మీద కూడా లైట్ ఆఫ్ ఆసియా కావ్య ప్రభావం ఉంది. గాంధీజీ శాంతి, అహింస సిద్ధాంతాలకు ప్రభావితులైన తెలుగు రచయితలు బౌద్ధ ఇతివృత్త రచనల్ని వివిధ ప్రక్రియల్లో వ్రాశారు. ఈ విధంగా ఇంగ్లీషు, తెలుగు సాహిత్యాలలో బౌద్ధ ఇతివృత్త రచనల మీద లైట్ ఆఫ్ ఆసియా కావ్య ప్రభావం ప్రత్యక్షంగానో పరోక్షంగానో కన్పిస్తుంది. భారతీయ సాహిత్యంలో బౌద్ధ ఇతివృత్త రచనలు చేసిన రచయితల్లో అత్యధికులు వైదిక మతాభిమానం కలవారే వీరు బుద్ధుని

జీవితం, బోధనలతో ప్రభావితులై రచనలు చేశారే తప్ప బౌద్ధ మతస్థులు కారు.

లైట్ ఆఫ్ ఆసియా రచయిత ఎడ్విన్ ఆర్నాల్డ్, బుద్ధచరిత్రము రచించిన తిరుపతి వేంకటకవులలో కొన్ని సమాన లక్షణాలు కన్పిస్తున్నాయి. వీరు పద్య రచనల్లో ఆరితేరిన వారు, అనేక గ్రంథాలు రచించారు. ఆ కాలం నాటి రాజాస్థానాలు దర్శించి అనేక సత్కారాలు, బిరుదులు, బహుమానాలు పొందారు. వీరు మొట్టమొదటి బౌద్ధ ఇతివృత్త రచనలు చేసినా వీరిపై బుద్ధుని ప్రభావం లేదు. ఆర్నాల్డ్ క్రొత్తదనం కోసం అశ్వఘోషుని బుద్ధచరితను అనుసరించి లైట్ అఫ్ ఆసియా కావ్యం వ్రాశాడు, భారతదేశం విజ్ఞాన సంపదను పాశ్చాత్యులకు పరిచయం చేయాలనే ఉద్దేశ్యంతో రచనలు చేసినట్లు కన్పిస్తుంది. అందుకే 'The songs of celetial, Indian Poetry, The Book Good Counsels, The Song of Songs, Miscellaneous Oriental Poems' మొదలైన హైందవ మత రచనల్ని కూడా అనువదించాడు ఈ క్రమంలో బుద్ధుని వ్యక్తిత్వానికి ఆకర్షించబడి లైట్ ఆఫ్ ఆసియా కావ్యాన్ని వ్రాసారు. ఈ కావ్యం భారతదేశంలోనే కాక ప్రపంచంలోనే బౌద్ధ ఇతివృత్త రచనలకు, బౌద్ధ పరిశోధనా గ్రంథాలకు ఆధారమయింది. కొంతమందిని బౌద్ధ మతంవైపు ఆకర్షించి, బౌద్ధమతాన్ని అధ్యయనం చేసి, బౌద్ధమతస్థులుగా కొంతమందిని మార్చింది.

తిరుపతి వేంకటకవులు అవధానులుగా, బహుగ్రంథ రచయితలుగా, నాటక రచయితలుగా పేరుగాంచిన కవులు వీరు సంస్కృతంలో కొన్ని రచనలు చేసి సంస్కృతం నుండి కూడా గ్రంథాల్ని తెలుగులోకి అనువదించారు. వీరి నాటకాలలలోని పద్యాలు రాని తెలుగువారు లేరంటే అతిసయోక్తి కాదు. అంత గొప్ప పేరుగాంచిన తిరుపతి వేంకట కవులను ప్రపంచ ప్రసిద్ధి గాంచిన లైట్ ఆఫ్ ఆసియా కావ్యాన్ని అనువదించమని గ్రంథకర్త కోరిక మేరకు లైట్ ఆఫ్ ఆసియా కావ్యం అనువదించారు. కానీ బుద్ధుని ప్రభావం వీరిపైలేదు. బుద్ధచరిత్రములో బుద్ధుని తాత్విక బోధనలు లైట్ అఫ్ ఆసియా కావ్యంలో ఉన్నంత రమ్యంగా బుద్ధచరిత్రములో కన్పించవు.

లైట్ ఆఫ్ ఆసియా బుద్ధచరిత కావ్యాలను తులనాత్మకంగా పరిశీలిస్తే ఆర్నాల్డ్ కవి, సంస్కృత గ్రంథమైన అశ్వఘోషుని బుద్ధచరితను అనుసరించి లైట్ ఆఫ్ ఆసియా కావ్యాన్ని 1879 వ సంవత్సరంలో ఎనిమిది పుస్తకాలుగా వ్రాశారు. అశ్వఘోషుని బుద్ధచరితతో పాటు గాంధార, అజంతా, ఎల్లోరా శిల్పాలలోని బౌద్ధ కథలు, ప్రాచీన మధ్య భారతదేశ చరిత్రపై మానింగ్ వ్రాసిన వర్ణనలను, రాజస్థాన్‌లోని బౌరౌలి దేవాలయంలోని చిత్రాలు, అమరావతి శిల్పాలను ఆధారంగా చేసుకొని లైట్ ఆఫ్ ఆసియా కావ్యంలోని కొన్ని సన్నివేశాలను వర్ణించారు. అశ్వఘోషుని బుద్ధచరితంలో లేని హంసప్రాణ రక్షణ మొదలైన వర్ణనలను

స్వీకరించి అద్భుతంగా తీర్చి దిద్దారు. ప్రారంభ వర్ణనలో ఆర్నాల్డ్ క్రైస్తవమత ప్రభావంతో వర్ణించారు.

తిరుపతి వేంకట కవులు లైట్ ఆఫ్ ఆసియాతో పాటుగా అశ్వఘోషుని, బుద్ధచరితను ఆసరాగా చేసుకుని 1902 వ సంవత్సరంలో బుద్ధచరిత్రము కావ్యాన్ని ఆరు అధ్యాయాలుగా వ్రాశారు. కొన్ని చోట్ల క్షేమేంద్రుని బుద్ధ జన్మ కావ్యాన్ని కూడా స్వీకరించారు. ప్రాచీన ప్రబంధ కావ్య పద్ధతిని అనుసరించి వర్ణించారు. ప్రబంధ పద్ధతిలో పురవర్ణనతో ప్రారంభించారు. నగర వర్ణనను అశ్వఘోషుని కావ్యం నుండి స్వీకరించినా వారి కంటే అద్భుతంగా తీర్చిదిద్దారు. సిద్ధార్థునికి పురోహిత మిత్రుడు బోధించే సందర్భంలో అశ్వఘోషుని కావ్యంలోను, లైట్ అఫ్ ఆసియాలోను లేని దానిని అద్భుతంగా చిత్రించారు.

తులనాత్మకంగా పరిశీలించగా బౌద్ధఇతివృత్త రచనలపై ఇంకా పరిశోధనలు జరగాల్సి ఉంది. ప్రపంచానికి అనేక భారతీయ గ్రంథాలను పరిచయం చేసిన ఆర్నాల్డ్‌పై ఇంతవరకు పరిశోధన జరగలేదు వీరిపై పరిశోధన జరగాల్సిన అవసరముంది. ఆర్నాల్డ్ రచనల్లోని క్రైస్తవ, హిందూ, బౌద్ధ, ఇస్లాం మత విషయాలను పరిశీలించాల్సిన అవసరంవుంది. ఆర్నాల్డ్ రచనల్లోని మత సామరస్యాన్ని తులనాత్మకంగా పరిశీలించవచ్చు. ఆర్నాల్డ్‌రచనల్లోని భారతీయతను గురించి తులనాత్మక అధ్యయనం చేయవచ్చు. తిరుపతి వేంకట కవులు రచనలపై పరిశోధన పరిమితంగానే ఉన్నందున వీరిపై కూడా పరిశోధనలు జరగాల్సిన అవసరం ఎంతైనా ఉంది. తిరుపతి వేంకటకవులన సంస్కృత కావ్యాలను పరిశోధన జరగాల్సిన అవసరంవుంది. వేంకటకవుల చారిత్రిక కావ్యాలపై పరిశోధన చేయవచ్చు. తిరుపతి వేంకటకవుల అనువాద రచనలపై కూడా పరిశోధన చేయవచ్చు. ఈ పరిశోధన అధ్యయనంలో కొన్ని అంశాలను పరిశీలించి పరిధి మేరకు వివరించాను. ఇంకా అనేకాంశాలపై పరిశోధనలు జరగాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

-:o:-

# ఉపయుక్త గ్రంథ సూచి


| | | | |
|---|---|---|---|
| 1. | ఆంజనేయులు సముద్రాల | 1974 | నాగార్జున కొండ. కవి కంఠీరవ కావ్యమాల ప్రచురణ హైదరాబాదు. |
| 2. | ఐలయ్య.కంచ | 2003 | దేవుడు రాజకీయ తత్వం. బ్రాహ్మణ వాదంపై బుద్ధని తిరుగుబాటు. హైదరాబాదు బుక్ ట్రస్ట్, గుడి మల్కాపూర్, హైదరాబాదు. |
| 3. | కృష్ణమాచార్యులు దాశంథి | 1963 | మహాబోధి.త కొండా శంకరయ్య, హైదరాబాదు |
| 4. | కేశవరావు అద్దంకి | 1997 | తథాగతీయం. అద్దంకి సోవరీమణులు, కొత్తపేట, తూ॥గో॥జిల్లా. |
| 5. | కొండమాచార్యులు ముదివర్తి | 1945 | ధర్మదీక్ష, వి.వి.నాయుడు & సన్స్, నెల్లూరు. |
| 6. | గణపతి శాస్త్రి చర్ల | 1977 | బుద్ధభగవానుని చరిత్ర. కవి ఆంధ్రా యూనివర్సిటీ, వాల్తేరు. |
| 7. | గోవర్ధన్ బొర్రా | 2011 | భగవాన్‌బుద్ధ, ప్రచురణ ధర్మదీపం పౌండేషన్, దోమలగూడ, హైదరాబాద్. |
| 8. | చంద్రశేఖర్.డి | 2012 | గౌతమబుద్ధుడు, పికాక్ క్లాసిక్స్, హైదరాబాదు. |
| 9. | చంద్రశేఖర్.డి (అను) | 2009 | బుద్ధధర్మసారం, పికాక్ క్లాసిక్స్, హైదరాబాదు. |
| 10. | జగన్నాథం పేర్వారం | 1994 | బుద్ధుడు మరియు అతని ధమ్మం. ప్రచురణ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం. |
| 11. | జాషువా గుర్రం | 1945 | కాందిశీకుడు. వెంకట్రామా & కో మద్రాస్. |

| | | |
|---|---|---|
| 12. జాషువా గుర్రం | 1966 | నాగార్జున సాగర్, ప్రభుత్వ ముద్రాణాలయం, హైదరాబాద్. |
| 13. తిరుపతి వేంకట కవులు | 1956 | బుద్ధచరిత్రము. చెళ్ళపిళ్ళ వెంకటశాస్త్రి సన్స్, వెంకటేశ్వర పబ్లికేషన్స్ కడియం. |
| 14. తిరుపతి వేంకటకవులు | 1956 | శ్రీనివాసవిలాసం చెళ్ళపిళ్ళ వెంకటశాస్త్రి సన్స్, వెంకటేశ్వర పబ్లికేషన్స్ కడియం. |
| 15. తిరుపతి వేంకట కవులు | 1997 | పాండవోద్యోగం. జాన్సన్ పబ్లికేషన్స్, గుంటూరు. |
| 16. ధర్మకీరి | 2005 | బుద్ధుని బోధనలేమిటి? కార్పొరేట్ బాడీ ఆఫ్ ది బుద్ధ ఎడ్యుకేషనల్ ఫౌండేషన్, తైవాన్. |
| 17. ధర్మబోది | 1999 | అంబేద్కర్ ఆయన ఆలోచనలు, మైత్రీ సేవాసమితి, ఏలూరు. |
| 18. దినమణి అల్లాడి | 1997 | ధర్మసామ్రాజ్యం. సాహితీ వేదిక, చీరాల |
| 19. నరశింహారావు కాండూరి | 1954 | అశోక రాజ్యం ప్రచురణ కె. రంగాచార్యులు |
| 20. నాగేశ్వరరావు మన్నె | 1975 | ఆశోకధర్మ చక్రం. ప్రచురణ కవి అప్పికట్ల, గుంటూరు జిల్లా. |
| 21. నారాయణరెడ్డి సి. | 1955 | నాగార్జున సాగరం, తెలంగాణా రచయితల సంఘం ప్రచురణ. |
| 22. పద్మారావు కత్తి | 2002 | అంబేద్కర్. బుద్ధుడు. లోకాయత్ ప్రచురణలు, లుంబినీవనం, పొన్నూరు. |
| 23. పాపయ్య శాస్త్రి జంధ్యాల | 1950 | కరుణశ్రీ , కావ్యమాల ప్రచురణ, అమరావతి. |
| 23. పింగళి కాటూరి కవులు | 1932 | సౌందరనందము, కాటూరి కవితా పబ్లికేషన్స్. |

| | | |
|---|---|---|
| 24. ప్రభాకర్. మందార (డా॥బి.ఆర్.అంబేద్కర్) | 2006, | బుద్ధుడు, బౌద్ధమత భవిష్యత్ సమాంతర ప్రచురణలు, లక్డీకపూల్, |
| 25. బలరామమూర్తి ఏటుకూరి (అను) | 1996 | బౌద్ధం అంటే ఏమిటి? మైత్రి బుక్‌హౌస్, మసీదు వీధి, విజయవాడ. |
| 26. బోధ చైతన్య | 2010 | మిలింద పఞ్హ ఉపమలు, ధర్మదీపం ఫౌండేషన్, దోమలగూడ, హైదరాబాద్ |
| 27. రఘుపతిరావు.జె | 1994 | బుద్ధుడు. తెలుగు విశ్వవిద్యాలయం నాంపల్లి, హైదరాబాద్. |
| 28. రాంబాబు. యస్ | 2006 | అంబేద్కర్ నవయాన బౌద్ధ ఉద్యమం, బహుజన విజ్ఞాన కేంద్రం, హైదరాబాదు. |
| 29. రమణారెడ్డి కె.వి | 1959 | భిక్షుకుడు విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, హైదరాబాదు. |
| 30. రాజంరాజు పెన్మెత్స | 1983 | బుద్ధపురాణం వానందేవాశ్రమం, చోడవరం. |
| 31. రామ చంద్ర. తిరుమల | 2005 | బుద్ధుడు జీవితం అవగాహన. జయంతి పబ్లికేషన్, కారల్‌మార్క్స్ రోడ్డు, విజయవాడ. |
| 32. రామచంద్రారెడ్డి కొండా | 1959 | ప్రాగ్జ్యోతి, మందాకినీ ముద్రణాలయం, నెల్లూరు. |
| 33. రామకటాక్ష | 1970 | ముముక్షువు, సుమిత్ర పబ్లికేషన్స్, చిత్తూరు. |
| 34. రామూర్తి దుబ్బా | 1947 | త్యాగము. వివేకా పబ్లిషర్స్, నెల్లూరు. |
| 35. లక్ష్మీ నరసయ్య కనపర్తి | 1970 | పరాజిత్ యువ సాహితి సిరిసిల్ల, కరీంనగర్ జిల్లా |

| | | |
|---|---|---|
| 36. విజయలక్ష్మి రాయదుర్గం | 2002 | ఆధునికాంధ్ర కవిత్వంపై బౌద్ధమత ప్రభావం, ఆనంద బుద్ధ విహార ట్రస్ట్, సికింద్రాబాద్ |
| 37. వీరరాఘవాచార్యులు కొండూరు | 1950 | అమరావతి, శిల్పాకళాపరిషత్, కొండూరు, సత్తెనపల్లి |
| 38. వెంకటావధాని దివాకర్ల | 1973 | తిరుపతి వేంకటకవులు, ఉస్మానియా విశ్వ విద్యాలయం, హైదరాబాద్. |
| 39. వెంకట సుబ్బారావు కొమరవోలు | 1945 | అమరశ్రీ శ్రీ పరమేశ్వర పబ్లికేషన్స్, హైదరాబాదు. |
| 40. వెంకట నరశింహం కాకర్ల | 1952 | సుజాత ఎం.యస్.ఆర్.మూర్తి అండ్ కో, విశాఖపట్నం. |
| 41. వెంకటలక్ష్మి నరశింహారావు | 1963 | ఆనందభిక్షువు, విశాలాక్షి గృహ వాసిలి గ్రంథాలయ ప్రచురణలు, వడ్లమూడి. |
| 42. వెంకటరత్న కవి పిళ్ళా | 1959 | బుద్ధయానం పట్టణ యువజన సంఘం, విజయవాడ. |
| 43. వెంకటశాస్త్రి చెళ్ళపిళ్ళ | 1953 | కథలు గాథలు ఛళ్ళపిళ్ళ వెంకట శాస్త్రి అండ్ సన్స్, కడియం. |
| 44. వెంకట్రావు బోడేపూడి | 1967 | కళాక్షేత్రము, త్రివేణి పబ్లిషర్స్, మచిలీపట్నం |
| 45. వెంకటేశ్వరెడ్డి. అన్నపరెడ్డి | 2007 | ఆచార్య నాగార్జునుడు, మిసిమి పబ్లికేషన్స్, ముషిరాబాదు, హైదరాబాదు. |
| 46. వెంకటేశ్వరరెడ్డి అన్నపరెడ్డి | 2005 | తెలుగులో బౌద్ధం. తెలుగు అకాడమీ, హైదరాబాదు |
| 47. వెంకటేశ్వరరెడ్డి. అన్నపరెడ్డి, | 2005 | మానవీయ బుద్ధ షణ్ముఖానంద, ప్రచురణలు, దిల్‌షుక్‌నగర్, హైదరాబాదు. |

| | | |
|---|---|---|
| 48. వెంకటేశ్వరరెడ్డి. అన్నపరెడ్డి, | 2009 | నేటి ప్రపంచానికి బౌద్ధం, మంగళగిరి బుద్ధవిహారట్రస్ట్, ప్రచురణలు, మంగళగిరి |
| 49. వెంకటేశ్వరరెడ్డి. అన్నపరెడ్డి | 2008 | మహాబౌద్ధవిజ్ఞాన సర్వస్వ నిఘంటువు. మిసిమి ప్రచురణలు, హైదరాబాద్. |
| 50. వేంకట రంగయ్య మామిడిపూడి | 1969 | సంగ్రహ ఆంధ్ర విజ్ఞాన సర్వస్వము. ఆరవ సంపుటం, ఆంధ్రప్రదేశ్ |
| 51. శివరామకృష్ణారావు.ముసునూరి (అను) | 2008 | బుద్ధుడుజీవితం సందేశం, పికాక్‌క్లాసిక్స్, హైదరాబాద్. |
| 52. శివరామకృష్ణ.యం | 2005 | బౌద్ధ ఈనాటి కొన్ని దోరణలు, కళాజ్యోతి ప్రెస్, హైదరాబాదు. |
| 53. శ్రీనివాసమూర్తి | 1957 | మహాత్యాగి కిశోర కవిత సమితి, ముదిగల్లు |
| 54. సంజీవ దేవ్ | 1975 | దీప్తి ధార తెలుగు విధ్యార్థి ప్రచురణలు మచిలీపట్నం |
| 55. సత్యనారాయణ కరటూరి | 1980 | ఆంధ్రమపాళి ప్రచురణ కవి, జయకృష్ణాపురం, |
| 56. సత్యనారాయణ కరటూరి | 1969 | కరుణాసౌగతము విజయమోహన్, పబ్లికేషన్స్, రాజమండ్రి. |
| 57. సుబ్రహ్మణ్య శర్మ గుంటి | 1971 | విశ్వజ్యోతి, వెంకట్రామ& కో, విజయవాడ |
| 58. సుబ్బారావు కుఙ్జా | 1965 | విప్లవజ్యోతి, కవి ప్రచురణలు అప్పికట్ల, గుంటూరు జిల్లా. |
| 59. సుశర్మ | 1945 | బుద్ధదయామాత, ది విజయవారుతి పబ్లిషంగ్ హౌస్, మద్రాసు |

60. సవేరా 2008 బౌద్ధ ధర్మ వ్యాప్తికోసం డా॥అంబేద్కర్ సందేశం, దళిత చైతన్య వేదిక, అమలాపురం.

61. సిద్దయ్య కవి వడ్లమూడి 1967 బుద్ధహృదయము, అరుణ గ్రంథ మాల, గుంటూరు.

62. హనుమంత రావు.బి.యస్.యల్. 1994 ఆంధ్రప్రదేశంలో జైన, బౌద్ధమతాలు. తెలుగు అకాడమీ, హైదరాబాద్.

-:o:-

# ఉపయుక్త ఆంగ్ల గ్రంథాలు


| | | | |
|---|---|---|---|
| 1. | Achut Bose | 1984 | Poems: First Collection of Verse Writers Work Shop |
| 2. | Ahir, D.C | 1996 | How And Why Buddhusm Declined Blue Moon Books, S-201, Esselmansion, New Delhi. |
| 3. | Amarendra | 1982 | Kanchana Mala Radha Publications, Brodi Pet, Guntur. |
| 4. | Edwin Arnold | 1856 | Griselda. David Bogue, 86 Fleet Street, London. |
| 5. | Edwin Arnold | 1884 | Poetizer And As Paganizer Funk & Wag'nalls. New York. |
| 6. | Edwin Arnold | 1893 | Adzuma Charles Scribner's Sons, Newyork |
| 7. | Edwin Arnold | 1862 | The Marquis of Dalhousie's Admin Istration of British India. Saunders, Otley, Brook Street, W.london |
| 8. | Edwin Arnold | 1883 | Pearls Of The Faith . Boston, Roberts Brothers |
| 9. | Edwin Arnold | 1883 | Indian Idylls. Trubner and Co., Ludgate Hill, London. |
| 10. | Edwin Arnold | 1886 | India Revisited, Hanson and Co.Edinburgh and London. |
| 11. | Edwin Arnold | 1901 | Death And Afterwards New Amsterdam Book Company Publishers : New York. |
| 12. | Edwin Arnold | 1881 | Comparative Grammar of the Languages. W.H.Allen & Waterloo Place.London: |

| | | | |
|---|---|---|---|
| 13. | Edwin Arnold | 1890 | In My Lady's Praise. Trubner & Co., Ludgate Hill, London. |
| 14. | Edwin Arnold | 1853 | Poems Narrative And Lyrical, Francis Macpherson, Oxford. |
| 15. | Edwin Arnold | 1879 | The Light Of Asia; Home Book Company, 45 Vesey Street, New York. |
| 16. | Edwin Arnold | 1883 | Poetical Works, John B. Aldex, Publisher ED, New York |
| 17. | Edwin Arnold | 1884 | The Indian Song of Songs, John W. Lovell Company, New York. |
| 18. | Edwin Arnold | 1886 | Indian Poetry, Trubner & Co., Ludgate Hill, London. |
| 19. | Edwin Arnold | 1885 | The Tenth Muse and other Poems, Longmans, Green, and Co, London. |
| 20. | Edwin Arnold | 1887 | Lotus and Jewel, Trubner & Co., Ludgate Hill, London. |
| 21. | Edwin Arnold | 1888 | Poems,National And Non- Oriental, Trubner & Co., Ludgate Hill, London. |
| 22. | Edwin Arnold | 1891 | Japonica, Charles Scribner's Sons , New York. |
| 23. | Edwin Arnold | 1891 | The Light of The World, Funk & Wagnalls,18 and 20 Astor Place, New York |
| 24. | Edwin Arnold | 1901 | The Voyage of Ithobal, William Briggs, Toronto, London. |

| | | | |
|---|---|---|---|
| 25. | Edwin Arnold | 1869 | The Poets of Greece. Cassell, Petter, And Galpin; |
| 26. | Edwin Arnold | 1885 | The Secret of Death, Trubnkr & Co., Luugate Hill, London. |
| 27. | Edwin Arnold | 1891 | Pearls of The Faith, Kegan Paul, Trench, Trubner & Co. Ltd., London. |
| 28. | Edwin Arnold | 1892 | Potiphae's Wife And Other Po Ems, Longmans, Green, and Co., London. |
| 29. | Edwin Arnold | 1893 | After Death In Arabia, Pomeroy Green, 323 Elm St., Chicago. |
| 30. | Edwin Arnold | 1893 | The Song Celestial, Kegan Paul, Trench, Trubner, & Co. Ltd., London. |
| 31. | Edwin Arnold | 1893 | With Sa'di In The Gaeden, Kegan Paul, Trench, Trubner & Co. Ltd, London. |
| 32. | Edwin Arnold | 1899 | The Queen's Justice, Thomas Burleigh, London |
| 33. | Edwin Arnold | 1903 | Oriental Fairy Tales, ,P. F. Collier and Son, New York. |
| 34. | Edwin Arnold | 1904 | Seas And Land,Longmans, Green, and Co.39 Paternoster Row, London. |
| 35. | Edwin Arnold | 1911 | Passages From The Song Celestial,Portland Maine Tho Mas B Mosher .W |
| 36. | Edwin Arnold | 1877 | Outlines of Turkish Grammar, Trubner & Co., Ludgate Hill, London. |
| 37. | Edwin Arnold | 1894 | Wandering Words, Longmans, Green, and Co., London. |
| 38. | Harindranadh | 1956 | Sidhartha Man of Peace, Jaico Publishing House, Delhi. |

| | | | |
|---|---|---|---|
| 39. | Krishna Kripalani | 1962 | Rabindranadh Tagore, Grove Press, California. |
| 40. | Lall .P | 1977 | Collected Poems of P.lal, Graffiti Publishers, Culcatta. |
| 41. | Narendra K .Dash (Ed) | 2007 | Buddhist Thems In Modern Indian Literature, Aryan Books International, Delhi. |
| 42. | Priyadarsi Thera | 1964 | The Budhas Ancient Path Cor Porate Body of Bidha. Education Foundation Taiwan. |
| 43. | Raja Rao M | 1968 | The Serpent And The Rope , Abhinav Publications, New Delhi |
| 44. | Raina Vimala | 1962 | Ambapali, Asia Publishing House, New York. |
| 45. | Krishna Murthy Salva | 1985 | Tirupathi Venkata Kavulu Sahithya Acadami, New Delhi. |
| 46. | Sarojini Naidu, | 1917 | To A Buddha Seated On A Lotus Nicholson & Lee, The Oxford Book Of English Mystical Verse |
| 47. | Srinivasa Iyengar | 1989 | The Incarnations, Asia Publishing House, New York |
| 48. | Srinivasa Iyengar | 1990 | Satisaptakam, Sterling Publishers, New Delhi. |
| 49. | Subba Rao M (Ed) | 2007 | Historical Buddhism. Rationalist Voice Publications, Moulali, Hyderabad |
| 50. | Velcheru Narayana Rao | 2010 | Buddhism In Modern Andhra Literary Representations From Telugu Jhs.oxford |
| 51. | Journals.ord | 2011 | Wikipedia The Freeen Cyclopedia 2011 Tirupathi Venkata Kavulu |

# ఉపయుక్త వ్యాసాలు


1. తెలుగు కవులపై బౌద్ధ దర్శన ప్రభావం, జాషువా ముంగర, మిసిమి మే, 2006, సం. 17

2. భారతదేశంలో బౌద్ధ ప్రాభవ పతనాలు, వెంకటేశ్వరరెడ్డి అన్నపరెడ్డి, మిసిమి, మే, 2008, సం.19

3. తెలుగు నాటకాలపై బౌద్ధవాఙ్మయ ప్రభావం, శాస్త్రి ధ్వానా, ఆంధ్రభూమి, జూలై 2010,

4. తెలుగు సాహిత్యంలో ఖండకావ్యాలు - బౌద్ధమత ప్రభావం. విశ్వనాథరెడ్డి ఎలవర్తి, తెలుగు విశేష సంచిక.

5. యశోధర, నరసింహమూర్తి. యు.ఏ. మిసిమి మే 2002, పుట 158

6. బౌద్ధం సమాజం, శ్యాం సుందర్. కె. మిసిమి మే 2008, సం 19

7. బౌద్ధం ఆంధ్రదేశం ఆంజనేయరెడ్డి చెన్నూరి. మిసిమి మే 2005, సం 11.